

రామాయణం
రామాయణ కల్పవృక్షం తెలుగుదనం
ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# రామాయణ కల్పవృక్షం
# తెలుగుదనం



డాక్టర్. పాణ్యం శ్రీనివాస

ప్రచురణ
పాణ్యాం పబ్లికేషన్స్
11-27,ఎ, వెల్దుర్తి - 518 216.
కర్నూలు జిల్లా.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| **1.** | **ప్రవేశిక** | **1-10** |
| 1.1 | తెలుగు దనం-నిర్వచనం | 1 |
| 1.2 | తెలుగు సంస్కృతి - పరిచయం | 3 |
| 1.3 | రామాయణ కల్పవృక్షంలో తెలుగు దనం-వర్గీకరణ | 7 |
| **2.** | **సమాజపరంగా తెలుగు దనం** | **11-56** |
| 2.1 | కవి - సంఘం | 11 |
| 2.2 | ఆచారాలు - సంప్రదాయాలు | 15 |
| 2.3 | ఆహార పద్ధతులు - ఆతిథ్యము | 29 |
| 2.4 | బంధుత్వాలు-ఆప్యాయతలు-ప్రేమలు | 34 |
| 2.5 | అనుబంధాలు-స్నేహాలు | 49 |
| 2.6 | మధురమైన సన్నివేశాలు | 52 |
| **3.** | **పారమార్థిక పరంగా తెలుగు దనం** | **57-77** |
| 3.1 | భారతీయ సంస్కృతి-రామాయణం | 58 |
| 3.2 | తెలుగు జాతి - రాముడు | 59 |
| 3.3 | తెలుగు దేశంలో రామ కథా ప్రాశస్త్యం | 61 |
| 3.4 | కల్పవృక్షంలో రామాయణ ప్రభావ చిత్రీకరణ | 62 |
| 3.5 | ధర్మ పరమధర్మములు-కల్పవృక్షం | 64 |
| 3.6 | కవిత్రయ భారతం-పోతన భాగవతం- విశ్వనాధ రామాయణం | 68 |
| **4.** | **సాహిత్య పరంగా తెలుగు దనం** | **78-107** |
| 4.1 | తెలుగు దేశంలో ప్రచారంలో ఉన్న అవాల్మీకాంశాల స్వీకరణ | 78 |
| 4.2 | వర్ణనలలో తెలుగు దనం | 86 |
| 4.3 | అలంకారలలో తెలుగు దనం | 98 |
| 4.4 | ఛందస్సు లో తెలుగు దనం | 103 |
| **5** | **భాషా పరంగా తెలుగుదనం** | **108-146** |
| 5.1 | ప్రకరణ పరిచయం | 108 |
| 5.2 | సామెతలు (PROVERBS) | 111 |
| 5.3 | నుడికారాలు (IDIOMS) | 120 |

| | | |
|---|---|---|
| 5.4 | పలుకుబళ్ళు (USAGES) | 131 |
| 5.5 | దేశ్య పదాలు | 141 |
| 5.6 | ఊత పదాలు | 143 |
| 5.7 | పద బంధాలు | 145 |
| **6** | **వాక్యగతమైన తెలుగు దనం** | **147-178** |
| 6.1 | వాక్యం - నిర్వచనం | 147 |
| 6.2 | కల్పవృక్షంలో వాక్యం-తెలుగు వారి ఒడుపు | 149 |
| 6.3 | కల్పవృక్షంలో వాక్యం-తెలుగు వారి గడుసు దనం | 162 |
| 6.4 | కల్పవృక్షంలో వాక్యం-కాకువు | 171 |
| 6.5 | లోకవ్యవహారంలో ఉండే వాక్యాలను యథాక్రమముగా ఛందస్సులో ప్రయోగించడం | 173 |
| **7.** | **సంభాషణలలో తెలుగుదనం** | **179-201** |
| 7.1 | పాత్రోచిత భాష (IDIOLECT) | 179 |
| 7.2 | సంభాషణా చాతుర్యం | 191 |
| | ఉపసంహారం | 202 |
| | ఉపయుక్త గ్రంథ సూచి | 204 |
| | **అనుబంధాలు** | **208-227** |




## మొదటి ప్రకరణం

# ప్రవేశిక

## 1.1 తెలుగు దనం – నిర్వచనం

"ఒకజాతికి ఒక జీవ ధర్మముండును. అది ఆ జాతీయుల సర్వవర్తన ములందును ప్రతిబింబించుచుండును. దాని జీవనాడిని పట్టుకొని వారి పౌరుషాహంకారములను, ఆశ్చర్యామోదములను, ఆనందావేశములను నిపుణముగా చిత్రించుటలో ఆజాతి లక్షణముట్టిపడును. దానినే మనం తెలుగుతనమందుము" – సారమతి నన్నయ్య– పుట.39. 1

పైన పేర్కొన్న వాక్యాలను పరిశీలిస్తే తెలుగుదనం అంటే తెలుగు వారి జీవితం లోని అన్ని రంగాల సారమే అని చెప్పుకోవచ్చు. అసలు మానవ జీవితమే రెండురకాలుగా ఉంటుంది. ఒకటి బాహ్య జీవితం. అంటే లౌకిక జీవితం అన్నమాట. రెండవది అంతర జీవితము. మనస్సు, ఆలోచనలు, కామక్రోధాధులు వంటివన్నీ ఈ పరిధిలోనికి వస్తాయి. అంతర జీవిత ప్రభావంతోనే మనిషి బాహ్యజీవితాన్ని గడుపుతాడు.

బాహ్యజీవిత మంటే మనిషి పుట్టినప్పటినుండి ఉండే పరిసరాలు, వ్యక్తులు, కుటుంబం వారితో సంబంధ బాంధవ్యాలు ఇవన్నీ ఒకవర్గం. మనిషి మొట్టమొదటి బాంధవ్యం కుటుంబంతో మొదలౌతుంది. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెండ్రు, తాతలు, అవ్వలు వంటి రక్తసంబంధీకులతో కల ఆప్యాయతలు, అనురాగాలు, అనుబంధాలు, ఆవేశాలు, సుఖదుఃఖాలు, భోగాలు ఇవన్నీ మనిషి లౌకిక జీవితంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తాయి. మనిషి బాహ్యజీవితంలో రెండవ పార్శ్వం సంఘం. స్నేహితులు, బంధువులు, ఇరుగుపొరుగువారు, నిత్యజీవితంలో కలిసిమెలిసి ఉండేవారు. వారితో ఉండే సంబంధాలు, సాన్నిహిత్యం ఈపరిధిలోనికి వస్తాయి. విద్యాభ్యాసం, ఉద్యోగాలు, వృత్తులు, సంపాదన, అధికారం మొదలైన విషయాలన్నీ లౌకిక జీవితమే. అంతర జీవితమంటే మనస్సు, ఇంద్రియాలు, ఆలోచనలు, ఉద్రేక ఉద్వేగాలు ఇవన్నీ ఈకక్ష్య లోనివే. అల్లే ధర్మచింతన, దైవ భక్తి, విశ్వాసాలు, పాపభీతి, పారమార్థిక దృష్టి వంటివి అన్నీకూడా ఆంతర జీవితంలోని భాగాలుగానే వింగడించవచ్చు. మనం ఆలోచనానుసారంగా భావించి తదనుగుణంగానే ప్రవర్తిస్తాం. అంటే ఆంతర జీవితమే బాహ్య జీవితంగా ప్రతి ఫలిస్తుందన్న మాట. లౌకిక జీవితం లోని భాగాలు గానే వ్యామోహాలు, భోగ

లాలసత, సుఖేచ్ఛ, ధనకాంక్ష, అధికార వాంఛనం చేస్తే మన ఆలోచనా ప్రవృత్తిని తెలియజేస్తుంటాయి. అట్లే ధార్మికపారమార్థిక విషయాంలో కూడా ఈ ఆలోచనాప్రభావం ఉంటుంది. దీనికి ఆయా వ్యక్తుల పుట్టిపెరిగిన వాతావరణం, వంశపరంపర, జాతి, మత, భాషా సంస్కృతులు ఆయా జాతులలోని ప్రవక్తల మహర్షుల దర్శన బోధనలు కారణమవుతాయి. ఇదంతా మళ్ళీవైయక్తికంగా ఎవ్వరిస్థాయిని బట్టి, ఆలోచనా పరిణితిని బట్టి, జన్మ సంస్కారాన్ని బట్టి, ఉంటుంది. దీనినంతా కూడా ఆంతర జీవితంగా తీర్మానించవచ్చు.

ఈ విధంగా బాహ్యాంతర జీవితాలు ఒక్కొక్క జాతిలో ఒక్కొక్క విధంగా ఉంటాయి. వాటి విలక్షణత వైశిష్ట్యాలను బట్టియే ఆజాతి గొప్పదనాన్ని నిర్ణయిస్తారు. ఒక జాతి జీవన పద్ధతి అన్నిరంగాలలో దాని పురోగమనం వంటి అంశాలను అనుశీలిస్తే ఆజాతి తనం తెలుస్తుంది. తెలుగు జాతి తరతరాల లౌకిక పారమార్థిక జీవనగతిలోని క్రమాభివృద్ధిని, ఆయారంగాలలో సాధించిన ప్రగతిని, జాతి విచారధారను గురించి తెలుసు కోవడమే తెలుగు దనాన్ని తెలుసు కోవడం.

ఒక జాతి సంస్కృతీ వికాసానికి ఆభాషలో ఉండే సాహిత్యం ఎంతో ప్రభావ వంతమైన కారణం అవుతుంది. సాహిత్యం జీవితాన్ని ప్రతిబింబించడం అనేది సార్వకాలీన సార్వజనీనమైన సత్యం. మహాకవులు తమకావ్యాలలో తమజాతి జీవితాన్ని, బాహ్యాంతర ప్రవృత్తులను సర్వతో ముఖ మొనరిస్తూనే ఉంటారు. తెలుగులో ఆదికవి యైన నన్నయభట్టారకుడు తన జాతిపైగల గాఢాభిమానంతో ఈవిధంగా చెప్పినాడు.

"స్వస్థాన వేషభాషాభిమతాః సంతోరస ప్రలుబ్ధధియః
లోకే బహుమన్యంతే వైకృత కావ్యానిచాన్యదపహాయ "

– ఆంధ్ర శబ్ద చింతామణి–కారిక–2 . 2

ఆంధ్ర శబ్ద చింతామణిలో కావ్య లక్షణాలను తెల్పి, ఇటు వంటి కావ్యాలు సంస్కృతం లోనే కాదు దేశ ,బాషలందుకూడా ఉండవచ్చు, రసలుబ్ధులైన సజ్జనులు తమదేశం పట్ల, తమవేషభాషల పట్ల అభిమానం కలవారై దేశ భాషలో నుండే కావ్యాలను కూడా ఆదరిస్తారు అని పల్కినాడు. ఇంతగా నన్నయ ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే ఆకాలంలోని పండితులు దేశభాషలలోని (వైకృత) కావ్యాలంటేగౌరవం కల్గి ఉండేవారు కాదు. వాటిని చిన్న చూపు చూసేవారు. అటువంటి వారిని ధృఢంగా ఎదుర్కొని మొట్టమొదటి సారిగా చేయెత్తి దేశీయరచనలకు 'జై ' కొట్టిన అభ్యుదయ వాది నన్నయ భట్టారకుడు. నన్నయ భారతాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలించి ఆయన మనోధర్మాన్ని

తెలుసు కుంటే భారతాన్ని తెలుగుచేయడంలో నన్నయకు తెలుగు జాతిపట్ల గల గాఢాభిమానం తెలుస్తుంది. నన్నయ నుండి నేటివరకు ఎందరో మహాకవులు తమ కావ్యాలలో ఈతెలుగుతనాన్ని తమ తమ విశిష్ట దృక్పథంతో పరిశీలించి హృద్యంగా అనవద్యంగా చిత్రించినారు. అటువంటి కావ్యాలన్నీ తెలుగుజాతి సంస్కృతీ సంస్కార విశేషాలను, వైశిష్ట్యాన్ని తెలుసుకొనడానికి ముఖ్యమైన ఆధారాలు. తెలుగు దనానికి పట్టు గొమ్మలు.

## *1.2.* తెలుగు సంస్కృతి - పరిచయం

ఒక్కొక్క జాతికి ఒక్కొక్క సంస్కృతిని, సంప్రదాయాన్ని కల్గి ఉంటుంది. అట్లే తెలుగు జాతి కూడా ఉత్తమమైన సంస్కృతితో సుసంపన్నమైంది. మన మందరం తెలుగు వాళ్ళం. మనది తెలుగు జాతి. మనం నివసించేది తెలుగునాడు. మన భాష తెలుగు. అసలీ తెలుగు శబ్దమే చాలా ప్రాచీనమైనది. **తెలుగు-తెనుగు-ఆంధ్రం** అనే మూడు పదాలు సమానార్థకాలుగా వాడుతున్నాం. కాని ప్రాచీన ప్రయోగాలలో తెలుంగు-తెనుంగు అనే రూపాలున్నాయి. ఆంధ్రశబ్దాన్ని జాతి వాచకంగా 'ఐతరేయ బ్రాహ్మణం' లో మొట్టమొదట పేర్కొన్నారు. మనుస్మృతిలో ఆంధ్రులను నిషాదులుగా పేర్కొన్నారు. అంతేకాకుండా పురాణాలలో కనిపిస్తున్న ఋజులు, అంధకులు యాదవకులానికి చెందిన వారని, వీరే కాలక్రమంలో ఆంధ్రులయ్యారని ప్రతీతి. ఈవిధంగా తెలుగుజాతి ఎంతో పురాతన కాలం నుండి పరిఢవిల్లుతూనే ఉన్నట్లు పరిశోధనలు తెల్పుతున్నాయి. తరతరాలుగా తెలుగు జాతి అనుసరిస్తూ పురోగమించిన సంస్కృతీ వికాసాన్ని అను శీలించడానికి ముందు సంస్కృతి అంటే ఏమి? అని తెలుసు కోవడం ముఖ్యం. సంస్కృతిని నిర్వచిస్తే 'సమ్యక్-కృతి' అని వింగడించుకొని, ఒక ఉత్తమమైన ఆచరణగా చెప్పుకోవచ్చు. అంతేకాక మనిషి పాశవిక దశనుండి ఎదిగి సహజగుణాలైన పశులక్షణాలను నిగ్రహించి, సాంఘికాభ్యుదయం కోసం వ్యక్తిత్వాన్ని మలచుకోవడమే సంస్కృతి అని చెప్పుకోవచ్చు. కొందరు పండితుల నిర్వచనాలను పరిశీలించడం ద్వారా ఈవిషయం ఇంకా స్పష్టమవుతుంది.

"సంస్కృతి యనగా నాగరికత, లలితకళలు, సారస్వతము, సభ్యత, దైనందినాభివృద్ధి మున్నగు నుత్తమ గుణములన్నియు కలపిన విశిష్ట గుణము"

*-ఆంధ్రుల సాంఘిక చరిత్ర-పీఠిక 3*

**"Every system of thought and every institution leaves some impression upon the minds or souls of men who live in**

them. The impressions may be said to be a culture"

-విశ్వనాథ సత్యనారాయణ 4

*(Culture revealed through Literature)*

"సంస్కృతి పూర్తి జీవన విధానం" - మలినోస్కీ 5.

ఈ నిర్వచనాల నాధారంగా మనిషి అవగాహనలో, ఆలోచనలో, ఆచరణలో క్రమంగా గోచరించే ఉదాత్త పరిణామమే సంస్కృతి అని తీర్మానించవచ్చు.

ఇక తెలుగు వారి సంస్కృతి తరతరలుగా ఏవిధంగా విలసిల్లిందో స్థూలంగా చర్చించుకోవాల్సి ఉంది. తెలుగు సంస్కృతి భారతీయ సంస్కృతిలోని సంఘటకము ఒక అంగము. భారతీయ సంస్కృతి ప్రాచీన కాలమునుండి వేద సంస్కృతిగా పరిఢవిల్లుతూ ఉంది. వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, పురాణాలు వంటి గ్రంధాలన్నీ భారతీయులను తరతరాలుగా ప్రభావితులను చేస్తూనే ఉన్నాయి. కాని రాజకీయంగా పరిపాలనలో ఎన్నో శతాబ్దాలు క్రుగ్గడం వల్ల ఇస్లామీయ, పాశ్చాత్య నాగరికతలను కూడా తనలో తలుపుకొని పరిపుష్టమైంది భారతీయ సంస్కృతి. ఇటువంటి భారతీయ సంస్కృతిలో ఒక అంగమైనప్పటికి, తెలుగు వారి సంస్కృతి తనకంటూ కొన్ని ప్రత్యేక లక్షణాలను కల్గి విశిష్టమైనదిగా ప్రశస్తిపొందింది. తెలుగు సంస్కృతిలోని ప్రత్యేకతలను స్థూలంగా కొన్నింటిని పేర్కొనవచ్చు. అవి.

1.ఆంధ్ర ప్రాంతం, ఉత్తర దక్షిణ భారతాల సంస్కృతి సమ్మేళనానికి ప్రయోగశాల అయింది. బహిః ప్రభావాలను, నవ్యతను ఆహ్వానించడానికి సంసిద్ధమై తన తత్వానికి తగినట్లుగా వాటిని పరిణమింపచేసుకొంది. ఇది మన సంస్కృతి లోని విశిష్ట గుణం.

2. భాషా పరంగా క్రీస్తుపూర్వం 5,6 శతాబ్దాల నాటికే తెలుగు భాష స్వతంత్రమైనప్పటికి దేవభాష అయిన సంస్కృతం; ప్రాకృతం, పాళీవంటి దేశభాషలు, ఉర్దూ, ఫ్రెంచ్, ఇంగ్లీషు వంటి పరభాషల ప్రభావానికి లోనై బహుళాంధ్రమయోక్తి ప్రపంచంగా మారింది. ఏభాష చెణుకైనా, ఏయాస చినుకైనా తనలోకలుపుకొని మురిసిపోయింది. ఈకారణంగా మన భాషలో వైజ్ఞానిక, తాత్త్విక భావాలను వ్యక్తీకరించడం కష్టంకాలేదు. అందుకే విశ్వనాథ తెలుగు భాష వైశిష్ట్యాన్ని ఈక్రింది విధంగా ఉగ్గడిస్తాడు.

" రసభావములు సమర్పణ శక్తియందున నవర భాషకును దీటైన భాష"

"అంతవ్యాపించి వెలిగెడినట్టి భాష దివ్యమై చావు లేనిది తెలుగుభాష"

-తెలుగు జాతి-తెలుగు భాష(విశ్వనాథ శారద)6

ఇన్ని గొప్ప లక్షణాలు కల్గి తెలుగు భాష **Italian of the East** అని పాశ్చాత్యులతో కూడా ప్రశంసించబడింది.

3. తెలుగు వారి ప్రధాన లక్షణాల్లో ఇంకొకటి వ్యవసాయప్రియత్వం అందులో నైపుణ్యం. కాళోజీ నారాయణరావు మాటల్లో చెప్పుకుంటే

"సేద్యమంటే సంబరపడు కాపుబిడ్డ తెలుగువాడు చెట్టుకొట్టి, వెంట్ట్రత వ్వి, కంపపొదలు నరికి, కాల్చి, పుడమిదున్ని పండించిన మొదటివాడు తెలుగువాడు "అందుకే ఆంధ్రావని అన్నపూర్ణ అయింది.

4. వర్ణవ్యవస్థ, అస్పృశ్యత తెలుగు దేశంలో విజృంభించలేదు. క్రీశ. 1076 -1200 కాలంలో చోళ, చాళుక్యుల నుండి ద్విజేతరులే పాలకులుగా ఉన్నారు. ద్విజాధిక్యతను ధిక్కరించి శూద్రులను పైకి తేవడానికి, జైన, బౌద్ధ, శైవమతాలు బాగా తోడ్పడినాయి. తూర్పుచాళుక్యులు, రెండవ విష్ణువర్ధనుడు, కుతుబ్‌షాహీ వంటి ఆంధ్రేతరులైన పాలకులు తరతరాలుగా తెలుగు నాట స్థిరపడి, ఈభాషా సంస్కృతులను పాటించి, ఆదరించి వాటి అభివృద్ధికి కూడా పాటుబడినారు.

5. తెలుగు వారి సాంఘిక జీవితాన్ని, ఆచారవ్యవహారాలను, వేష భాషలను వర్ణించే కావ్యాలు తెలుగులోనే కాక ఇతర భాషల్లో కూడా ఉన్నాయి. ప్రాకృతంలోని "గాథాసప్తశతి " ముఖ్యమైనది. మంకకుడు తన కావ్యమీమాంసలో ఆంధ్రస్త్రీలను వర్ణిస్తాడు.

" కేశాః సపుష్పగండుషా జఘనే మణిమేఖలా
హారో రక్తాంశుకం శుభ్రం వేషః స్యాదాంధ్రయోషితామ్"7

అంతేకాక తెలుగుస్త్రీలు సౌందర్యవతులని, నృత్యగాన ప్రియలని, అమాయికలని కూడా వర్ణించబడింది. తెలుగు జాతిలోని సామాన్యలక్షణాలను క్రింది విధంగా పేర్కొనవచ్చు.

" ఆతిథ్యగౌరవంబు, స్వాతంత్ర్యప్రియత, స్వల్పసంతోషము, దుర్నీతి విహీనత, నైచ్యాపేతత్త్వము నంధ్రులందు నేర్పడుగుణముల్

-వేటూరి ప్రభాకరశాస్త్రి (తెలుగు మెఱుగులు)8

వీటికి తోడు ఆత్మాభిమానం, ధైర్యం, సాహసం, జంకు గొంకులు లేని సత్యాన్వేషణ వంటి మహోన్నత గుణాలు కూడా తెలుగు వారి కున్నాయి.

శ్రీనాథ, జగన్నాథరాయల, భీమకవి, పాల్కురికి సోమన, వేమన వంటికవుల వ్యక్తిత్వాలలో, రచనల్లో ఈగుణాలు కన్పిస్తాయి. అందుకే క్రీడాభిరామం "సాహసము మూర్తిగైకొన్న సరణివారు" అని తెలుగువారిని వర్ణిస్తుంది.

6. తెలుగువారి సాహిత్యం, కళలు శృంగారన్నే కాకుండా, వైరాగ్యాన్ని ప్రభోధించినాయి. ఈరెంటిని సమన్వయం కూడాచేసినాయి. అంతేకాకుండాశైవ, వైష్ణవ మతాల వీరాభిమానం, వీరావేశం వంటి దుష్ప్రభావాలకు తెలుగువారు లొంగలేదు. అదే ఈజాతి గొప్పదనం. ధర్మాద్వైతం ప్రసరించింది. రామాయణ, భారత, భాగవతాల నుండి ఎక్కువగా స్ఫూర్తి పొందింది తెలుగుజాతి. దానితో ఒక విశిష్టమైన సంస్కారం అబ్బింది.

ఇదంతా తెలుగు సంస్కృతియొక్క బాహ్యస్వరూపం, దాని ఆంతర స్వరూపాన్ని గురించి వింగడిస్తే ఆధ్యాత్మిక ప్రపంచంతో ఉన్మలనమైన భావముల యందలి రహస్యబోధగా చెప్పుకోవచ్చు, తెలుగువారు జీవితం యొక్క అశాశ్వతత్వాన్ని, జన్మకర్మ సిద్ధాంతాన్ని, అద్వైత భావ నిరూఢిని బాగా ఆకళింపు కొన్నారు. అందుకే వారి ఆచార పరంపర విచారధార వీటి ఆధారంగానే సాగింది. సత్యం, ధర్మం, అహింస, వంటి గొప్ప గుణాల నలవర్చుకున్నారు. విశ్వనాథ తెలుగు జాతిని వర్ణిస్తూ " సర్వవేదాంతవములకువు జన్మభూమి" అని "ఆంధ్రుడా! యాంధ్రుడనినంత నాత్మతత్త్వమఖిలము నెరుంగుటన్నయది యంచు తెలియు" 9 అని పేర్కొన్నాడు. అందుకే అప్పయ్య దీక్షితులు "ఆంధ్రత్వమాంధ్ర భాషాచ బహుజన్మతపఃఫలం" అని ఉగ్గడించినాడు. అదే భావాన్ని విశ్వనాథ "బహుజన్మకృత పుణ్య పరిపాకమున జేసి ఆంధ్రుడై ధాత్రిలో నవతరించు " 10 అని చెప్పినాడు.

తెలుగువారి ప్రవర్తనా విధానాన్ని, మానసిక సంస్కారాన్ని తీర్చిదిద్దినియమ బద్ధం చేసేందుకు ప్రయత్నించిన సాంస్కృతిక నిర్మాతలలో సూత్రకారులు ప్రథమగణ్యులు. వారిలో అగ్రగణ్యుడు ఆపస్తంబ మహర్షి. కలియుగాది నుండి దురాచార దుష్పధములతో కల్లోలితమైన తెలుగుజాతిని సంస్కరించి వారినైతికాభ్యున్నతికి రాజ బాటలు వేసి, ధర్మాభినివేశానికి ఎంతో తోడ్పడినవి ఆతని ధర్మ సూత్రాలు. ఆ గ్రంథాలలో భౌతిక, ఖగోళ శాస్త్ర విషయాలు, చర్చలు వైదిక నిర్మాణ విధులలో శిల్పకళ వంటి అంశాలు కొల్లలు.

అదే విధంగా శాతవాహనకాలంలో తెలుగు సంస్కృతిని పెంపొందించిన పండితుడు ప్రాతఃస్మరణీయుడైన నాగార్జునాచార్యుడు, ఈయన సర్వ విద్యలలో

నిష్ణాతుడు. తర్క, రసాయన, వేదాంత, వృక్ష, వైద్యశాస్త్రసూత్రాలను స్తంభాలపై చెక్కించి ప్రకటించినాడు. ఈయన ఆధ్వర్యంలోనే నాగార్జునకొండ సంఘారామం గొప్ప పరిశోధనాగారంగా ప్రసిద్ధిచెందింది. అట్లే రాయలసీమ ప్రాంతంలోని "గుంతకల్లు" వద్ద "కొనకొండ" లో కుండ కుందనాచార్యులు అనే జైనమహర్షికూడా తెలుగు సంస్కృతికి గొప్పసేవచేసినాడు. ఇతడు కూడా నాగార్జునాచార్యునివంటి వాడే కాని రావలసినంత కీర్తి, ప్రసిద్ధి రాలేదు. విద్యార్జనకై ఈయనవద్దకు సింహళం, జావా, సుమత్రవంటి దూరదేశాలనుండి రాజపుత్రులు వచ్చేవారని ప్రతీతి. ఉత్తర భారతంలో శ్రీకృష్ణప్రేమ తత్త్వప్రచారకుడైన వల్లభాచార్యుడు కూడా ఆంధ్రుడే. ఇతని జన్మస్థానం రేనాటి ప్రాంతంలోని కడప జిల్లా జమ్మలమడుగు తాలూకా నొస్సం దగ్గర ఉండే "కాకర్లపాడు" కుగ్రామం.

వీరేగాక మరెందరో మహానుభావులు సాహిత్య, సాంఘిక, మత, కళారంగాలలో తెలుగు సంస్కృతి వైభవాన్ని వెలిగింపజేసేందుకు ఎంతో కృషి చేసి తెలుగు జాతికి విశిష్టమైన, ఉత్కృష్టమైన సంస్కృతిని అందించినారు. విశ్వనాథాధి మహాకవులను, దామెర్ల రామారావు, పెనుగొండ C. N. రావు వంటి చిత్రకారులను, యామినీ కృష్ణమూర్తి నటరాజ రామకృష్ణ వంటి నాట్య కళాకారులను, బాల మురళీ కృష్ణ, రాఘవ వంటి నటులను తెలుగు సంస్కృతి ఈదేశానికి ప్రసాదించింది. వీరందరివల్ల తెలుగుతేజం ప్రపంచమంతటా వ్యాపించింది. ఈ విధంగా తెలుగు వారి సంస్కృతి స్రవంతి అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తూనే ఉంది.

## 1.2. రామాయణ కల్పవృక్షంలో తెలుగుదనం - వర్గీకరణ.

ఆధునిక కవులలో సప్రమాట్టుగా వెలసిన విశ్వనాథకు గల తెలుగు దేశాభిమానం, తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాల పట్ల, ఆచార వ్యవహారాల పట్ల గల,బాషపట్ల గలగాఢాభినిరతి అపూర్వమైనది.-11

అంత గాఢంగా స్వస్థాన వేషభాషాభిమానం గల కవి ఇంకెవరూ కన్పించరు. ఆంధ్ర ప్రశస్తి, తెలుగు ఋతువులు వంటి కావ్యాలలో వేయి ఎడగలు, బద్దన్నసేనాని వంటి శతాధిక నవలల్లో, చిన్ని కథలల్లో, నాటకాలల్లో చివరకు మహాకావ్యమైన కల్పవృక్షంలో కూడా తెలుగు జాతీయతాముద్ర వేస్తాడు. అస్వతంత్రతా నియంతమైన జాతి జీవనాడులలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను ప్రవహింప జేసిన జాతీయకవి. మన సంస్కృతి గొప్ప దనాన్ని వివరించి జాతికి ఆత్మ విశ్వాసాన్ని కల్గించినాడు. ఇది చాలా అవసరం. ఎందుకంటే ప్రతివ్యక్తికి తన కుటుంబం, తనప్రాంతం, తనభాష, తన సంస్కృతి పట్ల అభిమానం ఉంటుంది. దీని నుండి స్ఫూర్తి పొందే లక్షణం

లేక పోతే ఎవరూ ఏమీ సాధించ లేరు. అంతేగాక జాతీయభావం నిలదొక్కుకుని స్థిరపడడానికి ఆరోగ్యకరమైన ప్రాంతీయాభిమానం ఎంతగానో అవసరం. దీనిని గుర్తించిన విశ్వనాథ తన కావ్యాలలో తెలుగు జాతి గొప్పదనాన్ని వర్ణిస్తాడు. ఆంధ్రప్రశస్తిలోని మాధవవర్మ ఖండికలో తనలో ఎన్నో జన్మలనుండి ఆంధ్రరక్తము ప్రవహిస్తుందని పూర్వాంధ్రరాజ్యాల పేరు చెప్పగనే హృదయం చలించిపోతుందని చెప్పుకొన్నాడు. అంతే కాకుండా తెలుగు జాతి బానిస తనంలో దుర్గతాన్ని భరించలేక తెలుగునదులన్నీ పొంది ప్రళయంగామారి తెలుగు దేశాన్ని ముంచి వేయునీ అని కోరుకుంటాడు. విశ్వనాథ స్వాతంత్ర్యకాంక్ష ఈమాటల్లో ప్రస్ఫుటమవుతుంది. తెలుగు జాతి గొప్పదనాన్ని, తెలుగు భాషా ప్రాశస్త్యాన్ని ఎంతో ఉదాత్తంగా వర్ణిస్తాడు. తెలుగు జాతి శిష్టాచార సంపన్నమైనదని భాగవత, భారతముల అంతరార్థాన్ని అర్థం చేసుకున్న జాతియని పేర్కొంటాడు. అంతేగాక తిమ్మరుసు, కృష్ణరాయలు, ధర్మప్పారావు, వాసిరెడ్డి వంటి ఘనులున్న జాతియని, తెలుగునేలలో ఆరు ఋతువులు సగ్రమంగా నడచి అన్ని పంటలు పండుతాయని, నిరంతరమైన జ్ఞాన బుద్ధితో బ్రతకడం తెలుగు వారి ప్రత్యేకలక్షణం అని, అట్టి తెలుగు వానిగా జన్మించడం బహుజన్మ కృత పుణ్యపరిపాకం ఉంటేగాని సాధ్యంకాదని వివరిస్తాడు. ఇంతగా తెలుగు జాతి పట్ల విశ్వనాథకు గల గాఢాభిమానాన్ని ఆయన తన కల్పవృక్షంలో ఎలా ప్రదర్శించుకున్నాడో తనే స్వయంగా చెప్పుకున్నాడు.

"తెలుగు దేశపుటాచారముల సంతరింపులు, ఇట్టివమధుర భావములు, ఈరామాయణంలో సమృద్ధిగ నుండును. ఈగ్రంథమంతటను ప్రధానముగా తెలుగు జీవితము, తెలుగుల ఆచారములు నుండును. అన్ని పాత్రలు తెలుగు వారి వలె నటింతురు".

-కల్పవృక్షరహస్యాలు- పేజీ 42, 43. [13]

ఇంతగా చెప్పుకున్న కల్పవృక్షంలోని తెలుగుదనం, విశ్వనాథ తన కావ్యానందమనే గ్రంథంలో చెప్పిన మహాకవి లక్షణాలను ఆధారంగా చేసుకొని వర్గీకరించ బడుతుంది.

"ఒక భాషయందు కొందరు మహాకవులు పుట్టుదురు. వారు జాతి లక్షణములను ప్రతిబింబించుట చేత, ఉదాత్త భావములను ప్రకటించుట చేత, ఒక స్వచ్ఛమైన భాషను వెలయించుట చేత మహాకవులుగా పరిగణింపబడుదురు" -కావ్యానందం-భాష- పేజీ-14. [14]

పైమాటల్లో మహాకవులు చేయాల్సిన పనులు మూడుగా విశ్వనాథ అభిప్రాయపడినాడు. అవి :-

**1.** తన జాతి లక్షణాలను ప్రతిబింబించడం.

**2.** తన జాతి కల్గిన ఉదాత్త భావాలను ప్రశంసించడం.

**3.** తనదైన మాతృభాషను స్వచ్ఛమైన భాషగా వెలయించడం.

ఈ లక్షణాలను కల్పవృక్షానికి సమన్వయం చేసి విశ్వనాథ మహాకవియని నిగ్గుతేల్చవచ్చు. నాపరిశోధనాంశమైన "రామాయణ కల్పవృక్షం-తెలుగుదనం" పైలక్షణాల ఆధారంగానే మూడు ముఖ్యవిభాగాలుగా వర్గీకరించబడింది. అవి

**1. జాతి లక్షణాలను ప్రతిబింబించడమే సమాజపరంగా తెలుగుదనం.**
**2. ఉదాత్త భావాలను ప్రశంసించడమే పారమార్థిక పరంగా తెలుగుదనం.**
**3. మాతృభాషను స్వచ్ఛమైన భాషగా వెలయించడమే భాషా పరంగా తెలుగుదనం.**

భాషాపరంగా తెలుగుదనం అనే అంశం ఉపశీర్షికలక్రింద విభజించబడి వాక్యగతమైన తెలుగుదనం, సంభాషణల్లో తెలుగుదనం అని విమర్శింపబడుతుంది. విశ్వనాథ చెప్పుకున్న పైమూడు అంశాలకు తోడుగా 'సాహిత్యపరంగా తెలుగుదనం" అనే నాల్గవ అంశంగా జత చేసి అనుశీలించ బడుతుంది. అప్పుడు సిద్ధాంత వ్యాసాన్ని ప్రకరణానుసారంగా విభజిస్తే ఈక్రింది విధంగా రూపుదాలుస్తుంది.

1. <u>మొదటి ప్రకరణం</u> : ప్రవేశిక :- దీనిలో తెలుగుదనాన్ని నిర్వచించి, తెలుగువారి సంస్కృతి పరిచయం చేయబడుతుంది. అంతేగాక కల్పవృక్షంలో తెలుగుదనం వర్గీకరించ బడుతుంది.

2. <u>రెండవ ప్రకరణం</u> : సమాజపరంగా తెలుగుదనం :- దీనిలో తెలుగువారి ఆచారాలు, అలవాట్లు, బంధుత్వాలు, స్నేహం, ఆత్మీయతా, ఆహారం, ఆతిథ్యం మనకుటుంబాలలో తరచుగా కన్పించే సన్నివేశాలు వంటివాటిని కల్పవృక్షంలో విశ్వనాథ ఎలా చిత్రించినాడో వివరించబడుతుంది.

3. <u>మూడవ ప్రకరణం</u> :- పారమార్థికపరంగా తెలుగుదనం :- ఈప్రకరణంలో తెలుగుజాతికి రామునితోగల అనుబంధం, తెలుగువారి జీవితంలో రామాయణ ప్రభావం, కల్పవృక్షంలో నిబద్ధించబడిన ధర్మ, పరమ ధర్మాలు కవిత్రయ భారతంతో, పోతన భాగవతంతో దీటైన తెలుగు రామాయణం కల్పవృక్షమే అనే అంశాలను అశీలించబడుతుంది.

<u>4. నాల్గవ ప్రకరణం</u> :- సాహిత్యపరంగా తెలుగుదనం :- దీనిలో విశ్వనాథ స్వీకరించిన అవాల్మీకాంశాలను తనుస్వయంగా చేసిన కల్పనలు చర్చించ బడుతాయి. అంతే కాక వర్ణనలలో, అలంకారాలలో, ఛందస్సులో తెలుగు దనాన్ని ఎలా ప్రదర్శించాడో కూడా వివరించబడుతుంది.

<u>5. ఐదవ ప్రకరణం</u> :- భాషాపరంగా తెలుగుదనం :- ఈప్రకరణంలో తెలుగుదేశంలో ప్రచారంలో ఉండి తెలుగుభాషా సత్వానికి, తత్త్వానికి ఆధారమ్మైన సామెతలు, (Proverbs) జాతీయాలు (Idioms), పలుకుబడులు (usages) దేశ్యపదాలు వంటి వాటిని విశ్వనాథ శక్తివంతంగా అసమాన ప్రతిభతో తన కల్పవృక్షంలో ఎట్లా విరివిగా ప్రయోగించి తెలుగుభాషాశక్తిని, తనకు భాషపైగల అధికారాన్ని ప్రదర్శించినాడో అనుశీలించబడుతుంది. అంతేగాక విశ్వనాథ తరచుగా ఉపయోగించే ఊతపదాలు కూడా వివరించ బడుతాయి.

<u>6. ఆరవ ప్రకరణం</u> : వాక్యగతమ్మైన తెలుగుదనం :- విశ్వనాథ తనది వ్యవహార భాషగా చెప్పుకొన్నాడు. వ్యావహారికమ్మైన భాష అంటే తెలుగు వారు నిత్య కృత్యంలో ఏఏ సందర్భాలలో ఎట్లా మాట్లాడుతారో అది. అదే ఒడుపును, గడుసు దనాన్ని, కాకువును తన రచనలో విరివిగా, అద్వితీయంగా, అనితర సాధ్యంగా ఏ విధంగా ప్రయోగించినాడో అనుశీలించబడుతుంది. అంతేగాక మరోముఖ్యమైన అపూర్వమైన విషయం. లోక వ్యవహారంలోని వాక్యాలను యథాతథంగా అంటే పదక్రమం మారకుండా ఛందస్సులో ఎట్లా పొందించి నాడో కూడా అనుశీలించబడుతుంది. ఇది పూర్వ కవులలో కానీ, ఆధునిక కవులలోకానీ విరళంగా కనిపించే అంశము.

<u>7. ఏడవ ప్రకరణం</u> : <u>సంభాషణలలో తెలుగుదనం</u> :- విశ్వనాథతన రామాయణంలో ప్రయోగించిన పాత్రోచిత భాష (Idealict) ను, తెలుగువారు నిత్య జీవితంలో ఏయే సందర్భాలలో ఎవరెవరితో ఏవిధంగా మాట్లాడుతారో అదే విధానాన్నే తన రామాయణంలో ప్రయోగించినాడు. విశ్వనాథలోని ఈ అంశం కూడా పరిశీలింపబడుతుంది.

★ ★ ★

## అథస్సూచికలు


1. సారమతి నన్నయ - ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి పుట : 39
2. Ibid పుట : 39
3. సురవరం ప్రతాప రెడ్డి - ఆంధ్రుల సాంఘిక చరిత్ర
4. విశ్వనాథ అసంకలిత సాహిత్యం
5. సంస్కృతి అంటే ఏమి. పుట : 5
6. విశ్వనాథ శారద (90వ జయంతి సంచిక) పుట : 8
7. వేటూరి ప్రభాకర శాస్త్రి. తెలుగు మెఱుగులు పుట : 2
8. Ibid పుట : 5
9. విశ్వనాథ అసంకలిత సాహిత్యం ఒ పుట : 286
10. విశ్వనాథ శారద (90వ జయంతి సంచిక) పుట : 8
11. విశ్వనాథ శారద (90వ జయంతి సంచిక) పుట : 9
12. విశ్వనాథ సాహిత్యం సమాలోచనం - యువ భారతి. పుట : 7
13. విశ్వనాథ - కల్పవృక్ష రహస్యాలు. పుట : 42, 43
14. విశ్వనాథ - కావ్యానందం పుట : 14


# రెండవ ప్రకరణం

## సమాజపరంగా తెలుగు దనం

**2.1.** కవి-సంఘము:- ఒకజాతి జీవిత చరిత్రకు అందలి భాషా సాహిత్యాలకు చాలా దగ్గరి సంబంధం ఉంది. సాహిత్యం జాతిజీవిత చరిత్రకు ప్రతిబింబమే! కేవలం చరిత్రకారునివలె కాకుండా కవి ఆ చారిత్రక సంఘటనలకు తన ప్రతిభతో జీవం పోసి, భావనా బలంతో ఆపూర్వకథ మళ్ళీ మన కన్నుల ఎదుటనే జరుగుతున్నట్లు చేసి, కళాసౌందర్యాన్ని కల్పించి, దాని మూలంగా తన హృదయాన్నావేశించి యున్న జీవిత పరమార్థమేదో దాన్ని బోధించడానికి ప్రయత్నం చేస్తాడు. ఈ ప్రయత్నంలో కథ పూర్వపుదైనా కవి తన అనుభవాలను, దేశకాలపరిస్థితులను, జీవిత విశేషాలను, ఆచారవ్యవహారాలను, జాతీయ ధర్మాలను వ్యక్తపరుస్తూనే ఉంటాడు. దానికి కారణం కవి సంఘజీవికావడం. అతని ఉనికి వాస్తవ జగత్తు కాబట్టి కవులు ఎంతటి కల్పనా జగత్తులో విహరించినా, తాను నివసించిన కాలం, సంఘం, జీవితం వంటి వాటిని తప్పక తన రచనల్లో ప్రతి బింబింపచేస్తాడు. అందుకే **Mathew Arnold,**

**" Poetry is an interpretation of life"** (సాహిత్యం జీవితమునకు భాష్యం) అన్నాడు.-ఆంధ్ర సాహిత్యం-సాంఘిక జీవన ప్రతిఫలనం-పేజీ-8.1

అల్లే, Schiller,

" Literature is the comprehensive essence of the Intellectual life of a nation "Ibid (జాతిమేధాజీవన సంగ్రహసారమే సాహిత్యం) అని అభిప్రాయపడినాడు.

"కవిత్వం ఊహనుండి పుట్టదు. జీవితంనుండిపుడుతుంది "

విశ్వనాథ సాహితీ సమాలోచనం. పేజీ-28.2

కాని కవి తన కావ్యంలో సమకాలీన జీవనాన్ని చిత్రిస్తాడనే అంశాన్ని ఖండించే వాదం కూడా ఒకటి ఉంది. దాని ప్రకారం భారతీయ కళలన్నీ రసవాదదృష్టితో సృష్టించబడినాయి. ఏకవియైనా ఒక విషయాన్ని వర్ణించేటప్పుడు, తన కాలంలో ఉండేదాన్ని, కథాకాలంలో ఉండేందుకు వీలులేని విషయాన్ని వర్ణించడు. ఏసమకాలీన పరిస్థితిని వర్ణిస్తే కథాకాలంలో ఉన్నట్లు అనిపిస్తుందో దాన్నే వర్ణిస్తాడు. ఇందుకు కవికిగల రసనిష్ఠయే కారణం. స్వీకరించిన కథకు అనుగుణమైన రసాన్ని పోషించే విషయాలనే చెపుతాడు. తనకాలంలోని విషయాలు కావ్యంలో జొనిపితే రసభంగమవుతుంది. రసస్థాయి దేశకాలాతీతము కవి కావ్యంలో సమాజాన్ని చిత్రిస్తాడనే వాదం పాశ్చాత్యుల పద్ధతి. ఇది చారిత్రక విమర్శనం (Historical criticism) వృద్ధి పొందని దశలోనిది. దీన్ని దోషంగా వివరిస్తూ మహామహోపాధ్యాయ కీ.శే. కుప్పుస్వామి శాస్త్రి గారు ఈవిధంగా అభిప్రాయపడినారు.

**"Historical criticism is left to be defective in this way that takes you away from the work of art and makes you more along an inartistic path, investigating the artist's environment, his age, his race, and the poetic school towhich he belonged" --H.B.H.C.S.-4.**

-అముక్త మాల్యాదా సౌందర్యం - తుమ్మపూడి 3

పై రెండు వాదాలను సమన్వయిస్తే, కవి రసోన్ముఖంగానే రచిస్తూ ఔచిత్యభంగం కాకుండా సందర్భాను సారంగా సమాజ జీవితాన్ని చిత్రిస్తాడు. ఇది సమకాలీనమే కావలసిన పనిలేదు. తరతరాలుగా ఉన్న సాంఘిక జీవన పద్ధతులను, ఆచారవ్యవహారాలను రసభంగం కాకుండా కవి తన కావ్యంలో వర్ణిస్తాడని చెప్పడంలో విప్రతిపత్తి లేదు. అందుకే విశ్వనాథ తన కల్పవృక్షావతారికలో, "లోకమ్ము వీడి రసమ్ము లేదు " అని సూత్రీకరించినాడు. అంతేగాక తన కావ్యానందంలో "లోక చిత్రణం లేకుండా కథలేదు. అది లేకుండా కథకు రమ్యత లేదు. దానిని పెంచి వ్రాసినపుడు నిస్సందేహముగా నుండి తీరవలెను"

-కావ్యానందం. పుట-113. 4

అనే మాటల వల్ల లోక చిత్రణం అంటే సాంఘిక జీవన చిత్రణం కావ్యంలో తప్పనిసరి అని విశ్వనాథ అభిప్రాయంగా తెలుస్తుంది. ఇది ప్రపంచ సాహిత్యంలో కూడా సాధారణాంశమే. ఎందరో పాశ్చాత్య మహాకవులు తమచుట్టూ ఉన్న సమస్యల వల్ల ప్రభావితులై తమరచనల్లో ఆయా సమాజంలోని జీవన గతులను చిత్రించినారు. ఆధునిక ధోరణిలో అదే కావ్య ప్రయోజనం అనే వాదం బలంగా వినపడుతుంది.

**2.1.2. పాశ్చాత్యకవులపై సమాజ ప్రభావం :-** కొందిరి పాశ్చాత్య కవుల రచనల్లో సమాజ చిత్రణను స్థాలీపులాక న్యాయంగా చూడడం అవసరం. **D.H. LAWRENCE** తన **"SONS AND LOVERS"** అనే కావ్యంలో తనకు అత్యంత సన్నిహిత వాతావరణాన్నే చిత్రించినాడు. ఇతివృత్తం తనవారి జీవితమే. బొగ్గుగని కార్మికుల కుటుంబాలు, వారి బలహీనతలు, కష్టసుఖాలు, ప్రత్యేకతలు, అందులో వివరిస్తాడు. ఆయన సొంత ఊరు **East wood.** **'Earwash'** అనే నది అక్కడ ప్రవహిస్తూ ఉంది. ఆఊరిని, ఆనదిని తన కావ్యంలో వర్ణిస్తాడు. అంతే కాకుండా ఆయన ప్రతిపాదించిన **'Oudipus complex'** అంటే తల్లిపై ఎక్కువగా ఆధారపడడం అన్నది ఆయన నిజజీవితం నుండి సృష్టించబడినదే అని విమర్శకుల అభిప్రాయం. ప్రఖ్యాత **Romantic** కవి **Wordsworth** లో కూడా పరిసర వాతావరణం జీవిత విధానం ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. ప్రఖ్యాత కవితయైన **'The prelude'** లో అడుగడుగున ఆయన చిన్నతనపు మధురస్మృతులను వర్ణిస్తాడు.

అట్లే **'Tintern Abbey'** అనే కవిత, కవిమీద పరిసరాల ప్రభావం ఎంత ఉందో తెలుపుతుంది. ఈరచనకు స్ఫూర్తి కవి **'Wye'** అనే నది దగ్గరకు 5సం. తర్వాత మళ్ళీ వెళ్ళే సన్నివేశం. ఆనదిని దాటి **'Tintern'** అనే చోటికి చేరుకొంటాడు. ప్రకృతి పట్ల ఆయన దృక్పథం, స్పందన ఈ 5 సంవత్సరాలలో ఏ విధంగా పరిణితి చెందినాయో వివరిస్తాడు.

**John Dryden** మహాకవి తన సమకాలీన రాజకీయ పరిస్థితిని వివరిస్తూ **"Absolam and Achitophel"** అనే **'allegary'** ని సృష్టించినాడు. **1619 -81** కాలంలో బ్రిటన్ ఎదుర్కొన్న రాజకీయ సంక్షోభమే ఈరచనకు ప్రేరణ. అట్లే **chaucers 'Conterbury Tales'** కూడా ఆకాలంలో కాలినడకన యాత్రలు చేస్తూ యాత్రికులు కథలు చెప్పుకుంటూ, మజిలీలు చేస్తూ వెళ్ళడాన్ని చిత్రీకరిస్తాయి. ఇది మన కాశీమజిలీకథల వంటివే. అంతేకాకుండా **Jonathan swift** తన **'Gullivers travels'** లో సాంఘిక విమర్శకోసం చేసిన చిత్రీ కరణ,

ప్రదేశాలు ఎన్నో గ్రంథాలకు కోవలే పేర్లు మార్చబడినాయి. Alexander Pope తన 'Epistle to Dr. Arbuthnot' అనే కావ్యంలో సమకాలీన కవులను విమర్శించడానికి Charles Dickens 'Picwic Papers' లో అసమాన వ్యంగ్యవైభవాన్ని ప్రదర్శించడానికి వారి సమకాలీన సమాజం, పరిస్థితులు, ప్రేరణగా మారినాయి.

## 2.1.3. విశ్వనాథపై బాల్యపరిసరాల ప్రభావం:-

తెలుగు సాహిత్యంలో నన్నయ నుండి నేటి వరకు ఎందరో కవులు తమ కావ్యాలలో తెలుగుదనాన్ని చిత్రించినారు. ప్రస్తుతాంశమైన 'విశ్వనాథ కల్పవృక్షంలో సామాజిక చిత్రణ' ను అనుశీలించడానికి ముందు విశ్వనాథ తన ఆత్మకథలో చెప్పుకున్నట్లు ఆయన రచనలపై తాను పుట్టి పెరిగిన పరిసరాల వ్యక్తుల వాతావరణ ప్రభావం ఏమేరకుందో పరిశీలించవలసి ఉంది. విశ్వనాథ బాల్యం పల్లెటూళ్లో గడిచింది. అక్కడివారి కుటుంబస్థితి, వారి తండ్రి సౌశీల్య దాతృత్వ గుణాలు, అక్కడి ప్రకృతి, బంధువులు, వంటి విషయాలన్నీ తన రచనల్లో ప్రతి బింబింప చేసినాడు.

"నాకు ప్రధానముగా కవిత్వము వచ్చుటకు, కవి నగుటకు అనంత కల్పనలు చేయుగల్గుటకు, నిరాఘాటముగా వర్ణనలు సాగించుటకు, పలుచోట్ల యథాతథముగా వర్ణించునట్లు కన్పించుటకు నాకిది యంతయు పునాది." -ఆత్మకథ (మేఖల-పు.12).5

"పూగాని పల్లెటూరిలో పుట్టి పెరుగనివాడు (రెండవ పక్షములో ఎట్టి పల్లెటూరైనను సరే- ఈభేదములు చెప్పుటకు కారణములున్నవి.) మహాకవి కాలేడు. వర్ణనా సౌభాగ్యము వానికి తెలియునే తెలియదు. మాతృభాషలోని రామణీయకపు లోతులు వాని కందవు... ... వానికి రసానుభూతి యుండదు. వారి రచనలో రసస్పర్శ యుండదు."
-మేఖల.పు.13.6

విశ్వనాథ వెలినూతల అనేచోట విద్యాభ్యాసం చేసేటప్పుడు అచటి నీటి ఎద్దడిని గురించి వివరిస్తూ, ఆ ఊరి వారు ఒకటిన్నర మైలు నడచి కృష్ణా నది పంట కాలువ నీరు తెచ్చుకోవడాన్ని, ఆకష్టాలను, నీరుదొరికినప్పుడు కలిగే ఆనందాన్ని ప్రత్యక్షంగా చూసినాడు. ఈయనుభావాన్ని తన రామాయణంలో భగీరథుడు తెచ్చిన గంగా నది వర్ణనలో వ్రాసి నట్లు చెప్పుకున్నాడు. అట్లే వారి విష్ణ్వాలయములో జరిగే సంప్రోక్షణ ఉత్సవాలు మొదలైన అంశాలన్నీ వేయి

పడగలలో సుబ్బన్నపేట ఆలయానికి సాదృశ్యత. అంపశి జమిందారు గూడపల్లి బ్రహ్మన్న అనే మోతుబరి. రామేశ్వర శాస్త్రి సాక్షాత్తు విశ్వనాథ నాయన గారే. వారి జీవితాలలో ఉన్న ఘట్టాలను జరిగినట్లుగా తీసుకొని కథాను గుణంగా కొన్ని కల్పించి రచన సాగించినాడు. ఈవిషయం విశ్వనాథే చెప్పుకొన్న క్రింది మాటల్లో ఇంకా స్పష్టమవుతుంది.

"రామాయణ కల్పవృక్షంలో కొన్ని కొన్ని విషయములందు, దశరథ మహారాజు నందు, మా నాయన గారి లక్షణములు సమారోపించి వ్రాసితిని. మా తమ్ముడు వేంకటేశ్వర్లు తొలుతటి దినములలో నా కవిత్వమును రామాయణములోని భాగములోనివి– అతడే చాలా సంవత్సరములు నారచనల కన్నిటికి ప్రథమశ్రోత కదా– ఇట్లనేడవాడు 'ఇందులో నీగొప్ప ఏమున్నది? అన్నియు నీవు చూచినవే! నీవెఱిగినవే! అన్ని పాత్రలు మన బంధువులలో, మన స్నేహితులలో ఉన్న వారే' అని, అతడుకూడా పెద్ద వాడైన తర్వాత సర్వకవులరచన యొక్క మూల భూతమైన రహస్యమిదియే అని గ్రహించినాడు".
–మేఖల.పు.13. [7]

పైపరిశీలన వల్ల విశ్వనాథ రచనలపై ముఖ్యంగా కల్పవృక్షం మీద ఆయన జీవితంలోని వ్యక్తులు, పరిసరాలు, గ్రామీణ ప్రకృతి వంటి అంశాలు అపారమైన ప్రభావాన్ని చూపించినాయని విశదమవుతుంది. దీన్ని ఆధారంగా కల్పవృక్షంలో విశ్వనాథ తెలుగువారి ఆచారాలను సంప్రదాయాలను ఏవిధంగా చిత్రించినాడో అనుశీలించ వచ్చు.

## 2.2. ఆచారాలు – సంప్రదాయాలు

సంప్రదాయమనేది ఒక జాతి సంపద. ఆజాతి జీవించి ఉన్నంత వరకు ఈ సంప్రదాయమనే సంపద పెరుగుతూనే ఉంట్నుంది. జాతి పురోగమించే కొద్దీ అంతరంగ బహిరంగ ప్రభావాలతో సంప్రదాయం కూడా మార్పులకు చేర్పులకు లోనవుతూనే ఉండుంది. కాని తన అంతస్సత్త్వాన్ని పోగొట్టుకోదు. ఈవిధంగా స్థిరంగా ఉండేదే సంప్రదాయం. సంస్కృతంలో సంప్రదాయానికి సమానంగా ఆమ్నాయ మని కూడా పేర్కొనబడింది. సమ్యక్– ప్రదానం– సంప్రదాయం అని అర్థం. గురుపరంపరా గతమైన మంచి ఉపదేశం అనే అర్థంలో చెప్పబడింది. సంప్రదాయాన్ని గురించి ఎందరో మహానుభావులు నిర్వచించినారు. రాధాకృష్ణ పండితుడు సజీవ సంప్రదాయం మన అంతరంగ శక్తులను ప్రభావితం చేసి, మన స్వభావాన్ని సుకుమారంగా మార్చి మనలను ఉన్నత స్థాయికి తీసుకుపోతుందని పల్కినాడు. విశ్వనాథ మాటల్లోనే చెప్పుకుంటే,

"ఒకజాతి జాతీయులకు సంప్రదాయమ్ము ప్రాణధాతువ్మది ప్రాణశక్తి"
-దీవెనలు-కేదారగౌళ(పు.-56).

సంప్రదాయం లేని జాతి వ్యక్తిత్వము లేని శరీరము వంటిది. పారంపర్యంగా, అనుశ్రుతంగా వేల సంవత్సరాల నుండి వస్తున్న కొన్ని విశ్వాసాల, కర్మల సముదాయమే సంప్రదాయం అని నిర్వచించవచ్చు. ఈ సంప్రదాయాన్ని తరతరాలుగా అనుసరిస్తున్న జాతి జీవనంలో ఒక విలక్షణత, ప్రత్యేకత ఏర్పడుతుంది. గత కాలంలోని మంచినే సంప్రదాయంగా పేర్కొనవచ్చు.

"అంత కడివెడు పాలపై ఒక్కింత మీగడ పేరినట్లుగానువలెను
మిగులును గతములోపలి మంచి. అదియే సంప్రదాయం" -సి.నా.రె

## 2.2.1. ఆచారాలు :-

సంప్రదాయం ఆచారాల రూపంలో ఉంటుంది. ఆచరింపబడేది ఆచారం. సంప్రదాయం ఆలోచనకు సంబంధించినది. అంటే 'Theory'. ఆచారం ఆచరణకు సంబంధించింది. అంటే 'Practical'. వివేకానందుడు ఆచారాలలోని ప్రభావాన్ని గ్రహిస్తూ వాటిలోని అంతరార్థం, వైజ్ఞానిక దృక్పథం వంటివి తెలుసుకున్నా సుస్థిరంగా ఆచారాలను పాటిస్తే, ఆజాతి ఉజ్జ్వలంగా ప్రకాశిస్తూ ఉంటుందని పేర్కొన్నాడు. వ్యక్తిపరంగా ఒకపని ప్రతిరోజు చేయబడుతుంటే అది అలవాటవుతుంది. అలవాట్లు వ్యక్తికి, వ్యక్తికీ భేదించవచ్చు. కాని ఆచారాలు దేశానికి, జాతికి చెందినవి. అలవాట్లు పరిస్థితుల వల్ల కొంత కాలానికే మారవచ్చు. కాని ఆచారాలు చాలా కాలం వరకు మారవు. భారతీయ ధర్మ శాస్త్రవేత్తలు ఈ ఆచారానికి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చినారు. మనుస్మృతి, మహాభారతం ఆచారాల గొప్పతనాన్ని వివరిస్తాయి. ఆచారం నుండి ధర్మం పుడుతుంది. ధర్మం నుండి ధనం కల్గుతుంది. సౌఖ్యం, మోక్షం ఆచారాల వల్లనే కల్గుతుంది. అని భారతం చెపుతుంది.

విశ్వనాథ అవిచ్ఛిన్న సంప్రదాయార్థిగా కల్పవృక్షాన్ని రాసుకున్నానని చెప్పుకొన్నాడు. తన జీవితమంతా సంప్రదాయాన్ని నిలిపేందుకు, వైదికాచారాన్ని ఉద్ధరించేందుకు ధారపోసినాడు. పరంపరాగతంగా వస్తున్న తెలుగువారి సంస్కృతిలోని గొప్పతనాన్ని తన గ్రంథాల నిండా చిత్రించినాడు. అంతేకాకుండా ఆచారాలను వైజ్ఞానిక దృక్పథంతో ఎన్నో చోట్ల వ్యాఖ్యానిస్తాడు. తన కల్పవృక్షంలో తెలుగువారు నిత్యవ్యవహారంలో పాటించే ఆచారాలను విశ్వనాథ ఏ విధంగా చిత్రించినాడో అనుశీలించవచ్చు.

తెలుగువారు నిత్యవ్యవహారంలో పాటించే ఆచారాలను సమృద్ధిగా చిత్రించినానని తనే స్వయంగా చెప్పుకొన్నాడు.

"ఈ కవికి తన దేశమున ఎంతటి అభిమానమో? రామాయణము నిండ తెలుగు దేశము, ఆచారములు పలువురంది వ్యక్తులు సమృద్ధిగా వ్రాయబడినారు. ఇది తెలుగు రామాయణము"

-కల్పవృక్ష రహస్యములు-పుట-137.

పైన పేర్కొన్న విశ్వనాథ మాటలను ఆధారంగా కల్పవృక్షంలోని తెలుగు వారి సాంఘికాచారాలను తెలుసుకోవచ్చు.

బాలకాండ ఇష్టిఖండంలో దశరథుడు శాంత, ఋష్యశృంగులకు ఉగాది పండుగ జరుపుతాడు. ఇది తెలుగు వారికి అతి ముఖ్యమైన పండుగ. తెలుగు సంవత్సరానికి ప్రారంభదినం. ఆరోజు సన్న మామిడి పిందెల ముక్కలతో, వేప పూతతో తయారు చేసిన షడ్రుచుల సమ్మేళనాన్ని (ఉగాది పచ్చడి) వారికి పెట్టించినాడు. అట్లే కూతురుకు, అల్లునికి సన్నని జరీ వస్త్రములు, ఆభరణాలు ఇచ్చి సత్కరించడం కూడా ఇప్పటికీ పాటింపబడుతున్న ఆచారమే! (బాల-ఇష్టి-258) అవతార ఖండములో శాంత, ఋష్య శృంగులను వీడు కొలిపి తిరిగి అంతఃపురం చేరిన లేత చూలింతరాలైన రాణులకు దాసీలు కాళ్ళు కడిగి, కట్టెర్ర నీళ్ళు తిప్పినారు (అవ-152) కౌసల్యాదేవి శ్రీరంగనాథ పూజా రాజిత వ్రత. ఆమె భక్తి తత్పరత, పూజావిధిలో జరిపే నియమాలను, ఆచారాలను, గర్భవతి గా నున్నప్పటికీ ఆమె పాటిస్తూనే ఉందని వర్ణిస్తాడు. ప్రతిరోజు తలార స్నానం చేయడం, మడిచీర ఆరక పోయినపుడు తడిచీర ధరించి పూజలు, జరపడం వర్ణించినాడు. ఈ మడి అనే ఆచారం బ్రాహ్మణులెక్కువగా పాటిస్తారు. ఈ నియమంలో గొప్ప వైజ్ఞానిక దృక్పథం ఉంది. స్పర్శను పూర్తిగా పరిహరించడమే ఇందులోని ఉద్దేశ్యం. ఇతర వస్తువులనుగాని, వ్యక్తులను గాని, (భార్య, భర్త, పిల్లలను కూడా) ఈమడిగా ఉండేవారు తాకరు. తాకితే నియమ భంగమయి నట్లే. తడిబట్టలతో ఉండడం దీని ప్రధాన నియమం. లేదా ఎవ్వరూ తాకకుండా "దండెం' పై ఆరవేసిన బట్టలే మడికి పనికి వస్తాయి. నిత్య జీవితంలో ఇది ఆచారపరులకు ఇది విడదీయ రాని అంశం. నిత్యానుష్ఠాన వ్యవహారాలు, దేవతార్చన, భోజనాదికముల వరకు ఈ నియమము లోనే ఉంటారు. వంట చేసే వారు కూడా ఈ మడినే పాటించాల్సి ఉంటుంది. అప్పుడే ఆవంట నైవేద్యానికి అర్హమవుతుంది. విశ్వనాథ సదాచార బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. ఆయన కాలంలో ఈ పద్ధతి బహుళ వ్యాప్తిలో ఉండేది. ఇప్పటికీ ఆచార పరులైన వారు దీనిని పాటిస్తున్నారు. నిత్యకృతం పాటించనివారు కూడా

పండుగలు, తద్దినాలు వంటి ప్రత్యేక సందర్భాలలో పాటించి తీరుతారు. దీనితో నుండే వైజ్ఞానికాంశం వివరించు కుంటే స్పర్శ రక్తనిష్ఠమైన గుణం. స్పర్శవల్లనే మనోవికారాది లక్షణాలు కల్గుతాయి. ముఖ్యంగా స్త్రీ, పురుషుల ముఖ్య స్పర్శే మనోవికారానికి మూలం. అట్టి స్పర్శను పూర్తిగా పరిహరించి, నిత్యానుష్ఠానాన్ని జరుపుకున్నప్పుడే మనస్సు నిశ్చలమై ధ్యానాలలో, మంత్ర జపాదులలో ఏకాగ్రత కుదురుతుంది. దానికి సంబంధించిన బాహ్య వాతావరణాన్నంతటినీ ఇతర స్పర్శ సంబంధం లేకుండా ఉంచడంలోని రహస్యం ఇదే.

తెలుగువారి "ఆచారములు సర్వమర్థవంతమ్ములై ఆత్మతీర్చెడివి" గా పేర్కొన్న విశ్వనాథ ప్రతి ఆచారంలోని అంతరార్థమును తన రచనల్లో పొందు పరచినాడు. కౌసల్య ఈనియమాలన్నీ పాటించేది. గర్భవతులకు ఇవన్నీ కూడవని ముసలి దాదులు మొత్తుకున్నా కౌసల్య వినేది కాదు. (అవతార - 116) కైకేయికి గర్భవతికి చేసే దోహద క్రియలన్నీ మంధరే చేసేది. మంధర మాట ఆమెకు వేదవాక్కు. ఆమెను దేహళి నిలువగనీయదు. (అవ-175) అంటే గడపలో నిలబడడాన్ని అనుమతించదు. గడపలో నిల్చుకోవడం, కూర్చోవటం, కాళ్ళు పెట్టడం వంటి వాటిని నిషేధించే ఆచారం ఇప్పటికీ ఉంది. గడపను గృహలక్ష్మిగా భావించి పూజించడం ముఖ్యమైన ఆచారం. దీనిని విశ్వనాథ పేర్కొన్నాడు. అట్లే మంధర నిషేధించే ఆచారం మరొకటి ఉంది. కాహళరావములను విననీయదు. కాహళము, నగారా, ఢంకా వంటి సాధనాలు పెద్ద ధ్వనులను చేస్తాయి. అట్టి ధ్వనులు వినడం గర్భవతులకు మంచిదికాదు. కారణం పెద్దధ్వని మనస్సులో ఉలికిపాటును, భయాన్ని కల్గిస్తుంది. శబ్ద తీవ్రతను 'Decibles' లో సూచిస్తారు. సాధారణంగా మన మాటల స్థాయి 50-60 Decibles మధ్య ఉంటుంది. 80-90 Decibles స్థాయి దాటిన ధ్వనుల వల్ల మన ఆరోగ్యం పాడవుతుంది. పెద్ద ధ్వనులు వినడం వల్ల చెవుడు వస్తుంది. గుండె దడ, నీరసం, భయం వంటి మార్పులు మనలో కల్గుతాయి. గర్భవతులలో అయితే గర్భపతనం కూడా జరుగవచ్చు. అందుకే మంధర 'కాహళరవం' వినడాన్ని నిషేధించింది. ఈ విధంగా ప్రతిచిన్న విషయాన్ని పరిశీలించి చెప్పడం విశ్వనాథవద్ధతి.

వేదపురంధ్రులవలె కడుపు నిండ పిల్లలను కని పెంచిన తల్లులు, ముసలి ముత్తయిదువలు వచ్చి రాణులకు గర్భసంరక్షణోపాయాలను చెప్పేవారు. (అవ.163) కానీ మంధర, వారు వెళ్ళిన తర్వాత "ఒకానొక కన్ను, పన్ను బల్ చేదులటంచు" కైకేయికి రక్షకట్టి, దృష్టి (దిష్టి) తీసిపోనేది. అంతే గాక వశిష్ఠ మహర్షి అభిమంత్రించిన విభూతిని నొసటపెట్టేది (అవ. 177) ఈ దిష్టి

తీయడం, రక్ష కట్టడం , మంత్రించిన విభూతిని ధరించడం వంటివి ఇప్పటికీ పాటిస్తున్నఆచారాలే. ఇవిగర్భవతులకు, పసిపిల్లలకు ఎక్కువ గా చేస్తుంటారు. క్రొత్త వ్యక్తులు ఎవరైనా తొలిసారిగా చూచినపుడు వారికి వీరిని గురించి మనసులో కల్గిన భావాలను బట్టి చూడ బడినవారికి కొన్ని దుష్ఫలితాలు కల్గుతాయి. ఆదుష్ఫలితాలు పోగొట్టడమే దిష్టి తీయడం. అటువంటిదే రక్షవిభూతి.

గర్భవతులైన రాణులకు ప్రసవసమయం వచ్చింది. ఆ ప్రసవాన్ని గురించిన ఘట్టమంతా పూర్వకాలంలో తెలుగు దేశంలో పురుళ్ళు పోసుకోవడానికి ప్రతిబింబరచనగా తీర్చి దిద్దినాడు. ప్రతి స్వల్పాంశాన్ని పేర్కొన్నాడు. రాణులకు నొప్పులు ప్రారంభమవుతూనే మంత్రసానులను పిలిపించినాడు దశరథుడు. మంత్రజలము ఇప్పించి, విభూతి పెట్టించినాడు. రక్ష, విభూతి వంటి ఆచారాలనే మళ్ళీ, మళ్ళీ చెబుతున్నాడు విశ్వనాథ. తరతరాలుగా భారతీయ ఆర్ష సంస్కృతి లోని మేలిమినంతా తనదిగా మలచుకున్న తెలుగువారి దైవిక దృష్టిని చిత్రించడమే విశ్వనాథ ధ్యేయం. పూర్వకాలంలో ప్రసవాన్ని సహజమైన ప్రకృతి ధర్మంగా భావించేవారు. దానికి సంబంధించిన వైద్యప్రయత్నాలుండేవు కావు. కాన్పు సహజంగా జరిగే ప్రక్రియ. జంతువులలో కూడా ఇది ప్రకృతి సహజం. సృష్టికదా! ప్రకృతి సహజంగానే ఉంటుంది. అందుకే దశరథుడు రాణుల ప్రసవసమయంలో రక్ష విభూతి వంటి దైవిక సంబంధ ఆచారాలే పాటించి నాడుకాని రాజవైద్యులను పిలిపించలేదు. కానీ మంత్రసానులు వారికి గల శరీర నిర్మాణ శాస్త్రానుభవముతో సహజంగా కాన్పు జరిగేందుకు కావలసిన దోహద క్రియలను సల్పినారు.

"అడుగులు వేయించిరొగిన్ మడతిని కోసల తనూజపంత రసానుల్"
"మెలకువగల వేళ్ళు మలచుచు మంత్రసాములు పట్టినారు కోసల తనూజ"

"చివరకు కనె కౌసల్యా శౌరిన్"–కౌసల్య రాముణ్ని ప్రసవించింది. పుట్టిన వెంటనే ఏడ్వడం పరిపాటి. ఏడ్వని వారిని దాదులు గిల్లి ఏడిపిస్తారు. అది సహజం. ఎందుకంటే శిశువు బ్రతికిందా లేదా ? అని తెలుసుకోవడానికి ఇదొక మార్గం. మంత్రసాని శిశువును గిల్లగానే, శిశువు కెవ్వుమని కేకలిడినాడు. కౌసల్యప్రాణాలు జివ్వుమన్నాయి. మంత్రసానికి మాత్రం నవ్వులూ! పరిహాసాలూ! ఈసందర్భంలో జరిగే ఆచారాలన్నీ పొల్లుపోకుండా వివరించినాడు విశ్వనాథ. పుట్టిన శిశువుపై మంత్రసాని కలినీళ్ళు చల్లి, కదిలించిందని, ఆ శిశువు ఏడ్చినాడని (బాల. అవ 222) శిశువు బొడ్డును కోసే కత్తికి తోరం కట్టినారని, కోసిన బొడ్డు మీద గోటితో విభూతిని మంత్రసాని అదిమిందని, తర్వాత శిశువును బోరు కాడించినారని వర్ణించినాడు. ధాన్యం (గోధుమలు)పోసి, దానిపై పట్టుచీర పరచి శిశువును పరుండ బెట్టి, శిశువు చుట్టూ కొరివి త్రిప్పినారు. కాని విశ్వనాథ

వైదిక కర్మలల్లో ముఖ్యమైనదైన జాత కర్మ పేర్కొనలేదు. శిశువును ప్రసవించినవెంటనే సూతికా గృహము నందే జరుప వలసిన ఈ కర్మ షోడశ కర్మలలో మొదటిది. అదే గర్భవతులైన రాణులకు ఆరవనెలలో సీమంతము చెప్పినట్లు పేర్కొన్నాడు కాని, 'పుంసవనం' అనే వైదిక కర్మను పేర్కొనలేదు. ఇది మగ శిశువే జన్మించడానికి చేసే కర్మ. శ్రీ మహావిష్ణువే కుమారునిగా జన్మిస్తాడని రూఢిగా తెలియడం వల్ల పుంసవనం చెయ్యాల్సిన అవసరం లేదు. ఏది ఏమైనా సాంఘికాచారాలకే విశ్వనాథ ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చినట్లు తెలుస్తుంది. ద్విజేతరులలో, జనసామాన్యంలో, బహుళప్రచారంలో ఉండే ఆచారాలనే విస్తృతంగా పేర్కొనడం వల్ల తెలుగు జాతి కంతకు తన రామాయణాన్ని సన్నిహితం చేయాలనే, జన సామాన్యంలో వ్యాప్తి చెందాలనే సంకల్పం విశ్వనాథ కున్నట్లు ఊహించవచ్చు. కాన్పు జరిగినపుడు బంధువులకు, స్నేహితులకు పసుపు కుంకుమలు, నూనె వంటివన్నీ పంచిపెట్టడం ఆచారం. రాణులు ముగ్గురూ ప్రసవిస్తూనే పసుపు, కుంకుమ, సీకాయ, నూనెలను అయోధ్యలోని ప్రతిఇంటికి (బాల.అవ-260) పంచినారు. అట్లే పురిటిండ్లలో సాగనారమట్టలు, (పులిచింత) పాత చెప్పులను కట్టినారు. బాలింతలు కుంపటితో ఒళ్ళు కాచుకోవడం సాధారణం. అంతఃపురంలోని పురిటిండ్లలో కుంపటిపొగ సుసన్నగా వ్యాపించినదట.(బాల. అవ 261-262) అంతేగాకుండా బాలెంతలు నడికట్టు కట్టుకోవడం, చెవులలో దూది పెట్టుకోవడం, పండ్లకు కప్పు పెట్టుకోవడం,★ ముసుగులు వేసుకోవడం, తలకు నిలువుగా చెవులు మూసుకునే టట్లుగా గుడ్డ కట్టుకోవడం వంటివన్నీ ఆరోగ్యసూత్రాలు. వీటిలో కొన్ని ఇప్పటికీ పాటిస్తున్నారు. అవన్నీరాణులు పాటించినారు. ఈ ఆచారాలన్నీ రామాదులు భవిష్యత్తులో సలిపే రాక్షస వధకు సూచకంగా వర్ణించడం వైశ్వనాథీయప్రతిభ. (బాల. అవ-263) 11రోజులు జాతాశౌచముంటుంది. ఆరోజులలో పూజా దికములు నిషిద్ధము. అందుకే

**"రాజగ్నియందు వేల్వడు, రాజీవాక్షులును రంగరా జావి**
**భ్రాజిష్ణులు గారును రక్షోజేతయె రక్ష పదునొకండు దినంబుల్"**

**బాల. అవ-265**

---

★ పండ్లకు కప్పుపెట్టుకోవడం:- బాలింతరాలి ఆరోగ్యానికి, దంతపటుత్వానికి తయారుచేసిన ఔషదాన్ని పళ్ళకు పెట్టుకోవడం. దీనినే బాలింతకారం అంటారు. పిప్పళ్ళు, శొంఠి, మిరియాలు, లవంగాలు, జాజికాయ, జాపత్రి, తాటిబెల్లం ఇంగువలతో దీనిని తయారుచేస్తారని చరక సంహిత, అష్టాంగ హృదయం వంటి ఆయుర్వేద గ్రంథాలు పేర్కొన్నాయి. ఇది సూతికా వాతాన్ని నిరోధిస్తుంది. స్తన్యవృద్ధిని కూడ కలిగిస్తుంది.

నిత్యకర్మానుష్ఠానము లేనప్పటికీ రంగనాథ అవతారమైన విష్ణువే రక్షగా ఆ 11 రోజులున్నాడట. జాతా శౌచంలోని నియమాచారాలను వర్ణించినాడు. 11రోజుల జాతాశౌచాన్ని నెలపురుడుగా వ్యవహరిస్తారు. ఈ 11 రోజులలో తండ్రి కూడా శిశువును స్పర్శించరాదు. ఇదొక ఆచారం. కానిదశరథుడు శిశువు నెత్తు కోకుండా ఉండలేక పోయినాడు. (బాల.అవ 272) ఆశిశువును రాజు ఎత్తుకోగా ఏడ్చినాడు. మళ్ళీ తల్లి తీసుకోగానే ఏడ్పు మానినాడు. పుట్టిన ఆరు గడియలలో శిశువు తల్లిని తెలుసుకుంటాడనీ, ఆరునెలల తర్వాత గాని తండ్రిని గుర్తించలేడనీ, లోకంలో చెప్పుకొనే విషయాన్ని విశ్వనాథ ఈ సందర్భంలో పొందుపరచారు.

" ఆరు గడియలలో దల్లియనుట తెలియు
నాఱునెలలకు బైదండ్రియనుట తెలియు
ననుట నిజమే శిశువు రాజహస్తమందు
నేడ్చి కౌసల్య చేతిలో నేడ్పు మానె " (అవ-273)

తర్వాత నామకరణం జరిగింది. శిశువు పుట్టిన 12వరోజు నామకరణం చేసినారు. వాల్మీకి కూడా 12వరోజు జరిగినట్లుగా చెప్పినాడు. అదే శాస్త్రయుక్తము. క్షత్రియులకు 12వరోజే నామకరణం చేయాల్సి ఉంది.★ విశ్వనాథ నామకరణఘట్టాన్ని వైదిక తంత్రపు వాస్తవికతతో రసరమ్యంగా చిత్రించినారు. పురోహితుడైన వశిష్ఠులవారు దశరథ పుత్రులకు నామ కరణం చేసే 'వశిష్ఠులు రామచంద్రుడనకముందు దశరథుండు రామచంద్రుండని వ్రాసె'. ఆలస్యముగ వచ్చిన సుమంత్రుండు బియ్యములో చూచి యక్షరములు సరిగా గన్పించక రామభద్రుండని చదివె. (అవ 176) పళ్ళెములో బియ్యము పోసి బంగార పుటుంగరము తో పేరు వ్రాయడం తెలుగువారి ఆచారం. ఆబియ్యం మీద రామశబ్దం వ్రాసినాడు దశరథుడు. ధాన్యలక్ష్మి తన్వరైకలేని ఱొమ్ము మీద రామ నామాన్ని హత్తుకొన్నదట.

---

★ శ్లోకం. దశాహ ద్వాదశాహార్ధమాస మాసాను వర్తయేత్
తద్వర్ణానామ్ క్రమాత్పూర్ణమ పూర్ణ మితరం పునః
- ముహూర్త సింధువు-ధర్మ శాస్త్ర సంగ్రహం.పు-50

బ్రాహ్మణులకు 10 రోజులు, క్షత్రియులకు 12 రోజులు, వైశ్యులకు 15 రోజులు, శూద్రులకు 1 మాసం జాతాశౌచంగా నిర్ణయించబడింది.

భరితవము గా నుండును. ఆ రసము జీవిత మందున్నది. తెలుగుల గృహములలో నున్నది. ఇచ్చట కవిచేసినది పద్యములు వ్రాయుట మాత్రమే". తెలుగునాడులో ఏడాది దాటని పసిపిల్లలను సాయంకాలాలలో ఆరుబయటికి తీసుకొని పోసేయరు. పిట్టలారు నంటారు. పసిపిల్లలకు అది ఒక జబ్బుగా చెప్తారు. దీనిని విశ్వనాథ వర్ణించినాడు. 'వెలిగి గొని పోకుడీ బిడ్డ, బిట్టలారు సంజవేళని తాను కౌసల్యపలుక' (301) అట్లే నిద్రలో వొర్లి క్రింద పడితే 'నేలపావ కొట్టిందనడం కూడా' (305) అటు వంటిదే!

కైకేయి రాముల అనుబంధం వర్ణిస్తూ కైకేయి రాముని దృష్టి తీసిపోసిందని వీపున నేలమన్ను అద్ది చమరించని చెప్తాడు (375) బాలరామునికి తెలుగువాని వేషాన్ని వేయిచినాడు విశ్వనాథ. 'ప్రీతిగ దోవతి మడచి పింజలు వార ధరింపజేసి యంగీ తొడుగన్ వలెన్ బయిలగింపవలెన్ జలతారు పాగ' (346) ధోవతిని పింజలు పోసి కట్టుకోవడం, అంగీధరించడం తెలుగువారి సాధారణ వేషము. ఇటువంటి దేశీయమైన ఆచారాల వ్యవహారాల పట్ల వల్లమాలిన అభిమానం కవికి ఉంది. వాటిని కావ్యంలో ప్రతిబింబింపచేయాలనే తహతహ బాలకాండలో మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పోనుపోను మిగిలిన కాండల్లో ఈ తహతహ తగ్గినట్లు గమనించవచ్చు.

రామాదుల ఉపనయన వర్ణనలలో గూడా తెలుగువారి వైదిక సంస్కృతి, ఆచారాలను వర్ణించినాడు విశ్వనాథ. త్రేతాయుగంలో గౌతమ ధర్మ శాస్త్రం ప్రమాణం. ఆ గౌతమ ధర్మ సూత్రాలలోని భాగాలే చెప్పబడినాయి. (క.వృ.ర.59) ఉపనయనానికి ఉపయోగపడే వటువు యొక్క జందెము చివర కట్టే లేడి చర్మము, వటువు నడుముకు దాగనారతో తాడు పేనికట్టడం. దానినే 'మౌంజీ' అంటారు. పంచ శిఖలు పెట్టడం కూడా ఆచారమే. నడినెత్తిమీద శిఖ. వటువు ఎత్తుతో సమానమైన ఎత్తుతో ఉండే 'అశ్వత్థ దండం', [క్షత్రియులకు, బ్రాహ్మణులకు పాలాశం (మోదుగ), వైశ్యులకు ఉదుంబరం (మేడి)] కన్నులకు కాటుక, నుదుటి తిలకం, బుగ్గన కాటుకలతో కాళ్ళకు పసుపుతో ముగ్ధమనోహరంగా కన్పిస్తారు బాల వటువులు. వటువులు పెద్దలందరికీ మ్రొక్కి భిక్ష అడగడం సంప్రదాయం. తల్లులు ముగ్గురికి నమస్కరించినారు. రామునికి కౌసల్య బంగారు సొమ్ములను భిక్షగా నిచ్చింది. సుమిత్ర దీర్ఘాయుష్కులు వటుదోరమందర్పులు కమ్మని దీవించింది. కైక మాత్రం 'వజ్రపుంఖితమైన వాలుటమ్ము' ను భిక్షగా నిచ్చింది. అపుడు రాముని ఆనందం, కైక సంతోషం చెప్పనలవిగానిది.

"మొగము వింతయై మురిసిపోయెను రాముడు, కైక కన్నులం
దిగము మరింత యింతయయి యేళ్ళులు వారె"

-బాల. అవతార-391.

పైపద్యంలోని ఇంతయై, ఇగము, మరింత ఇంతయయి- అనే పదాలు ద్వారా అవధులు లేనివారి ఆనందం వర్ణించబడింది.

సగర మహారాజుకు అసమంజసుడనే కొడుకున్నాడు. రాజ కుమారుడు క్రూరుడు. వాడు ఊరిలోని బాలురను కట్ట గట్టి సరయూనదిలో వారు చచ్చే వరకు ముంచేవాడు. వారు చనిపోయిన తర్వాత ఒడ్డున నిలబడి రెండిన చేతులు కట్టుకొని వీరమద్దెళ్ళ కేరింతగా రమిస్తాడు. (316) ఇక్కడ 'వీరమద్దెళ్ళ' అనేది తెలుగువారి జానపదీయ మైన ఆచారాంశము. గొల్లలు చేసే జాతర్లలో ఈ వీరమద్దెల పెద్ద ధ్వనితో మ్రోయిస్తుంటారు. దీనినే వీరప్పడోలు (ఈరప్ప అని కూడా) అంటారు. అది వాయిస్తూ విచ్చల విడిగా కేరింతలు కొడుతూ జాతరలు చేసుకొంటారు. విశృంఖలత్వానికి పరాకాష్ఠగా వీరమద్దెళ్ళ కేరింత అనే ప్రయోగం ఉచితంగా ఉంది. ఇట్టి సూక్ష్మమైన ఆచారాంశాలనెన్నింటినో తన రామాయణంలో వివరించినాడు విశ్వనాథ.

అన్నదమ్ముల పెండ్లిండ్లలో ఆడ పడుచులదే ప్రాధాన్యం. అన్ని పనులు నెత్తిన వేసుకొని చేస్తారు. ఆడబిడ్డ లాంఛనాలుగా కట్నకానుకలు పొందుతారు. శ్రీరాముని మహాద్భుత కార్యమైన శివధనుర్భంగాన్ని తెలిపి సీతారాముల కల్యాణానికి దశరథునకు ఆహ్వానం పంపినాడు జనకుడు. శాంతాదేవి, ఋష్యశృంగులకు వర్తమానం తెల్పినాడు దశరథుడు. మార్గ మధ్యంలో అందరూ కలుసుకున్నారు. ఇక్కడ వ్రాయబడిన గద్యం తెలుగువారి ఆచార సంప్రదాయాలను, ఆడబిడ్డ ప్రాధాన్యతను తెల్పుతుంది.

"అంత కౌసల్యయ వచ్చి శాంతను కౌగిలించుకొని ముద్దాడి "తల్లీ! నీవు వచ్చితివి. నా బరువు తీరినది. మాడుపట్టున నింతచమురు పెట్టుటకు, మంగళ హారతి పళ్ళెము పట్టుటకును దమ్ముని దిద్దుకొనుటకు నాడు పడుచువు వచ్చితివ" ని పొంగిపోయె"

-బాల-ధనుస్సు-351.

ఆక్షణం నుండి పెండ్లి ముగిసే వరకు పెత్తనమంతా శాంతదే. ఆమె చెప్పినట్లే అందరూ ప్రవర్తించినారు. దానిని చక్కని అర్థాంతరన్యాసంతో వివరిస్తాడు విశ్వనాథ.

"శాంత కనుసన్ననంబడి సర్వమందు సాధువు ప్రియంబునై యాజ్ఞసాగ,గౌర
వంబుగల యింటికగు నాడపడచు రాక ఎంత శోభాయమానమో యెఱుగబడుచు."

-బాల-ధనుస్సు-352.

మగపెళ్ళి వారికి ఎదురేగి స్వాగత మివ్వడం ఆడపెళ్ళివారి బాధ్యత, ఆచారం. అప్పుడే పానకం బిందెలిస్తారు. వాటిని స్వీకరిస్తేనే పెళ్ళికి అంగీకరించినట్లు లెక్క (-బాల-ధనుస్సు - 357). జనక పురోహితుడైన శతానందుడు మగపెళ్ళివారికి బండ్లు దిగుతూనే చందన చర్చ చేయించినాడు. పానకాల కావళ్ళను వశిష్ఠుడు, దశరథుడు స్వీకరించినారు. ఆబంగారు బిందెలను శాంతాదేవి పైటకొంగు విసరుతూ తీసుకువెళ్ళిందట. ఆడపడుచులకు తెలుగువారి వివాహాలలో నుండే ప్రాధాన్యతను వివరించినాడు. సీతారామ కల్యాణవర్ణనలో తెలుగువారి పెండ్లిలోని వైదిక, లౌకిక సంప్రదాయాలన్నీ వివరించబడినాయి. సామాన్యంగా మగపెళ్ళివారు గర్వంతో ధార్ష్ట్యంగా ఉంటారు. ఆడపెళ్ళివారు వారిపట్ల వినయవిధేయతతో అడుగులకు మడుగులొత్తుతుంటారు. కాని దశరథాదులు జనకుని పట్ల వినయం చూపినారని, అది చిత్రమని చమత్కరిస్తాడు. "మగపెండ్లి వారికి నెదవినయముతోచె చిత్రమది ధారుణిలో" -బాల-కల్యాణ-67.

కల్యాణ మంటప వర్ణనలో తెలుగుదనం వెల్లివిరుస్తుంది. నాల్గువైపుల పండిన గొలలతో గూడిన అరటిస్తంభాలు కట్టబడినాయి. పచ్చిమామిడాకు తోరణాలు, రత్నమాణిక్య దీప తోరణాలు లాజపూర్ణములైన హరివేణి కుండల వరుసతో కల్యాణ మంటపం చూడముచ్చటగా ఉంది. బాల-కల్యాణ-71.

అంతేగాకవేదిక మీద హైమపాలికలు, భద్రకుంభముల వంటి వైదిక సంభార మంతా ఉంది (73). వైదికకర్మలను కూడా వివరంగా వర్ణించినాడు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం వంటివన్నీ ఉన్నాయి (76). స్థాలీ పాకం అరుంధతీ దర్శనం వంటి సంప్రదాయాలను కూడా వివరించినాడు. (98,99) లౌకికాచారాలు, వేడుకలను కూడా బీరువోకుండా వర్ణించినాడు. మంగళ సూత్ర ధారణ, తలంబ్రాలు పోసుకోవడం వంటి అంశాలను తనదైన శైలిలో వర్ణిస్తాడు. అవతారికలో చెప్పుకున్నట్లు నన్నయ తిక్కనలకు మెరుగులు తీర్చిదిద్దుతాననడం ఈ సందర్భంలో గమనించవచ్చు. విరాటపర్వంలో తిక్కన ఉత్తరాభిమన్యుల కల్యాణాన్ని ముఖ్యంగా తలబ్రాలు పోసుకోవడం వంటి అంశాలను మనోహరంగా వర్ణించినాడు. విశ్వనాథ దానికి మెరుగులు దిద్దినాడని చెప్పుకోవచ్చు. తిక్కనలో సూత్రధారణలేదు. కానీ విశ్వనాథ దానిని వర్ణిస్తూ,

"వరసుఖా దశా పరీపాక రామణీయక మెఃఖంగు కచసాన్నిధ్యా
త్తరుమణ ప్రథమ స్పర్శ ప్రరూఢి మెడవలిచె సూత్రబంధనవేళన్".

తలంబ్రాలుగా ముత్యాలు పోసుకున్నారు. దీన్ని మనోహరంగా వర్ణిస్తూ,

"ఎయిపయిలు రెండుమూడు ముత్యాలు నిలిచి సీత పాపటలో జీలుచెమట పోసె,
హత్తుకొని గంధ పూత ముత్యాలు రెండు రామచంద్రుని మేనదారకలు పొలిచె "
-కళ్యాణ-**84.**

సీతాదేవి తలంబ్రాలు పోయడంలో క్రమంగా సిగ్గుతగ్గుతూ ఉండే సూక్ష్మమైన మానసిక స్థితినినిపుణంగా వర్ణించినాడు.

" పది దోసిళ్ళకునొక్క దోసిలి త్రపాపర్యంతమై సేసబ్రా
లొదిగించెన్ జనకాత్మజాత పతిపైనొయ్యారపున్ లజ్జయిున్"-85.

కాని విశ్వనాథ అతిముఖ్యమైన జీలకర్ర బెల్లం పెట్టడం, పాణి గ్రహణం, పాద ఘట్టనం వంటి అంశాలను విస్మరించినాడు. సహజంగా పెండ్లిలో ఏవో తగాదాలు రావడం, గొడవలు జరగడం మొగపెళ్ళివారు అలగడం భీష్మించు కోవడం, ఆడపెళ్ళివారిని బ్రతిమాలి ప్రార్థించి, అలక తీర్చడం వంటివన్నీ ఉంటాయి కాని జనక దశరథుల కుటుంబాల మధ్య ఇటువంటి పరిస్థితి కలుగ లేదు. వారి పరిచారికలకు మాత్రం అలుకుగుడ్డకై తగవులాడుకొన్నారట. అంత మోతాదు తగువులేకుండా జరిగితే పెళ్ళికి శోభ ఉండదని చమత్కరిస్తాడు

## *2.2.2 తాంబూల ప్రదానం :*

తెలుగు దేశంలోని అతిముఖ్యమైన ఆచారం ఇది. ఇప్ప టికీ నిత్యకృత్యంలో బంధువులకూ స్నేహితులకు తాంబూలాలు ఇవ్వడం ఆచరణలో ఉన్నదే. అంతేగాకుండా రాజులెవరైనా ఒకపనికి నియోగించేటప్పుడు తాంబూల మివ్వడం ఆచారంగా కన్పిస్తుంది. ఋష్యశృంగుని నగరానికి తీసుకు వచ్చేందుకు సిద్ధమైన పరిచారికలు, రాజైన రోమపాదునితో ఆ పనికి తమనునియోగించమని, అందులకై తాంబూల మిప్పించమని కోరుతారు. (బాల-ఇష్టి-169) అంతేగా కుండా వివాహాన్ని ఖాయపర్చుకొనడానికి తాంబూలాలిచ్చుకోవటం గుర్తు. దానినే నిశ్చయతాంబూలం, నిశ్చితార్థం అంటారు. రామాదుల వివాహానికి ముందు జనక వశిష్ఠులు తాంబూలాలు పుచ్చుకొంటారు. జనకుడు వశిష్ఠునితో "విచ్చేయుడు బ్రహ్మర్షులు వచ్చాకును, వక్కగొనుడు బ్రహ్మర్షులు మేమిచ్చెదము మాదు కూతుల"(కళ్యాణ-50). అని పల్కినాడు. అట్లే కన్యావరణమనే ఆచారాన్నికూడా వివరించినాడు విశ్వనాథ. వశిష్ఠుడు జనకునితో "రామలక్ష్మణులు వీరు. వీరిద్దరికోసము నీకుమార్తెల సీతోర్మిళల వరించు చుంటి (25,26). మారాజపుత్రులైన భరత, శత్రుఘ్నుల కొరకు, మీ కుశధ్వజు రాజకూతుల మాండవీ, శృతకీర్తులను వరించుచుంటి" అని చెప్పినాడు (48). అంతేగాకుండా వంశవర్ణనం కూడా వైదికాచారమే. వివాహ సమయములో దీనిని ఇప్పటికీ

పొందుపరుస్తున్నారు. జనక దశరథుల వంశ క్రమం మూలపురుషులనుండి వివరంగా వర్ణించబడింది. వశిష్ఠుడు దశరథుని వంశవర్ణనచేస్తాడు (కళ్యాణ-8-25) కానీ జనకుడే తన వంశ క్రమాన్ని చెప్పుకుంటాడు (కళ్యాణ-31-34).

## 2.2.3 రాఘవుల ఇలవేల్పు రంగనాథుడు.

వాల్మీకి రామాయణంలో పట్టాభిషేకసమయంలో కౌసల్య శ్రీరాముని మేలుకోరి విష్ణుపూజ చేసినట్లు చెప్పబడింది. "ప్రభాతేచాకరోత్, పూజాం విష్ణోః పుత్రహితైషిణీ" (అయోధ్య-20-14). ఈచిన్న అంశాన్ని విశ్వనాథ విస్తృతంగా వర్ణించినాడు. రాఘవ కులేశులకు రంగనాథుడు ఇలవేల్పు అయినట్లు, కౌసల్యదైవభక్తి, ఆచారాలు అన్నీ స్వామి పరంగానే వర్ణించబడినాయి. యజ్ఞ సమయంలో వంటకాలన్నీ రంగనాథుని కైంకర్యానికి సిద్ధం చేసిన పూజాద్రవ్యాలతో ఉపమించడం విశ్వనాథ భక్తి తత్పరతకు తార్కాణం. సుమిత్ర కాన్పైన వెంటనే ఇద్దరు బిడ్డలలో పెద్దవానికి గుర్తుగా రంగనాథుని చికిలి తోరణం కడుతుంది. తెలుగు వారి ఆచారాలలో ఉండే ఇలవేల్పుప్రాధాన్యతను చిత్రించడమే ఇది. నిత్య దైవారాధనగా రంగనాథుని కైంకర్యం వంటివన్నీ తెలుగునాటనున్న సనాతన సంప్రదాయాన్ని తెలియజేయడమే. ఈ అంశాన్నే పుట్టపర్తి నారాయణాచార్యులు కూడా తన జనప్రియ రామాయణంలో అనుకరించి నాడు. అట్లే విశ్వనాథ చిత్రించిన మరికొన్ని ఆచారాలను పరిశీలించవచ్చు. విశ్వామిత్రుడు మేనక మోహంలో పడి తపస్సు పాడుచేసుకొని భ్రష్టుడైనాడు. తర్వాత విషయం గ్రహించి పశ్చాత్తాపం చెందినాడు. "ఒకనాడు ప్రొద్దున నాశ్రమ పురస్థతరుణనారికేళ వలయంబుల లెక్కబెట్టి పదియేండ్లా భళి!"-బాల -ధను -200 -201. అని తనుమేనకతో కలిసి సుఖించిన కాలం పది సంవత్సరాలుగా తెలుసుకొన్నాడు. కొబ్బరి చెట్ల బోదెపై ఏర్పడే వలయం ఒక్కొకటి ఒక సంవత్సరానికి గుర్తుగా లెక్కించే పూర్వీకుల పద్ధతిని విశ్వనాథ పరిచయంచేసినాడు.

కష్టాలు వచ్చినపుడు ఆపద మ్రొక్కులు మొక్కుకోవడం గ్రామదేవతలకు బలులిస్తామని కల్లు, మాంసం పెడ్తామని మొక్కుకోవడం, నదులు, చెట్లు, పుట్టలకు మొక్కుకోవడం వంటివన్నీ జానపదాచారాలు. గ్రామీణ సంస్కృతీ ప్రభావం విశ్వనాథపై ఎక్కువగా ఉన్నందువల్ల ఇటువంటి జానపద ఆచారాలను కూడా చిత్రించినాడు. రాముడు అరణ్యవాసానికి పోతూసాకేత పురానికి ఎదురుగా నిలబడి "తల్లీ! యోపురీ నిన్విడెదనమ్మా, నాదుకై మోడ్పుగ వీనిగైకోగదే" (అయోధ్య -ప్రస్థాన-378). అంటూ నమస్కరిస్తాడు. అంతే గాక సాకేతనగర శృంగాటకాలను, సౌధరాజవ్రాతాలను, గృహ దేవతా కోటిని, రాజ్య లక్ష్మిని కాపాడే

దేవతలందరికీ, వనవాసం ముగించి తిరిగి వచ్చినపుడు నీకు బలులిస్తామని మొక్కు-కుంటాడు. "మలులవత్తును వత్తును, మలులవత్తు, వత్తు మీ అందఱకు బలులిత్తు మరల, మలువిపోబోకుండి నన్ను మమత జేసి ఇన్ని నాళ్ళులు మన్నించుచున్న నన్ను" – (అయోధ్య-ప్రస్థాన-378). సీతాదేవి గంగానదిని దాటుతుండగా పడవ నడిమి పాయను చేరినపుడు, నమస్కరించి ఇట్లు ప్రార్థిస్తుంది.

"ఈ రఘుపుత్రులిద్దరును నేను, నరణ్యనితాంత వాసముం
బూరితి జేసి బద్రముగా బ్రూర్ణ మనోరథవృత్తినింటికిం
జేరదమేని, మ్రొక్కెదను, జేరలబాయసమిత్తునీకు, హా
లార సమిత్తునీకు, బలలంబు నొసంకెదనీకు వాహినీ!"

"వెయ్యావుల్ ధరణీసురావలికి, నర్పింతున్ గటాక్షింపవే!
నెయ్యిం బప్పును బైడియన్నమును, దింపింతున్దయన్జూడవే
ముయ్యేరా! భవదీయతీర నివసత్పుణ్యాశ్రమస్థుల్ ఋషుల్
దయ్యంబుల్ సకలంబు వారలకు సంధానింతుబ్రేయోబలుల్"

– అయోధ్య-ప్రస్థాన--453, 454

అరణ్యవాసం పూర్తిచేసి సుఖంగా తిరిగివస్తే నీకు నీతీరంలో నివసించే ఋషి దేవతాగణానికి బలులిస్తానని మొక్కుకుంది సీత. జానపదీయం కాని ఒక వైదికాచారాన్ని కూడా పేర్కొంటాడు. గంగానది పరమపూజ్య కాశీవంటి పుణ్యక్షేత్రములకు వెళ్ళిన వారుగంగాజలాన్ని చిన్న చెంబులలో తీసుకొని తెచ్చి నిత్య దేవతార్చనలో ఉంచి పూజాదికములు చేయడం వైదికాచారం. ఆవిషయం కూడా గంగతో చెబుతుంది సీత.

"చిన్నికులశంబులందున నిన్నునించి యమ్మా!
రఘురామ పూజాగృహంబులందు,
శ్రీసహస్రనామార్చన చేతునీకు నీవు దయ
జూడుమమ్మ ధునీమ తల్లీ" **Ibid-455.**

యమునానదిని దాటేటప్పుడు కూడా సీతాదేవి, "గంగకిచ్చినట్లే నీకు కూడా వేయి బలులు అర్పణచేస్తాన"ని మొక్కుకుంది (517) సీతారామ లక్ష్మణులు పెద్ద మర్రిచెట్టును చేరుకొంటారు. అప్పుడు సీత ఆచెట్టుకు నమస్కరిస్తూ, వారు తిరిగి వెళ్ళునపుడు "నీదు శాఖావృతమైన నీడల సుఖంపడుప్రాణులకున్ మహాబలుల్ పూవులు, పండ్లనిత్తు, దయబ్రోవవే" -(531) అనివేడుకొంటుంది. యుద్ధకాండలో సీత,నాగపాశబద్ధులై మూర్ఛ పడిన రామలక్ష్మణులను గురించి తెలిసికొని, దుఃఖిస్తూ, వారు ఆబంధాల నుండి

బయట పడితే ఏ అగ్నిహోత్రుని సాక్షిగా తాను రాముని పెండ్లాడిందో ఆ అగ్నిహోత్రునికి ఆహుతి అవుతానని మ్రొక్కుకుంటుంది. ఇది జానపదుల్లో ఉండే నిప్పుల గుండంలో నడిచే ఆచారాన్ని ఆధారంగా వర్ణించబడింది. అంతేగాక సీత అగ్నిప్రవేశానికి ఒకహేతువుగా కూడా ప్రతిపాదించబడింది. కథలో రాబోయే సంఘటనలను సూచిస్తూ, వాటికి కార్యకారణ సంబంధం కల్పించడం విశ్వనాథుని విలక్షణ శైలి.

ఈ విధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో తెలుగువారి సాంఘిక, వైదిక, జానపద ఆచారాలను విస్తృతంగా రసనిర్భరంగా చిత్రించి, తెలుగువారికి ఇది తెలుగు రామాయణమే అనేట్లుగా తన కావ్యాన్ని సన్నిహితం చేసినాడు.

★★★ ★★★

## 2.3 ఆహార పద్ధతులు-ఆతిథ్యము

తెలుగువారి ఆహార పద్ధతులను, ఆతిథ్యమర్యాదలను సందర్భోచితంగా విశ్వనాథ తన రామాయణ కల్పవృక్షంలో హృద్యంగా వర్ణించినాడు. అతిథి మర్యాదలలో మజ్జీన భోజనాలు ముఖ్యం. తెలుగువారి ఆతిథ్య ప్రియత్వం ప్రసిద్ధమైంది.

"ఆతిథ్య గౌరవంబు
స్వాతంత్ర ప్రియత స్వల్ప సంతోషము దు
ర్నీతి విహీనత నైద్యా
పేతత్త్వము నంధ్రులందు ఏర్పడు గుణముల్."

–తెలుగు మెఱుగులు పు.5 11

ఋష్యశృంగునకు వారాంగనలు తమదగ్గరున్న తినుబండారాలను వేరే రకమయిన పండ్లుగా వ్యవహరిస్తూ ఇచ్చినవన్నీ తెలుగువారి వంటకాలే. లడ్డను, జిలేబీలను ఇచ్చినారు. లడ్డను అడవి నెవుళ్ళ గ్రుడ్ల గా భావిస్తాడు ఋష్యశృంగుడు. అట్లే జిలేబీలను విచిత్రవములైన ఇప్ప పువ్వులని అనుకొంటాడు. అవితిని వాటి రుచికెంతో ఆనందపడి ఇంకా మీ ఆశ్రమంలో ఇట్టి విచిత్రములైన ఆనందాలెన్ని ఉన్నాయో తప్పక వచ్చి చూస్తానని అంటాడు. వెంటనే నెఱజాణలైన వారాంగనలు మా ఆశ్రమానికి వస్తే ఇంతకన్న గొప్ప ఆతిథ్యాన్ని ఇస్తామని అతనిని ఆకర్షిస్తారు (-బాల-ఇష్టి-186,187). ఋష్యశృంగుని పిల్చుకొని రమ్మని వశిష్ఠుడు దశరథునికి చెపుతూ ఆఋషిని తొలి ఈత ఈనిన ఆవుపాల జున్ను గడ్డ వంటివాడని పేర్కొంటాడు (ఇష్టి-213)

యజ్ఞ నిర్వహణా ధురంధరుడైన వశిష్ఠుడు యజ్ఞ కాలంలో 'అన్న సంతర్పణ' చేయవలెనని ఆజ్ఞాపిస్తాడు.

అట్లే పల్లెలనుండి వచ్చేవారందరికీ ఏవేళయైనా సరే పిల్లా, మేకా అనుకోకుండా అన్ని రకాలైన పదార్థాలను కొల్లలుగా పెట్టవలెనని, పెట్టునపుడు విసుగుకోవడం, కోపంతో విదల్చటం చేయరాదని వశిష్ఠుని కఠినశాసనం. వచ్చిన వారంతా మధురసాన్నాలను, భక్ష్యాలను సుష్ఠుగా తిని త్రేన్పుచూ పోవలెనని, తగు ఏర్పాట్లు జరుగవలెనని వశిష్ఠుని ఆదేశం (బాల-ఇష్టి-294,295). అశ్వమేధయాగంలో జరిగిన సంతర్పణ, తెలుగువారి గృహస్థధర్మము, ఆతిథ్యము యొక్క సొగసు మనోహరంగా కన్నులకు కట్టినట్లు వర్ణించబడింది.

"పని ఎంత ప్రొద్దు వేళను దల్పు తట్టిన చిటికలో వచ్చి తీసెదరు తలుపు,
మంచి తీర్థంబును గొంచెమిత్తురె యన్న దియ్యని మజ్జిగ దెచ్చియిత్తు,
రరుగుల నిదురింతుమన్నచో తాము నిద్రించు మంచము ద్రక్క దెచ్చియిత్తు,
రప్పు! పిల్లకు వేళ తప్పు భోజనమున కన వండిపెట్టుదు రప్పుడే,
అపురంబున పురుషులు నంగనలును దమ ధరాపతి యజ్ఞ విధానవేళ,
చామె గేస్తులై వచ్చునందఱును దమకె అతిథిలన్నట్లు గౌరవమాచరింప".
-బాల-ఇష్టి-316.

యజ్ఞ దర్శనార్థం వచ్చే పరదేశీయులను పరప్రాంతీయులను సాకేతపురప్రజలు తమకే అతిథులన్నట్లుగా గౌరవిస్తున్నారు. రాజుకు, ప్రజలకు ఉండే అనుబంధం ఆత్మీయత కూడా దీనివల్ల వ్యక్తమవుచున్నది.

యజ్ఞ వాటికకు వెనుక భోజన శాలలు నిర్మించినారు. పందిళ్ళు వేసి బంతులు తీర్చినారు. సనాథలు, అనాథలు అనే భేదం లేకుండా అందరూ గర్రున త్రేన్చి త్రేన్చి గోవిందలు కొట్టుతూ చిన్న పిల్లలకు పొట్టలు నిండా కుక్కుతూ భోజనము చేసినారు. ఈ సందర్భములోని వర్ణనంతా తెలుగు నాటి జరిగెడి పెద్దపెద్ద సంతర్పణలను మనోహరంగా చిత్రించడమే.

"విస్తరి మీద వంగబడ వేయక మానెదరేమొ సూదకుల్
విస్తరి పైని వంగుటకు వెన్నును వంగదు పొట్టవంగదున్
హస్తము లడ్డుముంచిన నాగక వడ్డన చేతురన్నియున్
గ్రస్తిగనట్లె తిందురు రొగాదనగ లేక క్రతుప్రసాదముల్" -బాల-ఇష్టి- 336.

తెలుగు వారి ఆహార పదార్థ విశేషాలను ఈ విధంగా వర్ణిస్తాడు.

"ఇప్పుడె గుండిగ దిసి యుగురబెట్టిరి బొడిబొల్పాడున యన్నమును దినుండు
పూర్ణమ్ము లేకుండ బుసుకులుగా జేసితిమి కరకరలాడు తినుడు పిని
గాలుచునున్నది కాబోలు క్షీరాన్నమిదె దొన్నెలను దెచ్చియిత్తుమండు
డిది గడ్డపెరుగు మీరింక గొంచెము వేసికొనవలె జలువ చేయును గదండి
యనుచు బతిమాలి బతిమాలి యవనినాథ సూదకులు కొల్లలుగ దెచ్చి మాఱియాయ
నన్నమును నాదరంబున దిన్న కడుపులెన్న నెడదలు నుబ్బిపోయెదరు జనులు"

"పాకము రమ్యము నాదర పాకమ్మది రమ్యతరము ప్రాకృత్కృత పరీ
పాకమ్ము రమ్యతమమని వాక్కులకందని పొగడ్త పట్టుదురు జనుల్"

బాల–ఇష్టి– 337, 339.

పైన పేర్కొన్న ఆహారపదార్థాలన్నీ శ్రీరంగనాథ ప్రభు పవళింపు సేవకై భద్రపరచినట్టి సంచారపములుగా చెప్పడంతో వాటికి ఎంతో పవిత్రతను చేకూర్చినట్టయింది. అన్న రాశులను సన్నజాజులుగా పప్పును (సూపము) గంధం తీసినట్లు, ఎర్రవాలుగా వేయించిన అప్పడాలు పునుగు కుంకుమ కుప్పపోసినట్లు, పంగుపండుల పేళ్ళ పరుగు చోష్యపు వాసనలు అత్తరులు పలికించునట్లు రంగనాథుని సేవకు సిద్ధమయినవి. అక్కడి భోజన ఏర్పాట్లు అతిథి మర్యాదలు చెప్పుకొనుటకు మాటలు చాలవని ప్రజలందరూ – గ్రామీణులు, నాగరికులు, భూమీంద్రులు – సంతోషంతో చెప్పుకోవడం దశరథుడు విన్నాడు.

విశ్వామిత్ర చరిత్రలో వశిష్ఠుడు విశ్వామిత్రునకు, సైన్యానికి ఇచ్చిన ఆతిథ్యం వశిష్ఠుని హోమధేనువైన 'శబల' పాలు ఆహారపదార్థాలుగా మారటం తెలుగు వారి ఆతిథ్య మర్యాద, ఆహార పద్ధతులు ప్రతి బింబిస్తున్నాయి. విశ్వామిత్రుడు తన ఆశ్రమమున ప్రవేశిస్తూనే వశిష్ఠుడు స్వాగతం పల్కి ఆసనమిచ్చి కంద మూలాదులను సమర్పించి, అభ్యాగత పూజ చేసినాడు. అంతేగాక నీవు అతిథి శ్రేష్ఠునివి, నీకు నీ సేనకు ఆతిథ్యమిస్తానని శబలను పిల్చి లేహ్య, చోష్య పానీయములు, రసాన్నములతో ఆతిథ్యము నెరుపుమనగ

"అని వశిష్ఠులు చెప్పిన యంతలోన గామధేనువు పాల్కారి కారి
పడెలు పడెలు గట్టిన పడియ పడియ కుల్యకుల్యగ జారిన కుల్యకుల్య" –

"ఒకటి అన్నపురాశి, మఱొక్కటి భక్షముల రాశి యొక్కటి సూపం
బొక్కండిక్షురసాపగ, యొక్కడు దధికుల్య, మధునవోజ్జ్వల యొకడై" –

"ఒక పడియ ఘ్రిదిలి గుడమై ఒక సగమును షాడబంబులొక సగమైనన్
జకితులు విశ్వామిత్రుని సకల చముపు మృష్టభుక్తి సంతర్పితులై" –

బాల–ధనుస్సు–68,69,70.

అరణ్యకాండలో అడవులలో నివసించే మునుల ఆహారపుటలవాట్లను వర్ణిస్తూ బాగా మాగిన రేగు పండ్ల గుజ్జును తీసి దానిలో 'ఇంగుదినూనె' తో పోపు (తిరుగు మోత) పెట్టడం వల్ల వచ్చిన సువాసనలు దూరంగా వ్యాపించి అక్కడ మున్యాశ్రమం ఉన్నట్లు తెలియజేస్తుంది అంటాడు. (అరణ్య - దశ వర్ష - 151). అట్లే అగస్త్యుని కథలో ఇల్వలుడు అగస్త్యునకు భోజనం పెట్టే సందర్భంలో అరటి ఆకు వర్ణన ఉంది. తెలుగువారికి ప్రీతిపాత్రమైన అరటాకులో భోజనం ప్రసిద్ధమైన విషయమే. నిత్యకృత్యంలో వీలుకాకున్న పెండ్లి, పండుగలు, పబ్బాలు, మొదలైన ప్రత్యేక సందర్భాల్లో అరటి ఆకులోనే భోజనం చేయడం తెలుగువారి అభిరుచి భోజనం చేసే అరిటాకు ఎట్లా ఉండాలో శ్రీనాథుడు హృద్యంగా వర్ణించినాడు. "మొగివిరిసి, కరకు గూడక పగులక, వెడలువును నిడుపు పసిమియుగల తేజగురరటాకులు పెట్టిరి". విశ్వనాథ కూడా భోజనం చేయడానికి అరిటాకును శుభ్రం చేసుకోవడం, సిద్ధం చేసుకోవడం వంటి సూక్ష్మాంశాలను కూడా వర్ణించినాడు.

**"తన అమస్థానమ్మైనంత మువికి వరటి యాకు వెన్నుదీసి కొపాకుపెద్ద, వెలువు వంతటి ఆకువేసి జలమింత చరచి వండిన వాతాపి యెలిచి బెట్టి"**

- అరణ్య - దశవర్ష - 277.

అగస్త్యుడు సీతారాములకు ఆతిథ్యమిస్తూ గత రాత్రి సుఖంగా నిద్రించి నారా? తన ఆశ్రమం కొత్తనిపించలేదా? అని అగ్నులు బాగా జ్వలించెనా? అని విచారించడం ఆ మహర్షి ఆతిథ్యానికి ఉదాహరణ (-363) వశిష్టుడు యజ్ఞ నిర్వహణలో భాగంగా ఆతిథ్యమర్యాదలకు ఎంతో ముఖ్యస్థానాన్నిస్తాడు.

**"ఈ దేశ మ్మీకులమను భేదమ్ములు లేకయుండ వివిధ జనముల్ మోదము పొందగ సత్కారాదరములు కల్గజూడు మా శ్రద్ధ మెయిన్" (బాల - ఇష్టి - 299)**

అని సుమంత్రుని ఆదేశించినాడు.

కార్త వీర్యార్జునుడు తన ఆశ్రమానికి వచ్చినపుడు జమదగ్ని వారికిచ్చిన ఆతిథ్యం వర్ణిస్తూ ఆ ఆశ్రమ ధేనువు రాజునకు సైన్యానికి "అచ్చమైన మన్ననతో నెయ్యి, పెరుగు, అన్నము వాయలుగా సిద్ధపరచింది. వారంతా తిన్నంత తిని, పారవేసినంత పారవేసి గుర్రున త్రేన్చినారట" - బాల - ధనుస్సు - **448,449.**

భరతుని పరివారాని కంతటికీ భరద్వాజ మహర్షి చేసిన అతిథి సపర్యలు, భోజనాదిక వర్ణనలతో తెలుగుదనం ముప్పిరిగొనింది. భరద్వాజుని విందు ఒక అద్భుతం కదా! అచ్చరలు వచ్చి ఆడినారు. దేవభోగాన్ని పొందినట్లు పరివార మంతా భ్రాంతి పొందినారు. అదంతా తన తపశ్శక్తితో భరద్వాజుడు సృష్టించినాడు. "ఈ బడుగు బాపడింతటి యీ బంధుర సైన్యమునకు నేమాతిథ్యం బూబకు సంతానం బనుకోబోకుము, సైన్యమెల్లగొని రావయ్యా" (160). 'ఏగుమింత సైన్యమును దెమ్ము, మారాడజనదు' (161). అని చెప్పి, భరద్వాజుడు తన మంత్రప్రభావంతో అప్సరసలను, తుంబురు, హాహా హూహూ వంటి గంధర్వులను, కల్పవృక్ష కామధేనువులను పిలిపించి వారందరితో భరతుని సైన్యాన్ని సేవింపజేసినాడు (-163,164,165). పదార్థాలను వర్ణించడంలో కూడా తెలుగుదనాన్ని ప్రదర్శించినాడు విశ్వనాథ.

"చిన్నారి తొడిమల పన్నీరు పూవుల నునుపైన సన్నయన్నంబుతోడి
క్రొక్కారు తోటల చకోలు వెన్నెలు నలువైనవగు వ్యంజనములతోడి
నాసాబిలంబులు మోసాల కెదురెక్కించను గుబాళింపు చోష్యములతోడి
బంగారు రంగుల పొంగారు తావుల సర్వవిధాల భక్షములతోడి
రసనమూఅగc బచ్చళ్ళ పసల తోడి కూడ మీగడ పెరుగులతోడి పాత్ర
పార్శ్వములను గంధాగురు ప్రకట దివ్యధూపములతోడి క్రొత్త విందులును గుడిచి"

అయోధ్య- అనసూయ- (-172).

పైన వర్ణించిన క్రొత్త విందు తెలుగు వారి విందుభోజనమే! సన్నయన్నం, వ్యంజనములు, గుబాళింపు చోష్యములు, భక్ష్యములు, పచ్చళ్ళు, మీగడ పెరుగు, అన్నీ తెలుగు వారి భోజనమే. అంతేగాకుండా విస్తళ్ళ ప్రక్కన "గంధాగురు ప్రకట దివ్యధూపములు" తెలుగువారి పెళ్ళిలో కన్పించే ఆచారం. వేడుక (ముఖ్యంగా బువ్వపు బంతిలో). ఇటువంటి భోజనం తర్వాత ఉండాల్సిన తాంబూలం ఎట్లుండాలో వర్ణిస్తాడు. తాంబూల చర్వణం ఒక భోగం. రసికతకు చిహ్నం. అందులో వాడేవరిమళ ద్రవ్యాలన్నీ ఔషధ గుణాలు కల్గి యున్నవే. ఇందులో ఆరోగ్య శాస్త్రం కూడా ఇమిడి ఉంది. జీర్ణశక్తిని వృద్ధి చేస్తుందీతాంబూలం. దాన్ని భరతుని సైన్యం సేవించింది. అంతేగాక క్రొంజిగురుల్ వెన్నెల వత్తులైన దేవతా స్త్రీలు "శృంగార లీలారసానుగోహలా పరి చర్య గంధముల్" వారి శరీరాలకు పూసినారు. ఆహా! ఎంతటి వైభవం! భోగం! ఈవిధంగా భరద్వాజుని విందు అంతా తెలుగు వారి విందునే తలపిస్తున్నది.

## 2.4 బంధుత్వాలు - ఆప్యాయతలు - ప్రేమలు.

వెనుకటి ప్రకరణాలలో సంఘానికి సంబంధించినవి వివరించబడినాయి. ఈ ప్రకరణంలో కుటుంబాలలోని అనుబంధాలను వివరిస్తాను. విశ్వనాథే స్వయంగా చెప్పుకున్న మాటలవల్ల తెలుగువారి కుటుంబాలలోని బంధుత్వాలను, అనుబంధాలు, ప్రేమలు, ఆప్యాయతలు వాత్సల్యము మొదలైన సాంఘికాంశాలను తత్తదుచిత సందర్భాలలో పరమరమణీయంగా చిత్రించినట్లు తెలుస్తుంది. బాలకాండలో అశ్వమేథయాగానికి ఆహ్వానించేందుకు రోమపాదుని రాజ్యానికి దశరథుడు సకుటుంబంగా వెళ్ళిన సందర్భంలో రోమపాద దశరథుల మధ్యగల అనుబంధం, స్నేహంగా హృద్యంగా వర్ణించబడినాయి. దశరథుని గురించి రోమపాదుని భావం వివరిస్తూ విశ్వనాథ "బ్రహ్మర్షియైన వశిష్ఠుడే నిత్యం దశరథునికి సమీపవర్తిగా ఉండటంతో దశరథసములైన రాజులేలేరు. అట్టి దశరథుడు తనకు స్నేహితుడు కావడం, తనకోసం రావడం మహద్భాగ్యంగా భావించినాడు రోమపాదుడు". దశరథాదులను ఎదురేగి స్వాగతం ఇవ్వడం, వారు, వీరు కలుసుకోవడం మేల్మర్యాదలను సూచించినాయి. రోమపాదునికి అల్లుడైన ఋష్యశృంగుడు రోమపాదుని స్నేహితుడైన దశరథుని కూడా సగము అల్లుడౌతాడట. ఇక్కడొక ముఖ్యవిషయం గమనించవలసి ఉంటుంది. ఋష్యశృంగుని భార్యయైన శాంతాదేవి. దశరథ కౌసల్యల కుమార్తె. ఆమెను అంగరాజైన రోమపాదునకు పెంపుడిచ్చినారు. ఇదొక చమత్కారం. సంతానమేలేని దశరథుడు ఉన్న ఒక్క కూతురును పెంపుడు కివ్వటమేమి? దీని విశ్వనాథ సమాధానం.

" లేక లేక ఒక ఆడపిల్ల కలుగగా నామెను పెంపుడిచ్చి వీరు రామభజన చేయుచూ కూర్చున్నారు కాబోలు. ఇది యొక యాశ్చర్యకరమైన సంఘటన. ఆపరిస్థితులు మనకు తెలియవు" -క.వృ.ర- 19.12

ఎన్నాళ్ళకో తల్లి, తండ్రీ, కూతురు ముగ్గురూ కలుసుకున్నారు. దశరథుడు శాంతనుజూచి, ఆమెకు తన కన్న తండ్రిని తలచుకుంటే బాధ కల్గుతుందని దానితో తనకు దత్తాపహరణ దోషం వస్తుందేమోనని భయపడుతున్నట్లు తెలుపుతాడు. దశరథరోమపాదుల మైత్రి తొలుతటి జన్మమైత్రిగా పేర్కొంటూ, తనకు నమస్కరించడానికి ముందుకు వంగుచున్న రోమపాదుణ్ణి "ఇదిగో, యని కంటనదల్చి కౌగిటంగొన్నాడు". దశరథుడు వారిద్దరు సమోహ్మాద బాష్ప నేత్రులైనారు. దశరథుడు ఏడెనిమిది రోజులు మిత్రునితో గడిపి, తను పుత్రార్థం అశ్వమేథం చేయబోతున్నానని, దాని నిర్వహణకు ఋష్యశృంగ మహర్షి

అనుగ్రహిస్తే శీఘ్ర ఫలితం కల్గుతుందని, నీమైత్రి ఫలితంగా ఆ ఋషిని, శాంతను దయతో నావెంట పంపమని చెప్పినాడు. అట్లే క్రతువు ప్రారంభమైన తర్వాత ఆహ్వానం పంపిస్తాను. నీవు సకుటుంబ, సపరివార సమేతంగా రావలసినదిగా ప్రార్థిస్తాడు. దీనికి రోమపాదుడు, ఋష్యశృంగుడు తనకల్లుడు కావడం, ఇపుడాయన కోసం దశరథుడు రావడం ఇదంతా దైవనియతిగా చెప్పుతూ 'శాంత ముందుగా నీ కూతురే గదా'! నీకూతురు, అల్లుడైన వారిద్దరినీ "నే పంపించుటే మున్నదో హాస్యంచే గదా నీవు నర్థివై నేనా దాతనో మిత్రమా! నాయాజ్ఞనేమున్నది కొంచుబొమ్మని" పల్కినాడు. అపుడు దశరథుడు పరమప్రీతుడై.

"సుఖమో దుఃఖమో ముఖస్తుతులు గావు నిన్నుబోలు నమృత డొ
సఖుడొక్కడున్న నీ దృశ ముఖంబు లొక వేయి అశ్రమంబుగ నెగ్గునే"
- బాల-ఇష్టి-240.

అని పల్కినాడు కౌసల్య - శాంతల మధ్య గల తల్లీ, కూతుళ్ళ సంబంధం కైకేయి సుమిత్ర లకు శాంతపై గల వాత్సల్యం హృదయంగమంగా వర్ణించ బడింది. శాంత కౌసల్యలు ఒకరినొకరు కౌగిలించుకోవడం రెండు లతలు పెనవేసుకొన్నట్లున్నాయి. మందహాసములతో రహస్యములైన ప్రశ్నయోక్తులతో వారిద్దరి అనుబంధం మధురంగా ఉంది. కౌసల్య తన నగలెల్ల తీసి శాంత నలంకరించినదట. ఆ ఆభరణాలతో శాంత ప్రకాశిస్తూ, తిరుగాడుతూ ఉంటే కౌసల్యచూపులు కూడా సమోత్సుకతా సమార్ద్రములై శాంతవెంట ప్రసరించినాయి. అంతఃపురస్త్రీలందరు ఒకరినొకరు ఆదరించుకోవడం, సరసంగా పలుకరించు కోవడం, ప్రేమ గర్భితములైన హృదయాలను వెల్లడిస్తూ, ఎదుటివారి దునోభీష్టాల నెఱిగి కానుక లివ్వడం, వంతులు వేసుకొని ఒకరితోనొకరు రసార్ద్రమూర్తులై ప్రేమను పంచుకోవడం వంటివన్నీ చాలా నిపుణంగా వర్ణించబడినాయి.

"కౌసల్య ఒడిలోన గాని కూర్చుండదు జడ సుమిత్రయెకాని ముడువరాదు
కైకేయితో గాని కైలాగుబూనదు వారితో గాని నవ్వంగరాదు
తన సుతుల్ గౌసల్యగనుక ముద్దాడనిచ్చు, సుమిత్ర గనుక గ్రుచ్చుకొననిచ్చు,
కైకేయి గనుక చిక్కని ముంగురులుపాయగా దీయగా నిచ్చు గరుదులాడి"
-బాల - ఇష్టి - 329.

శాంత, ఋష్యశృంగులను పిల్చుకొని వచ్చే ప్రయాణం పూర్వకాలం ప్రేమగల బంధువులు బండ్లలో ప్రయాణం చేయడాన్ని తలపిస్తుంది. ఇది విశ్వనాథ తన చిన్ననాటి అనుభవంగా వర్ణించినాడు. శాంత, ఋష్యశృంగుల రథం ముందు సాగుతుంటే, వెనుక దశరథుని రథం, రాణులరథాలు. వారు వీరు మాట్లాడు కుంటూ వెనుకబడి పోయినారు. సాకేతపురస్త్రీలు సౌధాగ్రవములనుండి,

గవాక్షముల నుండి శాంత, ఋష్యశృంగులను చూచి శాంతను గురించి పల్కిన మాటలు రాజు కూతురుపై వారికి గల ఆదరాభిమానాలు తెలుస్తున్నాయి. (-251) అట్లే అంతఃపురంలో అడుగిడినప్పుడు రాచస్త్రీలందరు శాంతను ముట్టిముట్టి ఒకసారిగా కుశలప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమాదరించడం పరమ రమణీయఘట్టం. శాంతను "ఎండలో బడి వచ్చినావు స్నానంచేసి విశ్రాంతి తీసుకొమ్మని, ముఖమెంతవాడినదో అని, పుట్టినిల్లు విడచి వెళ్ళిన నిన్ను జూచి చాలా రోజుల యిండ"ని పల్కిన పల్కులన్నీ తెలుగు వారి బంధుత్వ మర్యాదలను, ప్రీతి, ఆదరాభిమానాలను కనులకు కట్టిస్తున్నాయి. అంతలో కౌసల్యవచ్చి నీ సుఖమే నా సుఖమని పలికి, ఆమెకు కావలసినవన్నీతెప్పించింది. సుమిత్ర ఉప్పొంగు నవ్వులు నవ్వుతూ శాంతను అలంకరించింది. కైకేయి సంతోషంతో అల్లుడు, ఆడబిడ్డకు పడక గదులను ఏర్పాటుచేసింది. (-251-253-255).

ఇదంతా ఆడ బడుచుకు పుట్టినింట్లో జరిగే ఆదర మర్యాదలును, వ్యక్తీకరిస్తుంది. యాగానికి జనకమహారాజును సుమంత్రుడే పోయి ఆహ్వానించి, పిల్చుకొని రావడం ఉచితమని అట్లే దశరథుని మామగారు, బావమరది, బంధువుల నెవరినో పంపి పిలువకూడదని వశిష్ఠుని ఆజ్ఞ. అంతేగాక శాంతా దేవి తండ్రియైన రోమపాదుణ్ణి, రాజ్య వర్తక ప్రభువైన దాశరాజును, గుహుణ్ని కూడా సుమంత్రుడే పోయి పిలువవలెనని వశిష్ఠుని ముదల. చివరగా ప్రేమ పాత్రులైన సింధుసౌవీరులు, సౌరాష్ట్రులు, దాక్షిణాత్యులైన రాజులను, మెత్తని గౌరవమిచ్చి పిలువమని వశిష్ఠుడు చెప్పినాడు. దశరథునికి దేవాసుర సంగ్రామంలో సహాయం చేసిన మంచి మిత్రుడు జటాయువు దక్షిణా పథంలో ఎక్కడో నివసిస్తున్నాడు. అతనికి ఆహ్వానం ఎట్లు పంపిస్తావో తెలియదుకాని, తప్పనిసరిగా పంపవలెనని వశిష్ఠుడు తెల్పినాడు.

యజ్ఞానంతరం జనక రోమపాదాది బంధుజనులందరూ తమతమ పురములకు పోతామని చెప్పునపుడెల్లా ఎదో ఒక మిషతో వారిని పంపలేదు.

"జనకుడు ప్రతిదినమును దాఁజనెదననగ రాజు రేపు చనవచ్చు ననెన్
దినదినము రోమపాదుడు జనెదనమున్ రాజునేడె చనవలనెననున్"
"వారలు పోదమంచు నరపాలునితో ననునట్టిమాట ధా
త్రీ రమణుండు క్రొత్త నవరించు నపూర్వములైన భోగముల్
వారలు రెండునాళ్ళు నరపాలునితో ననరిట్లు రోజులున్
వారము లేగ వారు పడవాళ్ళను బంపిరి సైన్యయుక్తులన్" అవతార-132,133

చివరకు రాణులు గర్భవతులైనారన్న వార్త తెలిసింది. అపుడు జనకుడు పోతాననగా దశరథుడు క్షమింపమని కోరుతూ తన భార్యల గర్భరక్షణార్థం

బ్రహ్మవేత్తయైన జనకుని ఉంచుకొన్నానని నేడే పంపెదనని అర్ఘ్యపాద్యాదులిచ్చి "చిత్తడి లేగటి యావు నిచ్చి", పట్టు పీతాంబరముల నిచ్చి సాగనంపెను. రోమ పాదుడు కూడా సెలవు తీసుకుంటానన్నాడు. రాజ్యం మంత్రుల మీద విడచి ఇక్కడే ఉండటం తగదన్నాడు. మళ్ళీనీ పుత్రులను చూచుటకు రావద్దా? అన్నాడు. శాంత, ఋష్యశృంగులు ప్రయాణమైనారు. ఈ సందర్భాన్ని హృద్యంగా వర్ణిస్తాడు విశ్వనాథ.

" దాసి చంకనున్న తనయుడు నెగబ్రాకు దల్లికొఱకు తండ్రి కిచ్చు
తండ్రి తల్లికిచ్చు, దల్లి దాసికొసంగు సంభ్రమించిరిట్లు శాంతయునుముని"

పై పద్యంలో ఆత్మ బంధువులు విడిచిపోలేక ప్రయాణమయ్యే తరిఏర్పడే సంభ్రమం, తొట్రుపాటు, విడిచిపోతున్నామనే బాధ, తపన వంటివన్నీ చెప్పబడినాయి. కౌసల్య శాంతతో రహస్యంగా తమ్ముడు పుట్టినపుడు సుమంత్రునితో రథంపంపిస్తాను. నీవు నీ భర్త తప్పక వత్తురని మాట ఇచ్చినావు కదా! అది మర్చిపోవద్దని చెప్పింది. రహస్యంగా ఎందుకు చెప్పింది. తమ్ముడే పుడ్తాడని ఎంత నమ్మకం! ఇన్నాళ్ళు సంతానం లేకుండా ఉండేతనకు సంతానం కలుగబోతుందన్న యొక సిగ్గు. స్త్రీలలో ఇటువంటి సిగ్గు సాధారణం. ఇది ఒట్టి రహస్యం కాదు. కేళీ రహస్యం ఎందుకు ? 'మునికాంత' అని శాంతను పిల్చింది. కౌసల్య తన కడుపున పుట్టిన బిడ్డను అట్లా పిల్చడం అదొక హాస్యం. లోకంలో కూతురు ఒక వియ్యపురాలు అన్న వాడుక ఉంది. తల్లీ కూతుళ్ళు పరాచకమాడు కోవడం ఇక్కడ మధుర సన్నివేశం.

శాంతపోతూ ఉంటే తల్లి తండ్రులిద్దరూ దుఃఖిస్తూ ఉన్నారు. వాళ్ళను వీరు వదలలేరు. వీరు వారిని వదలలేరు.

"కానుక లెత్తు బండ్లు మునుగా జనె వెన్కను-వీరు కూడిపో
గా నిలుడంచువారు నల కాలువ దాకని మెట్టదాకనం
చానిలుచున్న నక్కకడ కంపె సరేమగుడంగ లారమం
చూనిన ప్రేమ భారమున నూర్విడి ఎంతయు దవ్వుచేరుచున్"

"ఎట్టకేలకు మగిడిరి పృథ్విపతియుఁబట్ట మహిషియు జూతు రాబాట వెంట
బోయెడు రథాలపై నుండి మునియు శాంత యుత్తలంబును జూతురయోధ్యవంక"

(- బాల - అవతార - **149 - 150**).

ముువ్వురు రాణులకు ప్రసవ సమయం సమీపించేటప్పుడు చైత్రశుక్ల సప్తమినాడు అంటే శ్రీరామ జననానికి రెండురోజులు ముందు శాంత వచ్చింది. ఆమెను కౌసల్య కౌగలించి, ఇన్నాళ్ళకు నన్ను జూచుటకు తీరికైనదా ? అన్నది. శాంత, కౌసల్య గర్భాన్ని స్పృశిస్తూ, అమ్మా ! నీ కడుపులో నున్నది సాక్షాత్తు

శ్రీ మహా విష్ణువు అని నాకు ముని చెప్పినాడు. ఆయన దర్శనార్థమే మేమిద్దరం వచ్చినామని చెప్పింది. అంతఃపురంలో శాంత రాకతో కలిగిన సంబరం వల్ల రోజులు గడచిపోవడమే తెలియలేదని కవి ఇట్లు వర్ణిస్తాడు.

"శాంతయు వచ్చినదన్న సంబరమందు రా
ణ్యాంతలు సప్తమి ఎంతగన్మన పోయెనో?
యంతట నష్టమి వచ్చి యంతన చన్నదో?
యింత ఎఱుంగరు శాంత ఎంతటితీపియో!" (-బాల. అవతార. 196).

**2.4.1 దశరథుని పుత్రప్రేమం :-** లేక లేక ఎన్నో ఏండ్లకు యజ్ఞఫలంగా కల్గిన కుమారులంటే దశరథునకు పట్టరానంత ప్రేమ. నల్గురిలో రాముడంటే ఎంతప్రేమో చెప్పలేము. 'నల్గురిని రాజు రామచంద్రుడనే పిలుస్తాడు'. వారందరి మీద దశరథుడు చూపే అనురాగాన్ని వర్ణిస్తూ-

"ధరణీ నేత కుమారులన్ నల్వురన్ దాఁజూచు దాఁజూచు భా
సురలన్ ముప్పరు రాణులన్ బిలుచుచున్ జూపించు జూపించు ఁద
త్కరపద్మంబుల విచ్చి కన్నులురలన్ గాంక్షించుఁ గాంక్షించు జం
దిరు క్రొవ్వెన్నల కుల్యలంబలె దెసల్ ద్రివ్వించి నవ్వించుచున్ (Ibid-315)

"బిడ్డల చేతులు మెడకును నడ్డముగా వేసుకొంచు నాస్యాస్యమ్మున్
గడ్డము గడ్డమ్మునుగా బుడ్డికపోలము కపోలముగ బలిచొక్కున్" (Ibid -316)

దశరథుడు రామున్ని ఎన్నో పేర్లతో ప్రేమగా పిల్చుకొంటాడు. "నాతండ్రి రామచంద్రా! నన్ను గన్నట్టి బంగారు తండ్రీ, నాప్రాణప్రదమా, రావయ్యా! నాతండ్రీ! రావయ్యా నాబాబు రావె రావె!". రాముడొకనవ్వు నవ్వగా, ఒక కన్ను బెట్టగా, ఒక నిడక నడువగా దశరథుడు "అజులుట్టి పడిరని" పరవశించి పోతాడు. తొడపై రామచంద్రుని కూర్చోపెట్టుకొని ఏడు గుర్రాల రథముపై అయోధ్యా వీధులలో సంచరిస్తాడు.

విశ్వామిత్రుడు తనయాగ రక్షణార్థం రామలక్ష్మణులను పంపమని పల్కినపుడు రాజు రామునిపై తనకు గల ప్రేమను, మోహాన్ని "ప్రభూ! ప్రభూ! బ్రతుకంతయు నాచికన్న ఈ పొత్తులబిడ్డ బాసినిలుపోపనయా నిముసంబు నేనియున్".

"రాముడు నాకు స్నానముగు రాముడు నాకు జపంబు ధ్యానమున్
రాముడెయెల్ల నాబ్రతుకు రాముడు నన్ననుగన్న తండ్రి యీ
రాము వినా నిమేషమవురా మన జాలను గాదయేనినీ
రాముని వీడి ఈ యఖిల రాజ్యము గాధిసుతా! గ్రహింపవే!" - అహల్య. 33.

"పసివాడే పసివాడు రాఘవుడు నాప్రాణంబులో ప్రాణమా
నిసువున్ గాంచగ బడ్డ కష్టములు తండ్రీ! విస్మృతిం గాంచలే
ననలీనాటికి నేను" (Ibid - 48).

"తామమకారమే యనుము తక్కిన ముగ్గురొకెత్తు వాడొకె
త్తోముని! నాకు వాని విడియోర్వగ జాలను" (Ibid - 49).

"ఈ బొట్టెకు రామచంద్రునకు ముష్కర బుద్ధులు కూటయుద్ధులన్
దట్టులునైన రక్కసులు తంతులకెక్కడి కెక్కడికో మునీ!"(Ibid - 50).

అని పల్కి యాగరక్షణార్థం తనే స్వయంగా సైన్యంతో వస్తానని కాదు కూడదని రామునే తీసుకుపోతానంటే వానివెంట సైన్యంతో సహా నన్ను కూడా రానివ్వమని వేడుకుంటాడు. రాముడు పువ్వులతో కొడితేనే సొలసి పోయే దేహుడని యుద్ధభూమిలో ఏమీచేయలేడని "వాడునేర్చినది ఏమీ మహా ధనురస్త్రవిద్య" అని తనకు రాముని మీద నుండే మోహాన్ని మిక్కుటమైన ప్రేమను, వాని విరహాన్ని, భరించలేని వేదనను ప్రకటించుకొంటాడు.

వివాహితుడైన రామునకు ఒక విరాగము కల్గినదని పట్టాభిషేకానికి తొందరపడినాడు. అంతేగాక తన వద్దకు రాముని పిలిపించుకొని ఆవిషయం చెప్పే సందర్భంలో దశరథునికి రామునిపై గల పుత్రప్రేమను ఎంతో సరసంగా పొందించినాడు. మేడ పై నిలబడియున్న దశరథుడు రథముదిగే రామునిజూచి పరవశుడైనాడు. రాముడు మేడమెట్లు ఎక్కి తన వద్దకు వచ్చి నమస్కరించేంతవరకు ఆవరవశం వీడలేదు దశరథునకు. ఇపుడు రాముడు పసివాడు కాదు. రేపు రాజు కాబోయేవాడు. లోకమంతా రాముని గుణశాలను, శౌర్యపరాక్రమాలను కీర్తిస్తుంది. తనంతటివాడు! ఇంకా చెప్పాలంటే తనకన్నా మించినవాడైన కుమారుణ్ని ఎత్తుకొని ముద్దాడడం సాధ్యం కాదు కదా! "తనకాలి చెప్పు రాముని కాల సరిపోవవయసులో కౌగిలింపదగునె" అనుకొంటాడు. మరి తన ప్రేమను జూపుటకు మార్గమేది? ఒక మధురమైన మార్గాన్ని చూపుతాడు విశ్వనాథ.

"రామచంద్రుని వయసుకారణముగాగ నవనిపతి పొంగులగు ప్రేమవ్యర్థమైన
అతడు పూనిన యంజలి నంజలించి యతని యంజలిలో ముద్దులాడె నృపతి"
(- అయోధ్య - అభిషేక - 48).

ఆహా! దశరథుడు తన ప్రేమ పొంగులను ఎంత వినూత్నమైన శైలిలో ప్రదర్శించినాడో కదా? ఇది వైశ్వనాథీయ ప్రతిభకు ఒక మచ్చుతునక.

**2.4.2 కైకేయి-రాముడు** :- కల్పవృక్షంలో కైకేయికున్న స్థానం చాలా గొప్పది. ఆమె స్వభావంలో గర్వము, పట్టుదల, ఉద్విగ్నత ఉన్నాయి.

కాని దౌష్ట్యంలేదు. ఆమెనిట్లు తీర్చి దిద్దడానికి కల్పవృక్షకవి ప్రారంభం నుండి చాలా జాగ్రత్త వహించినాడు. కైకేయిని "మధుసామగాన మూర్తి" "నునునల్ల కల్వపూవు" అని వర్ణిస్తాడు. ఆమె కడుపులో పరమ భాగవత శేఖరుడైన భరతుడు పుట్ట బోవుచున్నాడని సూచన. విశ్వనాథ వమాటల్లో చెప్తే "మననమంతమును ఉపాసనామతము." ఆ ఉపాసన యొక్క ప్రథమ స్వరూపం యజ్ఞం. దానిని చేయుట వేదము యొక్క సహాయముతో. సామవేద మిచ్చుట తదుపలక్షకముగ చెప్పబడినది. అంతే గాక దశరథుడు కైకేయి యందు ఎక్కువగా రమించు చున్నాడని వ్యంగ్యము. ఆమెను కూడా 'దీక్షానిధివై వ్రతము బూనమని' చెప్పగా కైకేయి 'నాతోనేమగు ఆకోసల భూనాయక సుతకు మొదట పుట్టగవలయున్', 'అవ్వనితా శిరోమణికి ఆత్మజుడుండిన దివ్వెవెంబడిన్ దివ్వెగాగ మీకులము దీదితి వెల్గున్' అని చెపుతుంది. తన పుత్రుడు రాజ్యం పాలించాలనే కోరిక కైకేయికి మొదటి నుండే లేదని కల్పవృక్షంలో స్థాపించబడింది. దశరథుని నల్గురు పుత్రులలో కైకేయికి రాముని యందు అమిత ప్రేమ. ఆ రామునికి కూడా అంతే "కాళ్ళు వచ్చిన దాదిగ కైక కొరకు పరువులెత్తును శ్రీరామభద్రమూర్తి నిద్ర మేల్కొన్నదిగ రామభద్రు కొరకు నంగలార్చుచుచు జనుగేక యాత్మజాత'' (బాల - అవతార - 369). బాలరాముడు నీటితో ఆడుకొని అంగీతడుపుకొని ఆ అంగీకి బురద అంటినపుడు దానిని విప్పుటకు ఒక కైక తప్ప మరెవ్వరికీ మాటవినడు (-339).

శ్రీరామభద్రుని వదలి కైకేయి ఉండలేదు. ఇదీ వారిద్దరి నడుమ గల అనురాగం, ప్రేమ, ఆకర్షణలు. ఒక వీరోచితమైన కార్యం చేసినపుడు దానిని కైకకు చెప్పుకొని ఆమె మెప్పు పొందకుంటే రామునికి నిద్రపట్టదు.

"ఒక లోకాద్భుత శౌర్యవృత్తమును దానొప్పారగ జేసికై
కకు గాన్పించుకొనున్ రఘూద్వహుడు నాకైకేయి యానందబా
ష్పకదంబంబులు గద్గద స్వరములున్ సంతోష కుల్యాంతరం
గక డోలాగమ నంబులున్ మురిపెముల్గా జూచుచున్ జూచుచే" -373.

ఇట్టిలోకాద్భుత పరాక్రమాలను చూపించే రామునికి దిష్టి తగులకుండా 'నా తండ్రికిని రంగనాథుండు రక్ష. మహాబాహునకు ధర్మమహిమలు రక్ష" ముద్దుపెట్టుకొనడానికి, కడుపు మీద మూర్ధముంచి కిలకిలా నవ్వించడానికి కైకకు 'తెంపు, తెరిపి, జాగులేవు' (- 376).

రామునకు ఉపనయన సమయంలో భిక్షగా "కేకయాత్మ జాత కేశవునకు భిక్ష పెట్టె మణులు కుట్టె పట్టు దట్టి పిడిని మరకతమ్ము తొడిగిన చురకత్తి వజ్రపుంఖి తమ్ము వాలుటమ్ము" అపుడు కైకేయి

బెట్టినది సాభిప్రాయమైన భిక్ష. తనకు నమస్కరిస్తున్న రాముణ్ని చూడగానే ఆమె 'ప్రేమోల్బణ మోదబాష్పవీచీ ధారాగ్రామిత దృగ్రేఖ' అయినది. మిగిలిన తల్లులు భిక్షపెట్టినపుడు రాముడు సంతోషించలేదు. కానీ కైకేయి చుఱకత్తిని, వాలుటమ్ముని బిక్షయిడగానే రామచంద్రుడు పొంగిపోయినాడు. మురిసిపోయిన రామునిజూచి కైక కన్నులలోని శైత్యము (చల్లనిచూపు) కాలువగా ప్రవహించినది. ఈతల్లీ కొడుకులిద్దరి మధ్య సామాన్యంగా ఉండే ప్రేమ భావాన్ని అతిక్రమించిన ఒక స్నేహభావం, ప్రత్యయం ఉంది. కైకేయి లోకోత్తమ ధనుర్విద్యా రహస్యాలను తెలిసినట్టిదిగా, వాటన్నింటినీ రామునికి నేర్పిందినట్లు కల్ప వృక్షకారుని సృష్టి.

"పటు బాహో పటు మూర్తి స్వామి ధనురభ్యాసంబు నిత్యంబుసే
యుటయున్ గైకవచ్చి చూచుటయు నోహో! తండ్రీ! యాబాణమీ
ట్టేటు నట్టేట్లనిచిత్ర దూరములు లక్ష్యంబుల్ విదారింపఁజె
ప్పుట చేయించుటయున్ ముదంపడుటయున్ బొల్చున్‌వనీ వీధికిన్"

"తన విల్లేగతిబట్టు నమ్మునెటు సంధానింపఁ గైకేయి శా
సనమే శాసన మాప్రభుత్తమునకున్ జక్కంగ గైకేయి విం
టిని నీ ప్రక్కగ నమ్మిటుల్ వదులు కొంటే దాకు నందందు జె
ప్పును లక్ష్యంబును దాకు రాముడును నవ్వున్ నవ్వు గైకేయియున్"

"ఎలమిన్ దానిది వేళ పాళయని లేదెప్పుడున్ రామచం
ద్రులు తానున్ తన కార్ముకమ్ము వడి జేరున్ గైకయీ సౌధ భూములన్"

(-బాల - అవతార - 417,418,419).

ఇది రామునికి కైకేయి విలువిద్యారహస్యములను నేర్పించిన తీఱు. కైకకు ధనుర్విద్యారహస్యములు తెలిసినట్లు తాను కల్పించడాన్ని సమర్థిస్తూ విశ్వనాథ ఈవిధంగా చెబుతాడు. "పూర్వం దశరథుడు దేవదానవ యుద్ధములకు పోవుచూ కైకను తోడు తీసుకుని పోయెను". దశరథుని రథచక్రము జారిపోకుండా చివరి యిరుసులో కొట్టెడిమేకు ఊడిపోయింది. అట్టిస్థితిలో కైకేయి గమనించి తన వ్రేలును మేకుగా ఉంచి రక్షించెను. ఆమె వ్రేలును మేకుగా ఉంచి రక్షించెను. ఆమె వ్రేలు వ్రేలేనా? ఆమె మనుష్యురాలేనా ? ఇది యూహించరానిది ? ఈమెను యుద్ధమునకు ఎందుకు తీసుకొని పోయినాడు ? ఆమె యుద్ధవిద్యయందెంత దియో దశరథునకు తెలియునని అర్థము. 'కనుక నీ రామాయణంలో కైక ధనుర్విద్యా రహస్యముల నెఱిగినదిగా నిరూపించబడినది. ఈ రామాయణంలో రెండు మూడుచోట్ల శ్రీరామచంద్రుడేయనును. నా పినతల్లి కైక విద్యపీనికేమి తెలియును. చూపింతుననెను' (- పుట - 62 - క.వృ.ర).

శ్రీరాముని యువరాజ్యా పట్టాభిషేకం ప్రకటింపబడినప్పటినుండి భరతుడు రామునివద్ద పాదుకలను గ్రహించేంతవరకు జరిగిన కథలో కైకేయికి

గల స్థానం విదిత మౌతుంది. తెల్లవారితే పట్టాభిషేకం. ఆ రాత్రి ఉపవాసి, నిష్ఠాపరుడైన రామునికి దేవతలు తనను పిలచి రావణ సంహారం మరచి పట్టాభిషేకం చేసుకుంటే ఎట్లా? అని ప్రశ్నించినట్లు కాగా ఆ అపరాత్రి మెల్లగా లేచి కైకేయి గృహానికి పోయినాడు. అట్లువచ్చిన రాముణ్ని చూచి కైకేయి భయపడి "ఈ నడిరాత్రి వేళ ఏమి ముంచుకొని వచ్చింది. ఇట్లా రావడం వ్రతభంగం గాదా"? అని రాముని మందలించింది. రాముడు "అమ్మా! సమాధి లోనిటుల మందున వేల్పులు వచ్చి నన్ను రాజ్యమ్మును చేయువద్దని యట్లైతోచిన, ఏమి తోచకే నిమ్మెయి వచ్చితిన్," అని చెప్పునప్పుడు కైకేయి రాముణ్ని తీక్షణంగా చూచి సౌధములోనికి పోయింది. (అయోధ్య- అభి - 90,91) ఈ సన్నివేశ కల్పనలో విశ్వనాథ కైకేయి రాముల అనుబంధాన్ని, రాముడు తనకే సమస్య వచ్చినా కైకేయితో చెప్పుకొని పరిష్కారం లేదా స్వాంతన పొందినట్లుగా చిత్రించినాడు. ఇక్కడే రామాయణ కథ గొప్ప మలుపు తిరుగుతుంది. దానికి మూలకారణం కైకేయి.

దశరథుణ్ని వరద్వయం అడిగి రాముని కానలకంపే సందర్భంలో ఆమె మనస్సులోని బాధంతా బయటపడింది. ఇన్ని దినాలుగా రాక్షసివలె రామునిపైనున్న కక్షను దాచిపెట్టు కొని ప్రేమను నటించినాను. ఇప్పుడు నాపగ బ్రద్దలై పండింది. నీవు ఒంటరిగా కోదండ సహాయునివై అడవిలో సంచరించడం కష్టం కాదు అని అంటూ, తనను లోకమంతా ఎట్లా దూషిస్తుందో వివరిస్తుంది. ఈ మాటల్లో ఆమె మానసిక వ్యథేకాక, వ్యంగ్యంగా లోకులు ఎత్తిచూపే దోషమేమి తనలో లేదని చెప్పుకోవడమే. అందుకే రాముని హృదయం కైకేయి పట్ల 'జననీ! నిను మన్నింతు నహల్యకన్నను హిమానీ సత్కృపారాశిగన్' (అయోధ్య - అభి - 331,332). అని తన కృతజ్ఞత వెల్లడించు కొంటాడు. అంతేగాక సుమంత్రాదులు కైకను దూరునప్పుడు, రాముడు ఆమె పక్షం వహించి, " ఈధర్మంబునుజేయ సాయపడె తానెంతో కృపారాసి యాసాధున్ నా పిన తల్లి బట్టుకొని మీ సాధింపులీ కోపమున్ బాధల్ వేల్ బెదరింపులున్ నిజము నాప్రాణంబు దుఃఖించెదన్" అని కైక పాదములకు ప్రణమిల్లి 'తల్లీ! బాధపడకు! పుత్రుని కతమున యగు బాధలు జనని సహింపకయ ఏరు సహింతురు' అని ప్రార్థిస్తాడు. చివరకు అడవికి పోయే సమయంలో కైకేయి కాళ్ళు పట్టుకొని నీవు ఆశీర్వదించకుంటే నేను పోనని ప్రార్థిస్తాడు. దానితో కైకేయి మూర్ఛ పోయి తేరుకొని, 'సవతి తల్లిన్ ననున్ శపించి సవతి తల్లిగనె చూపించినావ'ని, 'నాయాశీస్సులు యవేటికి వోయి! రఘురామ! నీకు నున్నవి చాలున్ నాయాశీస్సులు భరతునికైవని నినుబోలె నాతడగుటకు రామా!' (- అయోధ్య - ప్రస్థాన - 273,274). అనగానందరు ఛీ! ఛీ! అనిరి. కైకేయి పై మాటలు రామునికి తప్ప ఎవ్వరికీ అర్థంకాలేదు. నాకొడుకు భరతుడుండగా నిన్నెందుకు

ఆశీర్వదిస్తాను అని అంటు అందరూ భావించినారు. భేదభావమామెలోనే ఉంటే 'నినుబోలే యాతడగుటకు అనే మాట అనునది కాదు. తల్లి చివరిదాకా తనను రక్షించిందని రాముడు భావించినాడు. ఇంత జరిగినా, ఆ తల్లీ కొడుకుల మనస్సుల లోని భావం ఒకటే వారిద్దరి అన్యోన్యం మాటిమాటికి ప్రశంసించదగ్గది'.

యాగం ముగిసిన తర్వాత విశ్వామిత్రుడు రామలక్ష్మణులను మిథిలకు తీసుకొని పోతాడు. వారినిజూచి జనకుడు వీరెవ్వరని ప్రశ్నిస్తాడు. విశ్వామిత్రుడు గడుసుగా, వీరా! వీరు ఈ రాజకుమారులు నాకెక్కడో దొరకినారు. నాతో వస్తూనేవెను దిరిగి చూస్తే కన్పించినారని చెప్తాడు.(బా-ధ-18).తర్వాత రాముని అద్భుత కృత్యాలన్నీ వరుసగా వర్ణించి చివరకు దశరథుని కుమారులని పేర్కొంటాడు. అదివిన్న జనకుడు,

"దశరథ రాజునాకు నరుదారుగ మిత్రము వానియింతలా
శిశువులంగాంచి నామనసుజెందెడు మోదము జెప్పజాలనో
కుశికసుతా! యనుంగు కొడుకుంగన నాపతి దైన నొవ్వు గాని
నిశత గుణంబుగా ఫలమునెక్కెనె, జన్నమునేను చూచితిన్".

అని వారి పేర్లేమిటని ప్రశ్నిస్తాడు. రామలక్ష్మణులని ముని చెప్పగనే, రాముడు వెంటనే లక్ష్మణునికన్న పెద్దవాడు కైకేయికొడుకు భరతుడు, లక్ష్మణుని తోడి కవల శత్రుఘ్నుండు. మేము నల్గురమన్నదమ్ములమని చెబుతాడు. ఇందులో రాముని సౌభ్రాతృత్వము కనిపించుచున్నది. రామునియందీ స్నేహము కనిపించుట చేతనే జనకునకు ముద్దు అయింది. చిన్నపిల్లలు కొంత రమణీయముగా మాట్లాడినచో పెద్దవారికి ముద్దగును. ఇదిలోకము.

ఇట్లు రాముడు తనకింకను ఇద్దరు తమ్ములున్నారని చెప్పగా, ఎంతో వాత్సల్యంగా జనకుడు "అలాగటోయి తండ్రీ! యేలాగు! దశరథునకు మీరు నీనలుగురటే! నాలుగు తునకలు నీదగు నా తపమె మిత్రువిన్న యటులై యొప్పన్" అని రామలక్ష్మణులను చేరదీసి రామచంద్రుని మూర్ధమునూర్కొనెను-బా.ధ . 32,33

మిత్రుడు చేసిన యజ్ఞానికి తనువెళ్ళి, శిశువులను గూడచూసినాడు జనకుడు. మిత్రుని కుమారుల మాటలు విన్నంతనే, దశరథుని పల్కులు విన్నట్లే ఉందట. అంతేకాకుండా వారిద్దరినీ చేరదీసి, నొసట ముద్దిడినాడు. దశరథ, జనకుల మైత్రీబంధం ఎంత గాఢమైనది. మిత్ర పుత్రులను ఎంతో వాత్సల్యాద రాలతో చూసినాడు జనకుడు. తనను దశరథుడు ఎంతగా గౌరవిస్తాడో స్మరిస్తూ జనకుడు,

"నేనును బ్రహ్మవేత్తననె నిల్పను నన్నును, గర్వలేశర
క్షానిధి నంటనేనని నిజంబుగ నాయన ప్రేమ యాయయమో
ధ్యానరనాథు ప్రేమయును నాతని గౌరవమేమి చెప్పగా
దానును నాకు వియ్యమగు దానికి దానె పునాది వేసెనో" (బాల - ధను - 310).

" నాకున్ బ్రహ్మవిధిన్ సమర్చ్యము సంధానించె గాదన్ననున్
నా కన్నన్ గడు వృద్ధుడెంచగదరానాథుడు నేనన్నచో
నాకుతూహలమంత గారవము కట్టి" ( - బాల - ధను - 311).

తనకన్నా వయోవృద్ధుడైనా, దశరథుడు తనను బ్రహ్మవేత్తగా గౌరవించినాడు. జనకుని ఉనికియే తన రాణుల గర్భలేశ రక్షానిధి అని దశరథునిభావం. వారి మధ్య నున్న స్నేహం ఆత్మీయత, ఆప్యాయతలను కవి సహజంగా చిత్రించినాడు. ఇట్టివి మన మధ్య నుండే సహజమైన అనుబంధాలే. కృత్రిమ నాగరికత పెరిగి, స్వార్థం బలిసిన ఈ లోకంలో తల్లిదండ్రులకు, పిల్లలకు, అన్నదమ్ములకు, అక్కాచెల్లెండ్ర వంటి రక్త సంబంధాల మధ్యనే ఆత్మీయత, ప్రేమలు కరువైనాయి. కాని విశ్వనాథ తనకాలంలో, తన వెనుకటి తరం వారిలో ఇటు వంటి ప్రేమలు, స్నేహాలు ఆప్యాయతలు చూచినాడు. అనుభవించినాడు. అందుకే విశ్వామిత్రుడు కథ (బాల్య - అహల్య) చెప్పేటప్పుడు తనపై తన అక్కకుగల ప్రేమను (ఈగాధేయునకు సత్యవతియను నక్కగారు గలదు. ఆమె సహగమనం చేసినది) విశ్వనాథ తన మాటల్లో " ఆరెండు పద్యములు వానికవేసాటి – ఆ పద్యములలో నున్న సుకుమార భావము మిక్కిలి సుకుమారమైనది. అక్కగారి ప్రేమ, యొక్క తమ్మునియందా యక్కగారు పరమ యోగ్యురాలైనచో నెంత యుండునో చెప్పలేము. ఆమాధుర్యమంతా ఈ పద్యములలో నున్నది. మా యక్క గారి ప్రేమనే నెఱుగుదును. అందుచేత నేనిట్లు వ్రాయగలిగితిని" (క.వృ.ర. పుట – 77). అని తెలుస్తుంది. ఆ రెండు పద్యములిక్కడ చెప్పుట సమంజసము.

"ఏగిన యామెయట్లె ప్రవహించెను గౌశికి యన్నపేరుతో
వాగరవ్రాతగా విమలవాహినియై హిమవద్గిరీంద్ర భూ
భాగము నాశ్రయించి ననపాయిని లోకహితార్థమమ్మహ
భాగినియొడ్డునన్ బహుళభక్తిని నాశ్రమమేను గట్టితిన్" (బాల – అహల్య - 258).

"శాంతయు నిన్ననెంతో రఘుసత్తమ! యాయమనన్న నంతగా
నంతకు మించి చూచెడిది, యాయమ యొడ్డున నున్న నమ్మనః
కాంత సరోజ షండముల కమ్మని తావులు దిమ్మరించుచున్
భ్రాంత తరంగముల్ చలువలార్చి కమండలు, పూర్ణవారిగన్" -అహల్య . 259

ఈ రెండు పద్యములలో తన అక్కయ్యకు తనపై నుండే ప్రేమను వాత్సల్యాన్ని పరమ సుకుమారంగా వర్ణించినాడు విశ్వామిత్రుడు. నదిగా మారిన తన అక్క తనపై ఎట్లా ప్రేమను ప్రకటిస్తుందో క్రింది సీస పద్యంలో హృద్యంగా తెల్పబడింది.

"చలికాలమున హిమాచల నంధకావర్తముల నీళ్ళును వెచ్చగిలగ రెచ్చి
వేసంగిలో మంచు పూస కట్టుల నీళ్ళు లొడ్డు ముత్తెపు బిందులొత్తిగించి

తెలవారుచో బ్రహ్మతీర్థమ్ము కోసమై గోరువెచ్చని నీరు గులకరించి
యట కమండలు వొడ్డు నందుంచి యిటుచూడదిగి చూచెదు లోన దీర్ఘమెత్తి

తానమాడంగ బోయిన తరగమొత్తములను
నామూర్ధమున యందు మూరుకొనుచు"

తన ప్రేమను వ్యక్తీకరిస్తుంది. అంతేగాక తనుపుట్టి పెరిగిన దేశంపై, అందులోనున్న చెట్లు, నరులు, గిరులే కాకుండా గాలులపై కూడా తన అభిమానాన్ని, గౌరవాన్ని విశ్వనాథ, విశ్వామిత్రునిలో ఆరోపించి తెల్పు కుంటాడు.

వసువు కుమారులలో చివరివాడు కుశుడు. బ్రహ్మమానస పుత్రుడు. ఆ వసువు గిరివ్రజపురాన్ని నిర్మించినాడు. ఆవిషయం చెప్పుతూ,

"తీరికయైన యీవసుమతీ పతియౌను వసుక్షితీశ్వరుం
డీరమణీయముల్‌గిరులు నీవు సుమనోహరము నవనీతతుల్
శ్రీరఘురామ! మైదగు గిరీంద్రములంబడి వేళ్ళు ప్రాకెనా
బాతెడు మాగధీనదియు బాయలు పాయలు గాగనిచ్చుటన్" - బాల.అహల్య 230

" నాపినతాత యీవసువు నాయన! నేనిట చిన్ననాడు క్రీ
డా వరమాత్ముడై మసలుటన్ బ్రతియంగుళమైన భూమిసం
ధాపరి దీప్తమై పరిచితంబగు నాకిట! నిందుగాలులున్
నాపయినల్లనాడు కరుణామయముల్‌మృదువాస్పృశీమముల్" - బాల.అహల్య 23

మాతృదేశంలోని సర్వం తనకు ఆరాధనీయమన్నదే దేశభక్తికి పరాకాష్ఠ. విశ్వనాథ మాటలలో దేశభక్తి యనగా దాను జన్మించిన దేశము యొక్క పురాణ సంస్కృతి-యందభిమానము కల్గియుండుట. ఆదేశమునందలి యల్పిష్టమైన విషయము మొదలు అత్యుత్కృష్టమైన విషయము వరకు సమస్తమును భావించి పులకరించుట. ఆదేశపుగాలులు, ఆదేశపు నీరు పీనిపై గాఢానురాగము కల్గియుండుట. ఈ లక్షణాలన్నీ దేశభక్తి కలవానిలో నిత్యజాగృతములై ఉంటాయి. విశ్వామిత్రుడు తన జన్మ వృత్తాంతాన్ని చెప్పుతూ తన మాతృదేశభక్తి ని ప్రకటించుచున్నాడు. ఇది అమూలకమైన కథనము. దీనినుండి విశ్వనాథ ఆత్మీయత ను గుర్తించవచ్చు. విశ్వనాథ తన దేశభక్తినంతా విశ్వామిత్రునిలో ఆరోపిస్తున్నాడు.

## 2.4.3 కుశధ్వజునికి సీతపై గల ప్రేమ :-

కుశధ్వజుడు జనకుని తమ్ముడు. ఆయనకు సీత అంటే చెప్పరాని ముద్దు. అన్నగారు ప్రతి భావంతులు, ప్రేమ ఉన్నవారైతే, వారి ముద్దు కూతురును ఆ

తమ్ముళ్లు గూడా ఎంతో ముద్దు చేయడం లోకసహజం. కుశధ్వజుడు సీతపై చూపే వాత్సల్యం, ప్రేమ, ముద్దు వంటివన్నీ వర్ణిస్తాడు కవి. సామాన్య జీవితంలోని చిట్టి చిట్టి ప్రేమలలో జీవితంలోని సగం మాధుర్యం నిండి ఉంటుంది. అదే ఈ ఘట్టంలో పరమరమణీయంగా చిత్రించబడింది. ఆకుశధ్వజుడు రాముణ్ని చూస్తాడు. విశ్వామిత్రుణ్ణి చూస్తాడు. మళ్ళీ రాముణ్ణి చూస్తాడు. శతానందుణ్ణి చూస్తాడు. ఆ సందర్భంలో ఆయనకు సీతపై గల ప్రేమ అంతా వర్ణించబడింది. (బాల. ధనుస్సు - 321). జనకుడుకుశధ్వజునికి సీతపై గల ప్రేమను వివరిస్తూ ఆయన సీతకు రాబోయే భర్తయైన రాముణ్ణి చూడాలని వెంటనే పిలిపిస్తాడు.

'సీతను గ్రిందనంచు నొక చెల్వున దించెడువాడు కాడు న
ట్లే తన చంకనెత్తుకొని యెల్లెడలన్ జనుచుండు వాడుదా
వాతడు రామచంద్రుని రయంబున జూడవలెన్'–(బాల –దనుస్సు - 319).

వచ్చిన కుశధ్వజుడు, 'శ్రీరామచంద్రుని సర్వాంగములయందు జేసిన హస్తస్పర్శచే దన సౌఖ్యానుభూతిదెలియజేయుచూ, గుశధ్వజుండు వేగముగా నంతఃపురమ్మేగి నవ్వుచు తనకెదురు వచ్చిన సీతంగాంచి పకాలుననవ్వి, యామెను దగ్గరకు దీసికొని తొడపై నెక్కించుకొని చిబుకంబు పూని'–(Ibid-322). ఇంతచిన్నిసీతమ్మ అప్పుడే ఇల్లాలుగా మారుతుందా? ఈ చిట్టి రఘువంశానికి కోడలవుతుందా! ఈ పాప ఇక్ష్వాకుల కీర్తికి కారణమవుతుందా! అంటూ ఆశ్చర్యంతో కూడిన మురిపెంతో చూస్తాడు (Ibid - 323). ఆతడు కనుగోన లందు తన ఆత్మఅంతా బయటికి వచ్చేటట్లుగా చూస్తూ సీతను విడువలేక విడువలేక సభాస్థలికి పోయినాడు. అక్కడ కూడా కుశధ్వజుని చూపంతా రామునిమీదే ఉంటుంది. తన చిన్నారి ముద్దుల తల్లికి భర్త కాబోయే రాముణ్ణి పరవశంగా చూస్తుంటాడు కుశధ్వజుండు.

అరణ్యకాండ – దశవర్షఖండలో, అగస్త్యభ్రాత రామునికి అగస్త్యుని కథచెప్పుతూ ఆయనవింధ్య పర్వతవిజృంభణాన్ని ఎలా నిరోధించాడో వివరిస్తూ, 'అగస్త్యుని మాటలు వింధ్యానికి త్రాచెగ బాకినట్లయ్యి, అంత ఎత్తుగా పెరిగిన పర్వతం, చాపచుట్టుగా బడి నమస్కారమాచరించె మనవానికంత యద్రియునిట్లే' అని చెపుతాడు. (అరణ్యా–దశవర్ష–308)పై వాక్యంలోని 'మనవానికి' ప్రయోగం తెలుగువారి 'పలుకుబడి'. ఒకగొప్పవ్యక్తికి, కీర్తివంతునికి దగ్గరి బంధువులు, వాని గొప్పతనాన్ని ఇతరులకు చెప్పు సందర్భంలో అంత గొప్పవాడు తన అన్న అనో, బంధువనో గర్వంగా చెప్పుకోవడం లోకసహజం. అదీ తెలుగువాడు చెప్పేనట్లుగా 'మనవాడు' (మావాడు అనలేదు) అనే సొగసైన పలుకుబడిలో, అగస్త్యభ్రాతకు, అగస్త్యునిపై గల ప్రేమానురాగాలు వెల్లడవుతున్నాయి. తనకు పేరుకూడా లేనివాడు. అగస్త్యుని తమ్మునిగనే ప్రసిద్ధుడైన వాడు అగస్త్యభ్రాత. అన్నపేరుతోనే, వ్యవహారిక

నామమే లేకుండా ఉన్న చిన్న పాత్రను కూడా విశ్వనాథ రసవంతంగా మలచినాడు. వాల్మీకి 'అగస్త్యభ్రాత'ను చూచినట్లుగా ఒక వాక్యంలో పేర్కొన్నాడు. దానిని విశ్వనాథ రమణీయంగా అగస్త్యుని కథను ఆయనతోనే చెప్పించడం ఇక్కడి ప్రత్యేకత. అన్నదమ్ముల అనుబంధం చక్కగా చిత్రితమైంది ఈఘట్టంలో.

రాక్షసుల మధ్య, వానరుల మధ్యగల రక్త సంబంధాలు, ఆత్మీయతలు, ప్రేమలు, నిష్ఠూరాలు వంటివానిని చిత్రించడంలో కూడా తెలుగుదనం పొంగులు వారేటట్లుగా చేసినాడు విశ్వనాథ. శూర్పణఖమాటల్లో తన పుట్టింటి వారి ఘనతను చెప్పుకోవడంలో స్త్రీసహజమైన అతిశయం వెల్లడవుతుంది. పుట్టినింటివారి గొప్ప తనం, వారి శుభం ఎప్పుడూ స్త్రీలు కోరుకొంటూ ఉంటారు. మనవాళ్ళు చేసే కొన్ని వ్రతాలు, నోములు కేవలం పుట్టింటివారి ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధికే సంకల్పించి ఉన్నాయి. అందులో 'ఫణిగౌరి వ్రతం' వంటివి ముఖ్యమైనవి. రాక్షసస్త్రీ అయినా తన వారి గొప్పతనం, తనకు వాళ్ళిచ్చే మర్యాదను, తనకు పుట్టినింటిలో గల ప్రాధాన్యతను గొప్పగా చెబుతుంది శూర్పణఖ.

"....శూర్పణఖాభిధానను ధరాభృత్స్వామి దైతేశ్వరుం
డన్నానే పెదతల్లి పుత్రకుడు నాకాతండు తద్విక్రమం బెన్నం
బేడు జగంబు నేర్వనరు-తచ్ఛౌర్యశ్రీ యాశ్చర్యముల్" – (119).

"రావణ కుంభకర్ణ విభీషణులు వారుముప్వురు. నాతమ్ములు ఖరదూషణులు
నేనందఱకు పెద్దదానను ఒకర్తన యాడపడుచును" (120).

"ఆడపడుచనపుట అధికామౌ ప్రేమంచు పెద్ద దాననగుట బెరియహెచ్చు
నాసహోదరులును నాచుగీచిన గీటు దాట డొక్కరుడును వ్రేటు కాంద్రు"
అంతేగాకుండా, (అరణ్య – పంచవటి– 121).

"బ్రహ్మతొడమీద గూర్చుండి ప్రాజదువులు చదివినట్టిరు తమ తపశ్శక్తి బ్రహ్మలోకమార్జించినవారు నా సహోదరులు.. వారికంత మర్యాద కలదు" (130).

తనకు వారిపై గల పెత్తనం, ధార్ష్ట్యము చెపుతూ, రాముడు తనను మోహిస్తే, అతనికి కూడా రాక్షసరాజ్య వ్యాపారాలపై పెత్తందారునిగా చేస్తానని ఆశపెడుతుంది. రాక్షస రాజ్యమంతా తన చేతిలోనే ఉన్నట్లు చెప్పుకుంటుంది.

### 2.4.4 కూతునత్తవారింటికి పంపుట (జనక కుశధ్వజులు):

వివాహానంతరం గుండెలను కదిలించే సన్నివేశం కూతునత్తవారింటికి పంపడం. ఎంతటి కఠిన చిత్తులకైనా ఇది మనసు కరిగించే ఘట్టం. కాళిదాసు తన 'శాకుంతలం'లో, జితేంద్రియుడైన, కణ్వమహర్షిలో కూడా పెంచిన ప్రేమ, మమకారాలను ఉన్నతంగా చిత్రించినాడు. ఆసన్నివేశమాధారంగానే 'తత్రాపిచచతుర్థాంకో, తత్రశ్లోక చతుష్టయమ్' అని శాకుంతలంలోని చతుర్థాంకంలోని

శకుంతలను అత్తవారింటికి పంపే ఘట్టాన్ని కీర్తిస్తారు.

సీతారాముల కళ్యాణా నంతరం దశరథుడు తన నగరానికి పోయేటందుకు సన్నద్ధమవుతాడు. వారికి వీడ్కోలు చెపుతూ జనకుడు,

"ధశరథు సాగనంపుటకు దాజనకుండు పురీ బహిస్సరః
ప్రశమిత వారిదాక జానిపై నొకతోటకెలంకువాగులో
నిశిలల నీటిదాక జని, నిల్చెడటన్నునుదార బంధుతా
వశుడయి చాలదవ్వు చనె బాదచరుండయి దీననేత్రుడై" (బాల-కళ్యాణ-107).

జనకుడు బ్రహ్మజ్ఞాని, అన్ని లౌకిక బంధాలకు అతీతమైన స్థితిలో నున్నవాడు. 'అహర్పతి శిష్యుడు, బృహదారణ్యోపనిషద్విహరద్వేదాంత పురుషుడు' (బాల -ఇష్టి-300,301)అటువంటివాడు కూడా పాదచారియ్యై, దీనమైన చూపుల తో వీడ్కోలు చెప్పినాడు. సీతను వదలిపెట్టలేక తాత్కాలికం గానైనా జనకుడు బాధపడి నాడని, పెంచినమమకారంలోని గొప్పదనం వివరించినాడు విశ్వనాథ. అట్లే కుశధ్వజుడు.

"సీతనెత్తికొనును జేరియూర్మిళనెత్తుకొనును మాండవి గయికొనును
గక్ష జాతగ నెత్తికొనును శ్రుతకీర్తి వారినిదించి వీరి వీరిదించివారి" ( 109)

నల్గురు కుమార్తెలను అత్తవారింటికి పంపే బాధ, దిగులు, సంభ్రమం అంతా పైపద్యంలో వర్ణించబడింది. అంతేగాకుండా 'సీరధ్వజ కుశధ్వజులును వారి భార్యలు గన్నులందు బికిన బాష్పములు కూతులకు కన్పింపకుండ దిక్కులు జూచి, చూచి ఆగలేక తుదకు బావురుమని' ఏడ్చినారట. నిజంగా గుండెలు పిండే సన్నివేశం ఇది. **(Ibid 110-111).**

అట్టిదే మరొకటి. రామబాణఘాతంతో పడిపోయిన వాలి సుగ్రీవునితో తన మాటలన్నీ చెప్పినాడు. రాజ్యాన్ని తార, అంగదులకు అప్పగించినాడు. తనమెడలోని బంగారు దండను సుగ్రీవునకందించినాడు. అపుడు అంగదునితో వాలి చెప్పుమాటలు, సుగ్రీవునికి అంగదునిపై ఉండే పుత్రవాత్సల్యం, ప్రేమను ప్రకటిస్తాయి. ఇది సాధారణంగా మన అనుభవంలోనిదే. అన్న సంతానాన్ని, తమ్ముళ్ళు ఎంతో ముచ్చటగా చూసుకొంటారు. వారు కూడా చిన్నాన్నలతో గోము, గారం చేస్తుంటారు. కుశధ్వజుని ప్రేమకూడా ఇటువంటిదే. అట్లే సుగ్రీవునికి అంగదునిపై గల ప్రేమను, వాలి చెప్పుచూ,

"అతనికిన్నాకుఁ బొరవు లేనట్టినాళ్ళ
నీవు పిననాన్న పిననాన్న నెఱినతండు
నెపుడు నబ్బాయియబ్బాయి యావిధమున
నుండి రిప్పుడారీతినే యుండురింక" (కిష్కింధ-గజపుష్ప-286).

అని చాలాసేపు మాటలాడితిని మాటవచ్చుటలేదని, ఆయాసపడి, ఏదో చెప్పబోయి, చెప్పలేక కళ్ళనీళ్ళతో నంగదుని చేయితీసి సుగ్రీవుని చేతనిడినంత సుగ్రీవుండు భళ్ళున బగిలి, వాలి కాళ్ళపైబడి రోదించి, లేచి, యంగదుని కౌగలించు కొని యేడ్చినాడు. దీనితో సుగ్రీవాంగదుల కలయిక జరిగింది. అనుమానాలు, వైరాలు సమసిపోయినవి. ఎంత మనస్పర్థలు, వైరం కల్గినా రక్త సంబధీకులలో గల అనుబంధం ముఖ్యంగా దుఃఖవేళల్లో ఎట్లావ్యక్తమౌతుందో హృద్యంగా చిత్రించినాడు విశ్వనాథ.

## 2.5. అనుబంధాలు - స్నేహాలు

విశ్వనాథ తన కల్పవృక్షంలో బంధుత్వేతర మానవీయ సంబంధాలైన స్నేహం, అనుబంధం వంటి అంశాలను చాలా సుకుమారంగా చిత్రించినాడు. ముందు జరుగబోవు కథకు సార్థకంగా పునాదిని కావ్యప్రారంభంలోనే ఏర్పరచడం విశ్వనాథ ప్రతిభకు నిదర్శనం. ఇటువంటి సందర్భాలలో వాల్మీకంలో లేని ఎన్నో అంశాలను, సన్నివేశాలను, పాత్రప్రవేశాలను కల్పించినాడు విశ్వనాథ.

అశ్వమేధయాగానికి తన స్నేహితులైన గుహుడు, జటాయువు, జనకుడు, రోమపాదుడు, బంధువులైన దశరథుని మామగారు, బావమరిది వంటివాళ్ళను ఆహ్వానించడం ఇటువంటి కల్పనే. వశిష్ఠుడు సర్వక్రతుభారధూర్వహుండై సుమంత్రునిబిల్చి "విదేహములేలు జ్యోతి ధర్మాచరణంబు మేల్పొలమునౌ జనకుంబిలువంగవౌను నీవే చని బిల్చుటొప్పుమటి ఏటినో పంపుట యొప్పునే యటన్" (బాల-ఇష్టి-300). "అమ్మతులు యోగ్యులున్ దశరథావనినాథుని మామగారు బావమఱది ఇద్దరం బిలువబంపుము కాదు మఱీవెపోయి పిలువుము" (బాల-ఇష్టి-303).

అట్లే రోమపాదుడు మిగుల ధర్మాత్ముడు, గుణాంబోధి, దశరథుని ఆత్మలో ఒదుగువాడు. అతనినిగూడ ఆహ్వానించమని ఆదేశించినాడు. అంతేగాకుండా "నిభృతుడు దాశరాజు గుహునంబిలువం వలె ---- అతని నీవె పిల్వుమీ"(-305). "ఏలాగైక బురంపెదో తెలియభూభ్రున్మిత్రమౌ పక్షిరాజు ---- నీవేలా పిల్తువో దక్షిణాపథమునన్ ఎందో వసింతున్ గదా" (-303) ప్రాచీనులైన సింధుసౌవీరులు, సౌరాష్ట్రులు, దాక్షిణాత్యులైన పార్థివుల పిలిపింపుమని సుమంత్రునితో చెప్పినాడు.

### 2.5.1 దశరథ జటాయువుల స్నేహం:

వాల్మీకి రామాయణంలో అరణ్యకాండలో రాముడు సీతాదేవితో పంచవటికి పోతున్నపుడు జటాయువును చూచినట్లు చెప్పబడింది. రామలక్ష్మణులు అతణ్ణి నీవెవరని ప్రశ్నిసారు. అంత జటాయువు తనకు, దశరథునకు గల స్నేహాన్ని చెపి తన

జన్మ వృత్తాంతాన్ని వివరిస్తాడు. రాముడతణ్ని పూజించి తన తండ్రికి అతనికి గల స్నేహానికి సంతోషించి జటాయువుతో సహా పంచవటికి పోయినట్లు వాల్మీకంలో ఉంది. ఇంతకుముందు రాముడు జటాయువును చూడలేదు. ఇదే అతని ప్రథమ దర్శనం. ఈ విధంగా వాల్మీకి రామాయణంలో జటాయువు పాత్ర అరణ్యకాండలోనే ప్రవేశపెట్టబడుతుంది. కానీ విశ్వనాథ తన కల్పవృక్షంలో బాలకాండలో, ఇష్టిఖండలోనే అశ్వమేధయాగానికి దశరథుడు పిలువనంపుతాడు. జటాయువు దశరథులు పూర్వం దేవదానవయుద్ధంలో స్నేహితులు. అందుకే కల్పవృక్షంలో జటాయువు యాగానికి వచ్చినాడు. ఇచ్చట వారిద్దరి మైత్రి హృద్యం గా వర్ణించ బడింది. జటాయువు ఆకాశంలో కనిపించ గానే దశరథుడు,

"ఎన్నన్ నీవు జటాయువా! సఖుడ! రా! యెన్నాళ్ళకెన్నాళ్ళకీ
నన్నున్ లోనదలంచినావు కబురందంజేసిరా నీకునున్
మిన్నున్ డిగ్గుము, నీవు వచ్చితివి, నామేధంబు సాఫల్యమం
దున్నీకున్గ బురంపుటందగు సుమంత్రుండున్సుమంత్రుండు గా!" (-345)

అని ఆహ్వానించినాడు. ఈ పద్యంలో వారిద్దరి స్నేహప్రదర్శన వర్ణించ బడింది. ఒక మనిషి, ఒక పక్షి మధ్య ఇంత ప్రగాఢమైన స్నేహం ఉండట మేమి? దీన్నిబట్టి అనుబంధం, ఆప్యాయత తుల్యప్రాణులలోనే గాకుండా సర్వజీవుల్లో సమానంగా ఉంటుందని-తెలుస్తుంది.

ఆ పక్షిరాజు క్రిందకు దిగగానే దశరథుడు రెక్కలు నిమిరి, ముంచుకొనచాది "స్నేహావధివైననిన్ను గంటి" నని సంతోషముతో అతనినోటికి పండ్లనందించి నాడు. అదిచూచిన సభలోని వరందరూ వారిద్దరి స్నేహానుబంధానికి ఆశ్చర్యం, ఆనందం పొందినారు. జటాయువు పండ్లు ఆరగించేటప్పుడు దశరథుడు "తాత! నీ చెల్మి ఒకయెత్తు, దైవతాధినాథుచెల్మియునొక యెత్తువాకటన్న" అని చెప్పగా, జటాయువు రెక్కతుదలార్చి అడుగెత్తి,

"నేనొక పక్షిమాత్రుడను నీవఖిలేశుడవిట్లు నన్నుప్రే
మానత బుద్ధిగాంతువు ధరాధిప! నీవనాదుమైత్రికిన్
గానను హద్దు నీవిటులు గౌరవ మాడిన యంతబొంగి నా
లోనునేనుగ్రొమ్మనసులోబులకించుచునుంటిమిత్రమా!" (బాల-ఇష్టి-349).

ఈమిషపెట్టి "ఎంతోదూరమునుండి నిన్నుచూచుటకై వచ్చితిని, నీకు పుత్రులు కల్గుదురు. వారిని చూచుభాగ్యము నాకుండునా? వారునన్ను గుర్తుపట్టెదరా!" అంటూ తన ఱెక్కలతో దశరథుని విసరినాడట. అపుడు దశరథుడు "చాలుపో! నీవనాకును వీతువంచు" తన వస్త్రంతో జటాయువుకే విసరినాడు. చివరకు జటాయువు తిరిగి పోవుటకు సిద్ధపడినాడు. ఇక్కడ విశ్వనాథ వ్రాసిన పద్యం వారి గాఢమైత్రీ బంధానికి, ఆత్మీయతకు

ప్రబలతార్కాణంగా ఉంది. ఉండుమని ఎంత బలవంతమో పౌనర్భైరాజు నీ మానవులకు నారాక యొకడె వేగు నిలుచుట కాద ని వెడలెనతడు రాజునకు "గన్నీళ్ళపర్యంతమయ్యె" (Ibid-354). జటాయువును దశరథుడు యజ్ఞవాటివరకు, సుమంత్రుడు పట్టణం చివరిదాకా సాగనంపినారు.

సీతాన్వేషణలో రామలక్ష్మణులు, ఖండితపక్షుడై, మరణోన్ముఖుడైన జటాయువును జూచి, విషయం తెలుసుకొని సీతారక్షణకోసం ప్రాణాలు కూడా త్యాగం చేసినాడని తెలుసుకొని ఎంతోబాధ చెందుతాడు. లక్ష్మణుడితో "ఈ పక్షిరాజు మరణము, అందునూ నా సీతకొఱకై మరణించుట, సీతా వియోగము కంటే నన్నెక్కుడుగా బాధించుచున్నదని" చెబుతాడు. తన తండ్రికి మిత్రుడైన జటాయువునకు అంత్యక్రియలొనర్చితన కృతజ్ఞతను చూపించు కొంటాడు. ఈవిధంగా విశ్వనాథ, వాల్మీకంలో చెప్పబడిన ఒక చిన్నమాటను గైకొని దశరథ జటాయువులమైత్రీ స్వరూపాన్ని తేటతెల్లంచేసినాడు. జటాయువు దశరథునితో చెప్పినట్లుగానే దశరథుని కొడుకులు తనను చూచి గుర్తుపట్టినారు. ఈ విధంగా విశ్వనాథచేసిన ఈ కల్పన పరమ హృద్యంగా ఉంది.

## 2.5.2 సుమంత్ర దశరథుల అనుబంధం

సుమంత్రుడు రఘువంశ రాజులకు యుగాలనాటి మంత్రి. రఘువంశ రాజుల యశశ్చంద్రికలకు రాజ్యనిర్వహణా దక్షతకు సుమంత్రుడే మూలం. విశ్వనాథ ఈ సుమంత్రుని పాత్రను ఎంతో ఉదాత్తంగా పరమ ఆత్మీయంగా చిత్రించినాడు. సంతానం లేక బాధపడుతున్న రాజును ఓదార్చి రమ్మని మిగిలిన మంత్రులందరూ సుమంత్రుణ్ని రాజు వద్దకు పంపించినారు. సుమంత్రుడు వచ్చి రాజుతో "నీరాజ్యంలో ధర్మంకొఱతలేదని వివరిస్తూ ఇక్ష్వాకురాజుల గొప్పదనాన్ని, ధార్మికత్వాన్ని ప్రస్తుతిస్తాడు". "సూర్యకుల ధామము వెల్తురు లేక మగ్గునే". అని సమాశ్వాసిస్తాడు. అసలు సుమంత్రుడు రాజు వద్దకు రావడమే అర్ధరాత్రి వస్తాడు. వచ్చి, తాను రఘువులనాటినుండి మంత్రినని తరతరంబుల బంటునని తనకేది కావలసినా, ఎప్పుడైన వచ్చే "స్వాతంత్ర్యమున్నదని" చెప్పు కుంటాడు. రేపే వెళ్ళి అయోధ్యలో సంచరించి ఎక్కడా అధర్మ పద్ధతి లేదని నిరూపించుకొని వస్తాము. నీవు చేసిన పుణ్యం గోతముల కెత్తుకోవచ్చునని చెప్పుతూ రాజును "వృథాశోకి పృథ్వీ రాజ్య ప్రియకేకి" అని సంబోధిస్తాడు. ఒక రాజును మంత్రి ఈ విధంగా సంబోధించడం ఒక ప్రత్యేక విషయం. అనౌచిత్యం కూడా. కాని సుమంత్రుని విషయంలో అది ఉచితమైనదే. చిన్నపుడు దశరథుణ్ని ఎత్తుకొని పెంచినాడేమో, ఆయనకంత చనవుంది. కాబట్టి సుమంత్ర, దశరథుల సంబంధం కేవలం అమాత్య, సార్వభౌముల సంబంధం కాదు ఆప్తుల మధ్య నుండే

సంబంధం. కాకున్న విచారగ్రస్తుడైన రాజును ఓదార్చవలసిన పని మంత్రికి లేదు. అంతేగాకుండా రాజుకు సంతానం లేకపోవడం వ్యక్తిగత విషయం. దానికి సంబంధించి కేవల మంత్రి మాత్రునిగా జోక్యం చేసికొనడం అధిక ప్రసంగమవు తుంది. కాని సుమంత్రుడు కృతయుగ పురుషునిగా ఇక్ష్వాక రాజులకు, అతనికి తరతరాల నుండి మంత్రిగా నున్నట్లు తానే చెప్పుకున్నాడు గదా! దీనిని బట్టి దశరథ సుమంత్రుల వయోభేదం కూడా పెద్దదే. కాబట్టి 'వృథాశోకి' అనే సంబోధన న్యూనతాభావాన్ని కాకుండా ఆత్మీయతా భావాన్నే సూచిస్తుంది. అంతేగా కుండా దశరథునకు తెలియని దేవరహస్యం సుమంత్రునికి తెలుసు. అది దశరథుని కడుపున భగవంతుడే పుడతాడని పూర్వమెప్పుడో దేవలోకంలో విన్నాడు. ఈ విషయం ఇన్నిరోజులుగా రాజుతో చెప్పలేదు. రాజును "అక్షుద్రాత్ముండవో యాజ్ఞికుండవో సదాశోకంబు నీకేటికిన్" (-83). అని అశ్వమేధయాగం చేయ మని స్ఫురింపజేసినాడు. అశ్వమేధం చేయడానికి నిర్ణయించబడిన తర్వాతనే తనకు తెలిసిన దేవరహస్యాన్ని రాజుకు వెల్లడించినాడు. ఇన్నాళ్ళూ ఆదేవరహస్యం ఎందుకు చెప్పలేదు ? దీనికి సమాధానంగా విశ్వనాథ తన కల్పవృక్షరహస్యంలో చెప్తుంటూ",

"దేవరహస్యము చెప్పకూడదు, ఇందులో నొక రహస్యమున్నది. చెప్పినచో జీవులు భగవంతుడు నిర్ణయించిన కర్మమార్గమును తొలగద్రోయుటకు ప్రయత్నింతురు అంతేగాదు ప్రతిజీవుడు తనకర్మననుభవించుటకు పుట్టినాడు ఫలితము కలుగు వరకు వాడు దుఃఖపడుచుండవలెను దుఃఖానుభవం తగ్గిపోవును తగ్గిపోవుట ఈజన్మకు లాభమే ఆ అనుభూతి ఇంకొక జన్మలో పొంది తీఱ వలయును కనుక ఏమి లాభము" - (క.వృ.ర. పుట. 14)

ఇది తెలుసుకున్న దశరథుడు సుమంత్రుణ్ని ఏది ఎప్పుడు దాచవలయునో ఏది ఎప్పుడు చెప్పవలయునో తెలిసిన మహాప్రబుద్ధివని 'సాద్భుతమంత్ర వినిర్ణయాకృతీ' యని మెచ్చుకొన్నాడు. ఈవిధంగా విశ్వనాథ మానవీయ అనుబంధాలను స్నేహాలను హృదయావర్జకంగా చిత్రించినాడు. రామునితో సుయజ్ఞునికి, గుహునికి, సుగ్రీవునికి, విభీషణునికి ఉండే మైత్రీబంధం కూడా ఈ కోవకు చెందినదే.

## 2.6. మధురమైన సన్నివేశాలు

" ఈకావ్యంలో రావణవధ ఎంత ప్రధానమో తెలుగు కుటుంబములలోని బహుసన్నివేశములు చెప్పుట యంత ప్రధానమని తెలుసుకొనవలయును తెలుగు జీవితము తెలుగు కుటుంబములు తెలుగుల యాచారములు, తెలుగు వారల యిండ్లు ఈ మహాదృష్టి లేనిచో నీ కావ్యములోని సగము సౌందర్యము పాఠకుడు చూడనే లేదని యర్థము" (క.వృ.ర.పు - 46).

పైన పేర్కొనబడిన విశ్వనాథ మాటలవల్ల తెలుగువారి కుటుంబాలలో నిత్యం చూచే కొన్ని మధురసన్నివేశాలను తన రామాయణంలో నిపుణంగా రమణీయంగా చిత్రించినట్లు తెలుస్తుంది. వాటిలో కొన్నింటిని అనుశీలిస్తాం!

కౌసల్య శాంతల అనురాగాన్ని మధురంగా చిత్రించినాడు. చాలా కాలానికి వచ్చిన తల్లితండ్రులను చూచి శాంత మహదానందపడింది.

'ఆకాంతల్ గలచక్కి గన్గొనగ నత్యాశ్చర్యమొప్పగ శాంత
తాకౌసల్యలు రెండు వల్లికల యందం బొప్ప గౌగింఢ్లలో
జేకోనై యొకరొక్కరిన్ విడువదా కల్పులన్ మందహాసాం
కురంబులు బ్రశ్రయోక్తులు రహస్యంబుల్ గడున్ చిత్రమై'!

శాంతను చూసుకుంటున్న కౌసల్య సంతోషం మాతృప్రేమ మధురంగా వర్ణించిన సన్నివేశమిది. యజ్ఞపురుషుడిచ్చిన పాయసాన్ని విభాగించిన దశరథుడు ముప్పురురాణుల కిచ్చినాడు. కౌసల్య తొందర పడింది.

"ప్రాశన చేసెడి త్వరలో  గౌసల్యాధరముఁ జారగాఁ బాయసమున్
గాసంత చుడుచుకొనగను  నాసుంతయు వినగ దల్లియనుమానించెన్".

తొందరలో కాసంత పాయసం పెదవిమీదకు జారింది. మళ్ళీ దాన్ని తినవలెనా? తినరాదా? అని అనుమానం. రాజు నవ్వుతాడేమోనని భయం. ఇది నాగరికతా విషయం కూడా! అక్కడ శాంత కూడ ఉంది.

"అంతట రాజు శాంత మృదుహాసము చేసెను శాంతగాంచుచున్
శాంతయు మందహాసరుచి సంపదచూపెను రాజుఁ గాంచుచున్
ప్రాంతచర త్రపాలవ విరాజిత లోచన వారిజాతశ్రీ
కాంత విభాసి నవ్వెసగ గాంచె మహా సతి తండ్రి కూతులన్".

రాజు శాంత ఒకరినొగరు చూసుకుంటూ మృదుహాసం చేసుకున్నారు. వీరిద్దరిని చూచి కౌసల్యకూడా నవ్వింది. ఇది సాధారణంగా మన ఇండ్లలో జరిగే సుకుమార సన్నివేశమే. తల్లో, తండ్రో, పెద్దవారు చేసే చిన్నచిన్న పొరపాట్లు చూచి చిన్నవాళ్ళు కూడా పరిహసిస్తారు. వారియందు గౌరవం ఉండకపోదు. కాని తాత్కాలికంగా చూసే ఈ పరిహాసాన్ని పెద్దవారు కూడా పట్టించుకోరు. కోపగించుకోరు. వారు కూడా నవ్వుకుంటారు. ఇదొక మధురమైన సన్నివేశం.

శ్రీరాముడు, కౌసల్యపాలుతాగే సన్నివేశాన్ని ఎంతో సున్నితంగా, సూక్ష్మంగా, అనితర సాధ్యంగా చిత్రించినాడు కవి.

"వెలికింతలై బోర్లగిల బడజాలక కలశపాథోరాశి కమ్మతరగ
చినుకంచుమొగము వాచిన తొలిపసికందు కౌసల్యయెడదలో గరడు కరడు

లైపొంగులొలయు పయస్స్వాదు నిర్ఝర నిర్ఝర ధారలు నిక్కినిక్కి
చుబుకుచుబుకున జుంచు మూతిని బెట్టి యాబతీరగ ద్రావునట్టివేళ
గందు గుటకలుబ్బెడు పసిగళములోని శేతసరముల చిఱుకదలికలు చూచి
రాజుముఖమండలమునమూర్తంపుముదమురాణిముఖమండలమున మూర్తంపుశాంతి"

పసిపిల్లలు పాలుత్రాగే ఘట్టాన్ని ప్రేమతో చూసేటప్పుడు ఉండే మధురానుభూతినంతా ఈ పద్యంలో రూపుకట్టించినాడు విశ్వనాథ, రాణి ముఖంలో శాంతం మూర్తి గన్నట్టుందన్నమాట. మాతృప్రేమకు, కౌసల్య పాత్ర చిత్రణ పరాకాష్ఠ. కౌసల్య శ్రీరామునికి తల్లి అయ్యేందుకు తగిన మనో లక్షణాదులను కల్గి ఉందని చెప్తూ 'ముక్తి కాంతా సమానాకార' గా వర్ణించినాడు. శాంతం శమం నుండి ఉద్భవిస్తుంది. మోక్షస్వరూపమే కౌసల్య నిర్గుణ పదార్థము. అందుకే ఆమె భగవంతునికి జన్మనిచ్చింది. రాముని ప్రసవిస్తూనే కౌసల్యజూచిన చూపులను వర్ణిస్తూ 'ఆమె కన్నులున్ నవ్వెనో, జాలిపొందెనో, సనాతనమౌ మధు కాంతి జిమ్మెనో' అంటాడు. ఇట్టి మధురసన్నివేశాలెన్నో ఉన్నాయి. (బాల. అవ . 211). యజ్ఞానంతరం కొద్ది రోజుల తర్వాత శాంత ఋష్యశృంగులు ప్రయాణమైనారు. ఆ ఘట్టాన్ని వర్ణిస్తూ,

"దాసి చంకనున్న తనయుడు నెగబ్రాకు దల్లికొఱకు తల్లిదండ్రికిచ్చు
తండ్రి దల్లికిచ్చు దల్లిదాసికొసంగు సంభ్రమించిరిట్లు శాంతయుముని".

ఆత్మబంధువులను విడిచిపోలేక పోలేకపోతే, బాధను దిగమింగుతూ, సంభ్రమంతో ప్రవర్తించేవారి పద్ధతిని చక్కగా వర్ణించినాడు. శాంత పోతూంటే తల్లిదండ్రులిద్దరూ దుఃఖించినారు. ఒకరినొకరు చాలాసేపు కదలకలేకపోయినారు. వారినోదారుస్తూ సుమిత్ర చెప్పిన మాటలు ఆమెస్వభావాన్ని ప్రతిబింబిస్తాయి.

"సుమిత్ర రాజుతో నిదేమిచోద్యమో యనుప్రియుం
డుమౌనియెల్లకాల మిందునన్ వసించునాయనున్
సుమిత్ర రాణితో నిదేమిచోద్యమమ్మ! శాంతతా
ను మౌని యెల్లకాలమిందునున్ వసించునాయనున్!"

దీనికి ముందు శాంతతో కౌసల్య చెప్పిన మాటలలో తనకు కుమారుడు పుట్టగానే రథం పంపిస్తాను తప్పక రమ్మని చెప్పింది. రహస్యంగా ఎందుకు? సంతానమే కల్గకుండా ఉన్న తనకు, ఇన్నాళ్ళకు సంతానం కలుగబోతుందనే స్త్రీ సహజమైన ఒక సిగ్గు. అందుకే కేళీరహస్యంగా చెప్పుచూ, శాంతను మునికాంతా! అనిపిలుస్తుంది. తన కూతురును అట్లా పిలవడం ఒక హాస్యం. లోకంలో కూతురు ఒక వియ్యపురాలు అనికూడా ఉందిగదా! తల్లికూతుళ్ళు వియ్యపు రాళ్ళు అయ్యేసందర్భాలు కూడా సహజమే. మనుమరాలినే కోడలుగా

చేసుకునే పద్ధతి ఇప్పటికీ ఉంది. అప్పుడు కూతురు వియ్యపురాలవుతుంది. తల్లీకూతుళ్ళు పరాచికాలాడుకొనే ఒక మధురసన్నివేశం ఇది.

పోతన శ్రీకృష్ణుని బాల్యక్రీడలను ఎంతోమధురమనోహరంగా వర్ణించినాడో, విశ్వనాథ రాముని బాల్య చేష్టలను అంత మధురంగా వర్ణించినాడు.

"పాల్త్రావు రామచంద్రుడు పాల్త్రావుచు రాఘవుండు పరువెత్తిమటిన్
పాల్త్రావు వచ్చియాతడు పాల్త్రావగ దల్లియెడద పాలకడలియా" (329).

వంటి పద్యాలు మనోహరమైన భావాలను, సన్నివేశాలను వర్ణిస్తాయి. తనతండ్రి పోలికలు తనకుమారునికి వచ్చినాయనుకోవడం సహజం. తాతతండ్రుల పోలికలు పిల్లలకు రావడం జన్యుశాస్త్రరీత్యా నిరూపించబడింది. అజమహారాజు పోలికలు రామునిలో ఉన్నాయనుకొని దశరథుడు మురిసిపోవడం మన నిత్యకృత్య జీవితంలోని మధురసన్నివేశము.

అయోధ్యలో కొత్తకోడండ్రు – అత్తగారి ఆప్యాయతలు – క్రొత్త దంపతుల లీలావిలాసాలు అన్నీమధురంగా చిత్రించబడినాయి. "తనదునొడిని వీడినవిన రామచంద్రవిరహ దుఃఖ సరణి కౌసల్యకుసాటి చిన్ని సీతలోటుతీర్చె". కోడలు రామునిలోటు తీర్చి ఎల్లప్పుడూ కౌసల్య ఒడిలోనే ఉంటుందట. చిన్నవయస్సులో పెళ్ళిచేసినవారికి గానీ తెలియదీబంధం. కౌసల్య ఒడిలోనే సీత ఆదరింపబడు చున్నట్లు వర్ణించడం విశ్వనాథ తన వివాహకాలంలోని అనుభవాలను వ్రాసినట్లను కోవచ్చు. సీతనే కౌసల్యకు సర్వస్వం అయింది. "సీతయన్నము స్నానమ్ము సీత జపము సీతశ్రీరామచంద్రుడు సీతయయ్యె బట్ట మహిషికి". అందుకే శాంత పర్హాచికాలాడుతూ 'ఇంక గోడలు వచ్చినదేమోగాని మేమేటికని' హేలగా దెప్పించి కౌసల్యను. ఇంకకైకేయి సీతారాములను ఆటపట్టించడం వారి కేళీవిలాసాలకు దోహదక్రియలు వల్పడం మధురంగా వర్ణించబడింది.

"రాని రాముడడుగో రాముడంచును బల్కుకైక సీత పర్వుగములు పెట్టు
అడవికోడి కూసినట్లుగా నవ్వునుకైక, సీత తిరిగి రాకకలుగు" – కళ్యాణ .157
"సీతతోడజెప్పు జెలగి కైకేయి, యందగాడు తండ్రి నీవుకాదటంచు
రామునితోడజెప్పురమణిగైకయి, యందకత్తె సీత నీవుకాదటంచు" –159.

అటువంటిదే మరొకటి. భార్య పక్కింటికి పేరంటానికి పోయి మెడకు గంధం తలనిండా పూలతో, చేత తాంబూలంతో తిరిగివస్తుంది. కొంచెం ఏకాంతం దొరకగానే తాను ఆపేరంటంలో కొత్తగా తెలుసుకొన్ని విశేషాలను కళ్ళు తిప్పు కుంటూ అతి ఉత్సాహంగా భర్తతో చెపుతుంది. మన తెలుగువారి నిత్య జీవితంలో కనిపించే మధుర సన్నివేశం ఇది. సీతారాములు వనవాసం చేస్తూ అత్రి మహర్షి ఆశ్రమానికి పోతారు. అనసూయ సీత నెంతో ముద్దు చేస్తుంది.

సీతారామ కళ్యాణ ఘట్టాన్ని శివధనుర్భంగాన్ని సీతనోటితోనే వింటుంది. తన తపోబలంతో సృష్టించిన మైపూత, గంధం, చీర, పూమాలలను కానుకగా ఇస్తుంది. అవి ఎప్పటికీ చెడకవాడక సుగంధాలను వెదజల్లుతూనే ఉంటాయని చెప్తుతుంది.

తర్వాత సీతారాములు తమకేర్పాటు చేసిన కుటీరానికి తిరిగి వస్తారు. ఆరాత్రి ఏకాంతంలో సీత రామునితో చెప్పే మాటలు ఒక మధుర సన్నివేశం.

" మనవైపున ప్రజప్రీతులైన సంతోషము కొలంది యిత్తుముధనమున్కొను
మన్నరీతి ఋషి, ఋషి వనితలు తపమిత్తుమంచు పలుకు దురుసుడీ! ".

అని ఈ ఋషులు ఋషి పత్నులు సంతోషపడితే తపస్సునే బహుమానంగా ఇస్తారని చెప్తుతుంది. అప్పుడు రాముడు చమత్కారంగా " కొంపదీసి అనసూయాదేవిదొసత్తపంబున ఏ ఇంతో గ్రహియింపలేదుకదా" అంటాడు. (అయోధ్య - అనసూయ - 388). ఇటువంటి మన నిత్య జీవితంలోని మధుర సన్నివేశాలను తెలుగువారి హృదయాలను రంజింప జేసేట్లుగా విశ్వనాథ తన కల్పవృక్షంలో చిత్రించినాడు.

## అథస్సూచికలు


1. ఆంధ్ర సాహిత్యం సాంఘిక జీవన ప్రతిఫలనం-నండూరి సత్యరామారావు. పు.8
2. విశ్వనాథ సాహితీ సమాలోచనం - యువభారతి. పు. 28
3. ఆముక్త మాల్యదా సౌందర్యం - తుమ్మపూడి కోటేశ్వరరావు
4. కావ్యానందం - విశ్వనాథ పు. 113
5. మేఖల (ఆత్మకథ) - విశ్వనాథ . పు. 12
6. మేఖల (ఆత్మకథ) - విశ్వనాథ . పు. 13
7. మేఖల (ఆత్మకథ) - విశ్వనాథ . పు. 13
8. కేదార గౌళ - విశ్వనాథ పు. 56
9. ఆధునిక ఆంధ్ర కవిత్వం - సి.నా.రె. పు.3
10. కల్పవృక్ష రహస్యములు - విశ్వనాథ పు. 137
11. తెలుగు మెఱుగులు - వేటూరి ప్రభాకర శాస్త్రి పు.5
12. కల్పవృక్ష రహస్యములు - విశ్వనాథ పు. 19


★ ★ ★ ★ ★

# మూడవ ప్రకరణం

# పారమార్థిక పరంగా తెలుగుదనం

ఏ మహాగ్రంధానికైనా గీటురాయి - ఒకజాతికి చెందిన ప్రజలపైన వారి సంస్కృతిపైన దాని ప్రభావం అవిచ్ఛిన్నంగా ప్రసరిస్తుండడమే!. ఈ దృష్టితో చూస్తే వాల్మీకి రామాయణం రోమ్, గ్రీస్ దేశాలలోని మహాకావ్యాల సంస్కృతివలె పురాతత్త్వంగానో, చారిత్రక అవశేషంగానో మాత్రమే నిల్చిపోలేదు. మన దేశంలోని అవిచ్ఛిన్నమైన సంస్కృతికి మూలాధారమై, యుగయుగాలుగా, ఇప్పటికీ, భారతప్రజల జీవితాలపై క్రియాత్మకమైన ప్రభావాన్ని కలిగి ఉంది. రామాయణం లోని పాత్రలు, కథ, భారతప్రజలను ప్రభావితమొనరిస్తూనే ఉన్నాయి. భారత దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా రామాయణం ప్రసిద్ధి చెందింది. ఎన్నో భాషలలోనికి అనువదింపబడింది. నాటకాలుగా ప్రదర్శింపబడుతుంది కూడ. పాశ్చాత్య పండితులు ఎందరో ఈ మహాకావ్య ప్రాశస్త్యాన్ని స్తుతించినారు.

"స్వార్థత్యాగం, వీరత్వం భార్యాభర్తల ప్రేమ గూర్చిన ఈ అపూర్వకథ ప్రపంచంలో ఎంత ప్రచారంపొందిందో అంతప్రచారం, మరే సాహిత్యకృతికీ లభించ లేదు". - ఏన్సియంట్ ఇండియా అండ్ సివిలైజేషన్. పు. 259. 1

రామాయణ కావ్యం భారతీయ కవి త్వానికీ, కవులకూ, ప్రేరణ కల్గించే స్రోతస్వినిగా చిరకాలంగా నిల్చిఉంది! స్ఫూర్తివంతమైన వర్ణనలు, సరళమైన ఛందస్సు, వంటి గుణాలున్న రామాయణం పూర్వంనుండి నేటివరకు ఎందరో మహాకవులకు, కవులకు ప్రేరణ కల్గిస్తూనేఉంది. ఆదికావ్యంగా దాని స్థానం సుస్థిరంగా నిలిచి ఉంది. ఉంటుంది కూడా. రామాయణకథ భారతంలోనే కాకుండా అన్ని పురాణాలలో చెప్పబడింది. రామాయణాన్ని అనుసరిస్తూ వ్రాయబడిన కావ్యాలు, నాటకాలు లెక్కలేనన్ని ప్రతిభారతీయ భాషలోనూ వెలువడినాయి. కాళిదాస భవభూతులు వాల్మీకిని ఉపాసించే మహాకవులైనారు. భారవి, భట్టి, అధ్వరాజు, బాణుడు వంటికవులపైగూడ రామాయణ ప్రభావం ఉంటుంది. అంతేకాకుండా భారతీయ భాషల్లో ఉత్తమమైన రచనలుగా రామాయణాలు అసంఖ్యాకంగా వెలువడినాయి. వెలువడుతున్నాయి. తమిళంలో కంబరామాయణం, తెలుగులో భాస్కర, రంగనాథ, గోపీనాథ, రామాయణాలు, మలయాలంలో రామచరిత, బెంగాలీలో కృతివాస రామాయణం, హిందీలో రామచరిత మానసం, ఒరియాలో బలరామదాస రామాయణం, మరాఠీలో భావార్థరామాయణం, గుజరాతీలో రామబాలచరితం, రాజస్థానీలో రఘునాథ రూప గీతం వంటి అసంఖ్యాక రామాయణాలు వెలువడి నాయి. పైన పేర్కొన్న వన్నీ ఆయా భాషల్లో ప్రసిద్ధమైనవే. అవే కాకుండా ఇంకా

ఎన్నెన్నో వస్తున్నాయి. జైన బౌద్ధ మతాలు గూడ రామాయణాన్ని వ్రాసుకున్నాయి. దశరథజాతకం (క్రీ.పూ.490) అనామకజాతకం బౌద్ధులవి. విమలసూరి పౌఉమ- చరియ (క్రీ.శ. 100) హేమచంద్రాచార్య జైనరామాయణ (క్రీ.శ. 1200) జైనులవి. అంతేకాకుండా ఇంగ్లీషు, జర్మన్, ఫ్రెంచ్, రష్యన్, వంటి అనేకవిదేశీ భాషలలో కూడా రామాయణం అనువదించబడింది. ఈ విధంగా రామాయణం భారతీయులనే కాకుండా ప్రపంచప్రజలనందరినీ నేటికీ ప్రభావితులను చేస్తూనేఉంది.

## 3.1.2. భారతీయ సంస్కృతి - రామాయణం

అవిచ్ఛిన్నంగా, మహోజ్వలంగా సాగిపోతున్న భారతీయ సంస్కృతిని అర్థంచేసుకోవడానికి రామాయణ భారతాలే ముఖ్య ఆధారాలు. భారతీయుల సంప్రదాయాలు, రాజకీయ సాంఘిక వ్యవస్థ, అందులో సజీవంగా చిత్రించ బడినాయి. వాల్మీకి అతి ప్రాచీనమైన, అత్యుత్కృష్టమైనవైదిక, ఆర్షసంస్కృతిని తన కావ్యంలో నిబద్ధించినాడు. ఆసంస్కృతి ఈజిప్ట్, బాబిలన్ నాగరికతల మాదిరి ఏనాడో చచ్చి ఊరుకున్నది కాదు. ఒక ఉన్నత జాతి సజీవచైతన్యానికి అదొక ప్రమాణం. దానికి పునాది రామాయణం, భారతీయులు రామరాజ్యాన్ని ప్రజాసంక్షేమరాజ్యంగా ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. నేటిమన ప్రజాస్వామ్యపద్ధతికి కూడా అది ఆదర్శప్రాయమైనదే. మన కౌటుంబిక జీవితంలో ఉండే అతి సున్నితమైన అంశాలు, భావాలు రామాయణంలో సహజంగా మనోహరంగా చిత్రించబడినాయి. భారతీయులు తమ ఆచార వ్యవహారాలలో, నిత్యనైమిత్తికాలలో రామాయణాన్నే ప్రమాణంగా తీసుకుంటారు. సత్యాన్ని సదాచారాన్ని సచ్ఛీలాన్ని, కర్తవ్యాన్ని బోధించే గ్రంధం రామాయణం. సామాన్య భారతీయుడు రామాయణ కాలాన్ని తన సంఘానికి స్వర్ణయుగంగా భావించినాడు. భారతీయుల జీవన విధానంలో ఎంతగానో పెనవేసుకుపోయింది రామాయణం. అంతేకాకుండా ఆదర్శదాంపత్యాన్ని నిర్వచించింది. సత్య వాక్పరిపాలనాన్ని, పుత్రధర్మాన్ని, రాజ ధర్మాన్ని, స్నేహ ధర్మాన్ని, సతీధర్మాన్ని, సేవకధర్మాన్ని, ధర్మమార్గాన్ని ఇట్లుండాలని చాటిచెప్పింది రామకథ.

రామాయణంలో కథేకాకుండా కవిత్వం, తర్కవేదాంతాది శాస్త్రాలన్నీ ఉన్నాయి. రామాయణంలో లేనిది లోకంలోనే ఉండదు. అందుకే తరాలు మారినా, యుగాలు గడిచినా అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ అందరికీ ప్రియమైంది రామకథ. అందుకే రామాయణ శాశ్వతత్వాన్ని గురించి ఈవిధంగా చెప్పబడింది.

"యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చమహీతలే

ఈ లోకంలో పర్వతాలు, నదులు ఉన్నంతకాలం అంటే శాశ్వతంగా రామాయణకథ ప్రచారంలో ఉంటుందని దీని భావం.

## 3.2. తెలుగు జాతి - రాముడు

తెలుగుజాతి ముఖ్యలక్షణాలైన ధర్మాచరణ, స్వాతంత్ర్య ప్రియత్వం, నీతి నియమ పాలన వంటి వాటికి తరతరాలుగా స్ఫూర్తినిస్తున్న దేవుడు రాముడు. భారతీయు లందరికీ రామాయణం ఉపాదేయం. రామకథ అనుసరణీయం. అయినప్పటికీ తెలుగువారికి అత్యంత ప్రియమైనది రామకథ. రాముడు ఇష్టదైవం. తెలుగుసాహిత్యంలో, కళలలో రామకథకుండే ప్రభావం, ప్రాధాన్యం అపారం. రామకథ తెలుగు సాహిత్య ప్రక్రియలన్నింటిలోనికి రచింపబడింది అనటంకన్నా; తెలుగు సాహిత్య ప్రక్రియలన్నీ రామకథను గ్రహించి సుసంపన్నమైనాయి అని చెప్పడం ఉచితంగా ఉంటుంది.

పద్య, గద్య, చంపూ కావ్యాలుగా, నాటకాలుగా, జానపద గేయాలుగా, యక్షగాన, హరికథ, దండక, ద్విపద రూపాలుగా, రామకథ విస్తృతంగా తెలుగు సాహిత్యంలో రూపాంతరం చెందింది. దీనినిబట్టి రామకథకు తెలుగు వారికి ఉండే అవినాభావం తెలుస్తుంది. రామాయణ కావ్యాలలోనే కాకుండా, ఇతర కావ్యాలలో కూడా రామకథా ప్రసక్తి కన్పిస్తుంది. ప్రబంధాల నుండి ఆధునిక రచనల వరకు రామకథాప్రసక్తి కన్పిస్తుంది. వసుచరిత్రలో "అవారిత సత్కవి కల్పనా విభూషానక పూర్వవృత్తములు సానలు దీర్చిన జాతిరత్నముల్" అని రామరాజభూషణుడు గ్రంధావతారికలో 27 పద్యాలలో రామకథను బహు చమత్కారంగా నిర్మించినాడు. కావ్యారంభమే "శ్రీభూపుత్రి వివాహవేళ" (ఆ 1.ప.1) అని ఉంది. అంతే కాకుండా హరిశ్చంద్రనలోపాఖ్యానంలో ఇతర దేవతాస్తుతి చేయకుండా రామపంచాయతనాన్నే స్తుతించినాడు. తనకృతిపతి రాజ్యాన్ని రామరాజ్యంతో, పరాక్రమాన్ని రామశౌర్యంతో పోల్చినాడు.

శివభక్తి ప్రధానాలైన హరవిలాస, శ్రీకాళహస్తీమహాత్మ్య గ్రంధాలలో కూడా రామకథాప్రస్తావన ఉంది. దీనిని బట్టి మత భేదాతీతంగా తెలుగుకవులు రామకథలో తాదాత్మ్యం పొందినట్లు తెలుస్తుంది. శ్రీకాళహస్తీ మహాత్మ్యంలో ధూర్జటి,

"బలములు దీర్చిరి,నడిచిరి, బలవంతుడైన యుగ్రుపైనేచి, బలా
బలచింత లేక రాక్షసబలములు రఘురాముమీద బైకొనురీతిన్"

-శ్రీకాళహస్తీ మహాత్మ్యం (అ - 2 - ప - 38).3

అని పోల్చినాడు. అంతేకాకుండా సూర్యాస్తమయవర్ణనలో మనోహరంగా రామ కథను ఉత్ప్రేక్షిస్తాడు. (ఆ - 4 - ప - 87). హర విలాస పీఠికలో శ్రీనాథునికి

అవచిత్రప్రియసెట్టి అయోధ్యానగరస్వామిగా, అంత వైభవంగా కన్పించినాడు. (అవతారిక. పు. 3) ఇంక పరమ భక్తాగ్రగణ్యుడు తెలుగువారి పుణ్యముల పంటయైన పోతనామాత్యుడు తనభాగవతాన్ని రామునికే అంకితం చేసినాడు. "పలికించెడి వాడు రామభద్రుండట" అని చెప్పుకుని ధన్యుడైనాడు. కాశీమజిలీ కథలు మొదలుకొని ఆధునిక నవలాకారుల వరకు వచన సాహిత్యంలో అతి సామాన్యస్త్రీశోకంలో అలనాటి సీతమ్మ కన్నీటిగాథ తళుక్కుమంటూనే ఉంటుంది. సాక్షి వ్యాస కర్త రాముని గురించి ఈవిధంగా చెప్తాడు.

"వీధిపురాణంపు వేదికపైనీవు ; పారాయణపుపీటపైననీవు
దృశ్య ప్రబంధపు దెరల సందున నీవు ; స్మృతివార్తశ్రుతిబద్ధయెడలనీవు
గొల్లసుద్దుల తేకు దొల్లలందుననీవు ; యక్షగానపువిందులందునీవు
ఛందాలభుజముపైమొండితంబురనీవు ; తోలుబొమ్మల సంగగోలలనీవు".

"పడకగదుల గోడలనీవు ; భక్తహృదయరసనలను నీవు
యు ంయువారతనువనీవు ; సృష్టినీమయమొ, నీవు సృష్టిమయమొ".

–సాక్షి–6వసంపుటం.4

మహాభక్తుడైన రామదాసు 'అంతారామమయం, జగమంతా రామమయం' అని పరవశుడై పాడుకున్నాడు. తెలుగు వారి కందరికీ ప్రతినిధిగా 'ఎట్లైనేమి రామ! రక్షింపుమయ్య' అని అంజలిఘటించినాడు. అట్లే త్యాగరాజమహర్షి తన వాఙ్మయాన్నంతా భక్తిపారమ్యంగా రామార్పణం చేసినాడు. 'జగత్తుకే ఆర్తత్రాణ పరాయణుడు రాముడే అని బ్రోచేవారెవరురా? నిను వినా రఘువరా?' అని పాడుకున్నారు.

సాహిత్యమే కాకుండా శిల్పం, చిత్రలేఖనంవంటిలలిత కళలన్నీ రామకథ ఆలంబనంగా పరిపుష్టమై విరాజిల్లినాయి. ప్రాచీన భారతదేశంలోని శిల్పకళకు సంబంధించిన నమూనాలలో రామాయణంలో వర్ణింపబడిన నగరాల ప్రాసాదాల ప్రభావం గోచరిస్తుంది. లంకలోని బంగారు లతా పంక్తులతో అలంకరింపబడిన తోరణాల అనుకరణ అమరావతిలో ఉంది. పుష్పక విమానంలో లక్ష్మీదేవి కమలాసనయై ఏనుగులతో గూడిఉన్నట్లు వర్ణించబడింది. ఈ దృశ్యం అమరావతి, ఉదయగిరి మొదలగు చోట్ల మనకు కన్పిస్తుంది. పుష్పక విమాన స్తంభాలు శ్రేష్ఠమైన స్త్రీలవలె ప్రకాశమానాలని చెప్పినవాల్మీకి వర్ణనకు ప్రస్తరటీకా రూపంలో జగ్గయ్యపేట మధురవంటిచోట్లమందిరాలలో స్తంభాలమీద యక్షిణుల అందమైన మూర్తులు చెక్కబడినాయి. ఇదేవిధంగా పుష్పకవిమానాన్ని అందమైన హంసలు ఎత్తుకుపోతున్నట్లు చెప్పబడింది. దీనికి శిలీకరణ అమరావతి, ఘంటసాల, నాగార్జున కొండలలో కన్పిస్తుంది. ఇట్లా శిల్పకళా కేంద్రాలలోనేకాకుండా ప్రాచీనగృహాలలో గోడలమీద రామకథా చిత్రాలుండేవి.

చెక్క, రాగి, ఇత్తడి, వెండి పాత్రలపై కూడారామకథాచిత్రాలు, మూర్తులు చిత్రించబడేవి. ఈవిధంగా సాహిత్యశిల్ప, చిత్రకళలను రామాయణం ఎంతో ప్రభావితమొనరించింది.

## 3.3 తెలుగు దేశంలో రామకథా ప్రాశస్త్యం

శ్రీరాముడు తెలుగుదైవము. రామాయణకథకు తెలుగుదేశానికి సన్నిహిత సంబంధం ఉంది. అందుకే విశ్వనాథ తెలుగు గడ్డను గురించి "రామచంద్రుడు వచ్చి యరణ్యవాసమాచరింపగ గోరినట్టినేల" అని చెప్పినాడు. అంతే కాకుండా "అతని వ్రతదీక్ష దుఃఖమ్ము నాచికొనిన కొలతయగు గాలిలో నూనికొనిన బాస" అని తెలుగుభాషను వర్ణించినాడు. తెలుగు వారి జీవితంలో రామాయణ ప్రభావం అపారం. చిన్న విషయం నుండి గొప్పవిషయంవరకు అన్నింటా రామాయణం నుండి స్ఫూర్తిని పొందుతూనే ఉంది తెలుగుజాతి. తరతరాలుగా వైదికమార్గనిష్ఠమై, ఆధ్యాత్మిక దృష్టితో ప్రవర్తిస్తుంది తెలుగు జాతి అంతేగాని ప్రత్యేకంగా శైవ, వైష్ణవ మతాలలో ఒక్క దానినే పాటించలేదు. తెలుగు వారికి శివ కేశవులను భేదదృష్టితో ఆరాధించడం తెలియదు. ఒకరు హెచ్చు, ఒకరు తగ్గు అనే భావమే లేదు. నిత్యజీవితంలో ధర్మాచరణ, నీతినియమపాలనకే ప్రాధాన్య మిచ్చినారు. దీనికి రామాయణమిచ్చిన, యిస్తున్న స్ఫూర్తి అనంతం. జానపదుల నుండి, సంస్కారవంతుల వరకు అందరూ రామాయణాన్ని వారి వారి స్థాయిలలో అనుసరిస్తున్నారు. రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ, హనుమంతు, వంటి పేర్లను విరివిగా పెట్టుకుంటారు. రామాలయం, ఆంజనేయాలయం లేని గ్రామమే తెలుగు నాట కనిపించదు. తెలుగు వారి రచనలన్నీ, 'శ్రీరామ' తో ప్రారంభమవుతాయి. కష్టకాలం 'రామ, రామ' అను కుంటాం. రామభక్తుడైన ఆంజనేయదండకం నిత్యకృత్యంలో పీడాపరిహారిణిగా వ్యాప్తిలో ఉంది. రామాయణపారాయణం అందులో సుందరకాండ పారాయణం అన్ని అరిష్టాలను తొలిగించి, ఆధివ్యాధులను పోగొడ్తుందనే విశ్వాసం ఇప్పటికీ ఉంది. సుందరకాండ అంతా హనుమ మహిమను, ప్రభావాన్ని తెల్పేదే. రామ కోటి వ్రాసి, భద్రాచలంలో సమర్పించడం ఇప్పటికీ ఉంది. తద్వారా జన్మ సాఫల్యం పొందుతున్నారు. తల్లులు పిల్లలకు 'శ్రీరామ రక్ష' పెట్టడం, అన్నార్తులు అన్నమో రామచంద్రా! అనడం పరిపాటి. తెలుగువారి పెండ్లి సీతా రామ కళ్యాణమే. వైదిక జానపద ఆచార పద్ధతుల్లో కూడా సీతారామ స్మరణ తప్పని సరి. తెలుగు దేశంలో ఏ ప్రాంతంపోయినా స్థల పురాణంగా సీతా లక్ష్మణు లు వనవాసం గడిపి నట్లే చెప్పు కుంటారు. ఇక్కడ రాముడిలా చేసినాడు. సీత జల కాలాడింది. వంటి వన్నీ సాధారణాంశాలుగా ఉంటాయి. గోదావరి నది అచ్చంగా తెలుగు వారిది. సీతారాములకు ఈ నది గంగ కన్నా ఆత్మీయురాలు. ఎందు కంటే

వారి ఏకాంత వనవాస లీలా మాధుర్యానికి, అవిస్రంభమధురాపాలకు, ఆ ప్రణయపు లోతులకు, ఒకరి నొకరు నెడబాసి వారనుభవించిన అదుఃఖానికి సాక్షి గోదావరి కాక మరెవరున్నారు ? ఈవిధంగా సీతారాముల సంయోగ వియోగమైన ప్రణయ జీవిత రహస్యభికాబట్టి, వారు గోదావరిని విడిచి పోలేక ఆ నది ఒడ్డుననే భద్రగిరిమీద నెలవుకొని తెలుగు ప్రజల హృదయాల్లో వారు శాశ్వతంగా నిలిచి పోయినారు. తెలుగుదేశం మీద, తెలుగుభాషమీద, తెలుగు ప్రజల మీద వారికున్న మమత తలచు కుంటే అసలు వారు వనవాసం నుండి తిరిగి అయోధ్యకు వెళ్ళలేదేమో అనిపిస్తుంది. సీతా రామ కళ్యాణాలు, పట్టా భిషేకాలు తెలుగు నాట జరుగుతున్నట్లు, వైభవంగా ఉత్సాహంగా మరెక్కడా జరగవేమో అన్పిస్తుంది.

ఇంకనిత్యజీవితంలో రామాయణాన్ని అనుక్షణం తలచుకునే సందర్భాలు అనేకం. ఏవిషయమైనా సంగ్రహంగా చెప్తే కట్టె – కొట్టె – తెచ్చె, అన్న మూడు ముక్కల్లో రామాయణం చెప్పినట్లుంది అంటాం. బృహత్ప్రణాళికను 'భగీరథ ప్రయత్నం'గా చెప్పిన దానికన్నా ఎక్కువగా చేస్తే 'చూసిరమ్మంటే కాల్చివచ్చే రకం' గా ఎక్కువగా నిద్రపోయేవాళ్ళను,'కుంభకర్ణుని నిద్ర'గా, కఠినమైన ఆజ్ఞను 'సుగ్రీవాజ్ఞ'గా పేర్కొంటాం. కోలాహలం చేసే అల్లరి మూకను 'రామదండు' అంటాం. అంతేకాకుండా సామెతలలో కూడా రామకథాసంబంధులు ఎక్కువ. 'సీతమ్మ శోకం' , 'అలోలక్ష్మణా', 'రంభారావుళ్ళు', 'రామరావణయుద్ధం', 'ఇంటి గుట్టు – లంకకుచేటు', 'ఉడుతా భక్తి', 'తాజెడ్డకోతి వనమెల్ల చెఱచి నట్లు', 'విశ్వామిత్రసృష్టి' వంటివి ఎన్నో ఉన్నాయి.

## 3.4. కల్పవృక్షంలో రామాయణప్రభావ చిత్రీకరణ.

తెలుగువారి జీవితంలో ప్రత్యణువులోనికి చొచ్చుకొనిపోయిన రామకథాప్రాశస్త్యాన్ని, ప్రభావాన్ని విశ్వనాథ తన రామాయణ కల్పవృక్షంలో చిత్రిస్తాడు. బాలకాండలో అవతారఖండంలో దశరథుడు తనకుమారులకు నామకరణం చేస్తాడు. "రామనామము సర్వదుఃఖహరము, ఓంకార సదృశము తతమధురము" (అవతార – 274). అట్టిరామనామాన్ని అయోధ్యాప్రజలంతా పరిపరి ఉచ్చరించేటప్పటికీ అద్భుతమైన శబ్దగుణ మంతా వ్యాపించి, క్షుద్ర తర ధ్వనులన్నీ ఆరామనామ ప్రభావానికి ఎగురగొట్టబడినాయి. (అదే. 279). అంతే కాకుండా అయోధ్య ప్రజలందరూ రామనామమే పల్కుతూ తమతమ పేర్లుకూడా మర్చిపోయి, మళ్ళీ ఒకరినొకరు అడిగికొంటారట.

"అంతన కోసలేశుసుత యాత్మజునామము నెల్లవారిప్రా
ణాంతరవీధినుండి బయలై చనుదెంచిన యక్షరంబులై

యింతయు విస్మృతిన్ బడదయేరికి దక్షిణవారినామముల్
కొంతకెఱుగంగా నడిగి కొందరు వారిని వారు భూప్రజల్" – అవతార .280

ఈ సందర్భంలోనే సర్వం రామమయంగా ఉందని వర్ణిస్తూ అయోధ్య ప్రజలంతా ప్రశ్నించినా, బదులు చెప్పినా, వస్తువెక్కడని పల్కినా, ఎక్కడకు పోతున్నావని అడిగినా, ఏపనిచేస్తున్నా ఏమి మాట్లాడినా రామనామమే మొదట ఉచ్చరించి, వెంటనే మాట తిప్పుకొనే వారని చెప్పినాడు విశ్వనాథ ఆ సందర్భం లోని గద్యం ఎంతో హృదయం గమంగా ఉంది.

"ఆచిత్రమేమిటో! యాపురంబునందు బ్రజలెల్ల బ్రశ్నోత్తరం
బులందు బ్రశ్నయడుగబోయి రామచంద్రుడంద్రు బ
దులు చెప్పగ రామభద్రుడందు రేవస్తువేనియునెటను
న్నదేయని యడుగబోవుచు రామునడుగుచుందురె
చటకేబోవుచు నెటకేగుచుంటివన రామభద్రుని గన
నటంద్రు మరియు వల్లంతలోపల మాట ద్రిప్పుకొంటయే
గాని మొదలి పల్కులకు రామముద్రగా వాడుదురు". (అవతార – 281).

పైన వర్ణింపబడిన అయోధ్యా ప్రజలంతా తెలుగు వారి గానే కన్పిస్తారు. ఇంతగా రామనామాన్ని నిత్య వ్యవహారంలో జపిస్తూ వ్యవహరించడం తెలుగు వారికే చెల్లుతుంది. ఇప్పటికీ తెలుగునాట పల్లెలలో వృద్ధులు కూర్చున్నా, లేచినా, అడుగేసినా, రామా! రామచంద్రా! అంటూ రామనామస్మరణ చేయడం మనం చూస్తుంటాము. అందలి ప్రభావం గొప్పది. తారకమంత్రం గదా! తరింప జేస్తుంది. ఈ దృష్టితోనే విశ్వనాథ నిత్య రామనామతత్పరులైన అయోధ్య పుర ప్రజలను "వేదవ్రములకు, వేదశేఖరంబులకు అందనిసిద్ధమంతులుగా" పేర్కొన్నాడు. నిత్యతారకమంత్ర జపానుష్ఠానం చేసేవారు అన్నింటికీ అతీతులని, వారిని వేదాలు, ఉపనిషత్తులు గూడా అందుకోలేవని విశ్వనాథ నిశ్చితాభిప్రాయం. తానుకూడ సర్వకాల సర్వావస్థలందు కూడా నిరంతర రామనామ జప పారీణుడనే అవతారికలో చెప్పుకున్నాడు.

"జాగ్రదవస్థనేమి యున స్వప్న మసుప్తులగూడ రామనా
మగ్రహణంబె నాయయివమానస జిహ్వలు పేయు" (అవతారిక.పద్య – 6).

అందుకే రామనామాన్ని నిరంతరం జపించే అయోధ్యపుర ప్రజలు సిద్ధమతులైనారు. అంతేకాకుండా పైన పేర్కొన్న తన్మతినే ఆపుర ప్రజలందరికీ వర్తింపజేసినాడు.

"శ్రమపొందన్ క్షుధయున్ బిపాసయున్ దీరన్ గ్లిష్టకార్యాంతవి
శ్రమ మొందన్ నిదురింపబండుకొన నిద్రన్ మేలుకొన్నన్ వచో

గ్రిమభాగంబు సర్వభూప్రజకు 'దంఢ్రీ' రామచంద్రా! యట
న్నమహావాక్యంబె గోచరించెసుమహానందంబు సంధించుచున్" - అవతార 282

రామనామం మహావాక్యంగా వారందరికీ కన్పించి సుమహానందాన్ని కల్గించింది. ఆరామనామంతో తాదాత్మ్య స్థితిని పొందినారువారు. పై పద్యం పోతనగారి ప్రహ్లాద వర్ణనను గుర్తుకు తెస్తుంది. దాన్ని ఇక్కడ ఉదహరించడం అప్రస్తుకం కాదు. భక్తి తత్పరత రెండుసందర్భాలలో సమానం కదా!

" పానీయంబుల ద్రావుచున్ గుడుచుచున్ భాషించుచున్ హాసలీ
లానిద్రాదులు జేయుచున్ నడుచుచున్ లక్షించుచున్ సంతత
శ్రీనారాయణపాదపద్మయుగళీ చింతామృతాస్వాద సం
ధానుడై మరచెన్ సురారిసుతుడేత ద్విశ్వమున్ భూవరా!"

- ఆంధ్రమహాభాగవతం - ఏకాదశస్కంధం.5

అంతే కాకుండా ఇంకొక తాత్త్వికమైన వర్ణనలో రామనామ ప్రభావాన్ని వర్ణిస్తాడు విశ్వనాథ. అసలె జగమంతా రామమయంగా ఉంది. అయోధ్యాప్రజల సంతత రామనామ జపం వల్ల అప్పుడే రామమయమైనట్లు తోచింది. ఇది ఎట్లుందంటే వృక్షం బీజనిర్గతంగా ఉంది. కాని విత్తనాన్ని నాటిన తర్వాత అది మొలకెత్తి పెరిగి పెద్దదయితే గదా నేత్రగోచరమయ్యేది. రామమయమైన జగత్తు అయోధ్యాప్రజల స్మరణతో రామమయంగా గోచరించింది. (అవతార 283).

ఈ విధంగా విశ్వనాథ రామనామ ప్రభావాన్ని, అది తెలుగువారి జీవితంలో ఎంతగా పెనవేసికొని పోయిందో అనే అంశాన్ని తన రామాయణ కల్పవృక్షంలో నిపుణంగా చిత్రించినాడు. అందుకే అది 'తెలుగు రామాయణ' మైంది.

## 3.5. ధర్మ పరమధర్మములు - కల్పవృక్షము

### రామోవిగ్రహవాన్ ధర్మః

లోకయాత్రలోనున్న ధర్మాధర్మముల విన్నిర్ణయం మహాపురుషుల బోధనల చేత, వారి ధర్మాచరణం చేతనే జరుగుతుంది. శ్రీరామచంద్రుని జీవితమంతా ధర్మసంస్థాపన, ధర్మాచరణాలకే అంకితమయ్యింది. ఈ ధర్మాచరణానికై ఆయన పడినన్నికష్టాలు ఏచారిత్రకపురుషుడు పడలేదు. 'రామోవిగ్రహా వాన్ధర్మః' ధర్మమే రామునిగా రూపుకట్టింది. రాముడు ధర్మస్వరూపుడు. అందుకే విశ్వనాథ రామునితో 'ఎచ్చోటను ధర్మ నిష్ఠుడను నేనావంత ధర్మచ్యుతిన్ గైకోజాలను' (అయోధ్య - ప్రస్థాన - 203) అని పల్కించినాడు. మరి ధర్మం అంటే ఏమి?

" యతో అభ్యుదయ నిశ్శ్రేయససిద్ధిఃసధర్మః"

దేనివల్ల ఇహలోకంలో అభ్యుదయం, పరలోకంలో నిశ్శ్రేయస్సు కల్గుతాయో అదీ ధర్మం. ఇహపరాలను రెంటినీ ప్రసాదించేదే ధర్మం. అందుకే జగత్తుకు ధర్మమే మూలం అని చెప్పబడింది.

'ధర్మాదర్థం ప్రభవతి, ధర్మాత్ ప్రభవతేసుఖం
ధర్మేణలభతేసర్వం, ధర్మసారమిదంజగత్'.

చతుర్విధపురుషార్థాలను జీవితంలో సాధించాలనుకునే వారికి రాముడు ధృవతార. వాల్మీకి పేర్కొన్న ఆదర్శపురుషలక్షణాలన్నీ రామునికి అన్వయించబడినాయి. రామకథ, ధర్మార్థకామాలను, మోక్షానికై నిర్వహింప వలసిన విధానాన్ని బోధిస్తుంది. అందుకే అది సార్వకాలీనం. సార్వజనీనమైంది. రాముని ధర్మాచరణాన్ని వివరిస్తూ విశ్వనాథ ఇలా చెప్తుతాడు.

"తాను ధర్మమును ప్రవర్తింపజేయుటకే జన్మించనాడని, ధర్మము నిలబెట్టుదుననీ ఆయన నిశ్చయము. ధర్మస్వరూపమును తాను చెప్పినట్లే ఉండును. ఇది రాముని సిద్ధాంతము. రామునికంటె పూర్ణపురుషుడుండుటకు వీలులేదు. రామునియొక్క ధర్మము అటువంటిది".

(విశ్వనాథశారద - 90 జయంతి. పే - 69).63

## 3.5.1 రాముడు - పితృవాక్యపరిపాలన :-

రామచంద్రుడు మానవజీవితంలో ఉండే ఎన్నో ధర్మాలను ఆచరించి చూపినప్పటికీ అందు ప్రథమగణ్యమైనది ఆయన పితృభక్తి. పితరులు అంటే తల్లిదండ్రులు. మాతాచపితాచపితరౌ. ఈ పితృపూజ, పితృ వాక్యపాలనమే తన పరమ లక్ష్యంగా ఎంచుకున్నాడు. దీనిలో ఉపాసనా రహస్యం ఇమిడి ఉంది. తల్లిదండ్రులు ప్రత్యక్షదేవతలు. సర్వదేవతాస్వరూపాలు. మాతృదేవోభవ - పితృదేవోభవ. అని వేదం చెప్పడంలోని అంతరార్థం అదే. వారిని దైవంగా ఉపాసించడం వల్లమోక్షప్రాప్తి సులభతరమైతుంది. సర్వదేవతలు తల్లిదండ్రులందే ఉన్నారనే భావంతో వారిని కొలిచి, వారికోసం రాజ్యత్యాగానికి సిద్ధపడినాడు రాముడు. దీనినే విశ్వనాథ రామునితో చెప్పిస్తాడు.

"తండ్రిమాట యారాధించు తనయునకు నలత్రిలోకీగతంబు భయంబు లేదు
దానమాసయజ్ఞములుదక్షిణలును బితృసమారాధనకుబోల్కి బెట్టలేరు" ప్రసాన. 58.
"వెలది! మాతాపితృపరాయణులకు స్వర్గలోక గోలోకములు బ్రహ్మలోకమైన
గృచ్ఛ్రములు గావు సూనె తర్పితులవెంట తల్లిదండ్రులవెంట సాధ్యముత్రిలోకి"

అదీరాముని భావన! అందుకే తండ్రికి అసత్యదోషం కల్గకుండా రాజ్యాన్ని తృణప్రాయంగా వదిలి అడవులకు పోగల్గినాడు. సుఖాన్ని వదిలి కష్టాన్ని ఆనందంగా

స్వీకరించినాడు. ఇది లోక దృష్టి. కాని రాజ్యాధికారం కన్న పితృవాక్యపాలనా భాగ్యం మహత్తరమైనదని రాముని దృష్టి.

**3.5.2 ధర్మకామము** :- ధర్మసంస్థాపనలో శ్రీరాముడు ఆచరించిచూపినది ధర్మ కామము. ఏకపత్నీ వ్రతం అంతే కాకుండా అధర్మ కామాన్ని నిగ్రహించి నాడు. అసలు గృహస్థాశ్రమం సంతానంకోసమే. అందుకే రఘు వంశరాజులను 'ప్రజాయైగృహమేధినాం'గా వర్ణించినారు. 'ప్రజాతంతుం మావ్యవత్సేత్సీ' అనే వేద వాక్యాన్ని ఆచరించడమే గృహస్థా శ్రమ ధర్మం. కేవల కామ తృప్తిధ్యేయంకాదు. అందుకే దశరథుడు సుమంత్రునితో "ప్రజార్థము కానియట్టి భార్యారతిచూడ బాశవము కన్నను హీనము" ( బాల - ఇష్టి - 36) అంటాడు. ఇదే వేద ధర్మం. కాని దుష్టకామంతో అధర్మాచరణ రావణునియందు మూర్తి కట్టింది. పరస్త్రీలను అవమానించడం లోకసుస్థితికి భంగహేతువు. దీన్ని నిరోధించడమే రావణ వధ. అట్లే స్త్రీగత దుష్టకామానికి ప్రతీక శూర్పణఖ. దాన్ని శిక్షించి రాముడు ధర్మసంస్థాపనం చేసినాడు. ఇంకా స్నేహ ధర్మ, రాజ ధర్మ, భాతృ, దర్మాలనుకూడా ఆచరించిచూపి ఆదర్శప్రాయుడైనాడు రాముడు. నేటి మానవజీవితం అర్థకామాలకే ప్రాధాన్యమిచ్చి, ధర్మమోక్షాలను విడిచింది. అందుకే లోకంలో అశాంతి, స్వార్థం, పరపీడనం వైషమ్యం వంటివి పెచ్చుపెరిగి లోకసుస్థితిని భంగ పరుస్తున్నాయి. అర్థమే పరమార్థం కాకూడదని, ధర్మం మూలం కావాలని ప్రబోధిస్తూ రామాయణ కల్పవృక్షాన్ని వ్రాసినాడు విశ్వనాథ. ప్రజల్లో ధార్మిక చింతన ఏర్పడినప్పుడే శాంతి సౌఖ్యాలు కల్గుతాయి. ప్రభుత్వాలు దీన్ని సాధించ లేవు. ధర్మం చేత అర్థకామాలు సాధించే సమాజమేనిజమైన అభ్యుదయాన్ని సాధిస్తుంది. కేవలం భౌతిక దృష్టితో పురోగమించిన పాశ్చాత్య దేశాలలోని ప్రజలు శాంతికోసం అర్రులు చాస్తున్నారు. ఇప్పటి మన పరిస్థితి కూడా అదే! అందుకే కల్పవృక్షం వ్రాయాల్సి వచ్చింది. గాంధీజీ కూడా ధర్మం సత్యం అహింసలను ఆచరించి నాడు. ధర్మానికి పరమార్థ శక్తి ఉన్నప్పుడే దానికి అర్థ కామాలు వశమయ్యేది. **స్వచ్ఛమైన భావాలు ఆలోచనలు ఉన్నప్పుడే స్వచ్ఛమైపాలన సాధ్యం** అంటాడు గాంధీజీ. తనను జయించు కోలేనివాడు లోకాన్ని ఉద్ధరించ లేడు. జాతిజీవనం ఆధ్యాత్మికచైతన్యంతో ముందుకు నడిచినప్పుడే మానవ వికాసం సంపూర్ణమౌతుంది. ఎందుకంటే అభ్యుదయానికి అవధి ఆత్మ శాంతి మనిషి తనలో తను మేలుకోక పోతే తన అభ్యుదయానికి అర్థం తెలుసుకోలేడు. ధర్మమూలమైన పురుషార్థమే మానవజీవితానికి పూర్ణత్వాన్నిస్తుంది. ఈ భావంతోనే భారతీయుల ధర్మ దృష్టిని పునఃప్రతిష్ఠించి, నేటి మానవుడు శాంతిని పొంది, ఆర్తిని పోగొట్టు కోవాలనే లక్ష్యంతోనే విశ్వనాథ రామాయణ కల్పవృక్ష రచన చేసినాడు. అందుకే ఆకావ్యం ఆధునిక కావ్యమే.

## 3.5.3 పరమ ధర్మం :-

"సద్వివిధోహివేదోక్తోధర్మః ప్రవృత్తిలక్షణో నివృత్తి లక్షణశ్చ జగతఃస్థితి కారణమ్" (-ఆదిశంకరుల గీతాభాష్యం -1).

పై శంకరుల అభిభాషణంలో వేదోక్తధర్మం రెండు రకాలుగా చెప్పబడింది. ఒకటి ప్రవృత్తిలక్షణం కలది. రెండు నివృత్తి లక్షణం కలది. ఈ రెండు పద్ధతులు జగత్తుయొక్క సుస్థితికి కారణమౌతున్నాయి.

ప్రవృత్తిధర్మం :- వర్ణాశ్రమాది వేదోక్తకర్మాచరణ

నివృత్తి ధర్మం - జ్ఞానవైరాగ్యస్వరూపమైనది. ఇదియే పరమధర్మం. పరమ-నిశ్రేయస్సు, మోక్షం అని అర్థం చెప్పుకోవచ్చు. పరమపదం - పరమార్థం - పరతత్త్వం వంటివన్నీ ఈ అర్థంలోనే ప్రయోగించబడుతున్నాయి. ప్రవృత్తిధర్మం మాత్రమే లక్ష్యంకారాదు. పరమగమ్యం నివృత్తిధర్మమే. సర్వసంగవర్జితుడై - నిష్కామకర్మాచరణశీలుని ప్రవర్తనే పరమధర్మం. పరమపురుషుడైన విష్ణువు లోకానుగ్రహకాంక్షతో లోకోపద్రవనివారణకు అవతారాలు దాల్చినాడు. శ్రీరాముడు 'ఆత్మానంమానుషంమన్యే' అని చెప్పుకున్నప్పటికీ ఆయనస్థితి ఆనందమయమైనదే. తనకర్మాచరణను, కర్తవ్యాన్ని, నిష్కామస్థితిలో ఉంటూ నిర్వర్తించడమే స్థిత ప్రజ్ఞస్థితి. స్థితప్రజ్ఞునికి శోక, కోప, భయాది మోహాలక్షణాలేవీ ఉండవు. అవన్నీ అతని స్వాధీనంలో ఉంటాయి. అందుకే వాల్మీకి 'కోపమాదాయరాఘవః' అంటాడు. అంటే రాముడు కోపం తెచ్చుకుంటాడు. కావాలన్నప్పుడు వస్తుంది కోపం. మిగిలిన లక్షణాలన్నీ అంతే! సర్వేంద్రియజయం కల్గి ఉండి, ఆనందస్వరూపంగా ఉంటూ అన్ని పనులు నిష్కామంగా చేయడమే పరమధర్మస్థితి.

తిక్కన తనభారతరచనను 'అనన్యసామాన్యకారణంబు, పరమధర్మ ప్రకారంబు' అని పేర్కొన్నాడు. 'జనాభ్యర్చితమైన భారతమపార కృపాపరతంత్ర వృత్తిమైబేర్చిన దేవదేవునకు ప్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి'గా చెప్పుకున్నాడు. పరమ ధర్మాన్ని వివరించినాడు. తిక్కన తర్వాత ఆస్థితి పొందిన కవి విశ్వనాథ అని చెప్పడంలో అతిశయోక్తిలేదు. ఎందుకంటే ఒకచోట "రేణువును కూడా మనసార పరిత్యజించి కేవలం రామానుగ్రహం కోసం వ్రాసిన గ్రంథమిది" అని కల్పవృక్షాన్ని గురించి చెప్పుకున్నాడు. అంతే కాకుండా అవతారికలో

"కృతిచే సమాత్తమగు గిరితి స్వర్గదమంతె, సేవరింపను
స్వర్గం బతిరూక్షచింతనాగ్రస్థితతేజము శివుడునన్ను జెందెడుగాతన్".

(-అవతారిక - ప - 46).

అని చెప్పుకున్నాడు. తనకు స్వర్గం అక్కర లేదన్నాడు. శివైక్యమే తన లక్ష్యంగా ఎంచుకున్నాడు. రఘుదేవుని సాధు కథా ప్రపంచాన్ని కల్ప వృక్షంగా విరియించినాడు. 'నాథ కథ'ను 'సకలోహ వైభవ సనాథంగా' రచించినాడు. ఇది నాథ కథ అంటే 'కథానాథం' అనికూడా చెప్పు కోవచ్చు. కథల కంతా అధిపతి. అంతే కాకుండా అది 'సత్కథ' అంటే సత్పదార్థ నిరూపకమైన కథ. వాల్మీకి కృతం. సుధారసం. అమృతోదాత్తం. కాబట్టి అది సాధువు. కథలోని సాధుత్వం దాని మూలమైన సత్త్వం. 'నాథ' శబ్దాన్ని 'పరమాత్మ' అనే అర్థంలో కూడా ప్రయోగించి నట్లు చెప్పుకోవచ్చు. తండ్రి ఆజ్ఞ కట్టుకథలు వ్రాయవద్దని. అవి ఐహికమా? పరమా? అని ప్రశ్నించినాడు. మరిరామకథ కట్టుకథకాదు. అది విప్పుకథ అంటే భవబంధాలనుండి విముక్తి కల్గించి మోక్షాన్ని ప్రసాదించేది. పరమార్థవిషయంగా అది సత్పదార్థనిరూపకం. అందుకే కల్పవృక్షకారుడు తన కావ్యాన్ని 'ఆత్మ నిత్యమ్ము' అని ప్రారంభించినాడు. అది 'అచ్చుతెలివి' ఈ అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం కూడా కవి మనోధర్మాన్ని ప్రతిబింబిస్తుంది. ఇదే విషయాన్ని వివరిస్తూ,

> "కావ్యప్రయోజనాన్ని మోక్షపురుషార్థానికి అనువుగా
> నిర్మించడం దాని పరమస్థితి, ఇది విశ్వనాథనిశ్చయం".
> - సుప్రసన్న - విశ్వనాథ మార్గము - పు - 64. **6**

అని పేర్కొన్నారు కోవెల సుప్రసన్నాచార్య. అద్వైతతాత్త్వికదర్శనమే కల్పవృక్షంలో ప్రధానం. భారతలక్షణాలైన ధర్మశాస్త్రం, వేదాంతం, పురాణం, కావ్యం వంటి లక్షణాలన్నీ రామాయణకల్పవృక్షానికి కూడా సంపూర్ణంగా అన్వయిస్తాయి. కాబట్టి కల్పవృక్షం భారతీయ ఆధ్యాత్మిక చైతన్యాన్ని, అద్వైత తత్త్వాన్ని ఆవిష్కరిస్తుంది. రాముడు సాక్షాత్తు పరమాత్మగా ఆనందస్వరూపునిగా, ఆయనభక్తులు, మునులు అందరూ తెల్సికొని ఆరాధిస్తారు. ఆనంద, ఆధ్యాత్మ రామాయణాలలోని రామతత్త్వాన్ని తన కల్పవృక్షంలో నిబద్ధించినాడు విశ్వనాథ. ఈవిధంగా కల్పవృక్షం పరమధర్మాన్ని బోధిస్తున్నది.

## 3.6. కవిత్రయభారతం-పోతన భాగవతం - విశ్వనాథ రామాయణం.

భారత జాతి ఔన్నత్యాన్ని, సాహిత్యాన్ని సుసంపన్నం చేసి, ప్రపంచంలో తలమానికంగా నిల్చిన రచనలు రామాయణ భారత భాగవతాలు అని అందరూ చెప్పే మాట. ఈ మూడు గ్రంథాలు తరతరాలుగా భారతీయులను ప్రభావితులను చేస్తున్నాయి. వీటిని తమ తమ దేశీయ భాషలలో రచించు కొని

భారతీయులు స్ఫూర్తిపొందుతూనే ఉన్నారు. ఆయా భాషలలోని ఆదికవులు, మహాకవులు ఈ గ్రంధాలను తమ భాషలలో రచించుకొని తమ భాషీయులకు అమూల్య సంపదలుగా నిచ్చిపోయినారు. తెలుగులో ఆదికావ్యం మహాభారతం. కవిత్రయ రచన. అది పంచమవేదం. 'వ్యాసముని వృషభాభిహితం' తెలుగు వారికి అందించేందుకు వ్రాస్తున్నట్లుగా ఆకవులు చెప్పినారు. ధర్మాద్వైత దృష్టితో భారత రచన చేసి తెలుగువారికి అమూల్యసంపదగా నిచ్చిపోయినారు. పోతన భాగవతాన్ని తెలుగువారి ఆధ్యాత్మిక చింతనకు, భక్తి భావనకు ప్రతీకగా రచించి, ప్రతి తెలుగువారింట్లో దాన్ని పారాయణ గ్రంధంగా చేసినాడు. నేటికీ ఆబాలగోపాలాన్ని అది అలరిస్తూనే ఉంది. కానీ తెలుగు రామాయణాలలో ఏదీ ఈ స్థాయిని అందుకోలేదని ఎందరో పండితులు అభిప్రాయపడినారు. "శ్రీరాముడు తెలుగుదైవం. రామాయణ కథకును తెలుగుదేశానికి సన్నిహిత సంబంధమున్నది. అయ్యును తెలుగున భారత భాగవతముల ప్రశస్తి రామాయణమునకు రాలేదు. అందుకా గ్రంధములను పూర్వము రచించిన కవుల ప్రతిభాసంపదయందలి భేదమే కారణమై యుండును" దివాకర్ల వెంకటావధాని. తెలుగు సాహిత్యం - రామకథ - పు 111. 7

భారతభాగవతాల స్థాయినందుకోవడానికి తెలుగురామాయణాలు ఇంకా ప్రయత్నిస్తున్నాయి. కాని సాధ్యం కాలేదు. అంతేకాక తెలుగువారిని భారతం వలె రామాయణం జీవితంలో అన్ని అనుభవాలకు పనికి రావడం లేదు. తెలుగువాడు భారతం వలె రామాయణం వ్రాయలేదు అని కూడా అభిప్రాయపడినారు.

దీనికి కారణమేమి? తెలుగురామాయణాలు ఏవీ భారత భాగవతాల వలె తెలుగుదనాన్ని కల్గి ఉండకపోవడమే! భారతం, భాగవతం చదివితే ఆయా కథలు తెలుగు దేశంలోనే జరిగినట్లు, ఆపాత్రలన్నీ తెలుగువారైనట్లే అనుభూతి కల్గుతుంది. అట్టి అనుభూతి తెలుగు రామాయణాలు చదివేటప్పుడు కలుగదు. కాని దీనికి అపవాదం రామాయణ కల్పవృక్షం. ఎందుకంటే విశ్వనాథ స్వయంగా తాను భారతభాగవతాల స్థాయిలో రామాయణం రాయగలడని తన తండ్రి భావించి నట్లుగా చెప్పుకున్న ఈ మాటలవల్ల కవి అభిప్రాయం తెలుస్తుంది.

**"An idea came to my mind that my father being a good scholar in our language perhaps thought that if God willed his son could produce a classic Ramayana Kavya that could reach the heights achieved by the Authors of Andhra Maha Bharata and Andhra Maha Bhagavatha". - What is Ramayana to me ? p. 2. 8**

విశ్వనాథ అభిప్రాయంకూడ భారతభాగవతాల స్థాయిలో రామాయణం వ్రాయాలన్నదే. 'తెలుగురామాయణం' గాతన కల్పవృక్షాన్ని చెప్పుకోవడంలో అర్థం ఇదే. తెలుగు వారి ముద్రను రామాయణంలో వేసి మిగిలిన తెలుగు

రామాయణాలు అందుకోలేని స్థాయిని కల్పవృక్షానికి కల్పించినాడు. ఆయన ధ్యేయమిది. దానిలో కృతకృత్యుడైనాడు. తెలుగు జాతికి భారత భాగవతాలు సాంఘిక, సాహిత్య, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పారమార్థిక రంగాలలో ఏఏ అభ్యుదయాన్ని, హితాన్ని కల్గించినావో అదంతా తన రామాయణం ద్వారా తెల్గువారికి అందించాలని విశ్వనాథ సంకల్పం. అది ఎంతవరకు నెరవేరిందో చర్చించేందుకు ముందుగా, భారత భాగవతాలు తెలుగు జాతికి చేసిన హితం ఏమిటో సంక్షిప్తంగా పరిశీలిస్తే విశ్వనాథ చేసినదేమిటో తెల్సుకోవచ్చు.

నన్నయ, తిక్కనలు తెలుగువారికి వ్యాసభారతంలోని భాసురార్థాలను వివరించడానికి, అందులోని మహావిషయములను సాంస్కృతికంగా, పారమార్థికంగా అభ్యుదయం వైపునడిపించడానికే భారతరచన చేసినారు. రాజరాజుకోరిక అదే. నన్నయ చేసింది అదే. తిక్కన కూడా హరిహరాద్వైతాన్ని స్థాపించి తనకాలంలోని శైవ కేశవ భేదాన్ని తొలగించి తెలుగువారికి ధర్మాద్వైత స్థితిని కల్గించడానికి భారత రచన చేసినట్లు తెలుస్తుంది. దీన్నింకా వివరించు కుంటే బాగుంటుంది. నన్నయను రాజరాజు ***మహాభారతబద్ధనిరూపితార్థమేర్పడతెనుగున రచియింపుము*** అన్నాడు. భారతంలో ప్రతిపాదించ బడిన విషయాన్ని తెలుగువారికి రుచి పుట్టేటట్లు, తెలుగుజాతి జీవనంలో పెనవేసుకు పోయేటట్లు, తెలుగువారి ఆత్మీయతా ముద్ర ప్రతిఫలించేటట్లుగా వ్రాయుమని దీని భావం. నన్నయకూడా 'నానేర్చు విధంబున నిక్కావ్యంబు రచించెద' అని తాను స్వతంత్ర రచన చేస్తున్నట్లే చెప్పుకున్నాడు. తిక్కన కూడా 'తెనుగు బాస వినిర్మింప దివురుటయు' అని 'రచియించెద గృతుల్' అని తెలుగులో సొంత రచన చేస్తున్నట్లే చెప్పుకున్నాడు. నన్నయన ఆంధ్రకవిత్వవిశారదుడని- విద్యా దయితుడని - మహాత్ముడని స్తుతించినాడు. ఇవన్నీ సాభిప్రాయంగా నన్నయ గొప్ప దనాన్ని తెల్పేవి. జగద్ధితంబుగా భారతాన్ని వ్రాయాలని కదా నన్నయ అభిభాషణం 'విశ్వశ్రే యఃకావ్యమ్' అని ఉగ్గడించినాడు గదా! తెలుగులో వ్రాయడం వల్ల తెలుగువారి హితాన్ని కోరినాడు అని చెప్పు కోవడం సంకుచి తార్థంలో ఉంటుంది. జగత్తు - విశ్వం అనేపదాలు విస్తృతార్థంలో ప్రయోగించ బడినాయి. ఒక భాషలో వ్రాయబడినంత మాత్రాన ఇతరులకు పనికి రాదను కోరాదు. ఏ గ్రంథమైనా ఏదో ఒక భాషలో వ్రాయాల్సిందే కదా! కాలాంతరంలో అది క్రమంగా ఇతర భాషలలో అనువదించ బడినప్పుడు అది విశ్వ శ్రేయాన్నిస్తుంది. అంతే కాక మహా కవుల దృష్టి జగత్తుకంతా శుభం కల్గాలనే ఉంటుంది. తన తెల్గువారికి మాత్రమే కల్గితే చాలు అనుకోరు కదా! విశ్వజనీన వ్యక్తిగా రచన చేస్తాడు మహా కవి. కాని తక్షణ లాభం తెలుగు వారికే కల్గిందని చెప్పుకోవచ్చు. పంచమ వేదమైన భారతాన్ని అందలి ఆధ్యాత్మిక, నైతిక, ధార్మిక

బోధనలను మానవీయమైన అంశాలను తెలుగువారికి అందించి, వారి లౌకిక, పారమార్థిక జీవితాలను తీర్చిదిద్దినారు ఆంధ్రమహాభారతకర్తలు. భాషాపరంగా తెలుగువారి రక్త గుణమైన పలుకుబడి, నానుడి, కాకువు, కారకము, సామెత, సరసోక్తివంటి వాటిని, కవిత్వాంశాలను తరువాతి కవులందరికీ ఆదర్శప్రాయంగా, మార్గదర్శకంగా మహాభారతంలో నిబద్ధించినారు. సంవాదంలో, కథాకథనంలో, కథానిర్వహణలో వారే తెలుగుకవులందరికీ మార్గదర్శకులు. అందుకే విశ్వనాథ నన్నయ, తిక్కనల గురించి అంత గొప్పగా చెప్పుకున్నాడు నన్నయను గురించి,

*"ఆయన్ని గురించి ఎంత చెపితే తరుగుతుంది ? ఏమిటో ఈభాషంతా ఆయనదగ్గరే నేర్చుకున్నట్టుంది. ఇది ఇట్లాగురా ఇది ఇట్లాగురా అని మనకు బోధిస్తుంటాడు. తెలుగులో, తెలుగుభాషలో ప్రౌఢప్రయోగాలు తిక్కనగారికే ఆయననేర్పితే తక్కినవాళ్ళ విషయం చెప్పేదేముంది.--- గురువులలో పరమగురువు తిక్కన ఆయనకు గురువు నన్నయ".-విశ్వనాథ అసంకలిత వ్యాసాలు - పు. 76.* **9**

తిక్కనలోని అద్వైతతత్త్వనిరూఢి, ధర్మాద్వైతం వంటి గుణాలవల్ల తెలుగువారి పారమార్థికజీవితాన్ని తీర్చిదిద్దడానికి భారతరచన చేసినాడు. అసలు వ్యాసుడే లోక హితనిష్ఠతో భారతం వ్రాసినాడు. నన్నయ'జగద్ధితం'కూడా ఇదే. లేఖ్యమైన ఆమ్నాయం భారతం. వ్యాసునిగురించి తిక్కన **విజ్ఞాన సంపద్విఖ్యాతుడు -భావ్యక వితావేశుండు-సంయమిప్రకర సంభావ్యాను భావుండని** పేర్కొన్నాడు. ఇదంతా వ్యాసుని బ్రహ్మవిదస్థితిని తెల్పుతుంది. తానుకూడ హరిహర రూపమైన సకల బ్రహ్మప్రార్థనం చేసినాడు. దానివల్ల 'కవిత్వతత్త్వ నిరతిశయానుభవానంద భరితాంతః కరుణుడైనాడు'. ఈ సమాసంలో తిక్కన మహనీయ గంభీర భావము, అనుభవపరీపాకము, వంటి ఉదాత్త లక్షణాలన్నీ తెలుస్తున్నాయి. భారతం సోదాహరణంగా సయుక్తికంగా పురుషార్థాలను వాటిసిద్ధిని గురించి తెల్పుతుంది. ఆచరణశీలురైన ధార్మికులకు ఏది అనుసరణీయమో బోధిస్తుంది.

**"వేదములకు, నఖిల స్మృతి వాదములకు, బహుపురాణవర్గంబులకున్**
**వాదైనచోటులను దామూదల ధర్మార్థకామమోక్షస్థితికిన్"**-విరా. 1.4.**10**

తిక్కనకు భేదము లేని భక్తి కల్గినందులకు హరిహరనాథుడు అతని **'జన్మాంతర దుఃఖమున్ దొలగు నట్లుగ జేసి సుఖాత్ముజేయవే'** అనే ప్రార్థనను మన్నించి **'జనన మరణాదులైన సంసార దురితములకు నగపడకుండంగ దొలగు తెరవు కను వెలుంగు నీకిచ్చితి'** అని అనుగ్రహించినాడు. ఈనేపథ్యంతోనే తెలుగు జాతి అద్వైత భావనిరూఢిమార్గాన్నే కలిసివర్తించేట్లు, ధర్మాద్వైతమే తెలుగువారి జీవిత పద్ధతి అయ్యేట్లు తన భారత రచన మూలంగా తీర్చిదిద్దినాడు తిక్కన. తెలుగు వారికి సంతోషం కల్గించేట్లుగా వ్రాయాలని సంకల్పించినాడు. ఈ

భావాలతోనే తరువాతి తెలుగు సాహిత్యమంతా దాదాపుగా కొనసాగింది. ఈవిధంగా భారతం తెలుగువారి సాంఘిక, సాహిత్య, సాంస్కృతిక, పారమార్థిక రంగాలలో ఇప్పటికీ ఆదర్శంగా ఉండి, తెలుగుజాతిని సముద్ధరిస్తూ ఉంది.

## ఆంధ్రమహా భాగవతం

సృష్టిలోని ఉత్తమ జీవి మానవుడు. ఈ ఔన్నత్యానికి కారణం ఇతరజీవులకు లేనిజ్ఞానాన్ని మానవుడు కల్గి ఉండటం. దానివల్ల యుక్తాయుక్త విచక్షణ కల్గుతుంది. అంతేకాకుండా ఈ ప్రపంచం యొక్క హీనత్వం, భోగాదుల క్షణభంగురత్వం గుర్తించి శాశ్వతమైన ఆనందాన్ని అంటే మోక్షాన్ని పొందేందుకు తగిన ప్రయత్నం చేయడమే మానవజన్మకు సార్థకత. అందుకే జ్ఞానవంతుడైన మానవుడు ఈ సంసార బంధవిమోచనానికి, ముముక్షువై, ప్రయత్నిస్తాడు. ఈమోక్షసామ్రాజ్యాన్ని చేరేందుకు కర్మజ్ఞాన భక్తిమార్గాలు మూడున్నాయి. కాని భగవద్గీతలో రెండు మార్గాలనే చెప్పబడింది. కర్మ జ్ఞానమార్గాలనే గీత పేర్కొంది.

"లోకేస్మిన్ ద్వివిధానిష్ఠాపురాప్రోక్తా మయానఘా
జ్ఞానయోగేన సాంఖ్యానామ్ కర్మయోగేన యోగినామ్". - గీత. 3 అ. 3శ్లో.11

కానిభక్తినికూడా చేర్చినారు. శంకరాచార్యులు భక్తి ప్రాధాన్యతను ఉగ్గడిస్తూ 'మోక్షసాధనసామగ్ర్యాంభక్తిరేవ గరీయసీ' అన్నారు. భక్తిని నిర్వచిస్తూ "స్వస్వరూపాను సంధానం భక్తిరిత్యభిధీయతే" అన్నాడు. అంటే బాహ్యోపచారాలైన భజనలు, పూజలు, కీర్తనలు మాత్రమే భక్తికాదు. స్వస్వరూపాను సంధానం- భగవంతునికి తనకు భేదం లేకుండా ఉండే స్థితిని పొందడం- అంటే పరమాత్మతో తాదాత్మ్యం చెందగల్గే స్థితి అన్నమాట. ఇదీ భక్తి అంటే. నారద భక్తి సూత్రాలలో "సాపరమప్రేమరూపా" అని పేర్కొన బడింది. అటువంటి భక్తికి లక్ష్యలక్షణ సమన్వయం చేసింది భాగవతం. ద్వితీయ, ఏకాదశ స్కందారంభంలో భక్తిమార్గ ప్రాశస్త్యాన్ని పరీక్షిత్తునకు వివరిస్తాడు శుకమహర్షి. ప్రహ్లాదాంబరీషులు ధ్రువ, కుచేలుర వంటి భక్తులందరూ స్వస్వరూపాను సంధానం పొందినవారే. ఎన్నో కష్టాలు, ఆటంకాలు వచ్చినప్పటికిని వారు భక్తి మార్గాన్ని విడువలేదు. ఇంకా నిష్ఠతో శరణా గతి ధర్మంతో పరమేశ్వర పాదాలనే ఆశ్రయించి మోక్షం పొందినారు. ఇట్టిపరమభక్తిని తెలుగువారికి అందించి ధన్యుల చేసినాడు పోతన్న. తాను సహజంగా గొప్పభక్తుడు. అందుకే భక్తులతో తాదాత్మ్యం పొంది తన రచనసాగించినాడు. ప్రతిపాత్రలో పోతన్న లీనమైనాడు.

తన ప్రార్థన పద్యంలోనే తన ధ్యేయంకైవల్యపదం పొందడమని చెప్పు కున్నాడు. ఎన్నో వేదాంత గ్రంధాలను చదివినా కల్గని ఫలం భాగవత పఠనం వల్ల కల్గుతుంది.

"నిగమములు వేయి జదివిన సుగమంబులు గావుముక్తి సుభగత్వంబుల్
సుగమంబు భాగవతమను నిగమంబు పఠింప ముక్తి నివసనము బుధా!".

అసలు వ్యాసుడు భాగవతాన్ని– అన్ని పురాణాలు, భారతం వ్రాసినా సంతృప్తి కల్గని స్థితిలో– వ్రాసి ధన్యత నొందినాడు కదా! దాని రచనకు కారణం వ్యాసుని ఆర్తి. భాగవతం ఆ ఆర్తి పోగొట్టింది. ఈ ఆర్తి జీవేశ్వరుల సంవేదన. ఇది ఎట్లా కల్గిందో బృహదారణ్యకం వివరిస్తుంది. దాని ప్రకారం సృష్టి పరమేశ్వరునినుండి విడిపోయింది. ఆవిడిపోయిన పదార్థం వేలకొద్దీ జన్మలెత్తుతూనే ఉంది. సంసారం నిత్య లగ్నమైనప్పటికి ఆ పరమేశ్వర స్పర్శను రూపంలో భద్రపరచుకుంటూ మననం చేసుకుంటున్నది. అదే జీవుడు. ఆ జీవునికి ఈశ్వరునితో కల్గిన వియోగమే సంవేదనకు కారణం. భాగవతం ఈ సంవేదననుండి పుట్టింది. భక్తులంతా ఈ సంవేదనపొంది చివరకు భగవంతుని చేరినవారే. ఈతాత్త్విక సిద్ధాంతాన్ని తెలుపటో పోతన సరళంగా సుబోధకంగా మధురంగా భాగవతంలో వ్రాసినాడు. ఎందు కంటే భాగవత ప్రాశస్త్యాన్ని ఉగ్గడిస్తూ అది పరమార్థ భూతము అధిక సుఖదము, శ్రీమంతము, ముని శ్రేష్ఠకృతముగా పేర్కొన్నాడు. నన్నయాది కవులు భాగవతాన్ని తెలుగులో వ్రాయకపోవడం తన పుణ్యంగా భావించినాడు. తాను భాగవతం వ్రాసి జన్మసాఫల్యాన్ని పొందుతానన్నాడు పొంది నాడు. తనేకాదు తరతరాలుగా తెలుగుజాతినంతా ధన్యులను చేస్తున్నాడు. అందుకే విశ్వనాథ పోతనను 'తెలుగుల పుణ్యపేటి'గా స్తుతించినాడు. తెలుగు వారి లౌకిక జీవితంలోకూడా పోతన భాగవతం గణనీయమైన ప్రాధాన్యతను సంతరించు కుంది. రుక్మిణీకళ్యాణాలు ఉత్సాహంగా ఊరూరా జరుపు కుంటున్నాము. 'భామా కలాపం' వీధినాటక మయ్యింది. తెలుగు వారి జీవన చిత్రణం ముఖ్యంగా గ్రామీణ జీవిత చిత్రణతో తెలుగు తనంతో ఒప్పారుతూ తెలుగువారి హృదయా లను మురిపిస్తూనే ఉంది. పోతన పద్యం రాని తెలుగు వాడుండడు అనడం అతిశయోక్తి కాదు. పద్యాలే నేర్వని ఈకాలంలో కూడా కనీసం ప్రార్థనా పద్యాలుగా నైనా ఒకటి రెండు పోతన పద్యాలు ప్రతి ఒక్కరికి వచ్చింటాయి. నన్నయ తిక్కనాదుల కన్న ప్రజలకు సన్నిహితమైన కవి పోతన. దానికి కారణం భాగవతుల భక్తి భావనలను సామాన్యప్రజల ఆర్తికి పర్యాయంగా సమన్వయించడమే. దీనికి చక్కని దృష్టాంతాన్ని శ్రీ దివాకర్ల వెంకటావధాని ఉదహరించినారు.

"ఒకప్పుడు పండితపుంగవుడొకడు తన దీన స్థితిని వర్ణిస్తూ ఽబండితాభిమాను లైన బ్రౌను దొర గారికి పంపుకొన్న దరఖాస్తులో జివర 'లావొక్కింతయులేదను పద్యాన్ని కూడా ఉటంకించె ననియు, దొరగారతనిని నుచిత విధమున నూరడించుచు జివర "యేనువ్వుతుండనాదునని" ఇత్యాదిపద్యమును ఉద్ధరించె నని" చెప్పుదురు. ఈవిషయము భాగవతము యొక్క విశ్వజనీనతకు నిదర్శనము.

–సాహిత్య ప్రబోధము. పే – 120. 12

ఈ విధంగా పండిత పామరులందరూ అన్ని వేళలా తలచుకోవడానికనువైన పద్య ఖండాల నందించి ఆదర్శమానవునిగా, పరమ భక్తునిగా తెలుగు వారి గుండెల్లో నిలిచినాడు.

రామాయణ కల్పవృక్షం భారత – భాగవతాల మూలతత్త్వాన్ని తనలో మేళవించుకుంది. భారతం ప్రధానంగా జ్ఞానమార్గాన్ని బోధిస్తుంది. భగవద్గీత – శాంతి సౌప్తిక పర్వాలలో భీష్మాదుల తత్త్వధర్మబోధనలన్నీ దీన్నే తెల్పుతాయి. భాగవతం ప్రధానంగా భక్తిమార్గాన్ని వివరిస్తుంది. సందర్భానుసారంగా జ్ఞానకర్మలను వివరించినప్పటికీ, భాగవతం భక్తినే తత్త్వంగా వివరిస్తుంది. విశ్వనాథ కల్పవృక్షంలో భక్తి – జ్ఞానమార్గాలు రెండూ అద్భుతంగా మేళవించినాడు.

"వాల్మీకి మూలమే అయినా దాన్ని చూచిన చూపు, అది రూపొందినరీతీ, దాన్ని ఆవిష్కరించిన వైఖరీ, అంతావిశ్వనాథ ప్రజ్ఞాప్రభావమే! అనితర సాధ్యమైన రః నిర్మాణవైఖరివల్ల విశ్వనాథ తెలుగు సాహిత్య పరిధులను అతిక్రమించినాడు. తిక్కనా, పోతనా ఆయనలో కలిసి పోయారు".

–విశ్వనాథమార్గము – సుప్రసన్న – పే. 51.13

తిక్కన, పోతనలు విశ్వనాథలో ఏవిధంగా కలిసి పోయినారో తెల్పుకునేందుకు వీరి ముగ్గురి కావ్యావతారికలను సమీక్షిస్తే కొంతవరకు స్పష్టమవుతుంది. తిక్కన, పోతనల అవతారికలలో తుల్యాంశాలు కొన్ని కన్పిస్తాయి. వారివారి రచనా కౌతుకం, రచనా కారణం, దైవాదేశం వంటి విషయాలు వివరించబడినాయి.

తిక్కనది భారతరచనాకౌతుకం. పోతన్నది శ్రీమన్నారాయణ కథాప్రపంచ విరచనా కుతూహలం. తిక్కనకు నిద్రలో కలలో కన్నట్లుగా హరిహరనాథుడు కన్పించినాడు. పోతన గంగాతీరంలో శివధ్యానంలో ఉన్నప్పుడు రామభద్రు డగుపించినాడు. తిక్కనకు హరిహరనాథుడు "కరుణారసము పొంగితొరగెడు చాడ్పున" కన్పించి నాడు. పోతన్నకు రామభద్రుడు "మెఱుగు చెంగట నున్న మేఘంబు కైవడి" గా దర్శన మిచ్చినాడు. ఆయన సర్వేశ్వరుడు ఈయన రాజ ముఖ్యుడు.

తిక్కనను హరిహరనాథుడు 'భారత రచనాప్రయత్నము భవ్యపురుషార్థ తురుపక్వఫలమని, దానిని తనకు కృతియిమ్మ'ని కోరినాడు. రామభద్రుడు పోతనను మహాభాగవతాన్ని 'తెలుగుసేయుమని తనపేర అంకితమిమ్మ'ని ఆనతిచినాడు. సర్వేశ్వరుణ్ణే కృతిపతిగా నిర్ణయించడం వీరిద్దరిలోని సమాన ధర్మం. ఈరచనలు చేసేటప్పటికి వీరిద్దరి మనఃప్రవృత్తులు ఎల్లలు లేని భక్తిసరిత్తులు. భారత రచనను 'ఆరాధనా విశేషంగా' తిక్కన భావించినాడు. పోతనకు భాగవతం భవబంధ విమోచనం. 'భాగవతం తెల్సి పలుకుట చిత్రంబు శూలికైన తమ్మిచూలికైన' భాగవతాన్ని తెల్సుకోవడం అందులోని పరమార్థాన్ని

గ్రహించడమే అసాధ్యం. తెల్సికొన్నదానిని చెప్పడం ఇంకా కష్టం శివునికి, బ్రహ్మకే అది అసాధ్యమైన పని. అట్టిపనిని భాగవత రచన ద్వారా పోతన చేసినాడు.

విశ్వనాథకూడా వీరిస్థాయిలోనే రామాయణరచనను చేపట్టినాడు. తనరచనకు కారణాలు రెండు 1. తండ్రి యాజ్ఞ 2. జీవుని వేదన.

తిక్కన పోతనలకు పరమేశ్వరుడే సాక్షాత్కరించి భారత, భాగవతరచనను చేయమని ఆదేశించినాడు. కాని విశ్వనాథకు తండ్రిరూపంలో ఉద్బోధించినాడు తండ్రికి విశ్వేశ్వరునికి అభేదప్రతిపత్తిగా చెప్పుకున్నాడు విశ్వనాథ.

"అట్టి తండ్రికి బరమ భక్తాగ్రగణ్యుడనైన పుత్రుడనేను రామాయణంబు
నీకు దండ్రికి భేదంబు లేకయున్న పరమనిశ్చలబుద్ధి నర్పణముసేతు".

(-కల్పవృక్షం అవతారిక - ప - 12.)

'అట్టి తండ్రి' ఎట్టితండ్రి? విశ్వేశ్వరునితో అభేదముపొందిన తండ్రి తండ్రిని ఇంతగా దైవసమానంగా ఉపాసించగల్గిన కవిఎవ్వరూ మనకు కన్పించరు భారతీయ తత్త్వాన్నంతా ఉపాసనాస్వరూపంగానే దర్శించచగల్గిన విశ్వనాథకే తండ్రిని విశ్వేశ్వరునిగా భావించకల్గినాడు. అందుకే 'మనమతం ఉపాసనామతం' అనగల్గినాడు. ఆత్మచైతన్యంతో తొణికిసలాడే ప్రత్యక్షదైవాలు తల్లిదండ్రులు వాళ్ళను కాదని ఏరకమైన ఆరాధనావిశేషం ఫలాన్నివ్వదు. పితరులను సాక్షాత్పరమేశ్వరునిగా భావించి పూజించకల్గడం ఆచరణ లో ఎవరో విశ్వనాథ వంటి వారికే సాధ్యం. నిజానికిది ముక్తి పొందేందుకు సులభమైన, దగ్గరి మార్గం. ఈ రహస్యాన్ని తెలిసిన వాడు కావుననే విశ్వనాథ తండ్రికి, విశ్వేశ్వరునికి అభేదము చెప్పగల్గినాడు. తండ్రి దాతృత్వగుణాన్ని వర్ణిస్తూ 'దధీచి శిబికర్ణాదులు పునారూపసంస్థానం బందిన కర్మయోగి' 'విశ్వనాథ వంశాబ్ధిశశిశోభనాద్రి' అని చెప్పినాడు.

ఆ తండ్రి చేసిన ఆజ్ఞ "కట్టుకథలైహికమా? పరమా?" "వ్రాసిన రామ చంద్రు కథ వ్రాసి తివంచను పించుకో"! అని తనకుమారుడు రామకథను వ్రాసి జీవితాన్ని సార్థకపరచుకోవాలని ఆతండ్రి అభిలాష. తిక్కనపోతనలలో సమాన గుణంగా దైవాదేశం తండ్రిరూపంలో జరిగింది. అంకితమివ్వడం కూడా విశ్వేశ్వరునికే జరిగింది. అదికూడా తండ్రే చేసినాడని చెప్పుకున్నాడు. పుస్తక ముద్రణ సహాయార్థం ముక్త్యాల యువరాజు వద్దకు పోయినప్పుడు ఆయన అంకితం కోరినప్పుడు

"రామాయణమ్ము వ్రాయునసామాన్యపు గుననశక్తి సమకూరునో లే
దో మత్పుత్రునకనియెడు నేమాత్రపుశంకలేక యెపుడో నేనున్‌ప
ద్యములుగిల్కువేళ నర్పణము చేసె నీమహా కృతినాతండ్రి ఈశ్వరునకు".

అని చెప్పినాడు. (-కల్పవృక్షం- అవతారిక- ప - 41,42).

ఇంక జీవుని వేదన ఉంది. పరమేశ్వర విషయకమైన నిత్యవిరహమే ఈ జీవుని వేదన. అత్యుత్తమ సంస్కారులకు, పరమాత్మకు సన్నిహితంగా ఉండాలనే బుద్ధికల్గిన జీవులకు మాత్రమే ఇది అనుభవంలోనికి వస్తుంది. వాల్మీకి క్రౌంచ పక్షుల దుఃఖం చూచి పొందిన వేదన ఇదే. అంటే లౌకికవేదన ఉత్తమ ప్రకృతులలో అలౌకిక దుఃఖంగా మారుతుంది. ఆకారణంగా లోకహితాన్ని కోరి మహా కావ్యరచన జరుగుతుంది. అందుకే కాళిదాసు, వాల్మీకిని స్తుతిస్తూ 'శ్లోకత్వమాపద్యత యస్యశోకః' అన్నాడు. వాల్మీకి హృదయాంతరాళాలలోని శోకం క్రౌంచ పక్షి దుఃఖంతో ఉద్బుద్ధమై రామాయణం అవతరించింది. విశ్వనాథ జీవుని వేదన కారణంగా తెలుగువారికి 'కల్పవృక్షం' దక్కింది.

తిక్కన కావ్యరచనను ముఖ్యంగా భారతరచనను ఈశ్వరారాధనగా భావిస్తే, విశ్వనాథ 'కవితారూప తపస్సు' అన్నాడు. మనస్సుం యమాది నియమములు చేతకాక ఇంద్రియజయానికి కవితా రూప తపస్సుచేసి, భావనావిపుల వాక్తీర్థంతో మనఃకాలుష్యాన్ని కడిగివేసి హృషీకములను బిగ్గపడ్తానని చెప్పుకున్నాడు. అరిస్టాటిల్ చెప్పిన కెథార్సిస్ సిద్ధాంతము గూడా ఇదే. జాగ్రత్స్వప్న సుషుప్తులలో కూడా చేసే రామజపం ఇంద్రియ వికారాలను తొలగిస్తుంది.

"రేణువును కూడ పరిత్యజించి కేవలం రామానుగ్రహం కోసం వ్రాసిన గ్రంథమిది" (-విమర్శిని - 2 - పు - 58). **14**

అని చెప్పుకోగల్గిన 'మనస్సన్యాసి' విశ్వనాథ. ఈ గ్రంథాన్ని పదివి అందరూ మెచ్చుకోవాలని కూడా ఆయనకు లేదు. అంటే కీర్తి కాంక్షకూడా లేదన్నమాట బెర్నార్డ్‌షా చెప్పినట్లు మహాత్ముల ఆఖరి బలహీనత కీర్తికాంక్ష, దాన్ని గూడా విశ్వనాథ జయించినాడు.

"ఇది మెచ్చుదరో! మెచ్చరో? యిదియును జదివెదరు జదువరేలానాక
య్యది ? నాయెదమీతో రాచెదనద్దానికి ఫలంబు జెందించు శివా".

అని ప్రార్థించినాడు. ఒక పరివ్రాజకమనోదశలో నిర్లిప్తనిరీహ భావనాస్థితికి చేరిన విశ్వనాథ మనకు పై మాటల్లో కన్పిస్తాడు. తన ధన్యతకోసమే, ఆత్మసంతృప్తి కోసమే రామాయణం వ్రాసినట్లు అనుకోవచ్చు. తులసీదాసుకూడా **'స్వాంతస్సుఖాయతులసీ రఘునాథగాధా'** అన్నాడు గదా! ఇదంతా పరమ భక్తుల స్థితి. అందుకే విశ్వనాథ తనది 'భక్తిరచన'గా చెప్పుకున్నాడు. కల్పవృక్షంలో రామభక్తులైన భరత, గుహ, ఆంజనేయ, విభీషణ, శబరి, అహల్య వంటి పాత్రలలో తాదాత్మ్యం చెందుతాడు. మధురభక్తి, శరణాగత ధర్మం వంటి వాటిని రసనిర్భరంగా, మనోజ్ఞంగా వర్ణించినాడు. పోతన వలె భక్తుల పాత్రలో తాదాత్మ్యం చెందినాడు.

"పోతన భాగవతంలో ప్రదర్శించిన శిల్పంయిదే సర్వ పాత్రప్రవృత్తుల్లో భక్తిని రంగరించి చిత్రించినాడు. దానితో భాగవతం ప్రజల మనస్సులలో శాశ్వతావాసం చేసుకుంది దీన్ని రామాయణానికి కూడా వర్తింపజేసి విశ్వనాథకథా సూత్రాన్ని నిబంధించినాడు." -జి.వి. సుబ్రమణ్యం (విశ్వనాథశారద -1పే 283) 15

అందుకే విశ్వనాథది భక్తిరచన. రాక్షసపాత్రలన్నీ కూడా అంతరాంతరాలల్లో పరమేశ్వరాన్వేషణ చేస్తుంటాయి. రావణ కుంభకర్ణాదులంతా పైకి రాముని ద్వేషిస్తున్నా అంతరంగంలో దైవంగా భావించేవాళ్ళే.

ఈవిధంగా కల్పవృక్షం కవిత్రయభారతం- పోతన భాగవతాలతో అన్ని స్థాయిలలో సమాన స్థానాన్ని పొందిందని చెప్పవచ్చు. మరివాటికున్న ప్రశస్తి దీనికి లేదే అనే ప్రశ్నకు సమాధానంగా క్రింది మాటలు చెప్పుకోవచ్చు.

**"ప్రయోజనసహితమైన సాహిత్య సృష్టి జనుల జీవితాలలోనికి యింకట మనేది శతాబ్దాల మీద జరిగే క్రమపద్ధతి. మహావనస్పతుల వేళ్ళు భూమి లోతులలోనికి దిగటానికి శతాబ్దాలు తీసుకుంటాయి. ఆంధ్ర జాతి అంతశ్చైతన్యం లోనికి తెలుగు భారత భాగవతాలు శతాబ్దాల ద్వారానే ప్రవేశించాయి. గొప్ప సాహిత్య సృష్టి యొక్క ప్రయోజనం కాలాంతరాల లోనే అనుభవంలోనికి వస్తుంది."** -మల్లంపల్లి శరభయ్య 16

అంతే కాకుండా కవిత్రయం మహాశిల్పులుగా మధ్యలో ఎంతో కాల వ్యవధి తో దాదాపు 300 సంవత్సరాలకు కవిత్రయ భారతం ఆవిర్భవించింది. పోతన భాగవతం కూడా ప్రజల్లో చొచ్చుకొని పోయేందుకు చాలా కాలం పట్టింది. విశ్వనాథ కల్పవృక్షం కూడా ప్రజలకు చేరువయ్యేందుకు కాలం పడ్తుంది. రచనా కాలంకన్నా క్రమంగా ఇప్పటికే దాని ప్రశస్తి, ప్రచారం బాగా ఊపందుకున్నాయి. భావుకులు, రసికులు బాగా ఆస్వాదిస్తున్నారు. తెలుగునాట నాలుగు చెఱగులా కల్పవృక్షం గురించిన ఉపన్యాసాలు విమర్శలు పరిశ్శతంగా వస్తున్నాయి. కల్పవృక్ష కావ్యపఠనం వంటి కార్యక్రమాలకు గూడా మంచి ప్రతిస్పందన ఉంది. విశ్వ విద్యాలయా లలో ఎన్నో కోణాలలో దీనిపైపరిశోధనలు జరుగుతున్నాయి. భారత భాగవతాలు పురాణం, హరికథవంటి ప్రక్రియలతో పాఠ్యగ్రంధాలలో భాగాలుగా ఇప్పటికీ ఉండి శాశ్వతస్థాయిని, (ప్రజాబాహుళ్యానికి అందుబాటులో ఉండి) పొందినాయి. కల్పవృక్ష ప్రచారానికి భావుకులు, ప్రచారసాధనాలు నడుంబిగించి ప్రజలకు ఆకావ్యం చేరువయ్యేట్లు కృషిచేస్తే తప్పక తెలుగురామాయణంగా తెలుగు వారిగుండెలలో శాశ్వతస్థానాన్ని పొందగలదని చెప్పడం అతిశయోక్తికాదు.

ఈవిధంగా భారత భాగవతాలు స్థాయి నందుకున్న తెలుగు రామాయణం కల్పవృక్షమే అని చెప్పగల్గడం కొందరికి విచిత్రంగా తోచినా, భావుకులకు, రసతత్పురులకు సహృదయులకు అంగీకారమే అని చెప్పడం అనుచితం కానేరదు.

## అధస్సూచికలు


1. రామాయణ కాలంలో భారతీయ సంస్కృతి పుట. 401-S.N. వ్యాస్ (హిందీ మూలము) బాల శౌరి రెడ్డి (తెలుగు సేత)
2. శ్రీమద్రామాయాణం. వాల్మీకి మహర్షి (బాల-2-36)
3. శ్రీకాళహస్తి మహాత్మ్యం ఆ.2 ప 38-ధూర్జటి
4. సాక్షి వ్యాసములు. 6వ సంపుటం పానుగంటి లక్ష్మీ నరసింహం పంతులు
5. ఆంధ్రమహాభాగవతం. ఏకాదశ స్కంధం - బమ్మెర పోతన
6. విశ్వనాథ శారద. 90 వ జయంతి - పేజీ 69 - విశ్వనాథ
7. తెలుగు సాహిత్యం రామకథ - పేజీ 111 - దివాకర్ల
8. What is Ramayana to me ? P . 2 - Viswanatha
9. విశ్వనాథ అసంకలిత వ్యాసాలు I. పుట 76 విశ్వనాథ భారతి వరంగల్
10. ఆంధ్రమహా భారతం విరాట పర్వము పు. 4 - తిక్కన
11. భగవద్గీత - 1916 వావిళ్ళ ప్రచురణ మద్రాసు.
12. సాహిత్య ప్రబోధం - పేజీ 120
13. విశ్వనాథ మార్గం పేజీ 51 - కోవెల సుప్రసన్న
14. విమర్శిని - 2 పేజీ 58 - విశ్వనాథ
15. విశ్వనాథ శారద 1. పే. 283 - జి.వి. సుబ్రహ్మణ్యం
16. విశ్వనాథ శారద 90 వ జయంతి సంచిక పేజీ 73 - మల్లంపల్లి శరభయ్య


# నాలుగవ ప్రకరణం

# సాహిత్యపరంగా తెలుగుదనం

## 4.1.తెలుగుదేశంలో ప్రచారంలోఉన్న అవాల్మీకాంశాల స్వీకరణ

రామాయణం అంటేనే మూలం వాల్మీకి కృతమే. కాని వివిధ భాషలలోని ఎందరో కవులు తమతమ భాషలలో రామాయణం వ్రాస్తూ వాల్మీకంలోలేని అంశాలను సందర్భోచితంగా ఎన్నో కల్పించినారు. భాస, కాళిదాస, భవభూతి, దిఙ్నాగు, మురారి వంటి సంస్కృతకవులు, రంగనాథ, భాస్కర, గోపీనాథ రామాయణ కర్తల వంటి తెలుగు కవులు, జానపదగేయ రామాయణ కర్తలు ఎన్నెన్నో అవాల్మీకాంశాలను తమతమ రచనల్లో కల్పించినారు. కొందరు ఇతరుల కల్పనలను గ్రహించి, వాటికితోడు తమస్వీయ కల్పనలను జోడించినారు. అంతేకాకుండా అధ్యాత్మ, ఆశ్చర్య, ఆనంద రామాయణా లలోని ఎన్నో అంశాలను కూడా వాడుకున్నారు. ఇవన్నీ 'అవాల్మీకాలు'. విశ్వనాథ తన కల్ప వృక్షంలో

కూడా పూర్వకవుల, జానపదకవుల కల్పనలను స్వీకరించడమే కాకుండా, తన స్వీయ కల్పనలనుకూడా చేసినాడు. తన స్వీయకల్పనలను వాల్మీకి రామాయణం లోని నిగూఢ విషయములకు వ్యాఖ్యానాలని స్వయంగా చెప్పుకున్నాడు.

"ఆవాల్మీకి యేది చెప్పినను నూటికి కోటికొక చోట చెప్పును. నేనాయన తో చావనా? నేనాగుణములను బయటికి తీసి వ్యాఖ్యానము చేయుదును".

(-విశ్వనాథ కల్పవృక్షరహస్యాములు-పు.63).1

విమర్శకులు కూడా విశ్వనాథరామాయణాన్ని స్వతంత్రమైన రచనగా, వాల్మీకి రామాయణానికి భాష్యప్రాయమని అభిప్రాయపడినారు.

"ఇది వాల్మీకమునకు యథాతథమైన తెలుగుకాదు. పరమ స్వతంత్రమైన రచన. మూలమునకు భాష్యప్రాయము. తత్త్వమునకు వ్యాఖ్య".

-మధునా పంతుల సత్యనారాయణశాస్త్రి. - విశ్వనాథ శారద 1.పు. ౨౬౪. 2

వాల్మీకానికి భాష్యప్రాయమైనప్పటికీ, పూర్వకవుల, జానపదుల, కల్పనలను స్వీకరించినారు. కొన్నింటిని యథాతథంగా కాకుండా వాటిని మార్చుకున్నాడు. తన స్వీయకల్పనలను చేసినాడు. కథాగమనంలో రాబోయే సన్నివేశానికి ఔచిత్యం కల్గించడానికి, కార్యకారణ భావం కల్గేందుకు, అవసరమైన మార్పులను, చేర్పులను చేసినాడు. ఈవిధమైన కల్పవృక్షంలోని అవాల్మీకాలను రెండు ప్రధానవిభాగాలుగా చేసి చర్చించవచ్చు. అవి

1. పూర్వకవుల, జానపదకవులనుండి స్వీకరించినవి.
2. విశ్వనాథ స్వీయ కల్పనలు.

## 4.1.1. పూర్వకవుల, జానపదకవుల నుండి స్వీకరించినవి:-

1) ఆనందరామాయణం, రంగనాథ రామాయణం, రామాభ్యుదయం వంటి వాటిలో దశరథునికి శతాధికంగా పత్నులున్నారని చెప్పబడింది. కాని కల్పవృక్షకారుడు వారిని మూడు వందల ఏబడి మందిగా పేర్కొన్నాడు. బాలకాండలో 'అరయుగ నెందరేని కలరా యన కంగనలు' (ఇష్టి-6) అని చెప్పినప్పటికీ, అయోధ్యకాండలో శ్రీరామువనగమన సందర్భంలో వారంతా వచ్చినట్లు, శ్రీరాముడు వారినందరినీ తనతల్లులుగా గౌరవించి నమస్కరించి నట్లు చెప్పబడింది. (అయోధ్య - ప్రస్థాన - 269 - 287 - 290).

2) బాలకాండలోని అవాల్మీకాంశాలలో ప్రధానమైనది అహల్యాశాప ఘట్టము. గౌతమ వేషధారిగా వచ్చిన ఇంద్రుణ్ణి గుర్తించి కూడా అహల్య తెలియని దానివలె మాట్లాడి, తుదకు సంకేతం ఏర్పరచింది. దాని ప్రకారం నిరీక్షిస్తున్న ఇంద్రునికి రాత్రి దీర్ఘంగా కనిపించింది. అందుకే కోడివలె కూసి గౌతముని మోసగించినాడు. ఇది తెలిసి కొని ఇంద్రుణ్ణి సహస్రాక్షుని గా

మారమని శపించినాడు గౌతముడు. (అహల్య-532). కాని వాల్మీకి రామాయణం లో ఇంద్రుని అండములు పతిత మయ్యేట్లు శపించినాడని, దేవతల సహాయంతో తిరిగి మేషాండములు ధరించినాడని వైదికమైన కథచెప్పబడింది. సహస్రాక్షునిగా మారమని శపించడం విశ్వనాథ పూర్వకవులనుండి గ్రహించి నాడు. అట్లే అహల్యను శపించడంలో కూడా వాల్మీకంలో వాయుభక్షగా, నిరాహారగా, వేలయేండ్లు, భస్మశాయినియై, ఎవ్వరికీ కన్పించనిదై, తపస్సుచేస్తూ అక్కడే ఉండమని మాత్రమే ఉంది. రాయివికమ్మని చెప్పబడలేదు. కాని తెలుగునాట రాతిని నాతిగా మార్చిన దైవంగా రాముని కీర్తిస్తాం. దీన్నే గ్రహించి రాముని మహత్తును అనితర సాధ్యంగా శేముషీవైభవంతో రాతి నాతిగా ఎలా మారిందో వర్ణించినాడు విశ్వనాథ. నిజంగా ఠః పద్యం సాహిత్యంలోని అద్భుతమైన వర్ణనలలో ఒకటిగా ప్రశస్తి గాంచవలసినది.

ప్రభువేనిపై గాలి పై వచ్చినంతనే పాషాణమొకటికి స్పర్శవచ్చె
ప్రభుకాలిసవ్వడి ప్రాంతమైనంతనే శిలకొక్కదానికిఁ జెవులు గలిగె
ప్రభువేనినెత్తావి పరిమళించినతోన యశ్మంబుఘ్రాణేంద్రియంబు జెందె
ప్రభునీలరత్న తోరణ మంజులాంగంబు గనవచ్చిజాతికి గనులు గలిగె
ఆప్రభుండు వచ్చి యాతిథ్యమును స్వీకరించినంత మహలహృదయవీథి
నుపనిషద్వితానమొలికె శ్రీరామభద్రాభిరామమూర్తి యగుచు తోచె.

అని రాముని మీదిగాలి, కాలిసవ్వడి, శరీరగంధం, మంజుల మోహనమూర్తి దర్శనం, వంటి వాటితో శిలలో క్రమంగా పంచేంద్రియాలు మేలుకున్నట్లుగా వర్ణించడం అద్భుతం. శాస్త్రీయ, తాత్త్విక, దృక్పథంలో చేయబడిన వర్ణన ఇది. జడం చైతన్యవంతం కావడాన్ని, పాంచభౌతికమైన శరీరంలో జరిగే క్రమవికాసాన్ని దానికి భగవంతుడే కారణం కావడాన్ని నిపుణంగా వర్ణించినాడు. చివరిగా రాతిగుండెలో ఉపనిషద్వితాన మొలకడం విశ్వనాథ తాత్త్విక దృష్టిని, రాముని పరమాత్మతత్త్వాన్ని, అహల్య జీవసంస్కారాన్ని వివరిస్తుంది.

3) భరతుని అగ్ని ప్రవేశం కల్పన విశ్వనాథపై ఉండే జానపదరామాయణ ప్రభావాన్ని తెలుపుతుంది. జానపదుల 'గుహాభరతుల అగ్నిప్రవేశం' ప్రసిద్ధమైన గేయం. వాల్మీకి భరతుడు అగ్నిప్రవేశానికి సిద్ధపడినట్లు చెప్పలేదు. రామాగమనవార్త తీసుకొని వస్తున్న హనుమంతునకు భరతుడు కృష్ణాజినాంబరధరునిగా, దీన వదనంతో, జడలు కట్టినతలతో, స్నానసంస్కారరహితమైన శరీరంతో, కందమూల ఫలాహారి గానే కన్పిస్తాడు.

జానపదగేయంలో రాముడు రాలేదనే శోకంతో శృంగి బేరపురంలో గుహుడు తన కుమారునికి రాజ్యాన్ని అప్పగించి, అగ్ని ప్రవేశం చేయబోతున్నాడు. ఆయన భార్యలు విలపిస్తున్నారు. అట్లే నందిగ్రామంలో భరతుడుకూడా కైక,

కౌసల్య, సుమిత్ర, వశిష్ఠ, సుమంత్రులు ఎంతవారించినావినకుండా రాముడింకా రాలేదనే శోకంలో అగ్నిప్రవేశానికి సిద్ధపడినాడు. అపుడు ఆంజనేయుడు రామాగమన వార్త తెల్పి ఇద్దరినీ వారిస్తాడు.

కాని విశ్వనాథ గుహుని అగ్నిప్రవేశం పరిహరించినాడు. భరతుడు అగ్ని ప్రవేశం చేయబోతున్నట్లు వర్ణించినాడు. "జటాభిరాముండు వల్కల ధారియొకండు రాజ పురుషులచే పరి వేష్ఠింపబడి అగ్నిప్రవేశం సేయబోవుటగని" ఆంజనేయుడు బ్రాహ్మణ రూపంలో వెళ్ళి వారించినాడు. ఆసందర్భంలో హనుమంతునికి భరతుడు 'సీతను అగ్నిప్రవేశం చేయించిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా రాముడు అగ్ని ప్రవేశం చేస్తున్నట్లుగా' కనిపించినాడు. రాముడూ, భరతుడూ ఇద్దరూ నల్లనివారే. ఒకే పోలికలో ఒకే కంఠధ్వనితో ఉంటారని **భాసుని ప్రతిమా నాటకం** లో కూడా ఉంది. ఈ వర్ణన ద్వారా విశ్వనాథకు, రాముడు సీతను అగ్నిప్రవేశం చేయించడం తప్పే, అనే అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తుంది. 20 వ శతాబ్ది కవికదా! అందుకే వాల్మీకిని, జానపదులనూ అతిక్రమించి కాలాను గుణమైన మార్పుచేసి స్త్రీ శక్తి గొప్పదనాన్ని చాటినాడు.

4) పాయస విభాగంలో విశ్వనాథపై జానపదుల ప్రభావమే ఎక్కువగా ఉన్నట్లు భావించవచ్చు. వాల్మీకిలో యజ్ఞపురుషుడిచ్చిన పాయసభాండంలో సగం (1/2 వ వంతు) కౌసల్యకు పంచినాడు దశరథుడు. మిగిలిన సగంలో సగం (1/4 వ వంతు) నాలుగవ భాగం సుమిత్రకిచ్చినాడు. మిగిలిన దానిలో సగం (1/8 వ వంతు) కైకేయికిచ్చినాడు. చివరకు మిగిలిన 1/8 వంతు పాయసాన్ని మళ్ళీ సుమిత్రకే యిచ్చినాడు. విశ్వనాథ కూడా ఈవిభజననేపాటించినాడు. (బాల. అవతార. 120 -126).

కాని లక్ష్మణుడురామునితో సన్నిహితంగా, భరతుడు శత్రుఘ్నులు సన్నిహితంగా ఉండేందుకు గల కారణాన్ని వివరిస్తూ జానపదుల కల్పనను సగమే గ్రహించినాడు. జానపదుల కథనం ప్రకారం దశరథుడు మొత్తం పాయసాన్ని రెండుభాగాలు చేసి ఒకభాగం కౌసల్యకు, రెండవభాగం కైకేయికి యిచ్చినాడు. అప్పుడప్పటికి వచ్చిన సుమిత్రకు కౌసల్య తన భాగంలో సగమిస్తుంది. దానితో లక్ష్మణుడు పుట్టినాడు. కైకేయి కూడా తన భాగంలో సగమిస్తుంది. దానితో శత్రుఘ్నుడు పుట్టినాడు. ఇదీ రామలక్ష్మణుల మధ్య, భరత శత్రుఘ్నుల మధ్య ఉండే సాన్నిహిత్యానికి గల కారణం.

దీన్ని విశ్వనాథ కొంతవరకే గ్రహించి కొంత మార్చి చెప్పినాడు. సుమిత్ర తనభాగం పాయసాన్ని తింటూ కౌసల్య పుత్రుణ్ణిసేవించే కొడుకు కల్గాలని మనస్సులో తల్చుకుంది. అందుకే రామునిపై లక్ష్మణునికి అంతభక్తి. కాని భరత శత్రుఘ్నుల సాన్నిహిత్యానికి కారణం విశ్వనాథ పేర్కొనలేదు.

5) సీతాపహరణంలో రావణుడు ఎడమచేత్తో సీత జుట్టు పట్టుకొని కుడిచేత్తో తొడలుపట్టుకుని ఎత్తుకుని పోయినట్లు వాల్మీకంలో ఉంది.

"వామేన సీతాం పద్మాక్షీం మూర్ధజేషుకరేణ సః
ఊర్వోస్తు దక్షిణేనైవ పరిజగ్రాహ పాణినా".

కాని జానపదులు, దుష్టుడైన రావణుడు సీతను స్పర్శించడాన్ని ఇష్టపడలేదు. అందుకే సీతనిలుచున్నభూమిని గడ్డతో సహాపెకలించి తీసుకపోయినట్లు కల్పించినారు. ఆధ్యాత్మ రామాయణంలోకూడా నిజమైన సీత అగ్నిలో ప్రవేశించిందని మాయాసీతను రావణుడెత్తుకపోయినట్లు కల్పన. ఆ మాయా సీతను కూడ స్పర్శింపకనే, భూభాగాన్ని పెకలించి తీసుకుపోయినట్లు ఉంది.

కల్పవృక్షంలో రావణుడు జుట్టు పట్టుకొని, సీతను, పర్ణశాలనుండి బైటికి లాగుతాడు (అరణ్య-జటాయువు-83). ఇది వాల్మీకిని అనుసరించడమే. కాని సీతకు రావణ స్పర్శ అనుభూతం కాలేదు. ఎందు కంటే రావణుడు సీత చేతులను పట్టుకున్నాడు. ఆ చేతులకు పది జతల గాజులున్నాయి. ఆ గాజుల మీద పట్టుకున్నాడు. అవిపగిలి, గీరుకుపోయి రక్తంకారింది. బాధకల్గింది (అరణ్య -జటాయువు -96). కాని ఆదుర్మార్గుని శరీరస్పర్శ కల్గనందున ఆతల్లి సంతోషించింది. విశ్వనాథ కథనంపై జానపద ప్రభావం ఉంది.

6) శబరి పాత్రచిత్రణలో వాల్మీకి ఏమీ ప్రాధాన్యం ఇవ్వలేదు. కాని జానపదులు ఆమెను మహా భక్తురాలుగా తీర్చిదిద్దినారు. దానికి కారణం ఆమెకూడా జానపదురాలు కావడమని చెప్పవచ్చు. మధురభక్తితో శబరి తానుముందే రుచిచూసిన ఎంగిలి పండ్లను రామునికిస్తుంది. విశ్వనాథ రః ముగ్ధభక్తే కాకుండా విజ్ఞాన శబరిగా చిత్రించినాడు. వాల్మీకిలో లేని ఎంగిలి పళ్ళవృత్తాంతాన్ని జానపదుల నుండే స్వీకరించినాడు.

7) మంథరకు రామునిపై గల కోపానికి, ద్వేషానికి కారణం రంగనాథ, భాస్కర రామాయణాలు పేర్కొన్నాయి. దానినే విశ్వనాథ మార్చి వాడుకున్నాడు.

రంగనాథరామాయణంలో రాముడు బాల్యంలో క్రీడాకందుకం (బంతి)తో ఆడుతున్నప్పుడు మంథరవచ్చి ఆబంతిని విసరింది. దానికి రామునికి కోపం వచ్చి, కట్టెతో మంథరకాలు విరగ్గొట్టినాడు. భాస్కర రామాయణం లో కూడా రాముని వలన తనకు జరిగిన 'చరణతాడనభంగంబు' కారణంగానే రామపట్టాభి షేకాన్ని నిల్పివేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పింది. కానివిశ్వనాథ రామునిలో నున్న హాస్యాన్ని వివరిస్తూ బాల్యంలో రాముడు చాప విద్య నభ్యసిస్తూ, మంథరను బాణాలు వేసి భయపెట్టి, చైతన్యాలాడించినాడు. కేవలం తమాషాగా బాల్యంలో చేసిన పనికి పగబట్టి, మంథర రామాభిషేకాన్ని భంగ పరచిందని విశ్వనాథ కల్పన.

## 4.1.2. విశ్వనాథ స్వీయ కల్పనలు:-

1) రామాయణంలో పాత్రలను ఉదాత్తంగా, వాటి ప్రాముఖ్యాన్ని ఇతోధికంగా చిత్రిస్తాడు కల్పవృక్షకారుడు. అశ్వమేధ యాగానికి దశరథుని ప్రియమిత్రులైన గుహ, జటాయువులను ఆహ్వానించడం. వాల్మీకంలో, ఇతరరామాయణాలలో ఈ పాత్రలు అయోధ్య, అరణ్య కాండలలో మొదటి సారి గా ప్రత్యక్షమౌతాయి. కాని విశ్వనాథ దశరథ జటాయువుల మైత్రిని ఎంతో గాఢంగా చిత్రించి, ముందు జరుగ బోయే కథకు కావలసిన గట్టి పునాదిని వేసినాడు. సీతారక్షణకై ప్రాణత్యాగం చేసిన జటాయువు పాత్రచిత్రణలోని ఉదాత్తత, తన స్నేహితుని కోడలు పట్లగల వాత్సల్యాదరాలను ఆజటాయువు ప్రదర్శించిన తీరును చక్కగా చిత్రించినాడు. అట్లే గుహుని పాత్రను కూడా తీర్చిదిద్దినాడు.

2) అహల్య పాత్రను గూడా ఉదాత్తంగా చిత్రించినాడు. రాముడు ఆమెను తన తల్లిగా గౌరవిస్తాడు. అయనపట్ల ఆమెకుండే భక్తి, ప్రేమ, వాత్సల్యం కూడా గొప్పగా చిత్రితమైనాయి. సీతారామకల్యాణాంతరం అయోధ్యకు తిరిగి వచ్చేటప్పుడు అహల్యాదర్శనానికై రాముడు కౌసల్య అనుమతి కోరడం, అహల్య నూతన దంపతులను ఆదరించి నూతన వస్త్రాల నిచ్చి, హారతి పట్టింది. రాముడు అహల్యకెంతో గౌరవం ఇస్తాడు. 'కుశికసుతునితో నిను గురువుగ స్వీకరింతు' అని అహల్యకు నమస్కరిస్తాడు. రాముడు గురువుగా స్వీకరింపదగిన ఔన్నత్యం, సంపూర్ణత్వం గల్గిన పాత్రగా అహల్య మనకు కల్పవృక్షంలో మాత్రమే కన్పిస్తుంది.

3) శివధనుర్భంగ ఘట్టంలో ధనుస్సును సమీపిస్తున్న శ్రీరామునికి పై అంతస్తులో నిల్చున్న సీతాదర్శనమైనట్లుగా విశ్వనాథ కల్పించినాడు. (బాలధనుస్సు -297) రంగనాథ జానపద రామాయణాలలో గూడా ఇటువంటి కల్పనలున్నాయి.

4) భరత శత్రుఘ్నులు లేని సమయంలో రామపట్టాభిషేకం అంత హఠాత్తుగా, హడావిడిగా జరుపవలసిన కారణాన్ని బలీయమైనదానిగా విశ్వనాథ కల్పన. రాజకుమారునిగా భోగభాగ్యాలనుభవించవలసిన రాముడు వైరాగ్య భావంతో ఉన్నాడని, అది క్రమంగా వృద్ధిపొందుతుందని తెల్సుకున్నాడు దశరథుడు. పుత్రునిపై రాజ్యకార్యబాధ్యతను పెట్టి ఈ పరిస్థితి మార్చాలని దశరథుని తహతహ. దీన్నే ఈ క్రింది

'బ్రహ్మచారి సుతుండు విరాగియైన జనకుడూహించు గృహస్థుని నొనర్ప,
దాగృహస్తుండె సుతుడు విరాగియైన దండ్రి వ్యవహారమతనిని దాల్పఁజేయు'
(అయోధ్య - అభిషేక - 5).

అనే లోక న్యాయంతో సమర్థిస్తాడు.

5) పట్టాభిషేకానికి ముందు రోజు రాత్రి సుప్రతునిగా ఉండే రామునికి, ఎదలో దేవతలు వచ్చి పిలిచినట్లు, సమాధినిష్ఠలో బ్రహ్మత్వాన్ని పొందినట్లు అన్పిస్తుంది. అంతేకాకుండా రావణవధ తన తక్షణ కర్తవ్యమని దేవతలు బోధించుచున్నట్లనిపించింది. తాను రాజ్యంచేస్తూ అయోధ్యలో ఉండడం దేవతల కిష్టం లేదని తెలుసు కున్నాడు. ఆ అపరాత్రి వేళ కైకేయి దగ్గరకు పోయి అదే విషయాన్ని వివరిస్తాడు. ఈ అవాల్మీకాంశం విశ్వనాథస్వోపజ్ఞకమే. దీనివలన రామునిలో దివ్యత్వారోపణం జరుపకుండా, సమాధినిష్ఠలో ప్రబోధం జరిగినట్లు సూచించ బడింది. 'ఆత్మానం మానుషం మన్యే' అన్న దానికిది వ్యాఖ్యానప్రాయంగా భావించవచ్చు.

6) అగస్త్యాశ్రమంలో 'సర్వత్ర హరిణసంచారమైన' అగ్ని గృహంలో విడిసిన సీతారాములకు ఆరాత్రి నిద్రలో కల్గిన సూచనలు భావికథకు ఉపబలకంగా ఉన్నాయి. సీతాదేవికి కలలో 'పసిడి మేనుపొడలు మాఘువతమణులు, కనులు పచ్చలు, మిన్నేగగల్లు లేళ్ళు' కన్పించినాయి. రామునికి కూడా 'ప్రియాంగనా విరహంతో బాధపడే దుష్టికన్పించింది.'' భావలగ్నములు స్వప్నంబుల్ విడంబిం చెడున్' అనే మనస్తత్వ శాస్త్రాంశాన్ని వివరించినాడు విశ్వనాథ. ఇది పూర్వ కవులది కాదు. జానపదులదసలే కాదు. విశ్వనాథ మానసిక తత్త్వవేత్తృత్వానికొక తార్కాణం.

7) సీతాపహరణ ఘట్టంలో మారీచుడు తుదిని 'గ్రజా' హతిని 'లక్ష్మణా గ్రజా' అని కేకపెట్టడం విశ్వనాథ స్వీయకల్పనే. రాముని కాపద కల్గిందని దుఃఖిస్తున్న సీతతో లక్ష్మణుడు

"అది పూర్తి కేకకాదది తుదియక్కరములును నేవో తోచకయుండున్
ప్రిదిలిన పిలుపుంజివరం గుదించిలోగొంతుతోడ గూసిన యట్లే".
- అరణ్య -మారీచ - 383.

అంటాడు. పిలుపు పూర్తిగా విన్పించలేదు. చివరి అక్షరాలున్నాయి. వాటిని లోగొంతులో పల్కినట్లుంది, అని, తన అనమాన వివేకాన్ని శబ్దప్రసరణ లక్షణాన్ని వివరిస్తాడు. అది రాముని కంఠధ్వని కాదని, మారీచునిది అని కూడా గుర్తిస్తాడు. దీనికి ఆధారం భారతంలో ద్రోణవధఘట్టంలో ధర్మజుడు పలికే '**అశ్వత్థామ హతః కుంజరః**' కావచ్చు.

8) యుద్ధకాండలో హంసదౌత్యం విశ్వనాథ స్వీయకల్పనే. వానరసైన్యం సముద్రందాటి విడిసి యున్నప్పుడు, యుద్ధమింకా ప్రారంభం కాకముందే, రాముడు ఆకాశంలో విహరించే ఒక రాజహంసను చూచి, తన రాకను సీతతో తెల్పమని కోరినాడు. ఆ హంసను రావణుడు చూచి సంశయాత్మకుడైనాడు.

అప్పుడు రామలక్ష్మణుల మాయాశిరస్సులను నిర్మించి, వాటిని సీత దగ్గరకు తీసుకుపోయి, చూపించి, రామలక్ష్మణులు ఇంద్రజిత్తుచే చంపబడినారని చెప్పినాడు. అది చూసిన సీత మూర్ఛపోయింది. కొంచెంసేపటికి తెలివి పొంది 'అగ్రంబందున బంధువున్ నిలిచినట్లై' తలెత్తి చూచింది. చెట్టుకొమ్మమీద 'మున్నుహనుమ కూర్చున్నచోటనే కూర్చున్న హంస కన్పించింది'. 'హంస వచ్చెను శ్రీరాఘవు వద్ద నుండి యది తెచ్చెను వార్త యంచూహ' మనస్సులో కల్గగానే హంస రాముని సందేశాన్ని విన్పించింది. అంతలో 'విద్యున్మాలికృత మాయాశిరశ్శరాసనములు' నియత వేళ అతిక్రమించడంతో మాయమైనాయి. సుందరకాండలో సీతాదేవి దుఃఖంబాపుటకు హనుమంతుడు వచ్చినట్లే, రఘువీరుల మాయాశిరస్సులను చూచి వ్యాకులత పొందే సీతకు నిజం తెలిపి, స్వాస్థ్యం చేకూర్చడానికి ఈ హంస దౌత్యం ప్రవేశపెట్టబడింది.

"అప్పుడు కపిరాజు పరమేశుడిపుడు హంస ప్రాపణము గాంచగ బరస్పర ప్రవృత్తి
ఇంత శుభహేతువుండునటేలతాంగి కపి వృషాకపు లటునిటు గాంచియుంట"
–యుద్ధ – షంశయు – 89.

ఆ హంస శివుడే (వృషాకపి) అని రావణునికి కూడా అర్థమై రామునికి ఎందుకు సాయంచేస్తున్నాడు అని దిక్కుతోచక వ్యధచెందినాడు. శివకేశవుల అభేదాన్ని తెల్సుకోలేకపోయినాడు.

9) యుద్ధ కాండ లోనే మరొక నూత్నకల్పన చేయబడింది. రామలక్ష్మణులను నాగాస్త్రంతో బంధించి వచ్చి, ఇంద్రజిత్తు తండ్రితో తెల్లవారే సరికి వారిద్దరూ చనిపోతారని చెప్పినాడు. రావణుడు వెంటనే సీతవద్దకు వెళ్ళి, ఆమాట చెప్పి, సాక్ష్యంగా త్రిజటను యుద్ధరంగానికి వెళ్ళి చూచిరమ్మంటాడు. సీతతో 'సుదతీ! యింకనతండె నీకు బతియంచుం గూరుచుంటేని దానది యుండెంగద వాని వంటి పతిచే నగ్నిప్రవేశంబు తప్పదు నీకేటికిఁజావగవలయు' నని హెచ్చరిస్తాడు. రామమరణాన్ని నమ్మక సీత రావణుని మాటలు అబద్ధమని ముక్తకంఠంగా చెప్తుంది. ఆమె గుండె నిబ్బరానికి, అసాధారణ వ్యక్తిత్వానికి ఆశ్చర్యపడి రావణుడు వెళ్ళిపోయినాడు. త్రిజటవచ్చి రామలక్ష్మణులు మూర్ఛాగ్రస్తులైనారని తెల్పింది. అప్పుడు సీత 'ఇది యొక మ్రొక్కు మ్రొక్కెదన యెవ్వరు యెప్పుడు గాని మ్రొక్కన యట్టిది!' అని రాఘవుడు ఆపద గడిస్తే తాను అగ్నిప్రవేశం చేస్తానని మొక్కు కుంటుంది. అంతే కాకుండా 'నాకీ యూహ గల్గించిన రావణుని గురువు గా స్వీకరించి యాతనికి నమస్కరించెద' అని శత్రువును కూడా గురువు గా స్వీకరించింది. ఈ మొక్కు మ్రొక్కడంలో జానపదుల ఆచారమైన 'నిప్పులగుండంలో నడవడం' అనే దాని ప్రభావంకన్పిస్తుంది. జానపద ఆచార ప్రభావమే కాని జానపద రామాయణ ప్రభావం

కాదు. ఇది విశ్వనాథ స్వీయ కల్పనే. సీతాదేవి మహోజ్జ్వల పాతివ్రత్యాన్ని, మనస్థైర్యాన్ని ఉన్నతంగా చిత్రించింది ఈ కల్పన అంతే కాకుండ రావణ సంహారానంతరం సీత సౌశీల్యాన్ని శంకించి, అగ్ని ప్రవేశానికి కారణమైన రాముని చర్యకు ఇది హేతువుగా విశ్వనాథ కల్పించినాడు. ఆమెమొక్కు తీర్చుకోవడానికి అగ్ని ప్రవేశం తప్పనిసరి. రాముడు తనను నిందించకున్నా అగ్ని ప్రవేశం చేయాల్సిందే కదా! అనే భావం కల్గి పఠితకు రామునిపై దోషారోపణం చేయబుద్ధికాదు ఈ కల్పనతో.

ఈవిధంగా ముందుజరుగ బోయే సన్నివేశానికి కార్యకారణ సంబంధాన్ని నిబంధించేందుకు ముందుగానే విశ్వనాథ కల్పనలను చేస్తాడు. అవి యుక్తియుక్తంగా, తర్క సహితంగా ఉంటాయి. దానితో కథకునిండుదనం వస్తుంది. పఠితకు పాత్రల చర్యల పట్ల సానుభూతి కల్గుతుంది. కువిమర్శకు, చులకనభావానికి అవకాశం ఉండదు. పూర్వకవుల, జానపదుల కల్పనలను మార్పులతో స్వీకరించి, స్వీయకల్పనలు చేసి, విశ్వనాథ ఈ విధంగా తన రామాయణంలో తెలుగునాట ప్రచారంలో ఉన్న అంశాలను స్వీకరించడం వల్ల తెలుగు వారికి కల్పవృక్షం సన్నిహితమైంది. దానిలోని తెలుగు దనానికి ఇది కూడా ఒక కారణమే.

## 4.2. వర్ణనలలో తెలుగుదనం

'వర్ణనా నిపుణః కవిః' అని అలంకారికవచనం వర్ణనలు నిపుణంగా చేసే వాడే కవి. నిపుణంగా చేయడం అనే మాటను లోతుగా అర్థంచేసుకోవాల్సి ఉంది. నైపుణ్యం అంటే ఆవర్ణన చేయడంలో నేర్పరితనం వర్ణనలు, అలంకారాలు వంటి కావ్యంలోని అంశాలన్నీ రసోన్ముఖంగానే ప్రవర్తించాలి. అప్పుడే అవి సార్థకమౌతాయి. అందులో నిపుణత ఉండే వాడే కవి. వర్ణనాత్మకత కావ్యలక్షణం. అదిలేకుండా కావ్యమే ఉండదు. నన్నయనుండి తెలుగు కావ్యాలలో వర్ణనాచాతుర్యం ఉంది. కాని మహాకవులనదగ్గ కొందరిలో మాత్రమే ఇది కన్పిస్తుంది. చాలా మంది వర్ణనలను కేవలం అలంకారిక వచనానుసారంగా చేసి కావ్యత్వానికి భంగం కల్గించినారు. నన్నెచోడుడు తన కుమారసంభవంలో 18 వర్ణనలను పేర్కొన్నాడు. ఎఱ్ఱనార్యుడు 'ప్రబంధ పరమేశ్వరత్వం' పొందడానికి కారణం విశిష్టవర్ణనా చాతుర్యమే! ప్రబంధకాలంలో వర్ణనే ప్రాముఖ్యతను సంతరించుకుంది. కృష్ణరాయలకాలంలో ప్రబంధం తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఆ కాలంలోనే కొందరు కవులు అష్టాదశ వర్ణనలే ధ్యేయంగా రచించి కావ్యసౌందర్యాన్ని చేజేతులారా పాడుచేసుకున్నారు. నిపుణంగా వర్ణనలు చేసే కవి రసానుగుణంగా కథకు పుష్టినిచ్చేట్లుగా వర్ణనలు చేస్తాడు. అదే నిజమైన వర్ణన. అంతేకాని తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదంగా ఉండరాదు.

విశ్వనాథ తన కల్పవృక్షంలోని వర్ణనలలో తెలుగుదనాన్ని ఎలా చూపినాడో పరిశీలిద్దాం. అలంకారిక లక్ష్యలక్షణ సమన్వయం ఇందులో ఉండదు. ముందుగా వర్ణననుగురించి విశ్వనాథ అభిప్రాయాన్ని తెల్సుకొని దాని ఆధారంగా కల్ప వృక్షంలోని వర్ణనలలో తెలుగుదనాన్ని అనుశీలించ వచ్చు.

"కవిత్వమనగా వర్ణన ఉచితముగా, సమర్థముగా దేనిని గురించి వర్ణించినను కవిత్వమే! వర్ణన యనగా ప్రకృతి వర్ణనయే వర్ణన యని అను కొందురు కథను చెప్పుట కూడా వర్ణనయే! కథలో భిన్నవిషయములు వర్ణింప బడుచున్నవి".
(-నేను – నాసాహిత్యరచనలు. విశ్వనాథ). 3

పై అభిప్రాయాన్ని బట్టి వర్ణన సందర్భోచితంగా ఉంటూ, సమర్థవంతంగా ఉండాలని, కథాకథనం కూడా వర్ణనే అని తెలుస్తుంది. వర్ణనకు సాఫల్యం వస్త్వార్థ సాక్షాత్కారం. దర్శనప్రదర్శనాలలో ఎంతో స్పష్టత ఉంటే తప్ప కవిత్వంలో ఈ గుణాన్ని సాధించడం సాధ్యంకాదు. విశ్వనాథ తన కల్పవృక్షావతారికలో ముక్త్యాల యువరాజు శ్రీవాసిరెడ్డి రాజారావు గోపాలకృష్ణ మహేశ్వరప్రసాదుని వర్ణిస్తూ

'చిరునవ్వు నవ్వెనా! చిన్నారిముత్యాలు ప్రోవులు ప్రోవులు పోసినట్లు
కనులెత్తిచూసెనా? కప్రంపుఁ జిలుపాడు లుప్పని తీగగానూదినట్లు'.

అని యువరాజుమూర్తిని కన్నులకు కట్టిస్తాడు. ప్రబంధకవులందరిలో నుండే పురవర్ణనను కథాగమనంలో సందర్భోచితంగా చేస్తూ ఈవిధంగా చెప్తాడు.

"అసలు చక్కగ దీర్చిరావీధులవనిపుండ రుదెంచెనని యుబ్బివిరిసెనొక్కొ
అసలట్లేయుండునా యాత్రోవ కలయంపి చల్లి పూల్ముత్యముల్ సల్లిరొక్కొ".
(బాల – ఇష్టి – 50).

పురవర్ణన సాంప్రదాయకమే కాని భావాలు నూతనంగా ఉన్నాయి. ఆయన భావుకత కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. రాజు వస్తున్నాడని వీధులన్నీ ఉబ్బినట్లు విరిసి ఉన్నాయి. వీధితోరణాలు, కళ్ళాపిచల్లి పూలు, ముత్యాలు చల్లడం, అన్నీ నిత్యం అట్లే ఉండేవే. కాని రాజువస్తాడని చేసిన అలంకారమేమో అని అనుకున్న దశరథుడు 'తనరాకప్రజలకుఁ దెలియరామి' ప్రత్యేకంగా అలంకరించలేదని, తెలుసుకున్నాడు. అయోధ్యాప్రజలు 'ఎవనిఁజూచిన నారాజ్య వెల్లదనది యన్నటుల యుత్సహింతురందున్న ప్రజలు' అంత సంతోషంగా ఉన్నారని వర్ణిస్తాడు ఇష్టి - 54.

రోమపాదునిదేశంలో కరవును వర్ణించే సందర్భంలో తెలుగునాటనున్న పల్లెపట్టుల వాతావరణాన్ని, కర్షక సంస్కృతిని చూపుకట్టిస్తాడు. వ్యవసాయంలో ఎంతో అనుభవం ఉన్నట్లుగా వర్ణించినాడు. అది అగాధప్రతిభుని నిశిత పరిశీలనా శక్తికొక తార్కాణం. చాలంకాలం వర్షం లేక ఊళ్ళు బెట్టయినాయి. పంటపొలాలు ఎలా పాడైనాయో వర్ణిస్తాడు.

"మాగాని పరశురామప్రీతియైనట్లు మొలకనారులె యెఱ్ఱతలలు వేసె
మెట్టచాలుల విత్తుపెట్టకమున్నె చుమ్మలుచుట్టి మలమల మాడిపోయె
ఊటలూరెడి సెలయేటి నేల్వరవలు నెండినబుగ్గలై యింకిపోయి
బావులలోన నీరువట్టిపూడిక దీయకమున్న పుట్టినజల మిన్నుపట్టె
పాడియావుల చన్నులవట్ట నెత్రుధారలోడిన". (బాల - ఇష్టి - 151).

ఇంత భయంకరంగా, దయనీయంగా, ఉంది కరువు. 'మొలకనారు ఎఱ్ఱ తలలు వేయడం' మెట్టచాళ్ళు మాడిపోవడం, బావులు, సెలయేళ్ళు ఎండి పోవడం వంటి అంశాలన్నీ సహజంగా వర్ణించబడినాయి. 'వరవలు', 'పూడికదీయు', 'చన్నులు పట్టు' వంటి దేశ్యపద ప్రయోగంతో వర్ణన హృదయానికి హత్తుకుంటుంది.

చంద్రవర్ణనలో దశరథుని పుత్రకాంక్షను తెల్పుతూ వివిధ దశలలోని బాలునిగా చంద్రుని వర్ణించడం ఒక వినూత్న శైలి. మనశ్శాస్త్ర రహస్యంకూడా దీనిలో ఇమిడి ఉంది. దశరథుడు పుత్రులకోసం అలమటిస్తున్నాడు. అదే భావం మనసులో తీక్ష్ణంగా ఉంది. ఆసమయంలో చంద్రుడు కన్పించినాడు. మనస్సులో తీవ్రంగా ఉండే విషయాన్ని బట్టి దృశ్యంమనకు కన్పిస్తుంది. నీవేదిగా భావిస్తే దానివలెనే కన్పిస్తుంది. దీన్ని వేదాంతంలో మాయావాదంలో చెప్పబడిన 'రజ్జుస్సర్పభ్రాంతి'గా కూడా పేర్కొనవచ్చు. కథాచిత్యానికి పోషకంగా ఉంది వర్ణన. స్నానం చేయించి ఊయెలలో పడుకోబెట్టిన పసిపాపవలె, వీధులలో తిరుగుతూ దుమ్ము కొట్టుకున్న బాలునివలె, పెరుగన్నంతింటూ మూతికి పూసుకున్న పిల్లవానివలె, తలంటి పోసుకునేందుకు మారాముచేస్తూ తల్లికి దొరక కుండా పరిగెత్తే చిలిపివలె రకరకాలుగా చంద్రుడు దశరథునికి కన్పిస్తాడు. ఒక చంద్ర బింబాన్ని మన ఇంట్లోని పసిబాలుర భిన్న దశలలో పోలుస్తూ చెప్పడం కవి ఊహాసంపత్తికి నిదర్శనం.

"ఒనర బోర్కాడించి యుయ్యేలతొట్టెలోఁబండబెట్టిన పసిపాపవోలె
వీధులంబడి తిర్గి బూదియై జల్లుకొని పర్వులంబెట్టు కుఱ్ఱవోలె
నన్నమ్ముద్దింపు మోమంతయు బెరుగన్నము జేసికొన్నట్టి బొట్టెవోలె
జిట్టి! తలంటి పోసెదనన్న నందక తొలగి పర్వులపెట్టు నులిపివోలె
వెల్లదుస్తులుకట్టించి వీధులన్‌షికారు పంపిన రాజకుమారువోలె" - ఇష్టి 206

పై పద్యంలోని బోర్కాడించు, పర్వులం బెట్టు, బెరుగన్నము, కుఱ్ఱ, చిట్టి, బొట్టె, ఉలిపి వంటి పదాల ప్రయోగంతో తెలుగు దనం ముప్పిరి గొనింది. 'షికారు' ఉర్దూ పదమైనా ఎంతో పరిచయమైనదే. దానికి బదులు ఆ అర్థంలో ఏపదం ప్రయోగించినా ఝుడితి స్ఫూర్తిరాదు.

అశ్వమేథయాగ సన్నాహాలలో భాగంగా కర్మకారులు, భూపాలక ద్విజాళి గృహాలను అలంకరించినామని వశిష్ఠునికి విన్నవించేటప్పుడు చేసిన వర్ణనలలో కూడా తెలుగుదనం గుబాళిస్తుంది.

"బీట విచ్చినచోట్ల బిగియించి యిరియించి పెకిలిన చోట్ల నిట్టికలమర్చి
పెళ్ళవిచ్చినచోట్ల బెట్టి జాసున్నంబు పైమెఱుంగులు గిలాబాలుచేసి
రంగులు వేసి చిత్రములు వ్రాయింపించి యిడుపులు శోభనాకృతులు చేసి
పందిళ్ళు పాకలు పచ్చని తోరణాలన్నియు సిద్ధము లాచరించి,
యెల్లవర్గములకుప్రత్యేకముగనువిడుదులును, బావులనుదొడ్లవేరుపరచి" ఇష్టి 308

గృహాలంకరణ పద్ధతిని క్రమంగా సహజంగా వర్ణించినాడు. గిలాబా, యిడుపు, వంటి పదాల ప్రయోగం సహజత్వాన్నిచ్చింది.

అయోధ్యాప్రజలు యాగంజరిగేటప్పుడు చూపించిన అతిథిమర్యాదలను సహజసుందరంగా వర్ణించినాడు. తనకాలంలో తెలుగునాటనున్న అన్నసంతర్పణలను కన్నులకు కట్టించినాడు విశ్వనాథ. ఏసమయంలో తలుపు తట్టినా వెంటనే తీస్తారు. మంచినీళ్ళడిగితే మజ్జిగ ఇస్తారు. అరుగుల మీదనిద్రిస్తామంటే పరుపు తెచ్చిస్తారు. పిల్లలకు పొద్దుపోకుండా అన్నంచేసిపెడతారు. (బాల - ఇష్టి- 316).

అన్నసంతర్పణను వర్ణిస్తూ వడ్డనఎంతో ఆదరంగా జరిగింది. బలవంతపెట్టి వడ్డిస్తారు. కొసరికొసరి వడ్డిస్తారు. ఆహారపదార్థాలలో కడుపు, ఆదరంతో హృదయం నిండిపోయినాయి తినేవారికి.

"విస్తరిమీద వంగబడవేయక మానెదరేమొ సూదకుల్
విస్తరిపైని వంగుటకు వెన్నును వంగదు పొట్టవంగదున్
హస్తములడ్డముంచినను నాగకవడ్డన జేతురన్నియున్" - ఇష్టి - 336.

"కాలుచున్నది కాబోలు క్షీరాన్నమిదె దొన్నెలను దెచ్చియిత్తునుండు
డిదిగడ్డపెరుగు మీరింకఁగొంచెము వేసికొనవలెఁజలువచేయును గదండి".

అంటూ సూదకులు బతిమాలి వడ్డిస్తున్నారు.

ప్రాజపత్యపురుషుని తేజస్సును చూడజాలని ప్రజలపరిస్థితిని వర్ణించడంలోని విశిష్టత అనితర సాధ్యమైనది. ఇది స్వానుభవంతో చేసింది. నదీప్రవాహంలో మునిగి లేచినవానికి కొంచెంసేపు కనులు తెరచినప్పటికీ ఏమీ కన్పించదు. కవి సునిశిత పరిశీలనా శక్తికి దొకతార్కాణం. ఇందులో తెలుగుదనం ప్రసక్తిలేదు. కాని విశిష్టమైన వర్ణనగా పేర్కొంటున్నాను. ఇట్టివి పూర్వకవులలో కాని నేటి కవులలో కాని సాధారణంగా ఉండవు.

"కనులు మూతపడవు కాంచనేరవు బహిరంతరమ్ము లొక సమాధినిద్ర
గ్రుడ్డితనమ్ముకాక కుల్యాంబువుల మున్గి కనులు తెఱచి నట్లు కాననయ్యె"
(బాల - ఇష్టి - 429).

ఈవిధమైన విశిష్టవర్ణనలనుగ్గడిస్తూ విశ్వనాథ వర్ణనాని పుణతను వివరిస్తూ విమర్శకులు చెప్పిన అభిప్రాయాన్ని కూడా తెల్సుకోవచ్చు. వర్ణనల మూల భూతమైన లక్ష్యం దీని ద్వారా వ్యక్తమవుతుంది.

" ఆ వర్ణనలు ఎనిమిదా? పదునెనిమిదా? అన్నలెక్క కోసం కాదు. పంచేంద్రియాల ద్వారాన హృదయం ఒడిసి పట్టగల అనుభూతులన్నీ కావ్యగతాంశాలుగా మారిపోవాలి. బహుపురాణ పరిచయం వానికొక నేపథ్యాన్ని కల్గించాలి. ఎట్టి వర్ణన అయినా కవిత్వపు బలాన్ని సంతరించుకోవడానికి సమర్థమైనదై ఉండాలి. అది అలంకృతమై, సౌదామినీ సదృశమై, పరమ ఆకర్షకంగా ఉంటూ, వర్ణితాంశాన్ని జ్వాజ్వల్యమాన మొనరిస్తూ శ్రోతకు లోకం కొత్తగా కనపడేటట్లు చేయాలి".

– పడలి మందేశ్వరరావు. మరోమారు కల్పవృక్షం - పు - 16.4

పై ఉటంకింపులోని లక్షణాలన్నీ విశ్వనాథ వర్ణనలకున్నాయి. గుహుని ఓడను వర్ణిస్తూ సహజంగా సరళంగా చెప్తాడు.

"చూడముచ్చటైన యోడ, ముంగలనంచ మోమైనయోడ, నిమ్ములను నంది
గంటలు మువ్వలు గలగలలాడెడు నోడ, మ్రన్గంబళ్ళు నొప్పునోడ,
గుహునోడ". (అయోధ్య - పాదు - 141).

ప్రకృతి వర్ణనలలో సూర్యోదయమైనా సూర్యాస్తయమైనా మరేదైనా విశ్వనాథముద్ర ఉంటుంది. అలంకారాలు, శబ్దచిత్రాలతోపాటు ఆవర్ణనలలో పురాణ వస్తుసంచయమంతా దర్శనమిస్తుంటుంది. అడవిలో పోయే సీతారాములకు దారిలో నదులు 'స్వాగతి నెఱపునచ్చరలు చేతులు చాచిన విధాన' ప్రవహిస్తున్నాయి. (అరణ్య - దశవర్ష - 141).

ఒక్కొక్కచోట వర్ణనలు మరీ ఉత్సాహవంతంగా ఉండి అతి సామాన్యమైన దానికి ఎంతో ముద్దుగా అందాన్ని సంతరిస్తాయి. చందమామలో కుందేలు ఉంది. అదే ఈ పరిగెత్తే కుందేలు అని చమత్కరిస్తాడు. "చందమామనుండి జారి పడ్డదియేమో శశమిద్ది తుట్టున జారిపోవు" అనే వర్ణన చలద్భంగిమను కన్నులకు కట్టిస్తుంది. కుందేలు తుర్రుమనిపోవడాన్ని ఇంత హృద్యంగా చెప్పినాడు. శాంత కొడుకు చేష్టాదికాలన్నీ సహజమధురంగా వర్ణించబడినాయి. ఈవర్ణనలలో తెలుగు దనం మూర్తీభవించింది. తెలుగునాటపిల్లల క్రీడలు, చేష్టలు వంటివన్నీ మనలను ఆకట్టుకుంటాయి.

"శాంతకొడుకు వానసంబరమ్మునఁ దూగి వానలో దిరుగు వచ్చిపురుటి
యింట శౌరిజూచునింతలో వానలోఁ దిరుగు మరలఁ జొచ్చు పురిటియిల్లు"
'తన చేతి కిమ్మనును స్వామిని'
"తనచంకనెత్తుకొననీయని చోనేడ్చును సరేయటన్ననుదా మో
యనుజాలక ధరబడవేయును బిడ్డల శాంతకొడుకు నులుక యెగుచుమున్".

శ్రీరాముని బాల్య చేష్టలను శ్రీకృష్ణ లీలల వలె వర్ణించినాడు. మన యిండ్లలోని బాలునివలెనే కన్పిస్తాడు రాముడు. అంతగా తెలుగుదనాన్ని నిండించినాడు ఈవర్ణనలలో విశ్వనాథ. రాముడు నడకనేర్చి, ఇల్లంతా తిరుగుతూ తల్లిని ఏడిపిస్తాడు. ఆసందర్భంలోని కౌసల్యమాటలు సహజశోభితంగా ఉంటూ ఆనందాన్ని కల్గిస్తాయి.

"ఒక్కెడనుండ వేమిరశిశూ! యది యేమిటిరయ్య! సేతనీ
కక్కఱలేని దంచుగలదా! యొకడే పనియైన రాఘవా!
యక్కడఁబోవరాదు మదిరయ్య! ప్రభూ! ప్రభురంగనాథుడీ
దిక్కుననుండె నీవు నరుదెమ్మిటకున్ బసితండ్రి! వేగమే"

నీళ్ళను చూస్తే పసిపిల్లలకు మహదానందం వాటితో ఆడుకొని కిందపోసి, బట్టలు తడుపుకొంటే కాని వారి తనివితీరదు. ఈస్వభావాన్ని వర్ణిస్తూ విశ్వనాథ చెప్పిన పద్యం హృద్యంగా ఉంది.

"తూనీగంబలె బోయిన నీళ్ళులంజిందున్ జిమ్ము జిల్కన్‌శిర
స్స్నానంబున్ బుడిసిళ్ళుగా గొని రఘుస్వామిన్ విలోకించితం
డ్రీ! నారాయణ! యేమి మీ పనియటంచేకారి కౌసల్యర
త్నానూనంబగు పయ్యెదన్ తుడుచు యత్నానూనసాధ్యున్ శిశున్".
(- బాల. అవతార - 332, 334).

పై పద్యాలన్నీ మధురమైన శైలిలో రసవంతంగా రాముని బాల్య క్రీడలను వర్ణిస్తున్నాయి. వాటిలోని వర్ణనాత్మకతకు వివరణ అవసరం లేదు.

అయోధ్యాపురవాసులు రామున్ని చూచేందుకు ఎలా తహతహలాడి పోతారో వర్ణిస్తూ 'ఎగబడి శ్రీరామునేపూట కాపూటగనకున్న బ్రాణముల్ చనెడియాయ యోధ్యాపురీ ప్రజలు' (బాల. అవతార. 352) అని చెప్పినాడు. అంతే, కాకుండా అంతవరకు ఒక్కసారి కూడా రాముని చూడనట్లు, అప్పుడే చూసినట్లుగా చూస్తారు.

ప్రకృతి వర్ణనలలో కూడా సూక్ష్మపరిశీలనాశక్తిని ప్రదర్శిస్తాడు విశ్వనాథ. రెండునదులు వేగంగా ప్రవహిస్తూ సంగమిస్తే కలిగే ధ్వని క్రమక్రమంగా ఏవిధంగా వినిపిస్తుందో వర్ణించినాడు. ఇందులో తెలుగుదనం ప్రత్యేకంగా లేనప్పటికీ, కవి సూక్ష్మ పరిశీలనా శక్తి, దాన్ని వర్ణించడంలో నైపుణ్యానికి ఒక్క ఉదాహరణగా మాత్రమే ఇక్కడ పేర్కొనబడుతుంది. తెలుగు కవులలో ఇట్టి వర్ణనా నిపుణత కల్గిన వారు వేళ్ళమీద లెక్క పెట్టగలవారే.

'నదినడి పాయకున్ జనెన్‌నావ మొదల్ మదబంభరధ్వనిన్
బిదపనుమర్దళ ధ్వనిఁ బిట్టుగ నాపయి ఘూర్ణమానమం
బుదమునుగాగ నొక్క ధ్వనిపుట్టిన వించునెరాములక్ష్మణుల్
నది జలమంత చీలిన వినాదము యయ్యదియుంనమఁ బల్కినన్ - అహల్య. 109

ఆ ధ్వని యేమిటో విశ్వామిత్రుడు ఈవిధంగా వివరిస్తాడు. 'ఆమహావారి సరయువు, నాసరయువు గాంగవేగాంబువుల తోడ కలియు నామహాధ్వని యద్దియే.' దూరానికి తుమ్మెదఝుంకారంగా, పోనుపోను మద్దెల ధ్వనిగా దగ్గరయ్యే సరికి మేఘగర్జనగా విన్పించింది ధ్వని. ఇట్టి సూక్ష్మాంశాలను అనితర సాధ్యమైన శేముషీవిభవంతో వర్ణిస్తాడు విశ్వనాథ.

భగీరథుని రథంవెంట వరిగెత్తే వర్ణనలో తనస్వానుభవం ఉందని కవే చెప్పుకున్నాడు. వేసవి ముగిసిన తర్వాత పంటకాలువ వచ్చేటప్పుడు ఆనీటి కెదురుగా నిలచిచూసిన వానికేఈ వర్ణనాసౌందర్యం అనుభూతమౌతుందని విశ్వనాథ అభిప్రాయం. కవి వర్ణనల్లో చాలావరకు స్వంత అనుభవాలున్నాయి. ఆయన పెరిగిన వాతావరణం పల్లెటూరి అందాలు అంతగా ఆయనను ప్రభావితుణ్ణిచేసినాయి. ఆపద్యం ఇది.

"గంగయురా వసుంధరయు గమ్మని తావుల యూర్పు పుచ్చుచో
నంగద నెండలై నెరియలైన ధరాస్థలి నీళ్ళు పీల్చుచున్
ముంగల కొంతమేర జలముల్ స్పృశియింపక చెమ్మగిల్లుచున్
లోంగిన నేలయున్ దొలుత లోతొకయించుక సీలమండలై".

(– బాల – అవతార – 388).

శిధిలావస్థలో ఉన్న గౌతమాశ్రమాన్ని వర్ణిస్తూ 'అంతయు బీడయి పర్ణశాలయున్ గోమటి కూలిపోయెఁ బురుగుం గనిపించదు చుట్టు పక్కలన్' అనీ,

(బాల – అహల్య – 509).

"బాడుపడి హోమకుండముల్ బూడిపోవు బీడువడి యగ్నివేదులు గాడిపాఱు
బొదలలోనొక్కకుందేలుపొడయులేదుచెట్టుపైఁజిల్కయాడినచిన్నెలేదు" Ibid510

అని విచారిస్తాడు. ఇది రామునికి ఎంతో వేదనను కల్గించింది. పరిభ్రష్టమైన యోగం వలె ఉన్న ఆశ్రమాన్ని చూచి కళ్ళనీళ్ళ పర్యంతం అయినాడు, ధనుష్ఖండంలో చైత్రమాసంలోని ఎండలను వర్ణించడంలోని పోలికలన్నీ తెలుగుదనాన్ని వెల్లివిరియజేస్తున్నాయి. కవి తన సన్నిహితాంశాలను కవిత్వంలో ఏవిధంగా ప్రయోగించ గలడో ఈ వర్ణనల్లో గమనించవచ్చు.

"పగిలి తీవ్రానిలోవర్తోత్థకార్పాసకమ్మెందు జిల్లెడుకాయవోలె
నదిరి లాజార్థ తప్తాంబరీషాంతర కృతవల్గనము వడ్లగింజవోలె
బ్రిదిలి సుధార్థ వారినిషిక్తగాఢోష్ణ రశ్మియౌ సున్నపురాయివోలె
విఱిగి హసంతీనివిష్టాధికాగ్నితప్తము తోడు పెట్టిన పాలువోలె
వేడి తగ్గియు, నడిజాము వాడి చెడక, గోడిపాసియు దాపమ్మువోడి విడక
యాదినవదశాచైత్ర మాసాపహార్ణ జరఠఘరదా తపమ్ములుసందడించె".

(– బాల – ధను – 273).

పైన ఉపయోగించిన పోలికలన్నీ మనకు నిత్యజీవితంలో చాలా సన్నిహితమైనవే. పగిలిన ఎండు జిల్లేడు కాయలు, మంగలంలో పేలాలుగా వేయించబడిన వడ్లగింజ, నీటిలో నానబెట్టిన సున్నపురాయి, ఎక్కువవేడిగా నున్నప్పుడు తోడుపెట్టడంలో విరిగినపాలు, వంటివాటిని గ్రహించి వాటిలోని ఉష్ణతత్వాన్ని గ్రహించి, చైత్రవహాసంలోని మధ్యాహ్నపు ఎండలతో పోల్చడం నిజంగ ప్రతి భైకసాధ్యమే. కవియొక్క భావయిత్రి, కారయిత్రి శక్తులను వ్యక్తీకరిస్తుంది ఈ వర్ణన. అట్టిదే మరొకటి.

శుక్లపక్షవిదియ వెన్నెలలు కన్పించి కన్పించ కుండా ఉంటాయి. చాలా పల్చనివి. హృదయంగమంగా ఉంది ఈ వర్ణన. వస్తువులో తెలుగుదనం లేకున్నా పద్యశైలిలో తెలుగుదనం ముప్పిరిగొనింది.

"ఉలిపిరులొాచు బిట్టుప్పని యూదిన దెరలుగాఁ దెరలెడు సురములగుచు
నలిపిరులొాచు వెన్నెలపుల్లు చప్పరించిన నాల్కతాకని పిరములగుచు
మెరమెరలాడి క్రమ్మికలేని మొగ్గల మొనల వెన్నెల తీగమొలకలగుచు
విరవిరలాడి క్రువ్విన పూవమొగ్గల పలు చపేటల వోలె బసరులగుచు
జలిమిరులు లేని వెలుగుల చౌక లింపు వెలిమిడింబోని కాంతుల వెక్కసింపు
గాగవచ్చిన శుక్లపక్షమ్ము విదియవెన్నెలలు కానిపించి కన్పించలేదు" బాల ధను. 275

అట్లే సూర్యోదయంకన్నా ముందుండే ప్రభాతసంధ్యను

'వెలుగునాగేళ్ళ, ద్రవ్విన తూర్పు పొలముల్లై సాధుసస్యశ్రీయునప్పుపండె
ఒకమహాకృతి దిశాళికి బూత యిడినట్లు దిక్కోణవలభులు తెల్లవడియె'

అంటూ పల్లెపట్టులలోని కర్షక సంస్కృతిని సూచిస్తాడు.

దశరథుడు సపరివారంగా సీతారామకల్యాణానికి పోయేందుకు నిర్ణయించ బడింది. అయోధ్యా పుర ప్రజలంతా ప్రయాణసన్నాహంలో ఉన్నారు. ఆసన్నివేశాన్ని వర్ణించడంలో సహజత్వాన్ని తెచ్చి తెలుగుదనాన్ని చూపించినాడు.

"కిఱ్ఱుచెప్పులు, కోల్పుకట్టులు, చెవిజంపులాదిగా సమకూర్పునందగింపు,
అంతిపురమునపురమునసంగసలకునేమడతదీయవలయునో యెరుగరాదు" ధను337

"తెలతెలవాఱినన్ బయలుదేరుటయ్యెన బురంబునందు బె
ద్దలునొక గుఱ్ఱ తీసినను దాము లతాంగులు సర్దిసర్దిపె
ట్టెలు రవణించుచుందు రొకటేపనిగా నిదురింపబోరుముం
గిటుల రథాలు విప్పి కనుగ్రేవల నిద్రలు రాక సారథుల్".(Ibid -338).

తనతోపాటు వనవాసానికి వస్తానన్న సీతతో రాముడు అరణ్యంలోని కష్టాలను అతిసహజంగా 7 మధ్యాక్కరలలో మనోహరంగా వర్ణిస్తాడు.

"పండిరాలిన యాకులేరి ప్రక్కగా బఱచిన సెజ్జ
పండు కాయలభించు, వీలుపడకున్న పస్తుండ తిండి

గండు గాలుబు బిట్టుకొట్టు గుప్పునకొ గైదోయి ద్విపటి
పండిన పాపమే అడవి!". (అయోధ్య - ప్రస్థాన - 34).

"చల్లగ నున్న దంమును ప్రశస్తకాసార నిమగ్నల
మొల్లమౌ నొడ్డుల నిదురపోదుమా భుజగరాజులును
మెల్లగా వచ్చి యానుకొని మెత్తగా మెత్త నిద్రించు
వల్లగా దీవొత్తిగిలగ". (అయోధ్య - ప్రస్థాన - 36).

తన వర్ణనలలో చాలా భాగం తాను ప్రత్యక్షంగా చూచినవి, అనుభవించినవే అని చెప్పుకున్నాడు విశ్వనాథ. ఎన్నో అడవులలో తిరిగి, కొండలెక్కి, క్రూరమృగాల లక్షణాలను గమనించి, తన రామాయణంలో, ఇతర రచనల్లో చేసినానని చెప్పుకొన్నాడు.

రామపట్టాభిషేకం భంగమైంది. అరణ్యవాసగతుడైన రాముని చూచి అయోధ్యాప్రజలు తమపాపఫలమే కైకేయిగా రూపుదాల్చిందని వగరుతూ పలికిన మాటలను ఆర్ద్రంగా వర్ణించడంలో, వాడిన ఉపమానాల్లో తెలుగుదనం ఉంది.

"అధర పర్యంతంబు నరుగుదెంచిన తియ్యతేనీయ గిండి కరంబులోనఁ జారె
పరమపదంబు సోపానంబుపై మెట్టు వరకు వచ్చిన కాయఁ బాముకరచె
షడ్రసోపేత భోజనమునకై కూర్చున్నయపుడు దుర్వార్త యరుగుదెంచె
పట్టాభిషేకార్థ భద్రగజారోహవేళ నేనుగునకుఁ బిచ్చియెత్తె" - ప్రస్థాన - 307.

నోటిదాక వచ్చిన మధుపాత్ర చేయిజారినట్లు, పరమపద సోపాన పటంలో (వైకుంఠపాళి) పై మెట్టువరకు వచ్చిన కాయ పెద్దపామునోటిలో పడి క్రిందికి వచ్చినట్లు రాముని పట్టాభిషేకం చివరిక్షణంలో ఆగిపోయింది. పరమపద సోపానం పటం ఆట తెలుగు వారి సాంప్రదాయక క్రీడా వినోదం. గవ్వల్తో ఆడుతూ, లెక్కిస్తూ, క్రమంగా కాయలు జరుపుతారు. ఆక్రమంలో మధ్యమధ్యఉండే పాములకు చిక్కకుండా చివరివరకు పోగల్గితే ఆటలో గెలిచినట్లే. పాముకు చిక్కితే ఆ పాము పాదవును బట్టి తోకదాక క్రిందకు దిగి రావాల్సి ఉంటుంది. అంటే దాదాపు ఓడిపోవడమే. చివరిగడి ముందుగా పెద్దపాము ఉంటుంది. దానికి చిక్కితే గెలిచేక్షణంలో ఓడిపోవడమే. ఆవిధంగా రామపట్టాభిషేకం చివరిక్షణంలో నిలిచిపోయింది. అంతే కాకుండా భోజనసమయంలో మరణవార్తవింటే భోజనం విడిచిపెట్టి లేచిపోవడం ఆచారం. ఇది మానవీయ దృష్టిలో కల్పించబడినది. అంతే కాకుండా మరణవార్త చెవినబడుతూనే "సచేలస్నానం" (ధరించిన వస్త్రాలతో నే) చేయడం శిష్టాచారం. పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం చేయబోయే క్షణంలో మరణవార్త విని భోజనం విడిచి లేచి పోయినట్లుగా, పట్టాభిషేకం సమయంలో ఊరేగింపుకు తెచ్చిన ఏనుగుకు పిచ్చి పట్టినట్లుగా హఠాత్తుగా ఆగిపోయింది రామపట్టాభిషేకం. అని అయోధ్యా పుర ప్రజలు రోదించినారు.

క్రింది పద్యంలో తెలుగు దనం లేకున్నా విశ్వనాథ వర్ణనా నైపుణ్యాన్ని గమనించవచ్చు.

"భూపతి కంటికోసలను బొల్చిన చిన్నరి మోదబాష్పబిం
దూపరి దృశ్యమానకలితో జ్జ్వల రత్నమణి ప్రదీపికా
శ్రీ పరిదీప్తమై వెలువరించెను భూపతి గుండెలోనిర
త్నాపణవద్దగద్దగిత మైన మహోత్సవకాంతి యెల్లయున్". అభిషేక – 38

సభికులంతా రాముని రాజుగా అంగీకరించినారు. అప్పుడు దశరథుని గుండెలోని ఆనందాన్ని సూచిస్తూ కనుకొలకుల్లో ఒకచిన్న మోదబిందువు నిల్చింది. దానిపైన రత్నమణిదీపకాంతులు పడి ప్రతిఫలిస్తున్నాయి. అదిరాజు హృదయంలోని ఆనందాతిశయాన్ని తెల్పుతుంది. అట్లే శ్రీరామవిరహాజన్య దుఃఖిత సీత కన్నీటిని వర్ణించిన పద్యంకూడా అద్భుతమైనది.

"నడుమ విడలనిమొగ్గకు విడలినవెలి పసరు రేకులకున్ మధ్యావనచినుకు
నిలుచుతమ్మినాగ్రుడ్డురెప్పలకునడుమకనులనీర్నించునతివ యేకాంతముగని".

అగస్త్యుని కథలో వింధ్య పర్వత విజృంభణాన్ని వర్ణిస్తూ, సూర్య రథ గమనానికి అడ్డంగా పెరిగిన వింధ్యాన్ని గమనించక సూర్యరథం వేగంగా వచ్చి తాకినంతనే కల్గిన స్థితిని వర్ణించడంలో కూడ తెలుగుదనం శైలిలో గమనించవచ్చు.

"కట్టుమని గీసినొని యొడికంబు చెడగ నిరుసుగుల్లాలు పెడగాగఁ దిరిగి
వనియె నంతకుదిలింపు సూర్యునకల్ల వీరభద్రుని చపేటమైనను బట్టలేదు"

"పోలు పేడిచ్చె నిరుసున సీలచెదరె నడ్డకట్టూడ బీటిచ్చెనాకులురలె
టంగువెగిగుల్లములువికటంబులయ్యెనవనిబిచ్చుకుకుంట కేలామకొనియె.Ibid
298 పై వర్ణనలలో రథం యొక్క వివిధ అంగాలను తెలుగుపలుకు బడితో వివరించి వాటికేగతి పట్టిందో వర్ణించినాడు. పోలు– బండి నొగ

సీల – రథచక్రం పడకుండా ఆధారంగా ఉండే మేకు
అడ్డకట్టు– రథానికంతాఆధారమై నుండేది.(రెండు చక్రాలను కలిపే భాగం).
ఆకులు – రథచక్రాన్ని బిగించేందుకు ఆధారంగా ఉండేవి.
టంగు – గుర్రంమీద గంతజారకుండా కట్టేతోలు పట్టి
పిచ్చుకుకుంటు – సూర్యరథసారధి (అనూరుడు).

పై పద్యంలో 'అవని' అనే పదం తప్ప అన్నీ తెలుగుపదాలే. హఠాత్తుగా మహావేగంతో వస్తున్నరథం పర్వతాన్ని తాకి శిథిలమైన స్థితిని సహజంగా వర్ణించడంలో తెలుగు పదాలనే ప్రయోగించడం శైలిలో తెలుగుదనాన్ని తెల్పుతుంది.

సుతీక్ష్ణుని ఆశ్రమవాతావరణ ప్రభావాన్ని వర్ణిస్తూ, క్రూర జంతువులు కూడా సత్త్వగుణాన్ని పొంది, తమతమ సహజ వైరాలను విడిచిపెట్టినాయని

చెప్పినాడు. మేతకు పోతూ తనగ్రుడ్లను రక్షించుమని చెప్పిన పక్షికి తిరిగివచ్చిన తర్వాత పొరుగున ఉన్న పాము ఒకటే ఆగుడ్లను అప్పగించింది. ఆమాటలను చెప్పడంలో ఎంతో రమ్యత ఉంది.

'తనుజూచు చుండుమని ప్రొద్దున మేతకు జన్నపులుగుతో నివెనీగ్రు
డ్లని యొప్పజెప్పి భుజగాంగన యొక్కతె యిరుగుపొరుగు కైదో డెసగన్.
(- అరణ్య - దశవర్ష - 165).

రావణుని పరాక్రమాన్ని వర్ణిస్తూ శూర్పణఖ, వాడు కైలాస పర్వతాన్ని ఎంతో అవలీలగా ఎత్తినాడని చెప్తుంది. దానిలో తెలుగువారి సంప్రదాయాన్ని పోలికగా చెప్తాడు.

"ఆదిశేషుడు ధాత్రినవధరించున యట్టులి రువది చేతులట్టెట్టు జరిపి
కూర్చున్న పెండిలి కూతును దట్టతో మేనమామ గ్రహించు మేల్మిగాగ".
- అరణ్య - పంచవటి - 132.

పాదుతో పెల్లగించినాడు కైలాసాన్ని. బుట్టలో గూర్చున్న పెండ్లికూతురిని మేన మామ వివాహమండపానికి ఎత్తుకుని తీసుకుని రావడం తెలుగువారి ఆచారం. పెండ్లిలో మేనమామకు చాలాప్రాధాన్యం ఉంటుంది. తల్లివైపు వారిని గౌరవించడం ఈ ఆచారంలోని అంతరార్థం. పెళ్ళికూతుర్ని వివాహవేదిక దగ్గరకు సంతోషంగా, హేలగా తీసుకొనివచ్చే మేనమామవలె రావణుడు కైలాసాన్ని ఎత్తినాడట.

అట్లే రావణ - జటాయువుల యుద్ధవర్ణనలో జటాయువు రావణుని రథాన్ని విరుగగొట్టినాడని చెప్తూ 'బందిపోటు జరిగి పాడైన పేటనా విహగరాజు లేచి వెళ్ళువరకు కానిపించెబండి' (అరణ్య - జటాయువు - 167) అని వర్ణించినాడు. ఉపమానం ఎంతో సహజంగా ఉండి రావణరథ శైధిల్యాన్ని ప్రత్యక్షం చేస్తుంది.

మనంసాధారణంగా ఊహించలేని విధంగా భావించిదాని నిపుణంగా అభివ్యక్తీకరించడం విశ్వనాథకు అతి సామాన్యమైన విషయం. భావుకులు ఆఅభివ్యక్తిని చూచి ఆశ్చర్యానంద నిమగ్నులౌతారు. తిక్కన భారతంలో ప్రయోగించిన నవ్వులను విశ్లేషించిన విశ్వనాథ తన రామాయణంలో ఎన్నోరకాల నవ్వులను వర్ణిస్తాడు. రాముని నవ్వువర్ణిస్తూ,

"సన్నని గులకరాళ్ళక్రింద జరిగెడు సైకత స్థలుల
చిన్నారి సెలయేటి సన్నజీరాడు చిరునీటిపైని
సన్నసన్నని యలల్ కదలు ఛాయగా సాగునీ సెలవు
లన్నిటులొలికెడు నవ్వులన్ వెన్నెలల్ నాకు రక్ష!" కిష్కింధ. గజపుష్పి. 370.

అని అంటాడు. ఇటువంటి ఊహకల్గడమే చాలా కష్టం. ఒక వేళకల్గినా ఇంత నిపుణంగా, అందంగా చెప్పడం దాదాపు అసాధ్యం. హనుమంతుడు

మహేంద్ర గిరి నుండి కుప్పించి ఎగిరినప్పుడు ఆకొండ పొందిన దుస్థితిని వర్ణించడం లో మనకు సన్నిహితమైన పోలికలను ప్రయోగిస్తాడు.

"కెప్పునగీపెట్టి క్షితి ధరంబంతc బంచాస్యంబు మదకుంభిc జరిచినట్లు
ఉరురుఘురీధారలై యోడ్చెను గిరిరాజు తడిగుడ్డ చేతులబిడచినట్లు
ఘనశిలాతతి వ్రీలగానయ్యెనగముc జేతుల బండ్లకొమ్మను దులిపినట్లు
ఎగిసిక్రిందికి వాలె నగరాజు నలనౌ నుడుపులు చవుడులో నుప్పినట్లు".

– కిష్కింధ – అన్వేషణ – 454.

వర్ణనలో వాస్తవికత ఉంది. ఏదో భూకంపంవచ్చినప్పుడు కొండలకు కల్గి ప్రమాదం వంటిదాన్ని, హనుమంతుడు కుప్పించి ఎగిరిన ధాటికి మహేంద్రగిరి పొందిందని చెప్పడం, ధాన్ని నిపుణంగా వర్ణించడం, సహృదయ రంజకంగా ఉంది. 'తడిగుడ్డచేతులబిడచినట్లు', 'చేతుల బండ్లకొమ్మను దులిపినట్లు', 'నల్లనౌ నుడుపులు చవుడులో నుప్పినట్లు' అన్న పోలికలు మన నిత్య జీవితంలోనివే! వాటిని ఉపయోగించడం విశ్వనాథ విశిష్టత.

సంధ్యను వర్ణించడంలో తెలుగువారి ఆచారం సూచించబడింది.

"ఏడ్చుచుండిన సంజెకు నెఱ్ఱగాని వేసి యెఱ్ఱనీళ్ళులను దీసిపోసిరనగ
సురలుపశ్చిమదిగ్భిత్తిసుందరముగcబఱమకొన్నట్టి యెఱ్ఱజేగురులు తోచె".

కిష్కింధ–అన్వేషణ– 186.

సంజెకు ఎర్రగాని వేసి ఎర్రనీళ్ళ దిష్టితీసిపోసినట్లుగా ఎర్రని కాంతిని వర్ణించడం ఆచారవర్ణనయే. ఋతువర్ణనలలో విశ్వనాథకు సాటిరాగల కవులు అరుదుగా ఉంటారు. సూక్ష్మ, సూక్ష్మ అంశాలన్నీ వర్ణిస్తాడు. క్రొత్తవైన ఉపమానాలను ప్రయోగిస్తాడు. వాటిలో తెలుగుదనాన్ని చూపిస్తాడు.

"వర్షేందిరయు గేశపాశమ్ము నందలి మెఱుపు బూవులు చూపె మేదినికిని
ధారుణీ సతియు నందము మెచ్చినట్లుచి క్కని కుక్కగొడుగులుగాగ నవ్వె".

కిష్కింధ–నియమపాలన–103.

కుక్కగొడుగులను భూమి నవ్వుగా ప్రయోగించడంలో దేశీయమైన ఉపమానం ఉంది. చాలా అపురూపమైన ఊహ. నేటి నవ్య కవిత్వ ధోరణులకు సన్నిహితంగా ఉంది. వానకాలంలో నేరేడుపండ్లు,

"ప్రస్సి సగము నేల రాలిన నేరేడు పండు కానిపించెc బాంసురాశి
మదిర చేత నూత్న మాంజిష్ట కాంతుల కనులతోడ శబర కన్యవోలె".

–కిష్కింద–నియమపాలన–121.

ఈవిధంగా విశ్వనాథతనకల్ప వృక్షంలో వర్ణనలతో తెలుగుదనాన్ని ప్రదర్శించినాడు.

## 4.3. అలంకారాలలో తెలుగు దనం

కావ్యంలో అలంకారాల స్థానం చాలా ప్రముఖమైంది. "అలంకరోతీత్యలం కారః" అలంకరించేది అలంకారం అని వ్యుత్పత్తి. దేనిచే కావ్యం రసవంతంగా అలంకరించ బడుతుందో దానికి అలంకారమని పేరు. కావ్యమనే కన్యను అలంకరింప జేసే వాగ్వైచిత్రే అలంకారం. ఈ అలంకారాలు ప్రయోగించని కవి ఉండడు. కావ్యసామాగ్రిలో అతి ముఖ్యమైన స్థానం అలంకారాలదని చెప్పవచ్చు.

తెలుగులో నన్నయనుండి నేటివరకు విస్తరించిన కావ్యప్రపంచంలోని అలంకారప్రయోగవైచిత్రిని, వైవిధ్యాన్ని సంపూర్ణంగా ఆపోశన పట్టి తన నిరుప మాన శేముషీ వైభవములో తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ అలంకారాలను కల్పవృక్షంలో ప్రయోగించినాడు విశ్వనాథ. అసలు శ్రీమద్రామాయణ కల్పవృక్షం అనే కావ్య నామంలోనే రూపకాలంకారముంది. భారత భాగవతాలను కూడా నన్నయ, పోతన్నలు కల్పవృక్షాలుగా సావయవ రూపకాలంకారాల ద్వారా వర్ణించినారు. విశ్వనాథపై వీరి ప్రభావమే ఉందని ఊహించవచ్చు. కల్పవృక్షం ఏది కోరితే దానిని ఇస్తుంది.

అదే దృష్టితో విశ్వనాథ తన రామాయణానికి 'కల్పవృక్షం' అని పేరు పెట్టినాడు. పాఠకులకు తన కావ్యంవారి వారి అభిరుచులను బట్టి, సంస్కారాలను బట్టి, యోగ్యతలను బట్టి, పాండిత్యాన్ని బట్టి ఏది కోరితే దానిని అంటే రసం, ధ్వని, వక్రోక్తి, అలంకారం, వర్ణన, వ్యవహారికత, తెలుగుదనం, భక్తి, జ్ఞానం, వైరాగ్యం, శరణాగతి, అద్వైతం, మనస్తత్త్వ విశ్లేషణ వంటి వాటిని ఇస్తుంది. అవి విశ్వనాథ అభిప్రాయంగా మనం భావించవచ్చు. అందుకే అది 'కల్పవృక్ష' మైంది. ప్రస్తుత ఉపశీర్షిక క్రింద విశ్వనాథ ప్రయోగించిన అలంకారాలలో ఉండే తెలుగు దనం చిత్రీకరణను అనుశీలించడం జరుగుతుంది.

కల్పవృక్షంలో శబ్దాలంకారాల కన్నా అర్థాలంకారాలు ఎక్కువగా వాడ బడినాయి. కథాకథనంలో రససిద్ధిని పొందుతూ, పాత్రౌచిత్యానికి వన్నె తెస్తూ, కవితా సౌందర్యానికి మెరుగులు దిద్దుతూ, అన్నిటికీ మించి తన రామాయణం తెలుగు రామాయణం అని సగర్వంగా ప్రకటించుకోవడానికి తగినట్లు తెలుగు దనాన్ని అలంకార ప్రయోగంలో కూడా చిత్రించినాడు. మచ్చుకు కొన్ని ఉదాహరణలను పరిశీలిస్తే ఇది స్పష్టమౌతుంది.

"చెరువులో పూలు చేతుల జిమ్ముకొనుచుఁ గడకు చేరంగజనుఈతగాడు బోలె
నెదురైన నవ్వు మొగముల ఇరకటమున రాజునీదుచు అంతఃపురంబుఁ జేరె".

పై పద్యంలో ఉండే ఉపమాలంకారం రసహృదయాలను అలంకరింప జేస్తుంది. దశరథుడు పాయస పాత్రను చేతబట్టుకొని అంతఃపురానికి వెళ్ళే

మార్గమధ్యములో చిరు నవ్వులు చిందిస్తూ, ఎందరో ఆయనకు ఎదురైనారు. వారి నందరినీ తప్పుకుంటూ రాజు అంతఃపురము చేరుకున్నాడు. ఈ సందర్భం లో ఎదురైన వారి నవ్వు మొగాలను చెరువులోని పువ్వులుగా, దశరథుడు వాటి మధ్య గజ ఈతగానిగా పోతున్నట్లు పోల్చబడింది. ఈ భావాన్ని తాత్వికంగా విశ్లేషిస్తే ఉపమానం ఎంతో ఉదాత్తంగా భాసిస్తుంది. రాజు చాలా కాలం సంతానం లేకుండా దుఃఖిస్తూ ఉన్నాడు. ప్రాజాపత్య పురుషుడిచ్చిన పాయసం వల్ల సంతానవంతుడౌతాడు. ఇక్కడ చెఱువు పున్నామ నరకానికి ప్రతీక. ఆచెఱువును ఈత గానివలె దాటి ఆవలి ఒడ్డుకు చేరుకోబోతున్నాడు రాజు. ఈతగానికి చెఱువు లో ఉండే తామరతూళ్ళు, నాచు వంటివి అడ్డం వస్తాయి. వాటిని చేతులతో జిమ్ముకొంటూ ఆవలి ఒడ్డుకు చేరుతాడు. ఇటు వంటి అలంకారాలను ప్రయోగించడంలో విశ్వనాథపై ఉండే గ్రామీణ వాతావరణ ప్రభావం వ్యక్తమవు తుంది.

రామలక్ష్మణులు సీత వనవాసం పోయే ముందు తమ జిలుగు వస్త్రములను వదలి నారచీరలను కట్టుకొనే సమయంలో జానకి స్వభావాన్ని తెల్పే చక్కని ఉపమానం ఉంది. నారచీరలు కిరాతి పన్నిన వల వలె ఉన్నాయి. ఆవలను చూచిన లేడిలా సీత బెదిరి నివ్వెరపోయింది. సీత స్వభావం లేడి వలె ముగ్ధమైనది. కిరాతి శబ్దంతో కైకను సూచించడం ఈ పద్యంలోని సొగసు. అట్లే సరయూ నది ఒడ్డున రఘువంశరాజులు యజ్ఞాలు చేసి, పాతిన యూపస్తంబాలు కలిపురుషునకు వేసిన బండ కొయ్యలవలె ఉన్నాయని వర్ణిస్తాడు. (బాల - ఇష్టి - 117). కౌసల్యతో దశరథుడు తాను యజ్ఞంచేసి సంతానం పొందడాన్ని వ్యవసాయంతో పోలుస్తాడు.

"క్రీడ హయమేథమన్న నాగేటి కొఱ్ఱులాగి పాపంపుఁ బెట్ట పొలాలు దున్ని
దివిజ తర్పణమన్న బోదియలుఁద్రవ్వి మంచి సుతులను శాలి పండించితివైతు"

అట్లే సుమిత్రకు కూడ సంతానం కల్గవలెనని అప్పుడే తనకు సంతోషం కల్గుతుందని చెప్పేమాటలను కూడా కర్షక సంస్కృతిని ప్రతిబింబించే ఉప మాలంకారాలను ప్రయోగిస్తూ చెప్తాడు. "పొలములో వాన ఒకచెక్క గురిసి వేరొక చెక్క చుక్క బడదె". (బాల - ఇష్టి - 135).

"ఎన్ని తరువులున్న అన్నియుఁ గాయగ బూటబూట వేచు తోటమాలి
కడుపు నీది కూడఁ గాచిననాగుండె యటమటించు బాగి హర్షమొందు"

దశరథుని శిశువులను వర్ణిస్తూ వారికి దాదులు ప్రతిరోజు ఆముదం పూయడం వల్లవారు "వండి వెచ్చన క్రుమ్మించినయట్టి ఆముదపు గింజల వోలె" ప్రకాశించి నారట.(206) అట్లే పురుటి దినాలలో రాజు సతులు, సుతులు హేమంతము వెనుసనగా "శ్రీమంతములైనపంటచేలవిధములన్" ప్రకాశించినారు. (269)దశరథుడు సీతారాముల కళ్యాణానికి ససైన్యముగా, సపరి వారంగా సాగిపోయే సందర్భంలో ప్రయోగించిన ఉపమానాలం కారం "ఒక మహా

పురుషుడు చేతుల్ ప్పుగాక చాచి సూర్యనమస్కారమాచరింప, బోర గిలిసాగిన సొరుదోచె నరదముల కట్టు నియదధ్వచరులకపుడు" (బాల - ధనుస్సు - 344).

పై ఉపమాలంకార ప్రయోగంలో విశ్వనాథ అద్వితీయమైన భావనాపటిమ వ్యక్తమవుతుంది. ఆకాశ వీక్షణము **(Arieal View)** వివరించినాడు.

రాముడు అరణ్యవాసం పోతూ కౌసల్యవద్దకు వచ్చి అనుమతి కోరిన రామునితో కౌసల్య తన హృదయ పరితాపాన్ని ప్రస్ఫుటమయ్యేటట్లు పరితపిస్తుంది. ఈసందర్భంలో కౌసల్య చెప్పిన మాటల్లోని ఉపమాలంకారం తెలుగు దనాన్ని ప్రతిబింబిస్తుంది.

"విరిగిన పాలకన్న చులుకే యయిపోతిని మున్ను నీవుగా
దొరవగుదన్న క్రొంబెరిమతో నొక తూకమువచ్చె దానికిన్
విరుగుడు బుట్టె నీవిటుల వెళ్ళిన రేపటిc దోటకూరలోc
బురుగును దుల్పినట్లు దులుపుల్ పడనా". (అయోధ్య – ప్రస్థాన – 365).

తనను తోటకూరలో బురుగును దులిపినట్లు దులుపుళ్ళారని, తను విరిగి పోయిన పాలకన్నా చులకన అయినానని పరితపించడంలో తెలుగువారి మాట తీరు సహజంగా చెప్పబడింది. అట్లే 'మొదటకాచిన కాయతోనే ముషిణి గాగ తెలియ వచ్చె'. అని కైక ముషిణి వంటిది అని పేర్కొంటుంది.

పై రెండు అలంకారాలలోని సమాసాలు విశ్వనాథ ప్రయోగ వైశిష్ట్యాన్ని విలక్షణంగా వ్యక్తం చేస్తున్నాయి.

"ఔనె! దౌర్భాగ్యమాకారమైన దాన నీకు నిదుర ఎట్లుపట్టెనె దరిద్రు
రాల ఒకవంక నింటి చూరంటి కొనిన సొగసుగా చలిక్రాగెడు పగిదితోప".
(అయోధ్య- అభిషేక-105).

మంథర రామపట్టాభిషేకవార్త విని సుఖంగా నిద్రిస్తున్న కైకతో చెప్పే మాటలివి. ఒకవైపు చూరంటుకొని ఇల్లుకాలుతుంటే చలికాచుకుంటూ ఉన్నట్లు రామ పట్టాభిషేక మనే అగ్ని నీఇంటిని చుట్టిముట్టి ఉంటే ఎలా నిద్రపోతూ ఉన్నావని మంథర నిలదీసింది. చూరంటుకొనే సమయంలో చలికాచుకొంటే ఏ ఫలితమొస్తుందో కైకేయికి అదే ఫలితం వస్తుందని హెచ్చరిక. ఇందులోని విశేషము తెలుగులోని సామెతనే అలంకారంగా మలచడం సీతాదేవిని రావణుడు అపహరించుకొని పోతుంటే జటాయువు రావణుని ఎదుర్కొని వానికి హితం చెప్పే సందర్భములో

"అగ్గిని చీరలో ముడిచి అక్కడ దొంగిల పోయినట్లుగన్". అరణ్య. జటాయు.183

అంటూ సీతాపహరణం అగ్నిని చీరలో దాచి దొంగిలించినట్లు వివరించి నాడు. సీత అగ్నివలె పరిశుద్ధ. ధర్మద్రోహాన్ని కాల్చివేస్తుందని పేర్కొనడం విశ్వనాథ ధర్మప్రవృత్తిని, సీతాదేవి అతి మానుషశీలసంపదను వ్యక్తపరుస్తుంది.

శూర్పణఖతో దూషణుడు రాముని గురించి చెప్పేమాటల్లో దండ కారణ్యం లో మునులనందరినీ వృష్టాన్నంగా భుజించే రాక్షసులకు పంటి క్రిందకు గులకరాయివలె వచ్చినాడని, ఆటంకాలను కల్గిస్తున్నాడని పల్కుతాడు. (అరణ్య - పంచవటి - 289).

పంటిక్రిందగులకరాయి పడితే ఏపదార్థం రుచిఎట్లున్నా, పంటిబాధమాత్రం మిగుల్తుంది. ప్రతివారికి నిత్య జీవితంలో అనుభవైక వైద్యమైన ఈవిషయాన్ని విశ్వనాథ ప్రయోగించడంలో వైచిత్రిని ప్రదర్శిస్తున్నాడు.

శూర్పణఖ రావణునితో సీతాసౌందర్యవార్తను వివరిస్తూ "సంగీతం వలె ఆపాతమధురమైనసీత సంగతియే వేరు" (అరణ్య.మారీచ.72) అని వర్ణిస్తుంది.

సంగీతము ఎట్లయితే చెవిన బడిన వెంటనే ఆనందం కల్గిస్తుందో సీత కంటబడినవెంటనే రావణునికానందం కల్గింది. రాగతాళలయ మాధుర్యాదు లతో సంగీతం ఆనంద మిచ్చినట్లే సీత తన రూప వయోలావణ్యాదులచే ఆనందింప చేస్తుంది.

'అగస్త్యోపాఖ్యానం' లో వాతాపి, ఇల్వలులనే రాక్షసులలో ఇల్వలుని పనిబాటుసారులను మోసం చేయుటంలో వాడెలా పొంచి ఉండేవాడో హృద్యమైన పోలికతో విశ్వనాథ వర్ణిస్తాడు.

'ముదురు తొండయొకడు ముంగాళ్ళపైనెక్కి నిశ్చలంబుగాగనిల్చి యుండి
కాళ్ళనడుమనుండి కదలు చీమలబారు చెదరు చీమలనుగ్రహించినట్లు'.
(అరణ్య - దశవర్ష - 259).

తొండ నిశ్చలంగా నిలబడితన కాళ్ళమధ్యనుండి పోతున్న చీమలబారునుండి ప్రక్కకు వైదొలగిన చీమలును తినేటట్లుగా తోవతప్పిన బ్రాహ్మణులను గ్రహించేవాడు. ఇది ప్రకృతిలో తొండ ఆహారం సంపాదించుకొనే పద్ధతి. ప్రకృతి పరిశీలనాచణులైన విశ్వనాథ ఈ అలంకారాన్ని ప్రయోగించడంలో తన ప్రతిభను చూపించినాడు.

శబరి రాముని వద్దకు పూలు పండ్లు తీసికొని వచ్చే సందర్భములో సీస పద్యంలోని ఉపమానాలు వస్తురమ్యతను ఎత్తుగీతలోని ఉపమానం భావ ధ్వనిని కల్గిస్తాయి. (అరణ్య - శబరి - 334).

శబరి తెచ్చిన పూలును వర్ణిస్తూ కొన్ని మేఘం కడుపులో మెరుపులు కలవడంవల్ల అటువంటి ఆకారంలో ఉన్నాయని మరికొన్ని బంగారం, రాగి, సమపాళ్ళలో కరిగించినప్పుడుండే పసుపు, ఎరుపురంగు మిశ్రమాన్ని కొన్ని పండ్లు కల్గి ఉన్నాయి. ఇవి రెండు ఉత్ప్రేక్షాలంకారములు. కొన్ని పూలు తొలిచూలు

హోమధేనువు యొక్క పొదుగువలె గర్భమంథరోజ్వల మధువులుగా ఉన్నాయి. ఇది ఉపమాలంకారము. 'మధువు' శబ్ద ప్రయోగంలో శ్లేష ఉంది. మధువుకు పాలు, తేనె అనే రెండు అర్థాలున్నాయి. పొదుగుకు పాలుపూలకు తేనె అన్వయిస్తున్నాయి. మరికొన్ని పండ్లు రుచిచూడాలనే కోరిక ముదిరిపోయేటంత అందంగా, గుండ్రంగా ఉన్నాయి. ఇటువంటి పూలు, పండ్లు విడివిడిగా మెట్టుపళ్ళికలో చేర్చుకొని తలపై పెట్టుకొని మెల్లగా నడచివచ్చిన శబరి చిట్ట చివరి దాకా ఎండిన చెట్టుకొమ్మ చిట్టచివరగా పుష్పించినట్లుంది. అట్లే రాముడు, శబరి పరస్పరం సంభాషించుకోవడం ప్రశ్నోత్తరరూపంలో ఉండి వరుసగా సమాలంకారం, రూపకాలంకారం, ఉపమాలంకారం, వస్తుధ్వని ఎంతో చమత్కారం గా ప్రయోగించ బడినాయి. ఇందులో ఆధ్యాత్మికపరమైన అంశాలు చెప్పించినాడు విశ్వనాథ.

"అవ్వ! నివ్వరివెన్నెల యట్లు ముగ్గు బుట్టవలెనయ్యె నీశిరంబును ననంగ
ప్రభువా! నీ ఆత్మవాకిట రంగవల్లినిను చుటకు ఇంతగాగ పండినదటంచు"

"అవ్వ! ఎంతో తపించి నీ ఆయువెల్ల నార్చి నీవిట్టులెండి యేకైతి ననగ
ప్రభువ! స్నేహంబుచేత ఆర్ద్రంబు చేసి ఇంత దివ్వెగా వెలిగించవే యటంచు"

"అవ్వ! నీకిట్లు తీవ్రవ్రతాభిషంగ మునను ప్రాణాలు గూళ్ళు వట్టిన వనంగ
ప్రభువా! నీయింత తీవ్రదయాభిషంగవుననను ప్రాణమ్మగూడుఁ
జేరినదటంచు" - అరణ్య - శబరి-355, 356,357

మొదటి 2పద్యాలలో ఉపమా, రూపకాలంకారాలు ఉన్నాయి. "స్నేహం", "ఆర్ద్రం", అనేమాటల్లో శ్లేష ఉంది. 3 వ పద్యంలో శబరి ప్రాణాలు చివరి పరిణామదశకు చేరినాయని వాటికి విశ్రాంతి అవసరమని చెప్పేందుకు పరిణామాలంకారము చెప్పబడింది. ముగ్గుబుట్టవలెనున్న శబరితల పరమాత్మ ఇంటిముంగిట ముగ్గువేసేందుకు అంటే సేవాభక్తితో పూజించటానికి వీలుగా ఉంది. దైవసాక్షాత్కారం కోసం వేచి ఉంది. అట్లే శబరి శరీరం పరిచర్యలు చేసిచేసి నిస్సారమైన ఏకుగా మారింది. ఆఏకును స్నేహమనే నూనెతో తడిపి తననొక దివ్యదీపికగా వెలిగించమని శబరినివేదన. అంతేకాకుండా తనశరీరం అగ్నికి ఆహుతి కావడానికి తగిన విధంగా నిస్సారమైందని చెప్పడంతో తన ఆత్మశరీరాన్ని విడిచి పరమాత్మలో లీనమైయ్యేందుకు సిద్ధంగా ఉందని శబరి సూచిస్తుంది. శబరి పంచప్రాణాలు గూళ్ళు పట్టినాయి. ఆమెప్రాణం, (జీవాత్మ) పక్షి గూటిని చేరునట్లు, పరమాత్మ నిలయాన్ని చేరబోతుంది. రాముని కాతిథ్యం ఇవ్వడం ద్వారా తను కర్మబంధాలన్నీ తెంచుకొని పరమాత్మలో లీనమయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు శబరి వ్యంగ్యంగా సూచిస్తుంది.

విశ్వనాథ స్వీయకల్పనలలో యుద్ధకాండలోని హంసరాయబారం విశిష్టమైనది. శివుడు హంస రూపంలో సీతారాముల మధ్య దూతగా వ్యవహరిస్తున్నాడని

తెలుసుకున్న రావణుడు శివుని నిందించే సందర్భంలో ఒక చిన్న ఆట వెలదిలో 2 తెలుగు సామెతలను ఒకేసారి చక్కని ఉపమాలంకారాలుగా ప్రయోగించి తెలుగు తీయదనాన్ని అలంకారవైభవాన్ని ప్రదర్శించినాడు విశ్వనాథ.

విశ్వనాథ తను ఉపయోగించే ఉపమానాలను తను పెరిగిన పరిసరాలలో నుండే ఎన్నుకొంటాడు. అవన్నీ ఆయన సొంతమే.

ఇది ఆయనమాటల్లోనే తెలుసుకోవచ్చు. "అసలు నా కవిత్వంలో నూరు(100) వర్ణనలు నేను చేస్తే తొంబదియైదు నాసొంతములు. ఉత్ప్రేక్షలు, ఉపమలు పూర్వ కవులవి సామాన్యంగా ముట్టను".

విశ్వనాథ అసంకలిత సాహిత్యం - 1 వ్యాసములు . పు - 276. 5

అహల్యకథలో గౌతముని చేత శపించబడిన ఇంద్రుడు ఒడలెల్ల కళ్ళు పళ్ళికలుగా చేరి సహస్రాక్షుడైనప్పుడు చెప్పిన ఉపమాలంకారంలో "వలన్ మేన నొప్పిదమై కప్పిన పల్లె వాని వలె నొప్పెన్". అని ప్రయోగించినాడు.

శూర్పణఖ సీతాదేవిని నిందిస్తూ ఆమె సహచర్యం వల్లనే రాముడు తనను తిరస్కరించినాడనే అక్కసును "తాడువోలె వచ్చి దబ్బనము వోలె తేలునట్టి యెంత తెలివి గలవు" అనే సామెతతో వ్యక్తీకరిస్తుంది. అట్లే కిష్కింధకాండలో రామబాణ నిహతుడైన వాలిని వర్ణిస్తూ "నడుమ కంబమ్మునాటిన నల్ల చెఱువు బోలె" పడియున్నాడు అని ఉపమిస్తాడు. వాలినల్లని శరీరము విస్తారమున పరచుకొన్న నల్లచెఱువువలె ఉంది. వాలి గుండెలో గుచ్చుకున్న రాముని బాణము చెఱువు మధ్యలో నాటిన స్తంభము వలె ఉంది. అట్లే చీకట్లను వర్ణిస్తూ "అంతచీకట్లు బలసిన యట్టి బలువు కలువు దీయని వరిచేను కరణి బలిసె" అని చెప్పిన ఉపమానం విశ్వనాథ సూక్ష్మపరిశీలనాదృష్టిని, పంటచేలను గురించి ఆయనకున్న అవగాహనను తెల్పుతుంది. అందుకే మాగురువులు శ్రీ తంగిరాలవారు విశ్వనాథను "మట్టికవి" గా పేర్కొన్నారు.

అంటే అంత సహజంగా గ్రామీణ వాతావరణాన్ని కర్షక సంస్కృతిని తన రచనలలో నిబద్ధించినాడని, ఆసంస్కృతితో ఆయనకు గల అవినాభావ సంబంధం అంత గాఢమైనదని అర్థం. ఈవిధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో అలంకార ప్రయోగంలో తెలుగుదనాన్ని గుబాళింపజేసి తెలుగువారి రసిక హృదయాలను ఆనందింపచేయడంలో కృతకృత్యుడైనాడు.

## 4.4. ఛందస్సు లో తెలుగుదనం

'ఛందోహీనోనశబ్దోస్తి, న ఛందశ్శబ్దవర్జితమ్' అనిఆర్యోక్తి. ఛంద హీనమైన శబ్దంలేదు. అట్లే శబ్దంలేని ఛందస్సు ఉండదు. శబ్దాలను (పదాలను)

ఛందోబద్ధంగా కూర్చడమే కవిత్వము. 'ఛంద్ - ఆహ్లాదనే', 'ఛది - ఆచ్ఛాదనే' అనే రెండు ధాతువులనుండి ఛందస్సు అనే పదం పుడుతుంది. ఒక అర్థంలో ఆహ్లాదాన్ని కల్గిస్తుంది. రెండవ అర్థంలో కప్పుచున్నది. ఛందస్సులో సంగీతం, లయ, రాగఛ్ఛాయ ఉన్నాయి. అందుకే అది ఆనందాన్నిస్తుంది. మన పూర్వులంతా కవిత్వం ఛందస్సులోనే వ్రాయవలెనని లేకుంటే అది కవిత్వం కాదని భావించి నారు. అందుకే ఛందో బద్ధంగాని జానపద రచనలకు కావ్యత్వ స్థాయి నివ్వలేదు. నన్నయ నుండి నేటివరకు తెలుగు కవులు తమతమ కావ్యాలలో విశిష్టమైన, విలక్షణమైన ఛంద శ్శిల్పాన్ని, వైవిధ్యాన్ని చూపినారు. కొన్ని వృత్తములు కొన్ని భావాలకే, కొన్ని అక్షరములు కొన్ని రసాలకే అనే లక్షణాలు చెప్పబడినప్పటికి కవిప్రతిభను బట్టి ఏవృత్తమైనా, ఏఅక్షరములైనా, ఏభావాన్నైనా, ఏరసాన్నైనా కల్గించేందుకు సమర్థ వంతములై ఉంటాయి. తెలుగు కవిత్వం ప్రధానంగా చంపూ పద్ధతిని ఆదరించింది. వివిధ ఛందస్సులను మధ్య మధ్య గద్యాలను కలగాపులగంగా కలిపి వాడడం తెలుగు కవిత్వ విశిష్ట లక్షణం. ఆఛందస్సులలో గణాలవద్దగాని, యతి స్థానం వద్దగాని, పాదాంతంలో గాని విరామం ఉండాలనే నియమం లేకపోవడం వల్ల వేరు వేరు ఛందస్సులు, వేరువేరు నడకల్లో సాగినాయి. భావాను గుణంగా ఎప్పటి కప్పుడు మారుతూ సాగిపోయే గతివిన్యాసం ఒక విశిష్టమైన పద్ధతిలో తెలుగు కవిత్వంలో కన్పిస్తుంది. ఈ పోకడలన్ని హృద్గతం చేసికొని తన స్వీయ ప్రతిభతో అపూర్వమైన ఛందో విన్యాసాన్ని చూపించినాడు విశ్వనాథ. కేవలం లక్షణ గ్రంథాలలోనే కన్పించే అపూర్వ ఛందస్సులకు కావ్యత్వ స్థాయినిచ్చినాడు. 'ఛందస్సు లో తెలుగుదనం' అనే పరిధిలో దేశివృత్తాల ప్రయోగ బాహుళ్యమే కాకుండా ఆయా వృత్తాలలో నిబద్ధించబడిన ముఖ్య కథాంశాలు కూడ చోటు చేసుకుంటాయి.

తిక్కన ఛందోలక్షణాలను గురించి విశ్వనాథ చెప్పిన మాటలన్ని ఆయనకు కూడా వర్తిస్తాయి.

'ఆంధ్ర సారస్వతమునకు సంబంధించినంతవరకు నిస్సంశయము గా. తిక్కన అనంతాహి యొక్క రూపము తిక్కన, యేకవియైనను ఛందస్సు చెప్పినట్లు కొంత కాకపోయిన కొంతయైన వినును. తిక్కన్న మాత్ర మట్లు కాదు. ఆయన చెప్పినట్లు ఛందస్సు వినవలసిందే! విన్నది! విన్నది కనుకనే ఆంధ్రసారస్వతము మధ్యందిన సూర్య మండలము వలె భాసించు చున్నది'.

వ్యాసాలు. పు. 83. విశ్వనాథ అసంకలిత సాహిత్యము 1. 6

విశ్వనాథ విషయంలో కూడ అంతే! ఆయన చెప్పినట్లే ఛందస్సు వినింది. అందుకే కల్పవృక్షంలో ఛందః ప్రయోగంలో విశిష్టతను చూపి తెలుగుదనాన్ని సాధించినాడు. తెలుగు ఛందస్సులను తెలుగు వచనానికి సన్నిహితం చేసి ఈ

20వ శతాబ్ది తెలుగువారి విశిష్టానుభూతిని ప్రకటించేందుకు అనువైన ఒక విలక్షణ కవితామాధ్యమంగా విశ్వనాథ మలచుకున్నాడు. ప్రతి వృత్తం నడకమీద విశ్వనాథ ముద్ర ఉంటుంది. పూర్వకవులలో లేని వైచిత్రి, విలక్షణత ఉంటాయి. నేటి కాలంలోని ఒక మహాకవి సరసంగా కథ చెప్పే వచనం మాదిరి అవి నడుస్తాయి. కవి తనలో నుండి పొంగివచ్చే భావానికనుగుణమైన వృత్తం అతనికి తెలియకుండగనే ఏర్పడుతుంది. భాషకు సహజమైన నుడికారం, పదముల ఔచిత్యం కొన్ని వృత్తాలను నిర్ణయిస్తాయి. ఏదేమైనా, ఉత్తమఛందశ్శిల్ప లక్షణం- ఏ ఛందస్సు నడకా కొట్ట వచ్చినట్లు కనిపించకుండా రస భావ సమర్పణలో తనపాత్రను తాను నిర్వర్తించి ఊరుకోవడమే! పఠితకు ఛందస్సుమీద దృష్టి పోనివ్వ కుండా ఆయారసాలను వానిలో ఉద్దీపింప చేయడమే ఉత్తమ ఛందస్సుగా నిర్ణయించ వచ్చు.

విశ్వనాథ తన కల్పవృక్షంలో సంస్కృత వృత్తాలతో దాదాపుసమాస నిష్పత్తిలో జాత్యు పజాతులను ప్రయోగించినాడు. అయోధ్యాకాండను ఆధారంగా చేసుకొని దీనిని నిర్ణయించవచ్చు. *(ఈ క్రింది పట్టిక విశ్వనాథ శారద 90 వ జయంతి సంచికలో 'కల్పవృక్షంలో ఛందో విన్యాసం' అనే వ్యాసంనుండి యథాతథంగా గ్రహించబడింది. రచయిత బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు).*

## అయోధ్యకాండ

**వృత్తాలు : 1088**

| ఖండం | శార్దూలం | మత్తేభం | ఉత్పలమాల | చంపకమాల |
|---|---|---|---|---|
| అభిషేక | 56 | 67 | 84 | 52 |
| ప్రస్థాన | 67 | 43 | 68 | 48 |
| మునిశాప | 69 | 45 | 87 | 64 |
| పాదూ | 62 | 45 | 84 | 71 |
| అనసూయ | 17 | 15 | 28 | 22 |
| మొత్తం | 271 | 205 | 351 | 257 |

**జాత్యుపజాతులు : 987 :**

| ఖండం | సీసం | గీత | ఆటవెలది | కందం |
|---|---|---|---|---|
| అభిషేక | 18 | 58 | 18 | 59 |
| ప్రస్థాన | 45 | 54 | 29 | 98 |
| మునిశాప | 34 | 45 | 27 | 109 |
| పాదూ | 60 | 63 | 28 | 99 |
| అనసూయ | 17 | 26 | 06 | 46 |
| మొత్తం | 174 | 246 | 109 | 458 |

పై పరిశీలనా ఫలితాలు మిగిలిన కాండలకు కూడ కొంతతేడాతో వర్తిస్తాయి. దీన్ని బట్టి విశ్వనాథ జాత్యుపజాతులకు వృత్తాలతో సమానమైన ప్రాధాన్యాన్నిచ్చి, ఛందస్సులో కూడ తెలుగు దనాన్ని ప్రదర్శించినాడు. తెలుగు ఛందస్సులో ముఖ్యమైనది తెలుగువాక్యానికి దగ్గరగానున్న ఛందస్సు మధ్యాక్కర. కల్పవృక్షం మధ్యాక్కరలకు మాగాణి భూమి. నన్నయ తర్వాత మధ్యాక్కరకు పట్టంగట్టిన తెలుగుకవి విశ్వనాథే. మధ్యాక్కరలలో పది శతకాలు వ్రాసినాడు. తన రామాయణం లో మధ్యాక్కరలను విరివిగా ప్రయోగించి తెలుగుదనాన్ని ఛందోబద్ధంగా ప్రదర్శించినాడు. బాలకాండలో కళ్యాణ ఖండం మధ్యాక్కరతోనే ప్రారంభం అవుతుంది. పరశురాముని గండం గడిచింది. అనే సంతోషంతో దశరథుడు మధ్యాక్కరతోనే ప్రారంభించినాడు.

"ప్రాణంబులందున్న సర్వభారంబుఁ బాసితేలికగాఁ
దూనీగవలెనైన మేనితోఁ బ్రేమతో గాంచి జనకు
సానంద పరిణయ సాధు సామ్ముఖ్య సంభాషణముగఁ
బూని వశిష్యుల గూర్చి భూపతి ముగ్ధుడై పలికె" (బాల. కల్యాణ- 2).

మధ్యాక్కరలను ఒకే రకమైన వర్ణనలకు వాడడంలో అనుస్యూతతను సాధించి నాడు. ఇది కూడ ఛందస్సులో తెలుగుదనంగా చెప్పుకోవచ్చు. తనవెంట అరణ్యానికి వస్తానన్న సీతతో రాముడు అడవుల్లో ఉండే కష్టాలను ప్రమాదాలను వర్ణిస్తూ 7 మధ్యాక్కరలను వరుసగా వాడినాడు. వాటికి శతకాలలో మకుటంవలె ప్రతి పద్యం చివరలో 'వలదోసి!వైదేహి!వలదు' అని వస్తుంది. (ప్రస్థాన 31to37)

ఇటువంటిదే మరొకటి యుద్ధకాండలో వానరవీరుల శక్తి పరాక్రమాలను, మనోలక్షణాలను వర్ణిస్తూ సారణుడు రావణునికి పరిచయం చేసే సందర్భంలో కనిపిస్తుంది. వరుసగా 26 మధ్యాక్కరలు వాడబడినవి. యుద్ధ - సంశయ - 110 to 134 - "వాలి ముక్కునుండి తానూడిపడె" (Ibid - 113) అంటాడు.

"యముడెట్టు యెదురుగా నిలిచినట్లుండునాతని గనిన" (Ibid - 118).
"వాడు కదలిన అచటి కప్పుట నారిపోవుటయె" (Ibid - 125)

వంటి పద్యపాదాలలో తెలుగుదనం ముప్పిరిగొనింది. నికుంభుడు ప్రయోగించిన పరిఘనువర్ణిస్తూ 3 మధ్యాక్కరలున్నాయి. ప్రతి పాదాంతంలో 'పరిఘ' అని రావడం ఇందలి విశేషం. దీనితో ఆపరిఘయొక్క భయంకరాకారం, తీవ్రత కన్నులకు కట్టినట్లుంటుంది. ఆంజనేయుని ఆజ్ఞప్రకారం లంకకు నిప్పుపెట్టినారు వానరులు. దాన్ని వర్ణిస్తూ యుద్ధకాండ ఇంద్రజిత్ఖండములో 3 మధ్యాక్కరలు వ్రాయబడినాయి.

"నిప్పంటు కొని వంశఘటలు నిడివిగా నిట్టుగా జీలి
కప్పులు లేచిపోనిండ్లు కాలిపోగా గూలిపోయి

తుప్పులైమింటికి నెగిరి దూరాన దూకి యాయిండ్లు
నిప్పంటుకొని యార్పరాక నిప్పులే నిప్పులైపోయి" (– ఇంద్రజిత్ – 235).

ఇంద్ర జిత్తుని మాయాయుద్ధములో వానరులు ఎలా నశిస్తున్నారో వర్ణిస్తూ 7 మధ్యాక్కరలు, 3 అల్పాక్కరలు వ్రాయబడినాయి.

"కాలుచేతులు కట్టివైచి కంబానగట్టి ముండ్లొప్పు
కోలలతో గొట్టినట్లు, గునపాలగ్రుమ్మినయట్లు
వ్రాలిన వానరుల్ నేలబడినట్టివానరుల్ గుండె
ప్రీలిన వానరుల్ మెడలు విరిసి త్రెవ్విన వానరులును". (Ibid-136).

అల్పాక్కరలలో ఒక ఉదాహరణ.

"పదియునెన్మిది శాత బాణాల నంగదు గంధమాదను గర్వమడచి
మదమత్తుడౌ నలు మాయించి తొమ్మిది బాణముల తోడ మీడుడించి".

నరాంతకుని చంపనాడన్న కోపంతో త్రిశిర, మహోదర, దేవాంతకులనే రాక్షసవీరులు అంగదుని ఎదుర్కొన్నారు. హనుమంతుడు, నీలుడు సహాయంగా వచ్చి రాక్షసవీరులతో చేసే యుద్ధవర్ణనలలో బిగి చెడకుండా 9 మధ్యాక్కరలు వాడబడినాయి. (యుద్ధ - ఇంద్రజిత్తు-21to29). మధ్యాక్కరలే కాకుండా ఇతర దేశి వృత్తాలను ఎన్నింటినో ఔచితీ వంతంగా తన కల్పవృక్షంలో నిపుణంగా ప్రయోగించి ఛందస్సులో తెలుగుదనాన్ని చూపించినాడు. కైకేయి రామునికి దిష్టితీసి రక్ష పెట్టడాన్ని ద్విపదలో వర్ణిస్తాడు.

"నాతండ్రికిని రంగనాథుడు రక్ష నా తల్లికిని రంగనాథుండు రక్ష
మా బాబునకు ధర్మ మహిమలు రక్ష మా బుజ్జికిని మౌని మహాసులు రక్ష"

విశ్వామిత్రుని ఉగ్ర తపస్సునకు తట్టుకోలేక దేవతలు బ్రహ్మదేవునితో అతడు కోరిన వరాలిమ్మని మొరపెట్టుకోవడం కర్ణాట చతుష్పదలో చెప్పబడినది.

"అతడేయది కోరినది ఈయమేని ధూతములు లోకములు ద్రుంగిపోయెదును
అతడే సురలోక మర్దించెనేని జేతిలో బెట్టినను సేగి లేదెందు
నాశమగుదు మటంచు నట్టాటలేదు కౌశికుడు లోకమును గాల్చివేసెడిని
ఈశ! జగదీశ! పరమేశ! సర్వేశ! కౌశికుండడిగినదిగాని ఇప్పించు" ధనుస్సు- 246.

ఖరుని వధించేముందు రామునితో ఖరుడు చెప్పేమాటలను వరుసగా మహాక్కఅ, మధ్యాక్కఅ, మధురాక్కఅ, అంతరాక్కఅ, అల్పాక్కఅలతో చెప్పించి అక్కఅలలో నున్న భేదాలన్ని ప్రయోగించినాడు.

రావణుడు సీతను వెంటాడి మూర్ధజాకర్షణ చేసి బలవంతముగా తీసికోని పోయేటప్పుడు సీతావిలాపం అంతా క్రమంగా ఒకదేశి ఛందం, ఒక వచనంగా వ్రాయబడింది. (అరణ్యా- జటాయువు-85to108). సీత ఆక్రందన, విలాపము

లలో ఒక క్రమం పాటించి తెలుగుదనాన్ని ప్రతిబింబింపజేశాడు. వరుసగా పద్య, విపుల, చపల, ముఖచపల, జఘన చపల, మంజరీ ద్విపద, త్రిపద, చతుష్పద, వితాళ చతుష్పద, కర్ణాటచతుష్పద, పంచపది, షట్పది, అనేదేశి వృత్తాలు ఉపయోగించ బడినాయి. అంతే కాకుండా సీత దీన స్థితిని తెల్పేందుకు శోకవ్రతం ప్రయోగించబడింది. రావణుని దౌష్ట్యాన్ని చూచిన కేవల భావస్థితులైన త్రయీ దేవతలు స్రష్టి తత్వాన్ని, త్రిగుణములను, సీతారాముల ఏకతాస్థితిని వంటి తాత్త్విక విషయాలను విశ్లేషించడం 15 మధ్యాక్కరలలో వ్రాయబడింది. (అరణ్య-జటాయువు -237 to 253). తెలుగు వాక్య సరళిలో సుబోధకంగా, సరళంగా తాత్త్విక విషయాలను మధ్యాక్కరలలో తెల్పి ఛందస్సు లోనే జరిగింది. శబరి మహాజ్ఞాని, గొప్ప భక్తురాలు. కాని ఆటవిక స్త్రీ. అందుకే ఆమె నోటినుండి సహజమైన తన్మయ భక్తితో వరుసగా ద్విపదలు, త్రిపద, చతుష్పద, వితాళ చతుష్పద, కర్ణాట చతుష్పద, షట్పదలు వెలువడినాయి. ఈ విధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో దేశీయ ఛందస్సుకు ప్రాధాన్యాన్నిచ్చి ఛందస్సులో కూడ నిపుణంగా తెలుగుదనాన్ని చూపించినాడు.

## అథస్సూచికలు :-


1. విశ్వనాథ-కల్పవృక్ష రహస్యములు. పు. 63
2. మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి. విశ్వనాథ శారద 1 పు.289
3. విశ్వనాథ - నేను - నా సాహిత్య రచనలు
4. వడలి మందేశ్వరరావు - మరోమారు కల్పవృక్షం పు. 16.
5. విశ్వనాథ - విశ్వనాథ అసంకలిత సాహిత్యం 1 పు. 276.
6. విశ్వనాథ - విశ్వనాథ అసంకలిత సాహిత్యం 1 పు. 83.


* * * * *

# ఐదవ ప్రకరణం

# భాషాపరంగా తెలుగుదనం

## 5.1. ప్రకరణ పరిచయం :-

భాషకు పరమ ప్రయోజనం శ్రోతకు లేదా పఠితకు భావాన్ని సరళంగా, సూటిగా హృదయానికి తాకేట్లుగా వ్యక్తీకరించగల్గడమే. ఒక్కొక్క భాషలో ఉండే వ్యవహారాన్ని గుర్తించి దాని ప్రకారమే భాషను ప్రయోగిస్తే అది అందరికీ ఆకర్షణీయంగా ఉంటుంది. అంటే భాషలో వ్యావహారికత చాలా ప్రధానమైన విషయం అని తెలుస్తుంది. అసలు వ్యవహార భాషనే మాతృభాషగా వ్యవహరించ వచ్చు! గ్రాంథిక భాష వ్యవహారానికి దగ్గరగా ఉండదు. కృతకంగా ఉంటుంది. వ్యవహార భాషలో కావ్యరచన ద్వారా ఆ భాష మాతృ భాషగా కలవారికి ఆకావ్యం

చాలా సన్నిహితమైపోతుంది. కాని ఈ వ్యవహార భాషా ప్రయోగ కుశలురైన కవులు మనకు చాలా విరాళంగా ఉన్నారు. వారిలో 'కవి సమ్రాట్టు' అగ్రగణ్యుడు. ఆయన 'నాది వ్యవహార భాష' అని చెప్పుకున్నాడు. 'రసము పుట్టింపగను వ్యవహారము నెరుంగ జననం, లోకవృత్తి వీడి రసమ్ము లేదు' (కల్ప వృక్షం –అవతార – 37) అని సూత్రీకరించినాడు. కావ్యలక్ష్యం రససిద్ధి. రసం పఠితకు అనుభూతం కావాలంటే పఠితకు చాలా సన్నిహితమైన భాషచాలా అవసరం. అదే వ్యవహార భాష. అందుకే విశ్వనాథ తనది వ్యవహార భాషగా చెప్పు కున్నాడు. ఒక భావాన్ని, ఒక ఉద్రేకాన్ని, ఒక ఆవేశాన్ని, ఒక దుఃఖాన్ని వ్యక్తీక రించడంలో ఒక్కో భాషా సంప్రదాయం ఒక్కోవిధంగా ఉంటుంది. దాన్ని అదే విధంగా ప్రయోగిస్తేనే ఆభాషలో రసంపుడ్తుంది. జన వ్యవహారంలో ప్రచురం గా ఉపయోగ పడే సామెతలు, నుడి కారాలు, పలుకుబళ్ళు, వంటి భాషాంగాలన్నీ కూడా ఇదే పరమ ప్రయోజనంగా, అంటే రససిద్ధికోసమే ప్రయోగించ బడతాయి. వీటి సాయంతో వాక్య విన్యాసం వ్యవహారానికి దగ్గరగా నిర్మించడమే వ్యావహారిక భాష. దీని ద్వారానే రససిద్ధి సాధ్యం. ఏకావ్యమైన ప్రసిద్ధి పొందాలన్నా, జన సామాన్యం లోనికి చొచ్చు కొని పోయి అనుబంధం పెంచుకోవాలన్నా, ఆకావ్యంలో ఈ వ్యవహార భాషా ప్రయోగం నిపుణంగా చేయబడినప్పుడే సాధ్యమౌతుంది. ఈ లక్షణాలన్ని తెలుగు భాషలోని గొప్పకావ్యాలను కల్గియున్నా యని, తన రామాయణం కూడా అట్టి కావ్యమే అని విశ్వనాథ అభిప్రాయం.

"తొడవుల్ వృత్తులునున్ గుణంబులును రీతుల్ వ్యంగ్యముల్ దీప్తియే
ర్పడగాగావ్యత, సంస్కృతం బొలసి యాంధ్రంబయ్యె నీ తెల్గుమేల్
నుడికారమ్ములు, దేశ్యముల్, పలుకు బళ్ళున్ జాతి మాట్లాడుకై
వడిసత్కావ్యములొప్పునాంధ్రమున,నారామాయణంబట్టిదే" – అవతారిక 38

'జాతి మాట్లాడుకైవడి' రచన చేయడమే వ్యవహార భాషను ప్రయోగించడం. వ్యవహారమంటే ఏమిటో విశ్వనాథనే వివరించినాడు.

"వ్యవహారమనినంతనే మాటాడుకొనుటమాత్రమే కాదు. అర్థబోధకముగా విషయములను తెలియజేయు సర్వప్రయత్నము వ్యవహారమే!"

– సారస్వత మహాసభ – అధ్యక్షోపన్యాసం. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక –సం – 45.1

అందుకే తిరుపతి వెంకట కవులు 'దేశముబట్టి, కాలమును గాంచి, ప్రభుత్వము నెంచి దేశభాషా లలితాంగి మారుచుండుటది సత్కవి సమ్మతమౌట' అని చెప్పినారు. ఈ విధంగా నన్నయ నుండి నేటి వరకు తెలుగు కావ్యభాష ఎంతో మార్పు చెందుతూ వస్తూ ఉంది. క్రమానుగతంగా వస్తున్న ఈ మార్పును, దాని శక్తిని గ్రహించిన విశ్వనాథ తన రచనలన్నింటిలో, ముఖ్యంగా రామాయణ కల్ప వృక్షంలో వ్యవహార భాషను విరి విగా ప్రయోగించినారు. ఈ వ్యవహార భాషను

తయారు చేసుకోవడంలో ఆయన ప్రతిభా పాండిత్యాలు, లోకజ్ఞత, శబ్దశక్తిని తెల్సుకోవడం, శబ్దార్థాలపై సూక్ష్మాతి సూక్ష్మమైన పరిశీలనాశక్తి వంటి అంశాలన్నీ తోడ్పడినాయి. జనవ్యవహారంలోనున్న నానుళ్ళను, పలుకుబళ్ళను, లోకోక్తులను, మాటల్లోని ఒడుపును, గడుసుదనాన్ని, కాకువును సునిశిత ప్రజ్ఞతో గ్రహించి అనితరసాధ్యమైన ప్రతిభతో కావ్యంలో ప్రయోగించినాడు. భాషనంతా తెచ్చు కొని, దానిని వడియకట్టి, అనుభవానికి, అనుభూతికి వ్యంజకంగా తయారు చేసినాడు. తెలుగు భాషలోని పోకడలన్నింటితో తన రామాయణాన్ని గుచ్చియెత్తి నాడు. అందుకే కల్పవృక్షం 'తెలుగురామాయణ'మైంది. తెలుగు జాతికంతా, మాండలిక భేదం లేకుండా అందరికీ సన్నిహితంగా ఉండడం వ్యవహార భాషకు ముఖ్య లక్షణం. తెలుగు భాషలోని ప్రసిద్ధమైన పలుకుబళ్ళు, నానుళ్ళు, లోకోక్తులు, వంటి వాటిని సమర్థవంతంగా, ప్రయోగించినప్పుడే ఆ భాషలోని చేవ, శక్తి, ప్రదర్శించబడతాయి. విశ్వనాథ జీవలక్షణం, విశ్వాసాలు, భాషా స్వామిత్వం, వేత్తృత్వాలు వంటి అంశాలుగూడా ఆయన భాష పటిస్తుంది. ప్రతి చోట విశ్వనాథ ప్రయోగముద్ర కనిపిస్తుంది. తన సాహిత్యాన్ని, రచనలను, భాషను గురించి చాలాచోట్ల విశ్వనాథ చెప్పుకున్నాడు. తన భాషను గురించి ఆయనే చెప్పుకున్న మాటలను ఉటంకించడం అవసరం.

"భాషయా, ఎక్కడ ఏభాష ఉచితమో, ఆభాషయే వ్రాయబడెను. నాపద్య ప్రపంచక మెటువంటిదో నేను నిర్మించిన గద్య ప్రపంచకమునట్టిదే. ఎంగిలికూడు లేదు.నాజాతి. నాతెలుగువాళ్ళు. తెలుగుభాషనాది" – విశ్వనాథ అసంకలిత సాహిత్యం2

తెలుగు భాషా ప్రయోగ కుశలతలో విశ్వనాథను తిక్కనతో పోల్చడం సమంజసం. తిక్కన ఎట్లైతే తన కాలంనాటి వరకు వృద్ధిపొందిన తెలుగుభాషా విస్తృతిని, వైశిష్ట్యాన్ని తన భారత రచనలో ప్రయోగించినాడో, విశ్వనాథ కూడా తన వరకూ పెంపొందుతూ వచ్చిన తెలుగు భాషనంతటినీ తన రచనలనిండా ప్రయోగించి, తెలుగు భాషకు చిరస్థాయిని కల్పించినాడు. ఏఏ పదాలు ఎంత శక్తివంతంగా భావవ్యక్తీకరణను చేస్తామో విశ్వనాథ గ్రహించినాడు. ముఖ్యంగా పల్లెలలోని ప్రయోగాలను, వారి శబ్దప్రపంచాన్ని విశిష్టమైన రీతిలో మలచు కొన్నాడు. వైదిక శిష్టవ్యవహారం మొదలుకొని చేపలు పట్టేవారి వ్యవహారం వరకున్న భాషా వైవిధ్యాన్ని నిపుణంగా ప్రయోగించినాడు. మారుమూలల మరుగున పడి ఉన్న పదాలను కూడా మెలుగులు దిద్ది, వేషము వేసినాడు. అవసరమైన చోట అదను బట్టి అనువుగా సృష్టించుకున్నాడు. తెలుగు మాండలికాలను గూడా విరివిగా వాడి. జాతి ప్రజలకంతా తన కావ్యాన్ని సన్నిహితం చేసినాడు. తన 'కావ్యానందం' లో మహాకవి లక్షణాలను పేర్కొంటూ భాషను గురించి చిరంత నాభ్యాసం ద్వారా తెలుసుకొని, భాషా సామర్థ్యాన్ని తెల్సుకుని, దానికి జీవ సంస్కారం జతైనప్పుడే మహాకవి కాగలడని పేర్కొన్నాడు.

"ఏ సామెత, ఏ పలుకుబడి, ఏ నుడికారము ఎప్పుడుచితమో తెలిసిన వాడు; ఏ ఛందస్సు దేనికో తెల్సిన వాడు, అక్షరశక్తియు శబ్ద శక్తియు వాక్యార్థ సామంజస్యమును పద్యరచనాశిల్పమును చిరంతనాభ్యాసము చేత తెలిసికొనవలయును. ఇన్ని తెలిసిన తర్వాత పూర్వ జన్మసంస్కార విశేషం చేత పరమేశ్వ కరుణా కటాక్షము కల్గి అది ప్రతిభగా పరిణమించెడి ఉపాధి కలవాడు కావలెను. వాడు మహాకవి".

–విశ్వనాథ – కావ్యానందం – పు – 161. 3

ఈ విధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో వ్యావహారికభాషలోనున్న పలుకుబడులకు రసానుకూల వాక్య విన్యాసాలకు విరివిగా చోటు కల్పించాడు. అందుకే ఆయన భాష పఠితలకు రసానుభూతిని కల్గిస్తుంది. తెలుగుభాషాశక్తిని సర్వతోముఖంగా ప్రదర్శించినాడు. ఈ అంశాలన్నీ ఈ ప్రకరణంలో చర్చించ బడుతాయి. కల్పవృక్షంలోని భాషను గురించి విమర్శకుల అభిప్రాయాలను గురించి తెల్సుకున్నట్లయితే విశ్వనాథ వైశిష్ట్యం ఇంకా స్పష్టమవుతుంది.

"నన్నయనుండి నేటిదాకా తెలుగు భాష పోయిన పోకడలను జీర్ణించుకొని, తన జీవితకాలంలో కానవచ్చిన భాషాశక్తిని పుంజుకొని, కల్పవృక్షంలో తన భాషా శక్తినంతా విశ్వరూపంగా ప్రదర్శించినాడు విశ్వనాథ. ఇది చిన్నపనిగా భావిస్తే ఆయనకృషిని చిన్నచూపుతో చూచినట్లే అవుతుంది. నన్నయ తిక్కనల తర్వాత ఆంధ్రభాషాశక్తిని గుర్తించి మహా కావ్యరచనలో పొందుపరచిన ప్రతిభామూర్తి, భాషాతపస్వి-విశ్వనాథ". జి.వి. సుబ్రహ్మణ్యం. విశ్వనాథ శారద పే. – 280. 4

కల్పవృక్షం భాషలోని తెలుగుదనాన్ని భాషలో ప్రముఖస్థానం పొందిన, సామెతలు, నుడికారాలు, పలుకుబళ్ళు, దేశ్యాలు, వంటి విభాగాలుగా, – భాషలో ప్రముఖమైన వాక్యవిన్యాసంలోని తెలుగు దనం కూడా– ప్రత్యేక ప్రకరణంగా అనుశీలించ బడతాయి. తెలుగువారి మాటల్లోని గడుసు దనాన్ని, ఒడుపును, కాకువును విశ్వనాథ తన కల్పవృక్షంలో ఏ విధంగా ప్రయోగించినాడో, ఆకారణంగా ఆకావ్యం తెలుగుదనాన్ని ఎంతగా సంతరించు కుందో తెలుసు కోవచ్చు. విశ్వనాథలోనే చూడగల్గిన ప్రత్యేకలక్షణమైన వ్యావహారిక క్రమంలోని వాక్యాన్ని యథాతథంగా ఛందోబద్ధం కావడాన్ని కూడా పరిశీలించబడుతుంది. ఇన్ని దృక్కోణాలతో కల్పవృక్షంలోని భాషాపరమైన తెలుగుదనాన్ని విశ్లేషించ వచ్చు.

## 5.2. సామెతలు (Proverbs)

నిత్య పరిణామ శీలమైనది జీవద్భాష. క్రొత్త నీరువచ్చి, పాతనీరు కొట్టుకొని పోయేటట్లుగా భాషలో ఎన్నో పలుకుబళ్ళు, పదబంధాలు వచ్చి చేరుతుంటాయి. కాని భాషలో మారకుండా సజీవంగా ఆ భాషకు ఆత్మభూతంగా నిల్చి ఉండేవి

సామెతలు. అందుకే సామెతలు ఎంతప్రాచీనమో అంత అర్వాచీనము కూడా. వీటి పుట్టుకను గురించి నిర్ధారణ చేయగలిగే సిద్ధాంతమేమీ లేదు. భాష పుట్టినప్పుడే సామెతలు కూడ పుట్టి ఉంటాయి. భాష ఎంత కాలము ఉంటుందో అంత కాలమూ సామెతలు ఉంటాయి.

సామ్యమనే అర్థములో సామెత వ్యవహరించబడుతుంది. "సామ్య" అనే శబ్దానికి ఏర్పడిన అసాధురూపమే సామ్యత (ఐక్యత వలె). ఇందులో ఏదో అనిర్వచనీమైన గుణం ఉంటుంది. సామెతను పూర్వలాక్షణికులు క్రింది విధంగా నిర్వచించినారు.

"లోకేవిదితాః (ఋషుడితిప్రసిద్ధాః) లౌకికాః" - పతంజలి.

"యేలోకయాత్రా హేత్వః భాషే శబ్దాఃతైరేవ లౌకికత్వం ప్రసిద్ధం" - కారికాకారుడు తెలుగుసామెతలు - పీఠిక - 1986 - హైదరాబాదు 5

పై నిర్వచనాలను ఆధారంగా చేసుకొని ఆనోట, ఆనోట పడి నలిగి ఎక్కువ వాడుకలో ఉన్న జనోక్తినే సామెతగా చెప్పుకోవచ్చు. లోకోక్తి, నానుడి అనే పదాలను కూడ సామెత అనే అర్థములోనే వాడుతున్నాము. లోకోక్తి - సంస్కృత పదం. నానుడి - తెలుగు పదం. నాడు-నుడి-నానుడిగా మారింది.

**సామెత-లక్షణం :** సామెతలో సమత ఉంటుంది. వాక్య నిర్మాణం రెండు దళాలుగా(భాగాలుగా) ఏర్పడి ప్రాసకాని, యతికాని ఉంటుంది. లేదా కొన్ని చోట్ల రెండు కలిసి ఉండవచ్చు. తెలుగు సామెతకు ప్రాణం పదలాలిత్యం, అనుప్రాస.

సామెతనే సాటువ - సాటవ - చాటువ అని కూడ పిలుస్తారు. 'ఏదో సాటవ చెప్పినట్లు' అని సాధారణంగా అంటూ ఉంటాం. అట్లే సామెతనే శాస్త్రం అని కూడ వ్యవహరిస్తారు. "ఏదో శాస్త్రం చెప్పినట్లుంది". అని కూడ లోక వ్యవహారంలో వ్యాప్తిలో ఉంటుంది. సాటి వంటిదే సాటువ. సాటిజేసి అంటే పోల్చి చెప్పడమే సామెతకు ప్రధానగుణం. అదే దానిప్రాణం. సాటువ అనేది అచ్చమైన తెలుగు మాట.

**సామెతల వైశిష్ట్యం :** సామెతలు ఆజాతియొక్క అనుభూతి పారమ్యాన్ని ప్రతిబింబిస్తూ మహాశాస్త్ర సూత్రాలవలె నిగూఢంగా ఉండి వ్యాఖ్యానాన్ని కోరుతుంటాయి. భాష యొక్క సర్వతోముఖాభివృద్ధిని సామెతలలో మనం చూడవచ్చు. ఆసామెతల గొప్పదనాన్ని కూడా మన వాళ్ళు ఒక సామెతలోనే చెప్పినారు. **"సావెంత లేని మాట - ఆమెత లేని ఇల్లు".**

ఆమెత అంటే విందు అని అర్థం. మాట్లాడే వానికి సంతోషం, విన్నవానికి తృప్తి కల్గించే లక్షణం భాషలో సామెతకే ఉంది. ఏ ఇతర విజ్ఞాన శాఖలకు లేని

శక్తి సామెతలకు ఉంది. అది భాషయొక్క, ఆజాతి యొక్క జీవ లక్షణాన్ని ప్రతి బింబించడమే. జాతి ఐక్యతకు కూడ సామెతలు దోహదం చేస్తాయి. ఎందుకంటే వీటి ప్రయోగంలో మాండలిక, ప్రాదేశిక భేదాలు ఉండవు.

## సామెతలు - వర్గీకరణ

సామెతలను వర్గీకరించడం చాలా కష్టం. ఏపద్ధతీ సమగ్రం కాదు. సామెత లను విభజించడంలో ముఖ్యంగా రెండు పద్ధతులు ఉన్నాయి. 1) అకారాదిగా విభజించడం. 2) వస్తువును ఆధారంగా చేసుకొని వర్గీకరించడం. రెండవ పద్ధతే ఉత్తమమైనది.

ఆర్. ఎస్. బాగ్స్, వారన్ రాబర్ట్స్ వంటి శాస్త్రవేత్తలు ఎన్నో రకాలుగా సామెతలను వర్గీకరించినారు. బాగ్స్ ఆరు విభాగాలను చెప్పినాడు.

1. ఉపయోగాన్ని గురించి చెప్పే సామెతలు.
2. సూటిగా సాధారణీకరణం చేసి చెప్పే సామెతలు.
3. జనులను గూర్చి, స్థలాలను గూర్చి చెప్పే సామెతలు.
4. ఉదాహృత వాక్యం తమాషాగా అంతమయ్యే సామెతలు.
5. సామెతలను అనుకరించే పదబంధాలు.
6. సామెతలాంటి పోలికలు–

–ఆంధ్రుల జానపద విజ్ఞానము. పుట. - 178. 6

మరొక వర్గీకరణము కూడ ఈ సందర్భములో పేర్కొనవచ్చు.

1. ఏదో సత్యాన్ని గాని, నీతిని గాని చెప్పే సామెతలు.
2. సంప్రదాయాలను, ఆచారాలను చెప్పే సామెతలు.
3. వైద్యానికి సంబంధించిన సామెతలు.
4. వాతావరణానికి సంబంధించిన సామెతలు.
5. జనసామాన్యానికి సంబంధించిన సామెతలు.

ఈ నేపథ్యంలో విశ్వనాథ తన రామాయణ కల్పవృక్షంలో ప్రయోగించిన కొన్ని సామెతలను వర్గీకరించి వివరించు కుందాం!

### వైద్యానికి సంబంధించినవి:

**1. "ఒక చోటంగురువు మందిం కొకచో నన్నట్లు" -బాల-ఇష్టి-154.**

ఈ సామెత బాలకాండలో రోమపాదుడు తన రాజ్యంలో ప్రజలు భయంకరమైన కరవుతో బాధపడు చున్నారని వారి కష్టాలకు కారణం తనేనని మంత్రులతో పలికే సందర్భంలోనిది. ఒకచోట కరువు ఉంటే ఇంకొకచోట మందు వేస్తే ఏమి లాభం ఉండదు. కరువుకు కారణం, రాజుయొక్క అధర్మ వర్తనం. అంటే రాజు చేసిన పాపం కారణంగా ఏర్పడిన కరువు కష్టాలను ప్రజలను

భవిస్తున్నారు. అది కురుపాకచోట ఉంటే, పరాకచోట మందు వేసినట్లుంది అనే సామెతతో సమర్థిస్తున్నారు.

**2. "వెదుకఁబోయిన తీగెఁ దగిలెను కాలికి" -బాల-ఇష్టి-125.**

అశ్వమేధ యాగం చేయడం నిశ్చయింప బడిన తర్వాత ఆకార్యభారాన్ని అప్పగిస్తూ మంత్రులతో దశరథుడు పల్కినమాటలలో ఈసామెత ప్రయోగించబడింది. దీనిలో విశేషం గమనిస్తే సామెతను ఇంకా వివరించుకోవచ్చు!

"వెదుకబోయిన తీవదీవిలెను గాలి కందు రపుడేమి సేయుడు రల్ల తీవఁ
ద్రెంచి తెచ్చి యౌషధమువండిచుకొనుటె మిగిలినది".

అని పూర్తి వాక్యము. మందుకోసం కావాల్సిన తీగెను వెతుకుతూ ఉంటే అదే కాలికి తగిలింది. అనేవరకు సామెత. ఆవిధంగా తగిలితే దానిని త్రెంచుకొని వచ్చి మందుగా తయారు చేసుకొని సేవిస్తాము. ఇక్కడ యజ్ఞం చేయడం వల్ల దశరథునికి సంతానప్రాప్తి నిశ్చయమైంది. కాని యాగాన్ని విధివిహితంగా, సాకల్యంగా పూర్తిచేయడం, వండించుకోవడం. దాన్ని నిర్వహించే మంత్రులు వైద్యుల వంటి వారు. ఈమంత్రులనే వైద్యులు యజ్ఞమనే దీగెను నిర్వర్తించడమనే ఔషధంగా చేసి రాజుతో సేవింపజేస్తారు. దాని ఫలితంగా రాజుకు సంతానం కలుగడమనే ఫలితం కల్గుతుంది. అని వివరిస్తూ పై సామెత ప్రయోగించబడింది.

**3. ఇన్ని కంతులుఁ గోసితి నెఱుగనింత**
**బాధ నాకంతి కోసినప్పటి విధాన నన్నుయట్టుల.**

(అయోధ్య - మునిశాప - 407).

పై సామెత రాముని వనగమనం తర్వాత దశరథుని మరణం తెలిసి అయోధ్యకు వచ్చిన భరతుడు కైకతో పలికే సందర్భంలోనిది. రామున్ని అడవికి పంపడం దుష్ట కార్యమని కైకను నిందిస్తూ భరతుడు తనే రాముని స్థానములో ఉండి అడవికి పంపబడి ఉంటే ఎట్లుండేదో ఒక్కసారి ఆలోచించుకొమ్మని పల్కినాడు. దానికి సమాధానంగా కైక ఎంతో గడుసుగా రాముడు, భరతుడు సమానం కాదని, భరతుడు రామునంతటి పరాక్రమశాలి కాదని అంటుంది. అంతే కాకుండా రాముడు పోవడం, భరతుడు పోవడం ఒకటే కాదని వివరిస్తుంది. ఈ సందర్భము లో భరతుడు కైకేయిని నిందిస్తూ పల్కే సందర్భములో పై సామెత ఉపయోగించ బడింది. ఇది వైద్యశాస్త్రానికి సంబంధించినది. కంతులు కోయడం అంటే నేటి సర్జరీ వంటిది. పూర్వకాలం ఈ విధానంలో మత్తు మందు నిచ్చే పద్ధతి లేదు. వైద్యుడు కంతిని కోసేటప్పుడు రోగి మిక్కిలి బాధననుభవించేవాడు. ఆకాలంలో ప్రచారంలో ఉండే సామెత ఇది. ఒక వైద్యుడు తాను ఎన్ని కంతులు కోసిన బాధకల్గలేదని తనకంతి కోసేటప్పుడు మిక్కిలి బాధ కల్గిందని చెప్పుకోవడం ఈ సామెత సందర్భము. భరతుడు కైకేయితో రాముని అడవికి పంపడాన్ని ఈ

సామెతతో పోల్చుతున్నాడు. ఇక్కడ కైకేయి వైద్యుని వంటిది. రాముణ్ణి అడవికి పంపడం ఇతరులకంతిని కోయడం వంటిది. భరతుణ్ణి అడవికి పంపడం తన కంతి కోసుకోవడంవంటిదని భరతుని అభిప్రాయం.

## వాతావరణానికి సంబంధించినవి:

### 4 "ప్రళయమట్లువచ్చుc, బైదేలిపోవును" బాల-ధనుస్సు - 397.

రాముడు శివధనుర్భంగం చేసినతర్వాత జనక దశరథులు వివాహ సన్నాహాలలో ఉండే సందర్భంలో పరశురాముడు ప్రవేశిస్తాడు. ఆ సందర్భములో దశరథుడు భయపడి వశిష్ఠ విశ్వామిత్రులతో తన భయాన్ని వెల్లడిచేస్తాడు. ఆసందర్భంలో ఆబ్రహ్మర్షులు భయంలేదని చెప్తూ ఉపయోగించిన సామెత అది. భయంకరమైన తుఫానువలె ప్రారంభమై ఏమి కాకుండనే తేలిపోయే సందర్భాలు మనకు నిత్య జీవితములో ఉండేవే. ఇది వాతావరణంలో కల్గే తక్షణమైన మార్పును తెల్పుతుంది. అదేవిధంగా పరశురాముని రాక భయంకరంగా మొదలైనప్పటికీ చాలాసులభంగా ఏమీ విపరీతాలు కల్గకుండా ముగుస్తుందని ఋషుల అభిప్రాయం. దీన్ని నిపుణంగా ఈ సామెత ప్రయోగించి తెల్పినాడు విశ్వనాథ.

### 5 "మఘుజనియించి పుబ్బబడి మాడును" - మునిశాప -497

మంధరను చూచిన శత్రుఘ్నుడు కోపంతో తన సేవకులను ఆమెపైకి పురికొల్పి పట్టి బంధించమని ఆజ్ఞాపిస్తాడు. ఈ మంధర రఘువంశానికి పట్టిన పీడవంటిది. కైకేయి దుష్టపుటాలోచన అనే దీపానికి నెయ్యి వంటిది. దీని ఆలోచనలన్ని అప్పటికప్పుడు పుట్టి నశిస్తుంటాయి. అనే సందర్భంలో పై సామెత ప్రయోగించబడింది.

మఘ పుబ్బ వంటి వన్ని నక్షత్రాల పేర్లు. అవి అశ్వని మొదలు కొని రేవతి వరకు 27. వీటిలో సూర్యుడు సంచరించే కాలాన్ని "కార్తె"గా వ్యవహరిస్తారు. 27 నక్షత్రాలలో సంచరించేందుకు పట్టేకాలం ఒక సంవత్సరము. ఒక్కో నక్షత్రం లో సూర్యుడు 12 లేదా 13 లేదా 14 లేదా 15 రోజులుంటాడు. ఈ కాలవ్యవధినే "కార్తె" అంటాం. మఘలో పుట్టి పుబ్బలో చావడం అనే సామెత ఏదైనా అతి తక్కువ కాల వ్యవధిలో మొదలై ముగిసింది అనే అర్థములో ఉపయోగిస్తాం. ఎందు కంటే మఘ, పుబ్బ - ప్రక్క ప్రక్కనే ఉండే నక్షత్రాలు. ఆరెంటికాలవ్యవధి 20 రోజులలోపే. మంధర ఆలోచనలు క్షణికాలని వివరించేందుకు పై సామెతను ప్రయోగించినాడు.

### 6 "వాన కురియంగవలయు వసుధపండవలయు" - గజపుష్టి - 265

రావు శరాఘాతంతో నేల బడిన వాలిని చూచి దుఃఖిస్తూ తార, హనుమంతునితో తన ఆవేదనను వివరించే సందర్భంలో పై సామెత ఉపయోగించ

బడినది. వాలి మరణం తనకు అశనిపాతం వంటిదని ఆయనతో పాటే తానుకూడ మరణిస్తానని తార ఏడుస్తుంది. హనుమంతుడు వారిస్తూ పిల్లవాడైన అంగదు డున్నాడని వాని బరువు బాధ్యతలను స్వీకరించి రాజ్య భారాన్ని వహించాలని ఊరడిస్తాడు. ఈ సందర్భంలో తార, హనుమంతునితో వాలిచనిపోతే కలిగే దుఃఖాన్ని వందమంది అంగదులు కూడాపోగొట్టలేరు. అంతేకాకవేయి నీతి వాక్యములు ఒక్క సత్యవాక్యమునకు సరికావు అని పలుకుతూ పై సామెత ద్వారా దేనికి తగినది దానికి ఉంటుంది మరియొకటి పనికిరాదు అనే అర్థాన్ని తెల్పింది. వానకురుస్తే పొలం పండుతుంది. దీనికి ప్రత్యామ్నాయం లేదు. పంటపండని పొలము, పొలముపై కురియని వాన నిష్ఫలములు కదా! అట్లే వాలిలేని తను, తనులేనివాలి నిష్ప్రయోజనం అనే తార భావాన్ని పై సామెత ద్వారా నిపుణంగా వివరించినాడు.

## పశుపక్ష్యాదులకు సంబంధించినవి :-

**7 "చిన్నపామునైన బెద్దకర్రను గొట్టవలయునండ్రు" - పంచవటి - 284**

దుర్ముఖాది రాక్షసులను 14 మందిని రాముడు చంపినాడని త్రిశిరుడు దూషణునితో చెప్పినాడు. దీనితో రాముని పరాక్రమాన్ని లెక్కకట్టి ధూషణుడు పెద్దసైన్యంతో రామునిపైకి దండెత్తిపోవాలని నిశ్చయిస్తూ చెప్పిన సామెత ఇది. నీతికోవిదులు చిన్నపామునైన పెద్దకఱ్ఱతో కొట్టవలెనని చెప్తారు. శత్రువు అల్పుడైనా పెద్దసైన్యంతో ఎదుర్కోవడం రాజనీతి. దానినే దూషణుడు పాటిస్తున్నాడు. కాని నిజానికి రాముడు అల్పుడు కాదు. మారీచ, సుబాహులను తాటకను వధించిన వాడు. అది తెలిసినప్పటికీ దూషణుడు రాముణ్ణి అల్పుడుగానే భావిస్తున్నాడు.

**8 "పాము చుట్టమ్మ పడగయుబగయటన్న" సామెతగనుండె.**

అయోధ్య - మునిశాప - 505.

**పడగ-పగ, పాము-చుట్టము** అయోధ్య - అభిషేక - 367.

రామునిపట్టాభిషేక భంగవార్తను, వనగమన వృత్తాంతాన్ని తెలుసుకొన్న కౌసల్య రామునితో తన ఆక్రోశాన్ని, ఆవేదనను తెల్పుతూ రోదించే సందర్భం లోనిది. రాముడు తనను విడిచి వెళ్ళినట్లైతే తనబ్రతుకు చాలా హీనమవుతుందని తనను అందరూ చులకన చేస్తారని చెప్తూ రాముడు ద్వేషించిన కైక తనను ఆదరిస్తుందా! అని చెప్తూ పై సామెతను ఉపయోగిస్తుంది. పడగను ద్వేషించి, పామును ప్రేమించడం వలె ఉన్నది అని కౌసల్య అభిప్రాయపడుతుంది. అట్లే ముని శాప ఖండంలో శత్రుఘ్నుడు మంథరను చంపుతానని పల్కేసందర్భంలో ఆమె చెలికత్తె లంతా భయపడి, ఈనాడు మంథరను, రేపు తమను చంపుతాడు భరతుడని భయపడుతూ పల్కే సందర్భంలో పై సామెత ప్రయోగించబడింది.

9. "పశువు పోయినంతఁ బలుపుతై ఏడ్చినపగిది" ప్రస్థాన 218

శ్రీరాముడు అడవికి పోయే సందర్భంలో అతనివెంట సర్వభోగములు, రాజలాంఛనములు అన్ని పోవలెనని దశరథుడు చెప్తాడు. దానికి కైక అంగీకరించక అసమంజసుని వలె రాముడు ఏమీ లేకుండ అడవికి పోవలెనని పల్కింది. ఆ సందర్భంలో శ్రీరాముడు తనకేమీ అక్కరలేదని రాజ్యాన్నే త్యజించి పోయే తనకు భోగాలు కావాలనడం పశువు పోయినప్పుడు దానితో పాటు పలుపు పోయిందని ఏడ్చినట్లు ఉందని వివరిస్తాడు.

**10" దున్నపోతీనినదనంగ దూడఁగట్టిపే యన్నట్లులున్నది".**
నియమపాలన-300

సుఖభోగాలతో తేలియాడుతూ రామకార్యాన్ని విస్మరించిన సుగ్రీవుణ్ణి హెచ్చరించడానికి లక్ష్మణుడు కోపంతో వచ్చినాడు. అది తెలిసికొని అంగదుడు సుగ్రీవునితో తెల్పగా సుగ్రీవుడు భయపడి హనుమంతునితో పల్కుతూ లక్ష్మణునికి అంత కోపం రావడానికి తను చేసిన దోషమేమో తెలియదని తనకు దురూహాలేదని అంటాడు. లక్ష్మణునికి కోపం వచ్చిందని తనను శంకించినాడని అనడం అందరూ నమ్మడం ఎంతో అవివేకంగా ఉన్నదని తెల్పుతూ పై సామెతతో సమర్థిస్తున్నాడు.

**11." పిచ్చుక కంతె కొండచెమగుదున్ బ్రహ్మాస్త్రమా నాపయిన్".**
(అయోధ్య - అనసూయ - 99).

"పిచ్చుకపై బ్రహ్మాస్త్రమా!" అనే సామెతను కొంతమార్చి ఎంతో శక్తివంతంగా ప్రయోగించినాడు విశ్వనాథ. కాకాసురుడు రాముని అస్త్ర ప్రభావానికి తట్టుకోలేక ముల్లోకాలు తిరిగి బ్రహ్మరుద్రాదుల శరణుజొచ్చి విధిలేక చివరకు రామునివద్దకే వచ్చి రక్షించుమని ప్రార్థిస్తాడు. తాను పిచ్చుకన్న అల్పమైన దాన్నని తనపై రాముడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించడం న్యాయమా! అని ప్రార్థిస్తూ పల్కే సందర్భంలోనిది.

**12." ఏనుగు తాఁజచ్చియదే వెలన్నగతి".** (యుద్ధ - ఉపసంహారణ - 62).

రావణుడు మరణించిన తర్వాత కూడా వాని అపరకర్మలు మహా వైభవముగా శాస్త్ర యుక్తంగా చేసినాడు విభీషణుడు అందరూ ఎంతో కీర్తించినారు. ఈ సన్నివేశాన్ని వర్ణిస్తూ రావణుడు మరణించిన తర్వాత కూడా వాని కీర్తి వైభవాలకు లోటులేదనే భావాన్ని పై సామెతద్వారావ్యక్తీకరిస్తున్నాడు కవి.

## జనసామాన్యంలో ప్రసిద్ధమైనవి:

**13." నల్లనివన్నియు నీళ్లులు తెల్లనియవిపాలు"** అయోధ్య-అభిషేక. 131

రాముని పట్టాభిషేకాన్ని భగ్నం చేయాలని బోధిస్తూ కైకతో మంధర పల్కే సందర్భంలోనిది. రాముణ్ణి రాజును చేయడానికే దశరథుడు కుట్రపన్ని

చిన్నప్పటి నుండి భరతుని అయోధ్యలో లేకుండా చేసినాడని దాన్ని కైకేయి తెలిసికోలేక పోయిందని పల్కింది. కైకేయి అమాయకత్వాన్ని మంథర పైసామెతనుపయోగించివివరిస్తుంది.

**14. "చల్లకొరకు వచ్చి చనునె ముంతనుఁ దాచ". - మారీచ - 398.**

మారీచుని కేకవిని సీత రామునికేకగా భ్రమించి ఆపదలోనున్నాడని సహాయం కోసం తక్షణమే వెళ్ళమని లక్ష్మణునితో చెప్పింది. కాని లక్ష్మణుడు తన సునిశిత బుద్ధితో వివేచించి అది రామునికేక కాదని చెప్పినాడు. అంతే కాకుండా "ఇదిగడ్డు సమయం. అసురచేళ బలవత్తుముంగా ఉంది. నిష్టతో అంత దుర్ముఖులమై యుండవలె"నని చెప్పినాడు. కాని జానకి లక్ష్మణుణ్ణి అపార్థము చేసికొని రాముడు మరణిస్తే తను లక్ష్మణునికి వశమైతుందని లక్ష్మణుడు భావిస్తున్నాడని దూషిస్తుంది. అందుకే ఇన్ని సంవత్సరాలు ఓపిక పట్టినాడని తనపై ఉండే కోరికను తెల్పకుండ రామునికి సహాయంగా పోతానని చెప్పడం చల్ల (మజ్జిగ) కు వచ్చి ముంతను దాచినట్లుంది అనే సామెతద్వారా వివరిస్తుంది.

**15. "మన బంగారము మంచిదైన యెడఁగంసాలిన్ మరేలాయనన్".**
**(అరణ్య - మారీచ - 190).**

సీతను అపహరించవలెనని మారీచుని సహాయం కోసం వచ్చినరావణునితో మారీచుడు హితం చెపుతూ రాముని శౌర్యపరాక్రమాలను ఉగ్గడిస్తూ అతనితో విరోధం వద్దని చెప్పినాడు. అప్పుడు రావణుడు శూర్పణఖకు జరిగిన పరాభవాన్ని ఎలా సహించడం అని ప్రశ్నిస్తాడు. ఆసందర్భంలో మారీచుడు శూర్పణఖ దుష్ట కామాన్ని నిరసిస్తూ ఆమెదే దోషంగా వివరించే సందర్భంలో పైసామెత ప్రయోగించ బడింది. శూర్పణఖ తన వయస్సును కూడ చూచుకొనక రామునిపై మరులు గొనడం తప్పని, ఆమెను శిక్షించడంలో రాముని దోషం లేదని దీని భావం.

**16. "క్రొత్త బిచ్చగానికినిఁ బ్రొద్దు తెలియదన్నటుల" నియమపాలన 189**

రాజ్యభోగం, భార్యాసంగమం వంటిసుఖాలతో మునిగితేలుతూ సుగ్రీవుడు శరదృతువు వచ్చినప్పటికి తమపనిని మరచినాడని, కామసుఖాలలో మునిగి కాలం తెలియడంలేదని కోపిస్తూ శ్రీరామచంద్రుడు పల్కిన మాటలివి. చాలా కాలం భార్యకు దూరమై లేకలేక కల్గిన కామసుఖంతో సుగ్రీవుడు ఋతువుల మార్పును గమనించకుండా రామకార్యనిర్వహణా బాధ్యతను ప్రమత్తుడై మరచిపోయినాడనే అర్థములో పై సామెత ప్రయోగించబడింది.

**17. "ప్రొద్దుండగనె వెసన్ దీపముచక్క బెట్టుకొనుము" Ibid-65**

సుగ్రీవునికి పట్టాభిషేకము చేసి, వానర రాజ్యాన్ని అప్పగించి శ్రీరాముడు ప్రస్రవణ గిరిగుహలో నివసిస్తూ లక్ష్మణునితో ఎండతీక్ష్ణతను వర్ణిస్తూ పలికే సందర్భంలో పై సామెత ఉపయోగించబడింది. పగలంతా పెటున ఎండలాగ

సాయంత్రం వేళ చల్లనిగాలివీచింది. అది ప్రొద్దుండగానే దీపము చక్కబెట్టు కోవలెననే నీతిని ప్రదర్శిస్తున్నట్లుంది.

## నీతిని / సత్యాన్ని వివరించే సామెతలు.

**18 "పశువునకొక్క దెబ్బయును బ్రౌఢిగ మానిషికొక్క మాటయునౌ".**
(అరణ్య - జటాయువు - 182).

సీతను అపహరించుకొని బలాత్కారంగా తీసికొని పోతున్నరావణుని జటాయువు ఎదుర్కొన్నాడు. సీతాపహరణం సర్వనాశనహేతువని ఎన్నో విధాలుగా హితం చెప్పినాడు. అధర్మ కార్యమని హెచ్చరించినాడు. కాని రావణుడు పెడచెవిన పెట్టిపోతున్నాడు. చివరకు జటాయువు, **నీత్యుపదేశంతో మనిషి, దెబ్బతో పశువు సన్మార్గాన్ని అవలంబించడం పద్ధతి. కాని రావణుడు హితానికి దెబ్బకు కూడ సన్మార్గంలో పడలేదని** పల్కుతూ దానికి రాక్షసత్వం జడత్వమూల ప్రకృతిని తెల్పుతుందని చెప్పే సందర్భంలో పై సామెత ప్రయోగించబడింది.

**19. "పువ్వుపుట్టంగనెదిక్కులన్ బరిమళింపుల్ పిక్కటిల్లున్‌గదా".**
(బాల - అవతార - 309).

శ్రీరాముని బాల్యక్రీడలను, లీలా విలాసాలను వర్ణిస్తూ ప్రత్యాలీఢ పాదంతో నిలుచుకొని చేతులను ముజ్జగాలకు రక్షాపతాకంగా చూపించేవాడు. బాల్యం లోనే తాను జగద్రక్షకుడనే భావాన్ని ప్రదర్శించడాన్ని పువ్వు పుట్టగనే సువాసనలను వెదజల్లుతుంది అనే సామెతతో సమన్వయిస్తున్నాడు విశ్వనాథ.

**20. "బంగారమున్ గప్పన్ బైదొడుగంచు లోపలి శిలామాలిన్య మెందేగెడిన్".**
(యుద్ధ - సంశయ - 101).

శివుడు హంసరూపంలో సీతారాముల మధ్య రాయబారిగా వ్యవహరించినాడని రావణుడు తెలిసికొని శివునినిందిస్తూ తనవంటి భక్తుని విడిచి ఎవరో జోగికి సహాయం చేయడం శివుని కుటిలత్వాన్ని తెల్పుతుందనీ పల్కుతూ పై సామెతను ఉపయోగించినాడు. రావణుడు చేసే రాజోపచార పూజలను, వైభవాన్ని అనుభవించలేక శివుడు తన బైరాగి లక్షణం అనుసరించి రామునికి సహాయంగా పోయినాడు. ఇది ఎట్లుందంటే పైన బంగారుతొడుగు కప్పిన రాయి రాయిగానే ఉంటుంది మారదు అనే భావాన్ని ఇచ్చే సామెతతో సమర్థించినాడు. అంటే సహజలక్షణాలు ఎప్పటికీ మారవనే శాశ్వత సత్యాన్ని వివరిస్తుంది.

## ఇతరములు

విశ్వనాథ సామెతలను ప్రయోగించడంలో అనితర సాధ్యమైన ప్రతిభను ప్రదర్శించాడు. పద్యమంతా సామెతలతోనే నిండిన సందర్భాలున్నాయి. మచ్చునకొకటి

21. "అయినవారికేమొ యాకులయందునఁగానివారికైన గంచములను ఇంటిలోనఁదించు నింటి వాసంబుల లెక్క పెట్టునట్టి లెక్కగాఁగ"
సంశయ.100

పై చిన్ని ఆట వెలదిలో 2 సామెతలను ఒకేసారి అపూర్వంగా ప్రయోగించినాడు. శివుడు హంసరూపంలో సీతారాముల మధ్య దౌత్యం నెరపడం తెలిసి రావణుడు శివుని నిందిస్తూ చెప్పేమాటలివి. తనవలె తలలు తరిగిఇచ్చిన భక్తుని విడిచి జోగివంటి రామునికి శివుడు సహాకరిస్తున్నాడు. ఇది మొదటి సామెత. "ఆయిన వారికేమొ యాకులయందునగాని వారికైన గంచములను" తో సమర్థించబడింది. అయినవారిని చులకనజేసి, కానివారిని ఆదరించడం అని ఈ సామెతకు అర్థం. రెండవ సామెత "ఇంటిలోన దించునింటి వాసంబుల లెక్క పెట్టునట్టి లెక్కగాఁగ" అంటే చేసినమేలు మరచి కృతఘ్నత చూపడం అనేఅర్థంలో ప్రయోగించ బడింది. ఇన్నాళ్ళు తన భక్తిని, సేవలను మరచి శివుడు, రామునితో చేతులు కలపడం కృతఘ్నత అని రావణుని భావం. ఈవిధంగా విశ్వనాథ తన రామాయణ కల్పవృక్షంలో తెలుగు భాషలో ప్రసిద్ధమైన సామెతలను సందర్భాను సారంగా, నిపుణంగా, విరి విగా ప్రయోగించి కల్పవృక్షభాషలో తెలుగుదనాన్ని ప్రదర్శించి తెలుగు వారికి తనరామాయణం సన్నిహితమై, ప్రీతి పాత్రమయ్యేట్లుగా రచించినాడు.

## 5.3. నుడికారాలు (IDIOMS)

పరస్పర భావ వినిమయం ప్రధానలక్ష్యంగా ఏర్పడిన భాష నానాటికీ పదునుదేరుతూ వస్తుంది. అవసరమేర్పడినప్పుడెల్లా, ఆసక్తి పెంపొందించినప్పు డెల్లా, మానవ విజ్ఞానం వికసించినప్పు డెల్లా, మనసూ, మేధా, నేవళం తేలినప్పు డెల్లా భాషలో మార్పులు చేర్పులూ కూర్పులూ అనంతంగా వర్థిల్లుతుంటాయి. తనమనోభావాలన్నింటినీ తోటివారితో చెప్పుకోవడానికి తగిన చేవను తన భాషకు సంతరించుకోవడంలో ప్రతిమనిషీ ప్రయత్నపూర్వకంగా, అప్రయత్నంగా కూడా ఎంతో కొంతకృషిచేస్తాడు. దానిఫలితంగా దినదినానికి భాషలో క్రొత్త మాటలు క్రొత్త తేటలూ, లేదా పాతమాటలకీ క్రొత్తభావచ్ఛాయలు ఏర్పడుతాయి. సామాన్యంగా విడివిడిగా పాడిమాటలుగా ఉన్నవే అపూర్వ సమ్మేళనంతో, ఆ మాటలకు విడివిడిగా దేనికీ లేని ఏదో ఒక అపూర్వ భావ వ్యక్తీకరణకు మూలమై విశిష్టపదబంధాలుగా భాషలో నిలుస్తాయి. వాటినే 'నుడికారాలనీ', 'జాతీయాలనీ' పిలుస్తారు.

"తనలోని ఏదో ఒక విశిష్టమూ ఉజ్జ్వలమూ తీవ్రమూ అయిన భావాన్ని వినిపించుటకూ, ఎదుటివారి మనసున సూటిగా అంతగానూ నాటునట్లు చేయుటకు ప్రయత్నించడంలో ఇలాంటి విలక్షణ పదబంధాలు ఏర్పడుతాయి".

-పద బంధ పారిజాతం - ప్రథమసంపుటి - పీఠిక. 7

తెనుగు నుడులలోని ఒకానొక విశిష్ట పదబంధ వైచిత్రియే నుడికారంగా చెప్పుకోవచ్చు.

"ఆయాభాషల నుడికారాలు అని మాతృభాషగా గలవారికిచక్కగా బోధ పడతవి. మన తెలుగుభాషను గూర్చి చెప్పినపుడు ఆవిషయం నేటి వ్యావహారిక భాషకే వర్తిస్తుంది గాని వాడుకలో నుండి తప్పి పోయిన కావ్య భాషకు వర్తించదు". – తెలుగునుడికారం – పుట – 53.8

"ప్రౌఢి పరికింప సంస్కృతభాషయండ్రు పలుకు నుడికారమున ఆంధ్ర భాషయండ్రు
ఎవ్వరేమైనయండ్రు నాకేమికొదువ నాకవిత్వంబు నిజము కర్ణాటభాష".

పై శ్రీనాథుని పద్యంలో 'పలుకునుడికారము అనగా పలుకునట్టి పలుకు బడి అని అర్థం చెప్పుకోవచ్చు లేదా పలుకులందు ఉండేనుడికారం' (గుణం-అందం) అనికూడా అర్థంచెప్పుకోవచ్చు..

ఈ నుడికారాలు ఎప్పుడు ఏపరిస్థితుల్లో ఎవ్వరు మొదట ఉపయోగించి నారో చెప్పలేము. కాని అవిపురాతనమైనవి. జనసామాన్యంలోంచి వచ్చినాయని మాత్రం అంగీకరించక తప్పదు. 'జనసామాన్యం' అంటే పండితులవల్ల కాదని సుస్పష్టం. అక్షరాస్యులు కానివారుగూడ హృదయానికి హత్తుకొనేట్లు మాట్లాడేందుకు నుడికారాలు ఉపయోగిస్తారు. 'ఒళ్ళుమండుతుంది' అనే నుడికారం బదులు 'నాకుదేహందహించుకు పోతుంది' అంటే ఆస్ఫూర్తి రాదు. భావం ఒకటే కావచ్చు. అందుకే నుడికారాలను మార్చితే వాటి ఆత్మనే కోల్పోతాయి. అవి భాషాంతరీకరణానికి లొంగవు. ప్రసిద్ధమైన స్థిరమైన రూపాలనే వాడాల్సి ఉంటుంది. ప్రజా బాహుళ్యంలో ప్రచారమైనరూపాలనేవాడాల్సి ఉంటుంది. జనసామాన్యంలో ఉండే పలుకుబళ్ళు శక్తివంతమైనవి కూడా! వాటికి ప్రసిద్ధమైన రూపు, నిర్దిష్ట జీవం ఉంటుంది. వాటిని ఉచితజ్ఞతతో ప్రయోగిస్తే రచన అర్థ గౌరవం కల్గి రసవంతంగా ఉంటుంది. విశ్వనాథ సిద్ధహస్తుడై తన రామాయణం లో వీటిని తెలుగువారికి హృదయస్పందనగా ప్రయోగించినాడు. ఆరచన అందుకే తెలుగువారికి సన్నిహితం కాగల్గింది.

నుడికారాన్ని-పలుకుబడినీ సమానార్థంగా వాడరాదు. వాటి మధ్య నున్న భేదాన్ని స్పష్టంగా నిర్ధారించుకోవడం అత్యవసరం. వాటిభేదాన్ని వివరిస్తూ మాగురువులు తంగిరాలవారు "నుడికారం వేరు-పలుకుబడివేరు. ఆంగ్లంలో **IDIOM** అన్న దానికి తెలుగులో నుడికారం సరిపోతుంది. దీనినే జాతీయం అని కూడా అనవచ్చు. నుడికారంలో ఆమాటకి అర్థం ఉండదు. వేరే అర్థం ధ్వనిస్తూ ఉంటుంది. అలంకారికంగా పదాలు కూర్చబడతాయి. ఉదాహరణకు, 'నా మీద కారాలు, మిరియాలు నూరుతున్నాడు'-దీనికి కోపపడుతున్నాడని అర్థం. ఆంగ్లంలో **USAGE** అన్న దానికి 'పలుకుబడి' సరిపోతుంది. దీనినే 'పద ప్రయోగం', 'మాటల వాడుక' అనికూడా చెప్పవచ్చు. ఈపలుకుబడిలో ఆ మాటకు అదే అర్థం ఉంటుంది. కాని ఆ మాటలను ఆ రూపంలోనే

ప్రయోగిస్తాం. ఎదుకు? అంటే సమాధానం చెప్పలేం. మనభాషా ప్రయోగం అట్లా ఉంటుంది అని మాత్రమే చెప్పగలం. ఉదా : మాఆవిడ-నాభార్య. ఆవిడ శబ్దానికి ముందు 'మా' అని మాత్రమే వాడుతాం. సంబంధ బోధకంగా చాలా చోట్ల 'మా' అనే బహువచనం మాత్రమే వాడుతాం. మాయిల్లు, మానాన్న, మాఅమ్మ, మా తమ్ముడు, ఇత్యాది. కాని భార్య శబ్దానికి ముందు 'నా' అనే ఏకవచనం వాడుతాం. ఇది తెలుగుభాషా సంస్కృతి. విశ్వనాథ ఒక్కరే ఈ భేదాన్ని గుర్తించి నుడికారాన్ని పలుకుబడిని ప్రత్యేకంగా వాడారు" అనివివరించినారు.

(విశ్వనాథకవిత - జానపద మూలాలు)9

ఈ దృష్టితోనే విశ్వనాథ తన భాషా లక్షణాలను వర్ణిస్తూ,

" --నీ తెల్గుమేల్ నుడికారమ్ములు, దేశ్యముల్,
పలుకుబళ్ళున్ జాతి మాట్లాడుకైవడి సత్కావ్యము
లొప్పునాంధ్రమున, నారామాయణంబట్టిదే". అవతారిక-పుట-38.

అని చెప్పుకున్నారు. దశరథుని వర్ణించే సందర్భంలో 'తనకడుపు విష్ణుబండించు కొనుటచేత' అని ప్రయోగించినాడు.

'కడుపు పండించుకొనడం' (బా. ఇ. 5) అనే నుడి కారం సంతానవంతుడు కావడం అనే అర్థంలో వాడబడు తుంది. దాదాపు ప్రతి సందర్భంలో ఈ అర్థంలో విశ్వనాథ కడుపుపంట-కడుపు పండించుకొనడం అనే వాడినారు. కౌసల్యతో మనకు సంతానం కల్గుతుందని చెప్పుతూ 'అశ్వమేధ క్రతువింతట పూర్తియగున్ మరంతలో నీకడుపు ఫలించు రమణీ'-(బా. ఇ. 88). అట్లే శ్రీహరిని సుతునిగా పొందడానికై కౌసల్యను అలంకరించుకోమని చెప్పుతూ 'మన కడుపుపంట కతని రాకపదింతలు ఫల మిచ్చెడు'-(బా.ఇ.130) అంటాడు. సుమిత్రతో గూడ 'నాకడుపు సర్వవిధముల వేకాయలు గాయ జూడవే' అని ప్రార్థిస్తాడు (బా.ఇ.134).

'నీదే కడుపు ఫలించునని చెప్పెనుఁ దాత సంత్రాసయై'-(బా. ఇ. 128). ఈ 'పండించు కొనుట' అనే ప్రయోగాన్ని గురించిన చర్చను వివరిస్తూ, విశ్వనాథ కల్ప వృక్ష రహస్యాలలో "మా గురువు గారు కీ. శే. బ్రహ్మ శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి గారు ఈ పండించుకొనుట యన్న శబ్దమునకు నభ్యంతరముచెప్పిరి. కాష్ఠ మెల్లగా మండుచుండగా తూర్పుగోదావరి జిల్లాలలో దానిని 'పండించుట' యందురట. ఆశబ్దమును తీసివేయమన్నారు. నేను తీసివేయలేదు. సర్వత్ర ఈ యర్థములేదు. మరియు నర్థము కావ్యమునందు సందర్భముచేత నను కూలించును". ఈమాటలవల్ల విశ్వనాథ నుడికారాలను ప్రయోగించడంలో వాటి శక్తిని ఎంతగా గుర్తించినారో అర్థమౌతుంది. కడుపుపంట, కడుపున కాయలు కావడం వంటి నుడులన్నీ సంతానార్థంలో వాడడం (జనసామాన్యంలో బాగా ప్రచారంలో ఉండేదే.

'శౌచవంతులన్ దలపయి పెట్టుకొంద్రు' (బా.ఇ.20). ఇది దశరథ మంత్రుల వర్ణనలోనిది. 'నెత్తిన పెట్టుకోవడం' అనే నుడికారం ఎంతో గౌరవించడం అనే అర్థాన్నిస్తుంది. 'తలపై' అన్న పదం మార్పువల్ల రావలసినంత స్ఫూర్తి రావడంలేదు.

'చివ్వల తేని కుడిచేతులు' (బా.ఇ.19) ఇది కూడా మంత్రుల వర్ణన. 'ముఖ్యమైన సహాయకుడు' సహచరుడు. వాని వ్యవహారమంతా చక్కబెట్టేవాడు. అనే అర్థంలో 'కుడిచేయి' అనే ప్రయోగం, ఆంగ్లభాషలో నున్న 'Right Hand' అనే IDIOM నకు ఆంధ్రీకృతిగా కన్పిస్తుంది. తెలుగులో కూడా 'కుడిచేయి పోయినట్లు', 'కుడిచేయి పడిపోయినట్లు' అనేనుడికారాలు ప్రయోగంలో ఉన్నాయి.

'కన్నులగొట్టు' – 'వెనుక జూచిన గన్నులకు గొట్టు నట్టాలక ధ్వజాగ్ర శతఘ్ని కావయములు' (బా. ఇ. 51). చూడగానే అబ్బా! అనిపించేటట్లు ఆశ్చర్యపరచేటట్లు ఆకర్షించే దృశ్యం అనే అర్థంలో కన్నుగొట్టు అనేనుడికారం ప్రయోక్తమైంది.

'పిల్లయు మేకయంచనక' – 'పిల్లయు మేక యంచనక పెట్టవలెన్ – సకలాన్న భక్ష్యముల్ (బా.ఇ.294). ఇది వశిష్ఠుని ఆజ్ఞ. యాగనిర్వహణా భార మంతా మోస్తున్న వశిష్ఠుడు అన్న సంతర్పణ, అతిథి సేవలను నియమిస్తూ పల్కిన పల్కులివి. పల్లెల నుండి వచ్చిన వాళ్ళకు చిన్నా, పెద్దా, కుల, మత తత్వాలు, తారతమ్యాలు లేకుండా భోజనాదికముల ఏర్పాట్లు చేయాలని చెప్పే సందర్భంలో 'పిల్లయు మేకయంచనక' అనే నుడికారం వాడినాడు.

'గగనమైన' "అవనిపతికి గగనమైనట్టి బిడ్డ. (బా.అ.268). రాముడు". 'గగనమైంది' అనే నుడికారం ఎంతోగొప్పది లేదా ఎంతో కష్టమైంది అనే అర్థంలో ప్రయోగించబడేవది. ఇక్కడ 'గొప్పది' అనే అర్థం రాముడు దశరథునికి ఎంతో గొప్పగా ఉన్నాడు. దశరథునికి రామునిపై గల పుత్రప్రేమను వర్ణించడానికి శక్యంగానంత ఉంది. వంటి భావాలన్నీ 'ఈగగనమైనట్టి బిడ్డ' ద్వారా స్ఫురిస్తాయి.

కనులకు వెన్నెలవత్తి ; కనుల అమృతవర్తి' – బా. అ. 268. చూస్తేనే ఆనందం కల్గించేవాడు. అనే అర్థంలో ప్రయోగించబడినాయి పైనానుళ్ళు.

కాళ్ళురావడం– అనే నుడికారం నడకనేర్వడం అనే అర్థంలో ప్రయోగింప బడుతుంది. అంటే అంతచిన్న వయసునుండి రామునకు కైకేయి పై గల ప్రేమ – అభిమానాలను వ్యక్తం చేయడానికి పై నుడికారం ఉపయోగిస్తుంది.

"వారిఁ బట్టవచ్చునె చిటారు కొమ్మెక్కినారు శ్రీదర్పితులై". బా.అ. 44. దేవతలు రాక్షసుల దుశ్చరితలు చెప్పుకుంటూ వాడిన నుడికారమిది. చిటారు

కొమ్మెక్కడం 'చెట్టెక్కడం-కొమ్మెక్కడం' వంటి నుడికారం అందనంత స్థితిలో నున్నదని, వట్టశక్యము గాదనే అర్థంలో వాడబడుతుంది. రాక్షసుల నిర్జించడం దేవతలకు సాధ్యంకాలేదు. దేవతలంతా రాక్షసులకు బానిసలుగా మారినారు.

'నఖ ఘాతంబుల దేలిపోవును జగన్నాశంబు'(బా.అ.50) వాయు దేవుడు విష్ణువుతో మొరపెట్టుకుంటూ తను అందరి శరీరాలలో సంచ రిస్తుంటాడు గనుక వారి ఊహలన్నీ తనవలె బ్రహ్మకూడా తెల్సుకోలేడని పల్కుతూ చెప్పిన మాటలివి. వారి దుష్టపుటూహలే కార్యరూపం వాలిస్తే జగత్తును నాశనంకావడం గోటితోపని. గోటితో పోయేదానికి గొడ్డలి అనే నానుడిలోని కొంతభాగాన్ని సంస్కృతీకరించినాడు కానీ స్ఫూర్తిలేదు. హృదయాన్ని తాకదు.

"నోరు పెగలదటే నీకు మూరక తెగ రాలి పోవుదు. కూనరాగాలతోడ బిఱ్ఱ బిగిసెదు"

"అనరమ్మ యెుక్క పాటను వనితామణులెల్ల నిటకు వాయనమ్ములకై
చనుదెంచిరో యెల్లరకును నినుమడిఁ దాళాలు పడనటే? నోళులకున్"

(బాల. అవ. 292 - 293).

పై పద్యాలలోని నుడికారపు సొంపు సహజ సుందరంగా బిఱ్ఱబిగియడం -నోటికి తాళాలు పడటం వంటి నుడికారాలలో ప్రయోగించబడింది.

ఆర్చువాడవునీవ-తీర్చువాడవునీవ నేనుదీర్తుననుట నీదు కరుణ (బా.అ.21)

దశరథుడు విశ్వామిత్రునితో చెప్పేమాటలు. "ఆర్చేవాడివా తీర్చేవాడివా". ఆరుస్తావా? తీరుస్తావా? అనే నుడికారాన్ని ఆర్చేవాడివి నీవే! తీర్చేవాడివి నీవే! అనిప్రయోగించి అన్నికష్టాలు.బాధలు తీరుస్తాడు విశ్వామిత్రుడు అని పొగడుతాడు.

"నీకొడుకున గైకొనిచని మాకాకలి యంచుదిందుమా? పిచ్చినృపా!"(బా.అ. 35)

తనవెంట రాముని పంపుటకు ఇష్టపడని దశరథునితో విశ్వామిత్రుడు పల్కిన పల్కులు ఇవి. ఎవరైన ఒక వస్తువును ఒక వస్తువును అపురూపంగా చూసుకుంటూ ఇతరుల కివ్వకుంటే, నేనేమీ తిననులే! చూసిఇస్తా! వంటి నుడి కారాలను వాడ్తాం. అది తినుటకు పనికిరాకున్నా కూడా ఈనుడికారమే ప్రయోగిస్తాం. పైపద్యపాదంలో 'నీకొడుకును నేనేమీ తిననులే! పిచ్చిరాజా! అనిరాజు అజ్ఞానాన్ని, పామరమైన పుత్రవ్యామోహాన్ని విశ్వామిత్రుడు పరి హసిస్తూన్నట్లు' గా సంబోధించినాడు.

'కాలము చేరువయ్యోవారికిన్' (బా.అ.42).'కాలం దగ్గరికొచ్చింది'. 'పోగాలం దాపురించింది'వంటినుడికారాలనుండి పై ప్రయోగం గ్రహించ బడింది. రాక్షసులకు వినాశకాలం దగ్గరపడిందని విశ్వామిత్రుడు చెప్పిన సందర్భములో ఈ ప్రయోగం ఉపయోగించినాడు విశ్వనాథ.

రామునికి బలాతిబల విద్యలను ఉపదేశించే సమయంలో విశ్వామిత్రుడు రాముని ప్రశంసిస్తూ పల్కిన మాటలివి. 'శక్తుడశక్యంగాదు' అనే నానుడిని "శక్యమా? శక్తుంగన్" అని ప్రయోగించినాడు. 'నాకు సత్యవతియని యక్కగారు గలదు. ఆమెను ఋచీకునికిచ్చితిమి' ఆడపిల్లకు పెండ్లిచేయడం అనే అర్థంలో ఫలాన వానికిచ్చినాము. ఆవూరికిచ్చినాము. అనేనుడికారము వాడుకలో ఉంది. ఇచ్చి పెళ్ళి చేసినాము అనే అర్థం. కాని నేటికాలపు స్త్రీ వాదపు ధోరణి దీనిని గర్హిస్తుంది. ఇవ్వడానికి ఆడపిల్ల ఏదైనా వస్తువా? ఆమెకు స్వాతంత్ర్యం లేకుండా వివాహం చేయడం ఏమిటి? అనే వాదాన్ని చేసే ఇప్పటివారికి ఈ పలుకుబడి నచ్చదు. పూర్వకాలంలో నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి అనేధోరణిలోనే వ్యవహారం ఉండేదికదా! ఇప్పటికీ స్త్రీ స్వతంత్రురాలు కాలేదు. స్త్రీ వాద ఉద్యమంలో భాషలో నున్న ఇట్టి పలుకుబళ్ళను కూడా తిరస్కరించడం కూడా ఒక భాగమే.

" షో॥ వశిష్ఠుని పనియయి పోయెనంచు బరువులిడుచేగె " బా. ధను – 96.

వశిష్ఠుని నాశనం చేయాలని శివునిమెప్పించి ధనుర్వేదం పొందిన విశ్వామిత్రుని పల్కులివి. 'పని అయిపోయింది' అనే నుడికారం– ఇంకేమీ ఎదుటి వాడి ఆధిక్యం చెల్లదు. అశక్తుడు కావడం వంటి అర్థాల్లో ఉపయోగిస్తాం. తను నేర్చిన ధనుర్విద్య వల్ల, వశిష్ఠుని నాశనం చేయగలనని దానికి వశిష్ఠుడు ప్రతిక్రియ చేయలేడని విశ్వామిత్రుని భావాన్ని పై నుడికారం స్పష్టం చేస్తుంది.

" ఎవ్వనికొడుకు తీపియొమ మువ్వపు తనకొడుకు చేదో? మరియిది తగునో? యెవ్వనికి నాని ప్రాణము నెవ్వగ కాదోత్యజింప! " . బా. ధను. 168

శునశ్శేపుని రక్షించుటకై విశ్వామిత్రుడు అతనికి మారుగా తన పుత్రులలో ఒకరిని యజ్ఞపశువుగా పోమ్మనినపుడు ఆకుమారులుపలికే మాటలివి. ఎవరికొడుకో అంతప్రియమైనపుడు సొంతం కొడుకుపై అంతద్వేషం ఎదుకు? ఎవరికోసమో కొడుకునే బలియిచ్చుకోవడం ఏమిన్యాయం? ప్రాణంపై తీపి ఎవరికుండదు? అనే భావాన్ని పై పద్యంలోని నుడికారం సహజంగా హృదయాన్ని తాకేట్లుగా వ్యక్తపరుస్తుంది.

" బొందితో స్వర్గమునకు బోదు; బొందితోడ జననౌసురలోకము " బా. ధ. 118

సశరీరంగా స్వర్గంచేరడం అనే అర్థాన్ని బొందితో స్వర్గానికి పోవడమనే జాతీయం తెల్పుతుంది. అది త్రిశంకునిబట్టియే ఏర్పడి ఉండవచ్చు. దానినే విశ్వనాథ త్రిశంకుకథలో ప్రయోగించినాడు.

'ముంతువో నన్నున్ దేల్తువో' (బా – ధ – 128). త్రిశంకుడు విశ్వామిత్రుణ్ణి

ఏలుమంచినా పాలుమంచినా కీడే ఫలం' అనేది ప్రసిద్ధమైన నుడికారం. మేలు చేసినా కీడు చేసినా కీడే అనే అర్థంలో వాడతాం. [illegible] చేయిస్తావా అని త్రిశంకుడు ప్రార్థించాడు. వసిష్ఠుని [illegible] కుమారులు తిరస్కరించి [illegible], తన కోర్కెను తీరుస్తావా లేక వాళ్ళవలె తిరస్కరిస్తావా అని త్రిశంకుని అభిప్రాయం.

"యిల్లడుగుల మనేరు యిరదు ముక్కోపివంటివాను
నెయ్యిసుద్ధి కానిస్తి యుగారంభించి యజ్ఞమున్" .(బా- ఖ – 140)

త్రిశంకుడు సశరీరుడై స్వర్గానికి పోవుటకు యజ్ఞంచేయుటకు ఆహ్వానించిన ఋషుల అభిప్రాయాన్ని పై నుడికారాలు తెల్పుతున్నాయి.

నుడికారం-మార్పు: దశరథుడు రాముని తో అభిషేకవార్తతెలిపి ప్రజలంతా పట్టాభిషిక్తుడైన రామునిజూచి ఎంతో సంతోషిస్తారు అని చెప్పే సందర్భంలో,

'తలిరుబోణికిన్ గనులతో అమృతంబులు పోసికొందురా' (అయో–అభి-68)

పై పద్యపాదంలో నుడికారం మార్పుచేయబడింది. "కండ్లతో నిప్పులు పోసుకోవడం" అనేది ప్రసిద్ధప్రయోగం. అసూయపడడం అనే అర్థంలో వాడుతాం. దానినే మార్చికండ్లతో అమృతంపోసుకోవడంగా అంటే ఎంతో సంతోషిస్తారనే అర్థంలో ప్రయోగించబడింది. కాని వ్యావహారికి తాకేట్లుగా మార్చి సంతంగా లేదు. నుడికారం మార్చిన మార్చి [illegible] ఉదాహరణ.

'నాబిడ్డలమేలుజూచినాకన్నులలో నేడు కొంటె నిప్పులు' (అయో. మం. 273)

[illegible] కొందరి అభిప్రాయంలో [illegible] రాముని [illegible] అసూయతో [illegible] – 'కన్నులలో నిప్పులుపోసుకోవడం'.

"నేకొట్టి పెంచిన మంటి పిల్లల [illegible]
[illegible] శ్రీ సంకటం [illegible]" (అయో- [illegible] – 257.

[illegible] నుడికారం [illegible].

"గుండెలో గొంతుక్క [illegible] కన్నా!" (అ. [illegible] 212

[illegible] నుడికారం [illegible] "గుండెల్లో రాయిపడడం" అనేది ప్రసిద్ధమైన ప్రయోగం. [illegible] రాముని [illegible] ప్రయత్నాన్ని విని రామునితో [illegible]. శ్రీరాముని పరాక్రమం తెల్పినాడు కాబట్టి ఆ

ఊహాపోహలకందని భయం కల్గిస్తుంది. 'గుండె రాయిచేయడం' అనే నుడికారం ఎక్కువ భయపడడం అనే అర్థంతో ప్రయోగిస్తాం. [illegible] కొండంత గుండెల్లో కొండచిలువల్లా వాటిని [illegible]. కాని అవన్నీ [illegible] లేదు. అదే నుడికారం ప్రత్యేకత. 'గుండెల్లో రైళ్ళు పరిగెత్తినాయి' అనే నుడికారం కూడా ఇటీవల ప్రాముఖ్యం పొందింది. ఇది భయాన్ని వ్యక్తంచేసేదే.

"జానకీదేవి భగ్గుమనిన రాక్షసస్త్రీలు గుండెలలో రాయిపడి
చప్పరిల్లి భయమంజెలిత క్రోధ తిలేదంబున నిల్చిరి". (సుందర-సర- 330).

పై ప్రయోగం ప్రసిద్ధమైనదే. ఎక్కువగా భయపడ్డారనే భావం వ్యక్తపరుస్తుంది. పైనున్న వాక్యంలో 'భగ్గుమనిన' ప్రయోగం ధ్వన్యనుకరణమైన నుడికారం. 'భగ్గున వంటి చేసుకోవడం' ప్రసిద్ధమైన ప్రయోగం గట్టిగా [illegible] ఆక్రోశించింది ఏడ్చింది అనే అర్థంతో 'భగ్గుమనిన' ప్రయోగించబడింది. నుడికారాలను మార్పుచేసిన వాటిలో మరొకటి.

"పెద్దగా పలుదరువన్ ఘరాలుమని వానిపైబడ మూర్ఛపోవగన్" –కుంతీ – 10

మారీచుడు చనిపోతూ "లక్ష్మణా! [illegible]" అని పెట్టిన కేక లక్ష్మణుడు విని వస్తాడేమో? కేక అంతదూరం పోతుందా? [illegible] రాముడును మూర్ఛపోవాలి [illegible] సందర్భంలో ప్రయోగించబడింది నుడికారం. 'ఘొల్లుమని ఏడ్వడం' ప్రసిద్ధమైన ప్రయోగం ధ్వన్యనుకరణమే. [illegible] పెద్ద ధ్వనిలో [illegible] [illegible] ఇది. కాని ఘొల్లుమని [illegible] అరిచింది. అని ప్రయోగించడం [illegible] [illegible] [illegible] [illegible] ఉంటుంది. [illegible] అనే భావం [illegible] అనే ప్రయోగంలో కలిగించేదు.

"పిడుగు తల నేటికె మున్ముందెవ్వ మా నుండియుట్" – యుద్ధ-[illegible]-68

యుద్ధంలో మరణించిన మంత్రుల పేరాదులు, మహోదర్యాదులు, భార్యలు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుద్ధంలో [illegible] అర్థంలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగిస్తాం. [illegible] ప్రయోగించడంలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉద్దేశ్యమైనప్పు. కాని అభావం రాదంటలేదే!

"చెప్పుము నేడిప్పుడె పెట్టుమంచోట్లు లేకుండగన్" [illegible]-227

"పెళ్ళిపోకుండా చెప్పడం" అనేది ఉన్నదున్నట్లుగా ఏమీ మార్చకుండా పెళ్ళికూడా మార్చకుండా చెప్పడమన్నమాట. కాని పై ప్రయోగంలో పెళ్ళితే

[illegible] 20 [illegible]

[illegible] ...వాడే సుమోహం అయినంటిదే 'విస్మయమానసం'. కాని విశ్వనాథ 'పిక్కుమాసిత' అనే ప్రయోగంలో నుడికారాన్ని పూర్తిగా వాడలేదు. మునికుమారుని సఖ్యతులకు బొమ్మని దీవిస్తూ తండ్రి పల్కిన పల్కులివి.

2) 'మేనశ్రేళ్ళు బ్రాకిన గతియుండి' (సుందర - వ.రా. - 100).

రాక్షసస్త్రీల మధ్యనున్న సీతకు కల్గిన అనుభూతిని వర్ణిస్తూ, చెప్పేసందర్భంలోనిదీ ప్రయోగం. 'ఒంటిమీద త్రేళ్ళు, జెర్రులు పాకినట్లు' అనే నుడికారంలో జెర్రులనుపరిహరించి మేనత్రేళ్ళు బాకినట్లుగా గ్రహించినారు. నుడికారం పూర్తిగా ఉపయోగించలేదు.

## నుడికారం - సంస్కృతీకరణం:

'నాశిరసున నోరుపెట్టుకొని చెప్పితనైనను విశ్వసింతురే' అ. ముని - 460.

భరతుడు సభాసదులతో దశరథునిమరణానంతరం జరిగిన సంఘటనలను వివరిస్తూ తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకొనడానికి ప్రయత్నిస్తూపల్కిన మాటలలోనిదీ ప్రయోగం. 'నెత్తిన నోరుపెట్టుకొని చెప్పుట' అన్న నుడికారం 'శిరసున నోరుపెట్టుకొని' అని సంస్కృతీకరించినాడు. కాని దానికి రావలసినంత స్ఫూర్తి రావడం లేదు.

"అయ్యయ్యో! యిది ఏమివ్రాసినది నాయాస్యంబునన్" అయో-ముని. - 31

'నుదిటిన వ్రాసినట్లు' - లేదా - 'మొగాన వ్రాసినట్లు' అనే నుడికారాలు ప్రసిద్ధములు. "కాని దీనిని సంస్కృతీకరించి ఏమి వ్రాసినది నాయాస్యంబునన్" అని ప్రయోగించినాడు విశ్వనాథ.

పై రకములైన మార్పులులేకుండా ప్రజావ్యాప్తిలోనున్నట్లుగానే ప్రభావవంతంగా ఝుడిత స్ఫూర్తిగా భావం కల్గేటట్లు రసహృదయాలను హొత్తుకొనిపోయేట్లు కొల్లలుగా వాడబడినాయి నుడికారాలు. మచ్చుకొన్ని :-

"మరింతలో చక్రము త్రిప్పినావు; మగని చేత మంచుకొని కీలుబొమ్మ నాడించుచుంటివి" - (అరణ్య - పంచవటి - 192).

శూర్పణఖ ఆవేశంలో సీతను నిందించేసందర్భంలోనివి నుడికారాలు. 'చక్రం తిప్పడం' అనే నుడికారం ఏదైనా వ్యవహారాన్ని హఠాత్తుగా మార్చివేయగల్గే నీతి, నిపుణత అనే అర్థంలో వాడబడుతుంది. అట్లే స్వాధీనమలికమొగుణ్ణి బొమ్మమాదిరి ఆడిస్తుందనే ప్రసిద్ధమైన పలుకుబడి. ఈరెంటినీ ప్రయోగించినారు విశ్వనాథ.

"వచ్చి పెద్దమ్మ నెత్తిన కూర్చున్నదీ ఏమి" (అరణ్య - జటా - 4).

"తావచ్చి పెద్దమ్మ నెత్తిన కూర్చున్నది యేమొ కావలయు" - అ.అభి. 108

చెడ్డకాలం దాపురించి చెడ్డఊహలు, మాటలురావడం అనే భావాన్ని వ్యక్తీకరించడానికి పై నుడికారం ప్రయోగించబడింది. మంథర, రామపట్టాభిషేకంతో కైకగతి ఏమౌతుందో అని చెప్తూ దాన్ని భంగపర్చడానికి యత్నించక సంతోషపడడానికి చెడ్డకాలం దాపురించిందని చెప్తూ ఒకసారి, సీత లక్ష్మణుని దూషించి నిందవేసి, రాముని వద్దకు పంపిన తర్వాత స్వగతంగా తనకేదో విపత్సమయం ఆసన్నమైందని అందుకే లక్ష్మణుని దూషించినానని అనుకొనే సందర్భంలో ఒకసారి, పైనుడికారం ప్రయోగించబడిది.

'**వానియబ్బవందును; తులతూగడు నీకొనగోటికైనన్**' అర-పంచ- 197.

రాముని సౌందర్యాన్ని ప్రశంసిస్తూ శూర్పణఖ మన్మథుని కన్నా అందగానివని, రామునికి కాలిగోటికి కూడా అందంలో వాడుతులతూగడని చెప్తుంది. వానియబ్బవందును అబ్బ-తండ్రి-నిజంగా విష్ణువు మన్మథునికి తండ్రే! సాక్షాన్నారాయణుడైన రాముడు మన్మథుని తండ్రిగా చెప్పడం అత్యంత సహజంగా ఉంది. తండ్రి-తాత-వంటి పూర్వీకులలో లక్షణాలు సమృద్ధిగా ఉండి ఏదో కొన్ని అంశాలు వారసులకు సంక్రమిస్తాయి. ఒకనికన్నా గొప్ప, అధికుడు అనే అర్థంలో వాడే నుడికారాలు **వాని అబ్బ - వాని తాత** వంటివి.

"నెత్తిన పెట్టుకోదగిన నిన్ను వనంబుల జేర్చి; -- నినునోరెము లేక సగంబు జేసె --లంకకు లేచిరమ్ము నిన్నెలిన యట్టి యెత్తుగడకొప్పుండు దింపుగడంచు సుండదే" (అరణ్య - జటా - 34).

రావణుడు సీతతో కామవాంఛతో ప్రేలాపించే మాటలివి. 'నెత్తిన పెట్టుకోదగిన', 'లంకకు లేచిరమ్ము' అనే ప్రసిద్ధమైన నుడికారాలు నైపుణ్యతతో, శక్తివంతంగా ప్రయోగించబడినాయి. ఎంతో అపురూపంగా చూచుకొనవలసిన సీతను అడవుల్లో తిప్పుతూ, తిండిపెట్టక బక్కచిక్కేట్లు చేసినాడట రాముడు అందుకే తనతోబాటు లంకకు లేచిరమ్మని పిలిచినాడు. 'లేచిరావడం, లేచి పోవడం' అనే నుడికారాలు చాలాప్రసిద్ధమైనవి. అక్రమమైన, సంఘబాహిరమైన స్త్రీ పురుషసంబంధాలలో పురుషుని వెంటస్త్రీ వెళ్ళడం అనే అర్థాన్నిచ్చేందుకు ఇంతకు మించిన నుడికారం లేదు. ఇక ఏమాటల్లో చెప్పినా ఆస్ఫూర్తిరాదు. అధర్మ కామానికి ప్రతీక యైన రావణునినోట విశ్వనాథ పైనుడికారాన్ని రమ్యంగా పల్కించినాడు.

"ప్రీతిని వచ్చె దానుడకవేసెడి దిక్కును లేక
చేతులంబ్రాతిగc గాల్చుకోవలసి వచ్చెడి దీవును నేను" -అరణ్య - మారీ - 335.

సీత బంగరులేడిని తెమ్మని కోరినపుడు, అది మాయాబూపంలోనున్న రాక్షసుడని వివేచించిన లక్ష్మణునితో రాముడు చెప్పేమాటలు. 'చెయ్యి కాల్చుకోవడం' అనే నుడికారం, పురుషులు వచ్చీరాక తిప్పలుపడుతూ వంటచేసు కోవడం అనే అర్థంలో వాడే నుడికారం. దాన్ని రామునినోటితో సహజంగా తెలుగుదనముట్టిపడేట్లుగా పల్కించినాడు విశ్వనాథ. సీత తమ వెంట అడవులకు రాకుంటే తామిద్దరే వండుకోవలసి వచ్చేది. ఏదోకోరక కోరక ఒక కోరిక కోరింది. దానిని తీర్చడం తనవిధియని, అగస్త్యుడు కూడా చెప్పినాడని రాముని సమాధానం.

"వాలి ముక్కునుండి తానూడిపడెననచొక్కక
నాల్గు సంద్రములందు మున్కలుపెట్టు". -యుద్ధ-సంశయ-114.

రావణునికి వానరవీరులందరినీ చూపిస్తూ పరిచయం చేస్తూ సారణుడనే రాక్షసుడు అంగదుని గురించి చెప్తూ పల్కిన మాటల్లో ప్రయోగించబడిందీ నుడికారం. తండ్రిపోలికలు అచ్చుగ్రుద్దినట్లున్నాయి అనే అర్థంలో 'ముక్కు నుండి ఊడిపడినట్లు' అనే నుడికారం, నిర్భయత, నాల్గు సముద్రాలలో ఒక్కజాములో మున్కలు పెట్టడం వంటివన్నీ కూడా అంగదునిలో మూర్తీభవించినాయి. అనే భావాన్ని పైనుడికారంతో ఎంతో సహజంగా వ్యక్తీకరింపజేసినాడు.

"ఉప్పన్నయది తింమనుంటిమని నీయుద్ధాలలో జత్తుము;
అప్పుంబోలిన జీవితంబునకు మాప్రాణములర్పించి నీయప్పుందీర్చె
దమింతఁదృప్తిపడు" (యుద్ధ - కుంభ - 13).

"అతని యుప్పును దిన్నిదానికిన్ ధీనిధులారా! యీఋణము
తీర్చుట - జన్మము చారితార్థ్యమౌ". (యుద్ధ - నిస్సంశయ-22).

'ఉప్పుతిన్నదానికి ఋణం తీర్చుకోవడం' అనే నుడికారం పై రెండుసార్లు ఉపయోగించబడింది. రాక్షసవీరుల్లో యుద్ధంలో నిహతులైనవారు నిద్రించే రావణునకు కలలో కన్పించి తామెట్లాచచ్చారో వివరిస్తారు. వారిలో ప్రహస్తుడు చెప్పిన మాటలు పై పద్యం. రాజైన రావణుడు ఏర్పరచిన భోగభాగ్యాలను అనుభవించి, ఆఋణం తీర్చుకొనడానికై అతని తరపున యుద్ధంచేసిచస్తారట. ఎందరో రాక్షసవీరులు ఇంద్రజిత్తు, కుంభకర్ణుడు, మకరాక్షుల వంటివారు చనిపోయిన తర్వాత యుద్ధం చివరిదశలో మిగిలిన సైన్యాధ్యక్షులను, మంత్రులను పిలిపించి సభచేసినాడు రావణుడు. ఆసభలో రాక్షసవీరులనుద్దేశించి సుపార్శ్వుడు పల్కి మాటలు రెండోపద్యం. రాక్షసరాజైన రావణుడు తననోటితో ఆజ్ఞాపించ లేని దుఃఖోద్వేగంలో ఉన్నాడు. అతడు మనలను పోషించడానికి బదులుగా అప్పుతీర్చుకొన్నట్లు యుద్ధంలో పాల్గొనడంతోనే వాళ్ళజన్మ చరితార్థమౌతుంది. అనే భావాలను పైనుడికార ప్రయోగంతో ఎంతో శక్తివంతంగా ప్రయోగించినారు విశ్వనాథ.

ఈవిధంగా కల్పవృక్షంలో విశ్వనాథ నుడికారాల ప్రయోగంలో అందెవేసిన చెయ్యిగా తన వైశిష్ట్యాన్ని, తెలుగు భాషాభిమానాన్ని చూపి తన కావ్యానికి తెలుగుదనాన్నిసంతరింపజేసినారు.

## 5.4. పలుకుబళ్ళు (USAGES)

పలుకుబడి అంటే పలికే తీరు. ఆభాష మాతృభాషగా కలవారు అలవాటు పడి పల్కినపద్ధతి. తప్పైనా, ఒప్పైనా, సకారణమైనా, అకారణమైనా ఆభాషవారు అట్లే అంటారు. ఇంకొకవిధంగా మార్చి అంటే అర్థం రావచ్చునేమో గాని, ఆభాషాగుణం (భాషాతనం) రాదు. ఏదో పరాయి భాష వాడు మాట్లాడు తున్నట్లే ఉంటుంది. ఈమార్పునిర్దుష్టమైనా, ఆ భాష మాట్లాడే వారికి అది నచ్చదు. కాబట్టే మన పలుకుబడులకు తెలుగుదనం ముద్ర ఉంటుంది. వాటి ప్రయోగం వల్ల తెలుగు తనం స్పష్టంగా కనపడుతుంది. తెలుగువారి హృదయాలకు స్పష్టంగా నాటుకుంటుంది. ఆరూపంగా సంభాషణకుగాని, రచనకుగాని ఒక అందం, రసిసిద్ధి సమకూరుతుంది.

"పలుకుబడి యొదుగు ఒకచిన్న వాక్యమును జెప్పి
పెద్దయర్థమును స్ఫురింపజేయుట మహారచయిత లక్షణము".
(వేయిపడగలు - పుట - 386).

"పలుకుబడులు సాధారణంగా జనసామాన్యంలోనుంచే
వస్తాయి. పాండిత్యంవల్ల ఏర్పడినవి కావు ---- ----
అంతేకాదు ఈపలుకుబడులలో నూటికి తొంబై అయిదు
పాళ్ళు అత్యంత సాధారణంగా అందరూ తెలుగు వాళ్ళ
నోళ్ళకు వచ్చినటువంటి పదహారాణాల తెలుగుమాటలే"
(సాహిత్యోపన్యాసాలు - పుట - 77).10

తెలుగు పలుకుబళ్ళకు అందుకే తెలుగుముద్ర లభించింది. వాటినట్లే వాడుకొని మన పండితులు, కవులు తమ తెలుగుతనాన్ని ప్రకటించుకున్నారు. తమ కావ్యాలకు వన్నె తెచ్చుకున్నారు. పదాలను మార్చి భావాన్ని ప్రకటించినవారికి ఈతెలుగు ముద్రలభించదు. ఆవిధంగా పలుకుబడి తెలుగు ప్రజలలో పుట్టి, తెలుగు దేశంలో వ్యాపించి, తెలుగుజాతీయమన్న గౌరవం సంపాదించుకొని, తెలుగు కవిత్వానికే ఒక అందాన్ని కల్గించింది.

ఈపలుకుబళ్ళు జనసామాన్యంలో నుండి కలిగినవి కాబట్టే వాటిని చక్కగా గ్రహించాలంటే మనకు ఆజన సామాన్యంతో సంబంధం ఉంటే కాని సాధ్యంకాదు. దీన్నే 'లోకజ్ఞత' అని నన్నయ అన్నాడు. విశ్వనాథ కూడా 'లోకమ్ముపీడి రసమ్ము లేదు' అని ఘంటాపథంగా భాషాశక్తిని సంపూర్ణంగా తెల్పినవాడు. పలుకుబళ్ళ స్వభావాన్ని ప్రభావాన్ని పదునుగా వ్యక్తీకరించడానికి, రససిద్ధికి, హృదయాన్ని

రక్షగనున్న మాకులంబుననను బట్టిలోపమని పుట్టగ జేయకు దంజలించెదన్ (బా.ఇ.97) అని వేడుకొంటాడు. వారుకూడా "యేమియున్ మించన్ లేదు ప్రజన్ఘటించెదవు సుమ్మీ! నీవునున్ భూమిపా!" అని హామీ ఇచ్చినారు. వశిష్ఠుడు యజ్ఞకార్య సన్నాహాలను చేయాలని చెప్పుచూ, "పుణ్యపు దలపు పుట్టిన యప్పుడె కార్యరూపమందచ్చుపడంగ జేయవలె! నావయినేదో వికల్పమందినన్ లొచ్చుగు హెచ్చుగున్ దలపులు బని తీర్చుట యుత్తమంబుగున్"-17.అని ఆదేశించినాడు. శ్రీహరి సుతునిగా పొందుటకై అలంకరించు కొమ్మని పల్కే దశరథునితో కౌసల్య సమాధానం చెప్పుచూ "వెన్నుడు వచ్చునేని, యామని పతితెచ్చునేని, నవభూషలు జీరలు దాల్చి యెంత వెన్నుని దనియింతు"-131 అని పల్కడంతో తెలుగు పలుకుబడి పొంగులువారింది. దశరథునితో సుమిత్ర "పట్టపురాణి కొక్కయున్ దనయుడు గల్గుటొక్కటియు, నాకునుగల్గుట యొక్కటా?" అని, ఆమెకు సంతానం కల్గితే అందరికీ కొడుకైతాడు అంటుంది. పై పాదంలో 'కౌసల్యకు కొడుకు పుడితే ఒక్కటి నాకు పుడ్తే ఒకటా!' అనే పలుకుబడిలో, కౌసల్యకు తనకు గల అభేదం, ఆమెపై గల ఆదరాభి మానాలు గౌరవం వ్యక్తమవుతుంది. "ఒకటా!" అనే పలుకుబడిలో అది వేరు! ఇదివేరు! అని భావించవద్దు అనే అర్థంస్ఫురిస్తుంది. కైక 'నాతో నేమగు నాకోసల భూనాయక సుతకు మొదట బుట్టగవలయున్'-138 అనింది. ఏదైనా ఒక పని తను కూడా చేయుచున్నపుడు తనకన్న సమర్థులున్నపుడు చెప్పే పద్ధతి. అందులో రాజు "దీక్షానిధివై వ్రతములాన జననీకు" అన్నాడు. వ్రత దీక్ష తీసుకొని, నిష్ఠామతితో ఉండడం, భక్తి తత్పరతలు కైకలో తక్కువ. అవన్నీ కౌసల్యకే చెల్లు. అందుకే కైక నాతో నేమవుతుంది అని పలికింది.

రోమపాదుని రాజ్యంలోని కరువును వర్ణిస్తూ "వర్షములు పుట్టకయుండిన యంత నంగముల్ చెంగలువై చెడెన్ జినుకు జిక్కిన పాపమునందు బోవకే-(150) ఇది మంచిపలుకుబడి.'చినుకు పడిన పాపాన పోలేదు!'.'పల్కరించిన పాపాన పోలేదు' వంటి పల్కుబడి శక్తివంతమైనది. కనీసం కూడా లేదనే భావాన్ని ఆవిష్కరింప జేయడంలో దీనికిదే సాటి. వారవనితలు ఋష్యశృంగుని తీసుకు వచ్చేందుకు అడవికి పోయినారు. అక్కడివారి మాటల్లో పలుకుబడి చక్కగా ప్రయోగించ బడింది. "-- మౌని వరుండు కీలెరిగినన్ గీడెంచి మేలెంచు మందురు కోపంబుననోసిమిమ్ము నెవరిందున్ బంపినారన్న భూవరునిన్ జెప్పకుడె మేమె వచ్చితిమనన్ బాడానో బీడానో"173. విభాండకుడు విషయం తెల్సికొని ఎవరిక్కడికి మిమ్ములను పంపినారని ప్రశ్నిస్తే మేమే వచ్చినాము అంటే దానివల్ల పాడైనా బీడైనా సరే రాజుపేరు చెప్పవద్దు అనుకున్నారు. పై మాటల్లో నున్న పలుకు బడి హృదయైకవేద్యము. 'గీడెంచిమేలెంచమందురు' 'ఏమె వచ్చితి మన' - బాడానో, అనే పలుకుబళ్ళను ప్రయోగించి రచనకు మంచి ఒడుపు కల్గించి నాడు.

సంగీతం విన్న ఋష్యశృంగుణ్ణి "విని విని, చూచి చూచి, కనులేదుర తీరగ వారిఁజేరి" -80 అని వర్ణిస్తాడు. ముని కుమారునికి కనకమంటే ఏమిటో వివరించడానికి నగలు చూపించినారట. 'భూషణములు చూపించి దాని సంగతి తెలుపన్' -184 అంటాడు.

యజ్ఞంలో తురగాంగాలన్నీ ముక్కమిగులకుండా హుతం చేసినారు. దాని ఫలితంగా అవనీంద్రుపాపము చక్కిలమై వడియమై పిసప్పై చెడింది. -377 అంటే నిశ్శేషంగా హరించుకుపోయింది. అనే భావాన్ని పలుకుబడిలో చెప్పినారు. ఋత్విక్కులకు సర్వస్వం దానంచేసి దశరథుడు 'ఇన్నాళ్ళీ ధర మోసి మోసి బరువైందని' అంటాడు. 'తెఱపి సంప్రాప్తించెను నేటికిన్' అని అన్నీవిడిచి వెళ్ళిపోతున్నాడు. అతనితో బ్రాహ్మణులు మాహోమాలన్నీ, స్రుక్స్రువాలన్నీ ఏం కావాలని ప్రశ్నిస్తారు. ఇదంతా పలుకుబడి మయమే. దేవతలంతా యజ్ఞహవిర్భాగాలకు వచ్చి నారాయణ ఋషిరూపంలో కన్పించిన విష్ణువుతో తమమొరలు చెప్పుకునే సందర్భంలో పలుకు బళ్ళు కొల్లలుగా ప్రయోగించ బడినాయి. మచ్చునకు ఒకటి రెండు. ఇంద్రుడు 'తపములు చేయవచ్చును, వరములు నీయ వచ్చు! నీయ నద రక్కసులు కది యెంత సేపటికిని స్వర్గముపై జూపటే యనంత! ఇప్పుడు టంచు గాదుగదయెప్పటికిన్ స్మృతినుండి పోదునాకు

"రాక్షసాంగనల్ గ్రొవ్వునట్టి యచ్చరలగొంచు జనన్ దన
యూడిగంబుకైఁజివ్వనలాగు ప్రాణములు" - బా.ఇ. 20

"అంట్లు త్రొక్కుట యటంచు బెట్టి అదేమొ గాని
సంతానపుజెట్లనున్ విఱచినారు; మరిన్ దినమేత య్యెననున్
లేనిది బక్కచిక్కినదిలే! తెఱగంటుల గిడ్డితల్లియున్" -బా.ఇ. 21.

"అన్నిటికి కేమి గాని వనజాక్ష" -బా.ఇ. 22

"ఈమహియేరుపడ్డ మొదలెందరు లేరసురుల్? మరేమి
వీడే మొదలా! పురా నముచి వృతుల కన్నను వెళ్ళైబెట్టైనా!" -బా.ఇ. 23

"మాటదక్కదటు లేగిన నైనను, మాదుమాట అట్లుంచు;
తపః ప్రభావ గళితోర్మలు మౌనులు పోయినన్ సరే--". - బా.ఇ.25.

యముడు మొరపెడ్తూ 'విచిత్రమైన వృత్తాంతమునాది; నేను యమునౌటయు నాకు యముండు రావణు డింతకు దక్షిణేశుడను నేనో దశాస్యుడో చెప్పలేను' -35. రావణుని దౌష్ట్యమంతా వర్ణిస్తూ వాని పొగరణచినాడు కార్తవీర్యార్జునుడు అని చెప్పినాడు. ఇదిలోకజ్ఞతకు తార్కాణము. మనలను కష్టపెట్టినవాడు, దుర్మార్గుడు, మనకన్న బలవంతుడైనవానిని ఎవరైనా నిగ్రహిస్తే కల్గే ఆనందం ఇది. దీనిని తెలుగుబడులలో "పొగరంతా అణచినాడులే" అని చెప్పించినాడు.

వాయుదేవుడు, "ఊపిరియాడకుండ దినుచుందురు త్రావుచుందురు ----లేనిచో ఊపిరియాడకుండుట ప్రభూ! దనుజాళి కొ నాకో చెప్పవే" అని వేడుకొన్నాడు. బ్రహ్మ 'నిజమునకొక్కమాట నళినీదళనాభ! సురాళియింక నా ప్రజ పొనరించు దుండగపు రాపిడులోర్వగలేరు' - అవ-52. అక్కడ కుబేరునకు మొదల్ దిక్కులేదు ఇంకమామాట అనవలెను ముకుంద! - అవ.47.

కుబేరుడు స్వయాన రావణుని అగ్రజుడు. అతనిసేవహించదు రావణుడు. 'అతనికే మొదలు దిక్కులేదు. మామాట చెప్పాలా? అనేపలుకుబడిని చక్కగా ప్రయోగించినాడు. కుబేరుడు శివునికి స్నేహితుడైనా తనముగమోటంతో కుబేరుని స్నేహాన్ని వదులుకొన్నాడని సీతతో గర్వంగా చెప్పుకుంటాడు. అతని పుష్పక విమానాన్ని లాగుకున్నాడు కదా!

"నామొగమాట మింబడిఁ బినాకి కుబేరుని మిత్రుజేకొనంగా
మదినెంచడో వనజగంధి! కుబేరుడు నేను జన్మఁ
బినతల్లి పెద్ద తల్లులబిడ్డలము" - అరణ్య - జటా - 68.

పథకమంతా వివరిస్తూ, ఇంద్రునితో బృహస్పతి పల్కేమాటల్లో

"వాలిసెప్పచేతులలోనివారు కీశయూథపతులందఱును
నిప్పుడులుకుములుకుమంచు హరి దించి పైనసామంబు
సేయలేక కైమోడ్పులెట్టిన యేమి ఫలము" - బా.శా. - 67.

"చెప్పుచేతలలోనివారు" "ఉలుకులుకుమంచు" - హరిదించి - అనే పలుకు బడులలో సాయంలేకుండా ఇంతకష్టతరమైన కార్యాన్నిఇక్కడే (హరిని) నిర్వర్తించమని తొందరపెట్టి, తర్వాత నమస్కారం పెడితే ఏమిలాభము ఉండదు. అనే భావాన్ని పొందించి ప్రయోగించినాడు. కౌసల్యా సుమిత్రల బంధం చెప్తూ 'అసలు పూర్వమే మహారాణి నీడ. సుమిత్రయిపుడు మరియు మారిపోయె. నామె యేది తాల్చు నదితాల్చు. నెదిచేయునామె తానుగూడనది చేయు' (బా.అవ.167) అని సహజమైన పలుకుబడిలో వర్ణించినాడు.

రాణుల ప్రసవసమయంలో దశరథుని ఆతృతను వర్ణిస్తూ, "ఉరక తొందర పడెనుర్వీకళత్రుండు" అంటాడు. ఈ పలుకు బడి ఎంత అతికినట్లుగా ప్రయోగింప బడినదో కదా! మంత్రసాని శిశువును గిల్లింది. అక్కడే ఉన్న ఒకకాంత ఆమెను మందలిస్తూ 'మానుము తప్పుడు దాన! పిల్లవాడెంతగనేడ్చునేయునిన' 'యేడ్వడే? యింక ను వడ్ల గింజముల్లంతటి సామి వచ్చె' అని మంత్రసాని సమాధానం. 'రః వడ్ల గింజ ముల్లంతటి స్వామి' ఏమిటి? "నీవారశూకవత్తన్వీ" "పీతాభాస్వత్య ణూపమం" అనే నారాయణ సూక్తంలోని వాక్యానికిది భాష్యం. సాక్షాత్తూ నారాయణు డే శ్రీరాముడు. నివ్వరిముల్లంతటి ప్రమాణంలో బంగారురంగులో మెరు స్తుంటుందని ఆత్మస్వరూపాన్ని వర్ణిస్తుంది పైవాక్యం. దాన్ని ఇక్కడ అనుసంధానించి నాడు విశ్వనాథ.

రాజ కుమారులను ఊయల లోవేసె సందర్భంలో ముత్తయిదువులు సంభాషణంతా తెలుగు పలుకుబడితో ముంచెత్తినాడు. "అనరమ్మయొక్కపాటను యెల్లరకును నినుమడి తాళాలు పడెనటే నోళులకున్' -293 శ్రీరాముని చిలిపి చేష్టలను చూసి మురుస్తున్న కౌసల్యమాటల్లోకూడా 'ఒక్కెడనుండవేమిరా శిశూ! యదిఏమిటి రయ్యా! సేత నీకక్కరలేనిదంచుగలదా!' -332. అయోధ్య ప్రజలకు "ఎగబడిశ్రీరామునే పూటకాపూట గనకున్న బ్రాణముల్" పోతాయట -అవ.352 పై 'ఎగబడి', ప్రయోగం 'ప్రాణాలు పోతాయి' అనే పలుకుబడి ఎంతోరసవంతంగా ఉన్నాయి.

విశ్వామిత్రుడు రామునిపంపమనికోరగా రాక్షసులవివరం తెల్పమన్నాడు దశరథుడు. విశ్వామిత్రుడు రావణుడని చెప్పగానే రాజు 'వాడా! వాడు భీతిప్రధాన యక్షాదిక దేవయోని' -బా.అహ.58. వాడా!వాడు..... అనడం తెలుగువారి పలుకుబడి. అట్లే విశ్వామిత్రుని జనకుడు రామలక్ష్మణులగూర్చి వీరెవరని ప్రశ్నింపగా! గడుసుగా విశ్వామిత్రుడు 'వీరా! వీరు విదేహరాజ!.... యీ రాజన్య కుమారులన్ దొరికి నారెచ్చటనో నాకు' -బా.అ.36. 'అది గాకయు గోపము వచ్చుట లేదు తొంటివలె నాకున్నృపా!' -40. అనే పల్కులతో తెలుగుపలుకుబడి నిండిపోయింది. రాముని పంపనన్న దశరథునితో వ్యంగ్యంగా విశ్వామిత్రుడు 'అవునయ్యా! యవు నిత్తునంటి మొదలీయంతంబు నందీయనంటివి. పోనీ! రఘువంశయోగ్యమగునో నీచేత!' అని విమర్శిస్తాడు.

గౌతమాశ్రమాన్ని సమీపిస్తున్న రామునకు 'అక్కడ' పురుగు కన్పింపదు చుట్టుపక్కలన్-509-అహ. గౌతముడు భార్యను మందలిస్తూ,

"నాతపముట్టులుంచు మదినాదు దరిద్రత చాలనాకు
నీతియు న్యాయమై వెలుగునే సురరాజును కాలిగోటికే" -అహ.536.
"పేదతనంబులోనగల పెక్కువ సత్కుల మందు గల మర్యాద నీవెఱుంగవురా!"

పై రెండు పద్యాలే కాకుండా భగీరథుడు తనవెంటవస్తున్న గంగను జహ్నుడనే ఋషి మింగినపుడు బాధపడే సన్నివేశంలోని పద్యాలలో 'తనకనులకు రాన మ్మహోధుని తనబడి యసలు వచ్చెనో లేదో' అనుకున్నాడు. అంతేగాకుండా శివుడు బ్రహ్మనన్ను మోసం చేయడం ఎందుకు? నీకు గంగనివ్వరాదు పొమ్మంటే 'తలందిడుకొని చేతులన్ మగుడనే యదియేటికో! అనుకొని విలపిస్తాడు' అహ.398-399-400. పై పద్యాలలోని పలుకుబళ్ళ ప్రయోగంలో భగీరథుని ఆవేదన, తపన కన్నులకట్టించినాడు విశ్వనాథ.

రాముని పట్టాభిషేకాన్ని చర్చించేటప్పుడు రాముని సౌహార్దాన్ని ప్రశంసిస్తూ, పురప్రముఖులు 'ప్రేమతో క్షేమమరయు బేరుపేరును మఱిపిల్లపిల్లవరుస' రాముడు పలుకరిస్తాడని పేర్కొంటారు. (అయోధ్య - అభి -23) తన వద్దకు వస్తున్న రామునిపై

అంతస్తులో నుండి చూచిన రాజుకు ఆనందపారవశ్యం కల్గింది. ఎత్తుకొని ముద్దాడాలనుకొన్నాడు. 'కాని తన కాలిచెప్పు రాముని కాల సరిపోవు వయసులో' ఎత్తుకొని ముద్దాడడం సాధ్యంకాక 'అతడు పూనిన యంజలి నంజలించి, యతని యంజలిలో ముద్దులాడెన్నృపతి'-అభి-48. రామపట్టాభిషేక వార్తవిని సంతోషించిన కైకను దూషిస్తూ, దుర్బోధ చేస్తూ మంధర "ఏడ్వవలసిన వేళలో నిట్లునవ్వు దానినిన్గంటి నీ సముద్రాలనడుమ" "ఒక్కదాయాదియె నిప్పుతో సమము" -అభి-118-119 'సముద్రాల నడుమ' అనే పల్కుబడి క్రొత్తది. ఈభూలోకంలో అనే అర్థంలో వాడబడింది. ఆంగ్లంలోని 'Under the Sun' వంటిది. 'పురము పురమెల్ల గదలిపోవుదుమె కుజ్జ'-ప్రస్థాన-75. ఊర్మిళ కూడా అడవికి వస్తానంటే ఒప్పుకోనని రాముడు, లక్ష్మణునితో చెప్పేమాటల్లో ఊరు ఊరెల్ల అడవికి పోతామా! అనే భావాన్నిస్తుంది పై పల్కుబడి.

రాముడు వనవాస గతుడైనాడని తెల్సి రాజు శోకిస్తూ, రాముడు కాల్నడనేగునే! వనినిన్ లీలయు గాగ దిండికిన్ లేని యనాథుడు పోయినట్లుగాన్ "ము.శా.ఆ." అని పల్కుతాడు. తనను తాను నిందించుకుంటూ 'దీనికి గోడలు లేదు,బిడ్డ లేదు' "శనివచోదురంతకుడు",రాముని గురించి "సుకుమారుడు రాముడు మూడు ప్రొద్దులన్ సాధువు" అంటాడు. ఇక్కడ మూడుప్రొద్దులన్ అనే ప్రయోగం ప్రత్యేకమైనది. భూత భవిష్యద్వర్తమానాలలో అన్నివేళలా సమానమైన సాధువర్తన గలవాడని భావం. మూడు కాలాల్లో అనే అర్థంలో 'మూడుప్రొద్దులన్' వాడబడింది.

రామునిభోగాన్ని తల్చుకొని, అంతసుకుమారుడు అడవిలో కష్టాలు ఎట్లా పడతాడోనని దుఃఖిస్తూ- 'మణిపిడి నెమ్మికన్నులు నమర్చిన మారకత వంపుబిళ్ళ పీవన గొని పీచినన్ నిదురవట్టనినాయన' అని పల్కినాడు. దశరథ కౌసల్యలిరువురు రాముని తల్చుకొని ఏడుస్తున్నపుడు వారికి ధైర్యం చెప్పుతూ సుమిత్ర పల్కినమాటల్లో, 'ఆహా! యేమిది యశుభ వ్యాహారములాడె నిద్ద ఱాల్మగలు భళీ!'-ముని-34.

ముద్దు పేరు : లక్ష్మణుని, రాముడు ముద్దుగా 'లచ్చీ' అని పిలవడం పలుకుబడే. (బాల-అహల్య-137), (అయోధ్య-అభి-78), (అరణ్య-దశ వర్ష-284). అరణ్యంలో సీత అలసిపోయింది. చెఱువు కన్పించింది అపుడు,

> "చెఱువు నొడ్డున విశ్రమించెదనుకాదె యనిన జానకి శ్రీరాముడని నయోధ్యవదలి విశ్రాంతికొరకయి వచ్చినావె, యనిన జానకియుట గలదాయుటంచు" - దశవర్ష - 20.
>
> "అవునయోధ్యలో దెలుపియంతనియింతని చెప్పనా" - 21.

పై మాటల్లోని పలుకుబడి నిపుణంగా ప్రయోగించబడింది.

విరాధుని మాటలు ;

"నాపేరేవినలేదా! యీప్రాంతములేల రాకయెవ్వరు మీరల్" దశవర్ష-20.

"ఏలవచ్చుటోరాకరాకే యుర్వీస్థలి యొక్కెడె దొరికెనా--" - 34.

"నరమాంసఖాది పులియన్న రుచి! యచ్చమనుష్య మాంసమెంతయినా రుచో" 37

మొగం వాచింది-మొగం మొత్తింది అనే పలుకుబడులలో"మొగం మొత్తడం అంటే విసుగు కల్గడం. ఒకపనిని అదేవిధంగా చేస్తూనే ఉన్నపుడు కలిగే చిరాకు. మనుష్యులను తినేపులి రుచిగా ఉంటుంది. ఇంక మనుష్య మాంసమే అయితే ఇంకా ఎంతరుచిగనో ఉంటుంది. అనే భావాన్ని సహజంగా పద్యంలో పలుకుబళ్ళలో హృద్యంగా చెప్పడమే విశ్వనాథ ప్రత్యేకత.

రాముడు విరాధునితో చెప్పే మాటల్లో "ఉర్విపైనుండి నీవు నాల్గు కాలాలపాటు--సుఖియగుబుద్ధియున్నవదలరాసీతవదలి నీవలనుపొమ్ము"-56.

శరభంగుడు రామునితో 'తన ఆశ్రమంలో బాధలు లేవని' చెప్తూ "వేరుగా లేవు దోషములు నీ పుణ్యంబున రాఘవా"-దశ-161.

ఇచ్చట 'నీపుణ్యాన' అనే పలుకుబడి ప్రయోగం -

"మౌనుల కూరుచున్న వారిని కూరుచున్నటుల మ్రింగెడు"-175 సుతీక్ష్ణుని ఆశ్రమంలో, ఆశ్రమ బాలకులు రాక్షసుల వల్ల పడే బాధలు చెప్పు సందర్భంలో, ఇదే పలుకుబడి కౌసల్య-కైకేయిలు దశరథుని ఒకరినొకరు ఓదార్చుకొనే సమయంలో "కూరుచున్న యామె కూర్చున్నట్లుగా నిలువు నిలువుగాగ నీరసించి"-ము.శా.-275. అని ప్రయోగించినాడు.

రాక్షసులతో వైరం మంచిది కాదని సీత హితం చెప్తూ అనిన మాటల్లో "నియ్యది చాలనట్లు వెత్తికి గొని తెచ్చుకునయిన తీరున నున్నవి ఈవిరోధముల్" -ద.వ-189. "ఈలేనిపోనివి శిరమ్మున కెత్తికొనవుటయౌనే" - 191. సుతీక్ష్ణుండు రామునితో నగస్త్యునిజూడ బొమ్మనిచెప్తూ,

"నాలుకదాక వచ్చినది నాయనే! మౌని నగస్త్యును జూడబోవేలయని

యెన్నోసార్లు మరియిప్పుడు నీవుగ దెచ్చినావు"-దశ.వ-244.

"ఏపూట పడిన మీరలు నాపూటనే వత్తురంచుననుకొనుచుంటినే" 290

వింధ్యపర్వతం మేరువును మించాలని అనుకుంటూ, "ఏనంత గాకపోయితినా? నేను నేమియో తెలియునుగానిమ్మంచు వింజంబు"-ద.వ. -293. "బ్రహ్మలోక మార్జించినవారు నాసహోదరులు వారికుంత మర్యాద గలదు"-పం.వ-130.

తనపుట్టింటివారి ఘనత చెప్పుకుంటున్న శూర్పణఖ మాటలివి.

"కొడుకులు కొమ్మలు లేరె? భర్తయున్ నీకును లేడే?

నట్టనడికాంతారంబు నందీసతిన్ విడువన్ నాకున్ గాని పుట్టుగతులున్నే!
యుండనీ! పోవనీ!" - పంచ - 137.

తనను కామించమని చెప్పే శూర్పణఖతో రాముని మాటలు;
"పిల్లి ఎలుక మగని బెండ్లాడనేటికి ---- అయిన మగడు కాదోయప్పడంబు"

లక్ష్మణుడు శూర్పణఖకు అపహాస్యం చేస్తూ చెప్పేమాటల్లో కూడా తెలుగుపలుకుబడి ముప్పిరిగొనింది. "ఇదియొక గంతనామెడకునేటికి గట్టి కొనంగ సుప్తదే పదలియయోధ్య నిర్మమత వచ్చితి నిచ్చటనున్న పూట లేనిదియును బూట సీతుమరినెత్తికి నేలకు చేయలేను" -Ibid-161. అట్లే శూర్పణఖ రాముని నిష్ఠూరపు మాటలకు నొచ్చుకుంటూ పలికే మాటల్లో కూడా పలుకుబడిని గుర్తించవచ్చు.

"నాకాకోపము వచ్చెబా? యుదియు నిన్నా ఓరెవముంజేయుటా! రంహాంతాలపు మాటలేమిటికి?" (Ibid-150).

దూషణుని చావును వర్ణిస్తూ, "వాడబ్రతికిన బతుకేమి? వాడచచ్చినచ్చి చావేమి? -- అట్టిచావునొకగొడ్డు చావునుఁ జావనిచ్చె" -390. ఖరుడు యుద్ధానికి వచ్చునపుడు అపశకునాలుఎదురవుతాయి. వాని అహంకారాన్ని వర్ణిస్తూ, "ఎవడో యల్పిష్టునకు నశివమో శివమో మరేను శీఘ్ర కరతలోద్భవ గాఢచపేట గళిత నవగ్రహుండ; నాకు బుట్టునా యశుభంబుల్" -పంచ-312.

ఖరాది రాక్షసులు మహా భయంకరంగా రామునిపై యుద్ధానికి వస్తూంటే ప్రకృతి స్తంభించింది. ఆవిషయం చెప్పుతూ, 'కిక్కురుమనలేదప్పుడు నొక మహా ఘాతమైన సురిసిన వేల్పులబ్రుక్కురి' అంటాడు. - 317.

## సంస్కృతీకరణ:

"ఆకంఠంబుగ మెక్కినట్టి మునిరాజానేక మాంసంబులన్
నీకంఠంబును గత్తిరించినిదిగో నీచేత గ్రక్కించెదన్".

ఖరునితో రాముని పల్కులు. పైన పల్కుబడి సంస్కృతీకరణం జరిగింది. 'గొంతుదాకా మెక్కిన (తినిన)' అనే పల్కుబడిలో 'ఆకంఠంబున' (గొంతు వరకు అనేపదం సంస్కృతీకరించబడింది.) 'మెక్కిన' యథాతథంగా ఉంది. 'నీచేత గ్రక్కించెదన్' అనే పలుకుబడి సహజంగా వాడబడింది. ఇటువంటిదే, శత్రుఘ్నుడు మంథరను శిక్షిస్తూ, 'తిన్నదిక్రక్కించెద దుష్టన్ నిన్నుగుజ్జ' - అయోధ్య-ము.శా. -511. అంటాడు. 'లోకం గొడ్డుపోయిందా!' అనేపలుకు బడిలో సగం సంస్కృతీకరించబడింది. "వంగవారికింతటి యిలాతలవంతయు గొడ్డుబోయెనే" -అరణ్య-పంచవటి -152. 'ఇలాతలం' అనే సంస్కృతీకరణ వల్ల పలుకుబడిఇవ్వాల్సినంత స్ఫూర్తినివ్వదు.

అట్టి దేమరి యొకటి. 'నెత్తికి తెచ్చుకోవడం' అనే పలుకుబడిని 'శీర్షమ్మున కెత్తికోనవుటయౌనె' అని సంస్కృతీకరించడంవల్ల సద్యఃస్ఫురణంగా భావం తట్టదు. 'నెత్తిననోరు పెట్టుకొని చెప్పడం' అనేపలుకుబడి కూడా 'నాశిరమున నోరుబెట్టుకొని చెప్పినన్నైనను'(అయోధ్య -ము.శా. -460) గా మారింది.

## పలుకుబడి మార్పు:

సీతారామ కళ్యాణానికి తరలివెళ్ళే ప్రయాణ సన్నాహంలోని అయోధ్య ప్రజలను వర్ణిస్తూ, స్త్రీలందరూరాత్రంతా నిద్రపోకుండా పెట్టెలు సర్దుతున్నారని మొగవాళ్ళు ఒక "కునుకుతీసినారు" అనే పలుకుబడిని మార్చి 'ఒక్క గుఱ్ఱుతీసిన' అనిప్రయోగం - బాల - ధను - 338.

అట్లే తాటక వధానంతరం అడవిలోని జంతువులు, పక్షులన్నీ సుఖంగా నిద్రించినాయని చెప్పుతూ 'కంటినిండా నిద్రపోవడం' అనే పలుకుబడిని మార్చి 'కుక్షికి నిండుగా నిదురకుంబడె' అని ప్రయోగించినాడు - బా.అహ.152. 'కడుపునిండా తిని, కంటినిండా నిద్రపోవడం' అనే పలుకుబడి పై మార్పులకు లోనయింది. 'రాత్రిరాత్రంతా' అనేపలుకుబడిని సంస్కృతీకరించి "అలయామిని యామినియెల్ల" గా మార్చినారు (బా.ధను.273).

'తిండిలేక చిక్కి సగమైనావు' అన్నది 'నిమునోరెము లేకసగంబు జేసె' గా మార్పు అయింది - (అవ.జటా.34).

"మగవానివైతే పారిపోకుండ నిల్చు" అన్న పలుకుబడి 'పోకునీవు నిక్కముగ పురుషుడౌదువ యేనినిల్చు', "నోరూరడం" వంటి పలుకుబడులు మార్పు కులోనై 'త్రావగా వదన మూరుచున్నది రాక్షసేశ్వరా' (యుద్ధ-కుంభ-265) గామారింది. 'వదన మూరడం'-వదనం-ముఖం-నోరు సమానార్థాలా? ఒకవేళ అయినా 'నోరూరుతుంది' అనే స్ఫూర్తి కలుగదు కదా! అటువంటిది మరొకటి 'రాత్రిపడె'-213 అనే పలుకుబడి 'బవలు మొదలు రాతిరి పడెడు వరకు'- యుద్ధ-నిస్సంశయ-365. 'చీకటి పడింది'-'రాత్రయింది' అనేవి వ్యవహారంలో ఉన్నపలుకుబళ్ళు. కాని విశ్వనాథ రాత్రి పడె అని ప్రయోగించినాడు. ఈమార్పువల్ల భావానికి ఝుడిటి స్ఫూర్తిరాదు.

ఇట్టివి కొన్ని మార్పులున్నప్పటికీ విశ్వనాథ దాదాపు తెలుగు భాషలోని పలుకుబళ్ళన్నీ తన రామాయణంలో విరివిగా ప్రయోగించినాడు. ఇంతగా తన దాకా వ్యాప్తిచెంది, అభివృద్ధిని చెందిన తెలుగు భాష నంతటినీ తన కావ్యంలో ప్రయోగించి నాడు. తెలుగుభాషా పరిణామాన్ని, ప్రయోగాన్ని నిర్ధారించవచ్చు. వెయ్యేండ్ల తెలుగు భాషకు ఒక ప్రామాణిక కావ్యంగా రామాయణ కల్ప వృక్షాన్ని నిరూపించవచ్చు. తిక్కన తర్వాత తెలుగుభాషకు సేవజేసిన కవులలో ఎన్నదగిన వాడు విశ్వనాథే. అగ్రతాంబూలం ఆయనదే.

## 5.5. దేశ్యపదాలు

"ప్రాంతీయశబ్దాలు అని తోసివేయడం గ్రాంధిక భాష చేయదు ఆవిషయంలో గ్రాంధికభాష భాషా వైశాల్యం పరిగణించిందన్నమాట. అట్లే తప్పుపట్టుకుంటే వాడుక భాష తనవైశాల్యం సంకుచిత పరచుకుంటుంది అని అర్థం. ప్రాంతీయశబ్దాలు భాషాదేవి విస్తారమైన తనువు అవి తీసివేస్తే ఆవిడ గుజ్జు అయిపోతుంది". -(గ్రామ్యమా! వాడుకభాషా!) వ్యాసాలు - 157. 10

తెలుగుభాష మాట్లాడేవారిలోనే ఒక్కొకప్రాంతంలో ఒక్కొక అర్థంలో కొన్ని పదాలు వాడబడుతుంటాయి. అవి వేరే ప్రాంతంలో కొన్ని మార్పులకు లోనైవాడబడుతూ ఉండవచ్చు. లేదా వాడుకే లేకపోవచ్చు. తత్సమ తద్భవాలు కాని ఇటువంటి ప్రాంతీయ శబ్దాలనే దేశ్యపదాలుగా పేర్కొనవచ్చు. ప్రాంతీయంగా వ్యవహారంలో ఉన్న తేడానుబట్టి వీటినే మాండలికాలుగా వ్యవహరిస్తాము. భాషాపరిశోధకులు తెలుగునాడును నాలుగు భాషామండలాలుగా విభజించినారు. అవి.

1. పూర్వమండలం : (శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు).
2. దక్షిణమండలం : (రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు).
3. ఉత్తరమండలం : (తెలంగాణా ప్రాంతము).
4. మధ్యమండలం : (ఉభయగోదావరులు, గుంటూరు, కృష్ణాజిల్లాలు).

ఈ మండలాలలో వ్యవహారంలోనున్న పదకోశాన్నంతా విశ్వనాథ సంగ్రహించి సందర్భోచితంగా వాడుకున్నాడు. అందుకే అది ఆంధ్రదేశమంతా వ్యాపించిన దేశసామాన్యభాషతో ఒప్పారుతుంది. అన్నిమండలాలలో నిత్య వ్యవహారంలో నుండే పదాలను విశ్వనాథ విరివిగా ప్రయోగించినాడు. నీటిలో కొన్ని ఇక్కడ పేర్కొనబడినాయి.

| కాండ | ఖండము | పద్య సంఖ్య | పదము | అర్థము |
|---|---|---|---|---|
| బాల | ఇష్టి | 5 | ఉద్ది | ప్రత్యర్థి |
| - | - | 53 | మచ్చు | అటక |
| - | - | 85 | అంకెకు | దగ్గరకు |
| - | - | 87 | బెట్ట | ఎండిపోయిన |
| - | - | 151 | వరద | ప్రవాహం |
| - | - | 153 | కురుపు | పుండు |
| - | - | 160 | ప్రముక | పరిపాట్లు |
| - | - | 167 | తేప | సారి,మాడు |
| - | - | 206 | ఉలిపి | అల్లరి |
| - | - | 218 | అసలు | బురద |

| | | | | |
|---|---|---|---|---|
| – | – | 286 | పుట్టి | ధాన్యం కొలత |
| – | – | 336 | కస్తిగ | కష్టంగా |
| – | – | 360 | ఎడము | దూరంగా |
| – | – | 393 | యుద్దము | ద్రవంకొలత |
| బాల | అవతార | 83 | చూరు | వాకిలిపైభాగం |
| – | – | 97 | సొదీ | మంటి |
| – | – | 164 | ఆదలుతీర | అదమరచి |
| – | – | 298 | బోకి | వృద్ధుడు |
| – | – | 362 | గుదె | గుదియ |
| బాల | అహల్య | 50 | బొట్టె | పసివాడు |
| – | – | 246 | తడీ | బాధ |
| – | – | 382 | తెమల్చికొని | ముగించుకొని |
| – | – | 443 | మట్టం | తగినంత |
| – | – | 443 | అగడుగుడిచి | బాధపడి |
| – | – | 454 | పడె | అల |
| బాల | ధనుస్సు | 7 | పేని | పేమంట, అల్లుట |
| – | – | 22 | అయిపులేడు | కనిపించకుండా పోవుటం |
| – | – | 197 | పంచ | ప్రక్కభాగం |
| – | – | 336 | తారు | కందెన |
| – | – | 448 | వాయ(వాయి) | విడత |
| బాల | కల్యాణ | 30 | వాయి | వమాట |
| – | – | 164 | గుత్త | కౌలు |
| – | – | 196 | వెట్ట(యెట్ట) | అధికఉష్ణం |
| – | – | 205 | అప్పచ్చి | దగ్గరకునొక్కబడిన |
| అరణ్య | దశవర్ణ | 16 | దడి | – |
| – | – | 151 | పొపిడన్ | తిరుగుమోతపెట్టు |
| – | – | 171 | కొంతమట్టుకు | కొంతవరకు |
| – | – | 266 | కలగుండుపండు | దిక్కుతోచని |
| అరణ్య | దశవర్ణ | 277 | కొసాకు | చివరకు |
| – | – | 346 | గరుజా | ఖర్మపట్టడం |
| అరణ్య | పంచవటి | 18 | కువాడము | గేలి చేయడం |
| – | – | 59 | గవుసెన | గోనెసంచి |
| – | – | 93 | మండిగ | గడప |
| – | – | 151 | అగడు | అల్లరి |
| – | – | 218 | కస్పగ | కసితో |
| అరణ్య | మారీచ | 11 | పాటిరేవు | – |
| – | – | 11 | పారుటీత | – |

| | | | | |
|---|---|---|---|---|
| – | – | 42 | ముంగి | – |
| – | – | 108 | సూడు | పగ |
| – | – | 111 | పాముకొను | తిను |
| – | – | 169 | ఎగకొలుపు | రెచ్చకొట్టు |
| – | – | 172 | పోరడు | పిల్లవాడు |
| – | – | 173 | పోరగాడు | ,, |
| అయోధ్య | మునిశాప | 379 | లొచ్చు | తక్కువ |
| – | – | 402 | గుంజాటన | సందిగ్దము |
| – | – | 431 | రద్ది | కొడవ |
| – | – | 548 | తియ్యపడిరి | సంతోషించిరి |
| అయోధ్య | పాదూ | 153 | కుఱుమట్టంబగు | – |
| – | – | 160 | బడుగుబాపడు | బీదబ్రాహ్మణ |
| – | – | 160 | పూబ | నవ్వుంపకుండు |
| – | – | 181 | చెల్మ | నీటిచెలిమ |
| యుద్ధ | కుంభకర్ణ | 350 | బొసకపీయును | జారిపోనీయును |
| – | – | 20 | చెర్లాటలు | – |
| – | – | 200 | లేకి | నీచమైన |
| – | – | 243 | కక్కసించు | అసహ్యించు |

## 5.6. ఊతపదాలు

వ్యావహారికంగా మాట్లాడేటప్పుడు కొన్ని ఊతపదాలను 'కాని – అంటే – ఏమో – మరి' వంటివి వాడుతుంటారు. వాటివాడకం వల్ల తెలుగు భాషా వ్యావహారికత ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. అంతేగాకుండా భావానికి స్ఫూర్తి కల్గుతుంది. విశ్వనాథ తన అవతారికలో చెప్పుకొన్నట్లుగా 'జాతి మాట్లాడునట్లైవడి' తన భాషా ప్రయోగం ఉంటుంది కాబట్టి కొన్ని ఊత పదాలను విరివిగా వాడినాడు. వాటిని వాడడం వల్ల వాక్యంలో వ్యావహారికతను ఎట్లా సాధించినాడో స్థాలీపులాక న్యాయంగా చూపించబడుతుంది.

### 1. మరి :-

"మఱి యిది బాగుగా గలదు" (ఇది మరీ బాగుంది) – అయో–ముని–492
"నీతో జదివితి మరియును నీతోనాడితి" (నీతో జదివినాను మరి నీతో ఆడినాను)
"మానవులకున్ శ్రేయంబు కాదా! మరిన్" (మనుష్యులకు మంచిది కాదామరి)
"మరియు వాడువచ్చు" (మరి వాడొస్తాడు) – యుద్ధ–ఇంద్ర–315
"మరి వారేలా చనన్ వారిపై" (మరి వాళ్ళుమీదకు వాళ్ళెందుకుపోవాల) ఇంద్ర–256
"మరియున్ గార్ముకవిద్యన్ గురువును నేనగుదు (మరియు బాణ విద్యలో గురువును నేను)
"మరియు జచ్చిన నేమి చావకున్ననేమి?" (మరి ఛస్తే ఏమి చావకుంటే ఏమి) –125

"అతని యెడందన్ ప్రక్షాళింతున మఱిన్" (వాని రొమ్ము చీలుస్తా మరి)-166

"సాగరంబు లేదు చీకటి లేదు మఱియు మన్ను లేదు వారె కలరు".

(సముద్రం లేదు చీకటి లేదు మరి మన్ను (కూడా) లేదు)-యుద్ధ-ఇంద్రజిత్-214

"సిరిగైకొన్నది చాలక యపకృతుల్ సేయంగజొచ్చెన్ మఱిన్ మఱి"

(మరీమరీ అపకారాలు చేయసాగినాడు) - యుద్ధ-ఇంద్రజిత్-244

"మఱి వదనంబునందు గళమాయదు వెచ్చదనంబు

మేనునం గొఱవడ దెందుల కిట్టులను కొందు" -యుద్ధ-ఇంద్రజిత్-257

(మరి మొగంలో కళమాయదు ఒంటిలో వేడి తగ్గదు ఎందుకిట్లనుకోవడం)

"కన్నులు నమ్మగ రాక యున్నవి మనసేమొనమ్ముచున్నది మరలన్"

(కండ్లు నమ్మడంలేదు కాని మనసేమో నమ్ముతుంది మరి)

"జిమ్ముడు మరియు తెలియునప్పుడు మీకు" - యుద్ధ-కుంభ-286.

(చిమ్మండి మరి తెలుస్తుంది మీకు)

"వేరొక్క చాపమ్ము మరియు వేరొక చాపమ్ము మరియు వేరొక చాపంబా"

(వేరే ధనుస్సు మరి వేరే ధనుస్సు మళ్ళీ వేరేధనుస్సు) - యుద్ధ-కుంభ--116

"అంబుదదేహ! మఱీవు పోయినన్" - అయోధ్య-ప్రస్థాన-

"మఱిన్ పీనికంతావిద్ధంబుగ గాలితో గదలకుండన్ నొక్కెదన్ నేనునున్"

"ఆయనయెక్కడ మఱి మఱి యీయన యెక్కడ" -కిష్కింధ-అన్వే-175

## 2. కాని :-

"గాథలు రెండు చెప్పి యివి గాని యుషర్బుధు గూర్చి పాడుమ" బాల-ధను

"ఎవరయ్యా రఘురామచంద్రులకు గానీ యస్త్రవిద్యాగురుల్" బాల-అహ

"వగతురే లోకమందలి వారుగాని" అయోధ్య

"ఎందుగాని వింటమో" అయో-ప్రస్థాన - 44

"నినుదోకోని య్యైన గానిపోమే యని వారలు వగచుచుండిరి" అయో-అనసూ-8

"పాపమో మొసలి కానీ మంచిది" అయో-అవ-43

"అదికాదు కాని తల్లీ యిదిచెప్పుము" అయో-అవ-107

"మదినూహింపగా వేయిమార్గముల్ మనలునేగాని" కిష్కింధ-నూపుర-209.

## 3. అంతే

"మీరనన్- మీ మాంసంబు భుజిక్రియాంతర సినామృష్టంబగున్ నంజుకున్"

"మీరనిన్ - బురుషసత్తము లాశ్రితావనుల్" - కిష్కింధ

"వనమున్న బహుదోషమతివ" -అయోధ్య-ప్రస్థాన-31

## 4. ఏమో

"ధరాజాతన్ నిమేషంబు నీవేమో వీడకయుండవలెనయా" అరణ్య-మారీచ

"ఎవరునెవరిని తెచ్చిన దేమొలేదు" కిష్కింధ -

## 5. ఒక

విశ్వనాథ సాధారణంగా సంఖ్యావాచకాలముందు ఒక అనేపదాన్ని ఊతపదంగా ఉపయోగిస్తాడు. కొన్ని ఉదాహరణలు.

"ఒక వందవాలిమేఘప్రకరంబులకు" - బాల-అవతార-71
"ఒకయేబదిమంది" - అయోధ్య -
"ఒక మూన్నాళ్ళకుముందు సర్వము సుఖజ్యోత్స్నామయంబైన" అయోధ్య. ప్రస్థాన
"ఒకవందక్రతు ధ్వంసములకు" -అరణ్య-పంచవటి-372
"ఒకవందయంగదులు మామక దుఃఖము బాపలేరు" -కిష్కింధ-గజపుష్పి
"ఒకపదివేల ఏనుగులకుండిన యంత బలంబుగల్గు" సుందర-పూ.రాత్రి-10.
"ఒకవంద కాగడలవి" - సుందర - ప.రా.113
"ఒకవంద పాముల" - యుద్ధ-నిస్సంశయ-295.

## 5.7. పద బంధాలు (COMPOUND WORDS)

విశ్వనాథ తనకున్న భాషా స్వామ్యాన్ని బహుముఖాలుగా ప్రదర్శించినాడు. కల్పవృక్షంలో అందుకే కొన్ని పదబంధాలను పూర్వకవులవాధారంగా, కొన్ని తనే కల్పించి తయారుచేసుకున్నాడు. వాటిలో కొన్నింటిని ఇక్కడ పేర్కొనవచ్చు.

| | |
|---|---|
| అల్లుమౌని | బాల.ఇష్టి-211; బాలఃధను-346 |
| చిన్నసుకరపాలజున్నుగడ్డ | బాల-ఇష్టి-213 |
| బంధు సముద్రులు | బాల-ఇష్టి-303(తిరుపతి వేంకటకవులది) |
| అల్లువాడు | బాల-ఇష్టి-304 |
| చిత్రికబెట్టి | బాల-ఇష్టి-356 |
| గాలిపెళ్ళ | బాల-అవతార-105 |
| సిమసిమలాడు | బాల-అవతార-109 |
| కన్నులనుగొట్టు | బాల-ఇష్టి-51 |
| మేల్వరవ | బాల-ఇష్టి-151 |
| కుళ్ళమౌని | బాల-ఇష్టి-163 |
| నాథమౌని | బాల-ధను-90 |
| విప్పుగు ఊమ్ముగా | బాల-ధను-184 |
| పేడురేగగా | బాల-ధను-243 |
| చెట్టంత విల్లు | బాల-ధను-418 |
| సాపడి | బాల-ధను-463 |
| కమ్మలూవిముసరై | అరణ్య-ద.వ-2 |
| కొల్లయిడి | అరణ్య-ద.వ-34 |
| చాపచుట్టుగా | అరణ్య-ద.వ-308 |
| తలగొగ్గి | అరణ్య-ద.వ-317 |

| | |
|---|---|
| పాలదుత్త | అరణ్య-ద.వ- |
| పిడికిలి కొలది | |
| గగురెత్తుమేనులు | అరణ్య-ద.వ-381 |
| గుమ్ములకట్టి | అరణ్య-ద.వ-384 |
| కన్యాజరన్ | అరణ్య-పం.వ-18 |
| దుఃఖవేళ | అరణ్య-పం.వ-64 |
| మంచుపెడ | అరణ్య-పం.వ-65 |
| మెత్తనిలజ్జ | అరణ్య-పం.వ-81 |
| నిండుప్రేమ | అరణ్య-పం.వ-70 |
| కనులంటబొడిచె | అరణ్య-పం.వ-101 |
| కోర్యాపండుతొన | అరణ్య-పం.వ-105 |
| కాంతాళపు మాటలు | అరణ్య-పం.వ-147 |
| బూనక్కిమాటలు | అరణ్య-పం.వ-191 |
| గుంటయాలోచనలు | అరణ్య-పం.వ-191 |
| పట్టిగొడ్లు | అరణ్య-పం.వ-316 |
| చిట్టెముకట్టె | అరణ్య-పం.వ-361 |
| గొడ్డుచావు | అరణ్య-పం.వ-390 |
| వెదావెద | అరణ్య-పం.వ-409 |
| బొద్దపుర్వు | అరణ్య-మారీచ-68 |
| పైడితల్లి | అరణ్య-మారీచ-287 |
| ఆహో పుట్టించె | అరణ్య-జటాయు -65 |
| ఐపానవాలు | అరణ్య-జటాయు -81 |
| ఎడదకుగొట్టి | అయోధ్య-ప్రస్థాన -48 |
| పితాళ్ళు | బాల-అహల్య-273 |
| బిట్టబిళ్ళుగా | బాల-అహల్య-439 |
| అదవదించు | బాల-అహల్య-439 |
| రివరివల్ | అయో-ము.శా-60 |
| బ్రయ్యివెట్టు | అయో-ము.శా-105 |
| బ్రయ్యిపడలేను | అయో-ము.శా-115 |
| (రాత్రి) గడ్డుగాబలిసె | అయో-ము.శా-163 |
| వంకర తలపుల్ | అయో-ము.శా-408 |
| తియ్యపడిరి | అయో-ము.శా-518 |
| ఇంచదు | సుందర-పరరాత్రి-73 |
| (ఇంపు కల్గించదు) | |
| రక్కసపట్టు | యుద్ధ-సంశయ-125 |
| (తిక్కన ప్రయోగం రక్కసతాల్మి) | |

| | |
|---|---|
| గడ్డురేయి | అయో-ప్రస్థా-466 |
| అగ్ని పని | అయో-అన-187 |
| అగ్ని మంట | అయో-అన-200 |
| గండు గాలులు | అయో-ప్రస్థా-34 |
| గండు వృక్షములు | అయో-ప్రస్థా-35 |

## అధస్సూచికలు

1. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక - సం. 45 - విశ్వనాథ
2. విశ్వనాథ అసంకలిత సాహిత్యం(వ్యాసములు) - విశ్వనాథ
3. కావ్యానందం పు. 161 - విశ్వనాథ
4. విశ్వనాథ శారద 1. పు. 280 జి.వి. సుబ్రహ్మణ్యం
5. తెలుగు సామెతలు. పీఠిక - తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ 1984
6. ఆంధ్రుల జానపద విజ్ఞానము పు. 178 - ఆర్వీయస్. సుందరం
7. పదబంధ పారిజాతం (ప్రథమ సంపుటి)- పీఠిక సాహిత్య అకాడమీ 1959.
8. తెలుగు నుడికారము పు. 53
9. విశ్వనాథ సాహితీ సమాలోచనం- యువభారతి ప్రచురణ 1995
10. విశ్వనాథ అసంకలిత సాహిత్యం (వ్యాసాలు) పు. 157 - విశ్వనాథ.

★★★★★

# ఆరవ ప్రకరణం

# వాక్య గతమైన తెలుగుదనం

## 6.1. వాక్యం-నిర్వచనం

మనభావాలను వ్యక్తీకరించడమే భాషకున్న పరమ ప్రయోజనం ఈవ్యక్తీకరణ వాక్యరూపంలో ఉంటుంది. ఒకసంపూర్ణభావాన్ని తెల్పగల్గే పదాల క్రమమే వాక్యం. కొన్నిచోట్ల ఒక్క పదమే సంపూర్ణ భావాన్నిస్తుంది. అప్పుడదే వాక్యంగా వ్యవహరింపబడుతుంది. భాషాశాస్త్రవేత్తలు వాక్యాన్ని ఎన్నోరకాలుగా నిర్వచించి నారు. వ్యాకర్తల నిర్వచనాలు కొన్ని పరిశీలిస్తే వాక్యమంటే ఏమిటో తెల్సుకోవచ్చు.

'వాక్యం సాద్యోగ్యతాకాంక్షా2 సత్తియుక్తాః పదోచ్చయః'
-సాహిత్యదర్పణం-2 పరిచ్ఛేదం-1 కారిక. 1

యోగ్యత- ఆకాంక్ష- సన్నిధి గల పదముల సముదాయమే వాక్యమని అర్థం. 1. యోగ్యత-అర్థాబాధము. అర్థమునకు భంగలేకుండడం 2. ఆకాంక్ష- పదానికి ఉద్దేశింపబడిన అర్థాన్నిచ్చే శక్తి లేకపోవడం. 3. సన్నిధి:- పదాలను అవిలంబనంగా (జాగులేకుండా) ఉచ్చరించడం. దీన్నే ప్రౌఢవ్యాకర్త తెలుగుచేసి నిర్వచించినాడు.

"వాక్యంబునా యోగ్యతాకాంక్ష సహితంబగు అర్థము
గల ఆసత్తి యుక్తపదసముదాయము" ప్రౌఢవ్యాకరణం-వాక్య.సూ-1. **2**

దీన్నే వివరిస్తూ విషయబోధకమైనది వాక్యమని, విషయమంటే తెలియ దగిన అంశమని చెప్పినాడు. శాస్త్రీయనిర్వచనాలు ఎట్లున్నా భాషలోని ప్రధానాంశం వాక్యం. పదజాలం ఎన్నోవిధాలుగా కలిసి వివిధవాక్యరీతులు ఏర్పడుతాయి. భాషలో ఎక్కువస్థైర్యంగల అంశంకూడా వాక్యమే. వివిధ మాండలికాలలో గాని, ప్రాచీన అర్వాచీన భాషల మధ్యగాని పదజాలంలో కన్పించే భేదం, వాక్యంలో కన్పించదు. పదజాలంలో వచ్చినంత తొందరగా మార్పు వాక్యంలో రాదు. వాక్యవిన్యాసమే భాషకు ప్రాచీనతా నవీనతలను ఆపాదిస్తుంది. భాషకు భాషాతనాన్నిచ్చేది వాక్యమే. వాక్యంలో పదాలు కూర్చే క్రమం దేశీయంగా, జాతీయంగా ఉంటే భాషవ్యావహారికమవుతుంది. కేవలం పదాలే భాషకావు కదా! వాక్యవిన్యాసమే భాషాతనాన్ని పట్టియిస్తుంది. దీన్నే విశ్వనాథ చెప్పుకున్నాడు.

"తెలుగనగా వేయి తెలుగుమాటలను కూర్చుటకాదు వాక్యవిన్యాసము అన్వయము దేశీయోక్తి పలుకుబడి తెలుగుగానుండుట-----ఇట్టి పలుకుబడి గల పద్యాలు నాకావ్యాలనిండ ఉన్నవి. నావచన గ్రంథములలో తెలుగుదేశపు పలుకు బడిఅంతయుకలదు" నాగొప్పరచన - విశ్వనాథ అసంకలిత సాహిత్యం.1.పు-263. **3**

కాబట్టి విశ్వనాథ తన రామాయణంలో వాక్యంలో తెలుగుదనాన్ని అంటే తెలుగు వారు మాటలాడేటప్పుడుండే ఒడుపు, గడుసుదనం, కాకువువంటి అంశాలు పరిశీలించ బడతాయి. అదే గదాతెలుగు భాషలోఉండే సొగసని విశ్వనాథే చెప్పు కున్నాడు.★ అంతేకాని వ్యాకరణ భాషా సూత్రాలను విశ్వనాథ వాక్యవిన్యాసానికి పట్టించి లక్ష్య లక్షణ సమన్వయం చేయడంకాదు. వ్యవహారంలో ఉండే వాక్య విన్యాసాన్ని అమోఘప్రతిభతో ఛందస్సులో నిబద్ధించడంకూడా భాషావ్యావహారి కతకు కారణం. అందుకే విశ్వనాథది 'వ్యవహారభాష' అయింది. ఈ అంశాన్ని పరిశీలించడమే ప్రస్తుతాంశం. పరిశీలకులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినారు.

"ఆధునికాంధ్ర కవులలో ఈనాటి వ్యావహారిక విన్యాసాలను కవిత్వభాష లోనికి ఎక్కువగా దిగుమతి చేసిన వ్యక్తి విశ్వనాథ. అందుకే ఆయన కవిత్వభాష వ్యావహారిక భాష".

- విశ్వనాథకవిత - వ్యావహారిక భాష.(తిరుపతి వ్యాసాలు- పు - 95).

---

★ అసలు తెలుగు భాషలో నున్న సొగసేమిటి? గడుసు దనం, అక్షేపణ, వెక్కిరించడం, హాస్యరసం, కాక్వాక్షేపం. వీటికి తెలుగు భాష పుట్టినిల్లు.

తెలుగు సామెతలు. పీఠిక - 3వ ప్రచురణ 1986.

కల్పవృక్షంలో విశ్వనాథ వాక్యవిన్యాసంలోని వ్యావహారికతా ముద్రను, తద్వారా పఠితకు గల్గే అనుభూతిని వివేచిద్దాం! ఎందుకంటే పాఠకుడి అవధాన్ని అరికట్టి ఆకర్షించడానికి పూనుకొనే కవి వ్యవహారంలో లేని పాతమాటలను, విజాతీయ పలుకుబళ్ళను పరిహరించి వ్యవహారంలో ఉండే వాటినే స్వీకరించి, తన రచనలో నిబద్ధిస్తాడు కనుక.

## 6.2. కల్పవృక్షంలో వాక్యం - తెలుగువారి ఒడుపు.

రామాయణ కల్పవృక్షంలో వాక్యనిర్మాణం తెలుగు వారి నిత్యవ్యవహార పద్ధతికి దగ్గరగ ఉంది. తెలుగువారు మాట్లాడే పద్ధతిలోనే ఈకావ్యంలోని పాత్ర లన్నీ మాట్లాడుతాయి. తెలుగుదనానికి ఈలక్షణమే చాలావరకు తోడ్పడు తుంది. మహాభారతం తర్వాత ఈలక్షణాన్ని పరిశ్శతంగా ప్రయోగించిబడిన కావ్యం ఇదే! తెలుగువారి వాక్యవిన్యాసంలోని ఒడుపును చూపేందుకావ్యమంతా ఉదాహరణే. కొన్ని ముఖ్యఘట్టాలలోని వాటిని పేర్కోవచ్చు.

విశ్వామిత్రుడు రామలక్ష్మణులను తనవెంట యాగరక్షణకై పిల్చుకొని పోతూ, వారికి ఉల్లాసం కల్గేందుకు ఎన్నెన్నో కథలు చెప్తాడు. తనకథాకథనంలోని ప్రతిభను విశ్వనాథ ఈ సందర్భంలో ప్రదర్శిస్తాడు. కథ ఎత్తుగడ, నిర్వహణ, ముగింపు, మధ్యమధ్య శ్రోతలను హెచ్చరించడం, సంబోధించడం, సరస సల్లాపాలు, ముచ్చట్లు ఎన్నో ఉంటాయి. అంతేకాకుండా రామలక్ష్మణులను తన వెంట పంపేందుకు దశరథుడు చాలా కష్టపడినాడు. అందుకై విశ్వామిత్రుడు వారిని ఎంతో గోముగా, వాత్సల్యంగా చూచుకుంటాడు. వారికెంతో చను విస్తాడు. సాగరుల కథను ప్రారంభిస్తూ,

" అసలు కథజెప్పెదను వినుడంచు మౌని పుడమి పడతికి బెట్టిన పునుగు బొట్టు
కలదయోధ్య యటన్న చక్కని పురంబు మీఱెఱుంగుదురే యనవారునగుచు"

" యేమెఱుంగుదుమన మౌని మేలు మేలు యెఱింగిన కథలోని మేలిసగము
నెఱుగుటెయుంట యప్పురమేలు దొల్లియనగయనగ నగరుడన్నట్టిరాజు"

-బాల-అహల్య-307-308.

అసలు కథ చెప్తావినండి! అయోధ్య అనే పట్టణం ఉంది మీకు తెలుసా? అని ప్రశ్నించినాడు. ఇది ఎంత తమాషాగా ఒడుపుగా ఉందో తెలుస్తుంది. వారిద్దరు అయోధ్యా రాజకుమారులు. వారితోనే అయోధ్యమీకు తెలుసా అనడం వారితో విశ్వామిత్రుడు జరిపే సరససల్లాపాలు, వాత్సల్యం తెలుపుతుంది. ఇది లోకంలో ఉండే చమత్కారం. వాళ్ళుగూడా నవ్వుతూ మాకు తెలుసు అన్నారు. మీకు తెలిస్తే సగంకథ తెల్సినట్లే అని కథ మొదలు పెట్టినాడు. అదికూడా తెలుగునారు ప్రారంభించేట్లు 'అనగఅనగా', అనిప్రారంభమైంది. ఇదంతా తెలుగు వారి మాటల్లోని ఒడుపు.

హవిర్భాగాన్ని తీసుకొనేందుకు వచ్చిన దేవతలు నారాయణ ఋషికి తమకష్టాలను వివరిస్తూ చెప్పేమాటల్లో అగ్నిదేవుడు "నాకొకడే ధైర్యము పతిలోకేశుడు తిగ్మరోచి లోకువకాగా నాకేమి దిగులు? పోనీలే! కానిమ్మని యొకండె వృత్రధ్వంసీ! అంటాడు." -బా.అవతార.34.

యముని మాటల్లో గూడ ఈఒడుపును గమనించవచ్చు.

"అదికాదు గాని రావణు మొదలి బిరుసులెల్లదించెబోయర్జునుడా
యదిరిపడిపోవుటెంతయునది యెప్పటికప్పుడె క్రొత్త యంభోజాక్షా!"
బా.అవ–37.

పై పద్యంలో 'అదికాదుగాని' అని ప్రారంభించడమే ఎంతో సహజంగా, తెలుగువారి ఒడుపును తెల్పుతుంది. 'ఆ అదిరిపడిపోవుటెంతయునది యెప్పటికప్పుడెక్రొత్త' అనడం కూడా అటువంటిదే. అంతేకాకుండా తమనందరిని బాధించే రావణుని గర్వాన్ని కార్తవీర్యార్జునుడు అణచి వేసినాడని చెప్పడంతో తమ శత్రువును నిగ్రహించడం తమకు చేతకాకున్నా, ఎవరో చేసినారు కదా అనే ఒక తృప్తి, ఒక సహజమైన జీవలక్షణాన్ని వ్యక్తంచేస్తున్నాడు.

ఇంద్రుడు హవిర్భాగాన్ని తీసుకోవని మొండికేస్తూ విష్ణువుతో "ఈచేత యజ్ఞభాగము నాచేతను గాదు కొనగా నాతమ్ముడ! నీ వాచెనటి రక్కసుతలల్ రాచెద నని మాటయిమ్ము రాజీవాక్షా!" లేకున్న నేను యజ్ఞభాగమే గ్రహించుట లేదు.
– బా.అవతార–28,29.

విష్ణువు ఉపేంద్రుడు గదా! అందుకే నాతమ్ముడ! అని సంబోధించినాడు. 'ఒకచేత' 'నాచేతగాదు' 'మాటయిమ్ము' వంటిమాటలలో ఇంద్రుని దైన్యం, బాధ విష్ణువును రాక్షససంహారానికి ఒప్పించడానికి మొండివైఖరి తెలుస్తుంది. విశ్వామిత్రుడు తాటకవధ చేయుమని రాముని ఆజ్ఞాపిస్తూ,

"తుది మొదలు లేని విశమిది యింకెన్నాళ్ళు జరుగుట యోయిశిశూ!
యిది వదియగవలెనన్నన్ జదియంగావలయు నీదు చాపాగ్రమునన్"
-బాల.అహల్య–13.

'అంతనాపొంతనాలేని ఈఘోరం ఇంకా ఎన్నిరోజులు జరుగుతుంటుంది?' 'ఈరాక్షసి చావాలంటే నీబాణంతోనే చావాలి' అనేపదాల క్రమంలోని ఒడుపు గమనించదగ్గది. 'యింకెన్నాళ్ళు జరుగుట' 'వదియగవలెనన్నన్ జదియంగా వలయు' అనే ప్రయోగాలు వాక్యంలోని ఒడుపును తెల్పుతున్నాయి. అంతే కాక విశ్వామిత్రునికి లోకంమీద ఉండే జాలి, దయ సూచిస్తున్నాయి. లోకక్షేమం కోసం తాటక వధచేయమన్నాడు. నీచేతిలోనే ఈ రాక్షసి మరణించా అని చెప్పడం రాముణ్ణి ఉత్సాహపరచడంకూడ! అసమంజసుని దుశ్చేష్టితాన్ని వర్ణిస్తూ,

"పసిబాలుర గొనిపోయి సరయువు నడిపాయలోనికి ద్రోసి
యొడ్డున రొండిన జేతులిడుకొని వికావికనవ్వుచునుండున్" - బా.అ.-316.

కుశనాభుని కూతుండ్రు వాయుదేవుని గేలిచేసి వెక్కిరించే మాటలను గమనించవచ్చు.

"వందమందిమి నీకుగావలెనె యన్న బిగువుజెడిమోహమున గాలి ముగుద లార!
యేలకాకూడదె! మీరునెవతె కారె యందకత్తియ? తప్పక యగుడటన్న".

"తాతా! యంచునొకర్తు, నోర్తు మొగమందంబెల్ల నొయ్యారమై
నీతాత్పర్యమువంద చాలుదుమె? కానీ చాలమేమో? యటం
చీతుల్ కల్గెనె స్త్రీలకంచని యొకర్తీలాగు కైలాగులై
చేతుల్ తట్టుచు నవ్వుచున్ వనితలిస్సీయంచు సీయంచునున్" బా.అ. 236,237.

'వందమందిమీ నీకు కావలెనా!' అని ఒకరు, 'తాతా' అని ఒకరు. వంద మందిమి చాలా? కానీ చాలమేమో? అని వాయుదేవుని గేలి చేసినారు. ప్రారంభ యవ్వనలైన పెద్దింటి ఆడపిల్లలు తమకిష్టంలేనప్పుడు ఎవరైనా తమతో శృంగారం సాగిస్తే వారు ప్రవర్తించే పద్ధతి అది. వారి మాటల్లోని ఒడుపు, వ్యంగ్యం, వారి యవ్వన గర్వం, వాయుదేవుని పట్ల వారి అసహ్యాన్ని తెల్పుతాయి.

విశ్వామిత్రుని అక్కగారు సత్యవతి, కౌశికి అన్నపేరుతో ప్రవహిస్తూ ఆయన నెంతో ప్రేమగా చూస్తుందో వివరిస్తూ, రాముని శాంత ఎంతప్రేమతో చూస్తుందో అంతకాన్న ఎక్కువగా చూస్తుందని చెప్తాడు.

" శాంతయు నిన్ను నెంతో రఘుసత్తమ! యీాయమ నన్ను
నంతగా నంతకు మించి చూచెడిది" - బా.అహల్య-259.

'అంతగా' 'అంతకుమించి' అనే ప్రయోగాలలో ఒడుపు ఉంది. రామ లక్ష్మణులను జాగ్రత్తగా చూచుకోవాలని విశ్వామిత్రుడు వారితోనే చెప్తూ ఎంతో గోమును, ముద్దును చూపిస్తాడు. "పెద్దయు ప్రొద్దువోయె బసిపిల్లలుమీకును తెప్పలంబడిన్ నిద్దుర ముంపుతోచెడిని నేటికిజాలు!"

"మీ ఆరోగ్యము చూచుకోవలెనయా! మీతండ్రి కష్టంబుతో
నాయెంబో మిముబంప నన్నుబడి యంచన్నన్" - బాల.అహల్య 264-265.

'చాలాప్రొద్దుపోయింది చిన్నపిల్లలు మీకుకన్నులవెంట నిద్రముంచుకు వస్తుంది ఈరోజుకుచాలు'. మీ ఆరోగ్యాన్ని చూచుకోవాలిగదా! మీనాయన మిమ్ములను నావెంట పంపేందుకు ఎంతో బాధపడినాడు'. అన్నమాట ల్లోని ఒడుపును వివరించనవసరం లేదు. దశరథునితో తనను గురించి చెప్తూ విశ్వామిత్రుడు "ఒకసిద్ధిగోరి యెుగినెన్నిసార్లు నేమొదలుపెట్టినాడనది సవంబు నెన్నిసార్లు వారలెరయించిరిసవంబు దుదకు విసుగుపుట్టివదలినాడ"

"ఆదేశమ్మొవదిలితి" "అమరగనదిగాకయు గోపము వచ్చుట లేదు తొంటివలె నాకున్నపా" – బా.అహల్య–38–39–40.

'నేనెన్ని సార్లు మొదలుపెట్టినాను? వారెన్నిసార్లు చెడగొట్టినారు?' ఇక్కడ 'ఎన్ని''ఎన్ని' అనే ప్రయోగంలో ఎన్నోసార్లు అనే అర్థం ఒడుపుగా చెప్పబడింది. 'అదీగాక నాకు ఇంతకుముందువలె కోపం రావడంలేదు' అని చెప్పడంలో కామక్రోధాదులను జయించి తాను బ్రహ్మర్షి కావడాన్ని ఒడుపుగా వ్యంగ్యంగా గుర్తు చేస్తున్నాడు విశ్వామిత్రుడు. 'అదిగాక' లోని ఒడుపు స్పష్టం. విశ్వామిత్రుని తపోభంగానికై ఇంద్రుడు రంభను సన్నద్ధపరుస్తూ "రంభా! గాధిజుడప్సరస్తను సుఖప్రాపీనుడీవై తపస్సు భంగింపగ జూడకున్ననగునే!".

"అనినన్ రంభయు దోసిలొగ్గి ప్రభువా! యంఘ్రిద్వయంబంటెదన్
ననునీ దివ్యసుధర్మలోన గొలువున్నన్ నీకు వ్రేగయ్యెనా?
ననుబంపింపకు, గాధిసూతియనినన్ నాప్రాణముల్ పోవు, గో
పసులంగోపనుడా మహాప్రభువునన్ బంపింపకే వేడెదన్".

"అనసింద్రుడు ఛీఛీ! నినునొక్కతనుగాని పనుతునే! యుట
నేనుందును, బుష్పబాణుడుండును వినదల్పికీ మధురభావ పేషిణియుండున్
ఇది మేనకకును నీర్ష్యాపదముగునో ననియెరంభ; పదపద! మునులున్
ద్రిపదాసతులు జంట గుదులుగుదులుగ గట్టిరటె వెఱ్ఱిగుండియదానా!"
బాల.ధను –226–227–228.

ఒక కష్టమైన పనికి పంపేందుకు నియోగిస్తూ, దాన్ని అల్పకార్యంగా చెప్తూ, నీకు మేమంతాతోడుంటామని ధైర్యం చెప్పడం, వంటివన్ని ఒడుపుగా ఇంద్రుడు చెప్పినాడు. 'నీవై తపస్సు భంగివగ జూడకున్ననగునే' అనడంలో నీవే ఆపని చేయాలని చెప్పడం. రంభమాటల్లో విశ్వామిత్రుడంటే ఉండే భయం తొంగి చూస్తుంది 'అంఘ్రిద్వయం బంటెదన్' 'నీకువ్రేగయ్యెనా?' 'నన్‌బంపింపకే వేడెదన్' వంటి ప్రయోగాల్లో ఒడుపు ఉంది. ఇంద్రుడు "ఛీఛీ!" అనడం 'నిన్ను ఒక్కదాన్ని పంపిస్తానా!' 'పదపద' 'వెఱ్ఱిగుండియదానా!' అనే మాటల్లో ఒడుపు స్పష్టంగా ఉంది.

రామలక్ష్మణులు జనకుని సభలో శివధనుస్సును చూచినారు. విశ్వామిత్రుడు రామునికి కనుసైగజేసినాడు. ఆసందర్భంలో సభికులు వ్యంగ్యంగా పల్కిన మాటలను వర్ణించడంలో ఒడుపు ఉంది.

"అన్నయ్యా? తమ్ముడా? యని వెక్కిరింపుగామనిషిచాటుగజేసియనియెనొకడు,
ఏదియెట్లైన దండెత్తి వచ్చుట యటంచు నుండదటం చనుచుండెనొకడు,
ఏమహాప్రభువైన ఎక్కుపెట్టనెవలె నాయనీయన యేమొ యని యెనొకండు
ఏదియోలేకపోయిన రట్టుపొందిన ధనువు తెప్పించునా యని యెనొకడు".

పై పద్యంలో లోకంలో భిన్నమనస్తత్వాలను నిపుణంగా చిత్రించినాడు విశ్వనాథ. ఎవరి సంస్కారాన్ని బట్టివారన్న మాటలను నిపుణంగా ఒడుపుగా వర్ణించినాడు. భార్గవరాముడు విల్లెట్లా విరిచినావో తెల్పుమని రాముని ప్రశ్నించే సందర్భంలో,

"నీవటోయి యోయి!నెట్టికసీల! నీవా శైవధనుసును వంచినావు" అని ప్రశ్నిస్తాడు. దానికి రాముడు జవాబిస్తూ అదొక అల్పకార్యంగా చెప్పుతూ 'చేతలాగిలిని కాబోలు చేతిలో ఛిన్నమైవిరిసె' అంటాడు. రామునితో తనకథ చెప్తూ పరశురాముడు కార్తవీర్యార్జునుని దౌష్ట్యం వివరిస్తూ పల్కిన మాటల్లోని ఒడుపు గమనించవచ్చు.

"అనుచు మాతల్లియేడ్చిన యపుడునాకు నెంతకోపము రావచ్చు నీవెచెప్పుము!
నన్నురక యెల్ల గోపిష్ఠుడన్నమాట యాడెదరుగాని యాద్రోహమగునె చెపుము!"

బా.–ధను–456.

అట్లే ఆవునిమ్మనిపోయి అడిగిన పరుశురామునితో అర్జునుడు పలికే మాటల్లోగూడా ఒడుపుఉంది.

"––––కైవిలు గొడ్డలి పూనివచ్చి నీవడిగినమాత్రవిచ్చుటకె
యావునుదెచ్చితి; పొమ్ముమూర్ఖుడా చెడెదవు". –Idid-460.

'నీవు గొడ్డలి విల్లు పట్టుకొని వచ్చి అడగినంతమాత్రమే ఇచ్చేందుకే ఆవును లెచ్చినాను' అంటే ఆవును తెచ్చినానా? అనే ప్రశ్నార్థకం ఈవిధంగా 'ఆవునుదెచ్చితి' అనే ప్రయోగంలో ఒడుపును చూపుతుంది.

కోపగృహంలో కైక దశరథుని దెప్పుతూ ఇలా అంటుంది. 'నాయెదకుం సప్పిన చెలి, నాయసువులలోని యసువు నానీ భేదం బేయెరుగని తాదాత్మ్యశ్రీ! యాహా! యేమిపలుకరించెడి యెలపో!' –అయో–అభి–190.

దానికి దశరథుని జవాబులో కూడా ఒడుపు గమనించవచ్చు.

"మాటలలోపలంగల చమత్కృయ యుండగనిమ్ము నీవ యీ మాటనెప్డు తెచ్చితివి? మాన్పితి నెప్పుడు నేనుగాని?–––– కోరుమే పాటివొ నీదుకోరికలు! ప్రాతబుణంబిపుడైన నీగెదన్". –Ibid–192.

కైక వరాలు విని దుఃఖంతో ఆక్రోశిస్తూ దశరథుడు,

"ఇది నిజమాడితో హృదయమేమొ మెరుగంగనాడితో! మఱిన్ హృదయ మెఱుంగనాడుటకు నింతటి ఘోరవుమాటనెవ్వరాడుదురు" Ibid–204.

"ఇవి చేతులు కావే! –––– –––– బతిమాలెదనిం
తవుదాకబెంచితివి యింతవుదాక ఘటింపకే". Ibid–243.

రామ వనగమన వృత్తాంతం విన్న కౌసల్య శోకిస్తూ అన్న మాటల్లో "బుడతడా! నీవు కడుపున బడకయున్న నేసుఖంపడి యుందునో య్యా" 361.

'ఎక్కడి వార్త చెప్పితివి? యీ యసుఖాకృతియైన తల్లికిన్' -Ibid-368

"నీవున్నప్పుడె దిక్కులేదుగద తండ్రీ! నాకు, నీవెచ్చటో యే వైదేశికుడవై చరించదవో! ఆ యే వేళనో! ప్రాణముల్ పోవీమొండికి". -Ibid-369.

దశరథుడు మరణించినప్పుడు రోదిస్తూ అన్నమాటల్లో నిన్నిన్నేండ్లకు నంటిని నిన్ననొకటి పొల్లుమాట. నీవదితుదిలో నన్నెఱపి యింత చేసెదవన్నది, నే నేరనైతినయ్యా! స్వామి" -మునిశాప-256.

కైకతో తనఆక్రోశాన్ని వెళ్ళబోస్తూ అన్నమాటల్లో,

"నీకోర్కి నిండినది మఱినీకన్నుల చల్లబడియె నిఖిలధరిత్రీ శ్రీ కంఠమందు వ్రేలగ నూఁకొని యూరేగవమ్మా! యోకైకమ్మా!"

"నాకేమీ! పతికోడనగ్గిచితిపైనన్ మ్రగ్గదెన్ భర్తృహీనమగు
సర్వాశాప్రపంచంబనస్తోక శ్రీ కత బాపుకొందు! " Ibid.267,268.

వంటి మాటల్లో విశ్వనాథ ప్రయోగించినఒడుపువల్లనే రసనిర్భరమైన రచన మనకు దక్కింది. ఆయాపాత్రలు ఆయాసన్నివేశాలలో పలికే మాటల్లో ఈ ఒడుపే లేకుంటే రససిద్ధి కల్గదు. రాముని అయోధ్యకు తిరిగి తెచ్చేందుకు ససైన్యంగా పోతున్న భరతుని గుహుడు అనుమానిస్తూ తనవారితో పల్కిన మాటల్లోని ఒడుపును స్పష్టంగా గమనించవచ్చు.

"ఈతడు గంగదాటుటయు నేగనుగొందునుగాని, మున్నిద
చ్చేతమెఱింగిరావలయు, జెట్టతలంపువచ్చెనేనియున్
నీతని సమస్తసేనకు ధనింబడి బెట్టెదనీ టిపాతరల్
గోతులు త్రవ్వకుండ ననుకూలత వచ్చెన యేని మంచిదే" -పాదూ-56.

గుహుడు రామభక్తుడు. భరతుడు సైన్యంతో పోవడం అతనికి సంశయాన్ని కల్గించింది. రామునిపైకి దండెత్తుతున్నాడా అనుకున్నాడు. దాన్ని తెలుసుకొని వచ్చి దుష్టపు టాలోచనకల్గి ఉంటే నీటి పాతరల్లోనే భరతుని సైన్యాన్నంతా ముంచి వేస్తానన్నాడు. సత్సంకల్పంతో వచ్చింటే మంచిదే అన్నాడు.

పద్యం ఎత్తుగడలోనే ఒడుపు 'నేగనుగొందుగాని' - అదేదో ననుకూలత వచ్చెనమేనిమంచిదే అన్నచోట్లనుండే ఒడుపుస్పష్టమే. భరద్వాజమహర్షి భరతుని సేనకు ఆతిథ్యమిస్తానని చెప్పే సందర్భంలోని మాటలు కూడా అటువంటివే.

"ఈబడుగు బాపడింతటి యీ బంధుర సైన్యమునకు నేమియాతిథ్యం
బూబకు సంతానంబనుకోబోకుము, సైన్యమెల్లగొని రావయ్యా"

"బిక్కమొగంబు బెట్టెదవు, పేరిచి రామునిపైకి దండుపోవక్కట! మంచిబిడ్డడవ యౌదువు, మీరఘువంశ గౌరవంబెక్కడ? నీచభావమది యెక్కడ" --- "రామునిదెత్తువా! యతడు నిందేనిల్వకుండంజనెన్"

అయో. పాదు.**155,156,160**

అరణ్యవాసంలో సీతారాములు వనవిహారంచేస్తూ అడవిలో వింతలను చూస్తూపోతూ ఉంటే ఒక నీటిరేవు కన్పించింది. రాముడు అందులో దిగి ఈదులాడుతూ సీతను కూడా లాగి జలవిహారం చేసే సమయంలో మొసలి ఒకటి రామునికి కన్పించింది. వెంటనే సీతను ఒడ్డునకూర్చోపెట్టి తిరిగి త్వరగా నీటిలోనికి పోయే రాముని సీత 'ఏమి కారణం' అని ప్రశ్నిస్తుంది. ఆమెకేమీలేదని చెప్పి నీటిలోనికివచ్చి మొసలితో పోరాడి, దానిని చంపి మళ్ళీ ఒడ్డుకు వస్తాడు. ఆ మొసలి మంచిదని అనవసరంగా చంపినానని బాధపడినాడు. ఆసందర్భంలో సీత చెప్పిన మాటలు తెలుగువారి మాటల్లోని ఒడుపుకు చక్కని ఉదాహరణ.

సీ "కడుమంచి, బాగాయెగాని యింకెప్పుడు గావలెనంచు నిక్కట్టుగాని
కొని తెచ్చుకొనబోకుడని యింతసేపు నాప్రాణాలు ప్రాణాలలోనలేవు
తీరమ్మునకు వచ్చినారనుకొంటిని యింతలోపలమఱియేగినారు
మఱల యేగుట యేల మంద్రినమొసలికై యింతగావగుట యేల మీకు"

గీ "నంత జాలిగుండెయైనప్పుడది యెట్టిజంతువైన దాని జంపనేల
దానియంత నదియ తాఁబైకివచ్చినఁ దొలగ నీయకున్నఁ ద్రోచుటొప్పు".

పై పద్యమంతా తెలుగువారి పలుకుబడిలో ఒడుపుతో ఒప్పారుతుంది. అరణ్యకాండలోని మొదటి పద్యాలలోనే ఒడుపును చూడవచ్చు. దండకారణ్యంలోని మున్యాశ్రమాలలో రామాగమనం కోసం ఎదురుచూస్తూ స్వాగత సన్నాహాలు జరుగుతున్నాయి. ఆసందర్భాలలోని పద్యాలు రసగుళికలు.

"అదియేమే రఘురామచంద్రునకు బాలా! తుమ్మిపూల్మాలగా గుదిగుచ్చన్ మదినెంతు" 'గృహారామంబు కోరళ్ళు మొగ్గదలల్ నిండగ గుమ్మితావిమసరా గోరంట పూలుండగన్ "ఇది యీ బాలిక కప్పుడెప్పుదు రటే యీచిట్టిమైత్రేయి కందదు పైకొమ్మ"

–అరణ్య–దశవర్ష–**2, 4.**

ఈచిన్నిపాపకు ఈపనిచెప్తారా ఎక్కడైనా? యీచిట్టికి పైనున్న కొమ్మ అందదు వంటి వాక్యాలలోని ఒడుపు హృదయంగమం. అరణ్యంలో నడిచి నడిచి ఆయాస పడుతున్న జానకి చెఱువు ఒడ్డున విశ్రమిస్తానని పల్కిన సందర్భంలో సీతారాముల సంభాషణలోని ఒడుపు గమనించవచ్చు.

"చెఱువునొడ్డున విశ్రమించెదరు కాదెయనిన జానకి, శ్రీరాముడనెనయోధ్య
వదలి విశ్రాంతి కొఱకయి వచ్చినావె, యనిన జానకియట గలదాయటంచు
అవునయోధ్యలో దెఱపి యంతని యింతని చెప్పనా" .–దశవర్ష–**20,21.**

సీత :- చెరువు వద్ద విశ్రమిస్తాము గదా!

రామ :- అయోధ్య విడిచి విశ్రాంతి కోసంవచ్చినావా?

సీత :- అక్కడుండేమి? అవును అయోధ్యలో తీరిక అంతా ఇంతా అని చెప్పనా?

అనే, పై సంభాషణలోని వాక్యాలలోని ఒడుపు, పదను, వ్యంగ్యం శక్తివంతంగా ప్రయోగించబడింది. సుతీక్ష్ణమహర్షి రామునితో అగస్త్యుని చూచేందుకు వెళ్ళమని చెప్పేసందర్భంలోని మాటలు, అందులోని ఒడుపు గమనార్హములు.

"నాలుకదాక వచ్చినది నాయన! మౌనిగస్త్యుజూడబోవేలని
యెన్నోసార్లు మరియిపుడు నీవుగ తెచ్చినావు" – దశవర్ష-244.

"ఇచటికి నాలుగు యోజనములేగిన దక్షిణమైన దిక్కుగా
నచట యగస్త్యసోదరుని యాశ్రమమున్నది" -Ibid-248.

ఇల్వలుడు బ్రాహ్మణులను ఆతిథ్యానికి ఆహ్వానిస్తూ పలికే మాటల్లో "స్వామి! భవాదృశుండు మాయిరవునకేగుదెంచి యొకయిన్ని జలంబులు పుచ్చుకోనిచో బరువయినట్టి కుక్షికిని బాపుదిండి భుజింపలేము".

"నిష్ఫలము గృహస్థ ధర్మము మిముబోలిన వారులేనిచో" – 261

అగస్త్యునితో పలికేమాటల్లో ఒడుపు ప్రస్ఫుటమౌతుంది. పేరిమిబిల్చి భోజనము పెట్టెదనన్న బారిపోదురేలో! రుచిలేని బక్కద్విజులూరక!.Ibid.275.

అగస్త్యుని ఆశ్రమంలో జానకికి కలలు వచ్చినాయి. అదిచెప్తూ 'నాకునిజముగ నెపుడు స్వప్నములురావు; రాత్రి యొక్కటే స్వప్నముల్ రామచంద్ర!'.Ibid.359.

అగస్త్యుడు ఆతిథ్యపద్ధతిలో భాగంగా "జానకికీయగస్త్యముని సద్మము క్రొత్తనిపించలేదుగా" అని ప్రశ్నిస్తాడు. తనఆశ్రమంలోనే నివసించుచున్న అగస్త్యునితో రాముడు "ఇచ్చోనిష్టము లేక కాదుప్రభు! మీకిబ్బంది" -Ibid-366. అంటాడు. అకంపనుడు రావణునితో రాముని పరాక్రమాన్ని వర్ణిస్తూ చెప్పిన మాటల్లోని ఒడుపును పరిశీలించవచ్చు.

"అదియేమి చాపవిద్యయో గుదులగు బాణముల గాలికొట్టించి సహస్ర దళము చిరుపింజలుగా జెదరిచె". –అరణ్య-మారీచ-20.

"వీనిని మించిన చిత్రమేమనన్ మృదువు తదీయభావుకత మింటికి మంటికి గూడ లక్ష్యమా" -Ibid- 21.

"అతడజయ్యుడు వానిపై నురుగరాదు యతని బాణమ్ముమమ్ముగాదు
అతని వగతుదమ్ముతో దాకరాదు సహస్రలక్షరిపు వధము చేసియును జెమురింపదతడు"

రాముని పరాక్రమాన్ని వర్ణించడంలోని మాటలఒడుపు "అదియేమి రామ విద్యయో" అని మెచ్చిన చిత్రమేమనగ "మింటికి మంటికి కూడ" వంటి ప్రయోగాలల్లో గమనించవచ్చు.

తన ఆశ్రమానికి వచ్చిన రావణునితో మారీచుడు,

""ఏది" పని తేక దానవ శ్రీమంతులైన రావణులు చేరరు పేదలయినట్లైతే" అంటాడు. అంతేకాక జానకిని అపహరించాలనే తన పథకాన్ని చెప్పిన రావణునితో మారీచుడు, ""అయ్యో! యెవరు నీకు జెప్పిరి జానకిని హరింపుమనుచు మొదమొదట తలలుండ నశిలపేంత యున్నాము దిని బ్రతుకగా నశిలపేంత"" —Ibid—35.

అని పలికిన మాటల్లో ఆమాటవింటూనే అసలి ఎంత ప్రమాదకరమైందో దాని పర్యవసానం ఎంత భయంకరమో అనే భావం ప్రస్ఫుటమవుతుంది. "అయ్యో" "యెవరునీకుజెప్పిరి" "మొదమొదట తలలుండ" అనే ప్రయోగాలలోని ఒడుపువ్యక్తమవు తుంది. రావణుని ఒకమొదమొదట పదితలలుండాయి గదా! దాన్ని మారీచుడు సూచిస్తున్నాడు. "ఇంక పనేవచ్చినదేము దైత్యులకు గట్టిగామంచిదో జాతో" Ibid—37.

""వాలుమారెల నింక జనవయ్య అంకెకునంగ రావణుడు మునిగిపోత తలపోయు" —Ibid—42. అనే మాటలతో గూడ ఒడుపు ఉంది. సీతాపహరణానికి రావణుని తోడ్పడాలని యోచిస్తూ మారీచుడు స్వగతంగా చెప్పె మాటలను గూడా స్వీకరించ వచ్చు. "రామబాణయోగాల్లోన వ్యాలేఖ గ్రతరంగవంతతికి దొప్పక చెప్పునా? దాయునా?"

""యాతే! ప్రమకు ప్రేమ వ్యర్థమయి కొల్లా! బందుగుల జప్పినా
కేలా యూతదుటప్పు జాలిపడ నమ్మినమ వుప్పిరమునా!"" —మారీచ—56.

రామునిపైవగగాని సాధించాలనే ఆలోచనతో చెప్పెమాటల్లో ఒడుపు "తప్పక కొట్టునా? దాయునా?" "జాతో!" "ప్రమకు ప్రేమ వ్యర్థమయి" "యాతదుటప్పు జాలిపడ" వంటి ప్రయోగాలవల్ల కలుగుతుంది. రావణుడు రామునిపై ప్రతీకారం తీర్చుకో ప్రయత్నం చేయుతేదని దెప్పుతూ రావణునితో మారీచుడు చెప్పెమాటలు వ్యంగ్యంగా ఉండి, సూటిగా గుండెకు తాకుతాయి.

""నీకేమి మహారాజువు నీకోరిన కోర్కె మువ్వు నెరయునిమానం
జేకడ ముట్టుని రాజ్యము నీకయి శయనోర్కుడే నెలిమెమగాని"" —Ibid—58.

"మాయగ నీకును నీమనుష్యుడే"

""అవౌ! యుంటివా, డింతవాడలఘుండవు మని పేరు వచ్చినది నీకయ్యయయ్య నిశాత్వంతేటులకున్ నెతియును దివ్యా! యెంగడ కిరీటాల్తాల్పి పంచోనన స్థలి గూర్చుండుమనుటప్పు నౌర! మనతో సేవా! త్రిలోకంబునన్"".

పై మాటలకు రావణుడు స్పందించి చెప్పెమాటల్లో ఒడుపుంది.

"అంతవచ్చి లేనమ్మ ఖరాది మరణజనిత దుఃఖమ్ము బొందగా జాలనంత
త్వత్పరాభవజనిత సంతాప మెఱుగనంత పగతీరు దారి యెట్లనుచుగాక".

రాముని శౌర్య పరాక్రమాలనుచెప్తున్న మారీచునితో రావణుడు 'అబ్బో! నీకతని గుఱించి చాల దెలియునే' అని ఎత్తిపొడుస్తాడు. మాయలేడిని చూపిస్తూ రామలక్ష్మణులను పిలిచి చూపిసీత 'ఇదిగో యోస్వామి! యిట్లురమ్మిట్లు రమ్ము ఓమరది! నీవు కూడ రావోయి రమ్మటంచు జానకిపిలిచిన యట్టి పిలుపు టచ్చెరువు నన్నదమ్ములు వచ్చిచూచి'.

"అదియెంత దీనమూర్తి మనమెదో దాని జేయుదమని భయంబు"

"యాశ్రమిదలన్ నడుమోపఁగరాని యొర్మితో నింగుదినూనె
పోయుశ్రమ యిప్పుడు తగ్గినదేమి చెప్పుదున్" -Ibid -291.

"కడలి తనకడుపులో మణుల్ దాచుకొను పీనాసి" -Ibid-293.

అట్లే రామునితో "ఒకలేడిని తెచ్చిపెట్టలేవా యిదినేను గోరదగనా విపరీతపు గోర్కి యందువా" -Ibid-299. అంటుంది.

అంతేకాకుండా రాముడు సన్నద్ధుడై పోయేటప్పుడు చివరిగా "ప్రభువ! నీకు గోపముగనున్నచో బోకుము మఱింత మాత్రప్రాణంబులు బోవునా? త్రిలోక మొడ్డిగిలునా! యెదో కోర్కి యుడిగినంత". -Ibid-339.

అని చెప్పేమాటల్లో, పైనపేర్కొన్న సీత మాటల్లో గూడా సీత అమాయికత్వం, స్వచ్ఛమైన మనస్తత్వం, సామాన్యస్త్రీ వలె ప్రవర్తించేపద్ధతి వంటి లక్షణాలన్నీ ఆమాటల్లోని ఒడుపుతోనే స్పష్టమవుతాయి. సుందరకాండలో ఆంజనేయుడు సీతాదేవిని చూచినప్పుడు సీతారాముల అవినాస్థితిని తెల్పుకొని, అనుకునే మాటల్లోకూడా ఒడుపు ఉంది.

'ఈయమకై యాయన మఱిచేయని దేమంచునుండు
తఃయిద్దరినయ్యో! విడదీయగ యత్నించునట్టి తెలివితెలివియా"

జానకితో రాముడు పరాక్రమహీనుడని చెప్తూ రావణుడు పలికిన మాటలు.

"తెచ్చెద లేడినంచు జని తెచ్చెనె తెచ్చుటయంత సాధ్యమా
తెచ్చెనొయేమొ నిన్నిటకు దెచ్చితి నీవటలేని వేళలో
దెచ్చెను యందమే నిటకు దెచ్చితి నిన్నని నేర్వడేమియా
తెచ్చుట ఏది యేమగునొ తెల్వియొకింతయు లేని తెచ్చుటా".

"తెచ్చెనొ లేక యాయడవి తెన్నుల దారినెఱుంగనేరకన్ జచ్చెనొ"-156-157.

పై రావణుని మాటల్లో రాముని అసమర్థతను అపహాస్యం చేయడంలోని ఒడుపుకు పద్యమంతా ఉదాహరణయే. సీతపై తనకు గల మోహాన్ని వివరిస్తూ రావణుడు;

"పదినెలలనుండి నీకు జెప్పెదను రాజ్యరక్షణార్థముగ శరీర రక్షణంబు చేయుచున్నాడ జువ్వె!" -Ibid-163.

"ఏనొకమాట చెప్పెదన యిందుముఖీ! మరికొన్ని మాసముల్
మౌనము తాల్చినావలపు మాటను గీటున బుచ్చెదేనియున్
నేను నిజంబుగా బ్రదుకనే యిదినమ్ముము నీకు బ్రహ్మహ
త్యానికటాఘ దోషమును దప్పదు నిప్పలు వెంటనంటెడున్" -Ibid.166.

పై మాటల్లో 'పదినెలలనుండి నీకు జెప్పెదను' 'ఏనొకమాటచెప్పెదన' 'నేనునిజంబుగా బ్రదుకనే' 'యిది నమ్ముము' వంటి ప్రయోగాలలోని ఒడుపుతోనే రావణుని కామం, మోహం, దైన్యం ప్రస్ఫుటమౌతున్నాయి. పైపైకి వస్తున్న రావణుని హెచ్చరిస్తూ సీత పల్కిన మాటల్లోని పదును, ఒడుపును గ్రహించవచ్చు.

'రక్కసి! మీదిమీదికిని రాకుము కాకుము బూదిప్రోవుగా
నెక్కటికట్లు వచ్చెదవు? నేనెవరన్ రఘురాజు కోడలన్' -Ibid-190.

ఈమాటతో ఆగ్రహించి రావణుడు సీతతో "నినుజంపియుందు నీవరకును గొంతకు గాక యున్న గొంతకు నేమైననులొంగివత్తువేమోయని యూరక యుంటిని" గాని అని పల్కినాడు. ఇంకొక రెండునెలలు గడువిచ్చి లొంగిరాకుంటే దాసీలతో ముక్కలుగ కోసి వండి పెట్టమని చెప్తున్న రావణునితో, వాని మడువతులలో ఒకతైన ధాన్యమాలిని మాటలు గూడా ఈ సందర్భంలో ఉటంకించవచ్చు.

"ఆమెతో నేల మానవురాలితోడ నామెనీక్కోర్కి బరువునకాగలేదు
చచ్చిపోయిననైనను జావవచ్చు నిద్దివాలక యాపాపమేలమనకు" -Ibid.230

రావణుని వరించని సీతాదేవిని రాక్షసస్త్రీలు నిందిస్తూ చెప్తుతూ,

"---- సిగ్గయిన నక్కట! యుండవలెన్ నిజంబు దైతేయ
కులంబు మేమును బతింగని భీతిత్రపన్ వహింతుమే
యాయన వేడు నీవెవతె నావచియించుటయేమి ఆాగ్రవై" -Ibid-235

"స్త్రీయున్న తరువాత సిగ్గుండవలె సరే మాకున్న దిఁగదమ్మ
సర్వలోకజేతస్వామి నీకింతగా బనికిరాకపోయెననినమాట". -Ibid-237.

పై రాక్షసస్త్రీల మాటలలోని వ్యావహారికత, ఒడుపు రచనకు సహజత్వాన్ని ఇచ్చి పఠితకు ఉత్సాహాన్ని కల్గిస్తున్నాయి. యుద్ధకాండ సంశయఖండంలో రావణుడు సీతతో, రాముడు కోతులతో వచ్చి తనకోటను ముట్టడించినాడని పరిహాసంగా చెప్పే సందర్భంలోని మాటలను పరిశీలిస్తే, విశ్వనాథ ప్రయోగ కుశలత, తెలుగు వాక్యంపై ఆయనకున్న స్వామ్యం అర్థమవుతాయి.

"కోతుల తోకపట్టుకొని గోలగ నీపతి వార్థిదాటి యాకోతుల
తోడనాదయిన కోటను ముట్టడి వేసెనేసతీ! యాతెలివేమి చెప్పవలె".

"తనయెత్తున్ దివిషద్విరోధుల దివిషత్సం తానెత్తుంగనుంగొనకేమిది యెత్తిపచ్చుట".

"కోతుల బలంబెన్న నాకును నీభర్తయటంచు జాలి మది గల్గుం గల్గదా?
యింద్రజిత్తునకేమున్నది? యుద్ధరంగముల మృత్యుక్రూరుడా వీరుడై"
-సంశయ-72.

సంభాషణ లలోనే కాకుండా వర్ణనలలో గూడా విశ్వనాథ వాక్యంలోని ఒడుపును గమనించవచ్చు వానరసేనను జూచిన రావణుడు "తెలుచినయట్టులు తూర్పు దిక్కున వారిధి యెంతయుండెనో తెలుచినయట్లు దక్షిణ దిక్కున వాహిని యంత యుండెబో విజుచుకలిన్ననైన కపివీరులనెందరు తిందురాశరుల్". -Ibid-108.

అట్లే సారణుడు రావణునికి వానరవీరుల శౌర్య పరాక్రమాలను గుణగణాలను పరిచయం చేసేసందర్భంలోని వర్ణనలో గూడ ఈలక్షణం కనిపిస్తుంది.

'అక్కటా! వాలితనూ జుడాతడహంకారమూర్తి
యుక్కివుండును వాలిమూక్కునుండి తానూడిపడెనన' -Ibid-114.

"ఆయన హనుమంతుని తండ్రి, హనుమంతుడన మనయూర
వేయగ్గిమంటలు పెట్టివిరియించి వెళ్ళినవాడు" -Ibid-132.

"---- ---- మినుదాటు సత్త్వము గలవాడు
గర్జింపుతో శత్రుకోటి కాలాగగా నీనివాడు" -Ibid-112.

"అతని కన్యాయమని తోచినపుడు వానియొడలువానికి
దెలియద యుగ్రమూర్తి; అపుడతని వేడుచేసెడు
నదియు లేదు ---- ----". -Ibid-137.

అంగదుడు రావణునికి హితం చెప్తూ పలికిన మాటలు గూడ అట్టివే.

"నీవది చేసినావనుచు నీవిది చేసితటంచు గొప్పకానీ
వెస నేగుదెంచిన కపీంద్రుల యందు నొకండొకండు.నీ
గ్రీవులు తీసికొంచు మెడవ్రేలను వేసి కొనంగలండుసూ!
నేనెఱుగ రాఘురాముడదేటికొ యింతసేయుటల్" -Ibid-169.

యుద్ధంలో నికుంభుడు నీలుని బాణములలో నొప్పించి అపహాస్యం చేస్తూ పల్కిన పల్కులను కూడా 'ఒడుపుకు' ఉదాహరణగా చూపవచ్చు. "కోతులు రాజ్యాలు పోర్లు కోటలకున్ ముట్టడులును చేతులు గోళ్ళులు శితశరాక్షీణ సంతతులుమీ తెల్వి యేమిరా" -Ibid-252.

తనసైన్యంలోని వీరులు చాలామంది యుద్ధంలో మరణించిన వార్త విన్న రావణుడు బాధతో అవిశ్రాంతుడైయుండి విశ్రాంతి కోసం నిద్రిస్తాడు. కలలో రాక్షస వీరులు కన్పించి యుద్ధవర్ణనలు చేస్తారు. ధూమ్రాక్షుడనే వీరుడు చెప్పే

మాటల్లో తనుయుద్ధానికి వెళ్ళేటప్పుడు కల్గిన దుశ్శకునాలను లెక్కసేయకపోవడమే తనమృత్యువుకు కారణంగా చెప్పుకుంటాడు.

"బ్రతికి రావింటికనుచు బ్రకృతియంతగా చెప్పగా
నాకు వినుటకు చెవులు లేవు" -కుంభకర్ణ-17.

తనను మారుతి వధించిన పద్ధతిని వివరిస్తూ "వానిసూటియు వాడును బగిలిపోను నారథము గుఱ్ఱములును చూర్ణమ్ములయ్యె నేను సులువుగ దప్పి కొన్నాను గాని లేకపోయిన నిదియైన లేకపోదు" Ibid.22.

తను విసిరిన గదను హనుమ తాళుకొనడాన్ని వివరిస్తూ చెప్పే మాటలు
"తాళుకొనగ నద్ధిమహాకాలుడు కావలయు, నిజముగా వాడు మహా
కాళుడు, వేటొకగిరి నామౌళి విసరునట్లు నాకు మనసునందోచెన్" 25.

వజ్రదంష్ట్రుడు తనమరణవృత్తాంతాన్ని వివరిస్తూ చెప్పేమాటలను గూడా గమనిస్తే, వాక్యవిన్యాసంలో తెలుగువారి ఒడుపును విశ్వనాథప్రయోగించినతీరు ఇంకా ఇంకా స్పష్టమవుతుంది.

"వీలుంజాలును లేనిదేహము తనాబీముండకొడ్కుండెనే యోలిన్ వాలియటంచు జెప్పెదరు
నిన్నాగించ యేడుసముద్రాలన్ మల్చుచున్ ముంచుచుప్పు జలమ్మున్ ద్రావించెనంచందరు
ఆవాలిన్ మించినవాడు వానికొడుకబ్బా! యంగదాభ్యుదగున్
అన్నట్టుగమఱచితి నావెఱ్ఱియెందో రాయబారముగవచ్చియెుకే
తన్నుందన్నినగోపురమన్నదిని అంచుకొనిపడియెను నేస్థలిపై కుంభకర్ణ-28-29.
వాడువన్న నిల్వనిచ్చెనా ---- ---- వానిదప్పించుకొని పోవలయు
నన్నవతడడుగు నన్నుగదలనీయడుగదయ్య" -Ibid-30.

పై పద్యాలలో 'తనాబీముండకొడ్కుండెనే' 'ఆవాలిన్ మించినవాడు వాని కొడుకబ్బా!' 'అన్నట్టుగ మఱచితి' 'వాడువన్న నిల్వనిచ్చెనా' వంటి ప్రయోగాలలో వాక్యంలో ఒడుపు సాధించబడింది. వీరిమాటల విన్నరావణునికి నిద్రమత్తు ఎగిరి పోయింది భయం కల్గింది. స్వగతంగా చెప్పుకొనే మాటల్లో

"వీరలింతయింత వీరులగుచు హనుమచేతసరియె
నంగదుచే కూడ మడిసిరేమి రామమహిమ" -Ibid-36.

అనుకుంటాడు. 'హనుమచేతసరియె' వంటి ప్రయోగంలో హనుమంతుని శౌర్యపరాక్రమాలు వానికనుభవమైనట్లు తెల్పడంలో ఒడుపు ఉంది. 'ఏమి రామమహిమ' అని రావణునితో పల్కించడం వల్ల క్రమంగా వానిలో రాముడు విష్ణువనే భావం బలపడుతున్నట్లు తెలుస్తుంది. ఈవిధంగా తనకల్పవృక్షంలోని వాక్యనిర్మాణంలో, వాక్యవిన్యాసంలో విశ్వనాథ తన అసమానమైన ప్రతిభతో తెలుగువారి మాటల్లోని ఒడుపును, విశేషంగా ప్రయోగించి కావ్యాన్ని తెలుగువారికి సన్నిహితం జేయడంలో సఫలీకృతుడైనాడు.

## 6.3. కల్పవృక్షంలో వాక్యం-తెలుగువారి గడుసుదనం

విశ్వనాథ పాత్రచిత్రణలో నేర్పరి. ఆయన రచనల్లో అనంతమై వైవిధ్యమైన పాత్రలెన్నో ఉన్నాయి. నవలల్లో నాటకాలల్లో, కావ్యాలలో ఆయన సృష్టించిన పాత్రలు సజీవచైతన్యంతో తొణికిసలాడుతుంటాయి. కల్పవృక్షంలో పాత్రలు కూడా ఎంతో వైవిధ్యంతో తీర్చిదిద్దినాడు. పాత్రల స్వభావం, మనస్తత్వం, ఆలోచనలు, వ్యక్తిత్వం వంటి అంశాలన్నీ వారివారి మాటలద్వారా ఎక్కువ భాగం వ్యక్తమవుతాయి. వివిధ సందర్భాలలో విభిన్నవ్యక్తులతో వారు మాట్లాడే తీరునుబట్టి ఆపాత్ర స్వభావాన్ని తెలుసుకోవచ్చు. కొన్ని సందర్భాలలో కొన్ని పాత్రలను గడుసుగా తీర్చిదిద్దినాడు. ఆపాత్రవ్యక్తిత్వంలోనే ఆధిక్యత – అధికారపూర్వకప్రవర్తన, ధార్ష్ట్యం వంటివి ఉంటాయి. ఈగుణాలన్నీ ఆపాత్ర చెప్పేమాటల్లోని గడుసుదనంతో బయట పడుతాయి. కల్పవృక్షంలోని కొన్ని పాత్రలు ఈదృష్టితో ప్రత్యేకంగా మలచి, తద గుణమైన వాక్యరీతిని, అందులోని తెలుగువారి గడుసుదనాన్ని ప్రవేశపెట్టినాడు విశ్వనాథ. కొన్ని ఘట్టాలలో ఆయాపాత్రల మాటలను పరిశీలిస్తే ఇది స్పష్టమవు తుంది. విశ్వామిత్రుడు యాగరక్షణకోసం రామలక్ష్మణులను తనవెంట పంపమని దశరథుని కోరినాడు. కానీ దశరథుడు, దానికి అంగీకరించలేదు. రాముని విడిచి ఉండలేనన్నాడు. ఆ సందర్భంలో విశ్వామిత్రుడు దశరథునితో పలికినమాటల్లో గడుసు దనాన్ని గమనించవచ్చు.

"నీకొడుకును గైకొనిచని మాకాకలియంచు దిందుమా! పిచ్చినృపా!
మాకడ ప్రశస్త మన్త్రవ్యాకృతి కలదద్ది నేర్పి పంపెద మంతే" – బాల. అహల్య.35

"ఇమ్ముగు విద్యనేర్పెదము, నింకను వాకొక చిన్నమెత్తుకా
ర్యమ్మును చేసిపెట్టవలెనాపయిన బూవులలోన బెట్టికై
కొమ్మని నీకుమారుడిడిగో వని నీక యొసంగువారమే" –Ibid–36.

పై పద్యాలలో 'మాకాకలియంచుదిందుమా' 'పిచ్చినృపా' 'అద్దినేర్పి పంపెద మింతే' 'కైకొమ్మని' 'నీకుమారుడిడిగోవని' అనే ప్రయోగాలలోని గడుసు దనం వ్యక్తమవుతుంది దశరథుని 'పిచ్చినృపా' అనడం ఎంతో గడుసుదనం. విశ్వామిత్రుని ధార్ష్ట్యం తెలుస్తుంది. అప్పటికీ వినని దశరథునితో కోపంగా, వ్యంగ్యంగా,

"అవునయ్యా! అవునిత్తునంటి మొదలీయంతంబునందీయనం
టివి; పోనీ! రఘువంశ యోగ్యమగునో నీచేత! నీకున్ సుఖం
బవు, నీబంధులు నీవునున్ సుఖము పెల్లైయుండుడేఁబోదు" –Ibid–63.

అంటాడు. పద్యం ఎత్తుగడే 'అవునయ్యా! అవు' గడుసుగా 'పోనీ! రఘువంశ యోగ్యమగునో నీచేత' 'నీవునున్ సుఖము పెల్లై యుండు' 'నేబోదు' వంటివన్నీ ఎంతో రసస్ఫోరకంగా, వ్యంగ్యంగా, గడుసుగా విశ్వామిత్రుని కోపాన్ని తెల్పు

తున్నాయి . తన కథా కథన చాతుర్యాన్ని విశ్వామిత్రునితో చెప్పిస్తాడు విశ్వానాథ.

"అడిగినదేమొ చెప్పకునె, యాయితరమ్ముఖిలంబు చెప్పుమా
అడుగక యట్లెవించుబడి యుందురు శ్రోతలు, నిర్దయేసుమీ!
గడుసరియౌ కథాకథన కౌశలమేమియటందురు" -అహల్య-306

భగీరథ వృత్తాంతంలో శివుడు గంగను తనజటాజూటంలోనే బంధిస్తానను కుంటూ చెప్పినమాటలు ఎంతో గడుసుగా ఉన్నాయి.

"పెదదియట్లెయుండనిట చిన్నకుమారిత పెండ్లియాడె, నా
పెద్దది గద్దరై యసలెపెండిలివద్దని కూరుచుండె, నాయొద్దనె దీనినుంతు".
-Ibid-377.

పై పద్యంలోని రెండోపాదంలో గడుసుదనం ముప్పిరిగొనింది. 'అసలె పెండ్లి వద్దని కూరుచుండె' అనే ప్రయోగంలో ఉంది. రాముడు తనను "మునిశిరస్సీమంతముక్తామణీ!" అని సంబోధించినప్పుడు విశ్వామిత్రుడు "భళిరయ్యా! బాలకా కుత్ర్సు ! మాముని మూర్థంబులనట్టు కట్టిన జడల్ ప్రోదోచి సీమంతముల్ తనుకన్ బాపటన్ దీర్చి యాపయిని ముక్తారత్నముల్ పెట్టెదీవనుటే నాతలపైని ముత్యములునై యాముక్తమయ్యెన్ శిశూ!" అని గడుసుగా చమత్కరిస్తాడు.

అట్లే జనకుడు రామలక్ష్మణులను జూపి వీరెవ్వరని ప్రశ్నించగా వారెవరో సూటిగా చెప్పకుండా వారుచేసిన మహాశ్చర్యక్రియలను వర్ణిస్తూ తనకెక్కడో దొరికినారని గడుసుగా రామలక్ష్మణులను గురించి చెప్తాడు విశ్వామిత్రుడు.

"వీరా! వీరు ---- యీరాజన్యకుమారుల్ దొరికినారెచ్చటనో నాకు, నాతోరా నేనొకచోట వెన్దిరిగిచూతున్ వీరు గన్పించినన్" అంటాడు గడుసుగా వారు శౌర్యపరాక్రమాలను అద్భుతపు కార్యాలను వర్ణిస్తాడు.

"నాదు యజ్ఞమాహా! చెడుమండినన్ ప్రభువులైచనుదెంచిన వీర
లిద్దరున్c గాచిరి యారు రాత్రులును బవళ్ళునుగాను"

"ఏప్పషత్కమొ మారీచునెగురుగొట్టె నాతడేమయ్యె నీవరకయిపులేదు".

"ఒకరాయియేమొ స్త్రీయై చకితాక్షులమైన మాకు జౌకట్లుగ నా
యక! యీతనిం బలిధ్వంసక! స్వభు! వైకుంఠ! యనుచు సన్నుతిపట్టెన్"
బాల-ధను-19 to24.

'అంతనిచటికి వచ్చితిమి' అని చెప్తాడేగాని రామలక్ష్మణులు దశరథ తనయు లని మాత్రం అనడు. ఇదే విశ్వామిత్రుని గడసుదనం. తనవివరణతో శ్రోతలకు సహజంగానే వారెవరో అర్థమౌతుంది, అర్థం గావాలని ఆయన అభిప్రాయం. 'దొరికినారెచ్చటనో నాకు' 'ఒకరాయి యేమొస్త్రీయై' 'ఆతడే మయ్యె నీవరకు నయిపులేదు' వంటి ప్రయోగాలలోని గడుసుపోకిళ్ళు గమనించవచ్చు.

శునశ్శేపునికి బదులుగా తనకొడుకులలో ఒకరిని యజ్ఞపశువుగా పొమ్మన్నప్పుడు వారు నిరాకరిస్తారు. అప్పుడు విశ్వామిత్రుడు కోపంగా వారితో చెప్పే మాటలను గూడా పరిశీలించవచ్చు.

"----అరె! ధర్మంబు చెప్పిన మీకింతయు బట్టదే! కరుణయే లేశంబు మీగుండెలన్ దనుకంబోరె! యిదేమి పుత్రకులు! మద్వాక్యంబునంగౌరవంబును లేదే! యిదెమిమ్మనేసుకృతకర్మల్ ధర్మలంచెంచితిన్" బాల-ధను-169.

'అరె' 'మీకింతయుబట్టదె' 'యిదేమి పుత్రకులు' వంటి ప్రయోగాల లోని గడుసుదనంతో విశ్వామిత్రుని ఆగ్రహం వ్యక్తమవుతుంది.

పరుశురాముడు శివధనుస్సును విరచినవాడెవ్వడని జనకుని సభలో ప్రశ్నిస్తూ పల్కినమాటలు ఆయన క్రోధాన్ని అహంకారాన్ని, శివభక్తిని, ధార్ష్ట్యాన్ని ప్రస్ఫుటిస్తాయి. 5 పద్యాలు 'ఎవ్వడురా! ఎవ్వండురా!' అంటూసాగుతాయి.

"ఎవడురావాడు? లోకేశ్వరు, గైలాసపతి, పరంజ్యోతి, కపర్దిదనువు మర్దితముగాగ విఱిచిన మగతనంబు కర్దమముగా బొంగిన కంధితరగ" యెవడు రావాడు? బా-ధను-404.

"యిమడజాలని క్షత్ర బంధువెవడురా? యెవడురావాడు?" -Ibid-407.

"ఎవ్వడురా? త్రిలోచనునహీనమహాధనువెత్తిచేతి క్రొంబువ్వు
విధాన దాని బలుముక్కలుసేయగసాహసింపగా గ్రొవ్వినవాడు" -Ibid-408.

వీటన్నింటికి జవాబుగా అంతకుంటె గడుసుగా రాముడు సమాధానం చెప్తున్నాడు.

"ఎవ్వడు ప్రమధుల హేరంబు ప్రీకారియయ్యె; నెవ్వని కతమున స్వామిద్భక్తి యింతగావిచ్చె నెవ్వడు శివఫాలధృతి హేతువైయెగనెనోవాడు; క్రొవ్వి శివద్రోహపథము కొన్నట్టికొడేడు, నేను"

ఈసమాధానంతో పరశురాముని ఔద్ధత్యం - వికటచంక్రమణం విరిసి పోయినాయి. వెంటనే మృదుతరహాసవదనుడై 'నీవటోయీ! యోయి! నెట్టికసీల! నీవా? శైవధనువును వంచినావు(416)అంటూ ఏవిధంగా విరిచినావో చెప్పమంటాడు. రాముడదో అల్పకార్యంగా 'చేతలాగితిని కాబోలు చేతిలో ఛిన్నమై విరిసె'(418) అంటాడు. వెంటనే పరశురాముడు "ఏమీ! ఏమీ! కపాల భృద్ధనువునకీ కేమినిరాదృతి? నీవాస్వామి ధనుసు చూచునంత పాటికిలేదా"? అని రాముని నిర్లక్ష్యానికి ఆశ్చర్యపడినాడు. అంతేగాక తను తెచ్చిన నారాయణ ధనువును విరచమన్నాడు. దానికి లక్ష్మణుడు వ్యంగ్యంగా గడసుగా చెప్తాడు.

"ఈవిల్లు విఱుచునయేని యేగూతునిత్తునటన్న
యీవిదేహాధిపు ప్రతిన యెన్నడో యెన్నగా నాడు
రావలెగోపమ్ము నాడు రావలె రాజులమీద
నీవప్పుడేటికి? నిప్పుడేటికి నిట్టి యుద్ధమ్ము". బాల-ధను-430.

జనకుడు 'శివధనుర్భంగం చేసినవానికే సీతనిస్తానని' ప్రకటించినప్పుడే కోపం రావాల్సింది. ఇప్పుడొచ్చి ఈయుద్ధమంతా ఎందుకు అనేమాటల్లో 'నాడురావలె గోవమ్మ నాడురావలె' అనే ద్విరుక్తి ప్రయోగంలో 'నీవచ్చుటేటికి' అనేచోట గడసుదనం పరశురాముని యెడల చులకనభావం ప్రస్ఫుటమౌతాయి. ఆరంభయవ్వనంలో ఉన్న పిల్లలకుండే గర్వం, పరాక్రమంతో గల్గిన ఔద్ధత్యం, అప్పటికే వీరులన్న కీర్తిపొందిన అహంకారం, ఎదుటివాళ్ళను తృణీకరించే ధోరణి వంటి వన్నీ లక్ష్మణుని మాటల్లో తెలుస్తున్నాయి.

దశరథ కౌసల్యలు రామవనగమనం తర్వాత కుములుతూ దుఃఖిస్తూ ఉంటే వారిని ఓదార్చడంలో సుమిత్ర గడసుదనంగా మాట్లాడుతుంది. తానుకూడా బాధపడ్తున్నా, దాన్ని అణుచుకొని, ఇతరులను ఓదార్చగల్గే మనస్థైర్యం ఉంది సుమిత్రలో. ఈలక్షణం బాలకాండలో శాంత ఋష్యశృంగులను పంపేటప్పుడు బాధపడుతున్న దశరథ కౌసల్యలను ఓదార్చడంలోనే కన్పిస్తుంది. కాని ఇక్కడ ఆగుణం ఇంకా తీర్చిదిద్దబడింది.

"ఆహా! యేమిది యశుభవ్యావహారము లాడెదరిద్ధరాల్మగలు బళీ!
యోహరి సాహరి నొకరొక రూహలపై లల్లి యురక తపింపన్!
తనకుం పుత్రుడు ప్రాణమంచెటిగి చింతామగ్నుడా భర్తగాకొని
వేరీతులదేర్చుకోనగుట లేకుండెన్ సరే!
నీవు పొంగిన దుఃఖంబున గ్రుంగిపోయిన నృపున్ గేలూదియెవ్వారు
తేర్చను బాలింపను చేయగల్గుదురు". -Ibid-35.

చివ్వకు జాలుబిడ్డ వనిజేరినవాడట; చేతకాని వాడెవడో పోయినట్లు నెగులేటికి;
"రాముడుబాలు డంచనీ నొవ్వకు! బాలుడేయని మనోగతినుండుము దల్లివాట
వాడెవ్వడు? వానికేమిభయమే? గిన త్రోవను వచ్చుస్వామియై"Ibid.36.

రాముని శౌర్యపరాక్రమాలు వర్ణిస్తూ అంతటి వీరుడు అడవికి వెళ్ళినాడని భయపడడం ఎందుకు? నీవు తల్లివికాబట్టి పసివానిగా భావించడం సహజం; దుఃఖంతో క్రుంగిన భర్తను ఓదార్చక నీవుకూడా దుఃఖపడితే ఏంలాభం? వంటి మందలింపుతో కూడిన మాటలతో సుమిత్ర రాజదంపతులను ముఖ్యంగా కౌసల్యను గడుసుగా ఓదార్చింది. 'ఆహా!' 'అల్మగలు బళీ' 'ఉలుకతపింపన్' 'తేర్చు కోనగుట లేకుండెన్ సరే!' 'చేతకానివాడెవడో పోయినట్లు నెగులేటికి' వాడెవ్వడు? వానికేమిభయము" వంటి ప్రయోగాలన్నీ విశ్వనాథ. వాక్యవిన్యాసం లోని ప్రతిభాసామర్థ్యాలను ఎత్తి చూపిస్తాయి. సమాధిలో దేవతలు రాజ్యంచేయ వద్దని చెప్పినట్లనిపించిందని పల్కినరామునితో కైక గడుసుగా "యిపుడట్లేయగు జేపంకష్టమ్మై జానకింగవి సింహాసనసీమ వేఱొక గతిన్ గన్పించుబొమ్మ" (అయోధ్య-అభి-96) అంటుంది.

పట్టభంగానికి కైకనుద్బోధిస్తూ మంథర ఆక్రోశంతో, కోపంతో, ద్వేషంతో నిందిస్తూ, ఆక్షేపిస్తూ పల్కినమాటలను గూడా ఇక్కడ ఉదహరించవచ్చు.

"తనకుంగన్నులు విప్పుకోల్పడవటే తావచ్చి పెద్దమ్మ నెత్తిన గూర్చున్నది యేమొగావలయు ధాత్రీ జానిరాముండయ్యేనీ తినఘాడు లేదుజామి! నాకేకాదు నీకున్" -Ibid-108.

వనవాసగతునిగా పోతున్న రాముని వెంట బ్రాహ్మణులు తాముకూడా అడవికి వస్తామంటారు. వారిని నిరోధిస్తూ గడుసుగా సమాధానం చెప్పినాడు.

"రాచనగరునున్న నన్నాచి మీయుపాసనావీధి మీయిండ్ల బట్టుటనైన
మనములందున్న నన్నేలబట్టరాదు" -అయో- ప్రస్థాన-320.

ఉపాసనా రహస్యాన్ని చాలాగడుసుగా చెప్పించినాడు విశ్వనాథ. కోసలరాజ్య ప్రజలు తాముగూడ రామునివలెనే వ్రతనిష్ఠ పూని ఉంటామని, వ్యవసాయం, సంసారం, వంటి పనులన్నీ మానుకుంటామని గడుసుగా నిష్ఠురంగా చెప్తారు.

'జడతపస్వులమై రఘుస్వామి! నీవువచ్చునంతవరకు నిద్దిమావ్రతమువినుము
వ్రతమునీయదినీది మావ్రతముమాది! వ్రతము భంగించుమని చెప్పరాదు గాదె!'
-Ibid-367.

గుహుడు రామునకు స్వాగతమిస్తూ పల్కినమాటలను గూడా పేర్కొనవచ్చు. "ఏమి యతిథివచ్చెనింటికి! నా రాజ్య మెల్లనీది! నీకునేమియేమి వలయు నవ్వియవ్వివాడుకో! శ్రీరామ! యేమి చెలికాడో యీవునాకు"!-Ibid-393.

అనసూయతో తనస్వయంవరం వృత్తాంతం చెప్పి ఆమె ఇచ్చిన దివ్యాభరణ లేపవస్త్రాలను తీసుకొని వచ్చి, ఏకాంతంలో రామునితో సీత ,

"మనవైపున ప్రజప్రీతులైన సంతోషము కొలందినిత్తుముధనమున్
గొనుమన్న రీతి ఋషి వనితలు తపమిత్తుమంచు బలుకుదురు సుడీ"

అంటుంది. మరొక సందర్భంలో రాముని ప్రవర్తనను విమర్శిస్తూ నిష్ఠురంగా చెప్పే సీతమాటలలోని గడుసుదనం గమనించవచ్చు.

"నా మొగమే చూడలేదే యీామెయి కొన్నాళ్ళు, మరల నట్లు జరుగదటంచే మో నమ్మకము అక్కట! మీమాటలు నమ్మరాదు మీకేమీకే!" -Ibid-193.

విరాధుడు తనను గురించి చెప్పుకుంటూ గడుసుగా,

"నాపేరే వినలేదా! యీప్రాంతములేల రాక యెవ్వరులు మీరల్"?
"ఏలా వచ్చుటో రాక రాకీ యుర్విస్థలియెుక్కడే దొరకెనా?
ఎచ్చోవిరాధుండు మౌన్యాయుద్దక్షిణ దిఙ్మహేశ్వరుండు" అర.-దశ.-32,34.

"ఈవడుమన్ దపస్వి జనమెవ్వరురారిట పూటపూట బ్రాచీనము నేన్నుపచ్చియెఅచిన్ దినజాలక మొత్తిపోయె, ఓహో! నరమాంసఖాది పులియున్

రుచి, యచ్చమనుష్య మాంసమెంత్తైనరుచో వచింపదగునా? మరిస్నానము చేసి రండికన్" –Ibid–36.

పై విరాధుని మాటల్లో వాని రాక్షసత్వగుణాలక్నా, ధార్ష్ట్యం, అహం కారం, గడుసుదనమే ప్రస్ఫుటమవుతున్నాయి. చివరిలో 'స్నానంచేసి రమ్మనడం' 'స్నానంచేయని వారిని భుజించనని'చెప్పడం విశ్వనాథ సదాచారానురక్తిని చూపిస్తున్నాయి. సుతీక్షుడు రామునితో పల్కుమాటల్లో ఒకవయోవృద్ధుడు ఒక యువకుని తో చనువుగా, ఆత్మీయంగా మాట్లాడునప్పుడున్న గడుసుదనం కూడా కన్పిస్తుంది. రాముడు భగవంతునిగా తెల్సినప్పటికి మాటల్లోని గడుసుదనం ఉంది.

" అదికాదయ్యా! పరీక్షాపదంబునకున్ దాటిన నీవయిట్లనుట మా పుణ్యార్తి లోకంబు కైకొనవాంఛింపవుగాక" –Ibid–160.

సీత రాక్షసులలో విరోధము వద్దని చెప్పే సందర్భంలో గడుసుగా ప్రారంభించి క్రమంగా అసలు విషయం బయటపెడుతుంది.

" నినుగూర్చి నేనెదియునుగాను ఒకచెప్పెడు దాననుగానుగాని
దితిజపాళికై తుదిదినీకదియేటికి చెప్పవే ప్రభూ!"

" నికరముగాక చూచిన నిన్నటిసాయమువేళ మీరుమీరొకటిగ నుంటిరి"

" ఈఉదయమొప్పెము నిన్నును బంచె దల్లికానుకు
మనభాగ్యమీవిధమునంజన నియ్యది చాలనట్లు
నెత్తికి కొనితెచ్చుకోనయిన తీరుననున్నవి యీవిరోధముల్".

పై పద్యాలలో 'నీకునేచెప్పేదానను గాను' 'మీరుమీరొకటి గనుంటిరి' 'నిన్నును బంచెదల్లికానకు' 'నియ్యదిచాలనట్లు' 'నెత్తికి తెచ్చుకోవడం' వంటి ప్రయోగాలలో హితవుచెప్పడంలోని గడుసుదనం తెలుస్తుంది. అంతే కాకుండా

" ఈనామాత్రపుటూహనేరవని కానీ, నేబరిజ్ఞాత్రి నం
చైనం గాదు వచించెదది జనువుచే"

" ఆదైత్యసంతానమే మైనన్నీ కపరాథమున్ సల్పెనా యోగాని నిర్హేతుక ప్రాణాపాయమువా రికేటికి ఘటింప జూతువో చెల్లరే" - అరణ్య–దశవర్ష–197.

పై పద్యమంతా గడుసుదనానికి ఉదాహరణగా పేర్కొనవచ్చు. అగస్త్యుని కథలో వాతాపి ఇల్వల వృత్తాంతం సీత చెప్తుంది. కథ చెప్పడం ముగించి సీత 'బాగుగ లేదా' అని ప్రశ్నించినప్పుడు రాముడు ఎంతో గడుసుగా జవాబు చెప్తున్నాడు.

"నాకాబాగేమో తెలియదు గాని తెలిసినవి రెండు సంగతులు. మొదటిది నీవు రాముని భార్యవవి. రెండవది జనకుగన్న కుమారివని". అప్పుడు సీత

"గాదు గాదు రఘూత్తముని భార్యా రత్నమును" అంటుంది. -Ibid-283.

శూర్పణఖ రావణుని గురించి గొప్పగా చెప్పడంలో అతిశయం గడుసుదనం అహంకారం స్పష్టమౌతాయి.

"ధరాభర్త్స్వామి దైతేశ్వరుండన్నానే పెద్దతల్లి పుత్రకుడు నాకాతండు"

'ఏర్వినరు తఘ్హోర్యక్రియాశ్చర్యముల్' -అరణ్య-పంచవటి-119.

రావణాదుల ఘనత గురించి చెప్తూ, "బ్రహ్మలోకమార్జించిన వారు నా సహోదరులు వారికంత మర్యాదగలదు" అంటుంది. -Ibid-130.

రాముడు శూర్పణఖ తో తామిద్దరికి శృంగారం పొసగదని చెప్తూ "మరియందము కాదన నీదసురులకు నదియేది మీకు సుందరమోమానరులకు గాదది మీకోగిరమేమేసుంతయు బొసగినం జాలుగదే."

"అయినమగడు కాదొ అప్పుడంబు" -పంచవటి-145-146.

లక్ష్మణుని దగ్గరకు వచ్చి తన్ను ప్రేమించమని కోరిన శూర్పణఖతో లక్ష్మణుని సమాధానం ఎంతో గడుసుగా, సుకుమార హాస్యప్రేరకంగా ఉంటుంది.

"ఇదియొక గంతనామెడకు నేటికి గట్టికొవంగ నున్నదే
వదిలి యయోధ్య నిర్మమత వచ్చితి నిచ్చట నున్నపూట లే
నిదియును బూట నీకు మజినెత్తికి నేలకు చేయలేను" - పంచవటి-161.
నాయొక్క పొట్టకోసమె మూయన్న పయిన్ వనావ నాధారపడం
గా యుక్తముకాదంచును జేయుదును పవాసములనశేష దినంబుల్" - 162.
"--------------నీపొట్టకెవారమే
మాడగన్ యోజనమంత యున్నయది రోజున్ రోజునీ భోజనం
బేడన్ వట్టికనీనమైన వగునే యేయేన్గొ! మా తల్లి! నీ
తోడంగాననుమందు గాచపురము నాతో నాకుగ్రైవల్యమే" -Ibid-163.

లక్ష్మణుడు శూర్పణఖను ఆటపట్టిస్తూ దాని రూపాన్ని రాక్షసత్వాన్ని, తనపరాధీనతను సున్నితవ్యంగ్యంతో గడుసుగా చెప్తున్నాడు. కాని మోహంతో నున్న శూర్పణఖకు ఈమాటలు అర్థంకావు.

దుర్ముఖుడు రామునితో 'ఓరగావగి బలేయన్నావె! యీధనుసుమ విన్నుం గని నాల్గుమూరల మనుష్యున్ మేమునీగీతను నిల్వన్వలె? నివ్వధింపక ఖరున్ దర్శింప బోలేవు' అంటాడు. రాముడు రాక్షసులను నియంత్రిస్తొనడం, హెచ్చరించడం వానికి కోపం కల్గించి నాయి. కాని ఆకోపాన్ని వ్యంగ్యం గా తిరస్కారంగా ముందు ప్రదర్శించి చివరలో నిజమైన కోపాన్ని చూపిస్తాడు. బలేయన్నావె యీధనుస్సును, విన్నుంగని అన్నచోట గడుసుదనం. ఈధనుస్సు

ఆయుధంగానే గదా! మమ్ములను బెదిరిస్తున్నావు. మనుష్యులన్న ఉండే చులకన భావాన్ని 'నాల్గుమూరల మనుష్యున్' అనడంలో వ్యక్తపరుస్తాడు.

ఖరుణ్ణి చంపేముందు రాముని మాటల్లో ఉన్న గడుసుదనం చూడవచ్చు.

"ఆకంఠంబుగ మెక్కినట్టి మునిరాజానేక మాంసంబులన్
నీకంఠంబును గత్తిరించి యిదిగో నీచేత కక్కించెదన్
భూకాంతుడయినట్టి యాభరతుడబ్బో! తీక్ష్ణుడు
ఈకార్యమున్ నాకుంబెట్టెన్" -పంచవటి- 442.

అంటాడు. చక్రవర్తియైన భరతుడు దైత్య సంహారం చేసి, ధర్మ సంస్థాపనకై తనను నియోగించినట్లు చెప్పడం గడుసుదనమే. రావణుడు సీతతో ఆశ్రమంవద్ద ఒంటరిగానున్నప్పుడు భిక్షుకునిగా వచ్చి, తన దురహంకారాన్ని చూపుతూ రావణాసురుడి గా చెప్పుకొనే సందర్భంలోని మాటలుగూడ గడుసుగా, ధార్ష్ట్యంగా ఉన్నాయి.

"ఓహో! మూడవవానిజూపుము సమస్తోర్వీ భరంబున్ ఫణా
వ్యూహంబు నందునటోయిటో యొరగగా నూవంగనైనట్టి శే
షాహిం దక్కగ; వింశతి ప్రభు భుజా హంకార సంభారరే
ఖా హేలాధృత శైవ పర్వత భుజాస్కంధున్ ననున్ దక్కగన్" జటాయు - 66.

'ఓహో! మూడవవాని జూపుము' 'శేషాహిందక్కగ' 'పర్వత భుజా స్కందున్' వంటి ప్రయోగాలలోనే కాకుండా శేషాహికన్నా తనే గొప్ప ఎందుకంటే తన పడగలపై భూమిని అటూ ఇటూ ఒరిగేట్లుగా మోస్తున్నాడు. కాని తను తన ఇరవై చేతులలో కైలాసాన్ని అలవోకగా ఎత్తినాడు. అనడంలో హద్దులు లేని దురహంకారం వ్యక్తీకరిస్తున్నాడు. ఆవాక్యవిన్యాసంలో గడుసుదనం ఉంది.

"నాదు వాకిటబడియుంధురావాయువును సూర్యుడగ్ని
నాకునాకేమహైశ్వర్యమైకనబడుమ్మృతిమహోదంష్ట్రకాలదన్నితినేను".Ibid. 67.

అనే ప్రయోగాలు కూడా అటువంటివే! కిష్కింధ కాండలో తారపాత్ర అద్వితీయంగా తీర్చబడింది. ఆమె రాజనీతి, లోకజ్ఞత, మనస్తత్వపరిశీలన, తదను గుణమైన సంభాషణ వంటి గుణాలు మూర్తీభవించినాయి. రెండవసారి సుగ్రీవునితో యుద్ధానికి సన్నద్ధమైతున్న వాలితో "జాగ్రత్త రాముడున్నాడు" అని చెప్పడంలో రాజనీతి, గడసుదనం తెలుస్తాయి.

"నీవేయుద్ధము చేయబోయిన గానీ నేను భీతిల్ల సుగ్రీవుల్ వందల్ వచ్చినన్ భయపడన్, శ్రీరాముడచ్చోటనెదో వృక్షంబును జాటుచేసికొని దూయున్ బాణమేవేళనో, యావేళన్ నిను గాముకోగల్గునూహం జేయలేనయ్యెదన్"
-గజపుష్పి-77.

వాలి పరాక్రమం సుగ్రీవుని యోగ్యత ఆమెకుతెల్సు అందుకే ఎన్ని యుద్ధాలు చేసినా, వందసుగ్రీవులు వచ్చినా భయపడను అనడంలో ఆమె మాటనేర్పు తెలుస్తుంది. రాముని గురించి భయపడుతుంది. దీన్నే వాలి మరణించినప్పుడు దుఃఖిస్తూ చెప్పుకుంటుంది.

"రాముండన్న యముండు కాచుకొనె భర్తా! పోకుమయ్యా! మహో
క్షామంబైనది ధర్మయుద్ధము నీసంగ్రామమూపూర్వ సం
గ్రామంబలెగాదు అటంచు బలుకంగా నీవు విన్నావు గాదు
ఈమాత్రింజనుదెంచి కొంపకుసునీవే నిప్పుముట్టించగన్" – గజపుష్పి–230.

వీటికన్నా లక్ష్మణుడు కోపంతో సుగ్రీవుని దండించడానికి అంతఃపురానికి వచ్చినప్పుడు తారచూపిన గడుసుదనం నేర్పు, మాటల్లో జాణతనం సువ్యక్తమవు తాయి.

" మీమాట యెవరు కాదన రేమీ? వాగ్దాన భంగమెవరాడిరినీ
వేమో యంతఃపూర్వాసామీవ్యము నందువచ్చి జ్యామ్రోయింపన్"

"ఇంతదవ్వువచ్చి యేటికి నూరకపోవ రాజుచూచి పోదుగాని రమ్మ" అంటుంది. అదిచూచి లక్ష్మణుడు తారచాతుర్యానికి గడుసుదనానికి ఆశ్చర్య పోతాడు. లక్ష్మణుడు సుగ్రీవుని నిర్లక్ష్యాన్ని విమర్శిస్తాడు. అప్పుడు

"కట్టైవిరవి ప్రొయ్యిని బెట్టినట్లు ఆడవలెనే! విషయము విషయము వలె పఠింపగను ధర్మము ధర్మము కాని దగునే" అంటూ సుగ్రీవునిదేమీ తప్పులే దంటుంది.

"తాను ప్రమత్తుడైన యదితప్పు, మరేదియులేదు దోసము
జ్ఞానుడు కాడు మూర్ఖుడును గాడు కృతఘ్నుడు గాజాలడా
జ్ఞానిరపేక్ష భావుడును గాడు నమిత్రుడు గాడు నీకు"

అంటూ 'వృథావ్యాకులు చేయబోకుఁ బ్రభ్వు తనూజున్' అంటుంది. పై మాటల్లో సుగ్రీవుని సుగుణాలన్నీ పేర్కొనడంలో తార నేర్పు ఉంది. చివరిలో వృథావ్యాకులు చేయబోకు ఎంతో గడుసైన ప్రయోగం. లక్ష్మణుని కోపం పోయిందని తెల్సుకోడానికి 'ఏది ఒక్కసారి నవ్వు' అంటుంది. 'ఆప్రభువైన రాఘవుని హాసము సర్వజగద్విమోహనంబ ప్రతిమాన మీవతనికైన ప్రియానుజు డిద్ది వంశ శాఖా ప్రణుతంబు చిహ్నమును గావలె! నేది! యెకింతనవ్వుమీ! మీప్రియమిత్రుడున్ హృదయమేదురమోదరసాకృతిం జనున్' అమెగడసరి తనం చూసి లక్ష్మణుడు నివ్వెరపోతాడు. ఆమె రాజ నీతిని ప్రశంసిస్తాడు.

ఈవిధంగా విశ్వనాథ తన రామాయణంలో వివిధ పాత్రల మాటల్లో తెలుగువారి గడుసుదనాన్ని నిపుణంగా చిత్రించినాడు.

## 6.4. కల్పవృక్షంలో వాక్యం- కాకువు

కాకువు అంటే కంఠధ్వనిని మార్చి పల్కడంవల్ల అర్థస్ఫూర్తి మారిపోవడం. ఒకే పదాన్ని అక్షరాన్ని లేదా వాక్యాన్ని పలికే తీరులో కంఠధ్వనిలోని భేదంవల్ల అర్థం మారిపోతుంది. వినేవారికి అదిచాలా బాగా అర్థమౌతుంది. వ్యవహారంలో మాట్లాడునప్పుడు ప్రతివ్యక్తికీ ఇది అనుభవసిద్ధమే. భాషాశాస్త్రంలో ఒకే పదంలో ఈకాకువుంటే దాన్నే 'ఊనిక' **(Accent)** అంటాం. మొత్తం వాక్యంలో ఉంటే 'స్వరం' **(Pitch)** అంటారు. రెరటినీ కలిపి ఉంటే 'వాక్యస్వరము' అంటాం **(Intonation)**. దీనినే భాషశాస్త్రం కొన్ని చిహ్నాలలో సూచిస్తుంది.

| | | |
|---|---|---|
| నేను బెంగుళూరు వెళ్ళాను | – | సామాన్యార్థం |
| నేను బెంగుళూరు వెళ్ళాను | – | ప్రశ్నార్థం |
| నేను బెంగుళూరు వెళ్ళాను | – | నిరసార్థం |

ఈ విధంగా సాధారణమైన కంఠస్వరాన్ని మార్చడంవల్ల పలికే మాటల్లో ఒక వ్యంగ్యం భాసిస్తుంది. అది ఆభాషాస్వరూపాన్ని బట్టి స్వభావాన్ని బట్టి తళుక్కున మెరుస్తుంది. కాకువును నిర్వచిస్తూ విశ్వనాథ తన గ్రామ్యమా? వాడుక భాషా? అనే ప్రసంగంలో చెప్పిన మాటలు పరిశీలిస్తే పైన చర్చించిన విషయం ఇంకా స్పష్టపడుతుంది.

"కాకువు అంటే భావద్యోతకానికి ఉచ్చారణలో చూపే ఒడుపు.
ఒక భాషాసామర్థ్యం ఆభాషలో కాకుధ్వనిని పట్టి తెలుస్తుంది.
ఆకాకుధ్వనిని గ్రాంథిక భాషకన్నా వాడకభాష మిక్కిలిగా
ప్రయోగిస్తుంది" – విశ్వనాథ అసంకలిత సాహిత్యం – వ్యాసములు – పే .154.

ఒక భాషాశక్తి కాకువులో ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే శ్రోతకు వక్త హృదయోద్వేగం స్పష్టమయ్యేది దీనితోనే! విశ్వనాథ అభిప్రాయంలో కావ్యరచనలో కాకువును ప్రయోగించి, సఫలీకృతుడు కావడం దాదాపు అసాధ్యం. ఒకతిక్కన మాత్రమే దాన్ని సాధించినాడు★. అందుకే తిక్కన భారతం చదవడం కష్టం. సందర్భానుసారంగా కంఠధ్వని మార్చి చదివితే గాని అర్థం సుబోధకమై రసస్ఫూర్తి కల్గదు. తిక్కన సాధించిన దాన్ని విశ్వనాథకూడా సాధించి నాడు. తన రామాయణం వాడుకభాషలో వ్రాసినాడు. వాడుకభాషలోని కాకువును తన కావ్యంలో గూడ ప్రవేశపెట్టినాడు. తత్తదుచిత సందర్భాలలో ఈ ప్రయోగాలు అర్థాన్ని విస్పష్టపరచి పఠితకు ఆనందాన్ని కల్గిస్తాయి.

---

★ *"కాకుధ్వని వాడుక భాషలోనే ఉంది. గ్రాంధిక భాషలో కాకువును సాధించుకోవాలి. ఈ కాకువును గ్రాంధిక భాషలో ఇమిడ్చేటందుకు తిక్కన్న పడ్డ కష్టం భగవంతుడికి తెలుసు".* – *విశ్వనాథ అసంకలిత సాహిత్యం 1.పు.155*

ఈఅంశాన్ని స్థాలీపులాకన్యాయంగా పరిశీలిద్దాం! "విశ్వనాథ వాడుక భాష లోని కాకువు స్థానంలో కావ్యభాషలో ఎక్కువగా ద్రుతాలను ఆదరించడం కనిపిస్తుంది."- తిరుపతి వ్యాసాలు. పు. 103

కొన్ని ఉదాహరణలతో ఈ అంశాన్ని స్పష్టపరచ వచ్చు.

| వ్యవహారరూపం | - | కావ్యరూపం | |
|---|---|---|---|
| పాపంరాజుదీ-కష్టాలు ప్రజలవీ | - | పాపమూర్వీపతిదిన్-విక్రుతపు బాములు ప్రజలవి. | బాల.పు.27. |
| ఆమీదట తండ్రీ (తండ్రికూడ)- నాకు చెప్పలేదు | - | ఆవలన్ ఛదింపరు నాకుదండ్రులున్ | బాల.పు.31. |
| ఇదీ | - | ఇదిన్ | బాల.పు.30. |
| నాడూ నేడూ | - | నాడు మరి నేడున్ | బాల.పు.30. |
| ఈశబరి సేవ మరీ మరీ చిత్రం | - | ఈశబరి సేవ మఱిన్ మఱి చిత్రమైచనెన్ | |
| ఇది ఈపాపకు అప్పజెప్తారా | - | ఇది ఈబాలిక కప్పజెప్పుదురటే | |

నాకు నిజంగా ఎప్పుడూ కలలు రావు- నాకు నిజముగనెప్పుడు స్వప్నములు రావు

| | | | |
|---|---|---|---|
| రాత్రంతా ఒక్కటే కలలు | - | రాత్రి యొక్కటే స్వప్నముల్ | - అ.ద.359 |
| మరీమరీ రాముని చూసిచూసి పోయినారు | - | మరియున్ మరి రాము జూచి చూచిచనిరి. | అర.పంచవటి- |
| నేనూ-నీవూ-మూడోవానికి తెలియదు. | - | నేనును-నీవును మూడవవానికి దెలియదు. | అర.మారీచ - 159. |
| చాలా తెలుసే | - | చాలా దెలియునే | అర.మారీచ -210 |
| కాకున్నా | - | కాకను | అర.మారీచ-223. |
| మీరిద్దరూ | - | మీరలిద్దరున్ | అర.మారీచ-325. |
| గౌరవించమని అన్నారు కూడా | - | సమాదరింపుమని యన్నారున్ | బాల. అహల్య-134. |
| ఆమెక్కుబడికూడా తీరుతుంది. | - | యామ్రొక్కునుందీరెడున్ | -శబరీ.67 |
| చిన్న సంపదా? | - | అల్లంత సంపత్త | -అయో-పాదూ-426. |

ఈ విధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో కాకువును ప్రయోగించి తెలుగు భాషా శక్తిని మరొక్కమారు చాటి చెప్పినారు.

## 6. 5. లోకవ్యవహారంలో ఉండే వాక్యాలను యథాక్రమంగా ఛందస్సులో ప్రయోగించడం.

మన భావవ్యక్తీకరణ వాక్యం రూపంలో ఉంటుంది. అర్థవంతమైన పదముల కూర్పు వాక్యం. భాషలో వాక్యానికి స్థిరత్వం ఎక్కువ. అంటే పదజాలమంత త్వరగా వాక్యం మార్పులకు లోనుగాదు. అందుకే భాషావిషయకంగా కూడా శాశ్వతస్థానాన్ని ఆశించే కవులు, రచయితల వాక్యరచనలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని, ప్రజల వ్యవహారానికి దగ్గరగా ఉండేటట్లుగా చూస్తారు. ఇట్టి పద్ధతి వారికి ఆభాషా సాహిత్యంలో చిరస్థాయిని కల్పిస్తుంది. వాక్యంలోని పదాల కూర్పు జాతీయంగా దేశీయంగా ఉండడమే ఇక్కడ అతి ముఖ్యవిషయం. అప్పుడే ఆవాక్యనిర్మాణంలో వ్యావహారికత నిండి, పఠితకు ఆకావ్యం చాలా సన్నిహితమై, రసస్ఫూర్తిని కల్గిస్తుంది. ఆ భాష 'భాషాతనం' (ness) ఇటువంటి వాక్యరచనలోనే ప్రదర్శింప బడుతుంది. ఈవిషయంలో అనితర సాధ్యమైన ప్రతిభతో **నభూతో నభవిష్యతి** అనేట్లుగా తన కల్పవృక్షంలో వాక్యనిర్మాణంలో వ్యావహారికతను ప్రదర్శించినాడు విశ్వనాథ. తెలుగుభాషాతనాన్ని వాక్యరచనద్వారా సాధించి భాషాతత్త్వాన్ని ప్రదర్శించినాడు. తెలుగు భాషా స్వభావాన్ని పుణికిపుచ్చుకుని, దానిశక్తిని, విశ్వరూపంగా ప్రదర్శించినాడు. తెలుగువ్యవహారంలో ఉన్న వాక్యంలోని పదాల కూర్పులో ఉండే క్రమం భంగం కాకుండా యథాతథంగా ఛందస్సులో నిబద్ధించడం ఈకవిలోమాత్రమే కన్పించే ప్రత్యేకగుణం. ఈ లక్షణానికి కావ్య మంతా ఉదాహరణనే. అంతేకాకుండా విశ్వనాథకు ఛందస్సు పై గల అధికారం కూడా తెలుస్తుంది. తిక్కన ఛందో లక్షణాలను వింగడిస్తూ విశ్వనాథ చెప్పిన మాటలు ఆయనకు కూడా వర్తిస్తాయి.

> "ఏకవియైనను ఛందస్సు చెప్పినట్లు కొంతకాకపోయిన
> కొంతయైనా వినును. తిక్కన్న మాత్రమట్లుగాదు.
> ఆయన చెప్పినట్లు ఛందస్సు వినవలసినదే! విన్నది!
> విన్నది కనుకనే ఆంధ్రసారస్వతము మధ్యందిన
> సూర్యమండలము వలె భాసించుచున్నది".
>
> –(తిక్కన గారి శేషత్వము) విశ్వనాథ అసంకలిత సాహిత్యం – 1పు.83.

మిగిలిన కవులలో వలె గాక ఈకవిలో పద్యం దూరాన్వయం లేకుండా వ్యవహారంలో మనంమాట్లాడే క్రమంలోనే ఉంటుంది. కొన్ని ఉదాహరణలను గమనిస్తే ఈవిషయం స్పష్టమౌతుంది. దశరథ సుమంత్రుల సంభాషణలోని పద్యాలను పరిశీలించవచ్చు.

> "నీకొక్కండు వలయునో యది యడుగన్ ననువలెనో
> నీవలసిన దనుకనెదురు చూడమికి స్వతంత్రత లేదే"

"నీకేది కావలయునో యది కైకొమ్ము" - బాల.ఇష్టి-30.

"నాకు నేమి కావలయును? మీరీకరణి దిగులు పొందుచు,
మాకు దిగులు కలుగుసేత మాన్పగవలయున్". -Ibid-31.

నీకొకటి కావలెనా? అదినన్ను అడుగవలెనా? నీకు కావల్సినప్పుడు ఏదురు చూడకుండా తీసుకోవడానికి స్వాతంత్ర్యం లేదా? నీకేమి కావాలంటే అది తీసుకో!

నాకేమి కావలెను? మీరీ రీతి దిగులు పడుతూ మాకుదిగులు కల్గించడం మానుకోవలె!

"జనపతి! సుహృత్తులో బంధుజనులో యిద్ది చేతితో తీసి వేసెడి సేగి కాదు".

"దైవ మన కూాలమైనప్పు తమకుకూడ గొడుకు గలుగును సేనెఱుంగుదు దీని"

పై పద్యాన్ని వివరించడమే పనిలేదు. అంత స్పష్టంగా ఉంది. "వెన్నుడు వచ్చునేని, యామునిపతి తెచ్చునేని నవభూషలు జీరలు దాల్చి యెంత వెన్నునిం దనియింతు" -Ibid-131.

విష్ణువు వచ్చేటట్లయితే, ఆపశిష్యమహర్షి తెచ్చేట్లయితే, క్రొత్తక్రొత్త ఆభరణాలు, చీరలు ధరించి విష్ణువును ఎంతని ప్రసన్నుణ్ణి చేసుకో గలను?

"త్రోవయొక్కటి గలదది దుర్ఘటంబు, మేము బూర్వమె చెప్పబోయెదము గావి చేయుగనసాధ్యమని దానిని జెప్పలేదు" -Ibid-157.

ఒకదారి ఉంది కాని చాలా కష్టం. మేము ముందే చెప్పేవాళ్ళము కాని చేసేందుకు సాధ్యం కాదని చెప్పలేదు.

"ఎండలో బడి వచ్చితింక స్నానము చేసి విశ్రాంతి గైకొనదే కుమారి! ఎన్నాళ్ళులైనదే యీవు రాఘవ కులమ్మును వీడిచని యోసి! ముద్దుబిడ్డ!" 251.

ఎండలో బడి వచ్చినావు. ఇంకస్నానంచేసి విశ్రాంతి తీసుకోమ్మా! ఎన్నాళ్ళైంది నీవు రఘువంశం విడిచి పెట్టిపోయి!

"జనకున్ బిలువంగనొను నీవేచని పిల్చుటొప్పు మరి యేరిన్ పంపుట యెప్పునే" -Ibid -300.

జనకుణ్ణిపిలవాలి నీవేవెళ్ళి పిల్చడం బాగు. మరి ఎవరినో పంపించడం బాగుంటుందా?

"ఇద్దరన్ బిలువ బంపుము-కాదు మఱీవె పోయి పిల్వుము"-Ibid-303

ఇద్దరినీ ఆహ్వానించేందుకు పంపించు. కాదు నీవే పోయి పిలువు.

"కాలుచున్నది కాబోలు క్షీరాన్నమిదె దొన్నెలను దెచ్చి యిత్తునుండుడు"

కాలుతున్నట్లుంది గదా! క్షీరాన్నం. ఇదిగో దొన్నెలను తెచ్చియిస్తానుండండి.

"ఇది గడ్డపెరుగు మీఱింకగొంచెము వేసికొనవలెజలువ చేయును గదండి"

"ఇది గడ్డపెరుగు మీరింకా కొంచెం వేసికోవాలి. చలువ చేస్తుంది గదా!

ఎన్నన్ నీవు జటాయువా! సఖుడ! రా! ఎన్నాళ్ళకెన్నాళ్ళకు నన్నున్ లోన దలంచినావు" -Ibid-346.

నీవు జటాయునివా! మిత్రమా! రా! ఎన్ని రోజులకు నేను గుర్తుకొచ్చినాను,

"ఇప్పుడటంచుగాదు గద! యెప్పటికిన్ స్మృతినుండి పోదనాకు" -17.

"ఇప్పుడనే కాదుగదా! ఎప్పటికీ మరచిపోలేను".

"ఈ మహియేరు పడ్డ మొదలెందఱు లేరసురుల్? మరేమివీడే మొదలా? పురానముచివృతులకన్న వెల్గబెట్టినా?" -Ibid-23.

ఈలోకంపుట్టినప్పటినుండి రాక్షసులు ఎంతమంది లేరు? మరేమివీడే మొదటివాడా? మునుపటి నముచి, వృత్రాసురలకన్న వెలగబెట్టినాడా? "మంత్రసానితో నొకతె 'మానుము తప్పుడుదాన! పిల్లవాడెంతగనేడ్చెనే' యనిన నేడ్వడొ? యింకను వడ్లగింజ ముల్లంతటి స్వామి వచ్చె" -Ibid-214.

మంత్రసానితో ఒకస్త్రీ చాల్లే! ఊరుకో తప్పుడు దాన! పిల్లవాడెంతగా ఏడ్చినాడో! అంటే ఏందుకేడ్వడు? ఇంక వడ్లగింజముల్లంతటి స్వామి వచ్చెగదా! అని జవాబు చెప్పింది. పైభావం ఎంతో తాత్త్వికమైనది. నారాయణ సూక్తంలో మనలోనే ఉన్న పరమాత్మ స్వరూప వర్ణనం ఉంది. "**నీవారశూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమ**" అనే భావం చెప్పబడింది.

"ఎగబడి శ్రీరాము నేపూట కాపూట గనకున్న బ్రాణముల్ చనెడి యా యయోధ్యా పురీప్రజలు" -Ibid -352.

ఎగబడి రాముణ్ణి ఏపూటకాపూట చూడకుంటే ప్రాణాలు పోయేట్లున్న అయోధ్యాపుర ప్రజలు.

"ఎలమిన్ దానిది వేళపాళయని లేదెల్లప్పుడున్ రామచంద్రుల్
తానున్ తన కార్ముకంబు వడి జేరున్ గైకయీ సౌధభూముల "Ibid - 419.

వేళాపాళా లేకుండా ఎప్పుడు రాముడు తనూ తనవిల్లుతో వెంటనే కైకేయి భవనానికి పోతాడు. "అదిగాకయు గోపము వచ్చుటలేదు తొంటివలె నాకు నృపా!" అహ-40.

అదీగాక కోపం రావడం లేదు ముందు మాదిరి నాకు రాజా!

"పాపమెన్నేండ్లకో పడయ జాలవు సంతు తుదకేమొ రత్నపు దునుకకలిగె
ఏముని యాశ్రమమ్మేగిన నీకుమారుని గూర్చియే చెప్పుకొనుచునుంద్రు"
-బాల-అహల్య-24.

పాపం! ఎన్నో సంవత్సరాలకు కాని సంతానం పొందలేకపోయినావు. వివరీతమా రత్నం ముక్కి పుట్టినాడు. ఏముని ఆశ్రమానికి పోయినా నీ కొడుకును గురించే చెప్పుకుంటుంటారు.

'అవునయ్యా! అవునిత్తునంటివి మొదలీ యంతంబునందీయనంటివి'.62

అవునయ్యా! అవును ముందుగా ఇస్తానన్నావు చివరకీయనంటున్నావు

'బలినపేంపంగ మిగిలిన పాలములేక చచ్చిపోవెంమమండగా జాలి గుండె
దొరయు బలిరాజు బాతాళ ధరణిముండనిచ్చి, ముల్లోకమింద్రునకిచ్చె స్వామి"

బలి ఉండేందుకు నేలనే లేకపోవడంతో చనిపోదామనుకుంటుంటే, జాలి గుండె ఉండే విష్ణువు బలిని పాతాళలోకంలో ఉండనిచ్చి, ముల్లోకాలను ఇంద్రునికిచ్చినాడు.

'క్షమతల్లులార! క్షమయే! క్షమ ఎంతటి దండు?" -Ibid-215.

'మీయారోగ్యము చూచుకోవలెనయా! మీతండ్రి కష్టంబుతోనా యంబోమిము బంప నున్నబడె" -Ibid-265.

మీ ఆరోగ్యం చూసుకోవాలయ్యా! మీనాయన మిమ్మల్నిలను నావెంట పంపేందుకు ఎంతో కష్టపడినాడు.

ఏమీ! యమ్మ శిలాతనప్పినియు దావీకుట్టకాత్తాకినమ్ శ్రీమన్నొనాన మానుషాకృతిని దాల్చెన్ జెప్పవే గాధిమతీ! —బాల—ధను—25.

ఏమీ! రాయిగా నున్న అమ్మ ఈబాలుని కాలు తాకుతూనే మనిషిగా మారిందా? చెప్పు విశ్వామిత్రా!

'ఎచ్చటి సైన్యమొక్కడును నిద్దఱునా? యది యెంతమంది?" —బా.ధ.65.

ఎక్కడి సైన్యం! ఒక్కడా? ఇద్దరా? అది ఎంతమంది?

"నన్ను మహాత్ముడైన మునినాథుడు వీరికి దోలి పెట్టునా
యెన్నడు నన్ను బాయని మునీంద్రుడు నేటికి బాయునన్నా?"' -Ibid-78.

నన్ను మహాత్ముడైనవాడు వీరికి తోలిపెడ్తాడా? ఎప్పుడూ నన్ను విడిచిపెట్టని మునీంద్రుడు ఎందుకు విడిచిపెడతాడు నన్ను?

'ఔరౌర! బ్రహ్మబలమును నిరుధింపగ రాజవిర్యశ్య బలప్రారంభమంత సేయదురా?" -Ibid-100.

ఔరౌర! బ్రహ్మబలము నీరాజబలమంత చేయందారా?

'మీరరిగి యెల్ల బుషులను బిలిచిరండీ! నాదుమాటగా నమున్నాత్త శిష్యక పర్వీజముగ నెవ్వైన గాదనవేని నాతో జెప్పుడదిచ్చి మీరువరుగుడు"132.

మీరు పోయి ఋషులందరినీ పిలిచిరండి! నామాటగా శిష్య, స్నేహిత, ఋత్విక్సమేతంగా(రమ్మనండి) ఎవడైనా కాదన్నాడా! వచ్చి ఆమాటనాతో చెప్పండి. పొండి!

'నీవికొక్క సంగతి జూచినావె వత్స! యన్ని యంశములు జెప్పిన తీరు వేఱు మేనకథ తీరు వేఱుగాదె?' -Ibid-272. నీవింకొక సంగతి చూచినావా? అన్ని విషయాలు చెప్పిన పద్ధతి వేరే మేనక కథ చెప్పిన తీరే వేరుగదా! 'ఏమహాప్రభువైన యెక్కు పెట్టినెవలె నాయన నీయన యేమొ యనియె నొకడు' -Ibid-293. ఎవరో ఒక మహాపురుషుడు ఎక్కుపెట్టాలిసిందే ఆయనే ఈయనేమొ? అన్నాడొకడు.

'కై విలుగొడ్డలి పూనివచ్చి నీవడిగిన మాత్రనిచ్చుటకె యావును దెచ్చితి బొమ్ము మూర్ఖుడా చెడెదవు' -Ibid-460. 'చేతిలో విల్లూ గొడ్డలీ పట్టుకొని వచ్చి నీవడిగినంతనే ఇచ్చేందుకే ఆవును తెచ్చినానా? ఫో, ఫో మూర్ఖుడా చెడిపోతావు'.

'నాయన! నీవు నాకడుపునంబడినప్పటి దాక కైకతోనే యఖిలంబుగా
మనియె నీజనకుండిక నిన్నుజూచి యెదో ఒకరీతి నన్నుగనునోయి!
నీకు సైతమున్ నాయెడ ప్రేమలేని యెడ నాబ్రదుకేమనవచ్చురా! శిశూ!'115

ఓ నాయనా! నీవు నాకడుపులో పడేవరకు కైకతోనే సర్వస్వంగా ఉండినాడు నీతండ్రి ఇంక నిన్ను చూచి ఏదో ఒకరకంగా నన్ను చూస్తున్నాడు. నీకు కూడా నామీద ప్రేమలేకుంటే నా బ్రతుకేమవుతుందిరా! బాబూ!

'ఇరువది నాళ్లేండ్లుగ నిదెప్పుడిదెప్పుడటంచు గన్నులం
దెఱచి ప్రతీక్ష చేయుదు గదే' -అయోధ్య-అభిషేక-76.

"లోకులు ననునాడి పోసెదరు కుబ్జని సద్వ్రత భంగ కారిణిం
బలె మరియేమి ముంచుకొని వచ్చినదీనడిరాత్రి వేళలో" -Ibid-93.

'ఎక్కడ భరతుడు ప్రజలకు మిక్కిలి ప్రియుడౌనో యంచు మేదిని పతియే యెక్క పరి పట్టుమని తానిక్కడ నీకొడుకు నిలువనీయడయోధ్యన్' అభి-130.

'అంతకోపమేమిటికి? నౌననియేకద చెప్పుచుంటి నే
నెంతలు దైత్యులో మరియు నెంతయొ రాముడు నాకునేల' Ibid-153.

'నీవడిగినయది చేసెద నీవించుక నాదు నెదుట నిలువకు మింకన్
నావిధము నేన యెఱుగును నీవో నేనోచను మరణింపక మున్నున్' -Ibid-168.

'నను నాయన చూచినట్లు భాసురలగు దల్లులందెవరు చూతురు?
నేనన జచ్చిపోవునే' -Ibid-419.

'అని నన్ను బంపిరి తండ్రియు జననియు, నను నిద్రలేపి జనుషాంధులు లేవను లేరు ముసలివారలు చనుదెంచితి నిటకు నీవచంపితి నన్నున్'. -ముని.179.

'నీ నిలుసు త్రోవ వెదుకను రానైనం గన్నులేక రాలేముకదా!
మానాయన! నీరిటులెమ్మ! నాలుక పిడుచుకకట్టె! మిహికాస్పర్శా!' Ibid-190.

'మీరందఱెరిగినదియే ధారుణిపతి నన్నునామె దగ్గర నుంచంగోరకయకాద!
తాతల యూరుననను బెరుగనిచ్చె నొగి నిన్నాళ్ళున్ 'నిరతము నామెకేనెవరో,
క్షము నాకును నామెయెవ్వరో, జరిగినదిట్లు నేటికి' -459

'రాముని దెత్తువా? యతడు నిందే నిల్వకుండంజనెన్'. "ఓయమ్మా
ఎదుకమ్మా ఏడుపు? నీవుకోరితెది యదినీవై చేయుట కాదే?" -పాదూ-203.

'ఓతాతగారు! చూడుడల భరద్వాజ ముని చెప్పినట్టి గుర్తులెల్ల

సరిపోవుమండెడు నీస్థలాన' "అన్నాదమ్ముల యందు స్నేహములు లేవా
శమాత్రమ్మ! నాకన్నన్ నీకు విరోధియా భరతుడు" -Ibid-495.

'మునులంబుల్ గొనబోదురీ మొసలి చంపున్ వారినంచెంచి దానిని దోరించితి
ఆమా మొసలి కానీమంచిది' -అయోధ్య-అనసూయ-43.

మారీచుడు లేడిగా మారి తన ఆశ్రమందు తిరుగాడుతుంటే, చూచిన సీత
రామలక్ష్మణులను పిలిచి చూపిస్తుంది. ఆసందర్భంలోని ఆమె మాటలు చాలా
సహజంగా, మనం మాట్లాడుకున్నట్లే ఉన్నాయి. "ఇదిగో యోస్వామి!
ఇట్లురమ్మిట్లు రమ్మ; ఓమఱది నీవు కూడ రావోయి రమ్మటంచు"
అరణ్య-మారీచ-284.

"మనమెదో దానిజేయుదమని భయంబు, భయములేదులే రామ్మ పైడితల్లి"
మనమిట్టి లేడి గనినామని చెప్పిన నమ్మరెవ్వర సలీ లేడింగొని చని కనక
శృంగంబంచును చెప్పుచు నమ్మనప్పుడు చూపింపవలెన్ -Ibid-290.

"మన యానందము మాటయాపయి" -Ibid-296.

ఈవిధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో పరిశ్కృతంగా ఛందస్సులో వ్యావహారిక
వాక్యక్రమాన్ని యథతథంగా నిబంధించి తెలుగు దనంలో కావ్యాన్ని ముంచివేసినాడు.

## అథస్సూచికలు :-

*1.* సాహిత్య దర్పణం - (రెండవ పరిచ్ఛేదం) - కారిక *1*
*2.* ప్రౌఢవ్యాకరణం(వాక్య పరిచ్ఛేదం)-బహుజన పల్లి సీతారామాచార్యులు
*3.* విశ్వనాథ అసంకలిత సాహిత్యం - *1* వ్యాసములు. పుట *263*
*4.* తిరుపతి వ్యాసాలు పుట *95* - బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు
*5.* తెలుగు సామెతలు పీఠిక - విశ్వనాథ (మూడవ ప్రచురణ)*1986.*
*6. 3.* విశ్వనాథ అసంకలిత సాహిత్యం - *1* వ్యాసములు. పుట *155.*

# ఏడవ ప్రకరణం

# సంభాషణలలో తెలుగుదనం

## 7.1. పాత్రోచిత భాష (వ్యక్తిగత భాష). (IDIOLECT)

"వేర్వేరు ప్రాంతాలలో మాట్లాడే మాండలిక భాషల మధ్య భేదం ఉన్నట్లు, వేర్వేరు సాంఘిక వర్గాల భాషల మధ్య భేదం ఉన్నట్లుగానే వ్యక్తుల భాషల మధ్యకూడా సూక్ష్మంగా పరిశీలిస్తే భేదం కన్పిస్తుంది. ఇట్టివ్యక్తిగత భాషను భాషాశాస్త్రవేత్తలు (IDIOLECT) అంటారు".

చిన్న చిన్న వాక్యాలు మాటల్లాడడం ఒక పద్ధతి అయితే వాక్యం ఎప్పటికీ అంతం కాకుండా మాట్లాడడం ఒకపద్ధతి కావచ్చు. కొందరు ప్రతి విషయంలో ప్రశ్నరూపంలో ప్రకటించే శైలి కన్పించవచ్చు. రామాయణ కల్పవృక్షంలో ఈ (IDIOLECT) వాడుకబహుళంగా కన్పిస్తుంది. మన నిత్యవ్యవహారంలో బాగా దగ్గరివారు, పరిచయస్తులు మాటల్లో కన్పించే వైవిధ్యాన్నంతా కల్పవృక్ష భాషలో దర్శించవచ్చు. ఇది కూడా కల్పవృక్షం తెలుగు రామాయణం కావడానికి దోహదపడిన ముఖ్యాంశాలలో ఒకటి. అటువంటివి కొన్ని పరిశీలించడం ఎంతైన అవసరము.

సుమంత్రుడు రాఘవులకు యుగాలనాటి మంత్రి. దశరథుడు, రాజైనా కూడా అతనిపై వాత్సల్యం ఒకరకమైన అధికారం ఉంటుంది. ఈధోరణిలో సుమంత్రుని మాటలు ఉంటాయి.

"నిద్రాహారము లెల్లమాని, ఇదిగో! నీమంత్రులున్ గాఢ శుక్ప్రద్రూ సంభవ దష్టులై మెలికలుంగా జుట్టుకొంచుందురు" -బాల.ఇష్టి-32

పై వాక్యము రాజుతో మంత్రి మాట్లాడేట్లుగా లేదు. 'ఇదిగో', 'నీ మంత్రులు' వంటి ప్రయోగాలు సుమంత్రుని ధార్ష్ట్యాన్ని సూచిస్తాయి. అట్లే 'జనపతి'! సుహృత్తులో, బంధుజనులో యిద్ది చేతిలో దీసివేసెడిసేగి కాదు. - **40.**

'నీరాజ్యంబున ధర్మవుంగొఱతగానీ యోవృధాశోకి! వృధ్వీరాజ్య ప్రియకేకి! వేయి దివిటీల్వేయించినన్ లేదు' -**44.** పై సంబోధనలు కూడా అట్టివే.

"నాతోరా! రేప యయోధ్యాతీర్థము సేసివత్తము" - **45.**

'నీ ధర్మంబుల బలము చేసి మతి పుత్రులు గలుగుట చెడదునీకు దూతాఘమతి'! -**81.**

దశరథుని మాటల్లో చిన్న చిన్న వాక్యాలతో మాట్లాడడం కనిపిస్తుంది. మునులతో, 'ఇనకర సంతతి ప్రతతి కించుకసాగనిలోపమున్నదే?

---- ననుబట్టిలో షమని పుట్టగ జేయకుడు - అంజలించెదన్ -97.

'పుత్రార్థ మశ్వమేధ సత్రంబొనరింతు' - 99.

కౌసల్యతో, 'నీపేరు చెప్పెను - నీదేకడుపున్ ఫలించునని చెప్పెన్ -128.

"కన్నుల నత్తరుల్ బుగులు కాటుక బెట్టుము
పైడి చీరలెన్నిన్నియో పెట్టెదీసి ధరియింపుము
ఇప్పుడే మరకుము హారిలోఖ పెట్టవలయు
మన కడుపుపంట కతనిదాక పదింతలు ఫలమిచ్చెడు" -129-130.

సుమిత్రతో, 'ఆకాంక్షల వెంట బడియు యదుగన ఫలముల్
పొలములో వానయొక చెక్కగుటిసి వేరొకఁజెక్కఁనుక్కఁపడదె' -134,135.

## యవ్వన వతులైన స్త్రీల వచో చాతుర్యం :-

ఋష్యశృంగుని తెచ్చేందుకు పోతామని పరిచారికలు చెప్పేమాటల్లో గడసుదనం-

"దివిషదీశ్వరుడు లేక మౌనులున్ గుపురు గుప్పుచు పొగల్ వెలార్పగా
నపుడసప్పుల యగ్నిరేగగా నపురి! యచ్చరల నంపునంటగా!
క్ష్మానాథుల్ మఱి మము బంపినన్ మౌనీంద్రున్ గొని మమతందెత్తున్
దేనుంజాలక ధృతి నేరానే రాను" - బాల-ఇష్టి-167-168.

ఆశ్రమం చేరి, "ఓసీ! నవ్వెక్కువనీకు, మౌనినాథుడుడేరిగినన్
జవ్వలగు దియ్యదనములు" - Ibid.172

'కోపంబున ఓసీ, మిమ్ముమెవరిందున్ బంపినారన్న భూవరునిన్ జెప్పకు, మేమే వచ్చితిమనన్, బాడానో, బీడానో' - Ibid.178

ఋష్యశృంగునితో, బ్రాహ్మణ సంప్రదాయములుగ్రుచ్చిన మాటలేర్చి మాట్లాడినారు.

'ఇంత కన్న వలెనే చరితార్థులు మమ్ము జేయగన్ ఆయేడీయేడుతరాల్ మాయురే! తరియించు, మూడుమంటలు నెగడున్' -Ibid. 188

మాయాశ్రమహోమ గవీపాయసములు చారితార్థ్య ఫణితి వహించున్ -Ibid.189

'మిమ్ములబట్టి నిల్చితిమి; మేమునుబోవలె, మాకును బ్రత్యవాయమ్ములు బుట్టు;
తత్క్షణ మయార్చింపలెజని; మీదునాతిథేయమ్ములలో మాకువచ్చె
భవదాగమున నార్ధమయుండు మందురా ముమ్ములవిందెవెల్లి!'

శాంతనిస్తానని రాజు చెప్పగా ముని సిగ్గుపొందినప్పుడు వారవనితలు,

'బురే! మజ్జారే! పురికిన్ వనంబునకు నీమాత్రంబు భేదంబు'

అని మునిని వేళాకోళం చేసినారు. వారవనితల గడుసరి భాష ఇది.

అట్లే కుశనాథుని కూతుళ్ళు వాయుదేవుని వేళాకోళం చేసే సందర్భంలో

కూడా, చప్పట్లు కొడుతూ, కిలకిల నవ్వుతూ 'వందమందిమి నీకుగావలెనె 'నీ తాత్పర్యము వందచాలుదుమె'! కానీ చాలమేమో! ఈతుల్ కల్గనే స్త్రీలకు'
- అహల్య -236-237.

"కుశనాథు కూతులన్ మది నీవెంఱుంగుము సమర్థలము, నీవని లుండటం చెఱుంగుదము, తపోనిధానునకు కోపము తేకుము. మాదు తండ్రికిన్ అడుగుము పోయి మాదు పిత; నాయన నిచ్చెనయేని నీకహో! యుడుగర లొడు మేఘు ."241.

పసిపిల్లలు వచ్చీరాని తొక్కు పల్కులు పల్కడం గూడా అట్లే ఆదే పద్ధతిలో వాడి నాడు విశ్వనాథ. రాముడు బాల్యంలో పేర్లడిగితే పలికే పద్ధతి చెపుతూ, తానో' లాములు' తండ్రి పేరెవరయ్యా?' దాచాత మాలాలు', నాలే నాపేరన 'నమ్మ గాల' నగ' నొల్లందల్లి' కౌసల్య 'తండ్రీ! నాగా ననబోయి రాక కనులన్ నీర్వెట్ట' - బా - అవ- 334.కౌసల్యనేగానే గామలే యమ్మనే యని ప్రభున్ గౌసల్య ముద్దాడెడిన్.

వచ్చీరాని పలుకులతో తన పేరు తల్లితండ్రులపేర్లు, అన్నా, అక్కలపేర్లు చెప్పించడం పిల్లలకు భాషా జ్ఞానం నేర్పే పద్ధతిలో తల్లిది ముఖ్యపాత్ర. కౌసల్య రామునితో చెప్పించేటప్పుడు రాముని తొక్కుపలుకులను యథాతథంగా ప్రయోగించినాడు విశ్వనాథ. దీనితో రసస్ఫూర్తి కల్గింది.

రాముడు - లాములు

దశరథ మహారాజు - దాచాత మాలాలు

అమ్మగారు - అమ్మాగాలు గామారినాయి.

చివరకు 'కౌసల్య' అనే పేరు 'కన్నుల నీర్వెట్టుకొన్న' రాముని చూచి, కౌసల్యమ కానేకాను అమ్మనే అని ముద్దాడింది కౌసల్య.

పేరంట్రాండ్రు బాలరాముని తొట్లెలోవేసే వేడుకలో మాట్లాడే మాటలు అదొక రకమైన సహజత్వాన్ని సంతరించుకొన్నాయి.

'నోరు పెగలదటే నీకు, నూరక తెగరాతి పోవుదు కూనరాగాలతోడ
బిటిబిగిసెడు తొట్లెను బెట్టుస్వామి నేలగా బండగా నొక్కజోలపాట
అవరమ్మ యొక్కపాటను వనితామణులెల్ల విటకు వాయనములకై
చనుదెంచివారో యెల్లరకును వినుమడి చాలాలు పడెనటే నోచులకున్
నెలతిరుగలేదు మగవితో నీవు కలిసి యత్తగారిని దొలగించి పెత్తనమ్ము
నెత్తిపైకెత్తుకొంటివి నీరజాక్షి నీకునుం జక్కనగ వుప్పడీకతనము'
-అవ-292-93-94.

విశ్వామిత్రుడు ఆరితేరిన సంభాషణాచతురుడు. ఒడుపుగా, గడసుగా ఆయన మాటలుంటాయి.

"రఘుకుల మర్యాదార్థము పఘూవదారణము నైన నటులాడితి" బా.అహ.23.

దశరథుడు ఏకోర్కెనైనా తీరుస్తాను అడగండి అన్నప్పుడు, విశ్వామిత్రుడు చెప్పే మాటలు ఇవి. రఘువంశ మర్యాదకు తగినట్లుగా మాట్లాడినావు. అని ముందే కాళ్ళకు బంధాలు వేయడం. అట్లే "రాముని గురించి అందరూ చెప్పు కుంటారని అంటూ, "పసివాని బొగడుట పాటికాదైనను నింతని నీభాగ్య మెట్లు చెప్ప నాపని జెప్పెదనాపైనిముందు నీసుతు రామభద్రు జూడవలయు గబురంపుము" - 29. అని గడుసుగా తన పని తర్వాత చెప్తానంటాడు.

"ఎవరయ్యా! రఘురామచంద్రునకు గానీ యస్త్రవిద్యాగురుల్ నవ
బాహాపటుదీర్ఘదండునకు గానీ నాయొద్ద శిష్యత్వ మొప్పవలెన్" - అహ 30.

అని ముందుగానే రాముని తనవెంట తీసుకువెళ్ళేందుకు ఒకపొద్దు (నెపము) గా చెపుతాడు. "మొనసి భృశాశ్వదత్తములు మూల్గుచునున్నవి నాకడన్........ అట్లె రామునికై యవియెల్లనిచ్చెదన్ పంపుము కుమారుని నావెనువెంట" అని చెప్తాడు. పంపనన్న దశరథునితో,

"నీకొడుకున గైకొని మాకాకలియంచు దిందుమా? పిచ్చినృపా?
మాకడ ప్రశస్త మస్త్రవ్యాకృతి కలదద్దినేర్పి పంపెదమంతే" - అహల్య-35.

"అదిగాకయు గోపము వచ్చుటలేదు తొంటివలెనాకున్నృపా" - 40. అంటాడు. రాముని జూచి "నాయన! నీవియ్యెడనె యుంటివా? పో! నీతమ్మని గూడియాడుకొనెదో? జననీగేహములకేగి సందర్శింతువో" అంటాడు.

రాముని తనవెంట పంపనన్న రాజుతో,
'అవునయ్యా! యవునిత్తునంటి మొదలీ యంతంబునందీయనంటివి,
పోనీ! రఘువంశ యోగ్యమగునో నీచేత; నీకున్ సుఖంబవు
నీ బంధులు నీవునున్ సుఖము పెల్లైయుండుడేబోదు! మా
నవనాథా! సుఖమౌతనీకును బ్రతిజ్ఞాభంగపుణ్యాబ్ధికిన్ - అహ-63
అని వ్యంగ్యంగా చెప్పుతాడు.
'తన అక్కయైన కౌశికి గురించి చెప్పుతూ,
ఏగిన యామెయట్లె ప్రవహించెను గౌశికి అన్నపేరుతో
వాగరవ్రాతగా విమల వాహినియై హిమద్గిరీంద్ర భూభాగము
నాశ్రయించి యనపాయిని లోకహితార్థమమ్మహో భాగినియొద్దనన్
బహుభక్తిని నాశ్రయమేను గట్టితినో' - అహల్య - 258.
'శాంతయునిన్ననెంతో రఘుసత్తమ యాయమ నన్ను నంతగా నంతకు మించి చూచెడిది'. - 259.

గౌతముని మాటలు: కోపంతో ఇంద్రుని నిందిస్తూ 'బలే పన్నితివోరి లౌకికుడ! భామిని నీకనులన్ విలాసముల్ కన్నది నేను పాపములు కన్నది నేటికి రాఫలించె?' -అహల్య - 527.

ననుగూర్చి యేలకట్టితివి వేసము దుష్టధీనివిషాఘోహో! – 528.

'ఏరానీవిటి వచ్చినావు సరి; యా యిల్లాలు పౌలోమి నీకై రాసిళ్ళుగావేచి యుండెడునుగాదె' – 529. 'పశువుల గాంచిర్యైన కనవా ఋతుసంగతి? ఏక కామినీ వశముంగపోత రాజగనవా? త్రిదశేశ్వరతా నిరూఢి యాపశువును పక్షి కన్న జెడబట్టెదవు ఇంద్రత శాశ్వతంబురా!' – 530. 'దొరనని, యంద గాడనని దోచియొసంగెద నంచునీవు కాపురములు గూల్చినన్' – 531 అని పల్కినాడు.

అట్లే, అహల్యను శపిస్తూ,

'నాతననుట్టులుంచు మది నాదుదరిద్రత చాలు;........
నీతియు న్యాయమై వెలుగునే సురరాజును కాలిగోటికా,
పేదతనంబులోన గల పెక్కువ సత్కులమందుగల్గు
మర్యాదయు నీవెఱుంగవు' – 536 – 537.

పరశు రాముడు కోపం, దార్ఢ్యం, వీరావేశం, పరాక్రమాహంకారం, క్షత్రియులపైనుండే పగ–కసి–అసహ్యం, శివభక్తి వంటి గుణాలన్నింటినీ తన మాటల ద్వారా వ్యక్తీకరిస్తాడు. ఈపాత్రచిత్రణలో విశ్వనాథపై మురారి ప్రభావం కన్పిస్తుంది. 'మురారేస్తృతీయఃపంథా' అన్నట్లుగా, విశ్వనాథది కూడా విచిత్రశైలి. తృతీయపంథా అనర్ఘరాఘవంలో పరశురామ ఘట్టాన్ని ఒక అంకమంతా విస్తరింపజేసినాడు మురారి. అవేభాషలతోనే విశ్వనాథ మలచినాడు. పరశురాముని గంభీరమైన ఉత్తాలమైన ఆకారాన్ని వర్ణిస్తూ,

'దుస్సహంబైన విద్యుద్గణోపమంబయిన చాపద్యుతి వాడు!
మహితమైన తేజమున కన్నులొలయించి తేరిజూడరానివాడు వచ్చె పరశురామమూర్తి
తాళప్రమాణమౌ తనుయష్టికలవాడు; జలధినుర్వులు పోని జడలవాడు' – 400.

ఈ రూపాన్ని మనం భావిస్తే పరశురాముని స్వభావం తెలుస్తుంది. దానికి తగినట్లుగా సాగిన అతని మాటలు – గడుసుదనం – క్రోధం – లాలిత్యం వంటి వాటిని గుర్తించవచ్చు. అతని పలుకులు "ఎవడురావాడు!" అనే మొదలైనాయి. వెంటనే తన శివభక్తిని ప్రకటిస్తూ నాలుగు శివుని విశేషణాలు (లోకేశ్వరుడు–కైలాసపతి–పరంజ్యోతి–కపర్ది) అట్టి శివుని ధనుస్సుని విరచిన వాడెవడూ?

'ప్రమథ పృతనకు బడవాలు హేరంబునకు వెల్లబాటుజోదు' ప్రమథుల పైన్యాధిపతి యైన గజాననునికి సరిజోదు ఆవిల్లువిరచినాడు.

'క్రీడామత్సరుడైన నేను శరమున్ గీలించి క్రౌంచాద్రిలో
గాడందూసిన బెళ్ళులూడి చెడునక్కాలంబునం గూడ నీ
ఖ్యాడంబోద్ధతి మాన దార్మొగములందా స్వామి కెవ్వడంరా?
కూడంగుస్నుల విప్పుదెచ్చెను ధనుష్కోటీ విభుగ్నోద్ధతిన్

ఈ దీర్ఘమైన వాక్యాలు-అతనికోపధైర్యాన్ని- ఆవేశాన్ని-ఆవేదనను సూచిస్తున్నాయి.

'ఎవ్వడురా? త్రిలోచన నహీన మహాధనువెత్తి చేతి క్రొంబువ్వు విధాన
దాని బలుముక్కలు సేయగ సాహసింపగా గ్రొవ్వినవాడు' - ధను - 408.

ఈపద్యంలో తన పరాక్రమాన్ని అసమాపన క్రియలతో ఒకే వాక్యంలో వర్ణించుకుంటాడు.

'ఇఱువది యొక్కమారులు ధరణీశుల మస్తములూచకోతగా
నరికి, తదీయ రక్తములనంతము లేఱులుగా స్రవింపగా
గురుపులకున్ యథావిధిగా గొండొక లోటునులేక తర్పణం
బరయ రచించి, మండెడు మహాగ్నులమధ్య దూకెధన్
"మరలనిదె యొక్కసారిగా మానవేశసతుల గళసూత్రముల్ తెగి జారిపోవ నేడ్వగా వలె.
గాకుమ్మెగురువలె బురములపై పిండుగట్టి పిండముల కొఱకు" -Ibid-411.

శివధనువును విఱచినది నేనేనని రాముడు చెప్పినపుడు, అతన్ని చూస్తూనే వికటుచం క్రమణం పోయి, మృదుతర సుహాసము కల్గింది. సౌహార్దం ముప్పిరి గొంది. దానికి తగినట్లుగా భాషకూడా మారింది.

'నీవటోయీ - యోయి! నెట్టికసీల! నీవా! శైవధనువును వంచినావు
నీతాకినంతనా? నిగుడ రుద్రధనుస్సు వెదురబద్దయుబోలె విఱిగిపోయె
నేలాగు విరిగెనో నీలకంధరు మహాధనువు చెప్పుము; నేను విననలతును.
బనిపూని విరచితివా! తాకినంతనె విఱిగెనా? మంజూష వెలికిదీసి
పూనితివా! యెక్కుబెట్టితివా? నితాంతమైన జ్యావల్లి సంధితమైనదా!
యెదీ కథారీతి జెప్పుము' బాల- ధనుస్సు-416.

ఇంత వివరంగా ప్రశ్నిస్తూ ఎట్లావిఱచినావో చెప్పుమన్నాడు. విరచిన పద్ధతిని బట్టి రాముని సత్త్వపరాక్రమాదుల లెక్కగట్టాలని అతని భావం కావచ్చు. కాని రాముడదో అల్పకార్యంగా,

'మంజూష నేవహించిన యీపెద్దవిల్లు చేతలాగితిని కాబోలు

చేతిలో ఛిన్నమై విరిసె' - అంటూ చులకనగా, అలవోకగా చెప్పినాడు. వెంటనే భార్గవునకు ఆశ్చర్యం-కోపం- శివధనుస్సుపై రామునికున్న చులకన భావం చూచిన ఆవేశం కల్గినాయి.

ఏమీ? ఏమీ? కపాల భృద్ధనువున నీకేమి నిరాదృతి?

నీవాస్వామి ధనుస్సు చూచునంతపాటికి లేదా? -Ibid-419.

చిన్న వాక్యాలు గాని పెద్ద వాక్యాలు గాని ఆగకుండా ఒకక్షురీవేగ తుల్యంగా, ఆవేశంగా మాట్లాడడం పరశురాముని పద్ధతి.

'చూడనేలేదు – మంజూషలోపలి విల్లు పాణి పద్మంబుల బట్టలేదు
సంధింపనేలేదు శరము లక్ష్యమే లేదు తీసి కర్ణముదాక దిగియలేదు
విల్లేమొముక్కలై విఱిగినది – ఏమిలోకాద్భుత కర్మమ్ము నాచరించితి
దియచింత్యమ్ము సుమ్మీ' – ధను – 420.

తన కథ చెప్తూ, కార్తవీర్యార్జునుని దౌష్ట్యము వర్ణిస్తూ,

'విభులు తిన్నంతతిని పారవేసినంత వేసి గబ్బున ద్రేచిన పృథ్వీపతియు,

పృథ్వి పతి సైన్యమును నదియేమిపోవుకాలమో? కృతఘ్నతకైన కలుష మెంతో?'' తిన్నయన్నంబు జీర్ణించుకొన్నయంత సేవు లేదో కృతజ్ఞత నీ! యటంచు' –458 పల్కినాడు.

కౌసల్య సత్త్వగుణం మూర్తిగొన్న పిచ్చితల్లి రాజు నిరాదరణకు పాత్రమైనా, రాముని చూచుకొని ధైర్యం తెచ్చుకుంటూ ఉంటుంది. రామపట్టాభిషేకంతో తాను రాజమాత నవుతాననుకుంటుంది. పట్టభంగవార్తవిని వనగతుడైన రాముని తో ఆక్రోశిస్తూ మాట్లాడిన మాటల్లో ఆమె అశక్తత – ఆవేశం – దుఃఖంతో బాటు ఆమె స్వభావం కూడా వ్యక్తమవుతుంది.

'బుడుతడా! నీవుకడుపున బడకయున్ననే సుఖంపడి యుందునోయీ' కుమారకా – అయోధ్య – అభి –, 361

'నలుసంత బిడ్డడున్నావు నీతరమునైన సుఖంపడునటంచు
గట్టివయినట్టి గాలిమేడలు నేడు గాలిమేడలుగాగ దేలిపోయె
నాదియేఁగాని బ్రతుకయ్యె నాయనా!' –Ibid–364.

'విరిగిన పాలకన్న సులువేయయిపోతిని మున్ను నీవుగా దొరవగుదు
వన్న క్రొంబెరిమతో నొక టూకము వచ్చె ---- ---- ----

నీవిటుల వెళ్ళిన రేపటదోటకూరలో బురుగును దుల్పినట్లు దులువులు పడనా'' నాకున్ నారాముడంచు లేదో ఔరా! కౌసల్యయున్నదని యున్నదియా?' – 360.

'నీవున్నప్పుడేదిక్కు లేదుగద తండ్రీ! నాకునీవెచ్చటో యేవైదేశికుడై చరించెదవో' –Ibid –369

'నీవరిగిన నే బ్రతుకను, నీవరుగుట యనుమతింపనేను; ధరిత్రీ
సేవాజననీ శుశ్రూషావేశము తెచ్చుకొనుమురా' –Ibid 384

## గుహుని పల్కులు :

'ఏమి యతిథి వచ్చెనింటికి – నారాజ్యమెల్లనీది – నీకునేమియేమి
వలయు, నవ్వియవ్విపాడుకో! శ్రీరామ! యేమి చెలిమి కాడోయీవునాకు'
– అయోధ్య – ప్రస్థాన – 393.

'నీకెన్నాళ్ళకు నిండు ప్రేమకల్గెనో, నీదేవితో వచ్చినావ కాంతారపు నేలకోయి ప్రభూ'
-Ibid-394.

సీతారామలక్ష్మణులను గంగదాటించడానికి వచ్చిన ఆటవికుడు రాముని తో చెప్పేమాటల్లో వాని 'యాస' ను ఎంతో నేర్పుగా పదాల కూర్పుతో సాధించి నాడు.

'అట్టి కనంగ కూతయిడునంతటి నవ్వున యందుయేటిపై
తట్టున బోయెపల్లె నవతామరసేక్షణ! నాదుపట్టు, మి
మ్మట్టుల దాటవేయుమని యేలిక యౌగుహుడంపె గూయిమా
పట్టున రేయికందినది వచ్చితి బ్రొద్దుట దెప్పగట్టితిన్' -అయో- ప్రస్థాన -512.

కూత యిడునంతటి దవ్వు-కూతవేటుదూరం(పూర్వం దూరాన్ని కొలిచే పద్ధతి)

ఏటిపై తట్టున బోయపల్లె - నాదుపట్టు - నానివాసం.
మిమ్మిట్టుల దాటవేయుమని - మిమ్ములనిట్లా దాటించమని
ఏలికయౌ గుహుడంపెనోయి - మారాజైన గుహుడు ఆజ్ఞనంపినాడు.
రేయి కందినది - రాత్రి అందింది.
వచ్చితి బ్రొద్దుట దెప్ప గట్టితిన్ - ప్రొద్దుననే వచ్చి తెప్పకట్టినాను.

కాని 'నవతామరసేక్షణ' అనే సంబోధన పై 'యాస మాటల్లో' ఇమడడం లేదు. కృతకంగా ఉంది. పద్యంలో పునఃపునః ఆవృతమైన 'ట' కారం ఆటవి కుణ్ణి పట్టి ఇస్తుంది. కూయి, కూత శబ్దాలు ఆటవిక లక్షణాన్ని ధృవ పరుస్తున్నాయి. పద్యంలోని దేశ్యపదాలు పై రెంటివల్ల కలిగిన అనుభూతిని పోషిస్తున్నాయి. ఆటవికుడన్నమాట మనకు ధృవపడిన తర్వాత - అక్కడ కూడ ఒక్కొక్క మాటగానే వాడినా సరిపోతుంది.

'మీ బంగారపు బొమ్మకై యిచట సామీ! పీటగా చేసితిన్
మీ బాణంబులు విండ్లు తీసుకొని సామీ! రండురండు' - 573.

దానికి రాముడు, ఓసరంగూ! బంగారపు బొమ్మగాదిదియు నా ఇల్లాలు అన్నాడు. వాడు మళ్ళీ,

'నవ్వేనాటవికుడు, నవ్వేను జానకి, యతడెటింగి యేమి యమ్మవార!
పురములోని పసుపుముద్ద నవ్వినదంచు చిట్టకములుగాగ జెలగి జెలగి'

'అమ్మ వార! పురములోని పుసపు ముద్ద!' అని సీతను సంబోధించినాడు. అదికూడా వాని 'యాస' పలుకులే.

మునుల భాషణములలో విశిష్టమైన, సంస్కారవంతమైన ధర్మ ప్రబోధకమైన విధానం కన్పిస్తుంది. రాముని పిల్చుకొని పోవుటకు వచ్చిన భరతున్ని వారిస్తూ మునులు,

'ఈయెడ నీతల్లి ఋణము నీగితానెసగు మీతండ్రి
శ్రీయుతంబైనట్టి స్వర్గసీమ, జెడదె స్వర్గంబు
ఇంతగా సత్యపాలనము నీధాత్రినెవ్వాడు చేయు

వింతగా జేసెదు నన్ను విధమును వింటివెదవేం
యింతలో రాముడే సత్య మెగచిన, నెవ్వడు
మరల పొంతనే పోవడు సత్యమునకు నీపుణ్యంబటన్న' -పాదూ.473,474.

అట్లే శరభంగ, సుతీక్ష్ణ, అగస్త్య, గౌతమ, అత్రివంటి మునులంతా రాముని దైవంగా తెల్సినవారే. వారి ప్రత్యేక వ్యక్తిత్వాలు, ప్రత్యేక సంస్కారాలు, తపశ్శక్తులు వంటి వాటిని వైవిధ్యంగా ప్రతి పాత్రను ప్రత్యేకంగా తీర్చిదిద్దినాడు విశ్వనాథ. వారి సంభాషణలలో కూడా ఈవైవిధ్యాన్ని పాటించినాడు. మచ్చుకుకొన్ని –

అత్రిమహర్షి అనసూయతో సీతారామ లక్ష్మణులు వచ్చినారని చెప్పుతూ 'యోసి వృద్ధ తపస్విని! రా! రా! మివుల భ్రాత చుట్టాలు వచ్చిరి' అనసూయ 140.

జానకిని చూపిస్తూ 'అమ్మీ! ఎవరో యెఱుగుదువె యీ పసిదానిని, సీత సీతయే, యీాయన యింద్రనీల శకలాకృతి మైథిలునల్లువాడు, రారాయెన టందు, వచ్చిరి, ధరాసుతనేమెయినింక జూతువో' – 142.

రామునితో, 'మీజానకి సభక్తి కాత్మాంబుజమై యనసూయా శుశ్రూషా వనధి యగునట్లు చెప్పవలెనీవు' – అన్నాడు. ఎందుకంటే అనసూయ తపశ్శక్తిని వర్ణిస్తూ ఆమె 'పదివేలేండ్లు మహోగ్రమైచను తపః ప్రారంభమున్ జేసి తాముదిసెన్ ముగ్గెను, గుట్టలంబడి దపంబుల్ పున్నెముల్ గూర్చి' – అంతేగాకుండా పదిసంవత్సరాల కరువు వచ్చి చిన్కులేక, తిండి నీళ్ళులేనపుడు, 'అపుడీమె కందమూలమ్ముల రూపం సృష్టి జేసెనట!' అని వివరించినాడు.

శరభంగుడు రామునితో 'అయ్యారాఘవ! నీవు చేసినవి ధర్మారంభముల్ పున్నెపుందయ్యంబుల్ తల దాల్పదగ్గయవి' – అర-ద.వ.-109.

'బ్రాహ్మ్యములు, పాకపృష్ఠ్యముల్ బహుశుభ జగత్తులస్మత్తపః క్లృప్తి గలవునాకు

అవునా గ్రహీయింతువాకో, గ్రహించినన్ మునినొకరుండనేనటవె, పుత్తురు స్వీయ తపఃఫలంబు నీకును సకలర్షి సంఘము – అదికొన్న సుతీక్ష్ణునివద్దకు పొమ్మని చెప్పి, రాజసమూనె' – Ibid–115.

'స్వామీ! యించుక నిల్చిపోగదె త్యజించంకోరెదన్ మేను నీ సామీప్యంబున నీవు నైయరుగు దెంచంగోరి నేనుండితిన్' – 117 అంటాడు.

శరభంగముని శరీరత్యాగాన్ని చూచేందుకు వచ్చిన సర్వముని సంఘములు రామునితో రాక్షసుల దుష్కృత్యాలను వర్ణిస్తూ, తమ తపములను రక్షించమని వేడుకుంటారు.

'మాయీా వైశ్వానర నిత్యయాజులకు నీవేరాజువు
ఎవ్వాడు ధర్మావిష్టుండుగు నాతడొక్కరుడె బ్రాహ్మ్యంబున్ సమర్థించు

నీవే తాదృశుడౌట నిన్ను బడినిండెం గోర్కు లీమాకు!

విశ్వంభర సత్యసంస్థ యిదియున్ నీపైని నిల్చున్ - ద.వ-124.

'తపశ్చర్యా తపోరక్షలాయాయాచోట్ల ఫలంబునందు సమమర్యాదం బ్రవర్తించెదున్ - Ibid-127.

తపోరక్షణ, తపశ్చర్య సమానమని, తమ తపస్సుల రక్షించడం రాముడు తపస్సు చేయడం వంటిదేనని గడుసుగా చెప్పినారు.

చివరకు నీవేశరణు అంటూ నిన్నేనమ్ము కొన్నామంటూ,

'నీకెఱుఁగకయ విరాధుని పోకార్చుట మాకు శరణు పొంటెను

నీవంగీ కారమ్మను నెఱవుట మాకాశ్రయమగుము నీవు - 131.

మమ్ము బరాక్రమరేఖను నిమ్మగు ధర్మాభి నిరతి నిప్పటిదాకన్

నమ్మించి తసుర దంష్ట్రల గ్రుమ్మింపకు మిపుడు నమ్మికొనఁజెఱుపకువే'

## సుతీక్ష్ణుని మాటలు:

'పరమ మిత్రమ్ముతా శరభంగమౌనినాకు, నడిగితి, బంపినాడు నిన్ను

నౌర! ఋషికుల మాత్రకుడౌట కాదు వేమను విన్నావము నీధర్మ మ్మౌదుచరణము' -అరణ్య - ద.వ-155.

'ఏమోయల్ల తపశ్చిరానుభవ మందింతైన లేదిచ్చు, నాశ్రమల్లోకము లీవు చేకొనమె,దాక్షిణ్యైకవారాన్ని ధీ! యీమాద్రిందుసమాచరించుటయె నాయీ కోర్కి,'

అదికాదయ్యా! పరీక్షా పదంబునకున్ దాటిన నీవయిట్లనుట

మాపుణ్యాత్తలోకంబు కైకొన వాంఛించవు గాక;

ఆచిన ధర్మసంగ్రహణమందున నోరఘురామ! భిన్నవర్గాచరణంబు

భిన్నము గదయ్య ------ ---- అరణ్య-ద.వ.177.

## అగస్త్య సోదరుడు:

'శ్రీయుతు వింధ్యాచల శిక్షాయుతు దర్శనము చేయగా నేగెదరా!

మీరెపుడు విచ్చేయుదురని యెదురు చూచు' - అరణ్య - ద.వ.289

'ఏపూటబడిన మీరలు నాపూటనె వత్తురంచు ననుకొనుచుంటిన్ Ibid290

ఈ సోదరునికి అగస్త్యునిపై ఎంతో గౌరవం. అభిమానం. అందుకే,

'అన్నగారే కద దక్షిణాశ సృజియించె బ్రజాపతి సృష్టితొమ్మిదె!'

వింధ్యపర్వత గర్వభంగం చెప్పుతూ, 'అప్పుడు ఋజువైనది మాయప్పా! యో జానకమ్మా! యసలవు కాలంబెప్పుడు కదలదు' - 301.

అని ఎంతో కలుపుగోలుగా కథచెప్పుతున్నాడు. వింధ్యఅగస్త్యుని పాదాలపై పడిందని చెప్పుచూ, 'జాపచుట్టుగా బడి సమస్కారమాచరించె మన వాని కంత యద్రియును నిట్లే' - 308, అని ఆయాసపడుతూ నవ్వుతుంటే జానకిపతికి శయ్యనమరుస్తూ కథవింటున్నదై "స్వామీ! యానవ్వాపిపై కథ చెప్పుడు" అన్నది. అప్పుడు కథ చెప్తూ,

'అబ్బో! యగస్త్యుడతడు సెబ్బరమానిసి ధరిత్రి శిరసొన్చిన యాగచ్చిగిరి తోడనిట్లనె నబ్బి! మునిలోక భక్తుడై పర్ధిలుమీ!' -310.

అని కథచెప్పి హఠాత్తుగావెడలిపోతాడు. మళ్ళీవస్తాడు. ఇదొకరకం ప్రవృత్తి. అగస్త్యుడు: "అగ్నివేల్చి యనంతరం బర్ఘ్యమిచ్చి యతిథి పూజనొనర్చి గా నగును రామ"- 332.

'పృథు పితృవాక్ప్రియాచరణ విశ్రుత ధర్ముడనీవును మహో
రథుడవు మాననీయుడవు రాజువు ధరిత్రికిన్ బ్రియాతిథి
వరుదెంచినావు' - ద.వ.-334. అంటూ రాముని ఆహ్వానిస్తాడు.

నారాయణ దత్తమైన శరశ్శరాసనాలు, కత్తిచూపిస్తూ 'నీకోసమట్టె పెట్టితి గైకొమ్మా!' అని తెచ్చిఁచి వాటిని ధరించమని చెప్తాడు. ధరిస్తూనే, 'యాష్మాకీన ధనుర్విముక్త శరజాలాఖిల దుర్ధర్శన గ్రీష్మాదిత్య'-Ibid-342 ప్రతాపంగా రాముడు రాక్షస సంహారం చేయాలని దీవిస్తాడు. సీతాదేవి గుణశీలాలను ప్రశంసిస్తూ, ఆమె అడిగిన కోరికను కాదనకుండాతీర్చమని రామునికి ఉపదేశిస్తాడు.

'నేనంత రాజు కూతురఁ గానకు నేనేగునంత గరుజేమి యునున్ తవిలి నృపాల కన్యకల దారియుజిత్రము వారికేమి తక్కువ పదియూళ్ళు లిత్తురను కొమ్ము పితల్
- Ibid-344-345.

'భర్తృవ్రతాలోక మౌళి మహారత్నము సీత ఏమడిగినన్ లేదంచనన్ రాదు'-Ibid-352.
'రమణి రమణీయత్వమునే యారాధనీయ; రమణి భార్యాత్వమునను నారాధనీయ
రమణి ఈసీత పతివ్రతోత్తమ; జగచ్ఛిరస్థమణిదాన మిగుల నారాధనీయ'.

**సుమిత్ర:** సుమిత్ర శాంతగుణ పేటిక. ఉపాసనాస్వరూప. విజయ రమాకార. వినయాంబుధి. మహిళామణి. సుమిత్రపాత్రను ధీరగంభీరంగా తీర్చి దిద్దినాడు. ఎంతో క్లిష్టపరిస్థితులలో గుండె నిబ్బరం చేసుకొని ఓదార్చుతుంది కౌసల్యను, రాజును. విశ్వనాథ తనే ఆపాత్రను గురించి చెప్పుతూ,

"సుమిత్ర శాంత గుణపేటిక. ఆసుమిత్ర ఈమహాకావ్యము
నందు చాలాగొప్పస్త్రీ. ఆమెలేనిచో దశరథమహారాజు
కుటుంబము మునిగి పోయెడిదే. ఆకుటుంబమున కంత
యాపద వచ్చినది కదా!" - కల్పవృక్ష రహస్యములు - పుట - 4.

ఈమె భాషలో కూడా ఒక ప్రత్యేకత సంతరించబడింది. శాంత తిరిగి వెళ్ళేటప్పుడు రాజు, కౌసల్య, సుమిత్రకూడా పురంపొలిమేరవరకు వెళ్ళి తిరిగి రాలేక అట్లే ఆబాటవంక నిశ్చేష్టులై చూస్తూనే ఉన్నారు. వారిని ఓదారుస్తూ సుమిత్ర,

'సుమిత్ర రాజుతో నిదేమిచోద్యమో యనుప్రియుండు
మౌనియెల్ల కాల మిందునున్ వసించునా యనున్
సుమిత్రరాణితో నిదేమిచోద్యమమ్మ శాంతతాను
మౌనియెల్లకాల మిందునున్ వసించునాయనున్' - బాల- అవతార - 151.

తను దుఃఖములు మింగి, తక్కిన వారిని ఓదారుస్తుంది. ఏమున్నదిందులో అన్న వ్యంగ్యం, అది ఏమమ్మ, అది ఏమయ్యా! ప్రాణ ప్రియునే అనుకో! శాంత, ఋషి ఎప్పటికీ ఇక్కడే ఉంటారా! అని ఒక విరక్తిమాట అపరిహార్యమైన లోక ప్రవృత్తి యొక్కమాట చెప్పింది. అట్లే రాముడు వనగతుడైనాడని దశరథుడు కౌసల్య తలచు కొని తల్లుకొని విలపిస్తూ ఉండగా ఆమె వారిని ఓదారుస్తూ,

'ఆహాయేమిది యశుభ వ్యావహారములాడెరిద్దరాల్మగలు భళీ! యోహరి నొక రొక రూహలపై - నూహలల్లి యూరక తపింపన్' - మునిశాప- 34 - అయోధ్య

'తనకుం బుత్రుడు ప్రాణమంచెటిగి చింతామగ్నుడౌ భర్త
గైకొని వేరీతుల దేర్చుకొనగుట లేకుండెన్. సరే! నీవు
పొంగిన దుఃఖంబునఁ గ్రుంగిబోయిన - నృపున్ గేలాదుయెవ్వారుతే
ర్చను బాలింపను - చేయగల్గుదురు ధైర్యంబూనవమ్మాసతీ! - ముని35.

లక్ష్మణునికి రామశుశ్రూషోపదేశం చేస్తూ,

'ఎఱుగుము రాము దశరథుడేయని, యేనని సీత
నెఱుగుము, వనమయోధ్యయని పోయెదవేని పొమ్ము' - ప్రస్థాన-272

వాల్మీకి 'రామదశరథం విద్ధి - మాంవిద్ధి జనకాత్మజా' - అనే వాక్యాలకు ఇది తెనుగు సేత. అందులకే రాముడు అడవులకు పోతూ, కౌసల్యను ఆమెకు అప్పగించి, "అమ్మా! నేనింకెవ్వరి నమ్మను సాగర గంభీర నమ్మెద నిను, మాయ మ్మయు క్షణమైనను నీసమ్ముఖమెడబాయకున్కి-చను, భద్రతకై" ప్రస్థాన-272.

అని ఆమె కౌసల్యను ఓదార్చి, తేరుస్తుంది. అని నమ్మినాడు.

ఈవిధంగా విశ్వనాథ తన కల్పవృక్షంలో వివిధరకాల వ్యక్తిగత సంభాషణా రీతులను వైవిధ్య భరితంగా మనోజ్ఞంగా సహజసుందరంగా ప్రయోగించి కల్పవృక్షంలో తెలుగుదనానికి వన్నె తెచ్చినాడు.

సుమంత్రునికి రాజువద్దనున్న చనువు, వాత్సల్యము, అధికారాన్ని సూచిస్తుంది పై సంభాషణ.

కౌసల్యతో వశిష్ఠుని మాటలను వివరించి దశరథుడు శ్రీహరిని సుతునిగా పొందడానికి బాగా అలంకరించుకో అనే సందర్భంలో వారిద్దరి సంభాషణ వారి వారి మనఃప్రవృత్తులకు, చిత్తపరీపాకావికి, స్వభావాలకు అద్దం పడుతుంది.

రాజు:- ఇపుడే మరకుము; హరిలోభపెట్టవలయు; మనకడుపుపంటకతని రాకపదింతలు ఫలమిచ్చెడు. సుపరీక్షిత మార్గమెల్ల జూడగవలయున్

కౌసల్య :- వెన్నుడు వచ్చునేని, యీముని పతిదెచ్చునేని, నవభూషలు జీరలు దాల్చి యెంత వెన్నువిదనియింతు; నాదగు కనుంగొన బత్తిజూచి మన్నన బొనరింపగావలె సనాతముదాద్యుడు; - బాల - ఇష్టి - 130-132.

## సుమిత్రతో రాజు సంభాషణ :-

రాజు :- నీకును బుత్రులు కలిగెదరాకాంక్షలవెంట బడియరుగున్‌ఫలముల్, ... దీక్షగైకొని వ్రతయుక్తి ధృతమనో వినిశ్చియాత్మవు సుతుగోర్కినె డదేని ఫలముగందువు ;...

సుమిత్ర :- పట్టపురాణి కక్కుకున్ దనయుడు కల్గుట టొక్కటియు నాకును గల్గుట యొక్కటా? భవత్తనయుడు నీదుభార్యలకు దాదనయుండె యగున్ గదా! యట్లైనను నినుమెప్పుజేయగను నాకును సంతతిగోరెదన్ - ప్రభూ - 133-134.

బుష్యశృంగుని తీసుకు వచ్చేందుకు పోతామని రాజుతో పరిచారికలు చేసే సంభాషణలో ఒడుపు, గడుసుదనం, నిజాయితీ కన్పిస్తాయి.

పరిచారిక:- దివసదీశ్వరుడు తేపమౌనులున్ గవురుగప్పుచు పొగల్ వెలార్పగానపు దమస్సుల మహోగ్నిరేగగా నపుర! యచ్చరల నంపునంటగా క్ష్మానాథుల్ మఱి మము బంపింపన్ మౌనీంద్రున్ గొని మమతందెత్తున్; దేమంజాలక ధృతి నేరనే రానోపట్టణరమసిగ్గిల్లన్ ప్రభువులు తాంబూలంబు దయసేయించినవో నీనా చెలిమి కత్తెలతో యిపుడేబయలుదేరుచుంటి.

రాజు :- మునిశాప భీతిమీకులేదో! భీతహరిణనేత్రలార?

వారవనితల, బుష్యశృంగుల మధ్య జరిగే సంభాషణలో, బుష్య శృంగుని ముగ్ధప్రవృత్తి, అమాయకత్వం, అలౌకికత, వారవనితల జాణతనం తెలుస్తున్నాయి.

మునికుమారుడు :- మీపర్ణశాలలు దూరమె? నీనున్ మీవెంట గొంపోదురో

వారకాంతలు :- మా ఆశ్రమమున నన్నియు గనక సౌధములు గలవు.

ముని:– కనకమనగనేమి? ఐనం తప్పక వత్తుజూచుటకు మీపౌనాశ్ర మంబుల్ తరుల్ గానీ పండ్లనుగానియందు నిటులే గాయుండును.

కాంతలు :– తరుల్ వనింబోలి యెయుండునుగాని ఫలముల్ వేఱు. అవ్వినీవుందివంగా నౌనున్నవి కొన్ని మాకడ. ఇష్టి–183–185.

యజ్ఞంలో హవిస్సులకై వచ్చిన అష్టదిక్పాలకులు, బ్రహ్మ, విష్ణువుతో మొరపెట్టుకోవడం ఒక్కొక్కరు తమదీన స్థితిని వివరించడం సంభాషణాశైలికి ఉదాహరణ.

బ్రహ్మ :– అవలేప ప్రవిదూషితాత్ములయి యభ్యర్థింపుమో దేవదానవ గంధర్వ పిశాచయక్షకృతమైన వన్ జావులేకుండ. మానవులన్ వానరులున్ వచింపదు. అదిగావన్ నేటికీ భూమి భృత్యమున్ దద్వధ కార్యకారణయుగ సంబంధమేమీరెస్.

ఇంద్రుడు :– తాతా! బుద్ధిజనీ! విన్నునేను పూజింతు విధీ! మేరలు దాటియున్ పిదప మేలిమి నూదిన చిన్న మెత్తుబంగారము తొల్తనీకడువు కాదని యింకొకడెట్లుకల్గు. బంగారపుటూహయేగల్గుగాదటే.... ఇందుకటయ్యా స్వామీ! సృష్టిచేసితివి గిన్నరీ, వానరీ, విద్యాధరీ గర్భవీధులందు యక్షపన్నగ కన్యలందు; సర్వదేవతల అంశమ్ములు పెట్టి యోవిరించి యగు శతానందుడేనుగా నగుదోకాదో యాశ్రితులము శతానందులైతిమేము –బాల–అవతార–53–57.

రాముని తనవెంట పంపుమని విశ్వామిత్రుడు– దశరథునితో చేసిన సంభాషణ.

దశరథుడు :– ప్రభూ! ప్రభూ! బ్రతుకంతయు యాచిక్నుయియా పొత్తుల బిడ్డ బాసి పిలుపోపనయా! నిముసంబు నేనియున్ – రాముడు నాకు ప్రాణమగు .... ...., రామువినా నిమేషమువు రామనజాలను.

విశ్వామిత్రుడు :– భళిరా! భూపాల నీవేదియైన సరే యింతకు మున్నుయిత్తు నని యన్నావే కదా! దాతవై. నీకొడుకును గైకొని చనిమాకాకలి యంచు దిందుమా! పిచ్చినృపా! మాకడ ప్రశస్తమ[త్ర]న్యాకృతి కలదద్ది నేర్పి. పంపెదమంతే. విశ్వామిత్రుడు అలిగిపోతూనే వశిష్టునితో దశరథుడు,

రాజు:– ఏమిస్వామి! యేది బెడద వచ్చిపడియె! గాధిసుతుడు ప్రథమ కక్ష్యాంతరము గూడ దాటిపోకుండ దారిజూపు! వైకుంఠమొత్తిగిల్లినను వైకుంఠమె యొడ్డుకొనగవలయును, మోహవ్యాకులచిత్తునన్నున్ గైకొనంగ నీకుగాకెవరికయా!

వశిష్ఠుడు :– మనుజాధిప! నీవు తొలుత మాటయొసగి తావెనుక వెనుకాడనేటికి? వినకుల మర్యాదనగునటే! యిదితాతా! మొదటునిత్తునంచు బిదపనీకుండుట యశ్వమేధ యాగహతము సేత ; మొదట బావి ద్రవ్వి పిదప

బూడ్పించుట యీవు ధర్మమూర్తి విదియుఁ దగునె - బాల-అహల్య-**65-68.**

తాటకను వధించమని విశ్వామిత్రుడు రామునితో పలికే సందర్భం.

**విశ్వామిత్రుడు :-** తుదిమొదలు లేని విశసనమిది యింకెన్నాళ్ళు జరుగవేమోయి శిశూ! యిది జదియగ నలెనన్నన్ చదియంగావలయు నీదు చాపాగ్రమునన్!

**రాముడు:-** కట్టా! యాడుదానిన్ వధింపను నా చేతినమ్మురాదు.

**విశ్వామిత్రుడు:-** ఆదోషముండిన నాయందుననుండు - ధర్మమగు సంధింజూడు; మట్లెంచ భూజనులిట్లే హతమారుచుండిరిటులెంచన్ స్త్రీవధ క్లేశమున్ ... .... తల్లులు రెండునౌనతి బలాబలలున్ నినునన్నునుండి శ్రీతల్లులుచేరె; నేను గురువన్ గురుదక్షిణ యిమ్ము తాటకాభల్లము నాకు!

**రాముడు :-** ప్రభువా! యట్లె పొనర్తున్ నినున్ నిను విద్యాగురు నేనుగా దనుట లేనేలేదు, మాతండ్రులున్ ననుబంపించెడు వేళ నీవచనముల్ నానాత్రయీ మౌళిమండనముల్ గాగ సమాదరింపుమని యన్నారున్ మహాఃపేటికా - బాల-అహల్య-**130-134.** తన సంతానాన్ని దేవతలు సంహరిస్తున్నారని దుఃఖిస్తూ, దితి కశ్యపునితో చేసే సంభాషణ.

**దితి :-** తగవును జూడుమీ! సవతి తల్లి కుమారులు నింతజేదుగా నగుదరు యేని, యేపురుషుడైన గ్రహింపగలనేల నిద్దఱన్ముగువలన్ వేరైనను గుమారుడెమీ కన నల్లయాంద్రకెట్లగునో తలంపవే యెవత యాత్మజుడాయకకే కదా ప్రభూ!

**కశ్యపుడు :-** ఔనెఔనె దితి! నేనాదిత్యులంబోయి నీతనుజశ్రేణి నజంపు మంటినటె? లేదా నీవుగా వేది కోరిన నేనిత్తువరంబు.

**దితి:-** ఇంద్రుని హంతన్ సుతునిమ్మనాకును దపింతున్ జవ్వనేఁ గశ్యపా! నాగర్భంబున నింద్రహంతమగు సంతానంబు గల్పింపవే. చేవన్ వేయిసమల్ తపించెదను- దాక్షిణ్యంబు కన్పింపవే నాగర్భంబున కోత యెంత కడిదో, నారాపిడేపాటిదో- యీగాలించెడు శోక మాగుటకు చాలసేపుపట్టు.

**కశ్యపుడు :-** అట్లేయౌ గదే తరుణి! సహస్ర మబ్దములుదారత నీవు తపస్సు చేసినన్, జిరమగు కాలమంతయు శుచిత్వము పాయక యుంటివేన్, బురందర హన్యక్రియాపటువు నాతుక! పుత్రుని గాంతు పొమ్ము. - అహల్య - **462-465.**

జనకుని కొలువులో రామ లక్ష్మణులను పరిచయం చేయడంలోని సన్నివేశచాతుర్యం సంభాషణల రూపంలో రసవంతమైంది.

**జనకుడు :-** శ్రీవక్షస్థలమందు .. .... జగద్భావాకర్షణ శీలుడీవటువు

శోభారాశి యెవ్వండయా! గాధేయా! రఘువంశభూపతుల ప్రాగల్భ్యము సూచించెడున్. ఈపిన్నవాడు అన్ని రీతుల నన్నగారి బోలియుండె వీరెవ్వరు?

**విశ్వామిత్రుడు:**- వీరావీరు! విదేహరాజ! మిథిలాపృథ్విశ్రవా!. .... యీరాజన్య కుమారులున్ దొరికినారెచ్చటనో నాకు, నాతోరా నేనొకచోటవెన్దిరిగి చూతున్ వీరు గన్పించినన్.... ఒకటాయి యేమొ స్త్రీద్యై చకితాత్ములమైన మాకు జొగట్లు నాయక! యీతనింబలిధ్వంసక! స్వభు! వైకుంఠ! యనుచు సన్నుతివట్టెన్.

**శతానందుడు :**- ఏమీ! యమ్మశిలా తపస్వినియు దానీకుబ్జకాల్తాకినన్ శ్రీమన్మోహన మానుషాకృతిని దాల్చెన్ జెప్పవే గాధిసూతీ! ..... నీవటె. యయ్యె, యీాయడుగు నీదటె-యీాచిరునవ్వునీదటె-నావల నుంగనుం గొనలేనా హృదయాంతర రత్నదీపికా.

**జనకుడు :**- దశరథ రాజు నాకు నరుదారగ మిత్రము, వానియింతలో శిశువుల గాంచి నామనసు జెందెడు మోదముంజెప్పజాలనో కుశికసుతా! .... .... వీరినామ ధేయంబులెట్టివి.

**విశ్వామిత్రుడు :**- పెద్దవాడు రామచంద్రుడు. పిన్నవాడు లక్ష్మణుడు. రామచంద్రుడు కౌసలేయుండు – లక్ష్మణుండు సౌమిత్రి.

**రాముడు:**-లక్ష్మణుని కంటె పెద్దవాడు తృతీయాంబాపత్యంబు భరతుండును లక్ష్మణునితోడి కవ శత్రుఘ్నుండు గలరు. మేమునలువురన్న దమ్ములము.

**జనకుడు :**- అలాగటోయి తండ్రీ! దశరథునకు నీనలుగురటే! నాలుగు తునకలు; నీదగునాలాపమె మిత్రువిన్నయటులై యొప్పెన్ -ధను – **15 to 32.**

## శబల – వశిష్ఠుల సంభాషణ :-

**శబల :**- భగవంతుడ! నీవు నన్నువదిలితె చెప్పుమా! క్షితిపతి జనమ్ము లేలలాగెదరు నన్నునేలతోలెదరు!

**ఋషి :**- తల్లి! యేలవదలెదనమ్మ! నిన్నేను దోషరహిత వానందమూర్తి విహితసేవ వికృతుడే రాజు నిన్నుదోలికొని పోవు. నాతడక్షౌహిణీ పూర్ణుడధిక బలుడు- క్షత్రియుడు- దుర్బలుండను- క్ష్మాసురుండనేను – నేనేమి సేయుదునే?

**శబల :**- ఏమియేమి? క్షత్రియబల మెక్కువగునె? బ్రహ్మబలము తక్కువగునె! ప్రభువ! గాధిసుతుడు వీర్యవంతుడెయగు నువ్వె? నీదు బ్రహ్మబల సంభృత నన్నియమింపునంతలో నోలి నృపాలు సైన్యమొక యొద్దున బట్టగజాతు!

**ఋషి:**-తల్లీ! లలితంపుమూర్తి! సృజియింపవె శత్రుచమూ నిబర్హణోద్వేల రుజాప్రతానము! – ధను – **80-84.**

## సీతారామ కళ్యాణానికై వెళ్ళుచున్న దశరథాదులకు ఋష్యశృంగుడు శాంత ఎదురైనప్పటి సంభాషణ

**దశరథ :-** నీకరుణ రసోద్భూతమగు రాచనినుగు పెండిలికి మౌనీ! త్వదీయమాగమనంబు సర్వార్థలాభంబయ్యె.

**ఋష్యశృంగ :-** అవనినాథ! రామచంద్రుని పెండ్లికి రానేను! రాకపోయిన మీ శాంత రాదుగాని, యేను ప్రియశిష్యు పెండ్లికినేమి ? రాకపోవుటేమి?

**కౌసల్య :-** (శాంతతో) తల్లీ నీవు వచ్చితివి! నాబరువు తీరినది. మాడుపట్టున నింతచమురు బెట్టుటకు, మంగళహారతి పళ్ళెము పట్టుటకుఁ దమ్ముని దిద్దుకొనుటకు నాడు పడుచవు వచ్చితివి.

## రామ - పరశురాముల సంభాషణా శైలి :-

**పరశురాముడు :-** నీవటోయి మోయి! నెట్టికపీల! నీవా శైవధనువు వంచినావు. ...ఏలాగు విఱిగెనో నీలకంధరు మహాధనువు చెప్పుము నేను వినవలతు ను....కథారీతి జెప్పుము. తిగిచి నట్టి యమ్ముమే లక్ష్యమును దాకి వమ్ముచేసె.

**రాముడు :-** చేతిలో బూని జ్యాకోటి జెందింప జెట్టంత విల్లుచేతిలో నొదుగునా? లక్ష్యసిద్ధిక జిహ్మగ మెత్తుటే తీరు? మంజూషనే రహించిన యా పెద్దవిల్లు చేతలాగితిని కాబోలు చేతిలో ఛిన్నమై విరిసె.

**పరశురామ :-** ఏమీ!ఏమీ! కపాల భృద్ధనువున నీకేమినిరాదృతి? నీ వాస్వామి ధనువు చూచునంతటి పాటికి లేదా?చూడనేలేదు. మంజూషలో వలివిల్లు పాణి పద్మంబుల బట్టలేదు...ఏమిలోకాద్భుత కర్మ మ్ముnాచరించితిది యచింత్యమ్ము నుమీ్మ!.... నేద్వంద్వ యుద్ధమొనగెద నీకున్! దెప్పరవు ధనువు గుణమును గొన్న సంధించి యమ్ము గూర్చి విడువుము.

**దశరథుడు :-** పారిరుద్రధనువు నిజము పుచ్చెగాబోలు లేకున్న విరియునే? పసివాని మీద బెట్టి యానేరంబు నీవు బరిగింతువే ? యభయంబు సంధింపు జమదగ్ని తనయ! యరయంగ నీదయాధీనమ్మైనది యస్మత్కులంబు.

**వశిష్ఠుడు :-** ప్రభువుల్ స్వాధ్యాయ పరమ పండితుల్ భార్గవుల్ వారు ప్రభువులు గాగ బుట్టితివి పండితవంశమ్ము నందు, ఋభుసాక్షిగా శస్త్రమే త్యజియించితి యని సభలోననాడు నీకిపుడు శస్త్రంబు సంధింపదగదు.

**జనకుడు :-** క్రోధంబు త్యజియించి యెల్లక్షోణియు క్షోణిదేవతకు సాదుతా కశ్యపునకు సద్దాన సత్కర్మనిచ్చి, యాధాత్రి విడి మహేంద్రగిరి కృతకాత కేళ్ళుపై వచ్చి సాధింతువేటికి ? దిరిగి క్షత్రియ సంక్షేమ దురాగ్రహము.

లక్ష్మణుడు:- ఈవిల్లు విఱుచున యేని యేగూతునిత్తునటన్న యీ విదేహాధిపు ప్రతిన యెన్నడో నాడు రావలె కోపమ్ము నాడు రావలె రాజుల మీద నీ వచ్చు టేటికి? నిపుడేటికి నిట్టియుద్ధమ్ము. -ధను-417-430

## పరశురామ గర్వభంగానంతరం, రాజ బంధువులు-రాముని సంభాషణ.

బంధువులు :- నీవు పటు బాహుశౌర్యవారి వాయన నీ ముందర నిల్వజాలక కదా యారీతి జేజేలు వెట్టెను; నీహేతువుగా నేడు పొడకట్టెన్ క్షత్ర శౌర్యంబు పోయిన యాగౌరవమెల్ల మరలఁ గంటే! యెంతయౌన్నత్యమో! లోకంబు నందు రాజన్యలోకంబు లోకువై పోయెనేగదా! భృగురాము నామమింత యెందేని విన్పడిన నీకతంబున నింకను దలయెత్తి యెందేనియుఁ దిరుగ మాకయ్యె! నో రామచంద్ర! మన్నించి మాదెసఁజూడు.

రాముడు :- కనుడీ! భార్గవుని నేనుగాని గెలిచినాడనె? ద్వంద్వ యుద్ధమాడెదనని యాడెనే? యాడనేని యపుడు గెలుతునే? ఆయున సర్వాస్త్ర విదుండాయన పటుబాహుశాలి యాయ మ్ముకేలో యొదిగినట్లు చూపెను శ్రీయుతుడామౌని యేమిచేతముకలఁడో?

## రామపట్టభంగయత్నమునకై, కైక - మంధరల సంభాషణ.

కైక:- నిజమా?
మంధర:- నిజమే?
కైక :- ఒట్టు?
మంధర: నీపైనొట్టు! గిజిగాడు గూడలేనిది రజనికివెనుగూబ పజ్జరాజై చనునా!

కైక :- ఓసి ఓసి! మంధర! ఊహించి యాది చెప్పుము. అసలు నాది మొండిపట్టు అంతవరకు నీడ్చుకొని పోకువే నన్ను మాడ్చుపొంటె ఈయెల్లన్.... .... ... ధాత్రీశుడేలా యంగీకృతి జూపునే నెపము వాలాయంబుగల్పించెదన్.

మంధర :- నీకిష్టమేని యుపాయమ్మెలేదా.
కైక :- నాకిష్టమని యెవరు చెప్పిరి? యుపాయమ్ము చెప్పుము.
కైక :- కోపగృహంబున నన్ను జేరుమనెదవో.

మంధర :- వెలగల దుస్తులు దాల్చినట్టి బిచ్చగానికి బిచ్చమ్ము పెట్టు వారెవరు. బెదరించిన బతిమాలిన విదలించుచు, మాటు ప్రేమ వెలయించిన దుఃఖమును నటించిన దుష్పురు భిలషితములు భూమిపులునున్ భర్తల్ చచ్చుటకైన సిద్ధపడు సాహసముంబచరింపకున్నచో మెచ్చరు రాజులు!

కైక :- ఒక పథకమ్మెత్తితివా యొక కొలికికి దేనుగలవ యుర్వి సకలమున్ వికృతుడు విధాత నినుగుబ్జను జేసిదానికే విచారింతుసుమీ! - అభిషేక-141-162.

## సీతారాముల సంభాషణ :-

సీత :- రాఘవా! యురవడి నాయెదన్ మొదటినుండియు నీయను మానసము ట్టులే జరిగి నదట్టులే జరిగె సంగత నెట్టిన యట్టి కేతుతాస్ఫురణము మాత్రమే నెఱుగ జూచెద, దానిననుగ్రహింపవే!

రాముడు :- ఏమి యనుమానమది? యదిఎట్లు జరిగె? ఆ మాత్రపుట నుమానము నేమాత్రము నాకు చెప్పవేలా?

**సీత :- స్వామీ! మీతో నన్నియు బ్రామాదికములే.**

రాముడు :- మనంబున పుట్టిన ప్రేమచేత విస్మయపడియుండునే రయినచానలు నీవు దక్కనేటికేమయినది నాకు బట్టమనునట్టిది. చూచితివా వధూమణీ! చెప్పవచ్చినట్టిదియు చెప్పుయేనును ఘటింపను పీలగునేమొ చూచెదన్.

సీత:- కోపము వచ్చు మీకు నైనను వచియించునట్టిదయినన్ మరి యేమియు లేదు.

రాము :- ఉండెనయిన లేదటంచు, ప్రకటింపుము కోపమురాదునాకు

సీత :- ఈయన్యాయము ఇంతజేసినను భూమీశుండు, మీరేలయిట్లే యున్నారలు? లక్ష్మణుండయిననున్ లేడా? భవశ్చాపశిక్షా యోగ్యంబుగనెల్ల ధాత్రిగెలువంగోలేర? యూహింపలేదా యారీతిగా? నెట్టులోర్వగలరో? యాశ్చర్యమేపారెడిన్.

రాము :- నేనైనను చిన్న తల్లి నిటులాడు మటంచును జెప్పినట్లు తానైనను దల్లియో యడిగినయట్లు నదగునూహయా?

సీత :- చాలు నిట్టివి నిజంబుగ బెట్టకు నావయిన్ కోపమురాదు చెప్పుమన గొండొక చెప్పితి మాట చొప్పునన్ కోపము చూపరాదు అడవి కోనల నిల్చుచు యెన్ని యేండ్లు.

రాము :- తన్వీ! పదునాలుగేండ్లు.

సీత :- గట్టివి మీ తలంపులు.

రాము :- నీతోసైతము చెప్పిపోవుటకు వచ్చితిని.

సీత :- ఔ! నాతో జెప్పగలనేల? నేనెవరితో నాస్వామి? చెప్పన్ వలెన్ మీ తల్లింగని మీరు చెప్పితిరి. నాకు లేదా భయంబే తీర్థంబులు నేమనంబులునుగా వెందేని నాతల్లియే.

రాము :-ఛీఛీ? నీవనుదెంచుట కొప్పుకోనుజానకి! నీవిందున నిలుపుము నీవును వచ్చిన దల్లిని జూచువారెవరో జెప్పుయెవరినో?

జానకి :-నేనును నిల్వగావలయునే? నను జూచి నోర్చుపొందునా? ప్రస్థాన 318.

ఇటువంటి సుదీర్ఘమైన సంభాషణలు కూడా కల్పవృక్షంలో కొల్లలుగా నున్నాయి. పాత్రల మనస్తత్వం, చిత్రీకరణ, స్వభావం వంటి అంశాలన్నీ ఈ సంభాషణల ద్వారా బయల్పడుతాయి. తెలుగువారు ఆయా సందర్భాలలో మాట్లాడేట్టుగానే ఉంటాయి. భారతం తర్వాత ఇంతగా నాటకీయశైలిని తెలుగు దనంతో నింపిన కావ్యం కల్పవృక్షమే.

## దశరథ మరణానంతరం, కౌసల్యా-భరతుల సంభాషణ.

తన కాళ్ళపై బడ్డ భరతుని జూచి,

కౌసల్య :- నీవెవరవోయీ! లెమ్ము లెమ్ము

భరతు :- తల్లీ నీ బిడ్డడ నేమి చేసితిని తల్లీ యిట్లు గుర్తింపకన్.

కౌసల్య:- నాయనా వచ్చితివటోయి! నాయనుంగ! లెమ్ము.

ఎపుడు చనుదెంచినా విచట బుట్టినవన్నీ యెఱింగినావే? తక్కుడవలె నయ్యె నిచ్చటను క్రిందును మీదును గాగనన్నియున్. మీతాతగారు సేమమే. నీతివెడిన రాఘవులిండ్ల నెక్కొనువార్తల్ మీ తాతలిండ్ల తెలిసెనే చేతోరీధావిధా విశేషములక్కటా!

భరతు :- తల్లీ! తాతలు శ్రీవశిష్ఠులును వార్తన్ దాచియేపంపిరో, యెల్లన్నాకును వారికిం దెలియరాదిచ్చోటి యీరద్ది యోతల్లీ! నేనిటవచ్చి యీ సకల వార్త వహాలాదేవీ గృహంబుల్లాసంబున బయి వచ్చితిని దుఃఖోద్గారి బాష్పచ్చుటన్.

కౌసల్య :- అదేలరా! యనుగ! రాజ్యంబెల్ల ప్రాప్తించెనీకును, నీతల్లి నృపాలనీతి ధిషణా కూలంకష ప్రక్రియన్ జనెంబో రాముడు, వేరు మాటయది, యీ సంప్రాప్త్యమౌ సర్వధారణి నిశ్శేషముగాగ నేలుకొన నౌరా! దుఃఖమేలయ్యె.

భరతు :- అమ్మ! నన్ననవలసిన యట్టి మాటయాయిది! యొకింత భేదమెంతయ్యెనీకు; ఇన్నాళ్ళింతయు మత్సరంపడను తల్లీ రామునింగూర్చి నేడెన్నబడ్డ విధాన నీకడుపునందేనైన జన్మించి యేయున్న, న్నన్నిటువంటి మాటయనెదో. - అయో-ము.శా.-426-433.

చిత్రకూటంలో నున్న రామదర్శనార్థం ససైన్యంగా పోతున్న భరతుడు ఆశ్రమ సామీప్యాననిలిచి సుయజ్ఞుని పిలిచి ఆశ్రమం రామునిదేనా తెలిసికొని రమ్మని చెప్పి పంపు సందర్భంలో వారిద్దరి సంభాషణలో చాతుర్యం, హాస్యం, ప్రియం వంటివన్నీ కన్పిస్తాయి.

భరతు :–

అన్నకు నీకు బ్రాణము గదయ్య నిజంబుగ నాకు బ్రాణము నన్న;
.... .... .... నేముందుగానె పోయిన నేమగునో – నీవుపోయి
యీసన్న నిజంబు మన వాండ్రందుండిరోయేమో! కనిరమ్మురాము
డెఱుగక యుండన్.... .... .... మఱి కానంగరాకున్న నింత
కంటె తక్కువస్థితి యెట్లుకావలెను, శ్రీభరద్వాజమునిరాజు
చెప్పె, రాముడిచ్చటనిలుకట్టైనని, నీవయేగికనుమ! యన్నలేకున్న నుండు నీవరిగి తేని.

సుయజ్ఞ :– సరి! యీచిత్రకూటమున లేకున్నను మీయన్నను నీకు జూపింప జాలితేని నాకేమిచ్చెదవు!

భరతు :– నీవన్నకిచ్చుచనవు నాకిచ్చుమంటివి. నేను నీకేమియీ గలుగుదును.

సుయజ్ఞ :– నీమనసులోని తీవ్రత సామీప్యమ్ముదెచ్చె జనకదుహితృ నేత్రామృతవర్తిని దవ్వులు తామయి తపసగ్గికొలది దగ్గరికొగ్గున్.

భరతు :– నీవయన్నయేలిన సఖుండ వన్నతో గూడి నీవుమాటాడినావో! మావదిన గారుంగనంబడెనో నీకు!

సుయజ్ఞ :– ద్విజాండెంత వైదికుడనైనను నన్నకుగానిపించుకొందునె! సముద్రోసి రాజని గదోయి! వనంబులకేగుదెంచె! నాకు నతని మీద మిక్కుట కోపము నాపలుకాదరించడంచును.... అపుడు జానకి తాల్చినట్టి యాచీరయె చెట్టు కొమ్మకు నారగట్టియుండె. నన్యదుర్లభవిదేహాత్మజారచిత సంగత రంగవల్లులు కానవచ్చె.

భరతు :– తల్లిముగ్గుకఱ్ఱ దగ్గర నుండి నీకేమి గుర్తు చెలిమి యెంత లోతో ముందు కనియెయున్న కంతటి నేస్తమ్ము నీవసంగ శ్రీమనీషశరధి! రాముని గన్గొని వచ్చిన నేమిత్తువంటింటి! కపిలనిత్తుక్షస్త్రామరధునీ మృదుపయః శ్రీమాధవి జాముజాము చేపెడు దానిన్. అయోధ్యకు పోయినంత నీయావునీకు దోలిపెట్టెద.

సుయజ్ఞ :– ఏమియేమి కపిలనిత్తువా! సాక్షాత్ప్రీ రామచంద్రునే యిచ్చితివి.

–అయో–పాదు–228–241.

## సీతారాఘవుల సంభాషణ :–

సీత :– ఆప్రభువుల దివ్యకరుణ చేతనే గాదె లోకములు సేగివాసి సుఖపడుచున్నవి పద్మనేత్ర! మన సుతీక్ష్ణుల కులమున మావిగున్న మొన్నపూచినదే యటనున్న పర్ణశాల వృద్ధ గార్గేయి దీక్షాకపర్ది నామెచెప్పెను చెప్పుదునా.

రాము :– చెప్పుదునాయటన్న మఱీ చెప్పెడునద్దియెదో యెఱుంగగా నొప్పదు.

సీత :– ఊఁ! అటు తానె ప్రసంగ సాధువైయొప్పు నగస్త్యమౌని కథ

యొక్కడటంచును నామె యెట్లుగా జెప్పెనో యట్లె చెప్పెదను చిక్కనియాశఙ.

రాము :- అది యిప్డు నే వినజాలను.

సీత :- మీరు వినకున్న వినును సౌమిత్రి - దశ.వర్ష - 254-257.

రామ -శూర్పణఖల మధ్య దీర్ఘమైన సంభాషణలు కాకుండా, ఒక ప... మంతా సంభాషణమయంగా మార్చినాడు. (పంచవటి-153)దానికి ముంద... సంభాషణతో కలిపి చెప్పితే అర్థవంతంగా ఉంటుంది.

రాము :- ఈవు విప్రకాంతవు. నేను క్షత్రియుడను. ఈవు దైత్యకాంతవే మనుజుడ నీవు జూడ గొప్ప యింటి బిడ్డవు. నేను నవునో కాదో యడవు లందు దిరుగ దీనికేమిలే పోనిమ్ము!

శూర్పణఖ :-నామగడేమొ వచ్చినినునాటగc బల్కునటంచు నెంచితో ....నాకా కోపము వచ్చుటా! యదియు నిన్నా ఓరెముంజేయుటా! యీకాంతా... మాటలేటికి! మగవారికంటె గామము మగువల కొకవందరెట్లు మనుజాలకంటెం దగునెన్ని రెట్లు దితిజాలకగడుంజేయక సరే యటంచు బలుకుమీ.

రాముడు :- నీకును నంత కామముండిన మరికామమంత నెగడెన్ మగ వానికి వేని కాతనిన్ గనవలె మాదృశున్ వలచి కామము తీరక రిత్తవోవనేలనే మగవా... కింతటి యిలాతలమంతయు గొడ్డువోయెనే. కనుక మరి యొండెడ జూచికొమ్ము.

శూర్ప :- కాదునేను నీయందు బద్ధానురాగను.

రాము :- నేనేక పత్నీ వ్రతస్థుడను.

శూర్ప :- ఆవ్రత మైహిక సుఖదాయి కాదు. దానియందు బారలౌకిక సుఖము చెప్పంబడినట్లు లేదు.

రాముడు :- నేను సుఖమే వాంఛింపను.

శూర్పణఖ :- అయినచో నీమెతో నేల సంసారము చేయుచుంటివి.

రాముడు :- అది ధర్మము.

శూర్పణఖ :- ధర్మము చతుర్విధము. అందులో గామమొకటి.

రాముడు :- మన కూటమి విలోమము. లేనిదానికి పేరుండదు.

-అరణ్య-పంచవటి-148-153.

ఈవిధంగా ఎన్నో రకాల సంభాషణా పద్ధతులను ఛందోబద్ధం చేసి కావ్యమంతా సహృదయ రంజకంగా నిర్మించినాడు విశ్వనాథ. ముఖ్యంగా తెలుగువారు ఆయా సందర్భాలలో మాట్లాడే పద్ధతులలోని వైవిధ్యాన్నంతా నిపుణంగా ప్రయోగించి తన రామాయణాన్ని 'తెలుగు రామాయణం'గా తీర్చిదిద్దినాడు విశ్వనాథ.

# ఉపసంహారం

రామాయణ కల్పవృక్షం తెలుగు రామాయణాలలో విశిష్టమైనదని, ఆంధ్ర మహాభారత, భాగవతాల స్థాయిని అందుకునేందుకు తగిన లక్షణాలనన్నింటిని కలిగి ఉన్నదని, కూలంకషంగా చర్చించ బడింది. తెలుగు వారికి కావ్యం సన్నిహితం కావడానికి కావలసిన అంశాలన్నీ (సామాజిక, పారమార్థిక, భాషా పరమైన) అందులో సమృద్ధిగా పొందుపరచబడినాయని నిగ్గుతేల్చబడింది. దీన్ని పండితులు సాహిత్యవేత్తలు ఆమోదించవలసివుంటుంది. తెలుగు వారి జీవితంలోని ప్రత్యణువు లోనికి చొచ్చుక పోయేట్లుగా తెలుగు దనంతో రంగరించి, హృదయంగమంగా రచించి, తెలుగుసాహిత్యాకాశములో ధ్రువతారగ తన స్థానాన్ని సుస్థిర పరచుకొన్నాడు విశ్వనాథ.

నూది వ్యవహార భాష అనిచెప్పుకొన్న విశ్వనాథ తన కావ్యములో ప్రయోగించిన భాష లోకవ్యవహారానికి అతి దగ్గరగా ఉండేటట్లు ఎంతో జాగ్రత్త పడినాడు. తెలుగు భాషా శక్తిని, విశిష్టతను, అందులోని కాకువు, గడుసుదనం, చాతుర్యం, ఒడుపు వంటి లక్షణాలను నిపుణంగా ప్రయోగించడం ద్వారా వ్యవహార భాషను సాధించినాడు ఆధునిక వ్యవహార ధోరణులను వాక్య నిర్మాణంలో విప్లవాత్మకంగా ప్రవేశపెట్టినాడు. సంభాషణలను నడిపే పద్ధతిలో నాటకీయ శైలిని అతినిపుణంగా ప్రయోగించినాడు.

ఈ రంగంలో కల్పవృక్షం పై భాషా శాస్త్ర దృష్టితో ఎంతో విస్తృతంగా పరిశోధనలు జరగ వలసివుంది. నన్నయ్య నుండి తన దాకా వ్యాపించిన తెలుగుభాషా సముద్రాన్ని చులికీ కృతం గావించు కొని తన కావ్యంలో కావలసినట్లుగా ఉపయోగించినాడు. రాబోయే తరాల వారికి తన రామాయణం తెలుగు భాషకు ప్రమాణంగా నిల్చేందుకు విశ్వనాథ చేసిన కృషిని నిరూపించాల్సి వుంది. అంతే కాకుండా విశ్వనాథ పద ప్రయోగ సూచికను తయారు చేయడం ఎంతైనా అవసరం.

కల్పవృక్షాన్ని ఎన్నో దృక్కోణాలతో పరిశోధించినా, ఇంకా అనేక విషయాలు మిగిలే వున్నాయి. వాటిలో చాలా విశిష్టమైనది, విమర్శకుల, పరిశోధకుల దృష్టికి రానిది, వచ్చినా, తగిన ప్రాధాన్యత నిచ్చి గాఢంగా వివేచించ బడనిది ఒకటుంది. అవతారికలో విశ్వనాథ ప్రతిజ్ఞ పూర్వకంగా చెప్పుకొన్న క్రింది పద్యాన్ని ఆధారంగా జరుపవలసిన పరిశోధనాంశమిది.

నన్నయ్యయు తిక్కన్నయు
నన్నావేశించిరి పరిణాహమనస్పం
ఛన్నత వారలు పోయిన
తెన్నున మెఱుగులు దీర్చి దిద్దుచుబోదున్

ఇంతగా ఆత్మ ప్రత్యయంతో, ధిషణాహంకారంతో చెప్పుకోగల వారెవ్వరున్నారు? అందుకు తగిన ప్రతిభ సామర్థ్యం కలవారెందరున్నారు? నన్నయ్య తిక్కన్నలు తనను పరిణాహ మనస్సంఛన్నతతో ఆవేశించినారు. వారి మార్గములోనే వారికి మెఱుగులు తీర్చి దిద్దుతూ కావ్యరచన చేస్తానని చెప్పుకొన్నాడు. తెలుగు కవులలో ఎవరైనా నన్నయ్య తిక్కన్నల పోకడలలో ఏదో ఒకదాని ప్రభావానికి లోనుగాక తప్పదు. ఇద్దరివి విభిన్నశైలులు. ఈ రెండు శైలులకు మెఱుగులు తీర్చుతాననడం నిజంగా ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఒకింత భయాన్ని కూడా!

విశ్వనాథ వంటి అసమాన శేముషీ ప్రతిభాశాలి తప్ప వేరేఏవరైనా ఈ మాట అంటే పిచ్చివానిగా జమ కట్టల్సిందే. కాని విశ్వనాథ చెప్పుకొన్న నన్నయ్య తిక్కన్నలకు మెఱుగులు తీర్చిదిద్దడం అనే అంశాన్ని వివేచించి, ఋజువు చేయడం ఎంతైనా అవసరం. **పరిణాహ మన స్సంఛన్నత** తో మెఱుగులు దిద్దుతాడని కూడా ఈ పద్యాన్ని వ్యాఖ్యానించ వచ్చు. ఏది ఏమైనా ఈ దృష్టితో గాఢంగా, విస్తృతంగా పరిశోధించి విశ్వనాథుని ప్రతిజ్ఞను ఋజువు చేయాలి. అయితే కేవలం సాహిత్య దృష్టితోనే కాకుండా తాత్త్విక, యౌగిక భూమికల ఆధారంగా **పరిణాహ మన స్సంఛన్నత** ను విశ్లేషించినప్పుడు విశ్వనాథ నిరూపమాన మహోన్నత ఆత్మోన్నత్యంవెల్లడౌతుంది. ఈ ప్రతిపాదనను పండితులు, సాహిత్య వేత్తలు, అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

**జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః**

**ఇతి శుభం**

# ఉపయుక్త గ్రంథసూచి (BIBLIOGRAPHY)


1. కులపతి, ప్రసాదరాయ - 1983. సంస్కృతి. హైదరాబాదు. యువభారతి ప్రచురణ.
2. కృష్ణమూర్తి, భద్రిరాజు 1995. తెలుగుభాషాచరిత్ర హైదరాబాదు. తెలుగు యూనివర్శిటి
3. కోటేశ్వరరావు, తుమ్మపూడి- 1990. శ్వేతపద్మం. అనంతపూర్. మలయకూట ప్రచు.
4. కోటేశ్వరరావు, తుమ్మపూడి- 1971. ఆముక్తమాల్యాదా సౌందర్య- మలయకూట
5. గోపరాజు, కొలవి. - 1982. సింహాసన ద్వాంత్రింశిక. హైదరాబాదు. సా. అకాడెమి.
6. జయలక్ష్మి, చన్నాప్రగడ- 1988. శ్రీరామద్రామాయణ కల్పవృక్ష దర్శనములు బెంగుళూరు. స్వీయప్రచురణ.
7. తిక్కన. - 1961. శ్రీమదాంధ్ర మహాభారతం. విరాటపర్వం. మద్రాసువావిళ్ళ ప్రచురణ.
8. ధర్మారావు, తాపీ- సాహిత్యోపన్యాసములు- 1 హైదరాబాదు. ఆంధ్రసారస్వత పరిషత్తు.
9. ధూర్జటి. - 1985. శ్రీకాళహస్తి మహాత్యం. విజయవాడ. భువనవిజయం పబ్లికేషన్స్.
10. నన్నయభట్టు - శ్రీమదాంధ్రమహాభారతం- ఆదిసభాపర్వములు. 1983. మద్రాసు
11. నన్నెచోడుడు - కుమార సంభవము
12. నారాయణ రెడ్డి. సి- 1967. ఆధునికాంధ్రకవిత్వం- సంప్రదాయం ప్రయోగములు. సికిందరాబాదు. ఆం. ప్ర. బుక్ డిస్ట్రిబ్యూటర్స్.
13. పద్మావతి. కె. విల్సన్. కె. - 1990. సంస్కృతి అంటే ఏమిటి? విజయవాడ. నవభారత్ బుక్ హౌస్ ప్రచురణ.
14. పురుషోత్తం, బొడ్డుపల్లి- 1969. తెలుగు వ్యాకరణ వికాసం.
15. ప్రతాపరెడ్డి, సురవరం- 1982. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. హైదరాబాదు- సురవరం ప్రతాపరెడ్డి- సాహిత్యవైజయంతి ప్రచురణ.
16. ప్రభాకరరావు, ముదిలేడు - 1993. వాల్మీకి- విశ్వనాథ (రామకథానుశీలనం). తిరుపతి- జ్ఞానప్రసూనమాలికా ప్రచురణ.
17. ప్రభాకరశాస్త్రి, వేటూరి - 1948. తెలుగు మెఱుగులు హైదరాబాదు. ప్రభాకర పరిశోధనమండలి.
18. ప్రభాకరశాస్త్రి, వేటూరి - 1951. మీగడ తఱకలు. తిరుపతి. ప్రభాకర పరిశోధనా మండలి.
19. పోతన, బమ్మెర - 1986. శ్రీమహాభాగవతం. హైదరాబాదు. తెలుగు విశ్వవిద్యాలయ
20. బాలశౌరి రెడ్డి - 1981. (తెలుగుఅనువాదం) వ్యాస్. యస్. యన్. రామాయణ కాలంలో భారతీయ సంస్కృతి. హిందీమూలం.
21. బుద్ధారెడ్డి, గోన - శ్రీరంగనాథ రామాయణం మద్రాసు. వావిళ్ళప్రచురణ.
22. భరతశర్మ, పేరాల - 1989. సుందర కల్పవృక్షం. మచిలీపట్నం. కవి ప్రభాప్రచురణ.
23. భాస్కరుడు - 1915. భాస్కర రామాయణం. మద్రాసు. వావిళ్ళ ప్రచురణ.
24. మస్తాన్ రెడ్డి, చేరెడ్డి- 1989. భారత పద్యశైలి. స్వీయ ప్రచురణ.

25. సుందేశ్వరరావు, సచివి-1985. ఇది కల్పవృక్షం. హైదరాబాదు. సముదర్శిని ప్రచురణ.
26. రామకృష్ణమాచార్య. నండూరి- 1977. తత్వస భారత దర్శనం. సికిందరాబాదు.
27. రామరాజ భూషణుడు- వసుచరిత్ర (సంపాదకుడు: కోవెలసుప్రసన్నాచార్య).
హైదరాబాదు. ఆం.ప్ర. సాహిత్య అకాడెమి.
28. రామారావు, చేకూరి-1975. తెలుగువాక్యం. హైదరాబాదు. ఆం.ప్ర. సాహిత్య
అకాడెమి. ప్రపంచ తెలుగు మహా సభ ప్రచురణ.
29. లక్ష్మీనృసింహారావు, పానుగంటి-సాక్షి ఉపన్యాసములు (ఆరవ సంపుటం)
30. వల్లభరాయ, వినుకొండ-1991. క్రీడాభిరామము. విజయవాడ. యం. శేషాచలంఅండ్‌కో
31. వాల్మీకి- రామాయణం (సంస్కృతం) బాలకాండ TO యుద్ధకాండ. హైద్రాబాద్
33. విశ్వనాథ శర్మ, దోర్భల, కృష్ణమూర్తి, ఎస్. వి.-1990. రామాయణ ప్రశస్తి - 2
నరహరిశర్మ, వెల్లాల. కర్నూలు. సాహితీ, సదస్సు ప్రచురణ
34. వేంకటశాస్త్రి, చెళ్ళపిళ్ళ-1960. కథలు-గాథలు (8వభాగం)
35. వేంకటావధాని, దివాకర్ల-1987. వాల్మీకి- విశ్వనాథ. మచిలీపట్నం. కవిప్రభాప్రచురణ.
36. వేంకటావధాని, దివాకర్ల- 1986. తెలుగు సామెతలు. యశోధారెడ్డి. సి. హైదరాబాదు.
తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ. కోదండరామిరెడ్డి. (సంపాదకులు).
37. వేంకటేశ్వరరావు, నార్ల విశ్వం, విద్వాన్- 1959. పదబంధ పారిజాతం. హైదరాబాదు. కోదండ రామయ్య, తిమ్మావజల. తెలుగు సాహిత్య అకాడెమి ప్రచురణ.
38. వేదవతి. పి.-1992. తెలుగు వెలుగు. హైదరాబాదు-విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
39. శమంతకమణి, పండ-తెలుగు సాహిత్యంలో రామకథ.
40. శరభేశ్వర శర్మ, మల్లంపల్లి - 1991. సహృదయ్యాభి సరణం. మరికొన్నివ్యాసాలు
హైదరాబాదు. తెలుగు అకాడెమి ప్రచురణ.
41. శ్రీకృష్ణదేవరాయలు-1914. ఆముక్తమాల్యద మద్రాస్. వావిళ్ళ రామస్వామి& సన్స్.
42. శ్రీనాథుడు. -1962. హరవిలాసము. మద్రాస్. వావిళ్ళరామస్వామి ప్రెస్.
43. శ్రీనాథుడు -1992. కాశీఖండము హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం
44. శ్రీనాథుడు-1995. శివరాత్రి మహాత్మ్యము హైదరాబాద్‌తెలుగు విశ్వవిద్యాలయం.
45. శ్రీరామమూర్తి, ధూళిపాల- 1986. రామాయణ కల్పవృక్ష రావణీయకము.
మచిలీపట్నం. కవిప్రభాప్రచురణ.
46. సత్యనారాయణ, విశ్వనాథ-1972. కావ్యానందము. విజయవాడ. అరవింద ప్రచు.
47. సత్యనారాయణ, విశ్వనాథ1976. కల్పవృక్ష రహస్యములు. గుంటూరు. పి.యస్.క°.
48. సత్యనారాయణ, విశ్వనాథ-1991. ఆంధ్రప్రశస్తి. విజయవాడ. విశ్వనాథ పబ్లికేషన్స్.
49. సత్యనారాయణ, విశ్వనాథ -1992. శ్రీమద్రామాయణ కల్పవృక్షం.
(బాలకాండTOయుద్ధకాండ) విజయవాడ-విశ్వనాథ పబ్లికేషన్స్.
50. సత్యనారాయణ, విశ్వనాథ-91. కిన్నెరసాని పాటలుజయవాడ-వి. యస్. యన్.& కో.
51. సత్యనారాయణ, విశ్వనాథ-మాస్వామి-తెలుగు ఋతువులు. విజయవాడ
-వి. యస్. యన్.& కో.

52. సత్యరామారావు. నండూరి– ఆంధ్రసాహిత్యం– సాంఘిక జీవన ప్రతిఫలనం (క్రీ.శ. 1022–క్రీ.శ.1856).

53. సత్యనారాయణ, విశ్వనాథ. – ఆంధ్ర పౌరుషం. రాజమండ్రి. కొండపల్లి వీరవెంకయ్య

54. సీతారామశాస్త్రి, దిగుమర్తి–1991. అనర్ఘమణులువిశాఖపట్టణం. పూర్ణిమా ప్రచు.

55. సీతారామాచార్యులు, బహుజనపల్లి–1977. ప్రౌఢవ్యాకరణం. గుంటూరు. టెక్నికల్ పబ్లిషర్స్ ప్రచురణ.

56. సుప్రసన్నాచార్య, కోవెల–1992. విశ్వనాథ మార్గము. వరంగల్. శ్రీవాణీ ప్రచురణలు.

57. సుబ్రహ్మణ్యం జి.వి., జయరాములు, చి.–1995. విశ్వనాథ సాహితీ సమాలోచనం (ఉపన్యాసమంజరి). హైదరాబాదు. యువభారతి ప్రచురణ.

58. సూర్యనారాయణ మూర్తి వాడ్రేవు – 1987. ముహూర్తసింధువు. రాజమండ్రి. కొండపల్లి పబ్లిషర్స్.

59. సూర్యనారాయణ మూర్తి, కోటి–1992. జ్ఞానపీఠ విశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షం (వ్యాససంపుటి).

60. సంపత్కుమారాచార్య, కోవెల – 1989. విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వం. హైదరాబాదు. తెలుగు అకాడెమి.

61. సుందరం. ఆర్.వి.యస్. – 1992. ఆంధ్రుల జానపద విజ్ఞానం. హైదరాబాదు. తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ.

62. సోమన, పాల్కురికి– బసవపురాణము (సంక్షిప్తం) హైదరాబాదు. సాహిత్య అకాడమి.

63. సోమన, పాల్కురికి – పండితారాధ్య–చరిత్రము.

64. సోమయాజి, గంటజోగి – 1987. రామాయణప్రశస్తి–1. (వ్యాససంపుటి).

65. హనుమచ్ఛాస్త్రి, జానుమద్ది–సారమతినన్నయ.

66. విశ్వనాథ శారద–(ప్రథమభాగం). హైదరాబాదు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ స్మారక సమితిప్రచురణ.

67. విశ్వనాథ శారద (90 వ జయంతిసంచిక). విజయవాడ. విశ్వనాథ సాహిత్యపీఠం.

68. మేఖల–2 (విశ్వనాథ స్మారక సాహిత్య పత్రిక). హైదరాబాదు. విశ్వనాథ స్మారక సమితిప్రచురణ.

69. 1967. సాహిత్య సమితి వ్యాసావళి.1. తిరుపతి సాహిత్య సమితి ప్రచురణ.

70. 1972. భూషణ కిరణావళిభీమవరం. శ్రీ రామరాజభూషణ సాహిత్య పరిషత్ ప్రచు.

71. సుప్రసన్నాచార్య, కోవెల– 1995. వ్యాసములు –విశ్వనాథ అసంకలిత సాహిత్యం–1. వరంగల్– విశ్వనాథ భారతి ప్రచురణ.

72. సుప్రసన్నాచార్య, కోవెల– 1995. రూపకాలు–సంపాదకీయాలు. (విశ్వనాథ అసంకలిత సాహిత్యం–4). వరంగల్. విశ్వనాథ భారతి ప్రచురణ.

73. 1976. రామాయణసుధాలహరి (వ్యాససంపుటి) హైదరాబాదు యువభారతి ప్రచు.

# అనుబంధాలు

# అనుబంధం - I

## రచనా కాలంనాటి సిద్ధాంతాల, ఉద్యమాల ప్రతిఫలనం

కావ్యేతి వృత్తం ఎంతో సుదూరకాలానికి చెందినదైనప్పటికినీ, కవి గ్రథన కౌశలం కల విజ్ఞానఖని అయినప్పటికినీ, అతడు తనకాలంలోని తన చుట్టూ ఉన్న అంశాలను విడిచిపెట్టి రచన సాగించలేడు. సహృదయుడైన పఠితకు ఆ రచనలో కవి సమకాలీనాంశాలు తప్పక కన్పిస్తాయి. భారతదేశం బహుప్రాచీన సంస్కృతి కలది. ఎన్నెన్నో సముదాచారాలు, సద్భావనలు ప్రాచీనకాలం నుండి వయునిస్తూ వస్తూనే ఉన్నాయి. అవి ఈకాలానికి చెందినవైనప్పటికీ ఆకాలంనుండి వచ్చినవే. కాని కొందరి వాదనలో ప్రాచీనేతివృత్తంగల కావ్యంలో కవి సమకాలీ నాంశాలు భాసించడం గుణం కాదు. కాని కవి తన కాలానికి చెందిన సంగతులను యిట్టి కావ్యంలోని బద్ధించినపుడు, సమకాలికత స్ఫురించిన కావ్యేతివృత్త కాలీనతకు అసంగతం కాకుండా ఉన్నంతవరకూ ఆయాసన్నివేశాలకు, పాత్రలకు మెరుగు తెస్తున్నంతవరకు అవి సుగుణాలుగానే చెప్పుకోవాల్సి ఉంటుంది.

20 వ శతాబ్ది మొదటి అర్ధబాగంలో మన దేశం, ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఎంతో సంక్షోభానికి లోనైంది. మొత్తం వ్యవస్థవే మారి పోయింది. కొంతవరకు అభ్యుదయవాదులకిది అభివృద్ధిగా కన్పించినప్పటికి, సంప్రదాయ వాదులు మాత్రం దీన్ని పతనంగానే భావించి, ఆందోళన చెందినారు. ఆయామార్పుల ఫలితంగా సాహిత్యంలో గూడా ఎన్నెన్నో మార్పులు, ఆయా సిద్ధాంతాల ప్రభావం చోటు చేసుకుంది. తెలుగు సాహిత్యం లో గూడా పాశ్చాత్య సంస్కృతీ ప్రభావం గణనీయమైంది. సాహిత్య గతినే మార్చి వేసింది. ఎందరో కవులు ఆప్రభావానికిలోనై, ఆవెల్లువలో కొట్టుక పోయినారు. కాని పాశ్చాత్య సంస్కృతీ ప్రభావం వల్ల భారత జాతి సంస్కృతి విఛ్ఛిన్నమైందని, భారతీయ అంతస్సునే కలిచివేసిందని క్షోభచెందిన కవులు దాన్ని ఎదురొడ్డి పోరాడడానికి కలం ఆయుధంగా మలచుకొన్నారు. అట్టివారిలో విశ్వనాథ ప్రథమ గణ్యుడు. ఆయన రచనాకాశంలో ధృవతారలైన 'వేయిపడగలు'' 'రామాయణకల్ప వృక్షం' రెండూ ఈధ్యేయంతోనే రచించబడినాయి. మిగిలిన రచనలన్నింటిలో కూడా కొద్దో, గొప్పో, ఈధ్యేయం ఉంది. పైరెండు రచనలూ దాదాపు ఒకేసారి ప్రారంభించ బడినాయి. వేయిపడగలు **1933** లో **1** నెల కాలంలోనే వ్రాయ బడినాయి నవలారాజం. కాని కల్పవృక్షరచన **1932**లోనే ప్రారంభం అయ్యింది. దాదాపు **30** సంవత్సరాల కాలంవరకూ దాని రచన కొనసాగింది. **1962**లో యుద్ధకాండ ముగిసింది. ప్రారంభం కాలంలోని ఆంగ్లేయ పాలనా దౌష్ట్యఫలితంగా భారత జాతి పొందుతున్న నష్టాన్ని, కష్టాన్ని సాంస్కృతికమైన పతనాన్ని విశ్వనాథ.

భరించలేకపోయినాడు. దేశకాలాపరిచ్ఛిన్నమైన భారతీయ సంస్కృతి క్షీణిస్తుందే అని తన వాఙ్మయం నిండా కన్నీరు కార్చినాడు. ఆతపస్వి కన్నీటి నుండి ఘనీభవించిన మహోజ్జ్వల రత్నమే 'రామాయణ కల్పవృక్షం'. విశ్వనాథకు ధర్మం మీద నుండే విశ్వాసం, ఆర్షసంస్కృతీ పక్షపాతం, దాని ఔన్నత్యంపైనుండే ప్రగాఢాభి మానం, వంటి అంశాలతోపాటు పాశ్చాత్య సంస్కృతిదాడులవల్ల కలిగిన కలతలు, వ్యథలు, సంఘంలో వీచే ప్రతికొత్తగాలికి స్పందిస్తూ, దాని ప్రభావంనాటి సామాజిక వ్యవస్థమీద ఎట్లా ప్రసరిస్తోందో అనే గాఢ పరిశోధన వంటి గుణాలన్నీ మనకు విశ్వనాథ రామాయణంలో దర్శించవచ్చు.

అంతేగాక, ఒక ప్రణాళికప్రకారం కుత్సిత విధానంతో భారతీయతపై, భౌతిక విలాస జీవనప్రాధాన్యంగల పాశ్చాత్య సంస్కృతి చేసిన దాడిన, దాని బహుళవర్ణ హిస్స్వరూపాలను లోతుగా అధ్యయనంచేసి, అవగతం చేసుకొని, ధృఢం గా ఎదుర్కొని పోరాడేందుకే తన కలాన్ని ఆయుధంగా మలచినాడు. దేశభక్తి రగుల్కొని స్వాతంత్ర్యోద్యమం విజృంభిస్తున్నకాలం అది. వందేమాతరం హరిజ నోద్యమం, బ్రహ్మసమాజప్రభావం, స్వదేశీఉద్యమం, సహాయనిరాకరణోద్యమం వంటి ఉద్యమాలతో దేశం అట్టుడికి పోతుంది. అంత వరకు బ్రిటిషు పాలన లో కూట నీతిని రంగరించి భారతీయ సాంఘిక, ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేసినారు ఆనాటి పాలకులు. స్వయం పోషక శక్తి గల్గిన గ్రామీణ నాగరికతను పారిశ్రామీకరణ చావుదెబ్బతీసింది. వారు ప్రవేశపెట్టిన భూసంబంధమైన కృత్రిమ చట్టాలవల్ల, శిస్తువిధానాల మార్పులవల్ల, కుటీర పరిశ్రమలను నాశనం చేయడం వల్ల కృత్రిమ దోపిడీ వ్యవస్థ మొదలైంది. ఆంగ్లేయులు పర్మనెంట్ సెటిల్మెంట్ ఆక్టుద్వారా భూమిపై శాశ్వత హక్కులు కల్గించినారు. దీనికారణంగా దేశంలో భూసమస్యమొదలైంది. వ్యావసాయిక వ్యవస్థ భిన్నమైంది. వ్యాపారనాగరికత బలిసింది. దళారీల దోపిడీ పెరిగింది. ఆర్థికవ్యవస్థలో అస్థిరత ప్రబలింది. దేశంలో శిస్తు వసూళ్ళద్వారా లక్షల రూపాయలను తమదేశానికి తరలించేవారు ఆంగ్లేయులు. ప్రతిదాని మీదపన్ను విధించి, సామాన్యుని జీవితం ఘోరంగాతయారు చేసినారు. దీన్నినిరసిస్తూ దేశభక్తికవుల రచనలు సాగించినారు. **1895**లో చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులు చింతామణిపత్రికలో వ్రాసిన క్రింది పద్యం ఈవిషయం స్పష్టపరుస్తుంది.

*"నేల దున్నుదమన్న జాలతరము పన్ను నీరుగావలెనన్న నీటిపన్ను*
*వాణిజ్యమొనరింప వచ్చుబడికె పన్ను సరకులమ్మెదమన్న సంతపన్ను*
*కర్రలమ్మెదమన్న కలపకింకొకపన్ను పట్టణంబులనున్నపాలు పన్ను*
*పారిపోవుదమన్న బండిహాసేల్ పన్ను కొంపమ్ముకొన్నచో స్టాంపుపన్ను*
*ఉన్నమట్టుకు తినకుండనుప్పుపన్ను ననెడు పన్నులె దిగదీసె జనులనెల్ల"*

కృష్ణాపత్రిక - **1906** - ఏప్రియల్ పు-**18**.

పారిశ్రామికీకరణ పేరుతో దేశంలో ఉత్పత్తి చేసే వస్తువులనన్నింటిని తమదేశానికి తరలించేవారు ఆంగ్లేయులు. ముడిసరుకును అతితక్కువ ధరకు తీసుకువెళ్ళి, అక్కడినుండి ఉత్పత్తి చేసి ఎక్కువధరలకు విక్రయించేవారు. ఈ ఎగుమతి దిగుమతి విధానాన్ని నాటి జాతీయ నాయకులు నిరసించి, ఎదుర్కొంటూ స్వదేశీ ఉద్యమాలను నడిపినారు. కవులు గూడా దానికి తగిన రసావేశాన్ని కల్గిస్తూ రచనలు చేసినారు. **1906**లో చన్నాప్రగడ భానుమూర్తి పంతులుగారు తమ 'వందేమాతరం' ఖండకృతిలో ఈ అంశాన్నే వర్ణించినారు.

" ప్రొద్దున లేవంగ ప్రాయిరాజవలెనన్న నగ్నిహోత్రము స్వీడనంపవలసె
నాబాలగోపాల మఖిలంబునకును మాంచెష్టరు పుట్టముల్ నేయవలెసె
మునుమాపు వ్యాయామమునకు గందుకములు లండను పంపుమనుండవలసె
వ్రాతకు లేఖినీ పత్రముల్వలయుచో నాస్ట్రియా జర్మనులంపవలసె
చిన్నబిడ్డలు త్రావంగ క్షీరములును భాగ్యవంతుల పాలకు పంచదార
యూ ః పేదల గంజికి నుప్పుగల్లు నన్యదేశమ్ములంపగనయ్యె నకట!"

కృష్ణాపత్రిక – ఏప్రిల్ – **1906**.

సామాజిక సంశ్లిష్టతకూ, సుస్థితికీ ఆధారభూతమైన కుటుంబవ్యవస్థను వివాహవ్యవస్థను కూడా విచ్ఛిన్న పరిచేట్లుగా చెలరేగుతున్న, పారిశ్రామిక నాగరికతవల్ల ఎన్నో అనర్థాలు, అర్థకామప్రాధాన్యాలు, సమన్వయభావవిచ్ఛేదక లక్షణాలు, ఆర్ద్రమైన మానవీయ బంధాలను తుత్తినియలు చేయగల్గిన పరిస్థితులు ఏర్పడినాయి. ఈ పరిస్థితిలో తన జాతిని జాగృతం చేయడానికై, మనజాతి ఉత్కృష్ట, ఔన్నత్య గుణాలలోని మేలిమిని వెలికితీసి చూపిస్తూ, వాటిని కోల్పోవడంవల్ల కలిగే నష్టం, తద్వారా జాతి పతనం, వివరిస్తూ ఆవిలువలను నిల్పుకోవల్సిన అవసరాన్ని ప్రబోధిస్తూ సాగించిన రచనలే **వేయిపడగలు. రామాయణ కల్పవృక్షం.** ఆంగ్లేయుల పాలనలో సృష్టింపబడిన కృత్రిమ దారిద్ర్యం దోపిడి, అజ్ఞానం నుండి బైటపడాలని, సాంస్కృతిక పునాదిమీదనే రాజకీయ, సాంఘిక ఆర్థిక సంస్థలు నిర్మించుకోవాలనే ఆయన ప్రబోధం. తద్వారానే మానవులందరూ తిండికీ బట్టకూ లోపంలోకుండా బ్రతకాలని, ఆకాంక్షించిన మానవతావాది విశ్వనాథ.

పరిశ్రమల విషయంలో కూడా విశ్వనాథ కుటీరపరిశ్రమలనే సమర్థించి నాడు. చిన్నచిన్న చేతిపనివారల వృత్తులను నశింపజేస్తే, నిరుద్యోగం ప్రబలు తుందని ఘోషించినాడు. గాంధీజీ సిద్ధాంతం కూడా అదే! అహింసాత్మక పద్ధతిలో ఆధ్యాత్మిక, నైతిక విలువలతో కూడిన కమ్యూనిజాన్ని ఇద్దరూ వాంఛించినారు. తన కాలంనాటి ఈ సమకాలీన సమస్యలను, కిష్ట సంధియుగాన్ని విశ్లేషిస్తూ, పరిష్కారం సూచిస్తూ జరిగిన పరిపూర్ణ రచన వేయి పడగలు. కాని

'రామాయణ కల్ప వృక్షం'లో సందర్భోచితంగా ఈవిషయాలన్నీ స్పృశిస్తాడు విశ్వనాథ. ముఖ్యంగా బాల అయోధ్య కాండలలో ఎక్కువగా ఈ వివేచన కానవస్తుంది. విమర్శకుల అభిప్రాయం కూడా అదే.

"చాలాచోట్ల జాగ్రత్తగా చూస్తే తెలుగు దేశపు సామాజిక
జీవనానికి ముఖ్యంగా నలభై, యాభై ఏండ్ల క్రితంనాటి
సామాజిక జీవనానికి బాలకాండ అద్దంపట్టినట్లు కనబడుతుంది".

-ఇదీ కల్పవృక్షం - పు 56

"బాలకాండను వ్రాసింది 1930-40 మధ్య అవడంవల్ల అప్పటి మనదేశానికి స్వాతంత్ర్యం ఇంకారాకపోవడం వల్ల, దేశీయమైన ఆచారవ్యవహారపట్ల వల్ల మాలిన అభిమానం ఉండడంవల్ల, వానిని కావ్యంలో ప్రతిబింబింపచేయాలనే తహతహ ఒకటి కవికి ఉంది." **Ibid**-పు -57

బాలకాండలో దశరథునికి సంతానంలేక పోవడానికి కారణం తమ పాలనలోని దోషమేమో అని మంత్రులు సందేహిస్తారు. వారు ప్రాప్తకాల దండులు. శౌచవంతులన్ తలపై పెట్టుకొందురు. నిష్కలుషుని రిపునైన నొవ్వ జేయరు. ఈ గుణాల వల్ల మంత్రులెట్లుండాలనో తెలుస్తుంది. దశరథుడు సుమంత్రునితో "జనులెంతగనున్న నంతలో నొఅపులు సేసికొంద్రు తిననున్నదో లేదో, మఱప్పునప్పులో కలవులో కష్టమో తెలియగా వలె నీ పయి చూపలేటికిన్"

రాజదృష్టి ఎట్లా సామాన్య జనుల దుఃఖాలను పట్టించు కొనేదిగా ఉండవలెనో ఈపద్యం తెల్పుతుంది. పైపై మెఱుగులు చూపించేనేటి రాజరిక వ్యవస్థపై విశ్వనాథ ఏవగింపును సూచిస్తుంది. పాలకులను గురించి విశ్వనాథ అభిప్రాయ పడుతూ '**వేయిపడగల్లో**' ఈ విధంగా అంటాడు.

"దేశాన్ని పాలించే నియమావళిలో ప్రధానంగా పాటించవలసిన విషయం ఏమిటంటే అందరూ బ్రతకాలి. అందరికీ సుఖదుఃఖాలున్నవి. కష్టనిష్ఠూరాలున్నవి. ఇదిపీఠికగా దేశపాలనానియమావళి ఉండాలి" -వేయి పడగలు . పు . 235.

పాలనాసూత్రాలకన్నా పాలించే వ్యక్తులు ముఖ్యం. ఆధ్యాత్మిక, నైతిక విలువలు పాటించే వ్యక్తులుగా పాలకులున్నప్పుడే సమసమాజస్థాపన సాధ్యం. ఆదృష్టిగల పాలకులు స్వార్థత్యాగులై లోకక్షేమం కోసం పాల్పడుతారు. ప్రఖ్యాత తత్త్వశాస్త్రవేత్త అయిన అరిస్టాటిల్ కూడా ఈ భావాలనే వ్యక్తం చేస్తాడు. **Phylosopher-kings** గా పాలకులుండాలని పేర్కొంటూ అప్పుడే ఆదర్శ సామ్రాజ్యం ఏర్పడుతుందని సిద్ధాంతీకరిస్తాడు.

రాజులు దుష్టులైనప్పుడు ప్రజలు తిరగబడడం విప్లవం రావడం సాధారణ

పరిణామం. దీనిని పరశురాముని కథలో సూచిస్తాడు. కార్తవీర్యుడు ఆవునిమ్మని కోరితే జమదగ్ని కాదంటాడు. రాజు నీవిచ్చేదేమని సైన్యబలంతో దౌర్జన్యంగా తీసుకుపోతాడు. రాజ్యవ్యవస్థలోని నియంతృత్వానికి లక్ష్యమీఘట్టము. పరశురాముడు దీన్నే 'మదించిన పాలకులకు మలినగుణ గణాస్పదమేదియైన రాజులు గద రత్నగ్రాహులంచు గబళించుటలోన' అని పేర్కొంటాడు.

పరశురాముడు కార్తవీర్యుని కొలువునకు పోయి ఆవునిమ్మని అడిగి నప్పుడు, వాని సమాధానం రాజు దురహంకారానికి పరాకాష్ఠ.

"కడుకనలేచికన్నులను కైవిలుగొడ్డలి పూనివచ్చినీ
వడిగిన మాత్రనిచ్చుటకే యావునుదెచ్చితి బొమ్మమూర్ఖుడా చెడెదవనంగ"

ప్రజలు రాజుల దోపిడీని, దుర్మార్గాన్ని ఎదుర్కొనేందుకు పరశురాముని వలె హింసాపథం స్వీకరింపక తప్పదని తెలుస్తుంది. కాని అది అంతటితో ఆగదు. కార్తవీర్యార్జునుని వధనే కాకుండా లోకం లోని రాజులందరిని 21 సార్లు సంహరించడం నిష్కారణం. నిర్దోషులు ఎందరో బలైనారు. నేటి నక్సలిజం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఆంగ్లేయుల పాలనలోని దౌష్ట్య పద్ధతులన్నింటినీ ఆయా సందర్భాలలో ఖండించినాడు. అంతేగాక రావణుని వైభవం, దేవతా శక్తులను వాడు కేవల భౌతిక దృష్టితో వాడుకోవడం, దేవతల సంపదనంతా లంకకు తరలించడం వంటి గుణాలు, లోకాన్నంతా రాక్షసమయం చేయాలనుకోవడం వంటి విపరీత భావాలన్నీ ఆంగ్లేయుల పాలనా, సంస్కార లక్షణాలను ప్రతి బింబించేవి గా ఉన్నాయి. వాటిని నిరసించడమే విశ్వనాథ తాత్పర్యం.

"మయశిల్ప భాక్సుధర్మా మహానట శిలాప్రతిమలు లంకకు బయనమయ్యె"
బాల- అవతార- 24.

అంతే కాకుండా ఇతర రాజ్యాలను జయించడం కేవలం సంపదకోసం కీర్తిప్రతిష్ఠలకోసం కాదని రాక్షస లక్షణాలను వివరిస్తారు దేవతలు. పాశ్చాత్య సామ్రాజ్యవాదం దీనిని పోలిఉంది గదా! రావణుని కన్న ముందున్న నముచి, వృత్రాసురులవంటి రాక్షసులు స్వర్గం జయించడం ప్రతిష్ఠ కోసం. కాని రావణుడు సంపదను దోచుకుపోవడానికే జయించినాడు. అందుకే దేవతా భోగాలన్నీ లంకకు జేరినాయి.

అగ్ని, వాయు, వరుణ, సూర్యాది దిక్పాలకులంతా రావణుని రాజ్యంలో అధమ సేవకులైనారు. Ibid-33-40-41. వారి దేవతాత్వమెల్లబోయి కేవల వస్తుతత్త్వంగా మిగిలింది. ఇదంతా నేటికి భౌతిక దృష్టిని విమర్శించడం. నాస్తిక, చార్వాకమతములను గొప్పజేసి ఆదరించడం, స్మృతి, న్యాయములను నిరాదరించి, హేళన చేయడం వంటి రాక్షసకృత్యాలన్నీ నేటి కుహనా హేతువాదులను సూచిస్తున్నాయి.

దశరథ మహారాజు మరణం తర్వాత భరతుడింకారానప్పుడు అయోధ్యలోని అరాజకత్వ స్థితిని చూచి కలిప్రవేశించేందుకు యత్నించినాడు. వాని లక్షణాలను 5 సీస పద్యాలలో వర్ణిస్తూ కలి విజృంభిస్తే కల్గే లక్షణాలను నేటి వికృత ధోరణులను అన్వయిస్తూ తెల్పుతాడు. "తండ్రిని పుత్రునిచే, తరుణిచే భర్తను సిగ్గఱ నేదిరింపజేయువాడు" "అయథార్థతకును పట్టాభిషేకము చేసి ఋజుగుణంబు నథః కరించువాడు."

"తాను హింసాకృతియై, నవ్యయజ్ఞ సంస్కృత మేషవధము దూషించువాడు" "వృత్తి విద్యలు, నాట్యవిద్యలు కులకర్మలగుటహాస్యంబు నెగచువాడు" "కామవెమ్మదేవతా కారమ్మగా గొల్వ జేయువాడు తపస్సు మాయువాడు" "పూలునత్తరులు పూత గంధంబుల నాగరికత యంచు సొగసువాడు"
(అయోధ్య-మునిశాప-304-310).

ఈ కాలంలోని అనేక రకాల వాదాలు, తత్త్వాలు, సిద్ధాంతాలలో రాజ్య వ్యవస్థలలోని లోపాలను కవి విశదంగా చిత్రించినాడు. సమాజంలో ప్రాథమికమైన కుటుంబవ్యవస్థను చిన్నాభిన్నం చేయడం, పరస్పర గౌరవాదారాలను మరచి, అవిధేయతే నాగరికతగా మారడం కలిలక్షణం. ఇది నేటి కాల ప్రముఖ లక్షణం గదా! ప్రచారయంత్రాంగం ద్వారా అసత్యానికి, కపటానికి ప్రాచుర్యం కల్గించడం. రక రకాల పద్ధతులద్వారా ప్రజలను వంచించి, పీడించడం నేటి రాజ్యవ్యవస్థ ముఖ్య లక్షణం. అందరికీ తిండిపెట్టే కులవిద్యలను నశింపజేసి, నిరుద్యోగులను తయారు చేసే మెకాళే విద్యాపద్ధతిని కూడా నిరసించినాడు. ప్రజలను తప్పుదోవపట్టించి, ప్రకృతి సిద్ధమైన నీరు, గాలి, మొదలైన వాటిపై రాజ్యాధికారం స్థాపించి, పేదలకడుపు కొట్టడం. ప్రకృతి సహజములైన భూమిలోని ద్రవ్యాలను త్వరంగాహరించి, నేలను నిస్సారంగా చేయడం. ఒకరిమీదకు ఒకరిని ఉసిగొలిపి, వర్గాలుగా విభజించి, వైరుధ్యాలు పెంచి, కల్లోలాన్ని సృష్టించడం నేటికాలంలో సామాన్యమైన రాజనీతి.

కల్పవృక్షం ప్రధానంగా సమర్థించిన అంశం భారతీయ వివాహవ్యవస్థ. దాంపత్యజీవితం. మృభావవిప్లవం ప్రేమకు ప్రాధాన్యతనిచ్చి స్త్రీపురుష సంపర్కానికి ఆధారభూతమైన నియమవ్యవధిని, వివాహవ్యవస్థనూ ప్రశ్నించింది. ఇది పాశ్చాత్యుల స్వేచ్ఛాప్రణయ సిద్ధాంతమే ఆధారము. స్త్రీపురుష సంబంధాలలో పారమార్థికదృష్టి క్రమంగా లుప్తమైపోవడం, ధర్మం అర్థసాధనంగా మారడం, కామం సర్వప్రవృత్తులకూ మూలం కావటం అంతా పాశ్చాత్య సిద్ధాంత ప్రభావమే. విశ్వనాథకు ఇవన్నీ చాలా క్షోభ కల్గించింది. ఎందుకంటే భారతీయ గార్హస్త్యధర్మం సర్వధర్మాలకు మూలబీజం. భారతీయ జీవిత పరమార్థాన్ని జాగ్రత్స్వప్న సుషుప్తులలో గూడా శాసించే ధర్మమది. దీన్ని నశింపజేయడానికి విశ్వనాథ సమ కాలీనులైన చలం వంటి వారు కంకణం ధరించినారు. కేవలం

శరీరగతకాముకత, విశృంఖల లైంగిక తృప్తినే సర్వసంగా చిత్రించి సంఘాన్ని భావ కలుషితం చేసినారు. విశ్వనాథ దీన్ని ఎదుర్కొనేందుకే కులపాలికా ప్రణయ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టినారు. చలం ప్రవేశపెట్టిన దైవమిచ్చిన భార్యలు, దైవమిచ్చిన భర్తల సిద్ధాంతం ప్రకారం స్త్రీలందరిని పురుషులు - పురుషులందరిని స్త్రీలు కేవలం కాము కర్శదృష్టితోనే చూసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారికోసమే 'స్త్రీ' అనే పుస్తకం వ్రాసినట్లు చెప్పుకున్నాడు. తన సాహిత్యం ద్వారా చలం అబలలను, ఆలోచనారహితలను ఆదర్శంగా చిత్రించినాడు. పతన విలువలను పవిత్రంగా చిత్రించినాడు. మానవుణ్ణి జంతువు స్థాయికి దిగజార్చినాడు. సెక్స్ మదాహంకారులైన స్త్రీపురుషులను సృష్టించి, వారినర్థం చేసుకోలేదని నిందించినాడు. యువతరాన్ని నిర్వీర్యం చేయప్రయత్నించినాడు. మానసిక స్థిరత్వాన్ని చెడగొట్టే కామపిచ్చిని ప్రచారం చేసినాడు. సెక్స్ సర్వస్వమన్నాడు. ఈ రకంగా చలంసాహిత్యం సెక్స్ నిరంకుశత్వాన్ని కోరింది. ఇది సమాజాన్ని భ్రష్టు పట్టించే మార్గం. కొందరు దీన్ని ఆదరించి, ఆరాధించినారు. ఇది భారతీయ దాంపత్య ధర్మానికి గొడ్డలి పెట్టువంటిదని విశ్వనాథ దాని ఖండిస్తూ, ఆయా భావాలన్నీ రాక్షసనాగరికతగా వివరిస్తాడు. రావణుడు పురుషగత దుష్టకామానికి, శూర్పణఖ స్త్రీగత దుష్టకామానికి ప్రతీకలు. వారి ధ్యేయమంతా కామమే. భోగతృప్తే. వారు "అన్యాంగనాకర్షణ వ్యాసంగోక్తుల వారు నూత్న ఋషులైనారని" కలి పేర్కొంటాడు. విశ్వనాథ స్వయంగా తన "కల్పవృక్ష రహస్యములు" లో ఈ విషయాన్నే స్పష్టపరచినాడు.

*'అసలీ మహాకావ్యములో ప్రధానమైన రామకథా భాష్యమేమి? జారత్వము చేయరాదని. ఈ ప్రధాన విషయము అరణ్యకాండలో రావణుడు సీతాపహరణం చేసెడునప్పుడెంతో చెప్పబడింది భార్యా భర్తలు-వారి సంబంధం, సృష్టి, సంతానము, ధర్మము- ఈ మహా విషయములన్నియు నక్కడ దేవతలు నిరూపించినారు.'*

*-కల్పవృక్ష రహస్యములు - పు - 99.*

లింగం సంబంధి కామంబు లేదు దితిజమనుజయన్న భేదంబు యౌవనము వార్ధ
కంబన దశాప్రభేదముల్ కామసహితభావమే దివ్యమప్రతిబంధకంబు.

-అరణ్య- పంచవటి- 169.

కామము జన్మములో ఏర్పడ్డ లింగభేదాన్ని ఆశ్రయించింది. దీని అనుభవానికి బాల్యయౌవనాదులు కానీ, ఇతరభేదాలు కానీ ముఖ్యము కాదు, కామభావానికి దివ్యమైనదానిగా, దాన్ని మించిన పరమార్థం లేనట్లుగా శూర్పణఖ వ్యాఖ్యానించింది. కల్కి లక్షణాలను వర్ణిస్తూ 'కామమ్మె దేవతా కారమైన వాడు' గా పేర్కొన్నాడు దీనినే శూర్పణఖ కామదేవతను తృప్తి పొందించడం కూడా ఒక తపస్సు వంటి దేనని వివరిస్తుంది. 'ఉద్ధతమగు కామ తృప్తి యొక దారి, తపశ్చరణాను కూల్య పద్ధతికి నను గ్రహించి పరి తర్పణ చేయుము

కామదేవతన్' (అరణ్య - పంచవటీ- 132) అని చెప్తుంది. అంతేకాకుండా రామునితో వాదిస్తూ ఏకపత్నీవ్రతము ఐహికసుఖాదాయి కాదని, దానియందు పారలౌకిక సుఖము కూడా చెప్పబడలేదని' దుర్వ్యాఖ్యానము చేస్తుంది. అని చివరకు తన బ్రతుకంతా కామపరితృప్తికే వెచ్చించినట్లు చెప్పుకుంది.

"బహుసహస్రవర్షంబులు బ్రదికినాను, సర్వకామోపభోగభాస్వరత గంటి,
నకట! మీదివ్యదేహవిన్యాసశోభ, మదికి వెఱ్ఱులెక్కించిన మఱులుకొంటి"

**-Ibid-165.**

ఇంక రావణునిది కూడా ఇదేదృష్టి. కామమే సృష్టిప్రథమాహంకారమని వాని నిష్కర్ష. (సుందర- పరరాత్ర - 152) తాత్త్వికంగా హేతుబద్ధంగా ప్రేమసిద్ధాంతాన్ని వల్లేవేస్తాడు. దుఃఖాన్ని పోగొట్టుకొని, ఏపద్ధతిలోనైనా సరే సుఖాన్ని పొందడమే సృష్టితత్త్వంగా చెప్తాడు. పాతివ్రత్యమన్నా, వివాహమన్నా రావణునికి అపహాళన. కంటగింపు. జీవితాన్నంతా ఉత్తమస్త్రీలు పాతివ్రత్యం పేరుతో వ్యర్థంచేసు కుంటారని 'ఏసన్యాసియో పెండ్లియాడనిక వాడే యంచుకూర్చుందురు సంసార పయోధి భద్రతరులౌనంభోజనేత్రల్' (అరణ్య-జటాయువు-16) అని పాతివ్రత్య భావాన్ని వెక్కిరిస్తున్నాడు. వివాహ వ్యవస్థ, పాతివ్రత్యం రెండూ ఆత్మవంచనలుగా పేర్కొంటున్నాడు.

"లోపల దాచిపెట్టెదరు లోకమునందున కోర్కులెల్లస్త్రీ
లీపరమంపు గోపనమొకించుక నింద్రియని గ్రహించుచు
దీపగిదిన్ లతాంగులు, మహేశ్వరా యిచ్చటనుం బురత్రపా
స్థాపతితంబు సౌఖ్యమునయందు స్వపంచితలైమెలంగుచున్" -జటా-28.

చివరకు రావణుడు కామతత్వాన్ని ఏకైక పరతత్వ సాధనంగా, ఆ అనుభవాన్ని పరమార్థానుభవంగా స్థాపిస్తాడు. దానికి మించిన ఆనందానుభవం లోకంలోనే లేదు.

'కడకున్ సర్వజను స్థలాభిముఖిరేఖా వచ్చినానందము
క్కడె, ఈతక్కినవెల్ల, గల్పనలకు! కామంబు తన్మార్గ,మె
వ్వడనిశ్చాయకమైన స్త్రీ పురుష సంబంధము ధర్మంబుతో
గెడ గూర్పందలపోసె నూరక మృషాకృత్యున్న మచ్చుద్ధిమై' Ibid-62.

స్త్రీ పురుష సంబంధం వెనుక ఏనియమం లేదు. దీనిని అనవసరంగా ధర్మంతో బంధించడంకూడదు. ప్రాచీన తాంత్రిక పద్ధతులలో రామబాణమార్గం ఇది. విశ్వనాథ సమకాలీన సమాజంలో ఈ భావ వ్యాప్తి ప్రచురణ ఉండేది. భావకవుల కొన్ని గ్రంధాలు, చలం రచనలు ఈ భావాలను సమర్థించేవిగా ఉండేవి వీటిని ఖండించడానికి ఉన్నవ లక్ష్మీనారాయణ, విశ్వనాథ, అడవి బాపిరాజు ముగ్గురు తమ నవలల్లో సృష్టి వ్యవస్థ నిర్దేశించినారు. ఏకవీర, చెలియలికట్ట, నర్తనశాల, వేయిపడగలు ఈ సిద్ధాంతాన్ని స్థాపిస్తాయి.

1. రావణుని వరించమని రాక్షసకాంతలు సీతను ఉద్బోధిస్తూ స్త్రీ సమానత్వం, స్త్రీ స్వేచ్ఛ వంటి వర్తమానాంశాలను వివరిస్తారు.

"వనితరో! నీవచూడు మగవాడు యథేచ్ఛముగాగనుండవ
చ్చును మడికట్టుకోవలయు సుందరులందరిదేమి న్యాయమే
వనితలు ధాత్రియందు నినువంటి మృషావ్రతలిట్లుసాగని
చ్చిన నిదిసాగుచున్న యది స్త్రీలయి స్త్రీలకు సేగి సేయుచున్"

-సుందర-వరతాత్ర-278.

మగవారు మగువలకు సృష్ట్యాది నుండి అన్యాయం చేస్తున్నారు. పాతివ్రత్యం స్త్రీలకు మాత్రమే ఎందుకు? మగ వానికి కూడా ఏక పత్నీ వ్రతమెందు కుండ రాదు? ఒక స్త్రీలోలత్వం కల పురుషుని ఉపేక్షించునట్లు బహుపురుష గామిని అయిన స్త్రీని ఎందుకు ఉపేక్షించరాదు? ఉపేక్షించకపోవడం మగవారి దురధికారము వల్ల వస్తుంది. కనుక స్త్రీలు కూడా మగవానివలె వ్యభిచరిస్తే తప్పుకాదు. అందుకే రావణుని వరించమని రాక్షస స్త్రీలు ప్రబోధించినారు. ఈ వాదం విశ్వనాథకాలానికే విజృంభించడం ప్రారంభమైంది. ఇప్పుడు పరాకాష్ఠకు చేరింది.

భావకవిత్వంలోని సిద్ధాంతాలన్నీ రావణుడు చెప్పే ప్రేమ సిద్ధాంతాలే. ప్రేమయే సృష్టికంతకును పెద్ద, సరోజ భవాది దేవతలు, ప్రేమకు లోకువ.

"నన్ను ప్రేమించుట ప్రేమభావమునకెన్నన్ శేఖరీ భూతము".

"ఒక సెలయేరువంటిది సితోత్పల లోచన యౌవనంబుబో
లుకలుగ వచ్చి పోసికొను రూక్షతురంగ తురంగపంక్తి ఆ
గకయును సొమ్ము జేసికొన గావలె మన్మథ రాజ్యలక్ష్మి యెం
తకు దెగకుండ నోములు వ్రతంబులు పట్టిన వట్టి పోయెడున్".

-సుందర-వరరాత్ర - 179.

యౌవనం ఉన్నప్పుడే, తృప్తి పొందాలని, నోములు వ్రతాలని యౌవనాన్ని వృథాచేయరాదని రావణుని బోధ. ఈ దుష్ట సిద్ధాంతాన్ని సీతాదేవి ఎక్కడికక్కడ తిరస్కరిస్తూ ధర్మానుబంధమైన కామతత్వాన్ని వ్యాఖ్యానిస్తుంది. భార్యాభర్తల బంధం కేవలం లోకానుభవ పరిమితమే కాకుండా, పరమార్థ సాధనకు దోహదం చేస్తుందని ఆమె ప్రతి పాదన. 'ధర్మ మహిమ చేత ఆత్మ నియతి బుద్ధి మహిత్వస్థితిని' తెస్తుంది. కాని ఆధునిక వాసులకు ఐహికమే పరమార్థం. పరమార్థ దృష్టి వారికి లేదు. సీత "దాంపత్యాన్ని ఒక యోగంగా" పేర్కొన్నది. మనస్సులోని మోహ ప్రవాహాన్ని దాంపత్యమన్న రెండు ఎడ్ల నడుమ నియతంగా ప్రవహింపజేసే పద్ధతి అది కేవలం పురుష సంపర్కం మాత్రమే కాదు. నేటి ప్రముఖ దార్శనికుడు డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు తన హిందూ వ్యూ ఆఫ్ లైఫ్

అనే గ్రంథంలో భారతీయ వైవాహిక బంధాన్ని గురించి ఈవిధంగా చెప్పినాడు.

**Marriage is not so much a concession to human weakness as a means of spiritual growth. It is prescribed for the sake of the development of personality as well as the continuance of the family Ideal.** విశ్వనాథసాహిత్య వ్యక్తిత్వం పుట-69.తెలుగు అకాడమీ .

ఇంకా విశ్వనాథను కలవరపరచిన సమకాలీన సమస్యలెన్నో ఉన్నాయి. ఇప్పటికీ అవి మనకు కూడా సమస్యలు గానే ఉన్నాయి. మధ్యతరగతి కుటుంబం లోని అడపిల్లలకు వివాహం చేయడం వంటి సమస్యలు అందరికీ అనుభవానికి వచ్చేవే! జనకునికి కూడా సీతాదేవి వివాహయోగ్య వయస్సు వచ్చినవెంటనే ఈ బాధ మొదలైందని అనసూయతో సీతాదేవి చెప్తుంది. ఆడపిల్లను కన్న తండ్రి ఎంతగొప్పవాడైనా "ఇంద్రుడైనా, ఉపేంద్రుడైనా తగ్గి ప్రవర్తించాల్సి ఉంటుంది. వరాన్వేషణలో గల బాధలను సహజ సుందరంగా చెప్పించినాడు. వరులలో ధనమున్నవానికి, చదువుండదు. వానికి రెండు ఉంటే ఈడూ జోడూ రూప ముండదు. అదీ ఉన్నదనుకో! పట్టశక్యంగానట్లు గా విర్రవీగుతాడు. సాధుశీలుడైన వరుడే దొరకడని జనకుని బాధ. అనురూప వరుని వెదికి తేవడానికి సాధ్యంకాదని స్వయం ప్రకటించినాడు జనకుడు." అయోధ్య. అనసూయ. **174.175.176.**

స్వయంవరం చాటించడం రాజులకు సర్వ సాధారణం. కానీ నేటి కాలం పరిస్థితులు ఆకాలానికి చొప్పించి స్వయం వరం ఏర్పాటుకు కారణం వరాన్వేషణ దుర్భరం అని చెప్పించినాడు విశ్వనాథ. ఈ చిత్రణలో సమకాలీన సమాజంలోని సమస్యా ప్రభావం కవిపై కల్గినట్లు తెలుస్తుంది. కవి కాలం నాటి సంస్కర్తలు ఉద్యమించి నిర్మూలించిన సాంఘిక దురాచారం సతీసహగమనం. కానీ దానిని విశ్వనాథ చాలా చోట్ల పేర్కొంటాడు. దాన్ని దురాచారంగా నిరసించలేదు. సాంప్రదాయక బుద్ధి కాబట్టి దాని పాతివ్రత్యానికి పరమస్థితిగా విశ్వనాథ భావించి ఉండవచ్చు. కవికాలంలో అది ప్రచారంగా ఉండేది. దాని నిర్మూలనకై సంస్కర్తలకృషి కూడా ముమ్మరంగా జరిగింది. రాముడు వనవాసగతుడగుచూ కౌసల్యకు భర్త పరిసేవ ముఖ్యమైనదని, కుమారుని వెంట రాదగదని చెప్పే సందర్భంలో సతీ సహగమనాన్ని పేర్కొంటాడు.

ఆదికాలధర్మమంగన కును భర్త సకల దైవతముల సంపుటమ్ము
కొడుకు చచ్చెనేని బడితల్లి చచ్చునా? భర్త చచ్చెనేని బడిన చచ్చు. అ.అ. **449.**

ఇవేమాటలును సీతాదేవి రామునితో చెప్తుంది. తనవెంట కానలనకు వద్దన్న రామునితో పతివ్రతా ధర్మాలను చెప్పే సందర్భంలోనిది. రామునికిది తనమాట తనకే ఒప్పజెప్పినట్లైంది. తను తన తల్లికి చేసిన ఉపదేశమే సీతాదేవి తన చేతను సమర్థించుకుంటూ చెప్పింది. అయోధ్య – ప్రస్తావన – **24.**

దశరథుని మరణానంతరం కైకతో ఆక్రోశంగా పల్కుతూ కౌసల్య తాను భర్తతో సహగమనం చేస్తానని, నీవే వెధవగా నుండమని చెప్తుంది.

ఓయమ్మా! కైకమ్మా నీయాడిన మాట ఫలము నెక్కొనగంటె
ఘాయురె నీతోపాటు ధరాయోషయుగూడ వెధవరాలయ్యెగదే!

అయోధ్యా - మునిశాప - 266.

'నాకేమి! పతితోడ నగ్గి చితిపైనన్ బ్రుగ్గెదన్' Ibid-268.

రెండు ప్రపంచ యుద్ధాలకు కారణమైన ప్రపంచాధిపత్యాన్ని, తత్ఫలితంగా జరిగిన మారణహోమాన్ని చూచిన విశ్వనాథ హృదయం ద్రవించింది. మానవత్వం కోసం ఆక్రోశించింది. సామ్రాజ్య వాదుల ప్రపంచాధిపత్యవాంఛ రాక్షస గుణంగా వర్ణిస్తాడు. తాము జగత్తులో అన్ని జాతుల కంటే గొప్పవారమని ప్రపంచాన్నంతా పాలించే అధికారం తమకే ఉందని అనుకొంటారు. నాజీనీయంత హిట్లర్ ఆర్యుల ప్రాధాన్యతా సిద్ధాంతం తోనే ప్రపంచ యుద్ధం జరిగిందికదా! తమ సిద్ధాంతాలే, విశ్వాసాలే గొప్పవని వాటి నంగీకరించి అనుసరించాలనుకోవడం దానికైదాన, దండన పద్ధతులను ప్రయోగించడం రాక్షస నాగరికత. దౌర్జన్యంగానైనా దానిని సాధించాలను కుంటారు. లోకాన్ని క్షోభింప జేసి, మిగిలిన మతవిశ్వాసాలను, వ్యవస్థలను నిల్వ నీయక పోవడం కూడా ఈ లక్షణమే.

"మరియును త్రిలోకీ రాక్షస సమయము సేయు యత్నమున నీతి, జాతి హద్దులేదు"

ఇంకా క్రౌర్యంతో ప్రజలను పీడించే దుర్మార్గంకూడా రాక్షసగుణమే.

"అక్కట యూళ్ళపైనబడి అందిన స్త్రీలను దొంగలించుచున్
చిక్కినయట్టి మానవుల చిత్రవధం బొనరించుచున్ మరిన్
బెక్కువ పిల్లపాపయను భేదములేక చరించుచుండు"

ఇవన్నీ భారత దేశాన్ని జయించి, పాలించిన విదేశీయుల పాలనలో భారతీయులు పడిన బాధలే. ముసల్మానుల కాలంలో, తర్వాత బ్రిటీషు హయాంలో కూడా ఇట్టి దుర్ఘటనలు కొల్లలు. అట్టిదే మరొక్కటి. కైకేయి కోర్కెలను విన్న దశరథుడు చైతన్యముడిగినాడు. ఆస్థితిని వర్ణిస్తూ విశ్వనాథ శిథిల దేవతా శిల్పంవలెనున్నాడని పేర్కొంటాడు.

ముక్కుంజెవులుంచేతులు చెక్కంబడి యందమెల్ల చెడి దేవళవుం
బ్రక్కకు నొరిగి శిలాత్వము దక్కమిగలనట్టి దేవతాప్రతిమవలెన్. అభిషేక 307

వేంగీక్షేత్రం-కొండవీటి పొగమొబ్బులలో అడుగడుగునకు గుండెలన్ పిండే శిథిల శిల్పాలను వర్ణించిన అనుభవమే పై వర్ణనకు మూలమని చెప్పవచ్చును. రాముడడవికి పోతూంటే, తను కూడా వస్తానంటుంది కౌసల్య లేదా తిరగబడి రాజ్యం స్వాధీనం చేసుకొమ్మంది. ఈ సందర్భంలో దేశభక్తిని ప్రభోధించేట్లుగా కౌసల్య మాటలను మలిచినాడు కవి.

నీవరిగిన నే(బ్రతుకను నీవరుగుట నమవు తింపసునేను ధరిత్రీ
సేవాజననీ శుశ్రూషావేశము తెచ్చుకొనుమురా! రఘుకుల తిలకా!- 384.

తనకాలంనాటి పోటెత్తిన దేశభక్తి భావాలను మారుమ్రోగిస్తున్నాడు. ధరిత్రీ సేవ, జననీ శుశ్రూషావేశము తెచ్చుకోకుంటే నిజమైన మనిషి కాదనే భావం ధ్వనిస్తుంది. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి రచనల ప్రభావం, సమకాలీన స్వాతంత్రోద్యమాల ప్రభావం కన్పించే రచన యిది.

ఈ విధంగా విశ్వనాథ తన రామాయణ కాలంలో ఎడనెడ తన సమ కాలీనాంశాలను, సిద్ధాంతాలను, ఉద్యమాలను, అనుభవాలను, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను తన దృక్కోణంతో విమర్శిస్తూ ఖండనమండనము లొనర్చినాడు.

# అనుబంధం - 2

## పాత్రల ప్రవర్తనా రీతులు (మేనరిజమ్స్)

మానవప్రవర్తన అనంతమైన వైవిధ్యంకలది. ఒక్కొక్క వ్యక్తి, వాని జీవసంస్కారాన్ని బట్టి, పుట్టిపెరిగిన కౌటుంబికవాతావరణాన్ని బట్టి, వంశపరంపరాగత లక్షణ సముదాయాన్ని బట్టి, సందర్భాన్ని బట్టి, ఎన్నెన్నో విధాలైన ప్రవర్తనా విధానాలను కల్గిఉంటాడు. మాటలు మాట్లాడడంలో, లేయుడంలో, కూర్చోడంలో చూపులో, నవ్వులో, హసచాలనంతో, అంగ విన్యాసంలో అది, ఇది అనడం ఎందుకు ప్రత్యణువులో తనదైన వ్యక్తిత్వాన్ని కల్గి ఉంటాడు. ఈ లక్షణాలు మనిషి, మనిషికీ విభేదిస్తూనే, మళ్ళీజాతీయ, ప్రాంతీయ సామూహిక లక్షణాలుకొన్ని భాసిస్తుంటాయి. ఒకజాతి వారి మాట్లాడే పద్ధతి, రూపు రేఖావిలాసాలు వంటివి కొంతకొంత వర్గీకరణకు లొంగు తాయి గూడ! అవి ఆజాతి లక్షణాలుగా పేర్కొనవచ్చు గూడా! పాశ్చాత్యుల పద్ధతికి, భారతీయుల పద్ధతికి తేడాలున్నాయి. మళ్ళీభాషా, ప్రాంతీయ భేదాలుంటాయి. ఎన్నెన్నో వైవిధ్యాలకు తావున్న ఈప్రవర్తనావిషయం నిగ్గుతేల్చడం అసాధ్యం. కాని స్థూలంగా కొన్ని కొన్ని లక్షణాలను బట్టి కొంత విశ్లేషణ సాధ్యమే అవుతుంది.

విశ్వనాథ తన రామాయణంలో తను సృష్టించిన పాత్రల ఈప్రవర్తనావైవిధ్యాన్ని అనితర సాధ్యంగా, అమేయశేముషీ వైభవంతో, అనుపమాన లోకజ్ఞతతో ప్రదర్శించినాడు. తన పాత్రలన్నీ తెలుగువారిపలెనటిస్తారని చెప్పుకున్నాడు. తెలుగువారి జీవితం, తెలుగువారి ఆచారములుంటాయని స్వయంగా చెప్పుకున్నాడు. కల్పవృక్షంలోని కొన్ని పాత్రలను వాటి ప్రవర్తనాపద్ధతులను (మేనరిజమ్స్) ను అనుశీలిస్తే, స్పష్టంగా ప్రవర్తనావైవిధ్యాన్ని అవగతం చేసుకోవచ్చు. రామాయణంలో ప్రధాన పాత్ర రాముడు. ఈ విష్ణ్వంశ సంభూతుడు

[illegible] '[illegible]' గా చెప్పుకున్నాడు. 'మర్యాదా పురుషోత్తముడు' గా విశ్వనాథ తీర్చిదిద్దినాడు. మానవ లక్షణాలన్నీ రామునిలో ప్రతిఫలిస్తాయి. శోక, హాస్య, భయ, శృంగార భావాలన్నీ తత్తదుచితంగా వ్యక్తమవుతాయి. ముఖ్యంగా రామునిలో హాస్యాన్ని నిపుణంగా చిత్రించినాడు. 'తాహాస్యాద్భుత శీలి' అయి మంథరను బాల్యంలో తన చాపవిద్యతో చైతక్కలాడించినాడు. ఆపగతోనే పట్టభంగం చేయించింది మంథర. రాముని హాస్యప్రవృత్తే పట్టభంగకారణమైంది.

'తాహాస్యాద్భుతశీలి రాముడు పృషత్కంబుల్ ప్రయోగించుచో
హాహాకారములేమ మంథరను రాయన్ బాయగా నేయు, ద
ద్దాహాకారములెంతగా బలియునో హాస్యంబుతానంతగా
బాహాస్ఫాలనమూర్తిచేయురఘురాడ్బాలుండు గగ్గోలుగాన్' బాల-అవ. 420

మంథరకోపగించుకొని కైకతో ఫిర్యాదు చేస్తుంది. కానీ కైక నవ్వి 'యొక్క సీయంచే పరిహాస సముజ్జ్వలించు రామభద్రుడెంతటి తపోరాశివంచు' నవ్వుకానట్లు మరియును నవ్వినట్లు చంచలిస్తుంది. ఈ పరిహాసం మళ్లీ అయోధ్యకాండలో త్రిజటుని సందర్భంలో కన్పిస్తుంది. మిగిలిన చోట్లెల్లా మనోహరదరహాసం కూరమే ప్రసన్న మృదు మధుర చిరునగవే స్వామి ముఖంలో ఉంటుంది. భార్గవరాముడు కూడా ఆమృదుకర సుహాసవదనం చూస్తూనే తన యౌద్ధత్యం, వికట చంక్రమణాన్ని విడిచిపెట్టినాడు. అంత ప్రభావముంది ఆదర హాసంలో! వివాహం జరిగి అయోధ్యలో భార్యతో కూడి ఉన్నప్పుడు ఆయా శృంగార భావాలు కల్గినప్పుడు

'ఒక కారణము లేకయే చికిలి మెరగు దంతకాంతి చిందిన క్రొవ్వా
లికనన్నని నవ్వులవాలిక పెరలెవ్వడు మూడలేదని తలచున్' -కళ్యాణ-153.

అట్లే లక్ష్మణుడు కూడా తనవలెనే 'వధూతాత్పర్య లీలావినూతన రేఖామధురాక్షుడో' అని అనుకుంటాడు. ఒక ఏడాది సంసారం చేసిన తర్వాత హఠాత్తుగా విరాగం కల్గింది. వశిష్ఠుని బోధనతో, సీతా సహచర్యంతో వైరాగ్య సంసార భావాలు సమప్రసారాలయ్యాయి.

వనగమన సమయంలో త్రిజటుని చూచినవెంటనే రామునకు నవ్వువచ్చింది. ఆవులమందను దానంగా ఇచ్చి తోలుకుపొమ్మన్నా, కొకిబికి బాపడు పడే బాధను చూచి సేవకులతో తోలించి పెట్టినాడు. ఇదంతా హాస్య శీలతే. గాని అపహాస్యం కాదు. త్రిజటునితో ఇదే మాటలు చెప్తాడు.

'కోపమా యిట్లుచేసె నీకుట్టురాచమాటడంచు బరాచికమాడినాడనంతియే క్షమింపుమయ్యా!' 'పరుసమనుములు దాతలు పడుచువాండ్ర ముసలులును నవ్వులాటలు మసలవెట్లు! కోపపడకుము!' అయోధ్య - ప్రస్థాన - 136-138.

అది చూసిన జానకి ఆశ్చర్యంపొంది ఆనందించింది. 'తన పాలి పుడమికి సరై వనమేగెడు రాచబిడ్డ బహుహాస్యరసమ్మునకింతగావరుడే' అనుకుంది. రాజ్యాభిషేకము భంగమై అరణ్యావాసము సంభవించినా ఇంత తమాషాగా ప్రవర్తిస్తున్నాడే అనుకుంది. రామునకు రాజ్యముపై కించిత్తు లోభంలేదని దీనివల్ల తెలుస్తుంది. తన మిత్రమైన వశిష్టపుత్రుడు సుయజ్ఞుడు బాధపడుతూ వస్తున్నాడు. తన మందహాసంతో ఆయన దుఃఖాన్ని నివారించినాడు.

'అతని మొగమున నూత్న శోకంబు పూర్ణమైత్రి భాండమ్ము పగిలెడుమాద్రిగాగ
నున్న రాముడు మందహాసోర్మికలను ఒరుపు వారించి భాండమ్ము భద్రపరిచె'
అయోధ్య- ప్రస్థాన-111.

అంతేకాకుండా సేవకులకు, స్నేహితులకు వేరెవ్వరికీ మాట్లాడే అవకాశం ఇవ్వకుండా తన సంపదనంతా దానం చేస్తాడు. వారినంతా తన మర్యాదలో ఆకట్టుకొని నిరుత్తరులను చేస్తాడు. తన సంపదకంతా సుయజ్ఞుడే అధికారిగా నియమిస్తాడు. ఈ సందర్భంలోని సేవకుల ప్రవర్తన, రాముని ఓదార్పు సహజంగా వర్ణితమైనాయి.

"తనవంకగాంచి యెత్తిన కన్నుదోయి వంచుచుదప్పు చేసిన చొప్పుగాగ
కన్నీరు తుడుచుకోగా సిగ్గుపొందుచు నమిత దోషము చేసినట్లుగాగ
వెలికివచ్చెడు నేడ్పుబిగ్గబట్టుచు సమాజమున నాగరకులచాడ్పుగాగ
నిలువజాలక యట్లె నేలగూలంబడు చఖిల సంధులు వ్రస్సినట్లుగాగ"

"నెంతో బలవంతపెట్టి గ్రహింపజేసి నట్టికాన్కలు గాని సేవకాళి యేడ్వ
రాఘవుడు వారితోడ ధైర్యంపుమాటలాడి యిట్లెని శాసించునట్లుగాగ."

ఈనాయిల్లు నేను వనవాసంనుండి తిరిగివచ్చే వరకు ఇట్లే ఉండాలని, ఏవూర్పులు జరుగరాదని శాసించినాడు. అట్లే సీతగూడా పట్టాభిషేకం నిల్చిపోయిందని తెల్సినప్పుడు రామునిచూచి ఫకాలున నవ్వుతుంది. రాముడు గుమ్మంలో నిలుచున్నాడు. రాజలాంఛనా లేవీ లేవు. ఊరకపై పారగ దైన్యం ఆమె ముఖంలో ఉంది. ఆరాముడిని చూచి ఫకాలున నవ్వి తనకుమొదటినుండి పట్టాభిషేకం జరుగు తుందా? అనే అనుమానం ఉండినదని, అట్లే జరిగిందని చెప్తుతుంది. ఆమాటవిని రాముని దైన్యపుబొర దానంతకదేపోయి, నువ్వు గింజంత నవ్వు నవ్వినాడు రాముడు. మరంతలోనికే మొగము బిగిసింది. ఆ అనుమానమేమొ తనకు చెప్పలేదని, వివరించమని, బలవంతపెట్టినాడు. సీత మీతో అన్నీ ప్రవమాదాలే! అంటూ చాలాసేపు చెప్పదు. చెప్తే మీకు కోపంవస్తుంది అంటుంది. కోపంరాదులే చెప్పమని రాముడు. దశరథుడు చేసిన ఈ అన్యాయాన్ని ఎవ్వరూ ఎదుర్కోలేరా? నీవే ధాత్రిని స్వాధీన పరచుకోలేవా? అంటుంది. వెంటనే రామునికి కోపం వచ్చింది. నేనే కైకతో వరాలు కోరమని చెప్పినానా? అన్నాడు. వెంటనే సీత ఇట్టివన్నీ నాపైన మోపవద్దు కోపంరాదంటే

చెప్పినాను. మళ్ళీ కోపగిస్తే ఎలా? అంది. ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ కొంచెంసేపటికి ఇద్దరూ నవ్వుకున్నారు. 'నీతో చెప్పిపోదామని వచ్చినాను' అన్న రామునితో సీతగడుసుగా 'నాతో చెప్పడం ఎందుకు? నేనెవరితో చెప్పాలని' అంటుంది.

ఇది సీతారాముల స్వభావాన్ని, నిరీహత్వాన్ని పట్టియిస్తుంది. రాజ్యం పోయిందన్న బాధ ఇద్దరికీ లేదు. అంత నిరీహులు. అట్టి స్థితిలో కూడా హాస్యయుతంగా ప్రవర్తించినారు. రాముని పరిహాసశీలత గుహుని సేవకునితో కూడా మాట్లాడే సందర్భంలో కన్పిస్తుంది. సీతను అమ్మవారుగా, పురములోని మనుష్యమూర్తిగా వాడు భావిస్తాడు. ఆమె అమ్మవారు కాదు నా భార్య అంటాడు. అట్లే చివరిలో నందిగ్రామంలో ఆ నావికుడు రామదర్శనార్థం వచ్చినప్పుడు నాకన్నా తెలివైనవాడవని సత్కరిస్తాడు. –అయో. ప్రస్థాన–512. యుద్ధ–ఉపసంహారణ360

అరణ్య కాండలో నడవలేక వెలుపు పొద్దున విశ్రమిస్తానన్న సీతతో అయోధ్యనదలి విశ్రాంతి కోసం వచ్చినావా? అన్నాడు రాముడు. అయోధ్యలో ఎంతో తెలుసి ఉండకదా మరి! అని సీత ప్రత్యుత్తరం దురుసుగా ఉంది. అందుకే రాముడు చాలాసేపు మాట్లాడడు. కోపంవచ్చిందనుకున్నది సీత. అందుకే తనే మాటాడవలెననుకొని మనము మరలు తీగతొక్కినాము దారితప్పినాము అంటుంది. వెంటనే రాముడు భర్తను మరలుగొనే అడవికి వచ్చినావన్నాడు. భర్తపై ప్రేమతో కాదు ధర్మబుద్ధితో అంది సీత. వెంటనే రాముడు కనుబొమ్మలు ముడివేసి అభిమానం దెబ్బతినగా కోపంతో త్వరగా నడుస్తూంటే సీత కించిద్దుఃఖాభిమాన హృదయాల్లయియ్యింది. (అరణ్య–దశసర్గ–19–25).

సుతీక్ష్ణుని ఆశ్రమానికి మళ్ళీ రెండవసారి వెళ్ళిన సీతారామలక్ష్మణులను ఋషులంతా ఎంతో ఆదరిస్తారు. ఆసందర్భంలో ఒకముని తన ఇంటికి లక్ష్మణుని పిల్చుకొని వెళ్ళి అగ్నిగృహంలో మేకునకు దగిలించిన పులితోలును యిచ్చి, ఇది నీవు చంపిన పులిదే అని నవ్వుగా చెప్తాడు. (Ibid–236). అగస్త్యుని కథను సీత చెప్తుంది. ఆమెకు సుతీక్ష్ణుని ఆశ్రమంలోని వృద్ధగార్గేయి చెప్పింది. ఆమె చెప్పినట్లే చెప్తాను వినుమంది. రాముడు నేను విననంటాడు. మీరు వినకుంటే లక్ష్మణుడు వింటాడులే! అని ప్రారంభిస్తుంది కథను. (Ibid–255–257).

"వృద్ధగార్గేయి దీక్షాకర్త నానుచెప్పను చెప్పుదునాయనట్ల
చెప్పుదునాయంటున్న మంటే చెప్పుదునద్ది యద్దోయొలుంగగా
వొప్పదటన్న స్వామి, సతి ఊ! యుటంటాన ప్రసంగసాధ్వులై
యొప్పునగస్త్యముని కథ యొక్కెడటంచును——————"
స్వామి యందియున్న నేనినఁజాలన్న జానకి కథాభిమాన కృష్ణాత్మయగుచు
మీరువినకున్న వినును సౌమిత్రియంచు కథనుమారంభముచేసెనాలతాక్షి"

కథ చెప్పిన తర్వాత సీత కథ బాగాలేదా అని ప్రశ్నించింది. రాముడు నాకాబాగేమో తెలియదుగాని తెలిసినవి రెండు సంగతులు మొదటిది నీవు రాముని భార్యవని రెండవది జనకుగన్న కుమారివనియును సీత కాదుకాదు రఘూత్తముని భార్యారత్నమని యనింది. ఇవన్నీ కథలో సీతా సంబోధనలు.

అట్లే అగస్త్యభ్రాత పద్ధతి విశిష్టమైనది. ఆయనకు తొందర, తొట్రుపాటు ఎక్కువ మాట్లామాట్లాడుతూనే హఠాత్తుగా బయటకు వెళ్ళివస్తాడు. సీతారామలక్ష్మణుల తన వద్దకు వచ్చి నమస్కరిస్తూనే తన అన్న వీరి కోసం ఎదురు చూస్తున్నాడని, తనుకూడా వారుఏపూటపడితే ఆపూటనే వస్తావని అనుకొంటున్నానని, బ్రహ్మచారిని గదా సీతాదేవి వస్తే ఎట్లాగా అనుకుంటుంటే పొరుగున ఉన్న గాలవమహర్షి భార్య తోడుగా వచ్చిందని చెప్తూనే వెళ్ళిపోతాడు. మళ్ళీ సీతారామలక్ష్మణులు స్నానభోజాదులు నెఱపుచుండగా వస్తాడు (దశవర్ష-292) తన అన్న అగస్త్యుని ఘనచరిత్రను, ఆత్మీయంగా గొప్పగా చెప్తాడు. వింధ్యపర్వతం 'వాపచుట్టగా బడినమస్కారమాచరించె మనవాని కంతయద్రియునునిట్ల' అని అగస్త్యుని 'మనవాడని' గొప్పగా చెప్పుకుంటాడు. చెప్తూ నవ్వుతుంటే జానకీ దేవి ఆ నవ్వేపి చెప్పు స్వామీ! అంటుంది. అగస్త్యునికథ చెప్పి హఠాత్తుగా వెడలిపోతాడు. అతని ఆత్మమనోధర్మాల విస్పష్టవైవిధ్యానికి రాముడాశ్చర్యం చెందాడు.

ఇంకసుయజ్ఞుడున్నాడు. రామునికి పరమప్రీతి పాత్రుడైన స్నేహితుడు. సహపాఠి. వశిష్ఠుని కుమారుడు. రామవనగమన వార్తను విని తట్టుకోలేక పోయినాడు. తన సంపదనంతా సుయజ్ఞునికే ఇచ్చినాడు రాముడు. అతని దుఃఖాన్ని తన హాసవదనంతోనే అదుపుచేసినాడు. మారు మాట్లాడనీయడు. భరతుడు రాముని తిరిగి అయోధ్యకు తెచ్చేందుకై చిత్రకూటపర్వతానికి పోతున్నాడు. భరద్వాజమహర్షి చెప్పిన గుర్తులన్ని సరిపోయి రాముని ఆశ్రమంకన్పిస్తుంది. అప్పుడు భరతుడు సుయజ్ఞుని ముందుగా పోయి చూచిరమ్మని పంపిస్తాడు. ఆసందర్భంలో

'అన్నకునీకు ప్రాణముగ దయ్యా! నిజంబుగనాకు ప్రాణమౌ
నన్న, ననున్ సమానముగ నాధృతిభాజనుజేయగావలెన్
సన్నయొకండు పుట్టినది జానకిదేవి మహోనసంపుధూ
మోన్నతి జూచివచ్చెనొకడూర్జిత భూమిజుషండ చూడమున్

'నేముందుగానె పోయిన నేమగునో! నీవుపోయి యాసన్ననిజం
బో! మనవాంఛ్రదందుండిపోయేమో! కనిరమ్ము రాముడెరుగకయుండన్'

అయోధ్య-పాదు-228-229.

అంటూ రామునికి తెలియ కూడండా వాటి వివరాలు తెల్సుకొనిరా! రామునికి నీవు ప్రియ మిత్రునివి గదా! అని తెల్పినాడు. శ్రీభరద్వాజులు చెప్పినారు రాముడిక్కడ ఇల్లుకట్టినాడని పోయిచూచిరా! అన్నాడు. సుమజ్ఞుడు నవ్వి యీచిత్ర కూటంలో లేకున్నా మీ అన్నను చూపిస్తే నాకేమిస్తావు? అంటాడు. ఎంత పరిహాస యుక్తమైన సహజ చమత్కారం! పాత్రలన్నీ తెలుగు వారిగా ప్రవర్తించడం అంటే ఇదే. భరతుడు నీవు అన్నతో నెరపే చనవు నాకేస్తున్నావు. నేను నీకేమీ ఇవ్వగలను అంటాడు. రాముని, సీతను చూచినావా అని తిరిగివచ్చిన సుయజ్ఞుని ప్రశ్నిస్తాడు. కాని సుయజ్ఞుడు తనకు రామునిపై కోపంగా ఉందని, తనమాట వినకుండా వనవాసానికి వచ్చినాడని, తను మాట్లాడనని బెట్టుచేస్తాడు. నీవు ముందుపోయిచూడు కోపంతగ్గితే నేను చూస్తాను అంటాడు. ఎంతో సహజంగా ఉంది. మిత్రత్వంలో రఃనిష్కారం సహజంగదా! అక్కడ రాముడున్నట్లు నిర్ధారణకు గుర్తులు హృద్యంగా వివరించినాడు.

" అప్పుడు జానకి తాల్చినట్టియా చీరయే చెట్టుకొమ్మకు నారగట్టియుండె
కోటిసింహాసన క్రూరచాపంబు సౌమిత్రి దింకొక చెట్టుమీద వ్రేలు
పాణిగ్రహవేళ వైదేహదత్తపాదూ మణిచ్ఛవితోచె దూరమునకు
నన్యదుర్లభ విదేహాత్మజారచిత సంగత రంగవల్లులు కానవచ్చె"
" మట్టిమిద్దెను నిర్మించి మానమైన గడవలేదన గోడలకిడినయట్టి
యుండలండలుగా బచ్చి యూరలేద కనగనింకేమి గుర్తులుగావలయును?"
ఆమాట విన్న భరతుని మేనుపులికలెత్తినాయి. సుయజ్ఞునితో
" తల్లిమ్రుగ్గుకళ్లుదగ్గరనుండి నీకేమిగుర్తుచెలిమి యెంతలోతో
యందుకనియె యన్న కంతటనేస్తమ్ము నీవనంగ శ్రీమనీషశరధి!"

అయోధ్య–పాదూ–237,238.

రాముని చూచివస్తే ఏమిస్తానంటివిగదా! జాముజాముసకు అమృతమువంటి పాలను చేపగల కపిలధేనువిస్తాను అయోధ్యపోతూనే తోలిపెడ్తానన్నాడు. దానికి సుయజ్ఞుడు ఏమేమి? కపిలనిస్తావా? సాక్షాత్తు శ్రీరామునే ఇచ్చినావుగదా! అన్నాడు. ఇద్దరూ కౌగిలించుకున్నారు .

రాముడు రథంలో శృంగిబేరపురం వచ్చినాడు. గుహుడు ఆప్రాంతానికి రాజు. రామునికి స్నేహితుడు. భక్తుడు. రాముడాతని చూచి కౌగిలించుకో బోయినాడు. కాని గుహుడు ప్రాంజలించి ప్రదక్షిణము సల్పినాడు. ఓరామా! నీరాకతో దేవతలంతా నాఇంటి ముంగిటకు వచ్చినట్లైంది. నీకు ఎన్నాళ్ళకు నాపై ప్రేమకల్గింది. జానకితో వచ్చినావు. ఈ రాజ్యమంతా నీదే! నాశరీరాన్ని కూడా కావాలంటే కోసియిస్తాను. నీకేమేమి కావలెనో అవెల్లా వాడుకో! అని ప్రార్థించి నాడు. కాని రాముడు నేనిప్పుడు తాప సిని. నాకు చేసే సేవలన్నీ రథ గుఱ్ఱాలకు

చేయమని రాజలాంఛనాలున్నవి వాటియందె అన్నాడు! నీవు సేమమా! మంత్రులు భృత్యులంతా విధేయులుగా నుందురా? అని ప్రశ్నించినాడు. రాత్రివేళలో సుమంత్రుడు, లక్ష్మణుడు గుహునికి జరిగిన కథ విన్పించగా 'మది తల్లడమంది హుంకృతి' స్పృహ కూడా లేకుండా, మ్రాన్పడి, రాతిబొమ్మవలె చాలాసేపు నిల్చుండిపోయినాడు. రాముని అరణ్యవాస వృత్తాంతాన్ని విని తట్టుకోలేని సహృదయుమిత్రుడు గుహుడు. తన రాజ్యాన్ని రామునికిచ్చి ఇక్కడే ఉంచుకుంటానన్నాడు లక్ష్మణునితో దానికి సౌమిత్ర నీస్నేహంచెడగొట్టుకోకు. ఆయన మనస్సును మనంతెలుసుకోలేము. ఎంతో నుంది చెప్పినా వినకుండా అడవులకు వచ్చినాడు అన్నాడు. రాముడు పడవనెక్కి నది దాటబోవునప్పుడు గుహుడు కంటినీర్వెట్టుకొని, రుద్ధకంఠంతో ప్రభ్వో! అని మారుమాటాడలేక నావను చేతితో చూపినాడు. మళ్ళీ ఈగుహుడే భరతుని సైన్యాన్ని చూచి అనుమానించి రామునిపైకి దండెత్తి వచ్చినాడనుకున్నాడు. అదే నిజమైతే భరతుసైన్యాన్ని నశింపజేస్తానుకుంటాడు. భరతునికి నమస్కరించి అనుమానంగా నేటిరాత్రి ఇక్కడే ఉండి రేపు పోవచ్చులెమ్మంటాడు. వెంటనే భరతుడు గ్రహించి నాడు. నీమాటల్లో స్నేహం ఆర్ద్రత లేవే అన్నాడు. సుమంత్రుడు గుహుని అనుమానం వివరించినాడు. భరతుడు వ్యధపొంది 'అమ్మమొదలు గుహుని యందాక భరతుని నెఱిగికూడ నేలొయెంఱుగలేరు' అనుకున్నాడు. గుహునితో 'నన్నునువేఱుగా తలంచినను మదినింబుకలేదు కోపమున్ విన్నుగుఱించి' అన్నాడు. ఆమేలిక తెచ్చేందుకేపోతున్నాను. నీవు కూడా రమ్మన్నాడు. నాభక్తిభావం నామొగంలో కన్పించదా? అని వాపోతాడు. నిజంతెల్సి పశ్చాత్తప్తుడై 'నాయేలిక! యేడువకే నీయెడపొరపాటుబడితి' అని క్షమాపణకోరినాడు. సీతారామ లక్ష్మణులు తన ఆతిథ్యం తీసుకోవడం, ఆరాత్రి గడవడం, మఱ్ఱిపాలు తలకు మానుకోవడం వంటివి లక్ష్మణు శుశ్రూష పరమత్వాన్ని వివరిస్తూ గుహామే "ఈనాచేతులు నలుకుము నేనే దాటించితి" రాముని గంగను అని విలపిస్తాడు. భరతుడు లక్ష్మణ, గుహులకు రామకథలతో సమానస్థానం ఉందని మెచ్చు కుంటాడు. ఇది గుహునకు విశ్వనాథ ఇచ్చినస్థానం. గుహుని ప్రవర్తనలో రాముని పట్ల ఆయనకున్న భక్తి ఈవిధంగా వ్యక్తమవుతుంది.

భరద్వాజ మహర్షి భరతుసేనకు విందుచేసినాడు. మరురోజు చిత్ర కూటానికి సిద్ధమైనాడు భరతుడు. 'ఈరేయికూడా నుండి పోరాదా!' అన్నాడుముని

భరతుడు 'దవ్వుపోవలెస్వామీ! శ్రీరాముండేమనునో తీరికలేదెడద; నేమితెల్పుదు? అన్నాడు. ముని' సరిసరిపొమ్ము పొమ్మని ప్రసాదమిచ్చినాడు. "ఇది ఒకరకమైన ప్రవర్తనా పద్ధతి. అంతేగాక తల్లిని అవమానించవద్దని" భరతునికి హితంచెప్పినాడు. (పాదూ-200) నఖిలము ప్రయాణసన్నద్ధమయ్యెంబోలు!

పోయిరండు. రాముని దయ పుట్టుగాక. 'అని దీవించినాడు. కైకను ఓదార్చినాడు. దేవకార్యంకోసం, లోక కళ్యాణం కోసం పొందిన ఘనత నీదని ప్రశంసించినాడు. కైకహృదయం తెల్సుకున్న అమృత మూర్తి భరద్వాజుడు.

సీతాదేవి హనుమతో రాముని గురించి చెప్తూ ఆయన వనవాసానికి, అయోధ్య వాసానికి తేడా ఉందని వర్ణిస్తుంది. ఇదికూడా రాముని మేనరిజమ్స్‌ను వ్యక్తిస్తుంది. అయోధ్యలో రామునిగా రాజకుమారునిగా స్వేచ్ఛగా ప్రవర్తించే వీలుండదు. అందుకే అడవుల్లో స్వేచ్ఛగా తిరిగేవాడని చెప్పింది. హనుమంతుడు చూచేటప్పటికే రాక్షసులతో యుద్ధం, సీతాపరిత్యాగ దుఃఖములతో మనిషిలో పెద్దరికం వచ్చి యుండవచ్చుగాని, వనవాసానికి వచ్చిన కొత్తలో ఎంతో హాయిగా స్వేచ్ఛగా గడిపేవాడు.

"రాజకుమారుడై తిరుగ రాదు యథేచ్ఛముగా నయోధ్యలో
నేజనునా మహోటవుల నిట్టులనుండె నటించునేమియుం
'గోజడు నన్నువెంటగొని కొమ్ములనెక్కు గుహోలిజొచ్చును
ర్వీజము లెక్కు జెర్వులు మఱిన్ మఱిజొచ్చు మహాస్వతంత్రుడై".

"ఇప్పుడు పెద్దవాడయిమఱో యటవీవసనంబు ప్రాతమై
నప్పిన పెద్దమానిసి తనంబలవాటయి మౌని వల్లెలన్
బొప్పెలుకట్టి దానవసమూహముతోడి మహాహవంబులం
గప్పుగనన్ని కప్పుడును గాని మఱప్పుడు కేళిబుద్ధియై".

"పాతికయేండ్లవాడపుడు స్వామియుబంధురకేళిలోలుడై
నాతుకనేను వెంటనే చనన్వలె రాననవీలులేదు, నే
నైతనవెంటవచ్చితిగదా! యటవీతతికింక దూకెడుం
గోతుల, బ్రాకెడుందరులకున్, బహుక్రూరమృగాలి నూకెడున్".

సుందర–ఉష–311–312–313.

ఇదీ రాముని స్వేచ్ఛాప్రవర్తన. రాజ్య భారం తీరిందని, ప్రకృతిలో కలిసిమెలసి జీవించే భాగ్యం కల్గిందని రాముని సంతోషం ఆయన ప్రకృతి ప్రియత్వాన్ని తెల్పేదే. సీతారామలక్ష్మణులు వాల్మీకి ఆశ్రమానికివెళ్ళి, ఆముని దర్శనంచేసినారు. తమపేర్లు చెప్పుకొని నమస్కరించినారు. ధ్యాననిమగ్నుడైన వాల్మీకి కనులు తెరచిచూచినాడు. కాని "కూర్చుండుడంచు స్వాగతచర్చన్ మఱి పలుకడాయెను"

"గండూషించెను తేజముల్ పలుకు బంగారమ్ముగా మాటలే
కుండెన్ మౌనియు, నేలవచ్చిరనడిందుండుండనండంచు రా
ముండున్ దమ్ముడు వెన్కకుందిరిగి సంభ్రమాదృష్టివీక్షింప శ్రీ
నిండారన్ మునిలోని మౌళి కనుచుండెన్ వారినే వారినే."

వాల్మీకిని మౌనిగానే ప్రతిచోటా, అవతారికలో గూడా అట్లే పేర్కొన్నాడు విశ్వనాథ. మౌనవాఖ్యలో శిష్యులు ఛిన్న సంశయులు కావడం దక్షిణామూర్తి అవతారంలో చూస్తాము. ఇప్పట్టున వాల్మీకి రామలక్ష్మణులతో ఏమీ మాట్లాడడు. అన్నింటికీ మౌనమే. చాలా ఆశ్చర్యకరమైన ప్రవర్తన. రాముడు చిత్రకూటంలో ఇల్లుకట్టాలనుకున్నానని యోగ్యస్థలం చూపమన్నాడు. దాని మునినవ్వి, లేచివచ్చి వారికి ఇల్లుకట్టాల్సిన స్థలాన్ని గృహవాస్తును రేఖలుగీసి చూపించి, ఏమీ మాట్లాడకుండగనే పోతుంటే, సీతాదేవి పాదాలకు నమస్కరించింది. అప్పుడు 'బిడ్డా! లెమ్మని' పల్కినాడు. సీతగడ్డం ఎత్తిచూచి, ఏదో తోచి కన్నుల నిండా నీరు నింపుకున్నాడు. సీతకు మహర్షి చూపిన వాత్సల్యం, ఆర్ద్రతలు తన తండ్రిని గుర్తుచేసినాయి. నూతన గృహ ప్రవేశ సమయంలో మళ్ళీ వాల్మీకి వచ్చి, వాస్తు హోమం-శాంతులు, బలిదానాదుల క్రియలను రామునితో చేయించినాడు. సీతకు రాబోయే కష్టాలను తెలిసినవాడై కరుణార్ద్ర చిత్తంలో కన్నులనీర్వెట్టినాడు మహర్షి.

ఈవిధంగా విశ్వనాథ తన రామాయణ కల్పవృక్షంలో ప్రతిపాత్రను వాటి వైవిధ్యభరితమైన మేనరిజమ్స్‌తో తీర్చిదిద్దినాడు. సన్నివేశంలో, సంభాషణలో స్వరూప స్వభావాలలో రామాయణంలోని పాత్రలన్నీ తెలుగువారిగానే భాసిస్తాయి. అందుకే 'తెలుగు రామాయణం' అయ్యింది. 'అవిచ్ఛిన్న సాంప్రదాయార్థి'గా ధర్మమే మానవ కళ్యాణానికి మూలం కావాలని కోరినా, అర్థకామాలు రెండూ ధర్మవంతమైతేనే ఐహిక, ఆముష్మిక సుఖ శాంతులు లభ్యమని ప్రబోధించినా, జ్ఞాన పథ విహారిగా మానవుడు ఉండాలని చెప్పినా, ఇదే భారతీయ ఆర్షధర్మమని, ప్రపంచాని కిచ్చే సందేశమనీ ఘోషించినా, సాంస్కృతిక దాస్యాన్ని ఖండించినా, సాహిత్య విలువలకు నూతన నిర్వచనాలు చెప్పినా, ఎన్నెన్నో కొత్త పుంతలు తొక్కినా, విశ్వనాథ తన రామాయణ రచనలో తెలుగుదనం కోసం ప్రత్యేక దృష్టిసారించి నాడనుట నిర్వివాదాంశం. ఈదృష్టికల్గినందువలనే తెలుగులో భారత- భాగవతాల స్థాయిలో రామాయణంలేని లోటును కల్పవృక్షం తీర్చగలిగిందని సహృదయు లందరూ అంగీకరించే విషయమే. పాత్రల స్వయం ప్రవృత్తులన్నింటినీ, తెలుగు వారి దృష్టినుండే తీర్చిదిద్దినాడు. కాబట్టే రామాయణ కల్పవృక్షాన్ని కవి "తెలుగు రామాయణం" అని సగర్వంగా చెప్పుకోగల్గినాడు. నేటికీ సాహిత్య వేత్తలంతా ఈఅంశాన్ని అంగికరిస్తూనే ఉన్నారు. ఆదృష్టితో వివేచన చేస్తూనే ఉన్నారు. ఇది అవిచ్ఛిన్నంగా సాగవలసిన పరిశీలనాంశము.